7785

శ్రీరస్తు.

శ్రీ ద త్త చ రి త్ర.

ప్రథమాశ్వాసము.

శా॥ శ్రీరమ్యాకృతిఁ బొల్చునీశునకొ గింజేదోయి సంధించి వి।
స్ఫారజ్యోత్స్నవిలాసబంధురతనూప్రఖ్యాతభాషావధూ।
టీరత్నంబును మన్మనఃకమలపీఠిన్నిల్పెదన్ సద్వచః।
ప్రారబ్ధప్రతిభాకవిత్వపటిమన్ బ్రార్థించియశ్రాంతమున్॥ ౧.

తే,గీ॥ అతులితకవిత్వవైభవాన్వితమహత్త్వ । పూర్వకవివర్యులమదీయబుద్ధిఁ గొల్చి।
వాక్సమత్కృతి కాంక్షించి వ్రాయనిప్పు । డెంచినట్టి కథాక్రమం బెట్టిదనిన॥ ౨.

క॥ వటువులుసోదరులిర్వురు । చటులరుతవిహంగసాంద్రసంచితశాఖో।
త్కటభీకరమృగమయమగు । నటవింబడిపోవుచుండిరతివేగమునన్॥ ౩.

మ॥ అపుడానాఁటిప్రయాణధాటి ముగియ ఘర్మాంశుహారముల్ సోఁపనా।
తపభారంబునఁ గోమలాంగములు విస్తారంబు నిస్సత్త్వవం।
దపియింపంజను వారుడెప్పిగొని దైన్యత్వంబు దెల్పంగఁ దా।
ద్విపినాంతక్షితిఁ దారసిల్లనను జూన్ వీక్షించి జ్యేష్ఠుండనున్॥ ౪.

ఉ॥ తమ్ముఁడ! యింతదూరము పదంబుల నొవ్వఁగ నేగు దెంచితా।
హమ్మున నెంతసోలితిమి,హా! జలముండుస్థలంబుఁ జేరిస్నా।
నమ్మున దేహశుద్ధిగ నినన్ శ్రమ మేదు నొకింతనంతశీ।
ఘ్రమ్ముగఁ బట్టణంబునికిఁ గానఁగ వచ్చుముదంబు హెచ్చఁగన్॥ ౫.

మ॥ అరయన్ భాస్కరుఁడ స్తమించుసమయంబౌ నంతకుంబోయియా।
పురముంజేరిన మేలుగల్గునని యాభూమీసురద్వంద్వమా।
తురతంబోవుచునుండ పవ్వలదగం దోఁచెన్ నభస్సంగమున్।
ద్వరితోత్తుంగతరంగముం బ్రథితగంగావాహినీ చంగమున్।

క॥ సురనదిఁ గన్గొని ధరణీ । సురపుత్రులు,దీర్ఘవృష్టిసుఖముటియాపై।
నయణుని బాడఁగను ప్రజపలెఁ । బరమామోదంబు సెలఁగఁ బ్రప్రథమమునన్॥ ౬.

క॥ జలకంబాడి సుకర్మం । బులుఁదీరిచి జలము గ్రోలి ముదమున నంగం।
బులు సత్తువఁబారయుఁగ నె । వలినీతటమందుఁ గొంతవడియుండిదగన్॥ ౭.

తే.గీ॥ పార్శ్వసలిలోపయాతప్రభంజనావృ । తాత్మలైగట్టుపైనసౌఖ్యముగలిర్ప।
నల్లనల్లనఁజనిరిది నావసాన । సూర్యరశ్మిప్రసారంబుసొంపునింప॥ ౯.
తే.గీ॥ ఇట్టులేగుమనంబొక్కఁడింపుదనరఁ । బల్కునల్లడఁబరికించిభ్రాతృవర్య!।
సృష్టిసౌందర్యగరిమావిశేషమెంత । కనులపండువసేయువిఖ్యాతమహిమ॥ ౧౦.
సీ॥ తరఁగలశేముశీకరకణావళిమోచివీఁచుచల్లనిగాలివేడ్కలెంత।
జలశకుంతవిచిత్రలలితనైకచ్ఛాయవిలసిల్లువాలుకావేదులెంత।
శ్రేణులుఁగట్టిపక్షివ్రాతములుపోవరహిఁబొల్చురోదసీకుహరమెంత।
అపరాద్రిశిఖరాగ్రతపనాయణాయగాళిప్రసరించుప్రాణిప్రపంచమెంత।
నికటభూరుహవిటపాంతనీడసమితిఁ । గొరలికిచకిచలాడుచుముసుపుగొల్పు।
పిట్టలెంతవిలాసంబుఁబెంచుఁజువ్వె । సృష్టియంతయుఁగేసజీవఫణితి॥ ౧౧.
మ॥ నవసాంధ్యాగమవేళబాణసచులంగంగాప్రవాహాపరిన్।
రవిబింబాచ్ఛలువజ్రరత్నశకలభ్రాంతింబ్రసాదించునో।
స్తవనీయాగ్రజ! మాచితేతళతళోద్యత్కాంతిపుంజంబులెం।
తవినోదంబొనగూర్చిమెచ్చువడఁజేతఃప్రీతిగావించెడిన్॥ ౧౨.
ఉ॥ ఇంచుకచెక్కలంముడిచియిమ్ముగఁగుత్తుకలింతవీఁపుపై।
కుంచియొయారమొప్పసాసగుంగనియాడెడునీసకోళ్లవీ।
క్షించితె! చిన్ననాఁడుమనచేనులఁగాల్వలఁజేసివైవఁగా।
న్పించువెలందికాగితపువేడుకనావలబోలెఁగ్రాలెడిన్॥ ౧౩.
ఉ॥ అచ్చటనీళ్లయోరఁగనుమావరసోదర! యోగివోలెలేఁ।
బచ్చికనొంటికాలిపయిఁబక్షమొకండిలవ్రాలనిల్చుచున్।
మచ్చపుమేఁతకైనెమకుమవ్వపుఁగొంగమొగంబుచూడుము।
న్నచ్చతురాస్యుఁడిచ్చెనొకొవ్యాకులమంతయుఁదీనికేభువిన్॥ ౧౪.
క॥ అనివర్ణించుచునిరువురు । చనిచనిపురిదారసిల్లుసమయంబునకున్।
ఘనముగఁజీకటిగ్రమ్మెను । వినువీధిసలంకరించెవెలిచుక్కలాగిన్॥ ౧౫.
ఉ॥ అప్పుడుపెద్దవాఁడనుఁబ్రియానుజ! కోరినపాటలీపురం।
బిప్పుడడగ్గరించితిమియింకసుఖంబొనగూడునల్లదో।
యొప్పుగగోపురంబుతెలియుందిలకింపుమునాట్యరంగిమె।
ల్లప్పుడుపట్టణంబుపొలుపారఁజెలంగుశుభాంగలక్ష్మికిన్॥ ౧౬.
చ॥ అనవుడుఁదమ్ముఁడుల్లసిలుచున్నసుజాచివచించుఁగోపురం।
బునవెలుగొందుదీపములుపొల్పగునెట్టునిరిక్కలట్లుఁ ప।

త్తనమి దెపాంథులార! యని దారిని బిల్చుచు రాత్రులంత మే।
ల్కొనుకను లోయనంగఁ దగి గోపురరాజభటుండు పాల్చెడిన్॥ ౧౭.

క॥ ఇటులా పురిఁ జొరఁబడి వి। స్ఫుటదీప స్తంభ హర్మ్య భూతి విరాజ।
త్పటు రాజమార్గముం గని। వటువులు ముదితాత్ములగుచు వాకొనిరిదగన్॥ ౧౮.

సీ॥ చలువరాల బెడంగు తులకించు తెలి మెట్లు గాఁగిళ్ల కణఁగ నికంబములును।
లలిదోరమిరు కెలంకులను బచ్చలనీనుతలి రాకుటనఁటిచి త్తరువు మెఱయు।
వరుసతీర్చినయిండ్ల వాకిళ్లముంగల ముగ్గులు ముత్తెంపు నిగ్గులొలయ।
మిన్నంటునవి బోలె మేడలపై గ్రాలు విరియాడు సిడములు సిరులు గులుక।
కాచమణి పరివేష్టిత కాచపాత్ర। దీవ్య దురుదీపకళికా తతి ప్రకీర్ణ।
చిత్రవర్ణీకృత ప్రభాస్నిగ్ధ కుడ్య। భాసురములహ! గృహపురోభాగములిట॥ ౧౯.

క॥ అనుచున్ వారు శివాలయ। మును జేరి ప్రదక్షిణములు పొనరుచునుండన్।
జను దెంచె వృద్ధ భూసురుఁ। డనయము శివపూజసేయు నతఁడచ్చటికిన్॥ ౨౦.

తే,గీ॥ వచ్చి వారిని జూచి తద్బ్రహ్మకళయు। ముఖవికాసముఁ బరికించి ముదితచిత్తుఁ।
డగుచు భూమీసురశ్రేష్ఠుఁ డాదరమున। నడుగు వడుగుల హృదయముల్ హర్ష మొంద॥

ఉ॥ బాలకులార! మిమ్ముఁ గని పాయని స్నేహముఁ బూనినున్నమన।
బేలొకొ మీ శుభస్థితుల నెంచఁ గోడం గెను, దల్లిదండ్రులే।
ప్రోలుననున్న వారు మిముఁ బొందు పథశ్రమ మేలగల్గెనా।
మూలముఁ దెల్పుడన్న విని మ్రోలకు వచ్చి తదగ్రజుండనున్॥ ౨౨.

తే.గీ॥ భూసురవరేణ్య మావృత్తమును వినుండు। తల్లిదండ్రులు జీవింపఁ దనరు నట్టి।
భాగ్యమబ్బునె యెందు నిర్భాగ్యులకును; । దెలియుఁగా మీకు మాళవదేశమనఁగ॥

మ॥ అతిథివ్రాత నిషేవనావన సపర్యా దక్షుఁ డధ్యాపకో।
ర్జితచిత్తుండసమాన మానధనుఁ డుర్వీదేవతా వర్గ సం।
చితచూడామణి శాంతిమంతుఁ డటమించెన్ యజ్ఞసేనాఖ్యుఁ డీ।
క్షితుఁ డెల్లప్డు స్వజాతినీతి పరుఁడై శ్రేయంబ మేయంబుగాన్॥ ౨౪.

తే,గీ॥ అతని సుతులము మేము నెయ్యము దలిర్ప। నతని కడ నించుక భ్యసించితిమి విద్య।
యిపుడ యనఘుఁడు మాదురదృష్టవశత। మాసమాయెను గాలధర్మంబునొంది॥ ౨౫.

తే,గీ॥ కరుణ వినవయ్య నా పేరు కాలనేమి। వీఁడు నా యనుజన్ముఁడు విగతభయుఁడు।
శాస్త్రములు మేము చదువంగ సరగని చటి। కేగుదెంచితి మిదియు మావృత్తమంత॥ ౨౬.

చ॥ అనవిని భూసురప్రముఖుఁ డర్మిలిఁ బల్కెఁ గుమారులార! ప।
ట్టణమున నందు రేని ప్రకటంబుగ మీకు సమస్త శాస్త్రిచిం।

తనమొనగూర్చెదంబగువిధంబువనిచ్చుట నేను తేనిప్రా।
పునమనుపండితప్రకరముఖ్యుఁడశాస్త్రవిచారశీలుఁడన్॥ ౨౭.

క॥ భూపుఁడువల్లభశక్తియుఁ । గాపురుషులనణఁగఁద్రొక్కఁగాదక్షుండై।
కాపులఁబ్రోచుచురామమ । హీపతిగతిఁబ్రాజ్యరాజ్యమేలుచునుండున్॥ ౨౮.

క॥ అనియిట్లువృద్ధవటుగుల । మనములనాహ్లాదమడరమన్ననలమరం।
గనువెంటఁబెట్టుకొనిచని । తనయింటఁబ్రవేశపెట్టెధార్మికబుద్ధిన్॥ ౨౯.

మ॥ ధరణీదేవతనూజతల్లజులుప్రోత్సాహంబునన్ విద్యకో।
సరమైయిచ్చుటికేగుదెంచియొకయొజ్జంజేరియున్నింటనే।
ర్పరులై మించఁగవారికిర్వురికిసంప్రాప్తానుకూలుండు భూ।
సురుఁడిచ్చెన్ సువివాహవేళఁదనయాచూడామణీయుగ్మమున్॥ ౩౦.

తే,గీ॥ అంతసోదరులిరువురాయబ్జముఖులఁ । గూడియుండిరిభావజుగోడెలుఁగక; ।
చాలనీష్యాపరుండైనకాలనేమి । పరులసంపదకోర్వక పరభసమున॥ ౩౧.

క॥ శ్రీదేవినిగూర్చితపం । బాదరణీయముగఁజేసియావిర్భూతా।
మోదంబునదదుచితహే । మాదిసకలనియతనిష్ఠలన్నియుసలుపన్॥ ౩౨.

సీ॥ తొలకరిమెఱుపులఁదులకించునెమ్మేను వెన్నెలతెలిచీరవిందుసేయ।
జేపట్టువిరిసినచెందమ్మితేకులుముంజేతికాంతికిమురువుగొల్ప।
వెలియేనుఁగులజంటనింజామరలువేయఁబసిఁడితామరగద్దెమిసిమిదేరఁ।
దొలుతమవ్వపుఁబాల్కడలిపుట్టువెలిగించియులరఁగఁజిలువవ్వలంకరింప।
స్ఫారదమృతంబుఁగురియుప్రసన్నదృష్టి । మిగులఁబ్రోత్సాహమొసగునెమ్మొగముదనర।
గాలనేమికిఁగన్పడికరుణతోడఁ । బలుకుశ్రీదేవియతనికిఁబ్రమదమెసఁగ॥ ౩౩.

చ॥ కలుగునభీష్టసంపదలఖండమహీతలరాజ్యభారమున్।
వెలయువహింపనర్హుఁడుప్రవీణుఁడుపుత్త్రుఁడుపుట్టుఁగానియా।
వలనగునంతమందుసరివారలునవ్వఁగఁజోరమృత్యువే।
కలుషమతిందపంబునతిగర్హ్యమటంచుఁదలంపకుండుటన్॥ ౩౪.

ఆ॥ ఆమెయిట్లుచెప్పియంతర్హితంబైన; । ఘనతకెక్కఁతనదుకలిమియందు।
దినదినాభివృద్ధిననుభవించుచునుండు । కాలనేమిసతియుగర్భమూనె॥ ౩౫.

శా॥ రాజీవాక్షికిగర్భచిహ్నములుపూర్ణంబైవిభాసిల్లఁదే।
జోజాలంబుపితామహాండరజనీజ్యోత్స్నానురూపంబునన్।
రాజిల్లన్ సుముహూర్తమందుసువర్షంబొప్పుచుండంగసాం।
పైజన్మించెనుఁబుత్త్రుఁడత్యధికసౌభాగ్యాంగరేఖోన్నతిన్॥ ౩౬.

మ॥ తనయుండుద్భవమైనబంధుయుతమిత్రశ్రేణిమోదించెఁద।
జ్జనకుండాఢ్యుఁడుకాలనేమికడునుత్సాహంబుమైఁబొంగిమిం।
చినలక్ష్మీవరసంభవుండగుటచేశ్రీదత్తుఁడంచాహ్వయం।
బొనరించెన్మతిపెంచెడింభకునిమోహోత్కృష్టతన్జాగ్రతన్॥ ౩౭.

చ॥ వసుసగనర్భకుండుపనయంబునదానుపనీతుఁడౌచుని।
ష్ఠురతరశస్త్రశాస్త్రములకడున్వడినేరిచిముష్టియుద్ధమం।
దుదుగఁదేటిమల్లరణమందుజగంబుననద్వితీయుఁడై।
పరగెనుక్షాత్రధర్మములబ్రాహ్మణుఁడయ్యువరంబుపెంపునన్॥ ౩౮.

తే-గీ॥ కొంతకాలముకొడుకుతోసంతసంబుఁ। జెందివఱలుచునుండనాశివిషంబు।
కఱవస్వర్గముఁజేరెనుగాలనేమి। సోదరుననుంగుపెండ్లముసుగుణవతియు॥ ౩౯.

ఆ॥ అంతవిగతభయుఁడుచింతచేవైరాగ్య। రసమునానియతరరాష్ట్రములకు।
యాత్రసేసెఁదీర్థయాత్రాభిలాషుఁడై। వనటనింటనుండవశముగాక॥ ౪౦.

ఉ॥ పల్లభశక్తిపుత్రునకవారణబాహుబలోన్నతుండుసం।
ఫుల్లయశస్సరోజుఁడగుభూమిసురాత్మజుచెల్మిగూర్చెఁజే।
రల్లినరీతివిప్రుఁడునహర్నిశముంజెలికానితోడభా।
సిల్లుమనోవికాసమునశేషమనీషయువృద్ధిచెందఁగన్॥ ౪౧.

తే-గీ॥ వానికిసుపుత్రక్షత్రియబాహుశాలి। వజ్రముష్టులపంతికావాసజనులు।
నీతిమంతులుముదముతోనెయ్యులైరి। బుద్ధిశాలులైమెలఁగిరిమువ్వురెలమి॥ ౪౨.

తే-గీ॥ బలవిశారదులగువ్యాఘ్రభటుఁడుపేంద్ర। బలుఁడునిష్ఠురకుఁడుమహాబలుఁడుననఁగ।
మంత్రిపుత్రులుతాముగామచ్చికలరఁ। జేరవచ్చిరిశ్రీదత్తుచెలిమిఁగోరి॥ ౪౩.

క॥ అంపఱువిక్రమశక్తిని। దండడిగొనితిరుగువారిదయితముహెచ్చన్।
బందువులమించియుండిరి। కందళితామోదమొప్పఘనతదలిర్పన్॥ ౪౪.

మ॥ ఒకనాఁడందఱువర్షకాలమునవాతోద్ధూతజీమూతబృం।
దకకించిజ్జరతాతపాకలితసంధ్యాకాలగంగానదీ।
నికటోర్వీజకులాయనిర్గతఖగానీకాంకకోలాహలాం।
తికఫుల్లోత్పలవాసనాలహరికానేత్రోత్సవాసక్తులై॥ ౪౫.

తే-గీ॥ అరిగియొడ్డుననిసుకయందాడుచుండి; । రపుడువిక్రమశక్తివయస్యులతనిఁ।
గేళికానృపునిగనిల్పిలీలఁగాంచి। యధిపుఁజేసిరిశ్రీదత్తువతినిహితులు॥ ౪౬.

క॥ అంతకవిక్రమశక్తిహృ। దంతరసంజాతలసదహంకారేర్ష్యా।
క్రాంతుఁడయిభూసురుంగని। పంతంబునఁబల్కెనిట్లుబాహుజుఁడోటన్॥ ౪౭.

ఉ॥ దాపున నీడు లేఁడ యిమదంబున నెంతయు విఱ్ఱవీగు నా।
బాపనకుఱ్ఱవానిఁ బృథుబాహుబలోన్నతి చూపి యేపునన్।
ద్రోపడి మల్లయుద్ధమునఁ ద్రొక్కుడు రమ్మను మీసలున్న చో।
బాపురె! బిచ్చమెత్తుకొను పాఱునకింతటి భాగ్యముబ్బునా॥ ౪౮.

తే-గీ॥ అనుచు గర్వించి పదరుచు నతని సంగ । రంబునకుఁ బురికొల్పుచు రమ్ము టంచు।
నీద్వ శ్రీదత్తుఁ డాత్మ సహింపలేక । సమ్మతించెను బోరికి సత్తు మెఱయ॥ ౪౯.

సీ॥ తొడలు తట్టుచు బొమల్ ముడివడ మూఁపులు కుప్పించి బాహువు లప్పళించి।
వలకేలు వలకేలు మలయించి సాగించి డాచేతు లొయ్యొయ్య నాచికొనుచుఁ।
గాళ్ళ చిక్కులు గొల్పి కాసెలు మొండిపట్టులఁ గ్రుచ్చి తాళించి వలను పడఁగఁ।
గ్రింద మీఁదులు పొర్లి కేకెత్తు మచ్చరంబు సెకొల్ప నొండొరుల్ మసలి మసలి।
కడఁగి మల్లాడి మల్లాడి గడలుకొనెడు । పంతమాడుచుఁ బట్టిన పట్టు విడక।
చుట్టుఁ జెలికాండ్రు కేకిసల్ గొట్టుచుండ । బిట్టు దిట్టు లిర్వురు పెనఁగి రపుడు॥ ౫౦.

మ॥ బలిమిన్ గహ్వరసామ్యకక్షగతభూబహ్వాగ్ర్యముఖప్రేష్ఠదో।
ర్వలభిద్గ్రస్తసుకచ్ఛజాంఘికపరిష్వంగాచలాచూర్ణమ్ము।
త్కాలితాడంబగగాత్రకుండయి మహోధ్వాంతంబు నిండంగని,
ర్గజ్వలుఁడై విక్రమశక్తి యోఁజుపడి స్వస్థానంబుఁ జేరెన్ వడిన్॥ ౫౧.

ఉ॥ అప్పటినుండి బాహుగణమందు జయోన్నతిఁ బొంది మేటియై।
యొప్పెడు మేదినీసురునకోర్వక శత్రుజిగీష నిచ్చలున్।
ముప్పిరిచెంద డెందమున మూర్ఖుఁడు విక్రమశక్తి వైరముం।
దప్పక పూని క్రూరశపథంబు సెలంగ మెలంగు నీచుఁడై॥ ౫౨.

ఉ॥ విక్రమశక్తికిన్ వెఱచి విప్రశిఖామణి యప్పుడే సుహృ।
చ్చక్రము గొల్వ వెల్వడి విషాదము చిత్తము నిండి పొర్ల నా।
యక్రమవంతుఁడౌ ధరణిపాత్మజు క్రూరత నెంచి యొంచియా।
చక్రిసతిన్ నుతింపుచు ప్రశాంతిని బొందుచు నేగ నొక్కెడన్॥ ౫౩.

సీ॥ ఘనఘనాఘనరాజి గలమింటఁ దళుకొత్తు లలితసౌదామినీలత యనంగఁ।
బ్రకటతమస్విని పర్వతశిఖరంబుఁ బ్రాకు జ్యోతిర్లతా ప్రభ యనంగఁ।
దమిమధ్యమధ్య మేఘముల బాఱుల డాఁగి నిక్కు పూర్ణిమ సుధానిధి యనంగఁ।
కైటభారాతి వక్షమునందుఁ గలశాబ్ధిరమ యిమిడి యుంచు కేళి కౌరమ యనంగ।
నూహ గొల్పుచు గంగాప్రవాహమందుఁ । దరుణి యొక్కర్తు కేశబంధము వదలఁగఁ।
గొట్టుకొనిపోవుచుండెడు తట్టు చనుచుఁ । జూచె శ్రీదత్తుఁ డప్పుడా సుదతిఁ గలిని॥ ౫౪.

మ॥ అసితాబ్జేక్షణపాటుఁజూచికరుణాయత్తైకచిత్తుండుభూ।
మిసురగ్రామణివేడితత్తటమునన్ మిత్రౌఘమున్ నిల్పితా।
వెసనాగోష్ప్రప్రవాహమందుడిగితద్వేణీభరంబీడ్వనా।
బిసజాక్షీమణితోడఁదానుమునిఁగెన్ వేగన్ ఝరీసంతతిన్॥ ౫౫.

తే-గీ॥ వనితవెంట నెచెలి కాఁడువఱదయందు । మగ్నుఁడై పోవదుఃఖాబ్ధిమగ్నులగుచు।
నితరమిత్రులుయోచించియేచటనైనఁ । దేలునోయంచు వెదకుచుఁదివిరిచనిరి॥ ౫౬.

శా॥ శ్రీదత్తుండటుచొచ్చిలోనజలమున్ సీమంతినీరత్నమున్।
బ్రాదుర్భావవిహీనతంబొరయుఁదాఁబ్రాగల్భ్యసంధానుఁడై।
మోదోత్పత్తిసెలంగఁజూచెగిరిరాట్పుత్రీశ్వరాగారమున్।
వేదబ్రహ్మవిచారమున్ సురవధూవిఖ్యాతశృంగారమున్॥ ౫౭.

ఉ॥ పౌరనితంబినీరచితభద్రసుధాయణమ్ముత్తికాంకిప్రా।
కారతటాకనవ్యసహకారపలాశసుకాంశ్యకింకిణీ।
భారకవాటశైలవృషభస్థవిరాజితచంద్రశేఖరా।
గారముసొచ్చిశంకరునిగాంచినిగొల్చెనుసంభ్రమంబునన్॥ ౫౮.

మ॥ కలకంఠీశుకశారికాక్రమితశాఖాసంఘనాదార్భటీ।
చలితోర్వీరుహగోస్తనీఫలగుళుచ్ఛస్పృష్టవల్లీలస।
ల్లలితాగారముఖాంగణాంబుకణముక్తావృష్టిలీలన్ మహా।
సలిలోద్ఘాటనయంత్రసంతతులతోఁజంద్రోపలాకీర్ణతన్॥ ౫౯.

ఉ॥ రాజిలుపూవుఁదోఁటనలరాత్రిపయుండెను దెల్లవాఱసం।
ధ్యాజపనిష్ఠలంజలిపెఁ,దామరసాక్షియువచ్చెశంకరీ।
పూజకుఁజందనాక్షతలుపుష్పాడితేనెపసిండిగిన్నెలన్।
జాజులనింపిపెంపెసఁగసాంద్రవినిశ్చలభక్తిపెంపునన్॥ ౬౦.

సీ॥ పసపాడిపన్నీటమిసిమిపిసాళించు మేనబంగరుచాయ మెఱుఁగుదోఁప।
జిగిబిందుచెంగావిచీరక్రొమ్ముడిగట్టి నవకంపువెలిపట్టురవికతొడిగి।
క్రేలుకీల్గంటుపైజాఱువాగేదంగిలో ఱేకుఁగొనలింతజాఱముడిచి।
లక్ష్మీకళల్ గుల్కులావణ్యమునకెక్కుసమయసౌకర్యభూషలుధరించి।
దిద్దిదిద్దనికస్తూరితిలకమమర । జిలుగుఁబయ్యెటకొంగుఁబసిండిగిండి।
యలకుఁగప్పినపల్లెరమందిసరగ । వచ్చిభక్తిమైగౌరినిబ్రస్తుతించె॥ ౬౧.

చ॥ నళినదళాయతాక్షితొలినాఁటివెలందియటంచెఱింగితా।
మెలఁగకయూరకుండెనటుమీదఁదలోదరిపార్వతీపతిం।

బొలుపుగఁబూజసేసిగిరిపుత్రిభజించిగృహంబుఁజేరఁగా।
వెలువడె,వెంటనంటెనలవిప్రశిఖామణియున్‌రయంబునన్॥ ౬౨.

చ॥ సదనముఁజేరిబ్రాహ్మణునిసారసలోచనగాంచిసిగ్గుమై।
వదనమువాంచిచేడియలువావిరిగొల్వఁగమంచమెక్కెనే।
త్రిదళములందుబిందువులుదట్టములైనిలువంగనేడ్వభూ।
త్రిదశుఁడుజాలినొందిమదిఁదిన్నఁగనామెనుజూచియిట్లనున్॥ ౬౩.

చ॥ చెలువ! యిదేమియిత్తెఱఁగుచెప్పుమయేడువనేలసోనలై।
యొలికెడునశ్రువుల్దుడువనొప్పదెయక్కటమోమువిన్ననై।
చెలువువొఱంగఁజొచ్చెసరసీజముఖుల్మదిఁగుందఁజన్నెనా।
వలనఘటిల్లుకార్యమెదవంగలదేనినెఱుంగఁదెల్పుమా॥ ౬౪.

తే-గీ॥ఎవ్వతెవునీవు! పేరేమి! యిందువదన! । యనుచువిప్రుఁడుమధురోక్తులనువుపడఁగ।
బూర్వవృత్తాంతమడుగనాపువ్వుబోణి । కరుణచిగురొత్తఁగాఁబల్కెగద్గదమున॥

చ॥ క్షితికులసార్వభౌముఁడతిధీరుఁడుమాకుఁబితామహుండుభూ।
నుతబలిచక్రవర్తికృపణుండగువెన్నునిచేతమున్నుశా।
శ్వతముగబందిపెట్టఁబడెఁ,జచ్చెనుమాజనకుండుభక్తిచే।
వెతలుమనంబుఁజొచ్చిపలవింపఁగఁజేసెడుభూసురోత్తమా॥ ౬౫.

చ॥ నలువురుతోడబుట్టువులునాకు,మురారిప్రతాపవంతుఁడై।
నెలఁతలమ్ముఁబోఁదఱిమినీచతసింగమునొక్కదానిఁగా।
వలిపురిమ్రోలనుంచె;నరవాహనుశాపముచేతసింగమై।
యలమటనొందుచుండెఁడొకఁడామృగరాజముకంటెనింతఁగన్॥ ౬౬.

తే-గీ॥ నాదుపేరువిద్యుత్ప్రభనాఁజెలంగుఁ । బట్టణముఁజేరనెద్దియుపాయమంచు।
వేడనెన్నఁడుదయగల్గివీనులలరఁ । బల్కెనాతోడనిట్టులుభవ్యమతిని॥ ౬౭.

తే-గీ॥నరునిచేబాహురణమందునలిగియోడి । పోవసింగంబుశాపవిముక్తిఁబొందు।
ననినమాటలుమదినెన్నివనటమాని । దానికైతెచ్చితినిమిమ్మునానవేంద్ర॥ ౬౮.

క॥ మృగరాజునుగెల్చినయెడ । మృగాంకమనుకత్తియొకటిమీకులభించున్।
దగదానిసహాయంబున । జగములుపాలింపుఁడన్నసంతుష్టుండై॥ ౭౦.

మ॥ ప్రమదారత్నపురస్కృతుండగుమహార్యత్నావతంసంబుయు।
గ్ధమునన్శాపముతీఱునట్లుదగశ్రీదత్తుండుగెల్వఁగృపా।
ణముయత్నుండుకృతజ్ఞుఁడైయతనికానందంబుతోనిచ్చిమా।
యమునొందంబురిఁజేరిరప్పుడువిదర్హర్షామృతంబానుచున్॥ ౭౧.

క॥ తరుణీమణివిద్యుత్ప్రభ । పురముఁబ్రవేశించిపిదపఁబ్రోత్సాహమునన్ ।
ధరణీసురునకునొకవిష । హరమగునుంగరమునిచ్చియందున్నతఱిన్ ॥ ౭౨.

ఉ॥ ఇంతినిగన్నులారఁగనియేకటఁబూవిలుకానికూళచే ।
నెంతయుఁగుందుమందనివియేదినవిప్రకుమారుజాడఁడా ।
నంతయుఁజూచికన్నియనయంబునదగ్గరనున్నడిగ్గియన్ ।
సంతసిలంగఁగ్రుంకులిడిచయ్యనరమ్మనియానతిచ్చినన్ ॥ ౭౩.

తే,గీ॥ మజ్జనముసేయునప్పుడుమకరభయము । గలుగకుండుటకై చేతఖడ్గమంది ।
జలకమాడినమేలనిచంద్రవదన । చెప్పపుచ్చుటయునతండుచేసెనట్లు ॥ ౭౪.

ఉ॥ స్నానముసేయుచున్ గగనశైవలినీతటమందుమిత్రులం ।
బూనికతోడడించివెసబోటినిగట్టునఁజేర్పనీదుచో ।
దానునుమున్గినట్టియులతావునఁదేలుటఁజూచియోసిదు ।
ర్మానిని! మోసపోతిఁగదమాయముసేసితిగాదెరక్కసీ ॥ ౭౫.

తే,గీ॥ అనుమవగచుచుసహచరులాఱుగురిని । వెదకిదిశలెల్లనింటికివెడలునతఁడు ।
నిష్ఠురకుఁడనుస్నేహితునెయ్యమలరఁ । గాంచియితరులనడిగెనుగాంక్షఁజేసి ॥ ౭౬.

క॥ కొనిచనిసంకేతస్థల । మునకున్ నిష్ఠురకుఁడచటఁబూర్వప్రవృత్తాం ।
తనికరమతనికిఁదెల్పఁగ । వినయముతోనిట్లుపల్కెవినుతహితుండై ॥ ౭౭.

ఉ॥ నీవటుగంగలోమునిఁగినెయ్యురమమ్ములఁబాసిచన్నమే ।
మావలఁజుట్టియెయ్యెడలనారసిచూచినఁగానలేకయొం ।
తోవెతలంగృశించిబహుదూరముపోయివయస్యులందఱున్ ।
జావఁబ్రయత్నమొందిరియొరజార్చినకత్తులుచేతఁబూనినన్ ॥ ౭౮.

శా॥ "ఓహోబాలకులార! సాహసపుటుద్యోగంబులన్ మానుఁడీ ।
స్నేహాధిక్యుఁడుభూసురోత్తముఁడుమీశ్రీదత్తుఁడత్యంతమున్ ।
దేహారోగ్యతనున్నవాఁడగుటనేతెంచున్ సదేశంబసం ।
దేహంబేటికి" నంచదృశ్యవచనానీకంబువీనుల్ చొరన్ ॥ ౭౯.

ఉ॥ అచ్చెరువొందియందఱుగృహంబులకేగెడుమార్గమందువే ।
వచ్చుచునుండుబ్రాహ్మణుఁడువారిగమాదిశదారసించియో ।
నెచ్చెలులారమీపురికినేఁడరుగంగసుఖంబుగాదుమీ ।
వచ్చినత్రోవనేగుఁడుధ్రువంబుగమీకొకవార్తదెల్పెదన్ ॥ ౮౦.

చ॥ పరబుధబృందవందితుఁడువల్లభశక్తిగతించెఁ, బాటలీ ।
పురికభిషిక్తుఁడయ్యెవిభుపుత్రుఁడువిక్రమశక్తివాఁడనం ।

తరమధికారియైకినుకతద్దయు నోపఁగఁగాలనేమిమం।
దిరమునకేగి నిన్న కడునీచమతిం బలికెన్ ధరామరున్॥ ౭౧.

శా॥ ఓరీ బాఁపఁడ! పుత్రుఁడేడయ నిదర్పోద్రేకతం బల్కునా।
ధీయుండద్భుతమొంది లేఁడనఁగ నెంతే క్రోధచిత్తంబుతో।
నోరీవానిని వాఁడిపెట్టెదవటంచుక్కోఁడు కంపించిదు।
ర్వారాసూయ సెలంగ బ్రాహ్మణుని జంపం బంచెఁ బాపాత్ముఁడై॥ ౭౨.

తే.గీ అట్లుకోపముతో విభుఁడడుగఁగాల । నేమిసుతుదాఁచినాఁడను నేరమునకుఁ।
గొంతవేయుటఁ దెలియుంగ గుండెలవిసి । తరలె నాతనిభార్య యుఁదక్షణంబ॥ ౭౩.

చ॥ అదిమొదలాధరాధిపుఁడహంకృతిఁ జావలదేశమంతటన్।
వెదుకఁగఁబంచెఁ జంపుటకు విప్రకుమారుని వానిమిత్రులన్।
ముదిమదిలేక యచ్చుటికిఁ బోఁదగదన్న వయస్యులెల్లరుం।
గదిసి విచారమొంది ఖలుఁ గార్యముఁ జింతనసేసి పెద్దయున్॥ ౭౪.

ఆ.వె॥ నీకుఁ దెలుపవన్ని నియమించియిచ్చట । నుండుమనుచువారలుజ్జయినికి।
నేగిరటకుమనయు వేగమెచనుపము । రమ్యనంగనతఁడు సమ్మతించె॥ ౭౫.

క॥ జననీజనకులమరణము । వినిదుఃఖమునొందితాను వేఁబగదీర్పం।
జనువానివలెనతఁడుపి । క్షణయులు ఖడ్గంబుమీఁదసారెకుఁజూచున్॥ ౭౬.

సీ॥ పసిబిడ్డగానుండి పాలకేడ్చినవచ్చి తజీఁజూడిచన్నిచ్చుఁదల్లిగాదె।
తలనొచ్చినను బాదతలము నొచ్చినఁ బోచుఁదమి వెజ్జురాలౌచుఁదల్లిగాదె।
తప్పుత్రోవఁబుత్రొక్కఁదండించి సుద్దులుదగఁజెప్పి మన్నించుఁదల్లిగాదె।
పనిమీఁదఁబోయి వచ్చినవానికడుపారఁదగినయన్నముఁబెట్టుఁదల్లిగాదె।
తల్లిలేనట్టి నిర్భాగ్యదశఁజరింప । నెండలోనున్న నీడకు నేగుమంచు।
బిలుమవారెవ్వరున్నారు తలఁచిమాడ । నక్కటాపోయెనాయని యడలునతఁడు॥ ౭౭.

శా॥ హాతండ్రీ! యిటులౌనె కాలగతి యాహా యేమిపాపంబొనీ।
వాతీవ్రంబగుమృత్యువుంబొరయ నేమంచప్డుదుఃఖించితో।
వ్రాఁతల్ మాన్పఁగ నేరికిన్ వశము నీవాఁడంచు నేనుంటకే।
దీతార్కాణముతండ్రిదుర్మరణమీక్షింపంగఁగల్గెంగటా॥ ౭౮.

మ॥ శనయుల్ గల్గుటకున్ ఫలంబు యిదిమిందంద్రుల్ పటుత్వంబలిన్।
వనటంజెందక జీవనంబెనయఁగా వర్ధిల్లుటేగాదెమా।
జ్జనకుంబోవఁగ నూచనై తినకటా దైవంబ పాపిన్ సుమీ।
యని శ్రీవత్సుఁడు పొక్కుచుండునొ సటన్ హస్తంబుగీలించుచున్॥ ౭౯.

ఉ॥ ఆలలనామణీసహితుఁడై సురశైవలినిన్ మునింగిపా।
తాళమునందుఁ జొచ్చుట మొదల్ గల సంగతి సెప్పి మంచికై।
కాలము వేచియుండి నిజఖడ్గముఁ బూనివయస్యులుండునా।
ప్రోలును జేరఁగా నతఁడు పోయెను మిత్రునితోడ ధీరుఁడై॥ ౯౦.

చ॥ వెసలిన వారలిర్వురును విక్రమశక్తి దురాత్మునెన్నుచున్।
నడవఁగ మార్గమందుఁ "గయుఁడన్నుఁ గావరె" యంచు దైన్యతన్।
బడఁతియొకర్తయేడ్వఁగని బాడబుఁడంతదయార్ద్రచిత్తుఁడై।
జడియకుమంచు వృత్తము విచారణసేయఁగ నామెయిట్లనున్॥ ౯౧.

ఉ॥ బాడబవంశరత్నమ! కృపానిధి! పోవుచు మాళవంబుకై।
నేఁడు పథంబు దప్పితిని నెమ్మది సుంతయు లేదు నన్నుగా।
పాడితివేని నీకగుశుభంబని పల్కుచు విన్నఁ బోవునా।
చేడియ నాదరించుచు సుశీలుర బ్రాహ్మణులధ్వనీనులై॥ ౯౨.

చ॥ పొలఁతిని వెంటఁబెట్టుకొని పోవుచు వేఁడి వెలుంగు తాపమం।
దలసిల తాంగి దూరము ప్రయాణముసేయ నశక్తకాఁగవా।
రలుబసచేసి యప్పుడొక గ్రామమునం బరితృప్తిసుప్తులై।
నిలిచిరి రాత్రియచ్చట నెనిట్టలమైన శ్రమంబు వీడఁగన్॥ ౯౩.

ఆ, వె॥ అర్ధరాత్రమందు నాకస్మికంబుగ, । నిష్ఠురకునిఁ జంపి నీరజాక్షి।
పలలభక్షణమునఁ జెలఁగ, శ్రీదత్తుండు । జూచి ఖడ్గమంది లేచి నిలువ॥ ౯౪.

మ॥ కలకుంగోలలుబుట్టినాసికయుఁ జిక్కంబాలునుర్వల్ పొరిన్,।
వెలుపుం గొల్పెడు మాంసఖండముబలెన్ వ్రేలాడు పెన్మోవి, క
ట్టలుతం దూలెడు వెంట్రుకల్ భ్రమరకీటన్యాయమానట్లు మా।
పలమాప్పచ్చెడు ఘోరరూపమునఁ గన్పట్టెన్ వధూరత్నమున్॥ ౯౫.

చ॥ నెలఁత వికారరూపమున నిల్చిన సాహసధైర్యమంత్రస।
ద్బలమున భూసురుండు నన పాయతశౌర్యవిజృంభణక్రియా।
కలన నిశాటిపైఁ గదిరి గాఢము గాన పసవ్యహస్తమం।
దలవడు నట్లు భీకరమృగాంకముఁ ద్రిప్పుచెదిర్చెరంహుఁడై॥ ౯౬.

చ॥ కహకహనవ్వి నిప్పులొలుకంగను క్రేవలఁ గొల్మసంగి పెన్।
గుహఁదమకించు నోరెడసి ఘోరపుఁజేతుల నెత్తి పైకొనం।
దహతహపాటు నాటుకొనఁ దారొక్కనిమారొక్కనిధిక్కరించిపీ।
కహత మొనర్ప రక్కసి శిఖండల వ్రయ్యఁగఁ బట్టెఁ బట్టినన్॥ ౯౭.

సీ॥ కార్ష్ణాగురుల్ వలపించుకటికచీఁకటివిచ్చిజంబీరఫలకాంతిచఱచెమేన।
నిప్పులీనెడురక్తనేత్రయుగ్మము పంచబాణునారాచంబుభాతిఁదనరెఁ।
గర్కశాననరుచుల్ కఱఁగిపార్వణచంద్రచంద్రికాస్ఫురణంబుసరగఁదాల్చె।
శర్కరాస్థలిఁబోలుచరణంబులామ్రపల్లవరాజిఁబురణించుచవివహించె।
నిట్లుకోమలవిగ్రహంబిరవుగొనఁగ । రామచంద్రపదాహతవామనయన।
పగిదిరాక్షసితనదుశాపంబుతీఱఁ । బలికెఁగరములుముకుళించిభయముగొంచు॥ ౯౮.

శా॥ అన్నా! శాంతివహింపునేనసురకన్యంగానురక్షించియీ।
నన్నొక్కింతవినంగఁదేటపడునైనంబెల్ల, మున్నోరిసం।
పన్నుండైనకుబేరుసత్సదవివిశ్వామిత్రుఁడుగ్రప్రభల్।
విన్నల్ ముట్టఁదపంబుసేయుతఱిఁదద్విఘ్నార్థమైశ్రీదుఁడున్॥ ౯౯.

చ॥ ననుఁబురికొల్పఁగామునిసనాథునిమ్రోలఁజరించిభాసురాం।
గనవవిలాసచేష్టలకుఁగైవసమొందకనాదుటక్కులె।
ల్లనుమొగిఁబొల్లులౌటనుదలంచికలంగుచునెట్టకేలకా।
తనిభయపెట్టిమాతమనిదాల్చినభీకరరూపమంతటన్॥ ౧౦౦.

ఉ॥ దానినిజూచిక్రుద్ధుఁడయితాపసవర్యుఁడునప్పు "డోసి! దు।
ర్మానినియెంతచేసెనరమాంసముఁదింమనిశాటివైకడుం।
బూనివసింపుమంచునిటమున్ శపియించిపెఱుందనీవునా।
దైవసిగన్ గ్రహించినరయంబునశాపవిముక్తియౌ"నసెన్॥ ౧౦౧.

ఆ, వె॥ గనుకనిట్లునాకుఁగల్గెరక్కసిరూపు । పట్టణంబునకట! పొట్టలోనఁ।
బెట్టుకొంటి, నిపుడగట్టుసేరితినీదు । కరుణనెద్దియైనవరమువేడు॥ ౧౦౨.

మ॥ అనశ్రీదత్తుఁడుసాదరంబుమెఱయి "భామా! వేఱునాకేలచ।
చ్చినయీనాచెలికాఁడువేగమగుడన్ జీవించినంజాలుఁబో"।
యననట్లెయగుఁగాకయంచువెసమాయంబైన, నెయ్యుండులే।
చెనుబూర్ణాకృతినిద్రమేల్కొనినవాసిన్ సౌఖ్యమేపారఁగన్॥ ౧౦౩.

ఉ॥ అత్తఱిసఖ్యులిర్వురుసమంచితరాగవిలాసులైరి; శ్రీ।
దత్తుఁడునబ్బురంబెసఁగధర్మపరీతమనోవిచిత్రసం।
పత్తిసెలంగనిష్ఠురకుఁబాయకయానులునాఁడువేఁకువన్।
సత్తురుబైలుదేఱినడసాఁగఁగవేగమహృష్టచిత్తుఁడై॥ ౧౦౪.

మ॥ తనరాకన్ మదిఁగోరియుజ్జయినినిత్యంబాదటన్ మిత్రులె।
ల్లనుజూపెట్టుకొనంగమేఘుఁడునెమళ్లంబోలెవేవేగడ।

ర్యవమాత్రంబు వసంత సంభాసఁగి మర్యాదల్ దగం జెందిగా।
కో నైనాతిథ్యము బాహుశాలి కడఁ గైకొమ్మంచుఁ బ్రార్థించినన్॥ ౧౦౫.

మ॥ చెలికాండ్రొక్కెడఁ గూడియాతురత నా శ్రీదత్తువృత్తాంతముం।
దెలియం జెప్పుమటంచు వేఁడఁగ డువిస్తీర్ణంబుగా సద్వచో।
లలితాడంబర చాతురీగరిమ నెల్లం జెప్పి స్వస్థంబుమైఁ।
బొలిచెన్ మిత్రుని తల్లిదండ్రులు మనఃపూర్ణంబుగాఁ జూడఁగన్॥ ౧౦౬.

గద్యము॥ ఇది శ్రీ కుప్పుస్వామి ప్రణీతమైన శ్రీదత్తచరిత్ర ప్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీ ద త్త చ రి త్ర.

ద్వితీయాశ్వాసము.

ఉ॥ అంతవసంతకాలసమయంబున దంచెలతాంతపఙ్క్తుల।
త్యంతము పూఁచెఁ, బల్లవవితానము మేయుచు శకుంతసంతతుల్।
పంతము మీఱఁగూసె, సుమబాణుఁడు మేయశరంబులందరా।
ధ్వాంతము సేసె, గంధవహుఁ డంతట నించెను సౌరభంబులన్ ॥ ౧.

చ॥ పరసతనంతభూపుఁడు వసంతమహోత్సవమాచరించెఁదా।
త్పురవరకేళికావనవిభూతిగనుంగొన మిత్రులున్ ధరా।
మరుఁడును నొకప్పుడెంతయు సమంచితనూపవిజృంభితాత్ముల।
కరము చెలంగు చున్ వెడలి కాంచి సుసంచితశోభనక్రియాల్ ॥ ౨.

సీ॥ కన్నెతీఁగలు డాయు కమ్మపుప్పొడి పిడుప్పఁగ గాడ్పుగోవాళ్ల పైగిరయము చూపఁ
పలుకుఁగొమ్ములఁబట్టి నెలఁగు పున్నవకోటి రాచిల్కకొమరాండ్రు రచ్చసేయఁ।
పై పెక్కువిరుల పైగండుతుమ్మెదబారు కోపలేనిపుణాన దేనె గ్రోలుచుండఁ।
గొమ్మకెక్కి తివుంచుఁ గ్రొవ్వి నస్తుకలెత్తి కోయిలలొంటిఁ గొసరి పిలువ।
నంజతంజాయకగిరోయుఁ క్రొంజిగుళ్లు । మాడుబుచుతూ పోవఁగని పెండ్లియాడ క్రాకృతి।
పుష్పఁడిలుకంచి కానసేందిరను గూడి । తనువసంతములాడు వసంతము వహించె॥ ౩.

సీ॥ కేశముల్ సునుబాలుకొన్నెంటు గా వాచిముస వెసమల్లెపూ నరేచి ముసుఁడిచి।
పసుపుమీఱిన పసుంబాలిల్లు నగింపుమిం మటంగెలు నెమ్మెనఁదోషగ।
ఘటియించి కస్తూరి కాగంధతిలకంబు దీప్తహారములు సంధించి మెడను।
నవమాలికాదిబాహ్యములుఁ బూపునఁ బెట్టి తలిరుటాకుల మేటి తరకసంబు।
శాతకాకరభృంగిహంసముపుసైన్య । మెదుటనిల్పి తా కేలఁబుండ్రేక్షుచాప।
మొసఁగఁ బుష్పకిరీటంబు హాయలుమిగులఁ । గపటవస్త్రధుఁడయ్యనుగస్య యొకతె। ౪.

మ॥ ఒకతె నవ్వంగి రతీశువేషమున కొంతో సోంగి భావించి మె।
చ్చుకకసైవ్వచిపిఱుంద బూనిరతి వేషంబొప్ప గాఁదాల్చె తా।
త్ప్రికటద్యోతవిలాసబంధురముదాత్తభ్రాంతరైయు వచ్చెత।
ప్పకనీరాజనమాచరించెఁ గుహనాథాన్వాద్భవస్వామికిన్ ॥ ౫.

మ॥ స్ఫురదిండిందిరగీతికారవచ్ఛటాశోభాలతామండపా।
విరళవ్యాపృతచక్రశాద్వలములన్ వేమాఱుహల్లీసకా।
చరణానందము గ్రోలి జవ్వనులు ప్రచ్ఛన్నప్రదేశంబులన్।
సరసాలాపములన్ రమింతురతివిశ్వాసంబు సంధిల్లఁగన్॥ ౬.

మ॥ నవలావణ్యవిరాజితాంగశుభచిహ్నంబుల్ సెలంగన్ వనో।
భవకాంక్షామహిమంబునన్ బులినసీమాప్రాంత్యమందాడిసు।
త్సవమొప్పన్ వశులై విటీవిటులు రాసక్రీడ క్రీడాచ్యుతిన్।
రవళిన్ నూపురకింకిణీక్వణనముల్ రంజిల్ల శ్రావ్యంబుగన్॥ ౭.

సీ॥ ఒకమూలఁ బ్రథమయుంమనికటధారాయంత్రగళితవార్బిందుసంకులరవంబు।
ఒకచోటఁ బుష్కరయుంమఁ బ్రకటవేశ్యాగంధభరతనాట్యనియుక్తమురజరవము।
ఒకవంకఁ బ్రసరించుసకలయోషాహస్తనిర్గతాంబుశ్రేణినిస్వనంబు।
ఒకచెంతవివధమ్ముసుకరవాద్యవిశేషబహుతరతూర్యసంభావ్యగరిమ।
లలితశుకపికానేకకోలాహలంబు । ముదితజనచర్చరీకసమూహముడరఁ।
బ్రజలబుక్కాఘుసింమారరజము రంగు । లమరవిలసిల్లెనగరకల్యాణవనము॥ ౮.
అంతటఁ శ్రీదత్తుఁడు సుహృ । దంతికమునఁ గాంచె నొక్కహరినీలవిశా।
ద్యంతరవిష్టసఖీజన । సంతతవాచావినోదసరసప్రోషన్॥ ౯.

సీ॥ చిగురాకుజొంపంబుచెన్ను కేలనమర్చి విరిసోయగముగోళ్లఁ బెరయఁజేసి।
కోవమతుమ్మెదచాలు గొనలుక్రొవ్వెదవెట్టి చెందమ్మిఁ గన్దోయి పొందొనర్చి।
ననయు లేఁదీఁగ విన్నాణంబు మైఁగూర్చి గుత్తులు పాలిండ్లఁ గుదురు పఱచి
తొగరు దానిమ్మవిత్తులు పల్వరుస నిల్పి చిలుకపల్కులఁ బల్కుఁ గలిమిఁ బ్రోచి।
చారులావణ్యమూర్త్న వసంతలక్ష్మి । రూపుగైకొనె ననఁదనరారుచిరజింమ।
సుదతి బింబకి యనుభూపసుతమృగాంక । వతిని గన్గొనె శ్రీదత్తుఁ డతిముదమున॥ ౧౦

చ॥ కనుఁగొని యంతమన్మథవికారము వోఁపఁగ నెప్డుతన్నుఁ జూ।
చునొయనుభ్రాంతి మైకలఁగి చూడ్కులు త్రిప్పక మాచుచుండెన।
వ్వనిత యుదైవికంబుగని వాలియొనర్చెదు నిగ్గుజూపులన్।
దని యుకచూచెనిట్లు విదితంబుగ నిర్వురొకళ్లొకళ్లపై॥ ౧౧.

చ॥ పఱపెఁసు మాపుఁ దూపుల ప్రభావము చేతనొకింత యూఁగుచున్।
మఱిమఱి నొంచు నంచు మననుమానమునన్ గడకంటి మాపురే।
త్తెఱనను రాగమున్ దెలుపుతీరున మెల్లఁగ నప్పుడప్డుత।
త్తఱిమున రాఁగ నిల్పిరి పదంబులు డెందములందు గట్టిగన్॥ ౧౨.

చ॥ ఇటులుఁ క్షణక్షణంబు జనియించు ప్రియత్వం బెసఁగంగ నంగనా।
చటులవిలోకనావిధుతసంచితధైర్యముతోడఁ, బీడిత।
స్ఫుటతనువల్లి కోమలతఁ బోడిమి తప్పుచు నుండఁ జూచి య।
య్యచ్చటనవ్వబోణి పొదరులచాటున కేగినవిభ్రమాత్ముఁడై॥ ౧౩.

క॥ ఉబ్బుకొను వలపు పెంపున । నబ్బాలికతోన నసువు లరిగినమాడ్కిన్।
దబ్బిబ్బుదోఁప నెడఁదను । నిబ్బరమున భూమిసురుఁడు నిలఁబడియున్నన్॥ ౧౪.

చ॥ కనుఁగొని యింగితజ్ఞుఁడగు కార్యవిచారుఁడు బాహుశాలి యి।
ట్లనుఁ జెలికాఁడ నీదు తెఱఁగంతయుఁ జూచితి దాఁప నేల భా।
మినిఁ జనినట్టితావునకె మేలుగఁ బోద మురమ్ము కుందవ।
చ్చునె యిటు దీనికై యొడలిసొంపును బాసి కృశింప నేలకో॥ ౧౫.

ఉ॥ ఊఱట బాహుశాలి యిటులూరక పల్కుచు నాతి చెంతకే।
పాఱుని గొంచుఁ బోవ నొకప్రక్కఁగ "నయ్యయొ! రాజపుత్రికన్।
గాటియ వెట్టెఁ బా మొకటి కాటును మున్నరె కావగే వెసన్।
మాటికఁ జూడరే" యనెడు మాటలుఁ గూఁతలు వీనులందఁగన్॥ ౧౬.

క॥ అత్తటిముఖమున నస్త్రీ । దత్తునిరీతి వివరింపఁదర మెయ్యొరులకున్।
బొత్తును గనుఁగొన నేరక । తత్తఱమున బాహుశాలి తగఁ గంచుకితోన్॥ ౧౭.

తే,గీ॥ నాదు చెలికాని యొద్ద మంత్రమును విషహ । రమగు ప్రఖ్యాతమా నుంగరమును గలవ।
టనినఁ గంచుకి శ్రీదత్తు నభినుతించి । పాదములమీఁదఁ బడి వేడ సాదరమున॥ ౧౮.

తే,గీ॥ సరగఁ జని రాజసుతకు నుంగరము ద్రేలఁ । బెట్టి పరమమంత్రమును జపించినపుడ।
విషము దిగి మోహనాంగి జీవించె మఱల । నచటి జనములు కొనియాడి రతని నంత॥ ౧౯.

క॥ ఈసంగతి విని బింబకి । గాసిం బఱుగెత్తి వచ్చి కడుపునఁ బాలుం।
బోసిన నరు నింగనిసం । తోసమునన్ బొగడఁ జొచ్చెఁ దోడ్తో నతనిన్॥ ౨౦.

శా॥ ఈమధ్యన్ ధరణీసురుండు మది నెంతే పొంగి యోచించి యే।
మేమో యుంగరమున్ గ్రహింపక యుపోయెన్, స్వర్ణభూషాదులన్।
శ్రీమద్బింబకి యప్పనంబను పనానిన్ హెచ్చుగాఁ దానుస।
త్ప్రేమన్ మిత్రుని తల్లిదండ్రుల కనిప్పించెన్ మహాగణ్యతన్॥ ౨౧.

ఉ॥ ఇంట వసింప నొల్లఁడు, రహిన్ బొరలాడును శయ్యమీఁద, నే।
వెంట వధూలలామ తలఁపే స్మరియించును, రేల నింతయున్।
గంటను ఱెప్ప వ్రాల్పఁడు, సుఖంబఱియు వ్విళులూరుచుండ, నీ।
మంటన దృష్టపృష్టివలె మాన్పఁగ వచ్చె నొకర్తె యత్తఱిన్॥ ౨౨.

క॥ భావజకృతబహుబాధా । దావానలతప్తయైనధాత్రీశసుతన్ ।
బ్రోవుమని వేడుపాంటెన్ । భావనికయను చెలికత్తె ప్రమదంబొప్పన్ ॥ ౨౩.

చ॥ ఇతనికి నంగుళీయకము నిచ్చి మిషన్ జను దెంచి పల్కె “భూ ।
నుతచరితా! మదీయసఖి నూల్కొను ప్రేమభరంబుచేత సం ।
తతభవదీయదర్శనమె తద్దయుఁ గోరుమఱొక్క నింతనీ ।
కతమున గొన్న ప్రాణములఁ గావఁగ నేరదిఁ కేమి చెప్పుదున్ ॥ ౨౪.

తే॥ నీవు విషబాధతొలఁగించి నిలిపినట్టి । ప్రాణములు విషమాంబకు బాధచేత ।
గంఠగతమైనయవి గానఁ గౌఁగలించి । ప్రోవనీకగుఁ గాం దెయో బుధవరేణ్య ॥ ౨౫.

క॥ అనబాహుశాలియా ధా । సనికయుఁ జెలికాంద్రుఁ గూడి వంచనమైఁగ ।
న్యను మధురసుఁ గొని చనియుం । డను దీర్ఘ నించి రంతనాతియు నరిగెన్ ॥ ౨౬.

ఉ॥ ఆమఱునాఁడు మువ్వురు వయస్యలతోడఁ స్వకీయవర్తకం ।
బేమిషగా వడిన్ మధురకేగు మమార్గమునందు నెల్లెడన్ ।
వేమఱు రాజకన్యసరవిన్ గొనిపోవుటకై తురంగముల్ ।
ప్రేమను బాహుశాలి నిలిపెన్ దగు గూఢపుటంచెఁ గొప్పఁగన్ ॥ ౨౭.

మ॥ బలిమిన్ గొండొక తల్లి కూతుల సురాపానంబుఁ జేయించి కై ।
పలరన్ జొక్కఁగ నామ్రు గాంకవతి శయ్యాగేహముం జేర్చె నె ।
ల్వల శ్రీదత్తుఁడు నిల్చె, భావనిక దీపవ్యాజము ప్పన్ దృఢా ।
నలమంటించి పరారి యా మనొరకన్యన్ దెచ్చి శ్రీదత్తునిన్ ॥ ౨౮.

క॥ కలసికొనెఁ బిదప నిర్వురు । చెలికాండ్రను భావనికను జేర్చి విభుసుతన్ ।
దొలి బాహుశాలికడకి । మ్ములఁ బంపెను సరభసమున భూసురుఁ డంతన్ ॥ ౨౯.

ఆ॥ పడకటింటితోడఁ బడి మండిపోయిన । తనయతోడ నున్న తల్లి బుగ్గిఁ ।
జూచి జనులు రాజసుత భావనికతోడ । దగ్ధ యయ్యె నను మదలచిరపుడు ॥ 30.

మ॥ మఱునాఁ డెప్పటియట్ల పట్టణపు గుమ్మం బంది శ్రీదత్తుఁ డం ।
దతికిన్ గన్పడి పెన్మ్రు గాంకమును జేతన్ గొన్న వాఁ డౌచు గ్ర ।
చ్చఱి నా రెండవరాత్రి పైనముయి యాశాబద్ధుఁ డైపోయెముం ।
దఱ వేఁజన్న ప్రియాంగనన్ గలియు నుత్సాహంబు వాటిల్లఁగన్ ॥ 3౧.

క॥ ఆ రాత్రి యొచని చని బహు । దూరము మఱునాటి పగలుతోఁ జు కడకు విం ।
ధ్యారణ్యముఁ జొరఁబడెదు । ర్వారంబు గదివిని జండభాస్కరుఁ డెరియన్ ॥ 3౨.

క॥ అప్పటి కపశకునంబులు । నుప్పరమున దోఁపఁ గాంచియుఁ డుగక మఱియు ।
డెప్పరము గలుగునోయని । ముప్పిరిగొను వగపుతోడ ముందుగ నడువన్ ॥ 33.

సీ॥ దుష్టకష్టుల వ్రేటుఁ ద్రొక్కుడు పడలేక పాటుమరింత చెడు మేనిపోటులడరఁ।
దెరువాటుకొట్టమైఁ జెరుగుపై తోలుచ్చితొడితొడి నేల నెత్తురులు దొరుగఁ।
గాలుసేతులువాచి కదలక యొడలంతనలుగుడువడుట చేనడుపలేక।
యల్లనల్లనఁ గుంటుచును దెంచు మిత్రులిర్వురిని భావనిక నుదరియఁ జూచి।
ప్రాణనాయకిఁ గానమి భ్రమదలిర్ప । నేమితోఁచక నిలుచున్న యితనికడకు।
వారు చను దెంచి పెదవులు వడఁకుచుండ । విన్నవించిరి విషయంబు విశదముగను॥ ౩౪.

ఉ॥ అంగోకడిట్లు పల్కె నకటా తెరు వెయ్యెదొ త్రోవనిందలున్।
సుందఁగడింది మైఁజెనకి గుఱ్ఱపుదండు డికించి దోఁచుకో।
న్నందురపిల్ల దెబ్బలు తినన్ బసతప్పి భరింపకున్న మే।
మందఱు, రౌతొకండు నిర్దయమ్మునఁ గోమలినీడ్చి క్రూరతన్॥ ౩౫.

క॥ తనగుఱ్ఱము పైనిడికొని । చనియెను గదు వేగ నకట చండాలుఁడు వా।
నిని వెన్నాడి నెలంతను । గొను మేమిక నడవలేము కుంఠితశక్తిన్॥ ౩౬.

మ॥ అని చెప్పన్ విని కోపము ప్పతిల వీరావేశ మెత్తంగపెఁ।
కనిసీ! యొక్కఁడు మత్ప్రియన్ గొని చనెంగా" యంచు మాటాడు నం।
తన శ్రీదత్తుఁడు నాపముక్త పటు బాణప్రౌఢి తీండ్రింపఁగా।
నని మూరంబు పకున్ నడింబఱచెఁగ న్వ్యారక్షణోద్యుక్తుఁడై॥ ౩౭.

మ॥ త్వరలో గుఱ్ఱపుదండుఁ జేరి కొని మధ్యన్ క్షత్రియుండొక్కఁడా।
తరుణింగైకొని పోవుచుంటఁ గని శ్రీదత్తుండుఁ దోర్దోల్లస్నే।
హరసంభో! లెక్కుడు మంచి మాటలనకన్యన్ వేడనాతండును।
త్తరమున్ సైతము నియ్యనందున మహాతాపంబు దీపింపఁగన్॥ ౩౮.

తే॥ కాలితోఁ దన్ని వాని వీఁకను సవారి । నుండి క్రిందికి లాగి పఱుండునట్లు।
రాతిపై మోదిపిడిచి మార్గంబు చేసి । తక్కు రౌతుల నుఱుమాడెఁ జిమిజిమి॥ ౩౯.

క॥ హతశేషులు భూసురశూ । రతకున్ వెఱగంది సంగరంబున వీనిన్।
జతగొన నెవఁడెం చమనుజీ । వితకాలము చేయవైన నవీఁడిదక్కన్॥ ౪౦.

తే॥ అను చనత నికి భయపడి వెనుకతిరిగి । పఱచి రంత శ్రీదత్తుఁడు తెఱవతోడ।
గుఱ్ఱమెక్కి వయస్యులఁ గూడుకొనఁగఁ । గొంతదూరము చని నిల్వఁ గోరి యపుడు॥ ౪౧.

క॥ ఇరువురు దిగనచ్చుటఁ బై । దురమున గాయముల చేత దురటిల్లుట నా।
తురగము పుడమినిబడి స । త్వరముగఁ దన్నుకొని కాలధర్మము నొందెన్॥ ౪౨.

ఉ॥ ఆలసు మున్మరింబున భయాకులయౌటను, నీరసంబునన్।
సోలినతీఁగ వ్రాలెదగ్రుసుక్కుచుఁ గాంకవతిన్ ధరాముఖం।
జోలివసింపదించి యటనొక్కఁడు దిక్కులనీటికందునన్।
దాలిమి నెల్లపెన్ వెనుకఁ దప్పియుఁ గ్రమ్మఱు మందున త్తఱిన్॥ ౪౩.

ఆ॥ సూర్యుఁడస్తమించె జొత్తుతద్దిశమించె । వెనుకఁదిమిరసమితివిస్తరిల్లెఁ।
బాపలమిణుఁగురులును జపలరిక్కలుఁ బోల్చి । సున్నమిన్ను సుక్క తెన్ను సేసె॥ ౪౪.

ఆ॥ త్రోవడొంకిగనకతొలఁగిగ్రద్దత్తుండు । కనులుగలఫలంబుఁ గానఁడయ్యెఁ।
దింగితిరగిజలము తెచ్చియు సతిఁజెప్ప । దీర్ప లేదు తొంటి తెలివుతప్పి॥ ౪౫.

తే॥ కోరపిల్లలకెఱదెచ్చిగూటియుండుఁ । బిల్లలను గానకల్లాడుపిచ్చికవలె।
జలముఁగొనివచ్చివనమందు సంచరించి । సాంద్రతమసమందకృతతమిస్రావశమున॥ ౪౬.

తే॥ కొసరిబిఱుతిండితినుమండుగొడ్డుపాలి । ప్రోలునిలఁబడియే కాపుబుడుతవోలె।
నిష్ఫలంబైనకాంక్షతో నెమకుచుండెఁ । గాటుపడియుండుసతినిజక్కఁడతెలియఁగున॥ ౪౭.

క॥ ఇటులేకాకిగనొక్కఁడు । నటవిన్ దిరియించి రాత్రియంతయుఁ బసటన్।
జటిచిటీవెలుతుసపోడసూ । పుటయుహాసుసుగులుతుపట్టిమనుపటి నెలవున్ ॥ ౪౮.

శా॥ చేరంబోయియువంబువ్యాకులసమాశ్లిష్టంబుగాస్వీయభా।
మారత్నంబటులేకయుండఁగని, క్షేమం బేదిస్వక్రేయాసం।
భారవ్యాకృతఘమునాకకపిలిన్ మగ్నంబుగాఁ దత్సమా।
చారంబున్ విను బేరగానిపలెఁ జేష్టారక్తుఁ డైకొండొకన్॥ ౪౯.

సీ॥ కలికృతమాయావిఘాత్రైతిపమానుభీమమాసలసొర్వసోమువసుఁడు।
పిశాని నాశ్వజనసమాధానమొందుమనుగోప నంప్రమపుతిహారశ్చంద్రముాళి।
రావణాసురవిప్రసాంఘంబనుమంమురించిల్లుజానకీరామమూర్తి।
అష్టాతపానసదార్వపారముననిల్పునీయుతికృష్ణాయుధిష్ఠిరుండు।
పిరలేడబాటులనిపల్కువినుముగినుఁడు । కాంచనాంతరమగువిమోగంబుకొక।
నట్టిపవియుందుఁబ్రియురాలిపట్టువిడుసఁ । గలిగనెవ్వానికిట్టిదుఃఖంబుభువిని॥ ౫౦.

ఉ॥ ఆవలఁదెల్వితెచ్చికొని యంతటనుంగలయుంగఁజూచెన।
త్యావిలచిత్తుఁడయ్యుహృదయంబునగొంతతిరంబుఁబూనిబల్।
చేవఁదనర్చునొక్కపను చెట్టుఁగనుంగొనిచేతికత్తినా।
క్రేవలఁబెట్టిచెట్టుపయికింజనివేపరికింపునల్లపన్॥ ౫౧.

సీ॥ గరిమాసములకీవిగదురసైల్యభరంబు మెఱుగారుబలితంపు మేనివాఁడు।
రక్తవర్ణముబోలురవులుకన్నులయందునధికారసౌందర్యమలమువాఁడు।

జాతికిఁదగినవస్త్రములమోటుతనంబుతలపాగఁగైసేయఁదనరువాఁడు।
కతిపయపరివారవితతి వెంబడిఁగొల్వఁడిమురుపలిర్పనేతెంచువాఁడు।
చెంతమార్గమునందేగుచెంచుఁడుఁడు । చెట్టుకడనుండుఖడ్గముఁజేతఁగొనుచు।
మఱి వెడలునంతదెగివచ్చి తెఱవజాడ । నరయనాతురపడుహృదయంబుతోడ౹౹ ౫౨.
తే౹౹ బాలికాన్వేషణాలీనభావభరత । ఖడ్గసంగతిమఱచి ప్రకాశముగ “మృ।
గాంకవతిఁజూచితే” యనియతిరయముగ। నడుగఁ శ్రీదత్తుఁ, డాతఁడునాత్మయందు౹౹ ౫౩.
ఉ౹౹ వీనిమతిభ్రమంబెఱిఁగి వెంటనెపల్కును “వాతియల్లదో।
జానగుపల్లెనున్నయది చయ్యన నేనిటవచ్చినీకునా।
యూనఁగృపాణమిచ్చెదను హాయిగనేగుమ” టంచు బంటులన్।
వానికిసాయమిచ్చిపనుపన్ జనిచేడియఁజూచువేడుకన్౹౹ ౫౪.
తే౹౹ త్రిప్పటలఁగన్నయలసటతీరనిద్ర । చెందుమనిచెప్పఁబరిజనుల్చెందుదొరగ్రి।
హంబునందనిద్రించిరవఁడేసేపు । సొలసిమేల్కొనితన్నుఁదాఁజూచుకొనఁగ౹౹ ౫౫.
తే౹౹ పడఁతి వెదుకంగయత్నించికడకునామె । యున్నచోటికిఁబోనేరకున్ననేర।
మునకొయన్నట్టులిరుపాదములకునినుప । గట్టిసంకెళ్లుపడియుంటగాంచియతఁడు౹౹
క౹౹ ప్రియురాలిజ్ఞాపకంబె । మ్మెయిఁజిత్తమునాక్రమించిమించుటనిజబా।
ధయునేమితెలియకున్నన్ । ప్రియురాలి వెతలఁదలఁచి నెడఁగయియుండెన్౹౹ ౫౬.
తే౹౹ అబలఁగోల్పోయిపెఱవారయాధిపత్య । మందువసియింప నెవఁడోర్చునకట! మాన।
వంతుఁడుండఁగనొకనాఁడువచ్చి సరగ । యోచనికయనునొకచేటిమ్రోలనిలిచి౹౹ ౫౭.
తే౹౹ అయ్యో! రానేలయిటకుమహానుభావ । యందగాఁడ వెకటకటా! యగునెయింత।
గాలమునఁజిక్కుపడినట్టిమీలకెందుఁ । జావుతప్పనెయిఁకఁ గైవిచారమేల౹౹ ౫౮.
తే౹౹ ఏదొపనిమీఁదదృష్టిగనేగెశబర । విభుఁడు, వచ్చినవెంట నెవేగనిన్ను।
నమ్మవారికబలి వేయునదియుకార । ణముగనిన్నిఘ్నవింధ్యవనంబునుండి౹౹ ౬౦.
తే౹౹ తెచ్చిచెఱఁబెట్టెనిటఁదదుద్దేశముననె । మంచివస్త్రములునుమఱిమంచిభోజ।
నములుపెట్టించుచున్నాఁడుమఱియు । యజ్ఞపశువునుగ్రొవ్వించునట్లెసుమ్ము౹౹
మ౹౹ అయినంజెప్పెదవింపుమీనిసదుపాయంబొండుతప్పింపుమనిం।
తయునిక్కంబగుఁజెంచు లేనికొకకాంతారత్నముద్యద్వయో।
నయశీలాదులమించిసుందరియనన్ సల్పొందుచున్ బుత్రియౌం।
తయునొప్పారెడుదానిఁమాపమిలనేతన్వంగియుంబోలునే? ౬౨.
తే౹౹ నడకతీరునుమాటలననువుతనము । విమలకోమలశుభతనూవిలసనంబుఁ।
జూడఁజూడనసూరథశుద్ధికలిమి । శబరకాంతలయందువిశాలశీల౹౹ ౬౩.

ఆ॥ అయినదాసనగుటనన్నవనిజరూప । వైభవంబునిక్కువమును దెలుప।
నతిశయోక్తియనుచు మనమున మానపడకుము । చూచితీరుగాక సుదతి చెల్వు॥ ౬౪.

క॥ మాచిన్నదానిసంగతి । దాఁచినఫలమేమివినుముదయచేసివృథా।
యోచనలుమానుమిఁకనీ । కాచెయ్వులుమోదజనకమానినితలఁతున్॥ ౬౫.

సీ॥ అయిదారుదివసంబులాదిగనిన్నాళ్లవలెఁగాకకనుపట్టువనితతీరు।
అదియేమొగానిపయ్యెదచెర్వ్రేలుముంగురులుదిద్దఁగనైనఁగోరదిపుడు।
పనిమీఁదనున్నఁజప్పననేమితోఁచునోకళవళంపుఁబ్రసారకలనఁజూచుఁ।
బొంచియెవ్వతెపల్కరించినఁదన్నుగాదనుభావమునఁబల్కకట్టెయుండుఁ।
గలలతోనిద్రచెడిలేచిగాసిపడును । జెలులుఁనిదియేమొ?యనినఁదాసిగ్గుచెంది।
నిట్టిచిన్నెలుమున్నెప్పుడెఱుఁగదనుము । మాకునైతముతెలియవీమాయలన్ని॥ ౬౬.

ఆ॥ ప్రాణసఖులమెంతొబలవంతపఱచిన । హృదయమిచ్చికొంతయెఱుఁగఁజెప్ప।
దానికొదువఁదీర్పఁదరమె-పో-చల్లకై । తరలివచ్చిముంతదాఁపనేల!॥ ౬౭.

ఉ॥ నీవిటకేగుదెంచుటయునిన్నుఁగనుంగొనునాటినుండియా।
భావభవుండుక్రూరుఁడయిపట్టినబాణముక్రిందఁబెట్టకెం।
తేవడినొంపఁబూనుటయుహెచ్చినకాఁకఁగృశించుకన్యకన్।
గావుమువానినీకగుసుఖంబునుదప్పనుమీఁదిమ్మృత్యువున్॥ ౬౮.

తే॥ ఇంతికూటమినంగీకరింతువేని । నుభయములకుక్షేమకరమానువిభవమొసఁగు।
ననుచువేఁడినశ్రీదత్తుఁడాలకించి । యొంచితీఱమిఁదగసమ్మతించియంత॥ ౬౯.

సీ॥ గాంధర్వవిధిచేతఁగన్యకాత్వముఁబాపిసుందరికానందశోభగూర్చె।
వ్రీడజాడ్యముఁజోపిక్రీడాగతినిడెంపిశృంగారవతినివశీకరించె।
హృదయేశ్వరీమనోభీష్టముల్దైవాఱమానితభోగసంపదలఁబొదలెఁ।
బద్మాక్షిప్రతిరాత్రిఁబ్రాణభర్తకుశృంఖలామోచనముచేసిప్రేమనెఱపె।
నిట్టులిరువురికనుకూలమెసఁగుచుండఁ । జిత్తములురెండునేకమైచెలఁగుచుండ।
వోడిచెలికత్తెలకునుసంతుష్టినిండఁ । బల్లవాధరప్రథమగర్భంబునిలిచె॥ ౭౦.

తే॥ మూలమట్టుగనిదియంతమోచనికయె । తనకుఁదెలుపంగసుందరితల్లివచ్చి।
యల్లుఁడనుప్రేమపురికొల్పనతనిఁజూచి । 'నాయనా'యనితనస్వతంత్రంబునెఱపి॥ ౭౧.

క॥ నీమామగారుసార్థక । నాముఁడుశ్రీచంద్రుఁడనుసనాతనకోపా।
గ్ధానుకరాళవిలోచనుఁ । డేమరుపాటునుటలేకహెచ్చినచోరవన్॥ ౭౨.

ఆ॥ అగ్గిశేకరవులు నాత్రఁగాఁడాతఁడీ । నేరమునకు నిన్ను దారుణముగ।
శిక్షసేయుఁగానఁ జేరి యొచ్చట నైన । మనుము గనుము సుఖము తనివితోడ॥ ౨౩.

తే॥ మఱియు సుందరి సెప్పడు మఱువఁబోకు । ప్రాణముండిన నువ్వమ్మి బ్రతుకవచ్చుఁ।
గాలగతి యెన్నఁడిట్టులె కాలిపోదు । పోయి గానాయ నాయని ప్రొద్దుఁ జూచి॥ ౨౪.

తే॥ బంధనము నూడ్చి వైచి శుభంబు గోరె । నంత శబరాధిపుని చేతనమరు కత్తి।
తనవిముని పుచ్చుకొనుచు సుందరిని గాఁగ । లించుకొని కొంత శ్రీదత్తుఁ డేగెఁ బిదప॥ ౨౫.

మ॥ చనివింధ్యాటవికిన్ మృగాంకవతి వాస్తవ్యంబెఱుంగన్ జనిం।
చిన మోహాతిశయంబునన్ దిరిగి కాంచెన్ ఘోటకాంకంబునన్ ।
మును పెన్ఫోటలఁ దాఁగినట్టడవిఁ గోల్పోవన్ వ్యథం జెందిచే।
వుని ధ్యానించెన దేయెడన్ సుశకునంబుల్ దోఁపమార్గంబునన్॥ ౨౬.

క॥ అక్కడ సెలకట్టెల పొంచె । చిక్కుముడ విలించి చంక చేసువఁగడున।
ల్పెక్కువ పక్కయి యుఱులుగొని । గ్రక్కున నరుదెంచు బోయఁగనుఁగొని వేగన్॥ ౨౭.

మ॥ అటవిం ద్రిమ్మరుచుండువాఁడవు గదయ్యా నీవు కాంతారవి।
స్ఫుటవాటింజరియించు దానినబలం బూబోణి నేకాకినిన్।
జటులాక్షిం గనుఁగొందు వేయు చట నా సందర్భముం దెల్పవె।
చ్చట నైనం గనియున్నఁ బుణ్యమగు వేచండింబులన్ లుబ్ధకా॥ ౨౮.

క॥ అని ఘూసురుఁడడుగుచు దా । రినఁగని లుబ్ధకుఁడు "నీవు శ్రీదత్తుఁడవా"।
యని ప్రశ్నచేసె నతఁడౌ । నను మన్ నిట్టూర్పు విడువ హా త్తిన వేడ్కన్॥ ౨౯.

శా॥ ఔరా దేవర! యట్టిభాగ్యక్షతి సెయ్యంబూన దుఃఖింప నే।
లా రక్షన్న నువచ్చు నేగొడవ మేలౌ గాక సర్వంబు, నా।
నారీరత్నము నిందుఁ జూచితిని గాంతారంబునం బ్రస్రువుల్
గార్చన్ ఘోరములందు చుండ నిటవిజ్ఞా! జాలి యయ్యెం గనన్॥ ౩౦.

క॥ తొలినాటి సంజ నొడ్డిన । వలలం బేరురుల వేఁకువం గైకొన నే।
నిలు వెడలి వచ్చి యడవిం । గలపని తీర్చుకొని మఱల గాఁ బ్రొద్దెక్కన్॥ ౩౧.

తే॥ మట్టమధ్యాహ్నమున మింటమండుచున్న । వేఁడి వెల్గున కంతయు వెక్కసపడి।
చెట్టునీడను గూర్చుండి సేదదీర్చ । కొంచుమ నుండఁగ నొక సన్న గొంతు వింటి॥ ౩౨.

తే॥ మొదట నేర్పాటు కాకుండ మోసబోయి । యొదియొకో యిల కూఁతఁ గా నెన్ని కొనుచు।
జుట్టు ప్రక్కల వెదకి చేఁబట్టి విల్లు । పోవుచుండఁగ నొకచోటఁ బాలఁతిఁ గంటి॥ ౩౩.

మ॥ అకటా దేవర! యేమిచెప్పవినశక్యంబౌ నెయ్యాయేడ్పునం।
తకునూరారదు చెప్పినన్ వినదువంతంజిక్కుచున్ భీతిచెం।
దకనన్నెత్తినిజేతులుంచుకొని నాధాయంచువాపోవునే।
మిఁక జేయంజను నాఁడుబిడ్డలుగలాఁడెట్లోర్చునీఘోరమున్॥ ౨౪.

తే॥ ఏమియడిగినబదులాడకేడ్చియేడ్చి । చివరకాయాసమునమూర్ఛచెందెనంతఁ।
గాలుసేయాడకపుడుదుఃఖమునమునిఁగి । కెలనిసెలయేటినుండి నేజలముదెచ్చి॥ ౨౫.

తే॥ గొంతులోనింతపోసిపైఁగొంతచిలికి । విసరునంతకుఁగొంతతెప్పితెలికనులఁ।
తెఱచితిన్నఁగఁగడఁగినాదిక్కుఁజూచి । పలుకయత్నించితిన్న నియొలుగుతోడ॥ ౨౬.

తే॥ లుబ్ధకశ్రేష్ఠ! యీకానలోఁదిరుగుచు । నాకుగానుమ్మలించుమన్నాధునిటకు।
నరసికొనిరమ్ము నిన్నసాయంతనమున । నాదుదగఁదీర్పనిదిగొక్షణంబులోన॥ ౨౭.

ఉ॥ పచ్చెదనంచు నీళ్లుగొనివచ్చుటకుం జనియింత వేళకున్।
వచ్చినవాఁడు గాఁడుతనవచ్చుపథంబు నెఱుంగకేవనిం।
జొచ్చెనొ, నొచ్చెనోమనము, స్రుక్కెనొ, యేమయినాఁడొ, నేఁడు నే।
నెచ్చటికేగుదాననిఁక నీశ్వరుచిత్తము నెట్టులున్నదో॥ ౨౮.

మ॥ అనుచుంగన్నులనీరుచిప్పిలఁబతిన్ ధ్యానించుచుండన్ మనం।
బున నేనిట్లనుకొంటినీపడఁతిసొంపుం బెంపుభాగించుకొ।
న్ననరుండెంతయుభాగ్యవంతుఁడనియంతంగొంతకోదార్చియా।
మెనుమాపల్లెకు వెంటబెట్టుకొని పేర్మింబోవఁగా నెంచుచున్॥ ౨౯.

తే॥ తరుణిరో యిట్టిఘోరకాంతారమందు । నొంటినుండఁగఁదగదు నేనున్నయింట।
నీవునొకకొన్ని నాళులునిలిచియున్న । వెదకినీమగవానిఁదెచ్చెదనురమ్ము॥ ౩౦.

తే॥ అనియొడంబడనాచేతనైనవఱకుఁ । జెప్పనావలసమ్మతించివఁజెలంగి।
పిలుచుకొనిపోతినాపల్లె వెలయుచున్న । కోడెకాండ్రకు వెఱవనాకోమలాంగి॥ ౩౧.

తే॥ కడఁగిమధురాపురంబునాగస్థలమను । గ్రామమునవిశ్వదత్తుఁడన్ బ్రాహ్మణుండు।
వృద్ధుగలఁడొక్కఁడాతనియింటగొర । వముగనిల్లడయుంచి నేవచ్చినాఁడ॥ ౩౨.

తే॥ ముదితనీపేరు దెల్పినన్ వెసకుమనఁగఁ । దిరిగివచ్చితి యిటకేనుధీరవర్య!।
వేగనాగస్థలంబునకేగుమీవు । నచటఁగనవచ్చునామెనంచరిగెబోయ॥ ౩౩.

చ॥ పడఁతుకపోబడిం దెలిసి బ్రాహ్మణముఖ్యుఁడొకింత ప్రాణముల్।
దడబడకుండనిల్పియును దామరపాకుననీటివోలెని

ల్కఁడనువహింపలేకతనకాంతఁగనుంగొను వేగిరంబునన్।
వెడలి ఏ సెంబుళిందకుని వెంట నెదానుఁ బ్రయాణసిద్ధుఁడై॥ ౯౪.

తే॥ చేరి నాగస్థలంబును జిత్తమలర । విశ్వదత్తుని జూచి "యో విప్రవర్య।
పోకు నీయొద్దనుంచినపొలఁతి నాదు । భార్య నిమ్మం"చు వేఁడుఁడు బ్రాహ్మణుఁడును॥ ౯౫.

తే॥ మధురలో నాకహితుఁడును మానఘనుఁడు । శూరసేనమహారాజు హరిగుప్తుఁడు।
మంత్రివరుఁడగు విప్రు సమక్షమందుఁ । బడఁతి నీ భార్య నుంచితి భద్రముగను॥ ౯౬.

క॥ ఇది యొక నిర్జనపదమా । సుదతిని గాఁపాడుటిచట సులువవునో నేఁ।
టిదినం బియ్యెడనుండుము । పదపడి చను మయ్య రేపు భార్యను జూడన్॥ ౯౭.

ఆ॥ అనుచు నాతిథేయ మమరంగ నొనఁగిన । సమ్మతింపకుంట యిమ్ము గాద।
టంచు నెంచి చిత్తమంతయుఁ జనవిచ్చి । బొందిమాత్ర ముండు పోలువుపోఁప॥ ౯౮.

శా॥ శ్రీదత్తుండఁట విశ్రమించి బలుగా సిందెల్ల వాఱంగఁ దా।
నాదిత్యున్ భజియించి నెమ్మదిఁ బ్రయాణారంభుఁడై మేనఁ బై।
పైదుమ్ముల్ పచరించు చుండ మధురాప్రాంతంబుఁ బ్రాపించి యం।
దేదేనొక్కఁడదీర్ఘికంగనుడుఁబోయెన్ వేగస్నానార్థమై॥ ౯౯.

సీ॥ ధౌతశుద్ధాంగుఁడై దరిఁజేరన వ్వేటహారులెవ్వరో రత్నహారమొకటి।
తనదు వస్త్రాంచలంబునఁ గట్టి చనిరమో సము నెఱుంగక యవస్త్రి ముధరించి।
మానినీమణిఁ జూడ మధురాపురంబుఁ బ్రవేశించి యల రాజవీథియందుఁ।
బోవుచుండఁగ హారమును వెలాపలుగుప్తవట్టి చోరుని గఁ గొత్వాలు కడకు।
బట్టికొనిపోవఁ గొత్వాలుఁ బార్థివునకుఁ । దెలుప నేరవాని నురిదీయఁ దీర్పు చేసె।
నంతఁ బాపము శ్రీదత్తునగలఁ గట్టి । వధ్యభూమికిఁ గొంపోవువారునైరి॥ ౧౦౦.

తే॥ తప్పి తాఁకిన పాదంబె తాఁకుమటియుఁ । జెడిన వంశంబె పలుమాఱుఁ జెడునటన్న।
యరవసా మెతచొప్పున నకట! తనకు । ముప్పువాటిల్ల జింతిల్లుఁ బుడమి వేల్పు॥ ౧౦౧.

క॥ తలవరులూపలెఱుఁగక మతి । మలచంబుగఁ ద్రాగి డిండిమధ్వానంబుల్।
చెలఁగఁగను గ్రక్రుపాణముఁ । దలకడవఁగఁ జేతఁబూని తలకొనినడువన్॥ ౧౦౨.

సీ॥ బ్రహ్మతేజమయారె! ప్రస్ఫుటంబగువానికీలాటివిధిగల్గెనెట్టులమ్మ।
మన్మథాకృతియుఁ గోమలగాత్రమగువానికెట్లుబీటెండ సహించునమ్మ।
ఏతల్లిగర్భమీరీతిఁ గీడ్పడి వాడికత్తిపాలౌ టెల్లగల్గెనమ్మ।
క్రూరుఁడెవ్వఁడో యిట్టి నేరంబుఁ బైమోఁపెఁ గాని తస్కరుఁడీతఁడౌనటమ్మ।

యనుచునబ్బురపడువారునడలువారు । నచ్చెరువొందలకచూచువారగుచు రాజ।
వీథినివసించుభామలువివిధగతుల । ననఘుశ్రీదత్తుఁగనుఁగొనియరిగిరపుడు॥ ౧౧౩.

మ॥ తరుణీరత్నమొకర్తుతన్నికటసౌధప్రాప్తయైయుండిభీ।
కరవాద్యంబగుడిండిమధ్వనులుప్రోగన్ జూడనేతెంచిభూ।
సురవంశోత్తము మేడనుండికనుచున్ శోకాగ్నిపాలౌచుస।
త్వరతన్ మంత్రివరేణ్యు,గణ్యు,నిజసద్యస్కాలసంరక్షకున్॥ ౧౦౪.

మ॥ కనియోమంత్రివరేణ్య! ఘాతుకులుమత్కాంతున్ శరీరంబునీ।
డ్చినబంధంబులగాసిబెట్టుచుశిరచ్ఛేదంబుగావింపనె।
న్గొనుమోదంబునవధ్యభూమికరుగంగొంపోవుచున్నారుభ।
ర్తనుప్రాణేశ్వరుమన్మనోహరునిశీఘ్రంబీవురక్షింపుమా॥ ౧౦౫

క॥ అనిమొఱ్ఱెత్తిపొరింబొరి । వనరుచుమొగమెల్లఁదెల్లపాఱఁగనేడ్వన్।
గనుఁగొనిమంత్రియుఁరభసం । బునఁజనివారించిభటులభూపతిదోడన్॥ ౧౦౬.

తే॥ విన్నవించిశ్రీదత్తుఁదప్పించినిజగృ । హంబునకుఁగొనివచ్చిమృగాంకవతికిఁ।
జూపనామెకునను రాగసూచకముగఁ । జెక్కులుఁబులయందురాగముపిక్కటిల్లె॥ ౧౦౭

ఆ॥ అపుడుమంత్రిముఖ్యునానవాలుఁగ్రహించి । మోదముబ్బురంబుబాదుకొనఁగ।
"విగతభయుఁడవైనాదుపినతండ్రినిదియేమి । యిచటమఱలఁగంటినింపుమీఱ॥ ౧౦౮.

ఆ॥ "దైవయోగముననితండుదేశాంతర । యాత్రనుండిమంత్రియయ్యెనిచట"
యనితలంచియొఱఁగనడిగిశ్రీదత్తుండు । తండ్రిపాదములకుఁదరిసిమ్రొక్కె॥ ౧౦౯.

క॥ ఇటులెఱిఁగినఁగనిమంత్రియు । స్ఫుటమగుశ్రీదత్తుచిహ్నములుసూచితనం।
తటవిస్మయంబుగదురఁగఁ । బటుతరహృష్టుఁడయియొఱిఁగెభ్రాతృసుతునిగన్॥ ౧౧౦.

మ॥ పరమానందపరత్వముంబొరసిశుంభద్గాత్రులై యొండొరుల్।
పరిరంభంబులఁగొంతప్రొద్దుచనస్వస్వాంతంబులుప్పొంగన।
ప్డారిమన్ మంత్రియనుం "కుమారక! కడున్ యుక్తంబునైమించునో।
క్కరహస్యంబిఁకవిన్నవించెదనునీకార్యానుకూలంబుగన్॥ ౧౧౧.

చ॥ అలవడనేనొకప్పుడొకయక్షిణివశ్యముచేసికొంటిఁద।
త్ఫలముగనామెనాకుననపత్యునకుంబదివేలఘోటకం।
బులుఁబదికోట్లుసంఖ్యగలపూలవరాలనొసంగెనీవునా।
కులతిలకుండవౌటఁగయికొమ్ముమదీయధనంబునంతయున్॥ ౧౧౨.

క॥ అనుచమ్ము గాంకవతింబు । త్రునకుందగు నొప్పగించితూర్యాతిశయో।
ల్బణకల్యాణమహోత్సవ । కనదాశీర్వాదనాదఘనతఁదనర్చెన్॥ ౧౧౩.

శా॥ తారుణ్యోజ్జ్వలరూపసత్తముఁడు శ్రీదత్తుండజస్రంబును।
ద్దారాకేళివిలాసభాసురుఁడు నిత్యశ్రీవిరాజద్వరో।
దారోత్కృష్టగుణాదిశీలుఁడగు మద్ధాత్రీశమంత్రీశ్వరుల్।
స్ఫారత్స్నేహృదభావమూనఁబరగెన్ భవ్యోన్నతిన్ సన్మతిన్॥ ౧౧౪.

గద్యము॥ ఇది శ్రీకుప్పుస్వామిప్రణీతమైన శ్రీదత్తచరిత్ర ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీదత్తచరిత్ర.

తృతీయాశ్వాసము.

క॥ ఒకనాఁడుమంతనంబున । నికటమునకుఁబిల్చిపుత్రునిన్మంత్రియనున్ ।
ప్రకటోద్యద్రాజ్యతంత్రా । ధికతన్యౌగంధరాయణుఁడీయుతఫణితిన్ ॥ ౧

క॥ వినుశూరసేననృపునకుఁ । దనయామణియొంటుగలదుతగనామెనుద ।
జ్జనకుఁడవంతికిఁబెండ్లికిఁ । గొనిపొమ్మనెవచటివిభునకున్సతిగాఁగన్ ॥ ౨

క॥ ఈసాకునరాజసుతన్ । మోసమునహరించినీకుముడిపెట్టెదనీ ।
వాసుదలితోడిసైన్యము । నాసైన్యముఁగూర్చుకొనినమ్మికపుట్టన్ ॥ ౩

తే॥ తొల్లిశ్రీదేవివరముచేదొరకుననెడు । రాజ్యలక్ష్మియునీకుశీఘ్రములభించు ।
నెమ్మిదొరవగుమనిచెప్పినిశ్చయించి । మంత్రివరుఁడుప్రయాణసంభ్రమమెలర్ప ॥ ౪.

సీ॥ దారిపొడ్వునసంపటారగింపఁగఁజాలుమంచిబానసపుసామగ్రితోడఁ ।
గడతేరిమీఱులెంకలుబోనగత్తెలులెక్కకెక్కువగబండ్లెక్కిరాఁగఁ ।
బయనంబునకుఁగాలుబలుగుడారములుబెత్తలుపిఱుందనవెక్కసముగమోయ ।
నూఱుగుఱ్ఱములుమున్నూఱురౌతులురెండువేలకాల్బలములువెనుకముందు ।
వడిగఁబౌజులుతీర్చినడచుమండ । ఘోరిభాంక్రుతులెసగంగబిరుదుమగలు ।
రాజకన్యావిమానసంరక్షకులుగఁ । జేరిచనుదేరఁదెర్వరులూరువెడలి ॥ ౫

సీ॥ ఇల్లాండ్రతోఁగూడియుల్లాసమునమంత్రివరుఁడుశ్రీదత్తుఁడప్వరుసనరుగ ।
గండభేరుండఖడ్గవ్యాఘ్రవేదండకంఠీరవాకీర్ణకందరంబు ।
లుత్కటంబుగనుశాఖోపశాఖలుగాఁగమండపంబులభంగిమల్లుకొనిన ।
వృక్షపఙ్క్తులనొప్పువింధ్యాటవినిజొచ్చిమార్తాండరుక్స్పర్శమాసినట్టి ।
ధ్వాంతనీరంధ్రగహనగహ్వరకరాళ । మార్గములయందునడచుచుమధ్యమధ్య ।
నడవిమృగములగుండియలవియునట్లు । పటహరవములుమొరయంగఁబరగిరపుడు ॥ ౬

చ॥ పడమరజేగురించుటయుభాస్కరుఁడంబుధిఁగ్రుంకెనెల్లెడన్ ।
వడివడిఁగ్రమ్మెఁజీఁకటులువల్మికనిర్గతసర్పసంతతుల్ ।

గోడరేడు సంచరించుటకు దుష్టమృగావళిఁ గూయఁ జొచ్చెన
ల్లడలయ ధేచ్ఛఁ గ్రుమ్మలుచుఁ గాననసీమ భయంకరార్భటిన్॥ ౭.

ఉ॥ అత్తఱి మంత్రిముఖ్యుఁడు, ప్రయాణము సాఁగుట కష్టమంచు శ్రీ
దత్తుఁడు సెప్ప, సైన్యమొకతావునఁ జుట్టును గాపు వెట్టి పే
రెత్తుగుడారముల్ నడుమ నేర్పడఁ గొట్టవిధించె, సర్వమా
యత్తము సేయఁగా విడిసి రందఱు నర్హములైన చోటులన్॥ ౮.

క॥ ఇచ్చను పయిఁ బ్లువిడియుఁడు । హెచ్చరిక నొకింత భటులు నెసఁగ నిశీథిన్।
హెచ్చిన గడుసుతనంబునఁ । జెచ్చెర నొక దొంగదండు చెనకఁ దొడంగెన్॥ ౯.

సీ॥ అధికారులపుడు మార్గాయాసమున గాఢనిద్రాపరత్వసముద్రులగుటఁ।
దెక్కలికాండ్రుఁ బల్ మొక్కలంబునఁ జేయుకొల్లలకోడి మాఱ్కొనక భటులు।
పాషాణవర్షంబు పాయక కురియంగ నంపఱొక్కమ్మడిడిందుపడుచు।
సేనాపరస్పరాహ్వానముల్ వర్జించి స్థైర్యధైర్యము లేదితత్తరమునఁ।
గలకఁబడఁ జొచ్చి కర్జంబుఁ దెలియలేక । కళవళంబున నుంటఁ దస్కరులు లెటింగి।
కోవరంబున్న తమవారికూయి వినుడు । నరదిసమయంబటంచుఁ దాముత్సహించి॥ ౧౦.

క॥ పటమంటపంబులో క్కొక్కటికిని నుపదేసి మందికరణిఁ జెలంగం।
గుటిలాత్ములు చొఱఁబడియు । క్కొటికింబింతైన లేక కడు వేగమునన్॥ ౧౧.

క॥ స్త్రీపురుషభేద మెంచక । చేపడు వఱకును గడంగి శీఘ్రంబుగని।
ద్రాపరులఁ గట్టికొని చని । రేపున మఱి మచ్చు చల్లి యెంతయు నృతితోన్॥ ౧౨.

క॥ ఇప్పగిది మంత్రివర్యునిఁ । జొప్పడ శ్రీదత్తు రాజసుత వేర్వేఱన్।
నొప్పించి బంధనంబులఁ । జప్పనఁ దమయూరు సేర్పఁ గిరిహారులల్॥ ౧౩.

ఉ॥ అంతనఁ దెల్లవాఱు సమయంబును వచ్చెను దిక్కులందునం
తంతకు వెల్తురుం బొదివెనయ్యెడ దొంగలలోఁ గృషీవలుల్।
గంతులు గప్పుకొంచుఁ దమ కట్టలగొడ్లను దోలి రంతఁ జే
లెంతయు వన్నె హెచ్చ నుదయించెను బ్రాగ్దిశ సూర్యబింబమున్॥ ౧౪.

సీ॥ ఎఱుపుఁ దూపులరూపు నెక్కసక్కము సేయు బాలార్క కిరణముల్ పవ్వళింపఁ।
గంచుగంటల చాలుగణగణార్భటి నించు ఘనకవాటభరంబు గ్రాలుచుండ।
గ్రొమ్ముక్కలు చెల్లించు ముద్దుటుయ్యెలలూఁగు వలభీకపాలముల్ జలుకు గొల్పఁ।
గి పురంపుఁ బొగగుగ్గిలఁపుఁ బొగల్ గిటికొనద్విగుణీకృతాభీలతిమిరమూన।

భయదఘంటానినాదంబు ప్రబలుచుండి । కాగృహంబునదోఁగలుగట్టివిగత।
భయునిశ్రీదత్తముఖ్యులఁబట్టి తెచ్చి । బలియొసంగను నిల్పిరిక్రమదమెసఁగ॥ ౧౫.

తే॥ పట్టెమంకుమబొట్టును పసపుకోక । పెండికోలలుబెత్తెడువిరివిహోన్న।
తాలిబొట్టును ముమ్మొనవాలుగదురఁ । జండికాదేవికన్పట్టెసరసనెదుట॥ ౧౬.

శా॥ హాలాపానవికారవర్తనము పెల్లాడింపఁగా వచ్చిక।
స్త్రాలంబైనదుసక్తులంబదసుచుక్ మత్తిల్లిజో త్తిల్లునే।
త్రాలోకంబులగండరించిపటుచోరానీకమందందునా।
భీలాసిక్ ఝళిపించుచుక్ బలియిషంబ్రేరేమమండందగక్॥ ౧౭.

సీ॥ మల్లియల్ వికసించుచుల్లాసమును దెల్పు నెలనవ్వులెంతేనినింపునింప।
ముద్దులుగుల్కుకెమ్మోవిచిన్నెలెసంగ నవుడుప్రాఁచుగులావినపహసింను।
పాలబుగ్గలనిగ్గుతేలియాడుచునుండ లలివచ్చిరానిపల్కులుచెలంగఁ।
గాళ్లనందెలుఁజిన్నిక్రేళ్లనుంగరములు నొత్తులుమొలగజ్జెలాలపుఁజూపఁ।
జూడనల్లాసముద్దుగసొబగుకాల్చు । చంటిబిడ్డనుమగవానిఁజంకఁజేర్చి।
తరళలోచనసుందరితరలివచ్చెఁ । జండికాదేవిదర్శనోత్సాహమడర॥ ౧౮.

ఆ॥ వచ్చిభక్తినమ్మవాతెనిదర్శించి । సంభ్రమమువనుండుసాధ్వితనదు।
జీవితేశ్వరుఁడగుశ్రీదత్తుఁగనుఁగొని । ఖేదమోదభరముగీలుకొనఁగ॥ ౧౯.

ఆ॥ పుచ్చడీకతనముపోఁబెట్టియొక్కింత । గార్యసరణి నెంచికాంతయంత।
వడిగముందువచ్చిభర్తనువిడిపించి । యింటికతనితోడ నేగునపుడు॥ ౨౦.

ఆ॥ కడమవారుభర్తకార్యార్థమైవచ్చి । తగులువడినబంధుతతియటంచు।
మగనివలనవినిసమంచితకరుణమై । వారినెల్లవిడువఁబంపువెట్టె॥ ౨౧.

తే॥ ఇపుడు,శ్రీచంద్రుఁడునుబుత్రహీనుఁడగుచుఁ । బుత్రికకుమున్న పల్లీప్రభుత్వమిచ్చి।
సరగస్వర్గస్థుఁడగుటసుందరియెవిభుత
। మెఱయఁబాలించుచుండెనుమిన్నయగుచు॥

ఉ॥ కావునసుందరీవిభుఁడుగ్రామవిభుండయిసర్వసంపదల్।
వావిరిఁగొల్వఁదండ్రిపరివారముఁబ్రోచుచుశూరసేనస।
మ్భావనసాత్మజక్ దనదుబోటులసమ్మతిఁబెండ్లియాడెసం।
భావితదివ్యవాద్యములుపాయలదీవెనలుల్లసిల్లఁగక్॥ ౨౩.

క॥ మనపతులనుమువ్వురికిక్ । ముదముక్ దాక్షిణ్యభావముంగొల్పుచుస।
మ్మదమునశ్రీదత్తుఁడునె । మ్మదినిబిత్రుఁపుఁడువసింపమనుచుండెఁదగక్॥ ౨౪.

చ॥ గరిమగడల్కొనంగనొడికంబుగబింబకిశూరసేనభూ।
వరులగుమామగారులకువాంఛితమొప్పనుదంతమంతయున్।
సరగనుజెప్పిపుచ్చుటయుసద్గుణగణ్యులురాజశేఖరుల్।
తరలికుతూహలంబమరఁవద్దయుఁగూఁతులమీఁదికూరిమిన్॥ ౨౫.

సీ॥ సముచితైశ్వర్యవిశారదుఁడల్లుఁడుతగినవాఁడంచుసంతసమునృడమఁ।
బడఁతులభాగ్యంబభాగ్యంబనివచించుపరిజనంబులవేడ్కపాలుగొనుచుఁ।
దమగౌరవాధిక్యతకుయుక్తమైనభూషాంబరాదులతోడియరణమమర।
రథగజతురగసంరంభమేపారంగనే తేరవడిధరణీశులపుడు।
విగతభయముఖ్యహితపరివేష్టితుండు । కనకపీఠినిజేరోలగముననుండు।
ఘనుఁడుశ్రీదత్తుఁడుచితసత్కారమొనరి । మామగార్లనుగుశలసంప్రశ్నచేసె॥ ౨౬.

చ॥ పిదపమహీపతుల్పుడమివేలుపువృత్తమునాకలించిస।
మ్మదముజనింపఁబుత్రికలమందసుఖాంబుధినోలలాడుసం।
పదలబెసంగుఁజూచియులపట్టునఁగొండొకవాసరంబులే।
కొదువయులేనిసత్కృతులకుందగియుండిరినిండువేడుకన్॥ ౨౭.

క॥ ఈలోపలశ్రీదత్తుని । మేలుకొఱకుగాసిపడినమిత్రాళిదగన్।
గాలక్రమమునగాయము । లోలిన్మాయుంగసత్వయుక్తాంగకులై ౨౮,

ఉ॥ సాదరభావమూనుసరసప్రవరుండగుభూసురేంద్రునిన్।
గాదిలిస్నేహితుంగనుటకైచనుదెంచిరివెన్కవెన్కవ।
స్వాదటసుందరీప్రియుఁడునందటికిందగుపాటిపేర్మిమ।
ర్యాదలుసల్పిడగ్గఱవయస్యులఁజేరిచెఁజెల్మిహెచ్చఁగన్. ౨౯.

మ॥ ఒకనాఁడందఱునన్నపానములసౌఖ్యోల్లాసముంగ్రోలి,య।
త్సుకతన్మేల్మిహజారమందునిజమిత్రుల్గొల్వశ్రీదత్తుఁడం।
తకసంకాశమృగాంకసంఘరణహస్తభ్రాజితుండైమనో।
వికచత్వంబునఁబల్కెనిట్లుశ్వశురోద్వేగంబుసంధిల్లఁగన్॥ ౩౦.

మ॥ కడునెయ్యంబున, మిత్రులార! మొగినాకైమీరలెంతోశ్రమం।
పడినారిప్పుడుదాననాబ్రతుకుప్రాప్తంబయ్యెఁబోమత్సరం।
బడరన్విక్రమశక్తితొంటిపస,బాల్యస్నేహమైనందలం।
పడొవైరంబునెపూనునోయిపుఁడుదద్వ్యాపారముందెల్పుఁడీ॥ ౩౧.

చ॥ అనినమహాబలుండువిషయంబునెఱుంగుటలేచినిల్చియి।
ట్లనుహితవర్య ! పేరువెలయంగమహింబ్రదుకంగఁగోరువాఁ।
డనుకొనుమాటగానిదురహంకృతిదుర్మరణంబుఁజెందునా।
తనికినినీతికొందువసుధన్బహుభారముగాదెచూడఁగన్॥ 3౨

మ॥ తొలునొత్తన్నినుఁజూచియోర్వకకడున్దుష్టాత్ముఁడై పోరిలోఁ।
గెలువన్శక్యముగాదటంచువడిమక్కిలన్ధనంబిచ్చినన్।
గొలసేయంబురిగొల్పుసంగతియుమాకున్నీకుఁదెల్లంబయా।
వలనిర్భాగ్యుఁడువాఁడుపౌరజనులన్బాధించుఁగ్రౌర్యంబునన్॥ 33.

సీ॥ వారుణీపానవివర్ధమాధ్యమెసంగఁదగనిశిక్షవిధించుఁదప్పుపట్టి।
స్వైరిణీకేళికాసక్తినున్మాదుఁడైపేటిబొక్కసమెల్లవెచ్చపెట్టు।
ద్యూతసమానీతదురభిమానముచేతఁబరుషవాక్యములసేవకులదిట్టు।
మృగయాపరత్వమూరీకృతకారుణ్యహృదయుఁడైచుట్టాలఁబదరిసెట్టు।
గడఁగికాతింపఁగాపులఁగతినుఁడగుచుఁ । బౌరనారీమణులగుట్టుపాడుసేయు।
సజ్జనులనుల్లములునొవ్వఁజంపఁదివురు । రాజ్యమేలెడువానిగౌరవముఁగంటె॥ 3౪.

చ॥ నెలకొనుమూర్ఖమన్తమమునించినచిత్తముదుర్గుణావళుల్।
గలుగుమవాఁడుచెట్టుచెడుకాలమురానొగిఁగుక్కమూఁతిపిం।
దెలుపాడపూవునన్నఘణితిందగిసత్యపురాజనీతికిం।
దొలఁగియనారతంబుఁగడుద్రోహమతింజరియించునీచుఁడై॥ 3౫.

క॥ అక్కుటిలాత్మకునెమ్మెయి । నుక్కఱసంగ్రామమందునూడించిధృతిన్।
జక్కడచుటకర్తవ్యము । వెక్కురుఁడనునరునకీభువిన్మనఁదగునే॥ 3౬.

చ॥ అనివివరించిసర్వముమహాబలుఁడంతటఁగూరుచుండెవెం।
టనెపెరచేఁచురోషముదృఢత్వమునూల్కొనవజ్రముష్టివా।
కొనునిటు "మిత్రమా ! చనువుకూడునెయిత్తటిదాననెన్నివ।
చ్చిననుమఱెన్నిపోయినఁజెప్పకురెండవమాటదీనికిన్॥ 3౭.

మ॥ అనిలోనేనొకచేయిచూచుటకునత్యాసక్తితోనున్నవాఁ।
డనుదుర్మార్గుఁడులొట్టిముచ్చునగువాఁడానాకునీడౌబలా।
ఘనమైనట్టికడిందిబీరమునధాకంబాఁకితూఁటాడకుం।
డిననాపేరునువజ్రముష్టియొకొకానీగర్వముంజాచెదన్॥ 3౮.

మ॥ అయినం బెద్దలుమామగారులుతదీయస్తోత్రపాత్రంబుగా।
నయమొనప్ప మొకార్యముల్ సలుపనన్యత్వంబుప్రాప్తించువా।
రియభిప్రాయము వేఁడుమన్నఁదగుభూరిప్రేమక్రీడత్తుఁడా।
శయముంగోరెడుచూడ్కులన్నృపులపార్శ్వంబల్లనంగన్గొనెన్॥ ౩౯.

ఉ॥ బింబకిశూరసేనపృథివీపతిపుంగవులుత్తరంబుగన్।
బంధినవేడ్కతోడఁబరిపంథినిఁగూల్చుటయందుఁగొంత సై।
న్యంబు సహాయమిచ్చెదమటంచునిజానుమతిక్రమంబుఁదె।
ల్పంబగవానినోర్చుటకుసాయమునాత్మదలంచిమంత్రియున్॥ ౪౦.

చ॥ అదను నెఱింగి నెవ్వడిసహాయపుసేనలజోకచేసితా।
ముదిమదియుక్తియుక్తముగముందుఁబిఱుందఁగడిందివీరులం।
బదపడినిర్ణయించిసులభంబుగశత్రుజయంబుచేకుఱం।
గదనముసేయఁగా వెడలుకర్జమునుంచలపోయుచుండఁగన్॥ ౪౧.

చ॥ కరముప్రియంబునన్ శ్వశురగణ్యులునల్లునిజూచియింకఁబై।
దురమునఁదోడవశ్యమనితోఁచినమాత్రననొక్కమాట స।
త్వరముగఁజెప్పిపుచ్చినఁబదంపడిసేనలతోడమేము వే।
గిరముగ నేగుదెంచెదముకీసయుజాగునులేకప్రేల్మిడిన్॥ ౪౨.

క॥ అని చెప్పఁ దమతమప । ట్టణములకేగుటయునిచ్చటన్ క్రీడత్తుం।
డనికిందగుయత్నమునన్ । మొనగాండ్రనుగూర్చుకొనుమమోదముతోడన్ ॥ ౪౩.

మ॥ రథముల్ ఘోటకముల్ గజప్రకరముల్ ప్రాంచత్పదాతివ్రజ।
ప్రథితానీకముసందడింపననివార్యంబైనభేరీరవ।
న్మథితాశాకరికర్ణసంపుటవితానంబౌప్రయాణోద్ధతిన్।
ప్రథనోత్సాహము వేగిరింపఁజనియెన్ వైరంబుతోరంబుగాన్॥ ౪౪.

చ॥ చనిచనిపాటలీపురవిశంకటగోపురపార్శ్వవాటికా।
వనములయందునిండు తెగువన్ విడియించిబలంబులన్ రయం।
బునఁదెగుదాయనిష్ఠురకుఁబుచ్చెనువిక్రమశక్తిపాలికిం।
గొనకొనిభూసురుండనికిఁగూడినమాటలుచెప్పనొప్పఁగన్॥ ౪౫.

క॥ ఇత్తఱివిక్రమశక్తియు । మత్తునసభతీరియుండుమందిరమునరే।
కొత్తెడుమత్సరమొలుకఁగ । నెత్తగుసింహాసనంబునెక్కిబడాయిన్॥ ౪౬.

మ॥ కొలువై యుండి కళంకులన్ సచివులకున్ గర్వమున్ దుర్నయో
క్తులు నేపారఁగఁ గొల్వవారిఁ గని పల్కెన్ “ మంత్రులారా! వ్యథా
కలితస్వాంతుఁడ నైతిఁ గారణముషః కాలంబునన్ నేఁడు నేఁ
గలకంటిన్ వ్యతిరిక్తమౌ యొకనదియుం గర్తంబు నెట్లున్నదో॥ ౪౭.

శా॥ నాచేఁ జచ్చిన కాలనేమియను దన్నారీశిరోరత్నముం
బ్రాచుర్యోగ్రత నన్నుఁ జూచి యలుకం బాపాత్మ కాదుర్గతీ
నీచా! మమ్ము వధించినట్టి ఫలమున్ నీవింక గైకొమ్మురే
పేచంపున్నిను మత్కుమారకుఁడనిన్ బ్రేరేచు శౌర్యంబునన్॥ ౪౮.

క॥ అనిపల్కి చుల్కి పడి గ్ర । క్కున మేల్కని పడకవిడచి కుందితి నాకీ
వనటుకు పశాంతులను మీ । రొనరుపుఁడీ శాస్త్రవిదులయూహలు గొనుచున్॥ ౪౯.

చ॥ అనివచియించు చుండు సమయంబునఁ గందుకి వచ్చి స్వామిద
ర్శనమున కెవ్వఁడో యొకఁడు చాలఁగ వేడుచునున్నవాఁడు మీ
యనుమతిఁ గోరవచ్చితి నటన్న మహీపతియాజ్ఞ మీఁదఁ జ
య్యనఁ జను దెంచె లోపలికి నప్పుడ నిష్ఠురకుండు గండఁడై॥ ౫౦.

క॥ చను దెంచి మహీకాంతుని । గనుఁగొని మగటిమియు నిండు గౌరవమెసఁగన్
దనమిత్రుని వచనంబుగ । వినిపించెను సభ్యులెల్ల వెఱగుపడంగన్॥ ౫౧.

శా॥ ఓరీ విక్రమశక్తి! చిన్నతనమం దోడించుటే గాదురా
గారాయిప్పుడు నీదు వైరమును గర్వంబుం గనన్ వచ్చితిన్
శూరుం డున్ముఖుఁడౌచు శత్రువుల నోర్చుంగాని నీ మాడ్కి నీ
ర్ష్యారౌద్రంబున నాలిముచ్చువలెనన్ జంపంగ యత్నించునే॥ ౫౨.

క॥ ఇది విని విక్రమశక్తియు । వదనంబునఁ బొగలుగ్రమ్ము వడువున దోఁపన్
బాపలెడు నాగ్రహమునఁ గ్రీ । బెదవిన్నొక్కుచుఁ గరంబు బిగ్గఱఁ బలుకున్॥ ౫౩.

క॥ ఏమేమీ! శ్రీదత్తున । కామందలకెక్కెనోభళా మంచిదితెయుం
దేమార్జాలము చెంగట । సేమంబునఁ దగు నెలుకచెల్లాటములున్॥ ౫౪.

మ॥ తరమున్ యోగ్యత నెంచకుండఁ గడు నిర్దాక్షిణ్యమున్ బూని మే
దురదర్పంబునఁ గన్నుగానక రణోద్యోగంబునన్ వచ్చిము
ష్కరభావంబునఁ జేతగాని పిఱికిన్ సాధించుటం బోలని
ష్ఠురకుంబం పెను నిష్ఠురోక్తులకుఁ జోటుం జూపి దీపింపఁగన్॥ ౫౫.

సీ॥ క్షత్రియుండను నేను చవిటిబాఁపఁడు వాఁడు తారతమ్యము లేదొ శూరులార।
రాజ్యాధిపతి నేను రజ్జులాఁడలవాఁడు తారతమ్యము లేదొ వీరులార।
సైన్యనాథుఁడ నేను సడిననాథుఁడు వాఁడు తారతమ్యము లేదొ ధీరులార।
కోటీశ్వరుఁడ నేను కుక్షింభరుఁడు వాఁడు తారతమ్యము లేదొ పౌరులార।
వట్టిడంభము ప్రకటించువానినోర్చ । నెంతమాత్రము లెందు సామంతనృపులఁ
బోడుపడు నాజ్ఞ పంపుడు తోడరుఁడనుచు । జృంభణంబున యుద్ధసంరంభమడర॥ ౫౬.

మ॥ సరగన్ లేచి చమూసమూహము ప్రశస్త ప్రక్రియం గుంతతో।
మరబాణాసన ఖడ్గ సంఘటన భీష్మంబౌచు నేతేరఁగో।
పురవాటీవిలసద్వనీతతి పురోభూమిన్ వడిం జేరి భీ।
కరుఁడై విక్రమశక్తి శాత్రవులపై కందాఁకెఁ గోపోద్ధతిన్॥ ౫౭.

క॥ ఇరుమొనలుం దలపడ సం । గరమున కుఁబ్రతాపకలన ఘనమయ్యెఁ బర।
స్పరనాశహేతువగు నా । దురము మహారుధిరసిక్త దుర్భరమగుచున్॥ ౫౮.

సీ॥ కలుకుటమ్ముల బొమ్మి గావింపఁ బేరెదల్ చిరిగి కాల్బలములు చేవదొఱఁగ।
వాడికత్తుల వేట్లకూడి తొండముల నెత్తుటఁ దోగి యేనుఁగుల్ త్రుళ్లి పఱవ।
గాటంబులగు నీఁటెపోటుల నాయముల్ నొచ్చిన గుఱ్ఱాలు చచ్చి పడఁగ।
టెక్కెముల్ విఱిగి చూటికిఁ జక్రములు నేల గ్రుంగిన బలు తేర్లు గూలుచుండ।
మొనసి యెదిరించి బెదిరించి పోటుమగలు । కసిమసంగిన దయ్యాలకరణిఁ బోరి।
రుగ్రముగ నిట్టులిరువాగు నుక్కుమిగులు । నపుడు విక్రమశక్తి సైన్యాగ్రమందు॥ ౫౯.

క॥ నెట్టుకొని వచ్చి ముంగల । బిట్టడరుచు నిల్చి రోషభీషణభంగిన్।
గట్టెదుట భూసురుం గని । గట్టిగ వినవచ్చునట్టు కడిమిం బలుకున్॥ ౬౦.

ఉ॥ పోకిరి బాఁపఁడా! యెదిరి పొంకము మెఱుంగక పోరనీవు ము।
క్కాకలు తీఱిన ట్టి మొనగాడవొ బాపురె! తోడి బాపలన్।
దాఁకఁగ నీదు శౌర్యములు దక్షిణలిచ్చెడు చోటఁ జెల్లునే।
గాక, భయంకరాహవము ఖస్థలిఁ జూపఁగ వచ్చు టెట్టురా॥ ౬౧.

ఉ॥ నావుడు భూసురుం డను మనంబున రోషము ఱేఁగ నోరి! నీ।
కావరమేమి సెప్పనిటఁ గాఱరపుల్ పని సేయఁ జాలునే।
రా! వృథగాక, ప్రల్లదములాడక నిల్వుము చాలు నింకనిన్।
లావఱునట్టులిప్పుడ యులంతి శ్రమంబున నేలఁ గూల్చెదన్॥ ౬౨.

మ॥ అనుచున్ ఘోరమృగాంక ఖడ్గము దగన్ హస్తంబునందాల్చి ప్రగ।
కుక్కనసింగంబు మదావళంబు పయి సక్రోధంబునన్ దూఁకుచా।
డ్వునవావిక్రమశక్తి పైకుతికి బల్ పూన్కిన్ శిరం బొక్కటన్।
దునియన్ వ్రేసె విరోధిసైన్యమడలన్ దోశ్శక్తి శోభిల్లఁగాన్॥ ౬౩.

ఉ॥ అంతట బాహుశాలి రయమారఁగఁ జేరు వకేగి చూపఱుల్।
వింతగఁ జూచుచుండ నల విక్రమశక్తి కిరీటమూడ్చి తా।
నెంతయు వేడ్కన్ స్నేహితు మహీపతిఁ జేయఁగ సైన్యమండలం।
బంతయు నుబ్బ భూసురవరాంగము దాన నలంకరించినన్॥ ౬౪.

క॥ సుమవర్షము గురిసెను మొగి । నమరీసంగీత నాదమమరఁ జెలంగెన్।
గ్రమముగఁ గయ్యము నిలిచెను । దమమిత్రుని తోడ హితులు దగఁ బల్కిరిటుల్॥ ౬౫.

ఉ॥ భూసురవంశవర్ధన! రిపుప్రకరంబు హరించితింక నీ।
కీ సుహృదన్వయంబు ధరియించెడు భారము వచ్చెఁ, జూచితే।
యీ సువఁగార్య సంఘటన మెందును సాగక కీడె మూడె, నెం।
తే సుమనోవిలాసమున నియ్యిల నేలుము సత్యసంధతన్॥ ౬౬.

చ॥ అనవుఁడు భూసురేంద్రుండు సహర్షత మిత్రులఁ జూచి పల్కెనా।
యనుఁగు వయస్యులార! తమయంపటి సాయము చేతఁగాదె యీ।
కవదుర రాజ్యసంపదలు గల్గుట చేకుఱెఁ గామినీమణుల్।
దనరఁగ భార్యలై రిమటి దాన్కని మార్తురనోర్వఁ జాలితిన్॥ ౬౭.

సీ॥ కోపశీలుర మనస్తాపంబుఁ బోకాల్చుఁ బసిపాపఁ బోలె సంత సముఁ గూర్చు।
సరిలేని కరుణారసంబుఁ జిప్పిలఁ జేయుఁ బడువానికెన లేని ప్రాపొసంగుఁ।
గల్మిలేముల భేదముల్ మదినుంపదు తోడివారల నెప్డు మాఱనీదు।
కాలవైకల్యంబు జోలి కేగదు మహాసౌభాగ్యములనైన సరకుగొనదు।
తల్లిదండ్రుల ప్రేమముల్ దవులుగొల్పు । బంధుజనముల పేర్మిఁ బైపై చిగిర్చు।
మనమనోవ్యాధికిని మేల్మిమందు గాదె । వరసుహృచ్ఛక్తి నెన్న నెవ్వారివశము॥ ౬౮.

సీ॥ కోరంకి సుబ్బమాంబారుణాచల శాస్త్రితల్లజులకు జ్యేష్ఠతనయుఁ డఖిల।
బుధవిధేయుఁడు కొండుభొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రికి వ్యాజశిష్యవ్రతుండు।
వైజయంతీ భవ్యపత్రికాధిపుతనూజునికూర్మిఁ గృతకృత్య శుభయుతుండు।
కుప్పదయాఖ్యుఁడు నేర్పుకొలఁది శ్రీదత్తచరిత్రంబు నర్పించు మిత్రతతికి।

యగ్నిసంస్కారమొందినహాటకంబు । పగిదిఁదద్గుణసంస్కృతుల్ పడసినట్టి।
వానిపాత్రంబువిబుధసన్మానమంది । విదితసర్వజ్ఞకృపచేత వెలయుఁగాత॥

గద్యము॥ ఇది శ్రీకుప్పుస్వామిప్రణీతమైన శ్రీదత్తచరిత్ర తృతీయాశ్వాసము సర్వంబును సంపూర్ణము.

…YANTI SERIES No. 7.

SREE

CHANDRAHASA CHARITRA

BY

BRAHMASREE
SALAPAKA VENKATASURYA PRAKASA
PRADHANI GARU,
Telugu Pandit, American Evangelical
Luthern Mission Lower Secondary School,
PEDDAPURAM.

A Reprint from Sree Vyjayanti.

1895

VYJAYANTI PRESS,

Egmore, Madras.

శ్రీరస్తు.

శుద్ధాంధ్ర నిర్వచన

చంద్రహాస చరిత్రము.

క॥ వెలిదీవిపాలెగాఁడా । చెలువలరాఁ బ్రాణపదమౌ సిరిచెలికాఁడా।
మలఁదాల్చుదుండగీఁడా । తొలిజాతితుపాసిఁ గన్నతోఁ గపుఁ బోడా॥ ౧

తే,గీ॥ వినుము చంద్రహాసునికతఁ దెనుఁగుబాస । నీదు పేముడికలిమిని నాదరువుగఁ।
జేసికొని పద్దికబ్బముఁ జేయఁగడఁగి । నాఁకుఁ గానియంత కవిద్దనాకులేదు॥ ౨

క॥ సిరికిరవై తెలుఁగింటుల । పురికిని యిసచ్చక్రము వెరముతో వై।
పరగెడు కేరళమునులా । వరియగు సుమతియను ఱేఁడు వాసిగ నేలున్॥ ౩

క॥ ఆతనికి సంతులేకను । నాఁతియును గానుపులనచ్చికతోఁ బెన్।
ప్రేతలమేలు తుపాసిని । నీతముతోఁ బత్తిదుచు నెఱిఁ గొలువంగన్॥ ౪

సీ॥ సుమతికిఁ జంద్రహాసుండను నొకపట్టికలిగెను ముచ్చటైన గాములుండె।
గాములుం డెడుతీరుఁగనుఁగొని జోస్యులు బుడుతఁడు గొప్పఁగా బూమినేలు।
ననుచుఁ జెప్పిరిగాని యతఁడు పుట్టిన కొన్ని నాళ్లకే యొకదాయి నడికి రేయిఁ।
జను దెంచి తండ్రితో ననిఁ జేసి యతనిని సేనతోఁ జంపుగానిఁ గొనియె।
మగఁడు చచ్చిన మగువయు మ్రగ్గి వలయు । నవెడ యప్పటివాడుక గొను చుఁ దల్లి।
దండ్రితోఁ గూడ స్త్రమందెను డయ్యె మొంత । మనమతేనట్టి నాఁడో యీ బిడ్డయందు॥ ౫

తే,గీ॥ తల్లిదండ్రులు చన్ను నదాదివానిఁ । బెనుచుమందెను దనయింటఁ జేర్మనైన।
నెప్పుడైనను బగిఱ చేముప్పు వచ్చు । నేమొ యనివానినటనుండి నెగులు పెంది॥ ౬

ఉ॥ అంతట దాదియా బుడుతనక్కున నుంచక త్రొంచుఁ బోయితాఁ।
గుంతలబూమిఁ జేరి యటఁ గుఱ్ఱని సుద్దుల నేరికైననా।
వంతయు వెల్లడింపక యపాఁచి పనుల్గఁ జేసి యెంతయో।
వింతఁగ వానిఁ బెంచుచును వెళ్లఁగఁ బుచ్చుచునుండె రోజులన్॥

తే,గీ॥ అట్టుమాఁ డేండ్లు కడచిన యవలనదియు । నినిసువు నాదరువు లేనివానిఁ గాఁ
[illegible] నిండ్ర [illegible]

సీ॥ పైఁడిగిండులనాలపాలుబువ్వ గుడుచుకూనచిప్పలగంజి నానఁజొచ్చె।
దాదులు బ్రతిమాలఁదరలకుండెడు పట్టిబువ్వకింటింటికిఁబోవఁజొచ్చె।
నంచబోదలతోడ నాడెడుకుఱ్ఱండుకుక్కపిల్లలతోడఁగూడియాడె।
మెత్తనిపాన్పుపైన త్తమిల్లెడుబిడ్డ గుడిపాంతతాలపైఁగునుకఁజొచ్చె।
బగటుదాదులచంకలఁబరుగువాఁడు । సవగిల్లనునవ్వికి త్రోవలందు
నడువఁజొచ్చెను నెంతటిపుణ్యమి కోని । బిడ్డఁడయినను నెలఁతియేవిదిగ డువఁగ॥
సీ॥ ఇట్టులనే నేడులేగినయవ్వలఁదోడివారలఁ గూడియాడుచుండ।
నెపుడైనవారిలో నేరనఁపమగీ ముసకుఁజేటి పెట్టుబోసంబుదినును
దల్లిదండ్రులుగానిదగ్గఱబందు గుల్గానియేమును తేరువినికనుచు।
వారలునాలువాకొనవిగపిటఁగలచెసక ప్రెతిల్లులాకపోకరు
బేర్తసొక్కి కొగోనుఁబిల్వఁబంచి వానికోగిగమిడువారుపూనిమంచి।
బట్టలిడువారుఁదలను టువారుపట్టి । దువ్వి జల్లువారుగాఁదోఁగిరంత॥ ౧౦
సీ॥ కుంతలపంటవలంతి నేనెవు బూమంతిరయింకెసంతసమునఁ।
దోడిపిల్లలతోడఁగూడియాడుటకయియో కయాపాడఁడొక్కనాఁడు।
వెనలఁగనప్పుడక్కె మున్న జోస్యులాయుడుత ముగింబునఁబోవమియున్న।
కోనిలచ్చనములుపూనికను గోనివీఁడేరిగు ందువిఁడిచుటకి
నేలవిచ్చే సెటిబూయు నేలులచ్చి నంయుంన్ని యువిని ముగంబునందుఁ
గానఁబడుచుండెమంతికె కంవేనుయున । నాతఁడిట్లనుజోస్యులకనువుమీఱ। ౧౧
శా॥ ఈవీటన్గలపావలందఱునుమా యింట్ప్రసాంబునా।
యావేళన్దనియాడుగా గుచునత బన్వా లోనెవ్వఁడో
సేవీనిన్గగియుత్తరంబుంగననుచున్ నిక్కంబు గాఁజెప్పఁగా।
బ్రోవైజోస్యులువల్కిరివిశమునన్ బోల్పొందనాయయ్యతోన్॥ ౧౨
తే,గీ॥ కోడులకుఁగల్గుల చ్చనాలుప్పెడవీని । కండ్లమోమున నెన్నె నిగనఁడుకతి।
మున నొకప్పుడేబుడుతఁడిబ్బ్రావి నేలి । సాగిగఁబబువగునీకునీసాత్తునకును। ౧౩
క॥ అనవినిమంతిరమదిలోఁ । బెనఁగొన్నఁ జలువగునీసుబీతుసొరులకున్।
గనుపింపనీక జోస్యులఁ । బని చెను గారవముతోడవారిబసలకున్। ౧౪
ఆ,వె॥ అట్లుపంచిమంతిగనుకొనెదినమో । నేదియైనఁజక్కనెఱుఁగకుంచ।
పల్కువారుకారుబలుజోస్యులంచును । వారిమాటలెల్ల గారవించి॥ ౧౫
ఆ,వె॥ చెఱుపురాకముందె యోఱుకిగలాఁగెయి । మేలుకొంటసాజమే తెలివిగ।
లిగినవానికంచుఁబగతుఁగానెంచియా । బుడుతనపుడెచంపబుద్ధిఁదలఁచి॥ ౧౬

తే.గీ॥ సూనరిని రాఁబనిచియాడుచుండునట్టి । చిన్నికుఱ్ఱని జూపించిచిట్టెపవికి।
నెరులకంటను బడకుండ సాఁగవీని । దీసికొనిపోయి మడియించి తెమ్ము గుఱుతు॥ ౧౭.

మ॥ అనుచుఁ జెప్పఁగ మంచిదంచు నట నేయాఁటోఁడు నప్పాపనిన్ ।
దినుబండుల్గొని తెచ్చియిచ్చెద నెంతే నేఁగ రమ్మంచుఁడి।
ల్చిన నాసన్నన వెంటవచ్చుచిఱుతి న్జైవట్టియు కాన్కనకున్
గొనిపోసూనరిఁ జూచి పల్కెనిటులా కుఱ్ఱండు నా కెంబు గాన్॥ ౧౮.

తే.గీ॥ అటులాఁడుచునుండంగ నాసఁగొల్పి । యింతనవ్వఁగొని నచ్చి తీవునన్నుఁ।
బండ్ల చెళ్లవిడుము నుగ్గుటఁబోవిచటను । నీవు నన్గొనిపోవుచుంటి నేయెందుకొఱకు॥ ౧౯.

క॥ అనవిని సూనరతనయొంఱ । మునిదినయాయఁడుము నూసియుక్కులుఁ పెగుచున్।
గనుల జ్జేసితలకా । యనుపఱుగనెబ్బాసఁ జూచియానిసునంతిన్॥ ౨౦.

క॥ నవనవసఁకుచుఁగన్నుల । నిడిసిపడుచును దునీటిలే శైవాలన్।
మిసుకుచునాలుకకోఁబో । వె విలుగునియస్మగుతీచిపడఁగఁ బొడఁగన్॥ ౨౧.

ఉత్సాహ॥ పసగవారి కొనిపానుఁబక్కకోని తేజియున్।
గడుసువాలుఁగడిఁదెబూనగొమ్మునడుగ దెమ్మయున్।
వెడఁదయొపదఁగలిమికొమ్ము నెల్లగిపివిడిదియున్।
గడిమిఁగలుఁగి వెలుఁగుమేటికాపుమయ్యనన్నిటన్॥ ౨౨.

క॥ అని మొఱలిడఁగావినియా । కనికరసంద్రంపు నెపదఁగల వన్నుఁడును।
య్యనసాకటికునియుల్లం । బును మార్పఁగ మదిగరింగిచఁడమినఁ బేర్మిన్॥ ౨౩.

శా॥ వానిన్జంపఁగ బుద్ధిపుట్టక మది న్వాఁడిల్లకుండెన్నతం।
బే నేరంబును లేని వీనితల నే నేలాఁగునుగ్గాడుగున్।
వీనిన్బ్రిందఁగఁ జేసిగుర్తుతనకున్వేఁ జూపుమీయంచునా।
తో నెయ్యంబుననన్ని పెగ్గెపెకుసంతోసంబునెట్టిచ్చెదన్।

చ॥ అని తలపోసియాకటికుఁ డప్పుడె కుఱ్ఱని మేనుసంతరయున్।
జనువుననంటి చూచి యొకచక్కనిఁగాలికి నాఱువ్రేళులుం।
టనుగని సంతసించుచుఁ గటారిని నాఱవవ్రేలుఁగోసి పా।
య్యనఁగొనిపోయి పెగ్గడకునప్పనఁజేసెను మెప్పఁబొందఁగన్॥ ౨౪.

క॥ వ్రేలుంగనుఁగొని మంత్రి । చాలఁగను సంతసించి కటికునదురతనమునన్।
మేలుఁగఁబొగడుచు వానికిఁ । బాలిడు నెను మొక్కలిచ్చి పంపెను బసకున్॥ ౨౫.

తే.గీ॥ అంతనడవిని నొక్కఁడై యాబుడుతఁడు । కాలి నెత్తురు చూచుక గోలుగోలు।
మనుచు నేడ్చుచు నేలపై నటులనిటుల । దొరలుచుండెను బాదకుఁ దెరపిఁగనక॥ ౨౬.

సీ॥ ఇట్లుండఁగుంతలంబేలురా! పెగ్గడపనూపునటనటఁబన్ను వేగి।
రమునవనూత్న సుకమణిలివచ్చుకుళిందుఁడాదారి నేసందడిగను।
నేగుచీకట్లనియేడుపునాలించిపజ్జకుఁజనివానిబుజ్జగించి।
యేరిపాపండవిట్లేల నేడ్చుచునుంటివెవ్వరికా నలో నెవ్వఁజేసి।
చనిరిచెప్పుమటంచునుజంకఁబెట్టు । కొనినదేనికిమూర్ఛాటకుట్టువాని।
వలనఁబడ యుంగ నేరకవానిఁదనగు । గీమునకునెత్తికొనిపోయె నేమముగను॥ ౨౮
తే,గీ॥పిల్లలకొఱకునైదుగపిల్లుచున్న । వాని యుల్లాసునిపిల్లవానిఁజూచి।
గతనములగనిఁగను పేదవితిమ యులరి । పెంచుచుండెనుమిక్కిలి సెరమతోడ॥ ౨౯
తే,గీ॥ అటులఁగొన్ని నాళ్లేగినవాలజోత్స్న । పండునకుఁగుళిందుఁడు పెంచుపిల్లవానిఁ।
జూపఁగానాఁగలీపాపయూపుడసని । నేలునంతటనేర్పడయే యాగుసుమి॥ ౩౦
తే,గీ॥ అదియుఁగాకయితినునగునప్పుడువీని । మొగమునున్న మచ్చ దురుఁబోలియుంటఁ।
జంద్రహాసుఁడనిపిలునఁగాలియుండు । ననుముఁజెప్పఁగుళిందుఁడుగానబుమిగా॥ ౩౧.
తే,గీ॥మంచిలగనమునందునవిమ్మ మునెక్కు । వానిసేకరమును జేసికొనియుపనికి।
జంద్రహాసుఁడయను పేరునక్కనునిచి । పెంప్లమునువానుగారవిఁబెన్చుచుండె॥ ౩౨
సీ॥ ఆలురెట్టింపుగాఁబాలీయుఁదోడఁగెనుబంటపసింతలుపండెసాగ।
వడ్లగాదులచేతకొల్లనిమ్ము మునునిండెసత్తరు వప్పుడుజరుగుచుండె
గుట్టంబులేనుఁగుల్లొపలేక యుండెను వెండిపొన్నునగల వెలితిలేదు
పుడమిఁగుళిందుఁడును నేకాంయమైన నెగడుచుండెనడ్డులేక।
నేల తోఁడులునున్నింపచాలనిడిన । యందమగునండలఁబాల్యగ గుకొనియు
నెందుఁజంద్రహాసుఁ డుగుళిందునింటఁ । గాలు నెట్టు మునుసలినగడ నా నుగాలు॥ ౩౩
ఉ॥ కాలుచుమంప రాసులను గాములు నూడెఁగఁజంద్రహాసునిన్।
వేలుపుటొజ్జకడెగునుపిద్దల నేర్పరిధ్యానయొజ్జనున్ ।
మేలుగనప్పగించిమనమంచెఁగఁగబ్బములఁనుపిద్దలున్।
జాలఁగనేను దెబ్బలునుసంతసమున్ప్పఁగుళిందుఁడంతటన్। ౩౪
తే,గీ॥చంద్రహాసుండువిద్దలఁజాతనము । నొందునాటికెపదునయిదెండ్లయుండె।
నేల తోఁడులతో డనుజాలనులఁ । జేయుఁగోర్కి నృపమినవాఁడాయనంత॥ ౩౫.

సీ॥ ఆలురెట్టింపుగాఁబాలీయుఁదోడఁగెను బంటపసింతలుపండెసాగ।
వడ్లగాదులచేతవొల్లనిమ్ముయునునిండెసత్తరు వప్పుడు జరుగుచుండె।
గుట్టంబులేనుఁగుల్లొపలేకయుండెను వెండిపొన్నునగలవెలితిలేదు।
పుడమిఁగులిందుఁడుప్రాను నేకాంయమైన నెగడుచుండెనడ్డులేక।

సీ॥ కుంతలపబువునకుంగప్పముసుగట్టుమన్నీలుగొందఱుమత్తగిల్లి।
కేనియానతికైనలోనుగాకనుగరువంబుచేఁబన్నీకపరగుచుండఁ।
బెనకువందునవారిపీఁచమునడఁగించిపన్నులుగొనిరాఁగఁబబువునానఁ।
బఁపెసిమంతిరిదండువెడలఁగనేగిపన్నీనిమన్నీలమాగానములను।
బెనకువలఁజేసికైకొందుమనుచుఁజాటఁ। బనుపనాలించిమన్నీలువారివారి।
దళములనుగూర్చుకొనివచ్చిబలిమిఁబోరి। సాగనంపిరిమంతిరినాగడియనె॥ ౩౬.

తే,గీ॥ఆకబురువినియాచంద్రహాసుఁడయ్యి। దండుతోనేగిమన్నీలగండడంచి।
వారియాండ్రనుగొడుకులగోరమైన। చెఱలఁబెట్టించిసొత్తెల్ల సేకరించి॥ ౩౭.

తే,గీ॥వేగనింటికివచ్చియావితమునంత। విన్నవింపఁగుళిందుఁడువేడ్కతోడఁ।
జంద్రహాసునిమగటిమిఁజాలఁబొగడి। యతఁడుతెచ్చినసొమ్ములోనరఁగొనిచని॥ ౩౮.

తే,గీ॥మన్నెదొరలనాకొమరుండుమడియఁజేసి। కొల్లగొనినటువంటిసొమ్మెల్లనిదిగో।
యనుచుమంతిరిముందటనునుపనుబ్బి। యతఁడుప్రొగడెఁగుళిందునినచ్చెరువుగ॥ ౩౯.

కవిరాజవిరాజితము.

అటుగొనియాడినమీఁదటమంతిరియాతఁడుతెచ్చినరొక్కములోఁ।
దటుకునసామునుదానిడుకొంచునుదక్కినసామును నేలికచెం।
గటికదనంబగువేడుకతోడనుగ్రన్నఁదీసుకపోయియుపఁ।
నెటుగొనివచ్చితివెక్కడిసొమ్మిదియేర్పఁజెప్పఁగదోయియనన్॥ ౪౦.

ఉ॥ ప్రెగ్గడకేనికిట్లనియెవిక్కుచునుండెడుమన్నెగాండ్రవే।
మ్రగ్గఁగఁజేసిసొత్తులనుమానకదోచుకరమ్మటంచు నే।
లగ్గుగఁజెప్పనాదిగువలావరియొక్కఁడుతెచ్చెఁబన్నుగా।
దిగ్గనదీనిఁగొండనినఁదేఁకువఁబంటవలంతికేఁపనున్॥ ౪౧.

చామరము.

పెక్కుసారులీవనాదుబీరమైనదండురా।విక్కుచుండుమన్నెగాండ్రఁబీచముడ్పనేగిపెం।
పెక్కగెల్వలేకయోడిబేలవైతివప్పుడా। యుక్కుతుక్కయొక్కడుండెనూఁకిప్డుచెప్పుమా॥

చ॥ అనవినిసామి! యిందునకనయ్యయితేఁపలుమన్నెగాండ్రచే।
తనుదగనేనయోడుటనుదాకొనెబల్బిడియంబునాకుఁగ।
ల్గినబిడియంబుదయ్యమిదెగీటపఁగింపుచునన్నుఁగాచెనాఁ।
బనివడిగారవించియునెఁబంటవలంతిపబుండువెండియున్॥ ౪౩.

క॥ అనిలోనగెల్చుకొనివ। చ్చినమాగానములునీవుసేమముగాఁగై।
కొనుమనిసెలవిడమంతిరి। సనియందుఁగుళిందునకునుసామిడిపనిచెన్॥ ౪౪.

తే.గీ॥ చంద్రహాసుండును మిగులసంతసమున । వారువము నెక్కి పోవుచు దారియందు।
మంచి సకినాలె తాఁగనుఁగొంచునుండె । నవ్వునుడి వెదడి గువను మొవ్వముగను॥ ౧౪.
క॥ ఇలువిడిచి వెడలఁగా సం । కులము ద్రైలతుడుము మొదలుకొనువాయిదము।
ల్నెలఁగఁగఁబెండ్లముతోఁబెం । డిలికొడుకొక్కరుఁడు గీముడిగ్గునఁజేరెన్॥ ౧౫.
తే.గీ॥ అప్పుడేయా నిసటువంటి యావునుబసి । దూడతోఁదనగుడి సెకుఁదోలుకొనుచు।
వెళ్లుచుండెను నొకగొల్ల పిల్లవాఁడు । సాదు సకినంబులివి యకాజగములోన॥ ౧౬.
తే.గీ॥ ఇట్టి సకినాలుగనుఁగొంచు నేగికుంత । లమునకు సదు దవ్వునను బుష్పములతోఁటఁ।
గనుఁగొని యలఁపుదీరి చికొననటఁజని । తురికి నొకచెట్టు నీడను దిరుగవిడిచి॥ ౧౭.
తే.గీ॥ తాను నొకచెట్టు నీడను వేనిదురను । బోయెనల్లదిమంతిరిపూలతోఁట।
యగుట నాతనికొమరితయగు విషయయుఁ । బబునికొమరితయైన చంపకవతియును॥ ౧౮.
క॥ తమతమ చెలికత్తెలతోఁ । దమకకయాఁటలను నాడఁదలఁచియటకు నే।
మముగాఁజేరవిషయపు । ష్పములను నొడినింపఁబుణికిపసదనములుగాన్॥ ౧౯.
తే.గీ॥ కొన్ని చంపకవతికిడి కొన్ని యాపె । మీఁదఁగుప్పలుగాఁజల్లి మేలుమగని।
నీవుతురితమ పెండ్లాడి నెతిసిరులను । గలిగిమనియెదుగాక నిపలికెనంత॥ ౨౦.
తే.గీ॥ రాచకొమరితవిషయను జూచినీమొ । గమునఁదోఁచుసోబనలచ్చనములునూడ।
నేఁడె నాడెంపుమగనిఁబెండ్లాడెదనుచుఁ । దోరముగ నాకు నిప్పుడేతోఁచెననియె॥ ౨౧.
క॥ ఈలాగున నొండొరువులు । వేళాకోళంబులాఁడి వేసరియుంటన్।
గేళాకూళికిఁజనియెను । నీళులు గ్రోలంగవిషయ నెతిదగఁగొనుటన్॥ ౨౨.
మహాస్రగ్ధర॥ చనికాంచె న్జెట్టునీడన్సతముబడలికన్జాలఁగూర్కన్నవానిన్।
బెనుకాఁకఁ ద్రీరిపన్నై ప్రెరుగుపసిఁడినా వెల్గు మైచాయవానిన్।
బునుకేకంచంబుగాఁగన్బొలుచుదొరసికన్బువ్వుఁబోల్మోమువానిన్।
దునెదారుల్బత్తి మొక్కన్దొడఁగనెఱుపుగాఁదోఁచునద్దుల్గలానిన్॥ ౨౩.
క॥ కనుఁగొనఁగవానియందము । తనడెందముఁగొంచుఁబోవఁదానుంజనియా।
తనియెడిలోనొకకాకిత । మునుగనుఁగొనియందుఁదండ్రిమొహరుండుటచేన్॥ ౨౪.
క॥ అదితనదునన్నగారికిఁ । బదిలముగానప్పగింపఁబడవలసినదై।
యొదవుటచేతనుదనయయ । యదివరలోనన్నమాటయాదియగుటచేన్॥ ౨౫.
తే.గీ॥ సోబనపులేకయీయాయదిచూడననుచుఁ । జంద్రహాసునిమేల్కొల్పఁజాలకప్పు।
డతనియొడినుండునట్టి కాకితమును గొని । సరగవిప్పి కడవటకుఁజదివిచూచి॥ ౨౬.
సీ॥ "సిరియును గొడుకులుఁబరగఁగోడండ్రు నుమనుమలుమనుమరాండ్రనువుమీఱ।
మదనునకుఁబొనరిమనుగాతయెప్పుడీజాబునుగొనివచ్చుచంద్రహాసుఁ।

డనువీఁడు నిక్కముగ నమిత్రుఁడగు నాకు నాసొత్తుఁ గైకొను నానఁ జెందెఁ।
గనుక నువీని జవ్వనము మొగము తేఁటఁ గని నాతలఁపు సరియని తలంచి।
గొప్పవాఁడాయితఁడు లేక కొలఁదివాఁడ । సత్తిగలవాఁడ లేక నుసత్తిలేని।
వాఁడ మొఱకుఁడ మొఱకుఁడు గాఁడయనెడు । వెసనముఁ గొనక వీనికి విషము నిమ్ము॥ ౨౭.

తే,గీ॥ అనెడుమాటలఁ బలుమాఱులను జదువుచు । నబ్బకక్కటిక ములేమిఁ కబ్బురంబు।
నొందివాని యందముఁ గని యుబ్బి విషయ । యిటుల సవరించె లేకలో గిటుకు మీఱ॥ ౨౮.

సీ॥ “ సిరియును గొడుకులుఁ బరగఁ గోడండ్రును మనుమలు మనుమరాండ్రనువు మీఱ।
మదనునకుఁ బొనరిమను గాత యెప్పుడీ జాబునుగొనివచ్చు చంద్రహాసుఁ
డనువీఁడు నిక్కముగ నెమిత్రుఁడగు నాకు నాసొత్తుఁ గైకొను నానఁ జెందెఁ।
గనుక నువీని జవ్వనము మొగము తేటఁ గని నాతలఁపు సరియని తలంచి।
గొప్పవాఁడాయితఁడు లేక కొలఁదివాఁడ । సత్తిగలవాఁడ లేక నుసత్తిలేని ।
వాఁడ మొఱకుఁడ మొఱకుఁడు గాఁడయనెడు । వెసనముఁ గొనక వీనికి విషయ నిమ్ము”॥ ౨౯.

ద్విపద॥ అటు దిద్దితన వ్రేలిన మరెడు తండ్రి । బటువున సీల్వేసి పదిలంబుగాను ।
మును పున్న తీరునఁ బొలిచెడులాఁగు । నునిచి తా నాడెదును విదలఁ జేర ।
రాచకొమరిత యా పెఁజూచి యిట్లనియె । నోచెలియ! విషయ! యోడక నీదు ।
మొగముఁ గనుంగొన ముద్దులుంగుల్కు । మగవాని నొక్క నిమురులుకొన్నట్లు ।
జాబయల్పడసాఁగెనమ్మేలు । జాడ నాకును జెప్పిచనవలెనన్న ।
చిఱునవ్వు నవ్వుచా చెలియను విషయ । మఱపించె వేఱొక్క మాటసందడిని॥ ౩౦.

పద్మనాభవృత్తము.

వారట్లు పూఁదోఁటయందాఁటచాలించి వైళంబ యేరిండ్లకు న్వారు వోగా।
నా రాచజాబిల్లియా చంద్రహాసుండు నా రాటముం జెంది మేల్కాంచి బాబా।
పైరాణగా నెక్కి పేరెంబు పారించి బాగొప్ప నవ్వీటఁ దాఁబోవు గీమున్।
జేరంగ లోనుండి కన్గొంచుఁ దానంత చిప్పిల్లు సంతోసపు న్మోముతోడన్॥ ౩౧.

తే,గీ॥ మంతిరికొమరుఁడైనట్టి మదనుఁ డెదురు । చనియపుడె తోడుకొనివచ్చి చంద్రహాసుఁ
గూరుచుండంగ నేమింపఁ గూరుచుండి । మంతి కొసఁగిన జాబిచ్చె మదనునకును॥ ౩౨.

తే,గీ॥ “ మదనుఁ డద్దానిఁ గైకొని చదివి మిగుల । నంబరంబును బీతును నంతనంబు।
నచ్చెరియమును గొని యయ్యయో నదాట । గూడ నిదిగా నెయున్నది చూపనిట్లు ॥ ౩౩.

తే,గీ॥ గొప్పవాఁడాయితఁడు లేక కొలఁదివాఁడ । సత్తిగలవాఁడ లేక నుసత్తిలేని।
వాఁడ మొఱకుఁడ మొఱకుఁడు గాఁడయనెడు । వెసనముఁ గొనక వీనికి విషయ నిమ్ము”॥ ౩౪.

క॥ అనియుండెఁ గనుక ప్రొద్దును । జనఁజేయక పెండ్లి వేగ సలుపవలెనటం।
చును దలఁచి యప్పుడే జో । స్యుని బిలిపించి యడుగంగ జోస్యుండంతన్॥ ౩౫.

తే,గీ॥ చంద్రహాసుని చుక్కయు సరగ విషయ । చుక్కయు నడిగి తెలుసుక లెక్క చూచి ।
తగినమూర్తము నేటి సందకుఁ గుదిరె । ననుచు నుడువ విని మదనుఁ డాతురమున॥ ౩౬.

తే,గీ॥ పెండిలికిఁ దగునట్లుగా వీథివీథు । లన్నియును దనయిల్లును పన్నె మీఱఁ।
బలుదెఱంగుల గైసేయఁ బౌరు లత్య । కాంక్ష నేమింప వారట్లు కడఁగి చేయ॥ ౩౭.

క॥ మదనుండు తండ్రియానతిఁ । గొదలేక యొనర్చియయ్యెకుం దెలుపంగా।
మదిఁ దలఁచి నాఁడు గావున । గుదెఁ దాలుచు వాని తండ్రి గుంకకమున్నే॥ ౩౮.

తే,గీ॥ అప్పడంబులు వడియంబు లటుకులుఁ దగు । పప్పులును బిండివంటలు మేలొప్పు కూర।
గాయ లూఱుగాయలు లోనుగఁ గల పెండ్లి । పనుల నన్నియుఁ జేయించె వడిగ నంత॥ ౩౯.

క॥ తొగనూడు ప్రంకెఁ దమ్ములు । మొగిడెను నిరులు గ్రమ్మె రిక్క మొత్తపు వుడమెన్।
దిగ కానితపసి కంటఁగ । లిగినతుపాసితగమింట రేక వడువునన్॥ ౪౦.

క॥ అప్పచను దేగఁ బెండ్లికిఁ । దప్పక పనిచెఱుపగున నితలఁచి విషయయున్।
జిప్పిలు సంతోసంబున । నప్పడె గైసేత చేతనల రెసాగసుగా॥ ౪౧.

క॥ సొగసరి ప్రెగ్గడకూఁతురు । నగువిషయం బెండ్లియాడనగు గైసేతన్।
దగఁ జంద్రహాసుఁ డెంతయు । వగకాఁడై కోలఫుటొజ్జపనుపుఁ బడయుచున్॥ ౪౨.

క॥ ఎడలేదు లగన మనుచున్ । బుడమిమినుతెరువరులనఁగ ముత్తైదువరాం।
డ్రెడసేయకఁ గొనివచ్చిరి । పడఁతిని బెండిలికొమరుని సజ్జకెలమితోన్॥ ౪౩.

తే.గీ॥ అట్లుగొని వచ్చి పెండిలియరుగుమీఁద । వఱలు సోబనపు టుదుటు పైఁడిపీఁట।
మెల్లఁ గూర్చుండఁ జేసిరి యెల్లకడల । దివ్వటీలును దివ్వెలుఁ దేజరిల్ల॥ ౪౪.

ఆ,వె॥ అప్పుడొజ్జ బాపలయ్య పేరును దాత । తాతతండ్రి పేర్లుఁ దగఁగఁ జెప్పు।
మనఁగఁ జంద్రహాసుఁ డెదయ్యాము వినాగ । వేఱ యేరు నాకు లేరటంచు॥ ౪౫.

క॥ అనఁగా నియోగికొమరుఁడు । తనయుయయానతి నిమదినిఁ దలఁచుక యబ్రం।
బును బొందియింక నేమియు । తనినడుగక పెండ్లిజఱుపఁ దగుననిపలుకన్॥ ౪౬.

తే,గీ॥ బాఁపనయ్యలు ప్రామిన్కు పల్కులోలిఁ । జదివికొంచును దీవెనల్ చాలనొసఁగి।
చంద్రహాసుని చేత విషయయుఱుతను । దాళిఁ గట్టించి రటవాయిదములు సెలఁగ॥ ౪౭.

కవిరాజవిరాజితము.

మదనుఁడు పెండ్లికి వచ్చినవారికి మన్నన గందము నత్తరువున్।
బదపడి పువ్వులదండలు కప్రపు బాగలొసంగెను బాఱులకున్।

జదువులమేట్లకునట్టువగాండ్రకుఁ జాణలకున్దగఁ గాణలకున్।
గొడుగకయిచ్చెవరాలునుహత్తులుగుఱ్ఱములున్దొసెవుల్హాహాకీల్॥ ౯౮.

క॥ ఆవీటిదచ్చికడలం । దీవితమంతయును దెలిసియొకసెడను బజల్।
వేవచ్చియిచ్చుచుండిరి । దీవెనలాలికిమగనికిఁ దిరమగుమదితోన్॥ ౯౯.

సీ॥ ఇటనిట్టులుండఁగానటఁ గుళిందునివీట నుండినమంతిరి మెండుచలము।
బూనికుళిందునిచావలతోఁ గూడ చెఱయందుఁ బెట్టించి సేననడచి।
వానిరాచరికంబుతో నసాత్తంతయు నెరునకు నొకనికి నొసఁగియంతఁ।
బోనీక యాతనియానకులోనయి యుండుదిట్టల నెల్లగండడంచి।
చంద్రహాసునిఁ జంపిలిసాటియెవరు నాకనుచువిఱ్ఱవీగుచు వేఁకునంత।
సమునసఫ్వ్రడువీడుచు సరగఁదనదు । వీటికే తెంచితనయింటివీదిలోన॥ ౧౦౦.

ఆ,వె॥ పెండ్లిపందిరియును బెల్లువాయిదముల । నట్టువంబు సేయు నాఁటిగములఁ।
బసదనంబులందివెసఁ జనుపాటులఁ । గనుచునిల్లుసొచ్చెఁ గడునెగులున॥ ౧౦౧॥

ఆ,వె॥ ఇంటఁ జొచ్చుతన్ను నెదురుకకొనివచ్చి । కూరుచుండఁజేసి కూర్మితోడఁ।
జాలదీవెనలిడు నేలవేలుపుటెండ్లఁ । జావమోదఁదొడఁగఁ బోవనంత॥ ౧౦౨.

ఉ॥ కొందఱు నేలపైఁబడిరికొందఱుపాటిరిగోఁచులూడఁగాఁ।
గొందఱుమూలమూలలను గొబ్బునడాగిరి కాళ్లదెబ్బలన్।
గొందఱుదొర్లిగిల్లుచును గుయ్యిడుచుండిరి చూపనందఱున్।
జిందఱవందరై రచటఁ జేరినవారలు బీతు నొందుచున్॥ ౧౦౩.

తే,గీ॥ అంతమంతిరిమదివ్రాయియటమరిలుచుఁ । గూరుచుండిపుఁబోఁడులు గొందఱెలమి।
నారతులనిచ్చుచుండఁగనటనెయున్న । చంద్రహాసునివిషయునుసరగఁ జూచి॥ ౧౦౪.

చ॥ పటపటపండ్లు గీఁటుచును బల్మఱుకన్నులనగ్గిరాలఁగా।
నటునిటుచూచుచున్ గొడుకునక్కఁడఁగానకలోనియింటికిన్।
దటుకునఁ బోయిబిడ్డఁగని దగ్గరిబిగ్గరయోరికూళ ! యో।
క్కటివయిరోరియానని టుకర్జముసల్పితిబీతి నొందకన్॥ ౧౦౫.

తే-గీ॥ వీనిఁజంపుమటంచును నేను వ్రాయ । వీనికే నాదుకొమరితఁ బెండ్లిఁజేసి।
నావుమొఱకుఁడ! యీగినినాదుసొమ్ము । వమ్ముచేసితిగదయనివదరనతఁడు॥ ౧౦౬.

క॥ అయ ! నీదుజాబుపనుపున । నియకొంటిని బెండ్లికర్జమిటుసలుపంగా।
నయమొప్పఁగఁగనుమిదియని । యయచేతికిమదనుఁడిచ్చె నాజాబంతన్॥ ౧౦౭.

తే-గీ॥ కాలుసేతులువడకంగఁగళవళపడి । నోటివెంటనుదపఁబడుమాటఁ గొప్ప।
జాబుఁజదువుకతానిడ్డజాబెయగుటఁ । జేసిదిద్దును గనలేకసిబ్బితిఁగొని॥ ౧౦౮.

క॥ తానొకటిఁదలఁచదయ్యము । మానుగవేఱొకటిదలఁచుననుమాటనిజముగా।
నేనొకపనినిఁదలంచినఁ । దానొకలాఁగయ్యెనంచుదద్దిలుచంతన్॥ ౧౦౯.
క॥ కడచినపనికివగచినం । బడిబడియల్లునిగుఱించివల్లాడినన్।
పడిఁబజలుదూఱుదురనుచు । నెపెదందలపోసిపైకి నేమియునెగులున్॥ ౧౧౦.
తే-గీ॥ తోపనీయకముద్దుకూఁతునకునల్లు । నకునుబుద్ధులుగొన్నిటినప్పుడెసెప్పి।
బయటికందఱుమెచ్చంగఁబలువితముల । దీవనలొసంగెమంతిరిదిటముగాను॥ ౧౧౧.
క॥ అంతటజఱుపఁగవలసిన । తంతునునారేయిజఱిపెఁదరువాతనునా।
దుంతతుపాసియయపొడమ । సంతసమునుజెందుచుండిసగఁదలారిన్॥ ౧౧౨.
తే-గీ॥ పిలువనంపించివానికిఁబెల్లతోడవు । లిచ్చునట్లుగఁగట్టడసెచ్చెమేమి।
లేకయొనరించియుటనేరులేకపోవు । టనుఁగనుంగొనివానికిట్లనుచుఁబలికె॥ ౧౧౩.
తే-గీ॥ వేగమేదుగ్గగుడికినీవేగిడాగి । యుటకునీపంచెఁబైఁడియుదుటుతెలెఁగొని।
దుగ్గకునుపారమునుదెచ్చుదుంపగీని । తలనుగగ్గముతోఁదెగఁదఱుగుమనిన॥ ౧౧౪.
తే-గీ॥ వల్లెయనుచుఁదలారితావెళ్లెగుడికిఁ । గూఁతుమొగమైననల్లునిగొనముకైనఁ।
జూడకనుమంతిరిటుచేసెఁజూడఁగూళె । లెట్టిపనిచేయుటకునైనదిట్టలెకద॥ ౧౧౫.
ద్విపద॥ అంతటమంతిరియల్లునిబిలిచి । మంతనంబుననసెమరియాదతోడ।
మాపాపఁబెండ్లాడునేపాపఁడైన । నీపాద్దియీపీటనేపాండుదుగ్గ।
గుడికినుపారంబుఁగొనిసంజవేళ । వెడలియప్పనఁజేసివేవేగవచ్చు।
వాడుకకలదనవడిఁజంద్రహాసుఁ । డోడకనటుసల్పనొప్పెనునంత॥ ౧౧౬.
ఉ॥ ప్రెగ్గడకూఁతుపెండ్లయినరేయిసకుంతలతోఁడుకొంచెఁబె।
ల్లెగ్గనుజేయునొక్కకలనీల్యునవేకువసెజ్జనుండితా।
దిగ్గనలేచిపెద్దలకుఁదేటగనాకలవిన్నవింపఁగా।
లగ్గిసుమంతలేదనుచులావటివారలువల్కిరిట్లుగన్॥ ౧౧౭.
ఆ-వె॥ కలవితంబుఁజూడఁగలుగునుదురితము । వెల్లజాలుగలుగుపీటవిడిచి।
మీకటంచునొడువమిక్కిలివెతనొంది । దానితెఱఁగెఱుంగఁదలఁచితోఁడు॥ ౧౧౮.
సీ॥ తననీపెనెండలోఁగనుగొనఁదలలేని మొండెంబుగనపడమూల్గుచుండి।
యెవ్వనినీడయిననవ్వితమగుపష నేడురోజులలోనవాఁడుమ్రందు।
ననిజోస్యులేవేళననుటనునెంచుక తనచావునిజమనితలఁచిమనెడు।
కొన్నిరోజులనైనవన్నెయువాసియుఁ గనుకర్జములుచేసికడపవలయు।
నంచునేర్పాటునప్పుడెకావించుకతన । ప్రగ్గడయిరవుఁజేరినలగ్గునుద్ది।
దెలియకవిపయపెండిలితీరినమఱు । నాడెమదనునిరప్పించితోడువలికె॥ ౧౧౯.

మత్తకోకిల॥ నేనురాచరికంబునిప్పుడనీకెయొప్పఁగఁబీడఁగన్।
బూనివింటివిజంద్రహాసునిబుద్ధినేర్పుమగంటిమిన్।
గానవాఁడెకోఁడుగాఁదగుఁగాయటంచుఁదలంచితిన్।
వానిఁదోడ్కొనిరమ్ము వేగమెవాసిమీఱఁగనీవునాన్॥ ౧౨౦.

క॥ మదనుండునుదనబావను । ఱఁదిచెందఁగఁబోవునట్టిరాచపదవికిన్।
మదిలోనఁబొంగియతనిని । వెదకుటకుంబోయివీటివీదికడదెసన్॥ ౧౨౧.

తే,గీ॥ సొన్నతళియనుపారంబుసారిదిఁగొంచు । దుర్గగుడికేగుచుండంగఁదోరముగను।
గాంచిగుడికేగుటనుభూనిపించియతని । కేనినగరికిఁజనుమనియానతిచ్చి॥ ౧౨౨.

తే,గీ॥ సందెనాఁతఁడుగొనిపోవుజాళువాత । ళియనుమదనుండుచేకొనినయముమీఱ।
దుర్గగుడికేగుచుండఁగఁదొంగలనూడు । గ్రుంకెఁబడమటిదెసనంతఁగొఱలెనిరులు॥ ౧౨౩.

క॥ అప్పుడుమదనునితలపై । నొప్పుగనొకగుడ్లగూబయొరగెనుబిల్లుల్।
దెప్పరముగఁబోరాడుచు । గుప్పునఁనడ్డపడిపోయెఁగొల్లలచేతన్॥ ౧౨౪.

తే,గీ॥ ఊఱకేమదనునికండ్లఁగారఁజొచ్చెఁ । గరమునెత్తుటిబొట్టులుగాల్వగాఁగ।
నట్టిచెడుసకినాల్గనియతఁడుబీతు । గుడిచియువిచంద్రహాసునిగుఱిచినవని॥ ౧౨౫.

క॥ తలఁచితనబావమఱఁదికిఁ । బొలచెడుముప్పేదియైనఁబోయతనిబదుల్।
గలుగవలెనాకటంచును । వెలిదీవినినేలువానివేఁడుచుఁజనియెన్॥ ౧౨౬.

క॥ చనిదుర్గగుడితలుపుమె । ల్లనఁదీయమరుగునఁగలతలారియొకగ్గం।
బునవానితలనుదఱిగివె । సనుజనియెనునింటికపుడుసంతసమొప్పన్॥ ౧౨౭.

తే,గీ॥ వంద్రహాసుండుసేయుకర్జంబుఁదానె । చేసెదనటంచుమదనుండుచేటునొందె।
నొకరుచేయఁదగుపనినేఱొకరుచేయ । ముప్పుఁజెందుటయెప్పుడుతప్పదుగద॥ ౧౨౮.

తే,గీ॥ అంతటనుజంద్రహాసుండుసంతసమున । రాచనగరికిఁబరువెత్తిరమణులతొ।
నిండుకొలువుననున్నకేనియెదుటకును । జనినిలువఁబడియుండెనుజతనమొప్ప॥ ౧౨౯.

ఆ,వె॥ వానిఁజూచిపబువుమానికంబులచేతఁ । జెలఁగుగద్దెపయినియలరఁజేసి।
తనకుళాయివానితలనుసింగారించి । కూఁతుఁజంపకవలిఁగూడనొసఁగి॥ ౧౩౦.

క॥ తనకొలువునఁగలమానిసు । లనుఁగనుఁగొనిమీకితండురాజింకనునీ।
గనునాననన్నికర్జము । లనుజఱుపందగునుమీరలందఱునాఁగన్॥ ౧౩౧.

తే,గీ॥ చంద్రహాసుఁడీకుంతలచకరవరితి । యగుటమాకందఱకుసేమమగునటంచు।
మించువేడుకతోవిన్నవించఁబబువు । కానకేగెనుబెండ్లముతోనయ్యపుడె॥ ౧౩౨.

తే,గీ॥ చంద్రహాసుండురాజునుసాగనంపి । కొలువుకేతెంచియందున్నబలులఁజూచి।
క్రొత్తరాజేలుపడెనంచుఁగూర్మిమీర । చేరిచఱపించుఁడనిచెప్పవారలంత॥ ౧౩౩.

క॥ ఈమాగానికిఁ గ్రొత్తఁగ । సామియొకండేరుపడియెజగమునఁబజలా।
బూమిచెలిమగనిపనుపున । వేమనఁదగునంచుఁబేరివేయించంగాన్॥ ౧౩౪.

ఉ॥ మంతిరియాలకించితనమచ్చికపట్టికెపట్టమిచ్చితా।
నంతటఁగానకేగఁబబువంచుఁదలంచుకకుల్కుచుండసీ।
మంతుఁడుచంద్రహాసునకుమన్ననబట్టముఁగట్టకేఁడుబ।
ల్సంతసమొప్పనంచుఁదనచాకిరివాఁడొకఁడప్డుచెప్పఁగన్॥ ౧౩౫.

క॥ ఆమాటవిసువసించక । నేమానిసిరైయెననింకనిటువాకొనినన్।
నేమమునవానినాలుక । సాము స్గొయింతునంచుఁజాటెన్గినుకన్॥ ౧౩౬.

క॥ తరువాతఁజంద్రహాసుఁడు । కరమరుదుగఁదానుగనినకలిమికిఁగుదురై।
పరగెడుమంతిరిఁగనుఁగొనఁ । దరలవలెననవుకరరదముఁగొనిరాఁగా॥ ౧౩౭.

తే,గీ॥ తనదురెండవపెండ్లమైతనరుచంప । కవతితోఁగూడతేరెక్కికడకఁజంద్ర।
హాసుఁడంతటమంతిరియంతిపురికిఁ । జేరుచుండంగనాతఁడువీరిఁజూచి॥ ౧౩౮.

తే,గీ॥ రాచకొమరితఁబెండ్లాడిరాచరికముఁ । గొనికొడుకగుమదనుఁడొదీవనలఁగొనఁగఁ।
దనదుపజ్జకేతెంచుచుండెననితలఁచి । యొడలెఱుఁగనిసంతసమునియోగిసెందె॥ ౧౩౯.

ఉత్సాహ॥ అంతఁదేరుడిగ్గిచంద్రహాసుఁడప్పడాలితో।
మంతిరికడకుఁజనఁగాంచిమండిపడుచుఁగిన్కచేఁ।
గొంతసేపుతాపడిబువికోరసిల్లిమెల్లఁగాఁ।
గొంతవడికిఁదెప్పిఁదెల్లికూర్మికొమరుఁడేడనాన్॥ ౧౪౦.

తే,గీ॥ చంద్రహాసునకుబదులుసందెవేళ । జాళువాపల్లెరంబునుసరగనెత్తిఁ।
బెట్టికొనినీదుకొమరుండువెడలెదుర్గ । కోవెలకునంచునటనుండుకొందఱనిన॥ ౧౪౧.

క॥ తత్తఱపడిపలవించుచు । మొత్తుకొనుచుఁగాలినడనెపోవుచువేగన్।
సత్తిగుడిఁజేరియచ్చట । ముత్తిఁగొనినకొమరుఁజూచిమూల్గుచునంతన్॥ ౧౪౨.

తే,గీ॥ అచ్చటనెయున్నయొకకత్తియందుఁదలను।
మోదుకొనిమంతిరియుఁగూడముత్తిఁగొనియె।
సొరులఁజెఱుపంగఁదలఁచెడుసొగులెందుఁ।
దామెచెడిపోవుదురుగాకతప్పకుండ॥ ౧౪౩.

తే,గీ॥ మామయగుమంతిరిదిబావమఱఁదిరైయెన । మదనునిదిచావువినియక్షమదినిగుంది।
చేయవలసినపనులన్నిచేసిపిదపఁ । జంద్రహాసుఁడాంధ్రనుగొనిచనెనగరికి॥ ౧౪౪.

క॥ చనినతరువాతనుమునుపు । తననుబెనుపుఁజేసికొనిసతముకూర్మించెం।
చినయాకులిందుసేమముఁ । గనుఁగొనఁగాఁబారుపత్యగాంద్రవలనసున్॥ ౧౪౫.

క॥ తనువచ్చినపిదపఁగుళిం । దునియాస్త్రియునూల్గుఁబైఁడిదుస్తులొనరునకున్।
జనఁజేసిమంత్రిరతనిని । బెనుచెఱనుంపించెనంచువినితురితముగన్॥ ౧౪౬.

తే.గీ॥ పూనిచెఱనుండివిడిపించితోనయాస్తి । యంతయునునూళులునువానికమరఁజేసి।
చంద్రహాసుండునాయంబుసరవినాల్గు । కాళులనుమెప్పభూమిని నేలుచుండె॥ ౧౪౭.

ఉ॥ వేలుపుపిండుకోఁడెడిక వేల్పుజముండలయూలకోఁడుము।
స్నీళులరాయఁడీదపెనునీలిమెడన్దగుకోనినేస్తుఁడ।
మ్మేలిమిమెట్టవింటిదొరమిన్నునఁగ్రాలెడుమానికంబురే।
గోలతుపానియున్బలిసికొల్వఁగఁగొల్వనరించునేర్పరీ॥ ౧౪౮.

చతుర్విధకందము.

క॥ మినుకులతుదలనుదనరెడు । గనుఁడా! పరువంపుగొల్లగరితల, మరుఁడా!।
పెనుబొగడికలనమరుల । చ్చనుఁడా! సిరిచెలియమగఁడ! సైరణ,దరుఁడా!॥ ౧౪౯.

మాలిని॥ కలుములచెలియాలుఙ్గాటమాచిల్లవాలున్।
వలమురిగలకేలున్బచ్చవిల్కాఁడుచూలున్।
నలుపుమొయిలడాలున్నచ్చుపాన్పల్వమేలున్।
గలిగివెలుఁగుకోఁడా! కావవేవేల్పుప్రోడా!॥ ౧౫౦.

గద్య॥ ఇది శ్రీనందనందనపదారవిందద్వంద్వజన్యామందమరందబిందుసందోహపానమానసేందిందిరుండును, శ్రీమచ్ఛలపాకాన్వయాంభోధిరాకానిశాకరవీరరాజామాత్యనిజప్రేయసీ రాజమాంబాగర్భశుక్తి ముక్తాఫలుండును, నారాధితార్య జాలుండును, నగు వేంకటసూర్యప్రకాశప్రధానిని ర్మితశుద్ధాంధ్రనిర్వచనచంద్రహాసచరిత్రంబునందు సర్వంబు నే కాశ్వాసము.

సంపూర్ణము.

శ్రీకృష్ణార్పణమస్తు.

శ్రీరస్తు

శృంగారలహరి అను నామాంతరముఁ గల

ఆంధ్ర వాసవదత్త.

ఇది

[illegible]ము - హనుమంతరావుచే

ప్రశస్తకావ్యంబని ప్రసిద్ధిఁ బొందిన

సంస్కృత వాసవదత్తను స్వచ్ఛానుకృతిఁ గావించి

గద్యకావ్యముగ నాంధ్రమున రచియింపఁబడి

[illegible]

[illegible] మహారాజా [illegible]

వేదము - వేంకటరాయశాస్త్రిగారిచే

సకల [illegible] పరిష్కరింపఁబడెను.

శ్రీ [illegible] ప్రకటితము

చెన్నపురి:

శ్రీ "వైజయంతీ" ముద్రాక్షరశాలను

ముద్రితము

౧౮౯౯.

శ్రీరస్తు.

వాసవదత్త.

పూర్వభాగము.

ఉ॥ శ్రీకరమున్విశిష్టపరిసృష్ట్యవనప్రళయాదిభేరకా ।
ర్యాకరముఁ జిదాత్మకమహామహిమంబునిజాప్రమేయమా ।
యాకలితంబునిర్మలనిరంజననిర్గుణనిర్వికల్పభా ।
వాకలనంబునై వెలుఁగునాపరతత్త్వము నాశ్రయించెదన్॥ ౧.

క॥ శ్రీభూతరుణీముఖకమ । లాభంబగు నాంధ్రభూమియందమితయశః ।
ప్రాభవమురత్ననగరము । శోభిల్లులలాటకాభశోభితమగుచున్॥ ౨.

క॥ ఆపురముజయశ్రీలతి । కాపురకాపురమురత్నకాంచనకుంభో ।
ద్దీపితశిఖరాస్ఫోటిత । గోపురగోపురమునగుచుఁ గొమరారున్ రహిన్॥ 3.

జయశ్రీలతికాపుర=జయలక్ష్మియనెడు లతాంగి. గోపురము=స్వర్గపట్టణము—మేడ.

క॥ ఎంతయుననంతవిజయది । గంతరవిశ్రాంతకీర్తినమరుచునచటన్ ।
సంతతబుధచింతామణి । చింతామణియనఁగ నృపతిశేఖరుఁడలరున్॥ ౪.

సీ॥ (1) కృతహేమకశిపుక్షేత్రదానక్రియారంభప్రకృతినారసింహుఁడనఁగ ।
(2) సౌకర్యగతిసమాసాదితక్ష్మాపక్రమవిక్రమంబునాదిపోత్రిఁడనఁగ ।
(3) వరయశోదానందవైభవాస్పదసుప్రభావవైఖరివాసుదేవుఁడనఁగ ।
(4) దినదినకృతవసుదేవతర్పణజాతకీర్తివిస్ఫూర్తిఁ శ్రీకృష్ణుఁడనఁగ ।
(5) గీ॥ నామహానంతభోగిచూడామణిప్ర । భావిరాజితనిజపాదపద్మయుక్తి ।
సంతతంబునుసాగరశాయియనఁగ । నెందుఁ బెంపొందు నాభూపురందరుండు॥ ౫.

టిప్పణము.

---

(1) హేమ = బంగారు-కశిపు = అన్నవస్త్రములు—“అస్త్రీకశిపుశయ్యాయాంవస్త్రేన్నేతద్వయేపిచ॥ నా.” హేమకశిపు = హిరణ్యకశిపుఁడను రాక్షసుఁడు. క్షేత్ర = శరీరము — పరిమడి; దాన = ఈవి—ఛేదనము.

తా॥ రాజుపరమునందు- బంగారు- అన్నము- వస్త్రము- భూమి- వీటిని దానమిచ్చువాఁడనియును- నృసింహునిపరమునందు- హిరణ్యకశిపుని వక్షమును భేదించినవాఁడనియును గ్రహింపవలయును.

(2) సౌకర్యగతి = సూకరభావము - వరాహావతారము. సుకరము = శోభనకరమగు హస్తము- లేక- కప్పము—తద్భావము = సౌఖ్యకరము.

తా॥ విష్ణుపరమునందు వరాహరూపముచే భూమండలమును భరించినవాఁడనియు రాజుపరమునందు- శోభనకరమగుహస్తముచేత భూచక్రమును భరించినవాఁడని- కాని- సులభములగుఁ గప్పములను తీసికొనుటచేత రాష్ట్రములను రక్షించువాఁడనికాని, గ్రహింపవలయును.

(3) వాసుదేవునివరమునందు- తలితండ్రులగు యశోదానందనుల వైభవమునకాకరమగు ప్రభావవైఖరియనియు—రాజుపరమునందు—యశఃప్రదమగు నానందవైభవమునకాస్పదమగు మాహాత్మ్యవైఖరియనియు గ్రహింపవలయును.

(4) వసువులు అష్టవసువులు—ధనము. వసుదేవుఁడు=కృష్ణునితండ్రి.

తా॥ కృష్ణునిపరమునందుఁ దండ్రియగు వసుదేవునిఁ దృప్తినొందించినవాఁడనియు- రాజుపరమునందు వసువులను దేవతలను దృప్తినొందించినవాఁడనియుఁ జెప్పనగును.

(5) అనంతభోగి=ఆదిశేషుఁడు—అనేకులగు భోగవంతులు—అనఁగా—రాజులు.

చూడామణి=శిరోమణి—శ్రేష్ఠుఁడు.

క॥ పరిమాద్భుతమాధరణీ । భరణుండుబృహన్నళానుభావుండయ్యె౯ ।
ధరనఖిలవిబుధులంత । స్వరళుండననలరునధికచాతుర్యమున౯ ॥ ౬.

టిప్పణము.

ఇందు విరోధాభాసాలంకారమును గ్రహింపవలయును.

(1) బృహన్నళ యనఁగా నపుంసకరూపియగు నర్జునుఁడు = నపుంసకుఁడు; సరళుఁడనఁగా ననేకస్త్రీసాంగత్యముగల దక్షిణనాయకుఁడు; నపుంసకుఁడు. దక్షిణుఁడగుట విరోధము.

(2) నళ=తృణవిశేషము=కనుపగడ్డి; సరళ=దేవదారువృక్షము; తృణవృక్షమగుట విరోధము.

(3) ఆరాజు నలమహారాజువంటి ప్రభావము కలవాఁడనియును- పరకార్యనిర్వాహకమగు బుద్ధి నిశ్చయము కలవాఁడనియును తాత్పర్యము.

(4) నలఃపాటగ శేరాజవిశేషకపినాయకే (నా.)

పీతద్రుస్సరళపూతికాష్టంచ;
దక్షిణేసరళోదారా— } అమరము—

బృహత్ - గొప్పది యగు; అంతే=సమీపస్థమగు; అనుభావము=ప్రభావము.

సీ॥ (1) వ్యాకృతప్రథితకావ్యాదరుండాఘనుఁడానకదుందుభి నతిశయించు।
(2) దక్షిణాశాప్రసాధకుఁడామహారాజు సవిమలాగస్త్యప్రశస్తిఁ గాంచు।
(3) నసదృశసమరసాహసుఁడామహాభాగుఁడాతతవిజయవిఖ్యాతి నెంచు।
(4) సంతతాశాంతరక్షణదక్షుఁడానరాభరణుండు వరుణవైభవము నొందు।
(5) గీ॥ నహహ రాజన్యమాత్రుఁడే యతఁడు సతత। కనకవర్షప్రవృత్తిజనని కాయు।
చాతకుఁడు కృష్ణపదజలజాతచింత। నాతిమూర్కృతాఖిలపాతకుండు॥ 2.

టిప్పణము.

---

(1) వ్యాకృత = విస్తరింపఁబడిన; ప్రథిత = ప్రసిద్ధినొందిన; కావ్య = ఈ పేరుగలరాక్షసియును - కావ్యమును; ఆదరము = విశ్వాసము; దరము = భయము; ఆనకదుందుభి= వసుదేవుఁడు.

తా॥ కావ్యయను రాక్షసికి భయమును విస్తరింపఁజేసినవాఁడు వసుదేవుఁడు—కావ్యములయందు విశ్వాసమును విస్తరింపఁజేసినవాఁడు రాజు.

(2) దక్షిణ=పండితుఁడు—దక్షిణదిక్కు. ఆశా కోరికే—దిక్కు. ప్రసాదకుఁడు=అలంకరించువాఁడు- నెఱవేర్చువాఁడు.

తా॥ దక్షిణదిక్కు నలంకరించినవాఁడగస్త్యుఁడు; విద్వాంసులకోరికెలను నెఱవేర్చువాఁడు రాజు.

(3) సమర = యుద్ధము; సాహస = పరాక్రమము; సమరస = శృంగారము; ఆహస= విలాసము—క్రీడ; (ఆహసోవిజయక్రీడా. అ.

తా॥ యుద్ధమున నన్యసామాన్యసాహసము కలవాఁడర్జునుఁడు; అసదృశశృంగార విలాసము కలవాఁడు రాజు.

(4) ఆశాంత = పశ్చిమదిక్కు—కోరికెలవినాశము.

తా॥ పశ్చిమదిక్కును రక్షించుటయందు సమర్థుఁడు. వరుణుఁడు—కోరికెల నెఱవేర్చి వానిని నశింపఁజేయువాఁడు రాజు.

క॥ ఘోరతరవారిధారా । దారితబహురాజహంసదర్పోజ్జ్వలునా।
భూరమణుఘనుఁడుఘనుఁడని । ధీరులునుతియింతురట్టితెఱఁగొప్పుఁగదా॥ ౭.

(1) ఘోరతర = మిగులభయంకరమగు—వారిధార = జలధార- అనఁగా వర్షము. రాజహంస=రాయంచలు; ఘనుఁడు = మేఘుఁడు; ధీరులు = పండితులు.

(2) ఘోర = భయంకరమైన—తరవారి= ఖడ్గము; ధార = అంచు; రాజహంస= రాజశ్రేష్ఠులు; ఘనుఁడు = గొప్పవాఁడు—ధీరులు=శూరులు.

తా॥ మిగులభయంకరములగు జలధారలచేత ననఁగా వర్షము గురియుటచేత భయపెట్టఁబడిన రాయంచలుకలది మేఘమనియు—భయంకరమగు ఖడ్గధారచేత విదళింపఁబడిన రాజశ్రేష్ఠులను గలవాఁడు రాజనియును- గ్రహింపవలయును.

సీ॥ (1) అతరళుఁడయ్యుసంతతమహానాయకప్రఖ్యాతిఁగనిధాత్రిఁబ్రబలునతఁడు।
(2) విద్యాధరుండయ్యువిలసితసుమనఃప్రథాసమావిర్ఖ్యాతిఁదనరునతఁడు।
(3) ధృతరాష్ట్రుఁడయ్యునంచితగుణప్రియభావవిలసనామలమతి వెలయునతఁడు।
(4) మహిషీభవుండయ్యుబహుజనాహితవృషోత్పాదినా నిరతంబుఁబరగునతఁడు। [డు।
(5) గీ॥ బంధుజనబృందములకుసుబంధుఁడనఁగ । బంధురతనొప్పియునుసుబంధుఁడతఁ
భూతలంబునఁగవిపారిజాతుఁడనఁగ । ఖ్యాతిమనఁగాంచియుపపారిజాతుఁడతఁడు॥

టిప్పణము.

---

(1) తరళము=చలించునది—నాయకమణి. అతరళుఁడు=చలించని- అనఁగా--భయములేనివాఁడు—నాయకమణిలేనివాఁడు. మహానాయకుఁడు= గొప్పరాజు—గొప్పనాయకమణి గలవాఁడు.

తా॥ నాయకమణి కానివాఁడు మహానాయకమణి యనుట విరుద్ధము—భయరహితుఁడనియును—గొప్పరాజనియును పరిహారము.

అభిప్రాయసూచిక = ఈపద్యమున నితరస్థలములయందును నిదేరీతిగా విరోధాభాసమును గ్రహింపవలయును.

(2) విద్యాధరుఁడు = దేవతలలో నొకతెగవాఁడు—పండితుఁడు. సుమనుఁడు=దేవతలలో మఱియొకతెగవాఁడు—మంచిహృదయము కలవాఁడు. ప్రథా=ఖ్యాతి.

(3) ధృతరాష్ట్రుఁడు = కురురాజు—రాష్ట్రమును భరించినవాఁడు. గుణప్రియుఁడు= భీమునకు హితుఁడు—సుగుణప్రియుఁడు.

(4) మహిషీభవుఁడు=ఎనుమునకుఁ బుట్టినవాఁడు—పట్టపుదేవికిఁ బుట్టినవాఁడు.

వృషోత్పాది-ఎద్దును బుట్టించువాఁడు—ధర్మములను గలిగించువాఁడు.

(5) సుబంధుఁడు=మంచిచుట్టము; అసుబంధువు=చెడుచుట్టము—ప్రాణబంధువు. కవి పారిజాతము=కవులకుఁగల్పవృక్షమువంటివాఁడు. అపారిజాతుఁడు=శత్రువులులేనివాఁడు.

క॥ సకలకళాకులశోభితుఁ । డుకుముదవనముఖ్యబంధుఁడుక్షణదానం।
దకరుండతఁడుతమోభం । జకుఁడునతారాతిబలుఁడుచంద్రుండునగున్॥ ౧౦.

ఇందు రాజుపరమొకయర్థమును—చంద్రునిపరమొకయర్థమును—గ్రహింపవలయును.

(1) సకలకళాకులశోభితుఁడు = సమస్తవిద్యలచేఁ బ్రకాశించువాఁడు—షోడశకళలచేఁ బ్రకాశించువాఁడు.

(2) కుముదవనముఖ్యబంధుఁడు = కు=భూమియొక్క - అనఁగా—భూజనులయొక్క - ముత్ = సంతోషమును—అవన = రక్షణమునకు-ముఖ్యబంధుఁడు—కుముదవన=కలువవనములకు ముఖ్యబంధుఁడు.

(3) క్షణదానందకరుఁడు = ప్రతిక్షణమంను దానముచేయు హస్తము కలవాఁడు—రాత్రియందు హర్షము కలుగఁజేయువాఁడు.

(4) తమోభంజకుఁడు = పాపధ్వంసకుఁడు—అంధకారవిరోధి.

(5) నతారాతిబలుఁడు=వంచఁబడిన—అనఁగా—జయింపఁబడిన శత్రుబలముకలవాఁడు.

తారా=నక్షత్రములచేత— న + అతి=నాతి=అక్రమింపఁబడని—బలుఁడు=ప్రకాశము కలవాఁడు.

(6) చంద్రుఁడు=ఆహ్లాదకుఁడు—జాబిల్లి.

గీ॥ ఆసదాగతిపావకాగ్రేసరుండు । నుతమహాబలుఁడునుసుమనోహరుండు।
రహినభోగోత్సుకుఁడుజగత్ప్రాణుఁడావధూతకాంతారుఁడనమహాఖ్యాతినలరు॥ ౧౧.

ఇందు రాజుపరముగాను—వాసుదేవునిపరముగాను—రెండర్థములు గ్రహింపవలయును.

(1) సదాగతి= సత్=సత్పురుషులయొక్క—ఆగతి= ఆగమనముకలవాఁడు=సత్పురుషులతనియొద్దకు వచ్చుచుందురనుట. వాయువు.

(2) పావకాగ్రేసరుఁడు = పావక = పవిత్రులయందు, అగ్రేసరుఁడు=శ్రేష్ఠుఁడు. వాయువు.

(3) మహాబలుఁడు=అధికసామర్థ్యము కలవాఁడు—వాయువు.

(4) సుమనోహరుఁడు = మిగుల మనోరంజకుఁడు—పుష్పములనుహరించు వాయువు.

(5) నభోగోత్సుకుఁడు=భోగములయం దిచ్ఛలేనివాఁడు—ఆకాశగమనోత్సుకుఁడు=వాయువు.

(6) జగత్ప్రాణుఁడు=ప్రపంచమునకుఁ బ్రాణప్రాయమగువాఁడు—వాయువు.

(7) ఆవిఘాతకాంతారుఁడు=పోఁగొట్టఁబడిన దుర్భిక్షములు గలవాఁడు—ఎగరఁగొట్టఁబడిన వనములు కలవాఁడు=వాయువు.

సీ॥ (1) సమకరోదారప్రచారుండువాహినీశతనాయకుండునైజలధిఁ దెగడు।
(2) నిర్జితమారుఁడున్నిద్రసాహసమహాసేనానుగతుఁడునైశివునిఁ దెగడు।
(3) విబుధాలయంబునువిశ్వకర్మాశ్రయస్థితియునునైమేరుశిఖరిఁ దెగడు।
(4) రతిసుఖప్రదుఁడునురహిజనితానిరుద్ధాతివైభవుఁడునైయతను దెగఁడు। [డు।
(5) గీ॥ మఱియుక్షణదానహితుఁడుసన్మార్గవర్తి। యగుచునామేటిరవిమహాఖ్యాతిఁ దెగ
గాననారాజవరునకుఁగలయనెందు। నరసిపరికింపఁగరఁబెరదొరలుదొరలె॥౧౨.

టిప్పణము.

---

(1) ఇది రాజపరమును—సముద్రముపరమును.

సమ=లక్ష్మియుక్తమగు—కర = హస్తముయొక్క—ఉదారప్రచారుఁడు = త్యాగప్రచారము కలవాఁడు = రాజు; మొసళ్లయొక్క విశేషసంచారముచేఁ గూడినవాఁడు సముద్రుఁడు.

వాహినీశతనాయకుఁడు=అనేకసేనలకునాయకుఁడు=రాజు; అనేకనదులకు నాయకుఁడు=సముద్రుఁడు.

(2) ఇది రాజపరమును—శివునిపరమును.

నిర్జితమారుఁడు=శత్రువులనుజయించువాఁడు=రాజు; మన్మథుని జయించినవాఁడు=శివుఁడు.

మహాసేనానుగతుఁడు—అధికసేనాసహితుఁడు=రాజు; షణ్ముఖసహితుఁడు=శివుఁడు.

(3) విబుధాలయము=పండితులకుశరణము=రాజు; దేవతులకు వాసస్థానము=మేరువు.

విశ్వకర్మాశ్రయస్థితి=విశ్వకర్ముఁడను దేవశిల్పికి నాశ్రయము మేరువు—ప్రపంచముయొక్క శుభాశుభకర్మలకు నాధారభూతుఁడు=రాజు.

(4) రతిసుఖప్రదుఁడు=రతీదేవికి సుఖమునిచ్చువాఁడు = మన్మథుఁడు—ప్రీతిచే జనులకు సుఖమునిచ్చువాఁడు=రాజు.

జనితానిరుద్ధాతి=వైభవుఁడు=అనిరుద్ధుఁడను పుత్రసంపత్తిగలవాఁడు=మన్మథుఁడు. అప్రతిహతవిభవముకలవాఁడు=రాజు.

గ్రంథాలయం

౭
ప్రమోదు సంఖ్య...........

క్షణదానహితుఁడు = క్షణ = పర్వకాలములయందలి—దాన= దానములచేత—హితుఁడు=సర్వజనులకుఁ బ్రియుఁడు=రాజు, రాత్రికివిరోధి=సూర్యుఁడు.

సన్మార్గవర్తి = నక్షత్రమార్గవర్తి=సూర్యుఁడు, మంచిమార్గమున సంచరించువాఁడు రాజు.

పెదదొరలు=ఇతరరాజులు;

దొరలె=సమానులా! కారనుట.

ఆ, వె॥ అతనిరిపులు సదాపాస్థులైయభార । తరణయోగ్యులుభీష్ములైతగనశాంత।
నవులుమఱిసానుచరులయ్యునలినగోత్ర । భూషితులుదూషితులుగా రెప్పుడమినహాహ॥

టిప్పణము.

సదాపాస్థులు = సదా = ఎల్లప్పుడు—పాస్థులు = అజ్ఞానులు, సదా=ఎల్లప్పుడు—అపాస్థులు = ధనరహితులు.

అభారతరణయోగ్యులు = భారత,రణయోగ్యులు కారు; కార్యభారమును తరించుటకు యోగ్యతలేనివారు.

భీష్ములు = దేవవ్రతులు—భయంకరులు.

అశాంతనవులు = భీష్ములుకానివారు—శాంతిరహితులస్త్రము కలవారు.

సానుచరులు=పర్వతసానువులఁ జరించువారు. అనుచరులతోఁ గూడినవారు.

అగోత్రభూషితులు - గోత్రభూ = పర్వతప్రదేశమందు—అషితులు = లేనివారు—వంశభూషితులు కానివారు.

ఇందు విరోధాభాసమును గ్రహింపనగును.

ఆ, వె॥ ఆతఁడలత్రిశంకుఁడయ్యునాక్షత్రప । థచ్యుతుండుగాఁడుధరణిశంక।
ప్రభావుఁడయ్యురహివిషాదియుఁగాఁడు । చిత్రమతనిపిహితశీలమెపుడు॥ ౧౪.

టిప్పణము.

త్రిశంకుఁడు=ఇక్ష్వాకువంశపురాజు ; శంకు=శక్తి—త్రిశంకుఁడు=శక్తిత్రయసమన్వితుఁడు; త్రి = త్రికాలములయందును—శం=సుఖముతోఁగూడిన—కు=భూమినిగలవాఁడు.

నాక్షత్రపథచ్యుతుఁడు=నక్షత్రసంబంధమైనది= నాక్షత్రము—నాక్షత్రపథమనఁగా నాకాశము--దానినుండి త్రోయఁబడినవాఁడు. అ=ప్రసిద్ధమగు—నక్షత్రపథ=రాజమార్గమునుండి—చ్యుతుఁడు=భ్రష్టుఁడగువాఁడు—కాఁడు.

శంకరప్రభావుఁడు = ఈశ్వరునివంటి ప్రభావము కలవాఁడు—సుఖకర మహిమకల వాఁడు.

విషాది=విషభక్షకుఁడు—దుఃఖముకలవాఁడు.

ఉ॥ అంబురుహాస్త్రతేజుఁడతఁడర్మిలి నేలుధరిత్రి రాజవై।
రంబుసరోజముఁ దదితరంబగునంచితసార్వభౌమయో।
గంబలదిగ్గజంబుబహుకంటకయోగముయోగముఁ శర।
ణ్యంబులు గాఁగఁ జేకొనిక నంబడవస్త్యములందు నెల్లెడన్॥ ౧౫.

టిప్పణము.

రాజవైరము=రాజునందలివిరోధము—చంద్రవైరము.

సార్వభౌమయోగము=చక్రవర్తిత్వము—సార్వభౌమనామక దిగ్గజత్వము.

కంటకయోగము=క్షుద్రశత్రుయోగము—రోమాంచయోగము. యోగము=యోగ విద్య—మిథునభావము.

క॥ ఫలనిగ్రహప్రయోగం। బులునిరతము న్యాయశాస్త్రములమఱియును నా।
ఖలసంప్రయోగ మొల్లను। గలమంబులసూచిభేదగతిమణివితతిన్॥ ౧౬.

టిప్పణము.

ఫలనిగ్రహము = కపటనిగ్రహము—న్యాయశాస్త్రప్రశస్తములగు ఫలాది నిగ్రహములు.

ఖలసంప్రయోగము=దుర్జనసాంగత్యము—కల్లమునవేయఁబడుట- కలమము = వరి పైరు.

సూచిభేదగతి = సూచి=కొండెగాండ్రచేఁ గల్పింపఁబడిన—భేదగతి=శత్రుత్వము, సూదులచే భేదింపఁబడి రంధ్రములువేయఁబడుట.

క॥ ఏ దెసనారసినఁబరీ। వాదముపీణాళి;శూలభంగముప్రసనా।
పాదనమున;మఱియుఁగర। చ్ఛేదముకుసుమాపహరణసీమంతినులన్॥ ౧౭.

టిప్పణము.

పరీవాదము=అపవాదము—వీణోపకరణవిశేషము.

శూలభంగము=దుష్టులను శూలమునకు వేసిశిక్షించుట-శూలరోగభంగము;

కరచ్ఛేదము = కరమును ఖండించుట—లేక—కప్పముల నివ్వకుండుట; కరములచేఁ బుష్పములఁ గోయుట.

క॥ పాటితనాస్తికమతిగత । పాటవచార్వాకవితతిఁబటుతరనేత్రో।
త్పాటనమతపోధనముని । కోటిద్విజిహ్వాప్తియురగకులమునను దగున్॥ ౧౮.

టిప్పణము.

నాస్తికమతి=దేవుఁడు లేడనువాదము. నేత్రోత్పాటనము=కనుగ్రుడ్లు పీకించుట-కనులు తెరచుట.

ద్విజిహ్వాప్తి=రెండునాలుకలు కలిగియుండుట--అనృతమాడుట.

పైమూఁడుపద్యములకును—తగున్—అను నొకటేక్రియ కలిగియుండుటంజేసి-యీ మూటిని నొకటేవాక్యముగా భావింపవలయును. ఇట్టివాక్యమునకు విశేషకమనిపేరు.
శ్లో॥ ద్వాభ్యాంయుగ్మమితిప్రోక్తం । త్రిభిశ్లోకైర్విశేషకం । కాలాపకంచతుర్భిస్స్యాత్। తదూర్ధ్వంకులకస్మృతం॥

సీ॥ (1) గోత్రోద్ధరణవృత్తిఁగొమరారఁగాంచియుఁగోత్రోద్ధళనవృత్తిఁగోఁలఁడేని।
(2) జనకభూత్యాగసంసక్తుఁడైమించియుఁజనకభూరాగియైజరుగఁడేని।
(3) రామపర్శితభక్తిరాజితుండయ్యు రాజ్యవిరామయుక్తిఁదానలరఁడేని।
(4) భీమభూభోగసంప్రీతుఁడయ్యునుబునర్భూపరిగ్రహకాంక్షఁబొదలఁడేని।
గీ॥ రమణవాదివరాహునిరామభద్రు । భరతునిషధావనీనాథుఁబ్రతియనంగ।
వచ్చునలమేటిధారుణీవాసవునక । నిందితామందగుణబృందసుందరునకు॥ ౧౯.

టిప్పణము.

---

(1) గోత్రోద్ధరణము = వంశపరిపాలనము—భూమిని యుద్ధరించుట.
గోత్రోద్ధళనము=వంశనాశనము—తుంగముస్తలకుఁగాను భూమిని పెకలించుట.
(2) జనకభూత్యాగసంసక్తుఁడు = జన్మభూమినివిడుచుటయందాసక్తికలవాఁడు—సీతను విడుచుటయందాసక్తి కలవాఁడు.
(3) రామదర్శితభక్తి = రామునియందగుపరచఁబడిన భక్తి—రాజ్యవిరామయుక్తి—రాజ్యమున రాముఁడు లేకుండుట—రాజ్యమందలి విరక్తి.

(4) భీమభూ=దమయంతి—పునర్భూ = రెండవవివాహము చేసికొన్న విధవ.

క॥ అతనిబహుమణీఘృణీసం । గతకటకచరన్మదాంధగంధర్వనిద।
ర్శితకనదభంగశృంగో । న్నతినచలునిఁబర్వతుండనంజన దెమహీశ॥ ౨౦.

టిప్పణము.

కటక - రాజధాని—పర్వతనితంబము.

గంధర్వ=గుఱ్ఱము—దేవగాయకుండు.

శృంగము=ప్రభుత్వము—శిఖరము.

పర్వతుఁడు=శైలము—ఉత్సవములు కలవాఁడు.

ఇచటమత్వర్థమున తత్ప్రత్యయము.

సీ॥ (1) రాహువునాద్విజరాజమిత్రాధికోన్మేషాపహరణాభిలాషిగాఁడు।
(2) నళుఁడునానక్షకాంక్షాపరత్వానుసంగతకలివిజితవిగ్రహుఁడుగాఁడు।
(3) యముఁడునాభువిసంతతమునకస్మాదపహృతజీవనఖ్యాతియుతుఁడుగాఁడు।
(4) చక్రినాబహుపుణ్యజనసదాహితసృగాలప్రవర్ధనసముల్లాసిగాఁడు।
(5) గీ॥ శక్రుఁడనశతమన్యుప్రసక్తిమనఁడు । శుక్రుఁడనధాత్రిఁగవితావిశుద్ధిఁగనఁడు।
శంభుఁడనమఖవిధ్వంసనసరణిఁజనఁడు।ధరనతుల్యుండుగాఁడెయాధరణిధవుఁడు॥

టిప్పణము.

---

(1) ద్విజరాజ = బ్రాహ్మణశ్రేష్ఠులు—చంద్రుఁడు. మిత్ర = స్నేహితుఁడు—సూర్యుఁడు. ఉన్మేష=ఆధిక్యము—నా=అనుటకు.

(2) అక్ష=పాచికెలు—ఇంద్రియములు, కలి=యుద్ధము—కలియుగము.

(3) జీవనము=వృత్తి—ప్రాణము.

(4) పుణ్యజన=పుణ్యవంతులు—రాక్షసులు. సదాహిత = దీనికొకయర్థమున- సదా + హిత-అనియు, మఱియొకయర్థమున - సదా + అయిత-యనియు, గ్రహింపవలయును. ప్రవర్ధిత=వృద్ధినొందింపఁబడిన—సంహరింపఁబడిన, సృగాల=నక్క—రాక్షసుఁడు.

(5) మన్యు=వ్యసనము; కవితా=జలపక్షిత్వము;

తే, గీ॥ పావకుఁడు గానిమహికృష్ణవర్త్మగాఁడు।దహనుఁడును గాఁడుమఱిగంధవహసఖుండు।
గాఁడునగవిప్రభంజనఖ్యాతిగాఁడు । గాఁడుగాఁడాశ్రయాశుండుఘనుఁడతండు॥

టిప్పణము.

ఇందు గలనామములన్నియు నగ్నిదేవునకుఁ జెల్లునైనను, పాపకేతరములీరాజున కర్హములుగావని చెప్పంబడినది--ఎందుకనఁగా:—

కృష్ణవర్త్మ=మలినమార్గముకలవాఁడు=దుర్మార్గుఁడు. దహనుఁడు=దహించువాఁడు=తాపకారి. గంధవహసఖుఁడు=గర్వగ్రంథులకు మిత్రుఁడు. విప్రభంజనఖ్యాతి=బ్రాహ్మణులను హింసించువాఁడు. ఆశ్రయాశుఁడు=తన్నాశ్రయించినవారిని భక్షించువాఁడు.

అని యీతీరున దుష్టార్థద్యోతకములుగా నుండుటచే నారాజునకు నివి యనర్హములనియు-పవిత్రుఁడని యర్థమిచ్చు—పావక—శబ్దముమాత్రము తగుననియును దాత్పర్యము.

సీ॥ (1) విఘటితవపు సంధివిగ్రహుండా రాజసింధురండలజరాసంధు నెపుడు।
(2) నుకుసుమిత్రాసుమంత్రోపేతుఁడా సత్యరాజితుండాదశరథునిఁదొరయు।
(3) నుత్తమకుశలవయోగసౌభాగ్యుఁడా ఘనుఁడు రామానసీకాంతుఁబోరయు।
(4) రక్షితహితగోసురక్షిణాన్వితుఁడాప్రతాపదిలీపుఁడుదిలీపునొలయు।
గీ॥ (5) సమధికసదానభోగప్రశస్తిమహిమఁ । గాంచియామేటిభార్గవఖ్యాతి వెలయు।
నతఁడురిపువర్గభీకరాహార్యధైర్య । బంధురుండార్యకార్యధురంధరుండు॥౨౩.

టిప్పణము.

---

(1) ఘటింపఁబడిన, సంధి—విగ్రహములను నుపాయములుకలవాఁడు—జరయనురాక్షసిచేఁ గూర్పఁబడిన శరీరముకలవాఁడు.

(2) సుమిత్రయనుభార్య- సుమంత్రుఁడనుమంత్రి- కలవాఁడు—స్నేహితులయొక్క మిగులసమీచీనములగు నాలోచనలతోఁ గూడినవాఁడు.

(3) కుశల=క్షేమము—వయః= యౌవనము—వీటిని—గ = పొందినసుఖము కలవాఁడు—కుశ—లవ— నామకులగు పుత్రులతోఁగూడిన సౌఖ్యము కలవాఁడు.

(4) గో = నందినీనామధేనువును—సుదక్షిణా—సుదక్షిణాదేవియను భార్యను—గూడినవాఁడు. గో=భూమిని—సుదక్షిణా=మంచిపండితులను రక్షించినవాఁడు.

(5) దానభోగములుగలమహిమ—ఆకాశగమనమహిమ.

సీ॥ హేలాజితాఖిలాభీలాహితాననీపాలాతతశ్రీప్రభాయుతుండు।
దానాగతానేకదీనావనదయానిదానామలానూనమానసుండు।
రామాజనమనోభిరామాతిశయధామధామాసమానసుందరతనుండు।
ధీరాభినుతసత్కళారాజియుతసూక్ష్మధీరాజితాతినీతిక్రముండు।
గీ॥ రాజమాత్రుండె రాజాధిరాజమకుట । కోటిపాటితపటురత్నకూటఘూట।
శాణగణనిర్మలీకృతచరణనఖర । మండలుండగు నాధరాఖండలుండు॥ ౨౪.

టిప్పణము.

హేలా = క్రీడ; ధామ = ఉనికిపట్టు—కాంతి; ధీర=పండితులు—శూరులు; ధీ=బుద్ధి; ఘూట=సమూహము; శాణ=సాన;

క॥ ఆతనికిలఁగలఁడొకతను । జాతుఁడుకందర్పకేతుసమధికసంస్థో।
పేతుఁడురవికేతుఁడుజయ । కేతుఁడుశాత్రవశశాంకకేతుఁడునగుచున్॥ ౨౫.

టిప్పణము.

కేతు=ప్రకాశము—ధ్వజము—రాహువు.
(పతాకాయాంద్యుతౌకేతుర్గ్రహోత్పాతాపిలక్ష్మసు—అనిరుద్ధుఁడు)

ఉ॥ ఆతఁడుపారిజాతమహిమాశ్రయుఁడాశ్రితనందనైకవి।
ఖ్యాతివహించి; మందరవికాసిసమావృతభోగిభోగజా।
తాతిశయంబు గాంచి; శరదభ్రుఁడువిష్ణుపదావలంబనా।
యాతసదావదాతహృదయస్థితిమించి; సమంచితోన్నతిన్॥ ౨౬.

టిప్పణము.

ఆశ్రితనందన=ఆశ్రయింపఁబడిన నందనవనముకల—ఆశ్రయించినవారిని సంతోషపెట్టు.

భోగిభోగ=రాజభోగము—వాసుకిశరీరము. విష్ణుపద=విష్ణువుయొక్క పాదము—ఆకాశము. అవదాత=నిష్కల్మషమగు—శుభ్రమైన.

వ॥ మఱియు నా రాజకుమారకంఠీరవుండు.

ఆ, వె॥ సుముఖనందనుండై తార్క్ష్యసౌబగు నెంచు । జనితశివుండనం దగి హిమాచలుని నొంచు ।
మఱి సుశర్మాభిశోభియై మహిం గలంచుం । గౌరవవ్యూహసన్నాహగౌరవంబు॥ ౨౭.

టిప్పణము.

సుముఖనందనుండు=సుముఖుండను నందనుండు కలవాండు—లేక—(నందనుండగు) సుముఖుని సంతోషపెట్టువాండు.

జనితశివుండు = తనయందు జన్మించిన పార్వతి కలవాడు, కలిగిన కల్యాణములు కలవాండు.

సుశర్మ=మంచి సుఖము కలవాండు—త్రిగర్తదేశాధిపతియగు రాజు

సీ॥ (1) వరమహేశ్వరనిరంతరసమ్యగుపభుక్తకోటియై కైలాసవాటిం దెగడు।
(2) సంధ్యోచ్చలితనిత్యశశ్వత్ప్రభావుండై శాంకరభూతిసంచయముం దెగడు।
(3) క్రోడీకృతాత్మీయకోమలసుతనుండై పురుషోత్తమామోఘభూతి దెగడు।
(4) నీడితకువలయాపీడభూషణుండై ప్రదీపించి కంసద్రితేయుం దెగడు।
గీ॥ (5) స్వవశకాలధర్మసంశోభియై సదా । శాంతనవయశోభిసరణిం దెగడు।
(6) దినదినోల్లసితరతిప్రియుండై యల । రాజసుతుండు రాగరాజుం దెగడు॥ ౨౮.

టిప్పణము.

---

(1) మహేశ్వర=శంకరుండు—గొప్ప రాజు. ఉపభుక్త=అనుభూతమైన—సేవింపంబడిన. కోటి=శిఖరము—ప్రకర్షము. (అత్యుత్కర్షాశ్రయః కోట్యో—అమరము.)

(2) సాయంసమయమున నటించు—సంధి=సంధియను నుపాయమందు—ఆ - విశేషించి—ఉచ్చలిత=ఉద్యుక్తమగు.

(3) క్రోడీకృత=ఆలింగితులగు—సుతను—కాంతలు గలవాండు;—వరాహ---కృతమగు—సుతను మంచిశరీరము కలవాండు.

(4) కువలయ=కలువల—ఆపీడ=శేఖరము (శిఖాస్వాపీడశేఖరౌ—అమరము.) కువలయాపీడమగు గజము.

(5) కాలధర్మ=కాలమును—ధర్మమును—మరణము.

(6) రతి=క్రీడ—రతీదేవి.

క॥ సుందరుఁడతఁడు వసంతుఁడ । నందగు ననయంబు నూననానారామా।
నందకరుఁడగుటవిచల । స్మందరుఁడగు ముఖరభువనమాన్యుండగుటన్॥ ౩౦.

టిప్పణము.

అనేకులగు స్త్రీలకానందకరుఁడు రాజు. అనేకారామములకానందకరుఁడు వసంతుఁడు. ముఖర=మ్రోయుచున్న—భువనజనములు; స్తుతించుచున్న—జగములు;

సీ॥ (1) సతతంబు సమదృష్టిసహితుఁడై తనరియు నిరుపముఁడగు మహేశ్వరుఁడతండు।
(2) భూరిముక్తామయహారియై యలరియు నతరళమధ్యుండతండు।
(3) ఘనవంశదీపసంకాశుఁడైయొనరియు దీప్యదక్షతదశాధికుఁడతండు।
(4) సాహసోత్సాహసుబాహుఁడైయెసఁగియు ధరణి రామానందకరుఁడతండు।
గీ॥ (5) సరసచతురాస్యుఁడయ్యు శంకరుఁడతండు।
(6) చంద్రుఁడయ్యును బుధుఁడనఁ జనునతండు।
(7) ధర్మరాజయ్యు మదిసుయోధనుఁడతండు।
చిత్రమాతని దివ్యచారిత్రమహిమ॥ ౩౧.

టిప్పణము.

---

(1) సమదృష్టి=రెండుకన్నులుగలవాఁడు—నిష్పక్షపాతి. మహేశ్వరుఁడు=త్ర్యంబకుఁడు=గొప్పరాజు.

(2) ముక్తామయహారి = విడువఁబడినరోగములచే—అనగా—ఆరోగ్యముచే నొప్పువాఁడు—ముత్తెపుసరముగలవాఁడు; అతరళమధ్యుఁడు=చలింపనిహృదయము, లేక న్యాయము కలవాఁడు—నడుమ నాయకమణిలేనివాఁడు.

(3) కులమునకు దీపప్రాయుఁడు—వెదురుబొంగుమీఁది దీపము.
అక్షతదశ చ్యుతిలేనిస్థితి—నశింపనివృత్తి.

(4) సుబాహుఁడు=మంచిబాహువులుకలవాఁడు—ఆపేరుకల రాక్షసుఁడు.
రామానందకరుఁడు=శ్రీరామునకానందకరుఁడు—స్త్రీలకానందకరుఁడు.

(5) చతురాస్యుఁడు=బ్రహ్మ—చతురమైన వాక్కుకలవాఁడు.

(6) చంద్రుఁడు=ఆహ్లాదకుఁడు—జాబిల్లి. బుధుఁడు=పండితుఁడు—బుధగ్రహము.

(7) ధర్మరాజు=యుధిష్ఠిరుఁడు—ధర్మపరిపాలకుఁడు.
సుయోధనుఁడు=దుర్యోధనుఁడు—మంచియోధ.

క॥ ఘనతమహిమాలయస్థితిఁ । దనరునుమాయాహితుండుదారుఁడుమఱియున్ ।
గననావశ్యాయోగ్రుఁడు । కనదమలినసుగుణరత్నఖనియునగుమన్ ॥ 32

టిప్పణము.

ఇందు రాజుపరముగాను—హిమాలయపరముగాను నర్థద్వయము గ్రహింపవలయును

రాజుపరము॥ ఘనతమహి=గౌరవస్థానము; మాలయస్థితిఁదనరున్=లక్ష్మికివాసస్థానమగు స్థితిచేనొప్పును; మాయాహితుండు=మోసమునకుశత్రువు; ఉదారుఁడు = దానశీలుఁడు; నావశ్యాయోగ్రుఁడు=గర్వముచే భయంకరుఁడు కానివాఁడు—(న + అవశ్యాయ + ఉగ్రుఁడు.) సుగుణరత్నఖని-సుగుణములను రత్నములకాకరము,

హిమాచలపరము॥ ఘనతమ=మహోన్నతమగు—హిమాలయస్థితి=హిమాచలస్థితి; ఉమాయాహితుండు—ఉమా=పార్వతీదేవికి—యా=వాహనములగు సింహములకు—హితుఁడు=వాసయోగ్యుఁడు—లేక—ఉమాయా=పార్వతీదేవికి—హితుఁడు—జనకుఁడగుటచేఁ బ్రియుఁడు—అనియలుక్సమాసముగా గ్రహింపవచ్చును; ఉదారుఁడు గొప్పవాఁడు; అవశ్యాయోగ్రుఁడు=అవశ్యాయమనఁగా హిమము—తత్సంబంధముకలవాఁడగుట భయంకరుఁడు; సుగుణరత్నఖని=మంచిలక్షణములుగల రత్నముల గనులుగలవాఁడు.

సీ॥ భండనాగ్రమునఁగోదండమూనకమున్న ఘోరమైఘనశరాసారమడఁప।
ఘనశరాసారంబుగవిసిమూఁగకమున్న వితతారిబహుశిరస్తతులుదొరలు।
వితతారిబహుశిరస్తతులుఁగూలకమున్న మహిఁబూర్వనాయకస్మరణమొదవు।
మహిఁబూర్వనాయకస్మరణమూరకమున్న వరకీర్తికకుబంతసరణిఁబాఁదలు।
గీ॥ కీర్తికకుబంతసరణిరాగిలకమున్న । రహిఁక్షణక్షణమాశ్చర్యరసముపొసఁగు।
నహహయామేటిపటుధాటినహితమహిప । కోటిఁజాటించినిలిచిపైకొనినయపుఁడు। 33.
చ॥ అతనిమహోదయస్ఫురణనార్యులువర్ధితకైరవుఁ బ్రసా।
ధితనిఖిలాశుఁజంద్రవరదివ్యకళాలయుసత్ప్రభున్నివా।
రితతముఁగాంచిమించినసవిత్పతిఁబోలిప్రసన్నసత్త్వలా।
యతబహుజీవనూల్లసితులావృతగోత్రులునైరిధారుణిన్॥ 34.

టిప్పణము.

ఉదయ=ఉన్నతి—పుట్టుక.

వర్ధితకైరవుఁడు=క్షీణింపఁజేయఁబడిన దుష్టులుకలవాఁడు—వృద్ధినొందింపఁబడిన కుముదములుకలవాఁడు. (కైరవంకుముదేపిస్యాత్పిశునేతుపుమానయం. అమరము.)

ప్రసాధితనిఖిలాశు=సాధింపఁబడిన సమస్తములగు కోరికెలుకలవాఁడు—అలంకరింపఁబడిన దిక్కులుకలవాఁడు.

చంద్రుఁడు=ఆహ్లాదకరు—జాబిల్లిని.

కళాలయు=విద్యలకునికిపట్టు—కళలకుస్థానము.

సత్పథు=సన్మార్గముకలవాఁడు—నక్షత్రమార్గసంచారి.

నివారితతము=నిరసింపఁబడిన పాపములుకలవాఁడు = పోఁగొట్టఁబడిన చీఁకటిగలవాఁడు.

ప్రసన్నసత్త్వలు=నిర్మలచిత్తులు—సంతోషించిన జలజంతువులుకల.

జీవన=వృత్తి—జలము.

ఆవృతగోత్రులు=ఆవరింపఁబడిన భూములనఁగా నగ్రహారాగులుకలవారు—ఆవరింపఁబడిన పర్వతములుకలవి.

సీ॥ చండనారాచజర్జరితమాతంగకుంభస్థముక్తావళీపరిసరంబు।
ఉపరక్తవారిసముద్దీప్యమానద్విరదపదకచ్ఛపరంజితంబు।
అమరనారీసమాగమమహాహ్లాదభ్బటభటభాషణభీషణఘోషణంబు।
బహుసమాకులతరత్పత్త్రరక్తోత్పలపుండరీకకబంధపుంజితంబు।
గీ॥ నగుసమగ్రోగ్రపటువిగ్రహాగ్రమునను । దగ్రవిగ్రహపటుమండలాగ్రసక్త।
రక్తమలరాజయరామరాజితాంఘ్రి । సమధికాలక్తకారుణచ్ఛాయయనఁగ॥ ౩౫

టిప్పణము.

పత్త్ర=అశ్వము—పలం = మాంసము —పుండరీక = గుండెకాయ—కబంధ = మొండెము—అలక్తక=లత్తుక.

శా॥ఆహోవిస్మయమామహామహునిబాహాసాహసోత్సాహస।
న్నాహోగ్రాహవభూహతారివిలపన్నారీసమూహంబము।

క్తాహారంబయిశోకమోహభయమగ్నాంగంబుగాముక్తము।
క్తాహారంబయిశత్కుచాళితనయస్గాధానుతాపోన్నతిన్॥ ౩౬.

సీ॥ సతతదక్షిణసదాగతిహితవిభవుండువిస్తృతకనకాభివిశ్రుతుండు।
లాలితకోకిలాలాపసంకలితుండు సమధికాతిక్రాంతదమనకుండు।
రమ్యకాంతారతరంగాభిరాముండు సురభిళత్సుమనోభిశోభితుండు।
ప్రాకటపల్లవప్రకరసంసేవ్యుండు చక్షుశ్శ్రవోనందసాధకుండు।
గీ॥ నగునతని గాంచిమాధవునలరఁగాంచు । ఘనలతలగలినుత్కలికాసహస్ర।
సంకులలుభ్రమరావళీసంగతులుప్ర । వాళహారలునైచెలువ్వలతురహాహా॥ ౩౭.

టిప్పణము.

దక్షిణ = దక్షిణదిక్కు—పండితుఁడు—సదాగతి = సత్పురుష సమాగమము—వాయువు—కనక = సంపెఁగ—బంగారు—దమనక=శత్రువు—దవనము— కాంతారతరంగ=వనతరంగములు—కాంతా - స్త్రీల—రతి = సంగమమందు—రంగ = రక్తి—సురభిళత్ = పరిమళించు—పల్లవ = చిగురు—యౌవనపురుషుఁడు—చక్షుశ్శ్రవోనంద = కన్నులకు—చెవులకు—ఆనందము—పాములకానందము—మాధవుఁడు = వసంతుఁడు—ఉత్కలిక - ఉత్కంఠత—మొగ్గ—భ్రమర = భృంగము—కాముకుఁడు — ప్రవాళ = చిగురు—జడ—హారలు = ఒప్పువారు—హారములు కలవారు.

మ॥ అలరాజన్యకుమారుఁడొక్కమధుమాసాస్తోకరాకానిశన్।
గలితానూనమనోహరానిలలతాగారాంతరోదారని।
ర్మలశోభామలనూత్నరత్నమయపర్యంకస్థలింజేరియు।
గ్మలినిద్రారతినుండెసంతసముపేర్మిన్దత్ప్రభాతంబునన్॥ ౩౮.

సీ॥ ప్రత్యూషకాలతక్షణకకల్పితదధిస్ఫీతాతిధవలాన్నపిండమనఁగ।
మేచకాకరనఖానూనమార్జనఘనస్ఫటికశిలాస్నిగ్ధశకలమనఁగ।
యామినీయమునాసమాలోలధళధళత్కాంతిభాగ్డిండీరఖండమనఁగ।
వారుణాశావధూభూరినీలమణీవిశాలరాజతమధుచషకమనఁగ।
గీ॥ చరమశైలోపధాననిషణ్ణనిజశి । రోవిరాజితరాత్రివధూవినూత్న।
చారుతరహీరతాటంకచక్రమనఁగ । జంద్రుఁడలరారెఁగాంతినిస్తంద్రుఁడగుచు॥ ౩౯.

టిప్పణము.

క్షపణక = పాషండుఁడు—డిండీరము = సముద్రపు నురుగు—రాజత = వెండిచేఁ జేయఁబడిన—చషక = గిన్నె—ఉపధాన = తలదిండు—తాటంక - చెవికమ్మ—

సీ॥ ఆకులాయివి గావు కోకస్తనీహస్తవిస్తారమృదుతామ్రప్రశస్తి గాని।
పోకలాయివి గావు ఫుల్లాబ్జనయనావికాసభాసురకుచాగ్రములు గాని।
సున్నమాయిది గాదు సుందరీకుచకుంభరంచితకర్పూరరజము గాని।
కప్పురమాయిది గాదు కాంతామణీమందహాసకందళముల వాసి గాని।
గీ॥ కుసుమమాలికలివి గావు ప్రసవతల్ప । దత్తపరిరంభయుగ్ప్రాణదయితబాహు।
లతలనుచు సెంచి వెతనించి మతిభ్రమించి । వేఁగు వెన్నెలనట్టివి యోగి యొకఁడు॥ ౪౦.

సీ॥ (1) హిమకర్దమితనవ్యకుముదరజోబద్ధచరణషట్చరణనిస్వనయుతంబు।
(2) వితతప్రలాపప్రబోధితసుఖసుప్తాభిసారికసారికాసంకులంబు।
(3) వేదవేదాంగశాస్త్రాదికాధ్యయనకర్మఠమఠపటలాభిమండితంబు।
(4) పరహాసరాగముఖరకార్పటికకావ్యకథ్యాలిరథ్యాప్రకాశితంబు।
గీ॥ (5) ప్రియసమన్వేషణస్ఫురత్ప్రియాద్రేకకోక । ప్రియతమారుతమారుతప్రియతమంబు।
పూతసంధ్యాద్యనుష్ఠానభూషితాగ్ర । జాతజాతంబు తనరెఁ బ్రభాతమపుడు॥ ౪౧.

టిప్పణము.

(1) కర్దమిత = బురదగాఁ జేయఁబడిన.

(2) అభిసారిక = ధూర్తస్త్రీ—

(3) కర్మఠుఁడు = కర్మదీక్షితుఁడు.

(4) హాస = శీఘ్రయానమునందు—రాగ—ఆసక్తి కలిగి—ముఖర = మ్రోయుచున్న—కార్పటిక = నిత్యయాత్రాశీలురయొక్క—కావ్య = శుక్రసంబంధమగు—అనగా—ఉదయసంబంధమగు—కథ్యా = కథలు. (హాసోహాస్యరసే శీఘ్రగమనానందయోరపి॥ నిత్యయాత్రః కార్పటికః—అమరము)

(5) ప్రియ=ప్రియుఁడగు మొగపక్షిని—ప్రియతమా=మిగుల ప్రేమకుఁ బాత్రమగు నాఁడు పక్షి=కోకి—రుత=ఏడ్పు ధ్వని.

(6) పూఁత = పవిత్రమైన—అగ్రజాత = బ్రాహ్మణులు—జాత = సమూహము—

సీ॥ మిక్కుటంబుగ రేయి మ్రింగినతమమెల్లఁ గజ్జలచ్ఛలమునఁ గ్రక్కునవియు।
నిక్కిపల్కుసరతిఁ జొక్కువారలఁ జూచి మూచినయలమటఁ ద్రుక్కునవియు।
మఱుఁగుఁ జొచ్చినచిఱుమబ్బులఁ దమతోడినీడలగతిఁ బ్రోచి నెగడునవియుఁ।
దమతేజములు గొనుఁ దపనుఁ డన్వయమునఁ బోలె వెల్వెలనయి పొగులునవియు।
గీ॥ బలువిరాళిని మరుబారిఁ బడికరంబు। తారుజారలమీఱు నిట్టూరుపులకుఁ।
దలకి పడపడవడఁకుచుఁ దొలఁగునవియుఁ। గాఁగ వేకువగృహదీపకళికలమరె॥ ౮౨.

టిప్పణము.

కజ్జలము = కాటుక—ఛలము = సాకు—విరాళి = మోహము—కళిక = మొగ్గ.

సీ॥ (1) దుర్జనోక్తులు వ్రాలెఁ దోఁచె దగ్ధస్నేహసముపాత్తమందభావములు గొన్ని।
(2) యతివృద్ధమానవస్థితిఁ దోఁచె బహుకార్శ్యసముదాత్తతనుదశాంతములు గొన్ని।
(3) యాపన్నసత్పురుషాభంబులై తోఁచెనముపేతపాత్రమాత్రములు గొన్ని।
(4) యస్తాద్రిశిఖరప్రశస్తంబులై తోఁచె మతఁ బతత్పతంగములు గొన్ని।
గీ॥ కనుఁగొనఁగ మఱిదానవులనఁగఁ దోఁచె। రహినిశాంతగతప్రచారములు గొన్ని।
ధూమకేతువులనఁ దగి తోఁచెఁ గొన్ని। దీపములు మందమందప్రదీప్తములుగ॥ ౮౩.

టిప్పణము.

---

(1) దగ్ధస్నేహ = కాలిననూనెగల—మైత్రిలేని.

(2) దశాంతములు = వత్తి కొనవరకుఁ గాలినవి—వార్ధక్యమును బొందిన—

(3) ఆపన్న = ఆపదనొందిన—పాత్రపాత్రములు = నూనెలేని ప్రమిదమాత్రముకలవి—సత్పురుషుఁడను పేరుమాత్రముకల—

(4) పతత్పతంగములు = అస్తమించుచున్న సూర్యుఁడుకలవి—పడుచున్న శలభములు కలవి.

శా॥ వాసాగారసుమోపహారములు శశ్వద్వ్యాపతత్సన్మధూ।
ళీసంధానవిధానపానకలనాలీలావిలోలాళిపా।

లీసాహోదవినోదఝంకృతిసమాలీఢంబులామ్లానశో।
భాసంక్రాంతములై కడుఁ బొలిచెఁ దత్ప్రీత్యూషకాలంబునన్॥ ౪౪.

టిప్పణము.

నాపాదార = కేళీగృహము.

ఉపహార – కానుకలు.

మఘాళీ = మకరందము.

సమాలీఢ = కూడిన.

ఆమ్లాన = వాడిన

చ॥ తనరెఁ బునారతాంతపరితాంతలు కాంతలమంజుకంకణ।
స్వనములు నాలలామకనికాయగళత్కుసుమంబులుఁ బ్రియ।
ప్రణయము మెలర్పఁ దద్విరహభావము కామినులోర్వ రామినే।
చినతమివారికావెతలు సెప్పుచు నశ్రులు రాల్చిరో యనన్॥ ౪౫.

టిప్పణము.

పరితాంతలు = అలసినవారు.

లలామకము – పూలదండ.

ప్రణయ = స్నేహము.

శా॥ఆలోకాంచితనూత్నరత్నమయపర్యంకాగ్రపుంభావకే।
లీలోలాబ్జముఖీనిధాఘజలపాళిన్ దన్మహోపాదపీ।
మాలామోదవిలుబ్ధమాధుకరసమ్యగ్ఘుంక్రియాంచద్గురు।
జ్జాలాశీతలవాతపోతములుఁ జంచల్లీలఁ బాపెన్రహిన్॥ ౪౬.

టిప్పణము.

ఆలోక = కాంతి.   పర్యంక = పానుపు.

పుంభావ = పురుషాయితము.

మాధవీమాలా = వసంతమల్లికాకుసుముల దండ.

ఆమోద = వాసన.

మాధుకర = తుమ్మెదల.

గరుత్ = ఱెక్కలు.

వాతపోతములు = పిల్లవాయువులు.

క॥ చనువిటునిమఱలయిటుర । మ్మనలజ్జమునుంగుమునుగుదకపుడుపునద్ద।
ర్శనపృచ్ఛావిధురసఖీ । జనవాక్యములాత్మసంతసంబానరించెన్॥ ౪౭

టిప్పణము.

విధుర = ఆతుర = సఖీ = చెలికత్తియ.

ఉ॥ అత్యధికానురాగభరితాంచితనైశరతిప్రరూఢవై।
యాత్యవచోనుజల్పకగృహోద్భృతకీరభవత్త్రిపాభరా।
న్నత్యయుదాడిమప్రభమకనన్మణియుగ్దికఁగొల్పితత్ప్రిలా।
పాత్యయుము న్ఘటింపుచురయుంబునఁబాపెనుప్రౌఢధీరతన్॥ ౪౮.

టిప్పణము.

నైశ = రాత్రిసంభందమగు.

వైయాత్య = ధార్ష్ట్యము—శంకలేని.

జల్పక = వచించు.

గృహోద్భృత = ఇంటసాఁకిన.

అత్యయము = అంత్యము.

ధీరతన్ = చాతుర్యముచేత.

శా॥ క్రీడామందిరమల్పనైశతిమిరాకీర్ణంబుగానుండన।
వ్రీడామంథరచేష్టప్రౌఢకుమనఃప్రీతిప్రదంబయ్యెవి।
భ్రాడాత్మప్రియకల్పితోరునఖసంబాధానుసీత్కారవే।
ళాడోలాయితదంతధాళధళివేల్లచ్చంద్రికాసాంద్రమై॥ ౪౯

టిప్పణము.

అవ్రీడామంథరచేష్ట = సిగ్గుచేత మందముకాని చేష్టగలది=ఇచ్ఛానుగుణమైన చేష్ట గలది యనుట.

విభ్రాట్ = అలంకృతుఁడగు.
సీత్కారము = ఛీఛీయను ధ్వని.

సీ॥ (1) పద్మినీలతలనభ్రమరకచక్రసంవృతపద్మముఖరుచి వెలయువారు।
(2) వాసంతవనములవైఖరినవసముత్కలికాసహస్రాప్తిఁ గ్రాలువారు।
(3) సరసులకరణిహంసకవలమూర్మికాభూరికంకణభూతిఁ బొలుచువారు।
(4) శారదదివసులసరణినఖాలంకృతపయోధరాయతిఁ దనరువారు।
(5) పరవశత్వంబుమునుపసంప్రాప్తమరణ । లనఁగఁదగిజీవితేశపురాభిముఖత।
నలరువారునువైరికాంతలువిమోహ । జృంభితప్రియపరిరంభగుంభనముల॥ ౫౦.

టిప్పణము.

---

(1) భ్రమరక = భృంగము—ముంగురులు. చక్ర = చక్రవాకము—సమూహము. పద్మ ముఖ = ముఖమువంటి పద్మమనియు, పద్మమువంటి ముఖమనియు గ్రహింపవలయును.

(2) ఉత్కలికం = మొగ్గలు—రోమాంచాదిభావములు.

(3) హంసక = మంజీరము—హంస. ఊర్మిక = తరంగము—ఉంగరము. భూరి = గొప్ప—బంగారము. కంకణ = జలబిందువు—కడియము.

(4) నఖాలంకృత=నఖసంబంధములగు గాయములచే నలంకృతమగు—ఆకాశమునలంకరించని = ఆకాశమందులేని—పయోధర = కుచము—మేఘము

(5) పరవశత్వము = వివశత్వము. జీవితేశ = యముఁడు—ప్రాణనాథుఁడు. పురం—పట్టణము—శరీరము—పరిరంభము=ఆలింగనము——

సీ॥ (1) పరిఘూతకుసుమకేసరకేసరమ్యస్ఫురద్రజోరాజివిరాజితంబు।
(2) పుంభావరణితనూపురమణీరమణీవిలాసలీలాలాపలాలవంబు।
· (3) కలికలరవసుదాకరకుముదాకరశీకరోత్కరశైత్యసేవితంబు।
(4) విహితప్రియాళీవిరహితాసురహితాసువాసనావాశ్వాసవాసితంబు।
గీ॥ (5) అధికమోహమదసమర్పకదర్ప । దర్పసూచనాప్రదర్శితంబు।
వినరెనపుడుసురతవిస్మృమరాయాసాభి । వారణంబువరసమీరణంబు॥ ౫౧.

టిప్పణము.

---

(1) కేస = కేశము = కొప్పు. ఇట శసలకభేదము,

(2) పుంభావ = పురుషాయితరతి,

(3) కవి = జలపక్షి, కుముదాకర = సరస్సు,

(4) ఆళీ = చెలికత్తె, విహితప్రియాళీ = విహితులును, ప్రియులును నగు, ఆళి = చెలికత్తెలచేత—విరహిత = విడువఁబడినట్టియు—రహితాసు—ప్రాణములు విడిచినట్టియు—ఆసు = మిగులమంచివారగు—వామా = స్త్రీలయొక్క—ఆసవ = మద్యసంబంధముగల—ఆశ్వాస = నిట్టూర్పుచేత—వాసితంబు = పరిమళముగలదిగా చేయఁబడినది.

(5) దర్పక=మన్మథుఁడు, విసృమర=అంతటనువ్యాపించిన. సమీరణము = వాయువు,

---

ఉ॥ ఆయెడనానృపాలసుతుఁడాతతరాజ్యవిభూతిగాఢని।
ద్రాయతినుండిస్వప్నమునవద్భుతమొప్పఁగఁగాంచెనంచితా।
మేయవయోవిలాసరుచిమేదురసుందరగాత్రనొక్కయా।
జ్ఞాయతనేత్రఁజెప్పనవయింబునశక్యముదానివైఖరుల్॥ ౫౨,

టిప్పణము.

అమేయ=చెప్పశక్యముగాని, మేదుర=దట్టమైన,

సీ॥ చాంపేయసుమహారచారుతోరణయుతమారవిమోహనాగారమనఁగ।
కాంచనప్రాకారకలితమన్మథమహానిధిసమంచితకోశనిలయమనఁగ।
పోషితరుచిపరివేషవిభూషితసుధాడంబరరాకాబ్జబింబమనఁగ।
భాసితాయతపరిఘాసమావృతలోకహృద్యబందీజనసదనమనఁగ।
దీప్రకనకశలాకాగుణప్రశస్తి । ఘనజగల్లోచనాడజగ్రహణకరణి।
వాసలాసకమనఁగ నావామనయన । స్వర్ణమణిమేఖలామోఘజఘనమలరు॥ ౫౩.

టిప్పణము.

విమోహనాగారము = విలాసమందిరము,

కోశనిలయము = బొక్కసము,

పరివేషితము = పరిధి, (Halo.)

బందీజనసదనము = కారాగృహము,

శలాకాగుణము - కట్టుత్రాడు,

కరణము - సాధనము,

వాసలాసకము=పక్షులనుబట్టుటకు నిర్మింపఁబడు యంత్రవిశేషము,

ఉ॥ లాలితనూత్నయౌవనవిలాసవికాసవిభాసమానరో।
మాలిలతాలవాలవలయంబొవిశిష్టవిలాసినీజయో।
ద్వేలయశోనిరూపసముదీర్ణసువర్ణసువర్ణపత్రవెూ।
నాలలినొప్పనొప్పులలనామణి కాంచన కాంచియొంచఁగె॥ ౫౪.

టిప్పణము.

ఆలవాలము - పాది, సువర్ణ-మంచివన్నెగల, కాంచి-డాబు,

సీ॥ తతకుచాన్నత్యాంతరితదివ్యముఖచంద్రదర్శనాభావానుతాపమునను।
పటుకటీతటఘటోద్భటనిరుద్ధోభయపార్శ్వపీడాయాసభావమునను।
వరశిరఃస్థితఃగురుతరపయోధరసుధాభాండపాతనభయాభావమునను।
పద్మసంభవహస్తపాశపీడనజనితశ్రమాకులతావిధానమునను।
గీ॥ అధిగృహీతైకగురుకళత్రానుశయావి । శిష్టనంతతచింతావిశేషమునను।
కడుఁగృశీభూతమైకలికిమధ్య । మలరునిలవస్తినాస్తితాకల్గు నెపుడు॥ ౫౫,

సీ॥ చూచుకముద్రాభిశోభిభూర్యనుదాసరసరత్నపమకభ్రాజతములు।
ప్రబలకందర్పదర్పకశిలాచూర్ణపూర్ణసువర్ణకలశవిరాజితములు।
మేఖలావాలసమేధిరోమాళీశుభలతాకుహాళీవిశోభితములు।
ప్రాకటహృదయతటాకసంభవనవ్యభవ్యాబ్జముకుళప్రభాసితములు।
గీ॥ అంగజాంగరాగసంగతశృంగార । చాతురికవిలాససంశ్రయములు।
గాఁగనలరునావికాసినినూత్నప్ర । శస్తిశృత్తనిస్తులస్తనములు॥ ౫౬.

టిప్పణము.

రత్నపరువకము = మణులచే నిర్మింపఁబడిన డబ్బి. దర్పకశిల = మదకరశిల. కుహళి=గుచ్ఛము. ముకుళము = మొగ్గ. అంగరాగము = విలేపనగంధవిశేషము. చాతురికము = చీకామంటి సీసా. నిస్తుల = సమానరహితమైన.

సీ॥ లోలహారలతామృణాళలోభనిలీనచక్రవాకయుగప్రశస్తిదనర।
త్రిజగతీవిజయపరిశ్రమాభిన్నహృచ్ఛయవిశ్రమావాససరణియమర।
హారరోమాళిగంగారవిజాసంగమప్రయాగతటాతిమహిమయొనర।
నకలంకసకలావయవవినిర్మితిశేషలావణ్యపుంజవిలాసమలర।
గీ॥ వితతగురుపరిణాహతాపతనభయవి । రించికీలితగిరిసారకాంచగురుశ।
లాకికాభ్రమమామకాస్తోకరుచిర । ఘనకుచాకుచలికుచముల్ గ్రాలునెపుడు॥ ౫౭

టిప్పణము.

నిలీన = చేరిన. హృచ్ఛయ = మన్మథుఁడు. రవిజా = యమున. వినిర్మితి = సృష్టి. లావణ్యపుంజము = సౌందర్యరాశి. పరిణాహతా = బరువు. గిరిసారక = ఇనుము. ఘనకుచ= స్త్రీ. కుచలికుచములు = గజనిమ్మపండ్లవంటి స్తనములు.

చ॥ తరుణిసదారుణాధికసుధామధురాధరమొప్పరాగసా।
గరజనితప్రవాళమణిఖండమొఘాలతలార్ధచంద్రసుం।
దరతరతారకాభికలితప్రకటస్ఫుటసాంధ్యరాగమో।
నిరవధినిర్గతాంతరవినిర్భరరాగమొనావిచిత్రమై॥ ౫౮

టిప్పణము.

ప్రవాళమణిఖండము = పగడపుతునక. తారకా = కనుగ్రుడ్డు—నక్షత్రము. నిరవధి = నిరంతర.

క॥ రదనవరహీరరత్నా । స్పదమగుసిందూరముద్రపగిదినలరునా।
మదవతిమోవిజగజ్జన । హృదయములకాకర్షణాభిహితబింబరుచిన్॥ ౫౯

టిప్పణము.

సిందూరముద్ర = చెందిరపు మొహరు. బింబ = దొండపండు.

సీ॥ హృదయవాసావాసహృచ్ఛయభోగిగవాక్షశంకావహవైభవములు।
స్వకగతిక్రమనిరోధకకర్ణకృతరోషరసవిభ్రమాపాంగరక్తిమములు।
మల్లికోత్పలసురుచిమాలాహసద్విభాసురసితాసితదృగ్విశోభితములు।
నవనవకమలకాననసనాథీకృతపరిసరభూపరిభ్రాజితములు।
గీ॥ తరుణకైతకసుమదళద్రాఘిమములు । లోలపక్ష్మలపటుచటులాలసములు।
ధళధళితధవళప్రభాదంతురములు । లోకమోహనములుదానిలోచనములు॥ ౬౦.

టిప్పణము.

హృచ్ఛయభోగి = మన్మథుఁడనురాజు. సనాథీకృతము = కూర్పఁబడినది. కైతకదళము = మొగలిరేకు. ద్రాఘిమము = నిడివిగలది. పక్ష్మలము = కనురెప్ప. దంతురము= మేదురము—నిండినది—దట్టమైనది.

ఆ॥ వె॥ రదనరత్నతులాఖండరంజితంబు । రహివరోమదనేభపరండకంబు।
బంధురాలోకనామృతసింధుసేతు । బంధనంబననాసికబరగుసతికి॥ ౬౧.

టిప్పణము.

తులాఖండము = త్రాసుముల్లు—పరండకము = ఆలానము = ఏనుఁగను గట్టివేయు గూటము.

ఉ॥ అంబుజగంధిభ్రూలతలుయౌవనకర్తకలాసికావిరా-
మంబులుసన్మఖాబ్జభవమందిరతోరణమాలికావికా-
సంబులులోచనాంబురుహసంగతమత్తమధువ్రతాళికాం-
తంబులురాగసాగరనదప్రతిమంబులుచిత్రవైఖరిన్॥ ౬౨.

టిప్పణము.

లాసిక = నర్తకి. మధువ్రత = భృంగము.

సీ॥ (1) ఉల్లసద్ధారపయోధరమైఘనాఘనసమయాకాసకాంతిఁ దెగడు।
(2) ప్రస్ఫుటీకృతబలిభంగమైవిక్రమాభీలవామనమహాలీలఁ దెగడు।
(3) సమధికకర్ణవిశ్రాంతలోచనమైసుయోధనాయతధృతియొరవుఁ దెగడు।
(4) నలినతిక్రాంతకన్యాతులమైవృశ్చికస్థితార్కప్రభాగరిమఁ దెగడు।
(5) గీ॥ మొగిఁదులాకోటిదీపితమూర్తియై వి। జయసముచితావనిపదానసరణిఁ దెగడు।
నహహయానాతిసదభిజాత్యాభిరూప్య। వైభవములెన్నదరమెయొవ్వారికైన॥

టిప్పణము.

---

(1) ఉల్లసద్ధార = ప్రకాశించుహారములుగల—అధిక వారిధారలుగల. పయోధరము = మేఘము—కుచము—ఘనాఘనసమయము = వర్షించు మేఘములుగలకాలము = వర్షాకాలము.

(2) వలిభంగము = వబలకభేదము గనుక-బలిభంగమనగా - మహాబలిచక్రవర్తియొక్క భంగదశ—వలి = త్రివళీసంబంధమైన = భంగ = రేఖలు.

(3) కర్ణవిశ్రాంతలోచన = చెవులవరకు వ్యాపించిననేత్రములు గలది—కర్ణుని యొక్క జాగరూకమగు జ్ఞానముతోఁగూడినవాఁడు.

(4) అతిక్రాంత = అతిక్రమించిన—కన్యా = కన్యకలయొక్క—తుల = సమానముగలది=ఇతరకన్య లీకన్యకు సమానులుగారనుట. కన్యాతులారాసులను అతిక్రమించినది.

(5) తులాకోటిదీపితమూర్తి = పాదకటకములచేఁ బ్రకాశించునాకారము. తులా = త్రాసుయొక్క—కోటి - అగ్రమునందు—దీపిత=ప్రకాశించు—మూర్తి=శరీరముఁగలవాఁడు.

క॥ శచియునఁగనందనేక్షణ। రుచియైవింధ్యాటవీనిరూఢతశశ్వ।
ద్రుచిరావిచలశ్యామల। కుచయైమొప్పారుకుటిలకుంతలయెపుడున్॥ ౭౮.

టిప్పణము.

నందనేక్షణరుచి = నందనవనమును చూడవలెనను కాంక్ష—హర్షప్రదమగు చూపులకాంతి. ఉత్తుంగశ్యామలకుచ = ఉత్=ఉన్నతములగు—తుంగ = పున్నాగవృక్షముల చేతను—శ్యామ = తమాలవృక్షములచేతను—లకుచ = గజనిమ్మచెట్లచేతనుకూడినది వింధ్యాటవి. ఉత్తుంగ=ఉన్నతమైనట్టియు—శ్యామల = శ్యామలవర్ణయుక్తములైనట్టియు—కుచ=కుచములుగలది కన్య—

(1) పున్నాగేపురుషస్తుంగః—అని అమరకోశము.
(2) తమాలశ్యామలఃకాలః— డిటో
(3) లకుచోలికుచోడహుః— డిటో

క॥ ఆవామనఘునవరసు । గ్రీవాంగదశోభియైప్రకీర్తింపఁగ సం।
భావితవానరసైన్యము । హావిభవ సమగ్రతాప్తినలరుధరిత్రిన్॥ ౭౫.

టిప్పణము.

సుగ్రీవాంగదశోభి = మంచికంఠము చేతను—అంగద=బాహుపురియను నాభరణము చేతను—శోభి = ప్రకాశించునది—సుగ్రీవుఁడు—అంగదుఁడు—అనుకపిశ్రేష్ఠులచేత ప్రకాశించునది—

సీ॥ (1) భాస్వదలంకారభాసమానాంగకశ్వేతరోచిఃస్ఫురత్స్మితయుతాస్య।
(2) సురుచిరలోహితాధరవికాసవిశేషవరసౌమ్యదర్శనావయవవిభవ।
(3) కోమలోన్నతపృథుగురునితంబాభోగఘనసితహారసంకలితవక్ష।
(4) సంతతాతనుశనైశ్చరపాదవిభ్రమసమధికవికచలోచనవిలాస।
గీ॥ (5) లోకమోహనకరచక్రవాకవిజయ । కేతువైభవకనదురోజాతయుగళ।
యైవిచిత్రాభిరూప్యవిఖ్యాతినలరు । నావరారోహగ్రహమయియగుటయరుదె॥

టిప్పణము.

---

(1) భాస్వత్ = ప్రకాశించు—సూర్యుఁడు. శ్వేతరోచిః = ధవళకాంతి—చంద్రుఁడు.
(2) లోహిత – ఎఱ్ఱని—అంగారకుఁడు. సౌమ్య = సుందరమైన—బుధుఁడు.
(3) గురు = గొప్ప—బృహస్పతి. సిత = తెల్లని—శుక్రుఁడు.
(4) శనైశ్చర = మందగమనముగల—శని. వికచ = వికసించిన—రాహు.
(5) కేతు – ధ్వజము—కేతువు. గ్రహమయి = నవగ్రహరూపిణి.

చ॥ అతులపరాక్రమక్రమవిహారుఁడుమారునిజైత్రయాత్రను।
స్థితమయిగ్రాలునాజయపతాకయొతన్మహనీయశౌర్యసం।
గతరణరంగభూమియొతగందదమోఘవిమోహకృన్మహో।
న్నతపరమంత్రశక్తియొయనంగమలాననయొప్పునెప్పుడున్॥ ౭౬.

క॥ వనితామణిమణియును సం । జనితోద్యమమన్మథేంద్రజాలకధృతభూ।
జనవిజయదృగ్విసర్జం । ధనదివ్యౌషధమొనాఁగఁదనరుధరిత్రిన్॥ ౬౮.

సీ॥ వరనూత్నరుచిరయౌవనరసాయనసిద్ధి కాంతిశృంగారసంకల్పవృత్తి।
చారుసౌందర్యవిహారనిష్కుటసీమ లలితసౌభాగ్యవిలాసభూమి।
సమధికలావణ్యసంకేతరంగమస్తోకసౌగుణ్యరత్నాకరంబు।
ఘనపితామహజగజ్జనవిలోభనసృష్టిచిత్రకౌతుకనిధానోత్తమంబు।
గీ॥ సారత్రైలోక్యరంగసంసారభిత్తి । చిత్రరేఖావిశేషంబుచెలువచెలువు।
గానవాచానవర్ణింపఁగాఁగవీంద్ర । కోటులకునైనవాచామగోచరంబు॥ ౬౯.

టిప్పణము.

నిష్కుటసీమ = గృహారామవీధి. విలోభన = ఆశగొలుపు.

మ॥ కలనేత్రాదృశరూపయౌవనగుణాకల్యాంగిఁదన్వంగిరా।
జలలాముండటుగాంచితత్కుచతటీసంసక్తచిత్తాబ్జని।
స్తులితానూనమనోనురాగజనితాసూయాతిరేకంబునం।
బలెనిద్రాస్థిరసౌఖ్యమున్వదలివిభ్రాంతాత్ముఁడైయుంతయున్॥ ౭౦.
సీ॥ రాజబింబముబింబరాజంబునుహసించుసన్ముఖాధరవికాసంబుతోడ।
మృగమదంబునుమదమృగమును నిరసించుసౌరభాలోకనోత్సవముతోడ।
ఘనసారమునుసారఘనమును నగుపంతకాంతికచప్రభాగరిమతోడ।
గంధనాగమునాగగంధమువిదళించుగమనరోమాళివిభ్రమముతోడ।
గీ॥ గోత్రచక్రచక్రగోత్రాహితస్ఫూర్తిఁ । గనునితంబకుచయుగములతోడ।
లలితనవ్యదివ్యలావణ్యరుచితోడ । నబలమ్రోలనిలచినట్లుదోఁప॥ ౭౧.

టిప్పణము.

రాజబింబము = చంద్రమండలము. బింబరాజము = శ్రేష్ఠమగు దొండపండు. మృగమదము = కస్తూరి. మదమృగము = మదించినలేడి. ఘనసారము = పచ్చకర్పూరము. సారఘనము = నీలమేఘము. గంధనాగము = మదగజము. నాగగంధము = సర్పముయొక్కగర్వము. గోత్రచక్రము = పర్వతసమూహము. చక్రగోత్రము = చక్రవాకపక్షులవంశము.

సీ ॥కలికినీముఖకంఠములకాంతిధగధగల్ రుచిరాబ్జరుచిరాబ్జరుచులనణఁచు।
లలననీగురుకుచాలకభారచకచకల్ సారంగసారంగసారమణఁచు।
గమణినీదృక్ప్రదాసమదీప్తి మిసమిసల్ రాజీవరాజీవరాజినణఁచు।
తరుణినీవరకరాధరరుచినిగనిగల్ లలిత్రపలాశప్రవాళములనణఁచు।
గీ॥ చెలువనీదంతనఖదళంధళలుధరణిఁ । దవిలితారాళితారాళిదర్పమణఁచు।
మగువనీవేణినాభులజగజగలుని । జమునిజంబుగనాగనాగములనణఁచు॥ ౭౨.

టిప్పణము.

అబ్జము = చంద్రుఁడు—కమలము. సారంగము = చక్రవాకము—భృంగము. రాజీవము = మత్స్యము—కమలము. ప్రవాళము = చిగురు—పగడము. తారాళి = ముత్తెములు—నక్షత్రములు. నాగము = పాము—సురపొన్న పుష్పము.

ఉ॥ నీమహితాభిరూప్యమునునీనవయౌవనకోమలత్వముఁ ।
నీమృదుసౌకుమార్యమునునీమహనీయకళావిలాసముఁ ।
నీమధురోక్తినైపుణియునీరుచిరాభినవానుభావముఁ ।
నామదినాటెమారుఁడునునాటెసుమాస్త్రముహుఃపరంపరల్॥ ౭౩.
సీ॥ నిత్యంబులోచనౌన్నత్యంబుమనమునఁగమలజాతస్మృతిగరిమఁబెనుప।
ననిశంబుముఖమంజులాభిరూప్యంబాత్మసంపూర్ణఘనవిధుస్మరణమునుప।
నిరతంబుఁగుచవినిర్భరపాటవముమదివరగిరీశానుభావంబుఁజొనుప।
సతతంబునధరసౌష్ఠవముహృత్పుటమునరహిసువర్ణజపానురక్తినునుప।
గబరినార్ద్రగభావసంకలననునుప । మధురవాక్ర్కతిశుకమహామహిమవినుప।
గమనములహంసవిభ్రమముఁబనుపఁ । దరుణిశీలిలమత్పుణ్యధరణితలఁప॥ ౭౪.

టిప్పణము.

కమలజాత = బ్రహ్మ—కమలసమూహము. విధు = విష్ణువు—చంద్రుఁడు—గిరీశ = ఈశ్వరుఁడు—పర్వతశ్రేష్ఠము. సువర్ణజపానురక్తి = మంచిస్తోత్రముల చింతనాసక్త—మంచి రంగుగల యెఱ్ఱదాసానిపువ్వు. నారద = నారదుఁడు—మేఘము. శుక = శుకమహర్షి—చిలుక. హంస = యతి—రాజహంస. పుణ్యధరణి = పుణ్యక్షేత్రము.

సీ॥ తుంగాగ్రహర్మ్యాంతరంగాత్తసురతప్రసంగాంగనంశ్లేషసంభ్రమముల।
లీలాగృహోవేలడోలాసమాలోలవేళానుకూలాసులాలనముల।
వామాసమారామసీమావిహారాభిరామావిశ్రామనర్మక్రమముల।
నానానియమవాగ్విధానానతమనోనవీనానురాగాతివిభ్రమముల।
గీ॥ చంద్రికాద్యూతకేళికాచంక్రమముల । శారికాకీరవచనశిక్షావిధముల।
ఖాదగుంభితపరిహాసభాషణముల । నేలుమిఁకజాలనేతాళిఁజాలననుచు॥ ౭౫.

సీ॥ వామాభిరూప్యలావణ్యామృతముగ్రోలుకరణివిస్తృతనేత్రకమలుఁడగుచు।
శ్యామాతనూలతాసంశ్లేషమొనరించుకరణినుద్ధృతబాహుకాండుఁడగుచు।
భామాసమాహ్వానభాషణంబులువల్కుకరణినాగచ్ఛమాగచ్ఛయనుచు।
రామావియోగవిభ్రమవిస్మృతుండగుకరణినిశ్చలదేహకలితుఁడగుచు।
గీ॥ పరివృహ్యాతాఖిలామోదసంభరితఖేద । చ్ఛిత్తదత్తకవాటనిషిద్ధసకల।
పరిజనుండయియానాఁటిపగలుగడపె । బహువిచిత్రప్రచారముల్పయలువడఁగ॥ ౭౬.

క॥ కలమజలఁగలికిఁగనుఁగొనఁ । గలననునదియాసరాత్రిఁగడపియుదంచ।
త్కలరవశుకపికముఖఖగ । కలరవముల మేలుకనినఁగాంచిరినీతిన్॥ ౭౭.

టిప్పణము.

అడియాన = పట్టికోరికె. కలరవ = పావురము—అవ్యక్తధ్వని.

క॥ మకరందుఁడుమధురవచో । మకరందుండవఁగనొప్పుమహీపునిసఖుఁడ।
త్యలంకతనతనిమనో । వికలత్వముమాన్పనెడమువేచివెరవునన్॥ ౭౮.

ఉ॥ ఆపృథివీశుగాంచివినయంబునయంబుప్రియంబుమీఱనా।
లాపవశంబునంహృదయలగ్నవినిర్భరతద్వియోగచిం।
తాపరతంత్రతాయతియుఁదజ్జనకంబగుస్వప్నదృష్టిక।
న్యాపరమాభిరూప్యవిభవాతిశయంబునెఱింగియిట్లనున్॥ ౭౯.

క॥ దీనికినైసంతాపము । బూనుటతగవగునెయిట్లుభూపాలనము।
న్నానుటఁగనివగచెదవ । న్నానితబుధమిత్రమంత్రిమండలమెల్లన్॥ ౮౦.

సీ॥ రాకాసుధాకరాలోకనామోదప్రవర్ధితాయతదుగ్ధవార్ధియునఁగ।
మండితమార్తాండమండలోదయవిభాస్తోకహర్షితకోకలోకమనఁగ।
ఘనఘనాఘనసమాగమధావితానందసారపూరమయూరవారమనఁగ।
సంతతవాసంతసమయసమ్ముదితవాచాలలాలితపికజాలమనఁగ।
గీ॥ నిరుపమానమహారత్నపురవరాభి । రామమహనీయతరయౌవరాజ్యవిభవ।
మహితునినుగనియలరుచునుప్రజాళి । యధిపనీవిట్టులుండిననడలకున్నె॥ ౨౧.
శా॥ అంభోరాశిగభీరరాజ్యరమసత్యంబౌరనీదోఃపరీ।
రంభంబుంగననారికూర్మపటిమారామాసమాశ్లేషసం।
రంభోరస్థలుఁడయ్యెశేషుఁడును రారాజద్వధూగానవి।
స్రంభోదారవిహారుఁడయ్యెఁజిరభారశ్రాంతివోగాంచుచున్॥ ౨౨.
ఉ॥ నిత్యకళప్రతాపములునీవువహించిధరన్భరింపఁగా।
సత్యమునత్యమర్విఁగలసర్వతమంబులడంగెదృష్టిసా।
హిత్యఖిలద్విజావనసమృద్ధిజెలంగెఁదొలంగెరాజహం।
సాత్యధికప్రభావముమహాద్భుతమంచుజనుల్నుతింపఁగన్॥ ౨౩.

టిప్పణము.

నిత్య = ఎడతెగని. ప్రతాపము = శౌర్యము—వేడిమి. తమము = పాపము—చీఁకటి. దృష్టి = చూపు—జ్ఞానము. సాహితి=పాండిత్యము. ద్విజ=బ్రాహ్మణులు—పక్షులు. రాజ = చంద్రుఁడు—రాజు. హంస = సూర్యుఁడు—శ్రేష్ఠుఁడు.

తా॥ చంద్రునకు రాత్రియందును, సూర్యునకు పగటియందునుమాత్రమె కళాప్రతాపములు గలిగియుండుటచే నవి యెడతెగనివి కావనియు, నొకచోట వెలుతురు గలిగియుండఁగా మఱియొకచోట చీఁకటి గలిగియుండును గాన సమస్తతమమును నేకకాలమునఁ బోఁగొట్టు సామర్థ్యము చంద్రసూర్యులకు లేదనియు, చకోరచక్రవాకములకు రాత్రిపగళ్లయందు దృష్టిపాటవము లేకయుండుననియు, చంద్రసూర్యులు చకోరచక్రవాకములనుమాత్రమె రక్షించువారు గాన వారికి సమస్తద్విజములనఁగాఁ బక్షులరక్షణాశక్తి చాలదనియును, రాజు నిత్యకళాప్రతాపములు గలవాఁడై సర్వతమములనఁగా పాపములనుఁ బోఁగొట్టఁజాలి, సమస్తద్విజావనదక్షుఁడుగా నుండుటచేఁ జంద్రసూర్యులకన్నను శ్రేష్ఠుఁడను నర్థము స్ఫురించుచున్నది.

ఉ॥ ఎందుభవద్గుణాభినుతియెందుభవన్మహిమానువర్ణనం।
బెందుభవత్ప్రపాలితమహీజనహర్షసమాహితోక్తియెం।
దెందుభవన్మహోజయసమిద్ధవిచిత్రకథాప్రసంగమా।
నందమొనర్చుధారుణిఘనంబగుఁదత్సుఖసూచకస్థితిన్॥ ౨౪.

క॥ తావకరాజ్యవిరామద । శావశతననాథగతిరసాతలమతిదుః।
ఖావిలమగురిపుచోరఖ । లావళినానాథయావహస్థితిఁగనుటన్॥ ౨౫.

క॥ దుష్టులదుర్గుణములువి । స్పష్టంబుగఁదెలిసిపలుకఁబ్రష్టకునుఁగడున్।
గష్టమగువారసుపథ । భ్రష్టపశాపాదిపాపభాజనులగుటన్॥ ౨౬.

సీ॥ అత్యంతహైన్యసమాక్రాంతఘనపాపమూర్తులుఖలచక్రవర్తులరయ।
నతిశయసుజనరంధ్రాన్వేషణేచ్ఛాప్రపూర్తులుఖలచక్రవర్తులరయ।
అతివేలపరదూషణార్జితనీచాపకీర్తులుఖలచక్రవర్తులరయ।
అతిమాత్రమిత్రసౌఖ్యాపహనాశయస్ఫూర్తులుఖలచక్రవర్తులరయ।
గీ॥ అతిసముచితానుచితహితాహితవివేచ । నావిహీనావినీతనానావిధప్ర।
వర్తులెంతయుఖలచక్రవర్తులరయ । వారికెడమియ్యఁదగునెయెవ్వారికైన॥ ౨౭.

టిప్పణము.

ఖలచక్రవర్తులు = ఖలుఁడనఁగా దుష్టుఁడు. దుష్టులకు - చక్రవర్తులను. బహువచనరూపమగు శ్లేషవాచకమును చేర్చుటచే స్తుతిరూపమగు నిందగానుండును.

చక్రమనగా మోసముగానఁ జక్రవర్తియనఁగా మోసపు నడవడిగలవాఁడు. ఖలచక్రవర్తియనఁగా మోసఁగాడగు ఖలుఁడు

వివేచన = యుక్తాయుక్త పరిజ్ఞానము. ఎడము = ఆస్పదము.

చ॥ అతికటుకస్వభావుఁడయియాతఁడుసూపుమహారసంబుసం।
తతమనుభీముఁడయ్యునుపవానపకాహితలీలఁజూపునా।
తతముగనాశ్రయాశుఁడయియాతఁడుసూపునుమాతరిశ్వతా।
యతిసతతంబుదుష్టజనుఁడాతనిసామ్యమగమ్యమేరికిన్॥ ౨౮.

టిప్పణము.

(1) కటుకస్వభావుఁడు = మత్సరగుణముగలవాఁడు, తిక్తస్వభావుఁడు = (కారముగా నుండువాఁడనుట).

(2) మహారసము = మధురము—అతినీరసము. భీముఁడు = భయంకరుఁడు—కుంతీపుత్రుఁడు.

(3) నబకాహితశీల = వబలకభేదము గనుక నబకమనఁగా నవకము = సౌమ్యచిత్తము—తద్విరోధరీతి అనగా దుష్టచిత్తత్వము, నవస్తు నూతనే సౌమ్య ఇతికోశః. బకుఁడను రాక్షసునకు ద్వేషిగానివాఁడు = సఖుఁడు.

(4) ఆశ్రయాశుఁడు = అగ్ని — ఆశ్రయించినవారిని భక్షించువాఁడు.

మాతరిశ్వుఁడు = వాయువు. మాతరి = తల్లియందు, శ్వ = కుక్కవలెఁ వర్తించువాఁడు కుక్కవలెఁ దల్లితోనురమించువాఁడనుట. అలుక్సమాసము.

ఈ పద్యమున విరోధాభాసాలంకారములు.

ఉ॥ స్నేహ మెలర్పఁగాఁ గెరముఁ జేర్చి శిరంబునఁ దార్చి పేర్చియు।
త్స్నేహము మీఱ లాలనము సల్పిన నల్పుఁడనల్పసర్షసు।
స్నేహము భాతి నెంతయు నిసీతన కాటవపాటవం పుస।
న్నాహము మాననోపు నెఘనంబగు సహ్యగుణంబుఁ జూపునే॥ ౮౯.

టిప్పణము.

స్నేహము = మిత్రత్వము—సర్షపస్నేహము - ఆవాలనూనె. కాటవపాటవము = తిక్తస్వభావము—కారపుగుణము—(ఘాటు.) సహ్యగుణము = ఇంపగు గుణము.

క॥ ఆపాతమధురమునునం। తాపాదితవిరసగుణమయంబునుఁ దిక్త।
వ్యాపారమునగుఁ దాలఘ। లోపను మైద్దుష్టసఖ్యము ర్వీఁదనర్చున్॥ ౯౦.

టిప్పణము.

ఆపాతము = ఉపక్రమము = ప్రారంభము. ఆపాత స్యాదుపక్రమ ఇతికోశః. తిక్త = వగరు.

క॥ అవధూతమయ్యెఁ బాంథుక । తవిలి శిరస్స్థలిఁ గషాయితంబొనరింపన్ ।
దివ్యనటపాదరజమున । భువిఖిలభావంబు గలుషభూయిష్ఠముగన్॥ ౯౧.

టిప్పణము.

అవధూతము = ఎగరఁగొట్టఁబడినది. కషాయితము = కలుషితము = ధూళిచె నెఱ్ఱగా నొనర్పఁబడినది.

క॥ సత్యము విషతరుసుమసాం । గత్యము గతి దుర్జ్జనానుగతి సుజనులకున్ ।
నిత్యమును దద్విమోహము । సత్యధికమొనర్చు ననుభవానుగుణముగన్॥ ౯౨.

టిప్పణము.

విషతరు = అతివసయున చెట్టు. అనుగతి = అనుసరణ. స్నేహము = సహవాసము. తద్విమోహము = దానియందాసక్తి. అనుభవానుగుణముగన్ = (వాడుకచేసిన ట్లెల్లా)

క॥ బహుమత్సరప్రచారము । బహుసుమనస్తాపకృత్త్వభావమునుఁ గడున్ ।
మహిఁ గలిగి బలుని హృదయము । బహుళముగ నిదాఘదివసనిభంబయి వెలయున్॥ ౯౩.

టిప్పణము

మత్సరప్రచారము = చేపలసంచారము. “మత్సరోన్యశుభద్వేషే దంశభేదే చ నాత్వయం” అని క్రూరత్వప్రచారము. సుమనస్తాపము = పుష్పములకు తాపము. పండితులకు తాపము. నిదాఘము = ఎంతకాలము. నిభము = సమానము.

క॥ ధరణిం జక్రధరుండనఁ । బరఁగి విరూపాక్షుఁడనఁగఁ బ్రబలి ఖిలజనుం ।
డరయుఁ బరమాస్మితంబున । హరిహరుల హసింపుఁ గాన హర్నిశముఁ గడున్॥ ౯౪.

టిప్పణము.

చక్రధరుఁడు = రథాంగధారి = విష్ణువు. మాయాధరుఁడు – మోసగాఁడు. “చక్రం రథాంగే సేనాయాం ధర్మస్యాస్త్రాంతర ఇతి కోశః” విరూపాక్షుఁడు = త్రినేత్రుఁడు. శివుఁడు = దోషదృష్టిగలవాఁడు.

క॥ భిన్నంబయ్యునుస్నేహస । మున్నతి వెసఁజూపుసశరముంబలెఁగుజనుం।
డెన్నఁగబన్నమువడియునుఁ । బన్నుగసుస్నేహనటనఁబాయకతిరుగున్॥ ౯౫.

టిప్పణము.

భిన్నము = మథించబడినది. స్నేహము = నెయ్యి. సశరము = గధివిశేషము = మీఁగడపెరుగు.

క॥ పరశువుగతిభద్రశ్రీ । పరిఖండనచండపటిమఁబాటిలుఖలుఁడా,।
వరకుద్దాలముగతిని । ర్భరగోత్రోద్దళనకఠినభావమునెఱపున్॥ ౯౬.

టిప్పణము.

పరశువు = ఆయుధవిశేషము = గండ్రగొడ్డలి. భద్రశ్రీ = శ్రీచందనవృక్షము—శ్రేష్ఠులసంపద.

(2) "శుభమంగళయోర్భద్రంస్యాద్ద్వివ్య శ్రేష్ఠయోస్త్రిషు" నానా.

(1) "గంధసారోమలయజో భద్రశ్రీచందనోస్త్రియాం" అమరము.—

కుద్దాలము = గుద్దలి. గోత్రోద్దళనము = భూమిని ఛేదించుట. వంశభేదము=కులనాశనము.

ఆ- వె॥ సంతతమునదేశజప్రశంసియుమహో । చ్చైఃశ్రవుండునాఁగవిశ్రుతంబు।
గాంచిహరిహయంబుగరిమహసించునా । పాపజాతిగర్వమాపవశమె॥ ౯౭.

టిప్పణము.

నదేశజప్రశంసి = నదములకు—ఈశుడు. నదేశుఁడు = సముద్రుఁడు—అచట పుట్టిన దను ప్రశిద్ధిగలది = ఉచ్చైశ్శ్రవము. నదేశమనగా నిషేధదేశము = దుష్కులము—అదుఁ బుట్టినవాఁడు నదేశచుఁడు = కులహీనుఁడను ప్రశంసాయుక్తుఁడు=దుష్టుఁడు. ఉచ్చైశ్శ్రవుఁడు = విశేషించి వినువాఁడు—రంధ్రాన్వేషణమునకుగాను—దేవేంద్రుని గుఱ్ఱము.

సీ॥ (1) దోషానుబంధచాతుర్యసాధితవిశ్వకర్త్మావలోపనక్రమముకలన।
(2) స్వవశాలిలోలప్రచారప్రకారాధరీకృతాధికదానరీతికలన।

(3) పరిపరిమండలభ్రమణసంకలితాతతాత్మఘోషణసముద్యమముకలన।
(4) బహుళతమోనిబిడవిభావరీభావితకటపలాశాభ్రాంతిగరిమకలన।

గీ॥ (5) ప్రకటసురభియానవికలభావంబునఁ।
(6) దనరుబంధుతాపవర్ణనమునఁ।
(7) గుజనురంగకారకుంజరకాకగో।
మాయువృషభశవసమానుఁడెపుడు॥ కా.

టిప్పణము.

---

(1) దోషానుబంధము = రాత్రిసంబంధము—పాపసంబంధము.

విశ్వకర్మావలోపనము = సమస్తక్రియులలోపము—రాత్రియందే పనులు జరగవనుట. దుష్టుఁడగుటచే గర్మహీనుఁడుగా నుండుననుట.

(2) స్వవశాతిలోలప్రచారము = స్వకీయములగు నాడ యేనుఁగులయందలి యాశచే సంచరించుట—స్వాయత్తమైన చంచలమగునడువడి.

అధరీకృతదానరీతి = కాఱుచున్న మదోదకరీతి. తిరస్కరించఁబడిన త్యాగరీతి. లోభియనుట.

(3) మండలభ్రమణము = చుట్టుకొని తిరుగుట—పదేపదే వచ్చుచుండుట.

ఆత్మఘోషణము = తనపేరును తానేకూయుట కాకి తనపేరును కాకా అని కూయుట ప్రసిద్ధము—ఆత్మస్తుతి.

(4) బహుళతమోనిబిడవిభావరీభావితము = బహుళ గాఢాంధకారముచే నిబిడమగు రాత్రియందు పొందబడినది—బహుళ పాప భూయిష్ఠములగు పరనిందలచే నార్జింపబడినది తమః=చీఁకటి—పాపము. విభావరీ = రాత్రి—విభా = బుద్ధి—అవరీ = అపక్షేపణ = పరుల బుద్ధులను అపక్షేపించుట.

కటపలాశాభ్రాంతి = కటశవముయొక్క - పల = మాంసమందలి—ఆశా = అపేక్షచేత—భ్రాంతి = తిరగడము.—

“గజగండేశవరఖేశలేచకటఉచ్యత” అని. కటపల= లంచమందలి-ఆశాభ్రాంతి= ఆశావికారము.

(5) సురభి = గోవుయొక్క—యాన = ప్రాప్తిచేత—వికల = విశేషము మదించిన—లేక - వికలమైన—భావము

సురభి = పండితులయొక్క—యాన = ప్రాప్తిచేత—వికల = అవ్యక్తమైన—భావము.

(6) బంధు = బంధుజనులకు—తాప = వ్యసనమును—దర్శనము = చూపుట—కలుగఁజేయుట.

బంధుతా=బంధుజనసమూహమునకు—అపదర్శనము=అగుపడక తప్పించుకొనుట.

క॥ పంకమును బింకమును ని । శ్శంకమునన బీజకాండసంభవమునిరా।
తంకమునను ఖలదుర్వ్యసనాం । కురముదనచ్ఛనసదృశాభేద్యముగన్॥ ౯౯.

టిప్పణము.

అబీజకాండ సంభవము = విత్తులేకనే పుట్టినది—మొదలులేనిది = నిష్కారణమైనదనుట.

మ॥ ధరణిందోషలవంబు కాపురుషచిత్తంబొంది పెంపొందుస।
త్పురుషస్వాంతముఁ జేరదయ్యదిలనెందుందాఁ బ్రమాదంబునన్।
సరగంజేరివఁజాఱు పారదము నోజంగానభూమీశయే।
కరణిం జూచిన మేలగున్ సుజనసాంగత్యంబు తథ్యంబుగన్॥ ౧౦౦.

చ॥ సమతవినోదవిందులకు సాధువులా మృగపాళినాసదా।
శ్రమగులు గారెభూరమణ సాధుజనోచితమార్గమూనిని।
త్యమును ఖలప్రపంచపరిహాసవచోయతిబారిఁబాలకా।
గమవిహితప్రవర్తనలఁ గాంచి మెలంగుము లెమ్ములెమ్మికన్ ౧౦౧.

టిప్పణము.

వీనాంపక్షిణాం - మోదం - ప్రేరణం - వేత్తతి-వినోదవిందుః = వినోదవిందులనగా వేటకాండ్రు—వినోదం = శాస్త్రమును—విందుః—తెలిసినవారు = పండితులు.

సదాశ్రమగులు=సర్వదాశ్రమచేఁ బొందతగినవారు—సదా=సర్వదా—అశ్రమగులు=సులభగమ్యులు.

శా॥ ధీచాతుర్యవచోవిలాసవిలసద్దివ్యప్రభావాధిక।
ప్రామర్త్యప్రతిభాప్రతాపరణశుంభద్విక్రమోపాయస।

త్యాచారంబులుగల్గిరమ్యగుణసాంద్రారాజరాజేంద్రనీ।
వాచంద్రార్కము గాఁగ నేలుము సమస్తాశావకాశావనిన్॥ ౧౦౨.

క॥ దుష్టులునిర్భయులైరు । శ్రేష్టులుమీఱిన్ విశిష్టశిష్టజనులకుం।
గష్టదశఁగూర్చిరధికా । నిష్టోత్పాదనరసోత్తరేచ్ఛానుగతిన్॥ ౧౦౩.

చ॥ అనిసచివుండు దెల్పహృదయంబుననించుకధైర్యమూఁదియా।
ఘనుఁడిపుడేమి సేయుఁదు సఖా వివరింపుము రమ్మటంచు లే।
చినఁగని సంతసించి వనసీమకుఁబోయినఁదాపశాంతియా।
మనమున కంచు నల్పశతమాత్రము దోకొని పోయియుండటన్॥ ౧౦౪.

టిప్పణము.

నల్వము = నన్నూఱుమూరల ప్రమాణముగల త్రోవ. (నల్వః కిష్కుచతుశ్శతం)

వ॥ ఆరాజకుమారునకు, (1) నగస్త్యవచనసంహృతబ్రహ్మాండఖండగతశిఖాసహస్రుండును, (2) కందరాంతరలతాగృహప్రసుప్త విద్యాధరమిథున గీతాకర్ణన సుఖితచమరీ గణ మార్గణోత్సుక శబరకులాకుల కచ్ఛతటుండును, (3) కటకగతకరికరాకృష్ట భగ్న హరిచందనస్యందమాన రసామోద గంధవాహిగంధవాహశిశిరితశిలాతలుండును, (4) సుకుమారపతన భగ్నతాలఫల రసార్ద్రీకృతతలాస్వాదనోత్సుక శాఖామృగకదంబకుం డును, (5) ప్రలంబమాన నికటనిర్ఝరోపాంతరసాలసాలశాఖానివిష్టకీర మిథునలిహ్య మాన మధుర పరిపక్వఫలరస వాసనావాసితపరిసరుండును, (6) శిఖావలగ్నతారాగణ భ్రమాపాది సరభసకేసరినఖరనఖరధారావిదారిత మత్తమాతంగకుంభస్థల విగళిత స్థూలముక్తాఫలశబలిత శిఖరనికరుండును, (7) పిండాలక్తకరక్త పదపఙ్క్తి సూచిత సంచారసురవారవారవిలాసినీ సంకేత కేతకీమంటప మండితుండును, (8) హరివంశంబు కరణిఁ బుష్కరాక్ష ప్రాదుర్భావరమణీయుండును, (9) కర్ణునికరణి ననుభూతశతకోటి దానుండును, (10) సాధుజనునికరణి సానుగ్రహ ప్రచారప్రకటిత మహిమావిశేషుండును, (11) మీమాంసా న్యాయంబు కరణి పిహిత దిగంబర దర్శనుండును, (12) నలకూబర చిత్తవృత్తి కరణి నంతతాదృతరంభాసంరంభుండును, (13) నీచదేశనది కరణి న్యగ్రోధోపచితుండును, (14) మత్తమాతంగంబుకరణి ఘంటూరవావేదిత మార్గుండును, (15) సదీశ్వరసేవకరణి దూరోద్గత బహుఫలుండును, (16)

విరాటలక్ష్మీకరణి నానందిత కీచకశతాన్వితుండును, నగు వింధ్యనగేంద్రుంజూపి తత్పరిసరంబునం బ్రవహించు, (17) సమదకలహంస సారసరసితోద్భ్రాంతోత్కట వికట కుంజకచ్ఛ వ్యాఘూత కమలషండగళిత మకరందబిందుసందోహ సురభిత సలిలయు, (18) తీరప్రరూఢకేతకీ కానన పతిత ధూళీనికురుంబసంజాతసైకతసుఖోపవిష్టతరుణ సురమిథున నిధువన లీలాగ్లాన సురతరుకుసుమవిసర పరిమళ సాక్షికూలోపవననివహయు, (19) తటావస్థిత వికసితాంభోజషండమంటపాంతర సుఖిత జలదేవతా విగాహ్యమాన బహుళ ప్రోదసముదాయయు, (20) తీరప్రరూఢవేతసవనాభ్యంతర నిలీనదాత్యూహ మదోత్కటకేళి కుహూకుహూరావకౌతుకా కృష్టసురమిథున సంస్తూయమానోపభోగయు, (21) సుపకూలసంజాత నళిన పుంజకుంజ పుంజితకుక్కుటఘటాఘూత్కార భైరవయు, (22) అతప సేవాసముత్సుక జలమానుషీ మృదితసుకుమార తర పులినయు, (23) సుపవనపవనాందోళిత తరళతరంగయు, (24) నళినీనికుంజపుంజనివిష్టదుష్ట బకోటక కుటుంబినీ నిరీక్ష్యమానవృద్ధశఫరయు, (25) తరంగమాలా సంతరదుద్దండవాల దర్శనధావదతి చపల రాజిలరాజిరాజితయు (26) ఖంజరీట మిథున నిధువన దర్శనోప జాతనిధి గ్రహణకౌతుక కిరాతక ఖన్యమాన తీరయు, నైమటి యును, (27) దినారంభ లక్ష్మీకరణిఁ బ్రవర్ధమాన వేలయు, (28) భారత సమరభూమి వలె నృత్యత్కబంధయు, (29) ప్రావృట్కాలంబు గతి విజృంభ మాణశతపత్ర పిహిత విషధరయు (30) క్రుద్ధయువతీ విధంబున దర్శిత ముఖభంగయు, నగు రేవానదీ జలంబులం దాహంబుఁ దీర్చి, యొక్క శీతల తమాల తరుచ్ఛాయనుస్వసియింపఁ జేసి మధుర పరిపక్వ ఫలంబులు ముందటం బెట్టి ప్రస్తాప వశంబున మనస్తాపోప శాంతి సేయువాఁడై, యావింధ్య ధరాధరేంద్రుంగూర్చి మంత్రికుమారుం డిట్లనియె॥ ౧౦౫.

టిప్పణము.

(1) సంహృత = పోఁగొట్టఁబడిన.

(2) కందర = గుహ—శబర – బట్టల కుమారులుగా నాకులు గట్టుకొను నాటవికులు = పుళిందులు. కచ్ఛతటి = సానుప్రదేశము--కచ్ఛస్తు పార్శ్వగుహ్యాచ - అని కోశము.

(3) కటక = నితంబము—స్యందమాన = కారుచున్న. గంధ = లేశము—గంధోగంధక సంబంధామోదలేశస్మయేషుచ-అని నానార్థరత్నమాల—శిశిరత = చల్లగాఁ జేయబడిన.

(4(సుదూర = బహుదూరమునుంచి = ఎత్తునుంచి-ఆస్వాదన = రుచిచూచుట—కదంబక = గుంపు-

(5) ప్రలంబమాన=వ్రేలుచున్న—నివిష్ట=కూర్చున్న—లిహ్యమాన = నాకఁబడుచున్న—వాసిత = సురభిత.

(6) శిఖా = కొన—అవలగ్న = తగులుకొన్న—ఖర = తీక్ష్ణములగు—నఖర = గోళ్లు, శబలిత = నానావర్ణములుగలదిగాఁ జేయఁబడిన—చిత్రకిమ్మీరకల్మాషశబలైతాశ్చకర్బురే—అని అమరము.

(7) పిండాలక్తక = యావకపంకము—యావోలక్తశ్చిరారూఘస్సపిండాలక్తక స్మృతః—అని కోశము.

(8) హరివంశ = హరివంశమను గ్రంథము—పుష్కరాక్ష = వాసుదేవునియొక్క—ప్రాదుర్భావ = అవతారముచేత—రమణీయము = మనోజ్ఞము—పక్షమున—పుష్కరాక్ష=పద్మబీజములయొక్క—ప్రాదుర్భావ = ఉదయము—

(9) అనుభూత = అనుభవించఁబడిన—శతకోటి—వజ్రాయుధముయొక్క = దానుఁడు= దెబ్బగలవాఁడు—శతకోటి = అనేకకోటి ద్రవ్యముయొక్క—దానము = త్యాగము.

(10) సానుగ్రహ - దయాయుక్తమైన—ప్రచార = నడవడి—సాను = సానుప్రదేశములయందు గ్రహ = సూర్యాదిగ్రహములయొక్క—ప్రచార = సంచారము.

(11) పిహిత = న్యక్కృతమగు = తిరస్కృతమైన—దిగంబరదర్శనుఁడు=జైనసిద్ధాంతముగలవాఁడు—దర్శనమనగా శాస్త్రము—వేదాంత—సాంఖ్యవైశేషిక—న్యాయ—పూర్వమీమాంస—ఉత్తరమీమాంస—యీయాఱును దర్శనములనఁబడును.
పిహిత = ఆచ్ఛాదితములగు—దిగంబర దర్శనుఁడు=దిక్కులయొక్కను—ఆకాశముయొక్కను దర్శనముగలవాఁడు—

(12) ఆదృత = ఆదరింపబడిన—రంభా = అరటిచెట్లు—రంభా = రంభయను నప్సరస,

(13) న్యగ్రోధ - కూలిన తీరముగల—న్యక్—లేని—రోధ - కూలము.
న్యగ్రోధ = మఱ్ఱిచెట్టు—ఉపచితి = ఆధిక్యము.

(14) ఘంటారవ = ఘంటానాదము—ఆవేదిత - తెలుపఁబడిన.
ఘంటారవ = గిలకచెట్టు.

(15) దూరోన్నత = ఉచ్ఛ్రితమైన—బహుఫలి = ఒకానొకవృక్షవిశేషము—బహుఫల = అనేకఫలములు.

(16) కీచక = బొల్లివెదురు—కీచకోపకీచకులను నూర్గురు.

(17) సారస = బెగ్గురుపక్షి—రసిత = కూజితము ఉత్కట - మత్స్యవిశేషము—కుంబకచ్ఛ = వాల పార్శ్వము.

(18) ప్రరూఢ = ప్రసిద్ధమగు—నిధువన = సురతము ఆమ్లాన = వాడిన—పరిమళసాక్షి = వాసనకు సాక్షిభూతమగు--కూల = గట్టు.

(19) అవట = గర్తము—షండ = సమూహము—విగాహ్యమాన = స్నానముచేయుచున్న హ్రాద = మడుగు—

(20) వేతస = ప్రబ్బలిచెట్టు—దాత్యూహ = భరతపక్షి—ఉత్కట = అధికమైన—ఆకృష్ట = ఆకర్షింపఁబడిన—ఉపభోగ—మాహాత్మ్యము.

(21) ఘటా = సమూహము—భైరవ = భయంకర.

(22) ఆతపసేవ = యెండకాచుకొనుట—జలమానుషీ = నీటిపాపలు—మృదిత = మెత్తఁగాఁ జేయఁబడిన—సుకుమార = కోమలమైన = ఇసుకదిబ్బ—

(23) ఆందోళిత = వూఁచబడిన—తరళ = చలించు

(24) బకోటక = వాలుకొంగ—కుటుంబినీ—భార్య—శఫర = మత్స్యము.

(25) సంతరత్ = అంతటాఁకదలుచున్న—ధావత్ = పరుగెత్తుచున్న—రాజిల = మత్స్య విశేషము.

(26) ఖంజరీట = కాయుకపిట్ట--నిధువన=సురతము--విధిగ్రహణ = శకునపరీక్ష—కాటుకపిట్టలుకలసినచోట ద్రవ్యముదొరుకునని ప్రసిద్ధము—కిరాత = శబరులు—ఖన్యమాన—త్రోవ్వఁబడుచున్న.

(27) వేల = కాలము—తీరము.

(28) కంబంధ = మొండెము—ఉదకము.

(29) శతపత్ర = నెమలి—కమలము--విషధర = మేఘము—పాము.

శతపత్రౌ రాజకరౌ దార్వాఘాటౌ బిఖావళే = అని నానార్థరత్నమాల.

(30) ముఖభంగ = ముఖతరంగము—ముఖ వికారము. రేవానది = నర్మదానది. తమాల= కానుగుచెట్టు.

సీ॥ (1) సలలితశారదామలహాసరుచిజనితామోదమునఁజతురాస్యుఁడితఁడు।

(2) మానితపద్మాభిమండితవనమాలి కావిఖ్యాయతివాసుదేవుఁడితఁడు।

(3) ప్రకటిశివావినాయక సమాహితగుహాస్తోకవిభూతిపినాకియితఁడు।

(4) మంజులచ్ఛాయాసమంచితసత్పత్రస్యందనాప్తిమార్తాండుఁడితఁడు।

గీ॥ (5) స్ఫూర్జదతులమల్లికార్జునవైఖరి । శ్రీగిరిప్రభావిశేషియితఁడు।

(6) కలితబహులతాతిగహనత్వమునసదా । నల్పకృష్ణపక్షకల్పుఁడితఁడు। ౧౦౭.

టిప్పణము.

---

(1) శారదా = సరస్వతి—బూరుగుమాను-చందనలత—

2. “కాలానుసారీబస్తాంద్రీ చందనోత్పల శారిబా ప్రతానికాశారదాచ కాష్ఠకోష్ఠాచ శారిబా” అనియును అభిధాన రత్నమాల.

1. శాల్మలీ కుక్కుటీమోచాకర్కశా రక్తపుష్పకాశారదా పుష్పగమ్యత్వక్సార ణీకంటకీచసా = అనియు—

అమల = స్వచ్ఛమైన—అశ్వత్థవృక్షము.

“పవిత్రః పిప్పలోబోధివృక్షోశ్వత్థోగజాశనః దీర్ఘాయు శ్చామలశ్చైత్ర పాదోచంచలపత్రకః” అని-అభిదానరత్నమాల.

హాస = నవ్వు—గన్నేరుచెట్టు—

కరవీరోహాసవీరాదీర్ఘపత్రోవిషప్రియమః అభిగానరత్నమాల.

రుచి = కాంతి, దవనము—

“రుచిర్దమన కోదంతవినీతః పాండురోగకః” అభిధానరత్నమాల—

ఆమోద = సంతోషము—వాసన.

“సౌగంధ్యహర్షావామోదౌ” అని నానార్థరత్నమాల—

చతురాస్యుఁడు — బ్రహ్మ—

(2) పద్మాభిమండితము = పద్మా = లక్ష్మీదేవిచేత—మండితము = అలంకరింపఁబడినది పద్మ = కములముల చేత—అభిమండితము అలంకరిపఁబడినది—

వనమాలికా — పుష్పమాల—వనపఙ్క్తి.

(3) శివా = నక్క—పార్వతి.

“శివాభవేదామలకీభవానీహరీతకీసక్తుఫలా సృగాలః॥ నానార్థరత్నమాల.

వినాయక = పక్షిశ్రేష్ఠము—విఘ్నేశ్వరుఁడు.

వి “అనగాపక్షీ = విశ్వత్సుషిప్యామ్నివాతే పరమాత్మని పక్షిణః” నానార్థ రత్నమాల.

గుహా = పర్వతకందరము—కుమారస్వామి.

“సింహపుచ్ఛీకందరయోర్గుహా స్త్రీషణ్ముఖేతునా” నానార్థరత్నమాల.

పినాకి = ఈశ్వరుఁడు—

(4) ఛాయా = ఛాయాదేవి (సూర్యునిభార్య)—నీడ సప్తపత్ర = ఏడుగుఱ్ఱములు—ఏడాకులరటి—లేక—ఏడాకుల పొన్న—

"పత్రపర్ణేవాహనేచ" నానార్థ. "సప్తపర్ణో విశాలత్వక్శారదోవిషమచ్ఛదః" నానా—

"సప్తచ్ఛ యుగ్మపర్ణస్స్యాత్ గోగుచ్ఛ పుష్పకః। గుచ్ఛపత్రో బృహత్పత్రో సువర్ణచ్ఛ దనశ్చసః" అభిధానరత్నమాల—

స్యందన = రథము—నెమ్మిచెట్టు—

"స్యందనంస్రవణేతోయేనాతునేమిద్రుమేరథే" నానార్థరత్నమాల—

(5) మల్లికార్జున = మల్లికార్జున స్వామి. అనగా నీశ్వరుఁడు.

మల్లికా = మల్లెతీగె—అర్జున = మద్దిచెట్టు.

శ్రీగిరి = శ్రీశైలము—

(6) బహుల తాతిగహనత్వము - బహులో పక్షత్వముచే గహనమైనది—అనేక లతల చేతగహనత్వము—

క॥ ఘనశరభకుముదకేసరి । పనసగవయసేవ్యమానపాదచ్ఛాయా।

జనితాతిశయునినీతని । జనవరసుగ్రీవుఁడనుటజనదేజగతిన్॥ ౧౦౭.

టిప్పణము.

శరభ = ఎనిమిది కాళ్లమృగము—శరభుఁడను వానరుఁడు—కుముద = సర్పవిశేషము—కుముదుఁడను వానరుఁడు—

"కుముదం కైరవేనాతు దిగ్గజే భుజగేకపౌ" నానా—కేసరి = సింహము—కేసరియను వానరుఁడు—పనస = పనసమ్రాను—పనసుఁడనుకపి—గవయ = మనుబోతు—గవయుఁడనుకపి—

క॥ నరవాహనదత్తునిసెం । దరయంధరదొరయునలప్రియంగుశ్యామా।

నిరతాభియోగమునసీ । ధరణిధవుండితనిఁబొగడఁదరమేతలఁపన్॥ ౧౦౮.

టిప్పణము.

నరవాహనదత్తుఁడను రాజునకు—ప్రియంగుశ్యామయనునది—పట్టపురాణి.

ప్రియంగు = ప్రేంకణపుచెట్టు.

శ్యామా = నీలిచెట్టు—సుగంధపాలచెట్టు—నల్లతెగడతీగ.

“శ్యామాషోడశవర్షాస్త్రీ త్రివృత్తాశారిబానిశా—నీలీప్రియంగువర్ణేషు పుంస్యయంతద్వతిత్రిషు” అని నానార్థరత్నమాల—

బహుధాతువికారస్థితి । సహితుఁడును బ్రవృద్ధగుసల్మంగతుఁడును నై।
మహిపయితడహారంబును । బహురోగియనంగధరణిఁ బరగుఁ దెలియఁ॥ ౧౦౯.

టిప్పణము.

ధాతు = వాత—పిత్త—శ్లేష్మ—నాడులు—గైరికాదిధాతువులు—
గుల్మ = జ్వరమువలనఁ గడుపునఁబుట్టుగడ్డ—పొద.

గీ॥ మొనసివరశిఖండిముక్తార్ధచంద్రాచి । తాంగునితని భీష్ముఁడనుటజనదె।
ధాత్రి నెపుడుఁగలితధాత్రీభృతిస్థితి । నెలకొనితని బాలుఁడనుటదగదే॥ ౧౧౦.

టిప్పణము.

శిఖండి = ద్రుపదపుత్రుఁడు—మయూరము.

అర్ధచంద్ర = అర్ధచంద్రాకారమగుబాణము—నెమలియీకలు—

“అర్ధచంద్రస్తదాకారే బాణే బర్హేశిఖండినః” అని కోశము—

ఆచిత = వ్యాప్తమైన—

ధాత్రి = దాది—నెల్లిచెట్టు.

“ఉపమాతాచ ధాత్రీస్యాద్భూమిరామలకీనపా” అని నానార్థరత్నమాల.

తా॥ దాదిచేనెత్తఁబడుస్థితి బాలునియందును—నెల్లిచెట్లను భరించియుండుస్థితి వింధ్యునియందును గలదనుట.

ఆ, వె॥ దీపితారుణప్రభాపాటలితపత్ర । వనవిరాజయగుచుఁదనరు నితఁడు।
భాసమానదివ్యవాసరారంభవి । కాసినాగమిగులవాసిఁగాంచు॥ ౧౧౧.

టిప్పణము.

అరుణ = సూర్యసారథియగు ననూరుఁడు—ఎఱ్ఱని—
పాటలిత = ఎఱ్ఱబాఱిన.
పత్త్ర = ఆకులు—

క॥ ఆలోలవికచవనమా । లాలంకృతిఁబంకజాక్షుఁడననొప్పియునీ।
శైలాధిపుఁడలశంబర । జాలాశ్రయుఁడగుమ వృత్రసామ్యతనలరుఁ॥ ౧౧౨.

టిప్పణము.

వనమాల = విష్ణువుధరించుమాలిక—వనషండ్క్తి—శంబర = రాక్షసుఁడు—ఎఱ్ఱని జింక. వృత్ర = వృత్రాసురుఁడు—అంధకారము.

ఆ, వె॥ మల్లనాగఘటితమహితకాంతారసా । మోదగరిమఁగుఁ పరముఖ్యుఁడలరు।
వితతకామసూత్రవిన్యాసభాసినా । మహిషస్ఛత్రమితనిమహిమవాఁగడ॥ ౧౧౩.

టిప్పణము.

మల్లనాగ = కామసూత్రవిన్యాసమను గ్రంథకర్తయగుఋషి—మదపుటేనుఁగు.
ఘటిత = కల్పింపఁబడిన—
కాంతారసామోదగరిమ = వనసంబంధియగు వాసనా విశేషముతోఁగూడియుండుట—స్త్రీలసంతోషాది రసములవలనఁ గలిగిన సంతోషాధిక్యము—
కామసూత్ర విన్యాసము = ఈ పేరుగల గ్రంథము—కామశాస్త్రవివరణము—

క॥ గిరిసానుదరీముఖగత । జరదజగరభోగమలరుజననాథమరు।
ద్వరకులిశక్షతరంధ్రాం । తరనిర్గతజాఠరాంత్రనాళవిధమునఁ॥ ౧౧౪.

టిప్పణము.

దరీ = గుహ—జరత్ = ముదిసిన—అజగర = గొప్పపాము—భోగ = శరీరము—మరుద్వర = దేవేంద్రుఁడు—కులిశ = వజ్రాయుధము—క్షత = గాయము—జాఠర = జఠర సంబంధమైన-అనగా-పొట్టలోని—అంత్రనాళ = పేగు—

॥ క్షితిధరుఁడునిజగుహాసం । గతబహుదంతాంతరాళగతవివిధకపి।
ప్రతతినలకుంభకర్ణా । ద్భుతసాహసగరిమఁదెలుపఁబూనెడుఁగంటే॥ ౧౧౫.

టిప్పణము.

దంత = పల్లు—గొప్పబండ—పర్వతమధ్యప్రదేశము—దంతో ద్రికటకేకుం జేరదలో ప్యన్నతోపలే—నా నా—

రామాయణయుద్ధమునఁ గుంభకర్ణుఁడు-గవులను మ్రింగినది ప్రసిద్ధము—

గీ॥ మీనమకరకటకమిధునసంగతినాగ । శకునిభద్రబాలవకులయుక్తి।
నీధరాధరేంద్రుఁడెంతయునారాశి । కరణమండలములకరణినలరు॥ ౧౧౬.

టిప్పణము.

---

1 మీనమకరకటకమిథునములను రాసులు—మీనమకర కు ళీరములయొక్క మిధునములు.

2 నాగశకుని భద్రబాలవములను కరణములు—నాగ = సర్పము—శకుని - పక్షి—భద్రబాల = ఖంజరీటము—(ఇచటపబలకిభేదము)—వకుళ = వకుళవృక్షము—కుల - సమూహము.

శా॥ కాంతారోషరసానుభూతియువియోగప్రోచ్చలన్మన్మథా।
క్రాంతస్వాంతసముజ్జ్వలాకృతియురంగత్పాండుగండప్రభా।
త్యంతస్ఫూర్తియుఁగల్గికామిగతివింధ్యాహార్యమూర్తస్యఁడ।
క్రాంతంబుంగననొప్పెభూరమణయుష్మత్ప్రక్రియంజూచితే। ౧౧౭

టిప్పణము.

కాంతారోషరసానుభూతి = స్త్రీలరోషరసానుభవము—కాంతార—వనముల యొక్కను—ఊషర - చౌటిభూములయొక్కను—సాను = చఱులయొక్కను—భూతి = కలిమి.

వియోగ = విరహము—వి=పక్షులయొక్క—యోగము—కలసికొనుట =కూటమి.

మన్మథ = మోహము—వెలగచెట్టు

కపిత్థేపిచమన్మథః॥ నానార్థరత్నమాలా

స్వాంత = మనస్సు—స్వ = తనయొక్క—అంత = శిఖరము—కొన—పాండుగండ ప్రభ = తెల్లచెక్కిళ్లకాంతి—తెల్లనిగొప్ప బండలకాంతి.

సీ॥ (1) అకులీనుఁడయ్యు నత్యకలంక సద్వంశభూషితోన్నతి ధాత్రిఁ బొదలు నెపుడు।
(2) దర్శితాభయుఁడయ్యుఁ దతసన్నిహితమృత్యుఫలదాయి విఖ్యాతిఁ బరగు నెపుడు।
(3) పిహితాంబరుఁడయ్యు బహువిధాధిక సముజ్జ్వలదంశుకవ్యాప్తి నలరు నెపుడు।
(4) సుప్రస్థుఁడయ్యు లోకప్రకటీకృతాపరిమాణమూర్తినాఁ బరగు నెపుడు।
గీ॥ (5) నీమహామహుఁ డారయ భీముఁడయ్యు। గీచకాభిహితోద్వృత్తిఁ గెరలు నెపుడు।
(6) నరవరోత్తమ మతిరయ సనాదుఁడయ్యు। వినుము నిశ్శబ్దవైఖరి వెలయు నెపుడు।

టిప్పణము.

---

(1) అకులీనుఁడు = కులీనుఁడనగా సద్వంశమునందు బుట్టినవాఁడు—కులీనుఁడు కాని వాఁడు-అకులీనుఁడు = నీచవంశజుఁడు—కు = భూమియందు లీనము గానివాఁడు = ఉన్నతుఁడు—

సద్వంశభూషితుఁడు శ్రేష్ఠవంశతిలకుడు—మంచి వెదుళ్లుగలవాఁడు—

(2) దర్శితాభయుఁడు = చూపఁబడిన అభయముగలవాఁడు – అభయమిచ్చినవాఁడు—విశేషభయమును అగుపరచువాఁడు—

మృత్యుఫలదాయి = మరణము నిచ్చువాడు—ముష్టిపండ్లుగలవాఁడు—

(3) పిహితాంబరుఁడు = తిరస్కరించబడిన వస్త్రముగలవాఁడు = దిగంబరుఁడు—వ్యాపింపఁబడిన—అంబరముగలవాడు = ఆకాశమువరకు వ్యాపించినవాఁడు.

అంశుకవ్యాప్తి = వస్త్రవ్యాప్తి—కిరణవ్యాప్తి.

(4) సుప్రస్థుఁడు = కుంచమును కొలతచేఁగూడినవాఁడు = కుంచముపరిమాణముగలవాఁడు—గొప్పశిలలు లేక సానువులు గలవాఁడు. ప్రస్థోస్త్రీ నిసానుమానలోరితి కోశః

(5) భీముఁడు = కుంతీపుత్రుఁడగు వృకోదరుఁడు—భయంకరుఁడు—కీచకుఁడు = సింహబలుఁడు—వెదుళ్లుగలవాఁడు.

(6) సనాదుఁడు = శబ్దయుక్తుఁడు = మృగాదుల ధ్వనులతోఁగూడినవాఁడు—నిశ్శబ్దవైఖరి = శబ్దరాహిత్యరీతి—నిర్గత = బైలువెడలిన = ఉత్థితమగు—శబ్దవైఖరిగలవాఁడు = విశేషశబ్దము గలవాఁడు.

చ॥ అలరునితండఖర్వశిఖరాగ్రగవారిజమిత్రశత్రుమం।
డలములుతాలసాలవనంబులువారణబృంహితధ్వనుల్।
వెలయునగస్త్యమౌనిపథవీక్షణముంగరసంజ్ఞయుండగన్।
నిలువకరండటంచుమునితనింబతిమాలుచుఁబిల్చుకైవడిన్॥ ౧౧౯.

శా॥ స్ఫారోదంచదవాంచదంచితవపుఃప్రాగర్ధపశ్చార్ధభా।
గ్భూరిప్రోత్థితపృష్ఠనిష్ఠితమనాగ్భుగ్నాగ్రలాంగూలభృ।
త్ప్రారజ్యద్విచలత్సటావికటదంష్ట్రాకోటివక్త్రస్ఫురి।
ద్ఘోరాకారముబొల్చెసింహముమహాక్రూరక్రియారంహమై॥ ౧౨౦.

టిప్పణము.

ఉదంచత్ = ఎత్తఁబడిన—అవాంచత్ = వంచఁబడిన—అంచిత=ఒప్పుచున్న—పూర్వార్ధ = ముందరియర్ధశరీరము—పశ్చార్ధ = వెనుకటియర్ధశరీరము - ముందరభాగము నెత్తుకొని వెనుకభాగమును వంచికూర్చున్న యనిభావము—మనాక్ = కొంచముగా—భుగ్న = వంచఁబడిన—అగ్ర = కొనగల = లాంగూల = తోఁక — సటా = సింహముగొంతుమీఁది వెంట్రుకలు — ప్రారజ్యత్ = ప్రకాశించు.

శా॥ ఉత్కృష్టోరుసటాచ్ఛటావికటదంష్ట్రోగ్రాస్యరంధ్రంబువం।
చత్క్రాంతోత్కటపృష్ఠనిష్ఠితబలిష్ఠస్ఫీతవాలంబుమా।
ద్యత్కుంభీంద్రశిరఃస్థలప్రవిచలత్సంకోచితాంగంబుకు।
ప్యత్కంఠీరవమూర్తిచిత్రములిఖింపంవచ్చునేయేరికిన్॥ ౧౨౧.

చ॥ లలితబకీగణంబుగిరులంజరులందరులంపిలోలస।
ల్లలితలతాళిఁగ్రాలుఁబొదలంగవలంమెదలంగలేకమా।
లలనిదురించుమించుమహరులంగరులంగిరులంగలంచికో।
లలనరిపూసియేసెమెడలందొడలంపడలంరయంబునన్॥ ౧౨౨.

టిప్పణము.

గిరులు = పర్వతములు—కిరులు = పందులు.

ఉ॥ రోదసినిండెనిండుఁ దొగరుల్ జిగురుల్ నవమౌక్తికైకరే।
ఖాపళినాభిరూప్యగుళికల్ కళికల్ విలసత్ప్రమంచితా।
మోపసురాగసూనసమముల్ సుమముల్ విచరద్విహంగస।
మ్మోపకృదాత్మపుష్యఫలముల్ ఫలముల్ వెదచల్లువాసనల్॥ ౧౨౩.

టిప్పణము.

రోదసి = భూమ్యాకాశ మధ్యప్రదేశము—తొగరు = రక్తవర్ణము—గుళిక = మాత్ర- ఉండ.

చ॥ మునుకొని తేనెలానుచుమున్ మదమున్ గనిపాడు తేఁటులా।
కొనిఫలముల్ మెసంగుఁ గులుకున్ బలుకుం బసగల్గుఁ బుల్గులా।
మునఁ జెలఁగాడియాడి చలమున్ బలమున్ దగఁ బోరుఁ గోతులిం।
పునఁగవగూడి మాడిసతమున్ రతమున్ సలుపున్ సుఖస్థితిన్॥ ౧౨౪.

టిప్పణము.

ఆము = మదము—క్రొవ్వు—చెలఁగాడు = సంచరించు—కవ = జంట—సతము = ఎడతెగక.

చ॥ అపనున మేతనీరు కలయున్ వెలయున్ దినిత్రాగితూగిబల్।
కుదురగు మేనమాలుమసగున్ బొసగున్ గడుఁ గండక్రొవ్వు పెన్।
గొదలును గల్గియెందునడరున్ బెదరున్ మది గానకెప్పుడున్।
మదమున నుండు వన్యమృగముల్ జగముల్ వెఱగందనివ్వనిన్॥ ౧౨౫.

ఉ॥ ఓమహిపాగ్రగణ్య వినుము స్తరగోగ్రహణంబు భాతిను।
ద్దామబృహన్నళాభ్యుదయదర్పితముత్సుకసానగోష్ఠికా।
భూమివిభాతిఁ బల్లవవిభూషితమున్ విటపీతసన్మధు।
వ్యామిళితంబు వింధ్యవనవాటము పాటితచిత్రవైఖరిన్॥ ౧౨౬.

టిప్పణము.

ఉద్దామ = అధికమగు—బృహన్నళ = షండరూపియగు నర్జునుఁడు—ఉన్నతమగు పడి—అభ్యుదయము = జయము—ప్రాబల్యము. పానగోష్ఠిక = పరిజనముచేరి మద్యపానము చేయు స్థలము—పల్లవ = చిగురు—గోవుల మేపువాఁడు—

"పల్లకా సూర్యగోపాలా" నానా—విటపేత = విటపి = వృక్షములచేత—ఇత = పొందఁబడిన = తరువులంబుట్టిన—విట = విటపురుషులచే—పీత = త్రాగఁబడిన—మధు = తేనె—మద్యము.

క॥ ఆహావిచిత్రమీవిం । ధ్యాహార్యప్రాంతగతమహావనవాటం।
బాహింపసముదితార్క్యస । మూహంబయిప్రళయకాలమున్స్ఫురడించెన్॥ ౧౨౭.

ఆ, వె॥ ఆతతాపరాజితానేకరూపాభి । కలితమగు మవనము గాననయ్యె।
మనుజనాథవరరమానాథలీలావి । శేషమహిమగాంచిచిత్రమరయ॥ ౧౨౮.

టిప్పణము.

అపరాజిత = జయింపఁబడని—సోమిందచెట్టు—రూప = ఆకారము—లేడి.

క॥ భూరిప్రరూఢబహుశో । దారార్జునమగు మవనముతద్దయువెలసెన్।
భూరమణవిదితమగునా । భారతరణభూమికరణిబహువిచిత్రగతిన్॥ ౧౨౯.

టిప్పణము.

ప్రరూఢ = చిగిరించిన—ప్రసిద్ధుఁడగు. ఉదార = ఎత్తయిన—కార్యనిర్వాహకుఁడైన—అర్జున = మద్దిచెట్టు—గాండీవి.

క॥ నిరతముసజ్జనసంపదఁ । బురడించునశోకసరళపున్నాగసము।
త్కరపరిశోభితమీసురు । చిరవనరాజమున్నృపాలశేఖరకంటే॥ ౧౩౦.

టిప్పణము.

అశోక = వ్యసనరహితుఁడైన—అశోకవృక్షము—సరళ = గంభీరులైన—దేవదారు వృక్షము. పున్నాగ = పురుషశ్రేష్ఠులు—పొన్నచెట్టు.

క॥ క్షితిధవవైదేహీసం । గతి రాఘవచిత్తవృత్తికరణి ; పలాశ ।
ప్రతతిపరిసేవ్యమాన । స్థితిలంకవిభాతి ; వనము చెన్నువహించెన్ ॥ ౧౩౧.

టిప్పణము.

వైదేహి = సీతాదేవి—పిప్పలిచెట్టు. పలాశ = రాక్షసుఁడు—మోదుగుచెట్టు.

క॥ సింధూరతిలకముఖబహు । సుందరము, ప్రవాళపుష్పశోభితమున్నై ।
యిందళివనముసుమంగళి । చందమునరహించిమించెజనవరగంటే॥ ౧౩౨.

టిప్పణము.

సింధూర = చెందిరము—సింధువారవృక్షము—తిలక = బొట్టు—తిలకవృక్షము. ముఖ = ఆననము—మొదలగునవి. ప్రవాళ - వెంట్రుకలు—చిగురు.

ఆ, వె॥ సమదధార్తరాష్ట్రసహితంబుమతిభీష్మ । శల్యయుతము ద్రోణసంగతంబు ।
నగుచుకురుబలాభమగువనమర్జున । బాణసంవృతముగఁబరగెనధిప॥ ౧౩౩.

టిప్పణము.

ధార్తరాష్ట్ర = ధృతరాష్ట్రతనూజులు—హంసలు. భీష్మ = భయంకరములగు—భీష్ముఁడు.—శల్య=మద్రరాజు—ఏదుపంది. ద్రోణ=ద్రోణాచార్యుఁడు—మాలకాకి. అర్జున= అర్జునుఁడు—మద్దిచెట్టు. బాణ = బాణము—నల్లగోరింటచెట్టు.

క॥ క్షితిధరకనుఁగొనుమీప । ర్వతరాజవిరాజమానవనరాజిసమం।
చితమగుననంతమూల । స్థితిఁబన్నఁగరాజ్యలక్ష్మిచెన్నువహించెన్॥ ౧౩౪.

టిప్పణము.

అనంతమూలస్థితి = శేషుఁడాధారము గాఁగల స్థితి—అనేకములగు (బక్షణార్హములైన) గడ్డలకాధారమగు స్థితి.

క॥ ఐరావతామ్రతేంద్రా । ణీరమ్యము, జీవమాననీయము, శక్రో।
దారవిలాసము, నగుదుమ । హారణ్యముస్వర్గవైభవాస్పదమయ్యెన్॥ ౧౩౫.

టిప్పణము.

ఐరావత - తెల్లయేనుఁగు—నిమ్మచెట్టు. అమ్రాత- సుగ—ఉసిరికెచెట్టు, కరకచెట్టు. ఇంద్రాణీ = శచీదేవి—వావిలిచెట్టు. జీవ = బృహస్పతి—పాలతీగె శక్ర = ఇంద్రుఁడు—కొడిశెచెట్టు.

సీ॥ ఏలాలతాలోలడోలాసుఖితకేకిజాలాలలితనాదసంకులంబు।
నానాలతాగ్రప్రసూనాసవానూనపానాళిఝుంక్రియాబంధురంబు।
సారాభినవఫలాహారామదితకీరవారారవబృందారవైభవంబు।
జాతామ్రపల్లవవ్రాతానుభవపికజాతాతిమృదునాదసంభ్రమంబు।
గీ॥ బహుళశోకాసారచంగదభంగభంగ । రాజిరాజితరాజీవరంగరంగ।
దఖిలజలఖగబహువాక్ప్రసంగసంగ । రంజితంబగునివ్వనరాజమధిప॥ ౧౩౬.

సీ॥ లాలితమదనశలాకాంచితంబయికామినానిరతంబుఁ గాలఁగాంచి।
బహువిధఘనసత్రభాసితింబగుచుయాత్రోద్యతనృపతినానొప్పఁగాంచి।
భూరిశాఖావళీభూషితంబయిసదావేదాధికఖ్యాతి వెలయఁగాంచి।
నవనవానేకపల్లవసముజ్జ్వలమయిగణికావిలాసాభిగణనఁగాంచి।
గీ॥ చాలనలరారెనికటరసాలసాల । మధిపకనుఁగొనుమదెయుంచునధికవాక్ప్ర।
మత్క్రియలమనమలరంగమతియుమఱియుఁ । బరిపరివిధంబులనతండుబలుకునపుడు॥

సీ॥ ఆలోకనార్హపదార్థోత్తమం బెద్ది భార్యాముఖాబ్జబింబంబు గాదె।
శ్రవణార్హమంజులశబ్దరాజం బెద్ది దారవచోనునాదంబు గాదె।
ఘ్రాణార్హమహనీయగంధతల్లజ మెద్ది పత్నీతనూసౌరభంబు గాదె।
రసనార్హవరరుచిరసోత్తమం బెద్ది జాయాధరసుధారసంబు గాదె।
సతతసర్వాంగతోషణసౌఖ్య మెద్ది । గృహిణిపరిరంభసంరంభకేళి గాదె।
యద్వితీయైహికైశ్వర్య మనఁగ నెద్ది । సద్వితీయానులాభప్రసక్తి గాదె॥ ౧౪౭.

శా॥ మాయాజాలవిశారదుల్ బహుమనోన్మత్తుల్ స్వకార్యావనో।
పాయత్రాణపరాయణుల్ నిజమనోభావప్రగోపాయనే।
చ్ఛాయత్తుల్ కపటుల్ కఠోరచపలు లన్యాయక్రుధాపాదితా।
పాయుల్ పూరుషు లెంచువారి నలరింపన్ శక్య మే యేరికిన్॥ ౧౪౮.

టిప్పణము.

అవన = రక్షణ; గోపాయన=దాఁచుట; క్రుధ=క్రోధము; అవ్యాజ-నిష్కారణమైన.

చ॥ సురుచిరయౌవనాగమము శోభిలునప్పుడు సుందరి స్స్పృహా।
దరపరిరంభగుంభనవిధానములందనివోవ నేలిని।
ర్భరజర పైకొనం జివికి పాయదలంతు రనేకభంగులం।
బురుషులు నూతనప్రియులుఁ బోయను వాక్కు యథార్థమై తగన్॥ ౧౪౯.

ఉ॥ నమ్మినప్రాణభర్తసదనమ్ముటు చేరక నాతి కోరికల్।
వమ్ముగఁ జేసి దానినిలవమ్ముగఁ జూచినఁ దాపమార బ్రా।
ణమ్ములవట్టివాని చరణమ్ములకర్పణ సేయకుండినన్।
సమ్మతమౌనె దానికిల సమ్ముదమౌనె వానికిన్ మదిన్॥ ౧౫౦.

చ॥ కుడువఁగ భక్ష్యభోజ్యములు గోరిన మేల్కనకాంబరంబులున్।
తొడుగ విభూషణావళులు వోఁగ సుభోష్ణనవాంబుపూరముల్।
ముడువఁగఁ బుష్పమాలికలు మూర్కొన దివ్యసుగంధగంధముల్।
బడిబడి గల్గి వ్యర్థము లె భామకు భర్తృవియోగధామకున్॥ ౧౫౧

సీ॥ ఆశ్రమాంతరముననడఁగుగృహస్థధర్మావలంబనకుసంజీవకరణి।
దాంపత్యజాత్యంతసంసారసౌఖ్యసన్నాహంబుఁగూర్చుసంధానకరణి।
గురుభర్తృగృహశుభాకరయశోరుచిరధావళ్యంబుఁజేర్చుసవర్ణకరణి।
ఆత్త్రైనందినాముత్త్రతాపత్రయశాంతినొసంగువిశల్యకరణి।
గీ॥ ఆధిసమిధలనేర్చుసుతాగ్నికరణి । మించుసంసారవార్ధిదాటించుఁదరణి।
విమలపురుషార్థదివ్యరత్నములబరణి । తరుణియగుగాదెసంతోషసురణిధరణి॥ ౧౫౨.
క॥ సతియునుగుణవతియుఁబ్రజా । సతియునునగుభార్యఁగూడివారనిసౌఖ్యో।
న్నతిగల్గిసుతులఁబడయుట । లతిశయమగుఁబుణ్యవశతనగుఁగాకసదే॥ ౧౫౩.

సీ॥ అకలంకజననీజనకమనోముదసదాధారములుగారెకుమారులరయ।
బహుజన్మసూనృతపాదపోదితఫలాకారులుగారెకుమారులరయ।
పరితాపదావతాపశ్రాంతిదామృతాసారులుగారెకుమారులరయ।
నాభీలపున్నరకాటవీచవత్కుఠారులుగారెకుమారులరయ।
గీ॥ నట్టిసుకుమారులనుబడయంగగనని । యాకులములాకులములగునాకులీను।
లాకులీనులనెనయుదురట్టివారి । ఆలయములాలయములననలగునరయ॥ ౧౫౪.
క॥ గృహిణియకదశాస్త్రంబుల । గృహమనఁగాఁబరగునట్టిగృహిణితొలఁగినన్।
గృహమేటికిపశుధనసం । గ్రహమేటికిమతియుఁబ్రదుకగానేమిటికిన్॥ ౧౫౫.
క॥ సతికన్నమేటివస్తువు । బతికిన్క్షితిగలదెయెల్లభంగులఁదలఁపన్।
గతమింతలేకకోపము । మతినిడికులపత్నినిట్లుమానందగునే॥ ౧౫౬.
సీ॥ మన్ముఖాలోకనామందసౌభాగ్యంబుకన్నులకానందగరిమఁగూర్చ।
మద్వచశ్శ్రవణసంపత్పరంపరకర్ణపుటములకాహ్లాదపటిమఁజేర్చ।
మచ్ఛిరోఘ్రాణనమహితవైభవమునాసాప్రియామోదప్రసక్తిఁజేర్చ।
మత్తనుస్పర్శనమహనీయవిభవంబుసర్వాంగపులకనోత్సవముఁదార్చ।
గీ॥ మదధరామృతపానసంభ్రమముజిహ్వ । కమితహర్షప్రసారణాయతినొసర్చ।
నఖిలసుఖములగనియేనయైతలిర్చ । నలరుచుండుటమరువంగనగునెయిట్లు॥ ౧౫౭.
క॥ కనుమొఱఁగిజారకార్యము । లొనరింపఁగఁబోలుగానియుచితమెసరిగా।
దనకిట్టులన్యశారికఁ । గొనివచ్చుటమదినొకింతగొంగకనిటకున్॥ ౧౫౮.
మ॥ అనిశోకావిలమానసాంతరదురంతానంతచింతామహాం।
బునిధిన్మున్గుచునేడ్చుఁబ్రేయసిఁగృహపూర్వంబుగాఁజూచినె।

మ్మనమూరార్పఁగఁగీరమూసమయసంబంధానులాపంబుపెం।
దునవిష్యందమరందబిందుగణమాధుర్యంబు గానిట్లనున్॥ ౧౫౯.

క॥ నీతులుకుప్పలుకుప్పలు । నాతిరొవలికెదవువినుము నానానీతి।
ప్రాతములు నే నెఱుంగుదు । నీతఱినవిగొన్ని నీకు నెఱిఁగింతునిటన్॥ ౧౬౦.

చ॥ అతిభయభక్తియుక్తిసతతాంచితనవ్యమనోనురాగసం।
గతమృదుమంబులోక్తినధికప్రమదప్రదదైవభావనా।
యుతహృదయప్రసక్తిమసమూరగబాయకహర్నిశంబుఁగాఁ।
బతిపరిచర్య సేయుటలు భామినికిందగుఁ గాదె ధారుణిన్॥ ౧౬౧.

ఉ॥ అంగనభక్తిమైయహరహంబునుఁబత్పతిపాదసేవనా।
సంగతభావనేతరవిచారవిమూరతనున్నఁజాలునా।
తంగెటిజున్నుముంగిటినిధానముచెంగటికల్పకంబుముం।
గొంగుపసిండిగ్రామమదినిగోరినరాగునమోక్షమబ్బెడున్॥ ౧౬౨.

సీ॥ భార్యాముఖోత్పలావార్యహర్షదమెద్దభర్తృవక్త్రాబ్జబింబంబుగాదె।
దారాలసద్దృక్చకోరావనంబెద్దిధవహాసచంద్రికోత్సవముగాదె।
పత్నీమనోభృంగరత్నజీవనమెద్దిపతిహృపజ్జక్సాసవంబుగాదె।
జాయాకనత్తటిచ్ఛాయాశ్రయంబెద్దినాథనవ్యఘనాఘనంబుగాదె।
గీ॥ చిత్రముగనొప్పఁజేయుసీచిత్రమునకు । ధాత్రినాధారమిదియనఁదనరునెద్ది।
తెలియకున్నను దెలిపెదఁ దెలియుమబల । ప్రియసమాఖ్యాకమగువజ్రభిత్తిగాదె॥ ౧౬౩.

సీ॥ భామాముఖాబ్జప్రభాకరస్మితభానుబాలత్విషాంపతి పతియుకాదె।
రామాసుగుణరత్నరాజితాశయవార్ధిభాస్వత్త్విషాంపతి పతియకాదె।
వామాహృదభిరామవాంఛాఫలస్తోమఫలభాగ్వనస్పతి పతియకాదె।
శ్యామామనోహృద్యసంతానసుఖసుధాప్రతిపాద్యపాంపతి పతియకాదె।
గీ॥ పాపజలవిపదావర్తతాపభంగ । రోగనక్రసుతద్విపరుద్ధభవమ।
హార్ణవంబుననుస్నేహమనెడుపడవఁ । బడతికిడునట్టితరిపతి పతియకాదె॥ ౧౬౪.

క॥ సత్యములసత్యములుగ । నసత్యంబులుసత్యములుగఁ సలుపనలంతుల్।
ప్రత్యక్షరాక్షసులునా । నత్యంతమువినమెయువతులదినిజమకదా॥ ౧౬౫.

సీ॥ పరికింపఁబుపుషబంధురభూరిదుర్యశోధామలుకదదుష్టభామలెపుడు।
తిలకింపబహుళసంకులకులవనదావకీలలుగదపాపశీలలెపుడు।

గణుతింపసుఖపయోఘటగతవిషకణాయత్తులుగద స్త్రైవరించి త్తలెపుడు।
బురుడింపఁబర్యంకచరిఘోరపన్నగాకారలుగవజారె నాయలెపుడు।
గీ॥ గట్టివాయితనంబునుగ బుకుఁజూపు । గటిక డంపము చెడుఁజూడగఁటి నెయ్య్వ।
లానహాలబహుసూత్రిస్వభావసమధి । యోగులగుచుఁగనిజగతొఁగ తెపుడు॥ ౧౬౮.

సీ॥ అతిరిక్తుఁడనిరోసెపతిఁగనోక్తులజాలి వెట్టఁగఁజాలు నాలుతేలు।
ఉడుగక పతిఁబట్టితొడవులు లేవనిసారెమూరిగఁబొయి నారిమూరి।
పలుమరుఁగలహించిపతిఁదిట్టి వెలికిడ్చి రోతసుబ్బఁగుజాతి నాతికోతి।
వెతఁగుందుబతికిని సన్మతినాదరింపక ఘుంటకుఁ పుల్కునఁ చూంము చలువనలువ।
గీ॥ సతికిననుకూలమతిగాక యుతినిఁదొఁజఁగి । సతితమిచ్ఛావిహారసంగతులఁదగిలి।
యడఁకువకురాక యడరునాయన్ను మన్ను । గా దయుదని నెఱుంగుడుగా దనపుము॥

సీ॥ అతులమాయోపాయసతతగోపాయితాన్యయమనోగనాసూయలగుము।
నసమ్మతవకల్పితానూసహ్యాపఁగూను రగసాధకతకార్యభాగలగుము।
నసహృశానల్పలోల్యాస్థరక్రుతిచిప్పంకిల్పయుతదురాచారలగుము।
ననుపమాన్యాయప్రరాధికక్రూరితొత్యయుతాసాదితాపాయులగుము।
గీ॥ వారికెప్పుడు స్వైరవిహారలగుము । మానకెప్పుడు బహుమనోమత్సులగుము।
వలచుమగలను బలుసిలుఁగులఁగలంచు । పాలఁతులనునమ్మఁదగ దంగుఁబుద్ధిలయును॥

ఉ॥ మానకనారతంబుసతిమానుగమానసవీథఁజొక్కుఁపుణ్ణ।
మానమునూడుచుండురభిమానముమానిమనోధినాథుని।
మ్మానితుఁజేసివానియభిమానమునూనముమానిలోకం।
మ్మానమునొందుదినికనుమాన మెమానిని నీవెఱుంగవే॥ ౧౬౯.

క॥ కోపప్రసాదములు పతి । మాపులగు తుష్టిఁగఁ కృష్టపునపతనిఁ।
బ్రాపుగఁగొని మెలఁగుము పం । తాపాహ్లాదములఁ మతఁదొల్కులుపఁదగుఁ॥ ౧౭౦.

క॥ క్రూరుఁడు పతియనికోపము । వారికమదియూ నె నేనివపనితుటపనిం।
ధారతమరణాపథవి । స్తారవతాపత్పయోధిఁదానిదసగుఁ॥ ౧౭౧.

సీ॥ బహుపుణ్యచయధరాధరకూటవజ్రంబుపాపాగ్నివృద్ధిప్రభంజనంబు।
సంసారసుఖసారసాలకుఠారంబుదుఃఖలతావ్యాహాదోహదంబు।
ప్రతిభామహావార్ధి పరిశోషణౌర్వంబు గాఢమూఢ్యతమోద్రికందరంబు।
మాత్సర్యకాలాహిమహితపత్త్రికంబుఘనకలహాసారకంధరంబు।

గీ॥ క్రూరతరయాతనాఘోరరౌరవాది । సకలనరకమహాద్వారసన్నిభంబు।
అల్పబహుభవఫలదాయికల్పకంబు । గాదెకోపంబుమదిదీనిఁగానవైతి॥ ౧౬౨.

క॥ అతివలసుఖదుఃఖంబులు । క్షితిఁబూరుషహర్షకోపచిత్తాధీన।
స్థితినలరుటెఱిఁగిజలజా । యతలోచనకోపమూననగునే నీకున్॥ ౧౬౩.

సీ॥ ప్రాక్తనపుణ్యసంభవభవ్యగుణమహాభాగంబుగాదెక్షమాగుణంబు।
స్వర్గసౌఖ్యావహశాశ్వతసుకృతాభియోగంబుగాదెక్షమాగుణంబు।
ప్రతిపాదితామలాపారయశోఘనాభోగంబుగాదెక్షమాగుణంబు।
బహువిధాధికభోగభాగ్యప్రదాగ్రకల్పాగంబుగాదెక్షమాగుణంబు।
గీ॥ నిజమహత్త్వానిలోద్ధూతవృజినచయప । రాగమగుఁగాదనగువక్షమాగుణంబు।
చనునెయిటుదానిమానుటసావధాన । మతివిసండగుఁగలకార్యగతులుదెలియ॥ ౧౬౪.

క॥ నినునింటనునిచినేనీ । వనమునఁనాహారవాంఛవడిఁద్రిమ్మరుచున్।
జనిచనియేనటనటఁగనుఁ । గొనివచ్చినవాక్త్రిలిపుడుకోమలివినుమా॥ ౧౬౫.

క॥ శుకపికనికరంబులబడి । సుకరోడ్డనాదిగతులసొంపగుదలిర్పన్।
నికటావనిఁబొసిసము । త్సుకత్వనుచుండనొకక్రూరోభియదగతిన్॥ ౧౬౬.

సీ॥ ఘుంఘుమారవమహాఘోరాబ్ధివ్రోల్లోలకల్లోలమాలాప్రకాండమగుచు।
నభ్రభ్రమత్కుజారభ్రసంఘాతఝుంపాపతత్కులాభ్రపటలమగుచు।
ఘనశైలబహుగుహాఘటితఝూంకరణప్రఘూర్ణితాశాంతరోద్ఘ్నమగుచు।
ప్రోద్ధూతధూళిసముద్భూతసాంద్రకాపింఛనీరన్నమార్తాండమగుచు।
గీ॥ క్ష్మాపతత్పర్వగీర్వాణసంఘమగుచు । వ్యోమపథధుతమానవవ్యూహమగుచు।
గాటముగవీచెబ్రహ్మాండకోటిరప్ర । భంజనంబగుజంఝాప్రభంజనంబు॥ ౧౬౭.

క॥ రంగదభంగోత్తుంగత । రంగలుతద్వీపులగగనరంగినటత్తై।
మింగిలశాబకమంబుధి । చంగద్గతిఁబొంగికడునెసంగెన్నింగిన్॥ ౧౬౮.

క॥ సంధితసాంద్రఘనాఘన । బంధురగాఢాంధకారపటలీపటుసం।
బంధగతినెల్లెడన్సహా । శాంధీకృతమగుచుభూనభోంతరమడరన్॥ ౧౬౯.

క॥ ఘుర్ఘురితపటపటాయిత । నిర్ఘోషాజాండగర్భనిర్భేదమహా।
నిర్ఘాతపాతములబహు । దీర్ఘభ్రమగప్పెఁదప్పెఁదెలివిజనులకున్॥ ౧౭౦.

క॥ ఘుళఘుళగర్జద్ఘనఘన । ధళధళితతటిద్విభాప్రదర్శితశశ్వ।
త్ఫెళఫెళగళదురుకరకా । దళితశిరోభాగులగుచుదాగిరిజనముల్॥ ౧౭౧.

ఆ,వె॥ ఇట్టిగాలివాన నెందేని వివశుఁడై । నగుచుఁ బోయిపోవఁగునయేను।
విధివశమునఁ బ్రదికి వెసనిలువచ్చుచుఁ । గిన్న చిత్రముకటిగలదు వినుము॥ ౧౮౨.

శృంగారశేఖరచరిత్రము.

క॥ అనస్పృశబహువిజయధ్వజ । విసరసమీరప్రచారవిపతత్కల్ప।
ప్రస్ఫుమదసుగంధికుసుమము । కుసుమపురంబనఁగనొకటికోమలి వెలయున్॥ ౧౮౩.

ఉ॥ అంబరచుంబిసౌధనటపద్ధ్వజముఖ్యదనూనసాగానజా।
తాంబుజరాగవారిజనితాంచితజాతిసుమాతిసౌరభా।
డంబరపూరితాంబరవిడంబిసమీరకిశోరకప్రచా।
రంబుకరంబుకౌసుమపురంబుగనంపగుదానిన్నఖుల్॥ ౧౮౪.

టిప్పణము.

అంబరచుంబి = ఆకాశమునొరయుచున్న, అంబుజరాగ = పద్మరాగమణి, జాతిసుమ = జాజిపూవులు.

క॥ వినుముమహాబలిశోభిత । ఘనవివిధభుజంగసంఘమునసైపరిణిన్ ।
ఘనమగుఁబాతాళమునా । జనునాపురివరయుఁబోగవతికస్యమెయొందున్॥ ౧౮౫.

టిప్పణము.

మహాబలి బలిచక్రవర్తి—మహాబలవంతుఁడు, భుజంగసంఘము = సర్పసమూహము—విటనికరము.

సీ॥ (1) పరికింపఁగ చిరమంపరగింశృంగసుందరము నానవసుధాగవళితంబు।
(2) హావణింపవిదితబృహత్కథాలంబంబు నాసాలభంజికాభాసురంబు।
(3) తర్కింపదివ్యవృత్తప్రాంచితంబు నాలలితమాణవకలీలాయుతంబు।
(4) భావింపనుగ్రసుగ్రీవసైన్యంబు నావిలసద్గవాక్షాభివిశ్రుతంబు।
గీ॥ (5) భవనవితతియుచటబలిభవనంబునా । సుతలసన్నివేశశోభితంబు।
సమతఁజూడమఱియుసామజసమితినా । మత్తవారణాభమండితంబు॥ ౧౮౬.

టిప్పణము.

(1) సుధా = అమృతము—సున్నము.

(2) సాలభంజిక = సాలభంజికయను విద్యాధరస్త్రీ. చిత్రపుత్రిక ; బృహత్కథాలంబమను గ్రంథమున సాలభంజికయను విద్యాధరస్త్రీవిషయము చెప్పఁబడియున్నది.

(3) మాణవక = ఛందోబద్ధమగు నొకానొకవృత్తము—వటువు.

(4) గవాక్ష = ఒకానొక వానరుఁడు—కిటికీ.

(5) బలిభవన = పాతాళము; సుతల = సుతలమనుపాతాళము; సన్నివేశ = విన్యాసము—సుతులసన్నివేశ = మంచిభూప్రదేశము. మత్తవారణ = మదగజము—వలభిప్రదేశము. (చంద్రశాల.)

సీ॥ మజ్జత్సురాసురమకుటప్రసూనమాలాభివాసితసలిలానుషంగ।
లీలావిలోలామరీలసత్కుచనితంబాభిహతతరళితోద్యత్తరంగ।
వీచికావ్యాలోలవికచకల్హారరజోలాలితప్రచలద్విహంగ।
మత్తమనాక్స్నిగ్ధమాతంగమదజలేచ్ఛాంచితస్నిగ్ధపయఃప్రక్రియాప్రసంగ।
కుతలపతితసగరసుతసురపురసమా । రోహణాతిహితనిర్యాణపుణ్య।
రజ్జుసన్నిభాంగరంగత్ప్రశోభంగ । గంగ పరిసరమునఁ గ్రాలు నెప్పుడు॥ ౧౦-౭

టిప్పణము.

మనాక్ = కొంచెముగా; సగరసుత = సగరచక్రవర్తికొడుకులు.

గీ॥ సతతసూర్యాత్మజోపశోభితయు రాజ । హంసవిభ్రాజితయు బుధాహ్లాదకరయు।
నగుచుజాహ్నవిగ్రహమండలాభయగుచుఁ । బొలుచుఁ జిత్రంబు దానియపూర్వమహిమ॥

టిప్పణము.

సూర్యాత్మజ = శని—యమున, రాజహంస = చంద్రసూర్యులు — హంసపక్షులు. బుధ = బుధుఁడు—పండితుఁడు. జాహ్నవి = గంగానది.

సీ॥ మహితనురాసురమౌళిమాలాలాలితాంచితవరచరణారవింద।
ప్రబలశుంభనిశుంభబలవనస్తోమభీషణరోషదారుణజ్వలనకీల।
మహిషాసురామోఘమహీభృద్విదారణావార్యశౌర్యనిశాంతవజ్రధార।
భక్తజనవ్రాతపాపాంధకారనిస్తంద్రప్రభాసాంద్రచంద్రరేఖ।
గీ॥ ప్రణతసాంబజటాజూటపటలగళిత । జాహ్నవీజలవీచికాక్షాళితాంఘ్రి।
జలజనివసించునప్పురిఁజండికాఖ్యి । దానకాత్యాయనీదేవితప్పకెపుడు॥ ౧౫౯.
సీ॥ (1) భరతవర్గంబుభాతినెంతయుసదారామాశ్రయస్థితిఁగ హితవహించి।
(2) పరమహావీరుపై ఖరిసంతతము నారికేళీగరాంచితకీర్తిఁగాంచి।
(3) పరమమానీంద్రునికరణినత్యంతంబుఘనతరారుణజపాకలనమించి।
(4) భీకరసింహంబుసోకనుత్ఫుల్లకేసరసమాశ్రితిఁబరిఢవించి।
గీ॥ (5) మునియుతంబయ్యుమదనాభిముఖ్యమునుభ । జించిసారిష్టమైచిరజీవియనగ।
హించితిష్టయుమాశ్చర్యమెసఁగనెపుడు । బరగునుపవనపాదపస్తోమయనట॥ ౧౬౦.

టిప్పణము.

(1) భరత = శ్రీరాములతమ్ముఁడు. సదారామాశ్రితస్థితి = సర్వదా రాముల నాశ్రయిం చినస్థితి—శ్రేష్ఠములగు నుద్యానవనముల నాశ్రయించిన స్థితి;
(2) నారికేళీగర = శత్రుక్రీడాధరులు గానివారు—స్త్రీక్రీడాభూములు.
(3) అరుణజపా - యెఱ్ఱదాసనపూవు; అరుణజపము.
(4) కేసర = సింహము మెడమీఁది రోమములు—సురపొన్న చెట్లు.
(5) ముని - ఋషి—వృక్షవిశేషము; అరిష్ట = గ్రహపీడాద్యశుభము — కుంకుడుచెట్టు; చిరజీవి = దీర్ఘాయుష్మంతుఁడు—కాకి.

మ॥ ఘనటచ్చంద్రచమూరుచంక్రమణసంక్రాంతామృతాసారసే।
చనసంవర్ధితపల్లవారుణవిభాసంచర్చితాకాలనూ।
తనసంధ్యావిభవంబులాఁపురిమహోద్యానాలయారామసం।
జనితక్ష్మాజవిభేదముల్ సుమగుళుచ్ఛప్రాంచితామోదముల్॥ ౧౬౧.

టిప్పణము.

చమూరు=జింక; చంక్రమణ = త్రొక్కుడు. సేచన=తడుపుట; గుళుచ్ఛ=గుత్తి.

వ॥ విను మత్పురంబునంగల జనంబులు. (1) ధనదులయ్యుం బ్రచేతసులును, (2) గోపాలురయ్యు రాములును, (3) ప్రియంవదులయ్యుఁ బుష్పకేతులును, (4) భరతులయ్యు శత్రుఘ్నులును, (5) తిథిపరులయ్యు నతిథిసత్కారప్రవణులును, (6) అమర్మభేదులయ్యు వీరతరులును, (7) అపతితులయ్యు నానాసవాసక్తులును, (8) సుదర్శనులయ్యు నచక్రులును, (9) అజాతమదులయ్యు సుప్రతీకులును, (10) పరమహంసులయ్యు నపక్షపాతులును, (11) అవిదితస్నేహక్షయులయ్యుఁ గులప్రదీపులును, (12) అగ్రంథులయ్యు వంశాంకురంబులును, (13) అగ్రహులయ్యు కావ్యజీవజ్ఞులును, (14) నిదాఘదినంబుకరణి వృషవర్ధితరుచులును, (15) మాఘవిరామదివసంబువలెఁ దపస్యారంభులును, (16) నభస్వంతునిభాతి సత్పథగాములును, (17) వివస్వంతునిగతి గోపతులును, (18) మహేశ్వరునివిధంబునఁ జంద్రధారులును నై జగదాశ్చర్యకరులగుచు వెలయుచుందురు వినుము మఱియును. ౧౯౨.

టిప్పణము.

(1) ధనదులు = కుబేరులు—ద్రవ్యమును దానమిచ్చువారు. ప్రచేతసులు-వరుణులు—ప్రకృష్టమగు బుద్ధిగలవారు.

(2) గోపాలురు = కృష్ణులు—పశుపాలురు లేక వాక్పాలురు. రాములు = బలరాములు—అభిరాములు.

(3) ప్రియంవదులు = ప్రియంవదలను రాజులు—ప్రియవాక్యములు బలుకువారు. పుష్పకేతులుః = పుష్పకేతులను రాజులు — పుష్పములచేఁ జేయఁబడిన శేఖరము గలవారు లేక సౌజన్యధ్వజులు (పుష్పేహర్తవసౌజన్యే.)

(4) భరతులు = భరతులనువారు—భం = నక్షత్రము. రతులు - ఆసక్తులు—అనఁగా జ్యోతిశ్శాస్త్రనిపుణులు. శత్రుఘ్నులు = శత్రుఘ్నులనువారు—రిపుహంతలు.

(5) తిథిపరులు = శ్రాద్ధదానాద్యర్హకతిథికాలజ్ఞానపరులు. అతిథి = ఆగంతుకపూజాప్రవణులు.

(6) మర్మ = జీవస్థానం—వీరతరులు = శూరతరులు.

(7) అపతితులు = పాతకరహితులు. నానాసవాసక్తులు = నానా = అనేకవిధములగు, ఆసవ = మద్యములయందు—ఆసక్తులు = అపేక్షకలవారు; నానా = అనేకములగు సవ = యజ్ఞములయందు—ఆసక్తులు—ఇచ్ఛకలవారు.

(8) సుదర్శనులు = చక్రముకలవారు—శోభనకరమగు రూపముగలవారు. అచక్రులు= చక్రములేనివారు—మాయయనగా మోసములేనివారు.

(9) అజాతమదులు = మదరహితులు—సౌమ్యులు సుప్రతీకులు = సుప్రతీక నామకదిగ్గజులు—మంచి యవయవములు గలవారు.

(10) పరమహంసులు = శ్రేష్ఠములగు హంసపక్షులు—మహాశ్రేష్ఠులు. అపక్షపాతులు= ఱెక్కలుకొట్టనివారు—పక్షపాతములేనివారు—అనగా—మధ్యస్థులు.

(11) అవిదితస్నేహక్షయులు = అక్షయమగు నూనెగలవారు = నశింపని మైత్రికలవారు—కులప్రదీపకులు = గృహదీపములు (గేహోదేహో జనపదేఽజాత యగణేష్వయేకులం)—వంశోద్ధారకులు—వంశాలంకారులు.

(12) అగ్రంథులు = గంట్లులేనివారు—కుటిలమార్గములేనివారు (పర్వణ్యశ్వార్జతే గ్రంథిః) వంశాంకురంబులు = వెదురు మొలకలు—కులపుత్రులు.

(13) అగ్రహులు = గ్రహములు కానివారు—గ్రహణమనగా బంధనము—అదిలేనివారు—అథవా—అః = విష్ణువును—గ్రహులు = గ్రహించినవారు—అనగా—విష్ణుభక్తులు. కావ్యజీవజ్ఞులు = శుక్ర—గురు—బుధులు—కావ్యతత్వవేత్తలు.

(14) నిదాఘు = ఎండకాలము; వృషవర్ధితరుచులు – వృషభరాసిచే వృద్ధనొందింపఁబడిన దీప్తిగలవారు—ధర్మములయం దధికమగు నిచ్ఛగలవారు (స్యాద్ధర్మమస్త్రియాం పుణ్యం శ్రేయసీసుకృతం వృషఇతి కోశః.)

(15) తపస్యారంభులు – తపస్యమనగా ఫాల్గుణమాసము—అది యారంభముగాఁ గలవారు—తపస్సునందు కృతప్రారంభులు. (స్యాత్తపస్యః ఫాల్గునిక.)

(16) సత్పథగాములు = సన్మార్గవర్తులు—నక్షత్రమార్గ సంచారులు.

(17) గోపతులు = కిరణములుగలవారు—పండితులు (గో = వాక్కు.)

(18) చంద్రధారులు = శశిధరులు—సువర్ణధారులు = ధనికులు. (చంద్రంస్వర్ణంచ గాంగేయమితి కోశః.)

సీ॥ (1) వర్ణింపనరుణప్రవాళశమందెన రేఖవేలాతటంబునా వెలయువారు।

(2) గణుతింపదర్శితఖండాభ్ర వైఖరిశరదాగమంబునాఁబరగువారు।

(3) పురుడింపబహుపరపుష్పితలీలా మతిఘనకోకిలాభశైలాగ్రాలువారు।

(4) చర్చింపసురతాను సక్తచిత్తస్థితియాయజూకులభాతినలరువారు।

గీ॥ (5) తతవిలాసిహృదయతాపకృద్దర్శన । స్ఫూర్తిలై వైనతేయుబోలువారు।
నగుచువారవనితలానగరాధిరా । జమునయందురధికసంభ్రమమున॥ ౧౯-౩.

టిప్పణము.

---

(1) ప్రవాళ = పగడము—గొప్పజడ. వేలాతటి = సముద్రతీరము.

(2) ఖండాభ్ర = మేఘశకలములు (శకలీ కృతమేఘము)—నఖక్షత విశేషము (ఖండాభ్రంభుజ మూలేయత్క్రలాకారం నఖక్షత మితి కామతంత్రే.)

(3) పరపుష్ట = కోకులు (కాకులవలనఁ బోషింపఁబడినవి)—పరులవలనఁ బోషింపఁబడువారు.

(4) సురత = అమరత్వము—మైథునము. యాయజూకులు = సోమయాజులు.

(5) విలాసి = విటపురుషుఁడు—పాము (బలేభిద్రె అసితుం శీలంయస్యవిలాసీ సర్ప ఇత్యర్థః--రబయోరభేదః.)

క॥ సురుచిరమగునింద్రాణీ । పరిచయవైదగ్ధిగలిగిపరికింపగన।
ప్వరవారతిలాసినులల । సురవనితలఁబోలి వెలయుచుందురుధరణిన్॥ ౧౯-౪.

టిప్పణము.

ఇంద్రాణి = శచి—సురతవిశేషము. (తిష్ఠతో మిథునస్యైవ యద్రతం పుష్టపంజరే రాగోత్పాతక్షణ భ్రష్టం తదింద్రాణ్యాహ్వయం విదుః)—సురవనితలు = అప్సరసలు.

క॥ సంగరరంగాంగీకృత । చంగద్రిపుజయరమానుషంగుండగుచున్।
శృంగారశేఖరాజ్యస్ఫు । పుంగవుఁడు జెలంగునటనపూర్వవిభూతిన్॥ ౧౯-౫.

టిప్పణము.

అంగీకృత = స్వీకరింపఁబడిన; అనుషంగ = కూడిక.

గీ॥ సురతరభసఖిన్నసుప్తసీమంతినీ । కర్ణభూషణాంకకలితబాహు।
మండితారినృపరమాకేళిపాళవి । కాసిమండలాగ్రభాసియుతఁడు॥ ౧౯-౬.

టిప్పణము.

మండలాగ్రము = ఖడ్గము.

సీ॥ (1) బహుధాన్యకార్యసంపాదకుండా మేటిదగుసుప్రశస్తకేదారపటిమ।
(2) సతతసుభద్రాభిసంగతుండా రాజు వెలయునంచితపార్థివిభవపటిమ।
(3) రహిసత్యభామానురక్తుఁడాధన్యుండు బరగుశ్రీకృష్ణసత్పదవిపటిమ।
(4) భీమసేనాతతాభీలుఁడామాన్యుండు పఱలుఁబాండవబలావార్యపటిమ।
గీ॥ (5) దనరుమఱియుభీష్మధర్మప్రసంగసం । భావ్యగరిమశాంతిపర్వపటిమ।
స్వవశకాలధర్మసంశోభియాఘనుం । డలరుశాంతనవనయాతిపటిమ॥ ౧౯౭.

టిప్పణము.

(1) బహుధా = అనేకవిధముల—అన్య = ఇతరులయొక్క—కార్య = పనులను—సంపాదకుఁడు సఫలముచేయువాఁడు, బహు - మిగుల—ధాన్య = ధాన్యములయొక్క—కార్య = ఉత్పాదనాదికార్యములను—సంపాదకుడు = కలుగఁజేయువాఁడు; కేదార = మడి.

(2) సుభద్రాభిసంగతుఁడు = సుభద్రాదేవితోఁ గూడినవాఁడు; మంచిమంగళములు గలవాఁడు.

(3) సత్యభామానురక్తుఁడు = సత్యభామయం దనురక్తుఁడు—సత్యప్రకాశ లక్ష్ములయం దనురక్తుఁడు.

(4) భీమసేన = వృకోదరుఁడు—భయంకరసైన్యము.

(5) కాలధర్మ = మరణము—కాలము ధర్మము.

క॥ ఇలనిజమార్గణనికరము । లలిరిపుపురములనభంగలక్ష్యాప్తిఁగనన్ ।
సలలితదానయశోన్నతి । చెలువా చెలువారఁదనిచెందుధరిత్రిన్॥ ౧౯౮.

టిప్పణము.

మార్గణ=యాచకుఁడు—బాణము రిపుపుర=శత్రుపట్టణము—శత్రుశరీరము లక్ష్యాప్తి= లక్ష్యప్రాప్తి (గురి)—లక్షసంఖ్యాకధనప్రాప్తి. (లక్షం శరవ్యేవాఖ్యా జేచ—నా నా.)

క॥ రణమునవిజజీవాక । ర్షణమతఁడొనరింపశత్రురాజులసువులా।
క్షణముననవిడుతురెల్లరు । గణుతింపవిచిత్రమనిజగంబులుపొగడన్॥ ౧౯౯.

టిప్పణము.

జీవాకర్షణ—ప్రాణాకర్షణ—జ్యాకర్షణ—(జీవోబృహస్పతి ప్రాణజీవనాత్మ ఖగేషునా మౌర్వ్యాంవచాయాం జీవన్త్యాం జీవాజీవతి(త్రిషు) అని. నానార్థరత్నమాల.

క॥ అతఁడువిముక్తక్షముఁడై । యతులితగతినడరఁగడఁగునాక్షణమునన।
ద్భుతమొసవనరిశిరస్తతి । వితతముగక్షమాభియోగవిస్తృతివెలయున్ ౨౦౦.

టిప్పణము.

విముక్తక్షముఁడు = భూమిని విడచినవాఁడు—క్షమాగుణమును విడచినవాఁడు.

క॥ పరమాద్భుతముధరణీ । భరణునిరిపుమండలములుపంచత్వంబున్।
బొరయుఁదగనతఁడుసంఖ్యాం । తరమునవర్ధిలుటఁగనిమువంబులుగలగెన్॥ ౨౦౧.

టిప్పణము.

పంచత్వం = పంచసంఖ్యాత్వము—మరణము సంఖ్యాంతరం = వేఱుసంఖ్య—యుద్ధమధ్య ప్రదేశము (ఏకత్వాదౌ విచారేచసంఖ్యా సంబ్యంతుసంయుగే.) నానా.

చ॥ నిర్వృతిఁబ్రచేతసుంధనదునింబలవైరిమహాబలాఢ్యుశం।
కరుసమవర్తిఁబావకుసగాధయశోమహిమాఢ్యునాధరా।
భరణునినష్టమూర్తియనిపాయకలోకము లెన్నఁదానిరం।
తరమునవష్టమూర్తియనఁదద్దయుభాసిలునాతఁడెంతయున్॥ ౨౦౨.

టిప్పణము.

నిర్వృతి=నిర్వృతియను దిక్పాలుఁడు—నిర్వ్యసనుఁడు (ఋతిర్గమనదుఃఖయోః—శ్లో) ప్రచేతసుఁడు = వరుణుఁడు—ప్రకృష్టమగు మనస్సుగలవాఁడు. ధనదుఁడు = కుబేరుఁడు—

ద్రవ్యదాత. బలవైరి = ఇంద్రుఁడు—బలవంతులకు వైరి. (సైన్యాక్షి రూపరేతస్స్థౌల్యశక్తి షుచేద్బలం క్లీబే వాట్యాలకే స్త్రీయాం త్రిషు బలవతి నాసీరిదైత్య శాకేషు—నానా.) సదాగతి = వాయువు—సత్పురుషుల యాగమనముగలవాఁడు—శంకరుఁడు = ఈశ్వరుఁడు—సుఖకరుఁడు—మంగళకరుఁడు (అథశంక్లీబే శాస్త్రేశ్రేయసిమంగళే—నానా.) సమవర్తి = యముఁడు—నిష్పక్షపాతి. పావకుఁడు = అగ్ని—పవిత్రుఁడు-సదాచారి (పాపకోగ్నౌ సదాచారే భల్లాతకవిశంగయోః—నానా.) అష్టమూర్తి = అష్టదిక్పాలకమూర్తి—అనష్ట మూర్తి = అష్టదిక్పాలకమూర్తి కానివాఁడు—స్వరూపహానిలేనివాఁడు = అనగా మాన హానిలేనివాఁడనుట.

చ॥ కరమునవిల్లువింటశితకాండముకాండమునన్విరోధికం।
ధరమరికంధరంబునను ధారుణిధారుణిఁబూర్వనాయక।
స్మరణముపూర్వనాయకుల సంస్మరణంబునఁగీర్తికీర్తిచే।
సరగజగత్రయంబును నెసంగుఘనుండతఁడాజినిల్పినన్॥ ౨౦౩.

సీ॥ (1) రూఢకన్యాతులారోహణంబలచంద్రునందకానిగృహస్థులందులేదు।
(2) గాఢదుర్వర్ణయోగముకర్ణికాదులయందకాని వెలందులందులేదు।
(3) బాఢజాతివిహీనభావంబుమాలికలందకానికుజాతులందులేదు।
(4) కలితమారాగమక్రమముతారుణ్యంబునందకాని ప్రజాళియందులేదు।

గీ॥ (5) మఱియుమూర్ఛాధిగమములమహితిగాన । లీలలనెకానివరవీరపాళిలేదు।
నిత్యనిర్మలనిజరాజనీతిచతురుఁ । డతఁడుపాలించునవనియందద్భుతముగ॥ ౨౦౪.

టిప్పణము.

---

(1) కన్యాతులారోహణము = కన్యకలనుద్రాసులలో నెక్కించుట—అనగా—కన్యా విక్రయము—కన్య—తుల—యను రాసుల ప్రవేశములు.

(2) దుర్వర్ణయోగము = హీనజాతివారినిఁ గూడుట—రజతయోగము (దుర్వర్ణ = వెండి)—కర్ణిక = కర్ణభూషణము.

(3) జాతివిహీనభావము = ఆభిజాత్యరాహిత్యము అనగా మంచిజాతివారు కాక పోవుట. మాలతీకుసుమరాహిత్యము. (జాతిశ్ఛందసిమాలత్యాం సామాన్యే జన్మగోత్ర యోరితికోశః.)

(4) మారాగమము = శత్రువులరాక —మోహోద్గమము (మారో మన్మథశాత్రవౌ.)

(5) మూర్ఛాధిగమము = మూర్ఛనొందుట = మైమరచుట.

క॥ క్షితినపుడు వృషోత్సర్గము । సతతము పితృకార్యవిధులశరభేదంబౌ।
తతదధిభాండములసమం । చితముగఁదగుఁగాని తారసిలవస్త్రములన్॥ ౨౦౫.

టిప్పణము.

వృషోత్సర్గము = ధర్మహాని—వృషభమును విడుచుట శరభేదము = అపరాధులను శరములచే భేదించుట—పెరుగుచిలుకుట—శరమనఁగా మీఁగడ (శరోదధ్యాద్యగ్రసారె బాణేకాండె తృణాంతరె—నానా.)

కృంతనము=భేదనము—తాలపత్రాదులతో దశనాదులను నిర్మించువృత్తివిశేషము.

క॥ అలకమలాకరములని । శ్చలముగ నెలకొనియెఁగోశసంకోచంబుల్।
కలతానంగవికారము । లలరెటారహితులయందు నాదయనచటన్॥ ౨౦౬.

టిప్పణము.

కోశసంకోచము=బొక్కసము—అనగా—ధనరాశితగ్గుట—మొగ్గలయొక్క సంకోచము—అనగా మొగ్గలు ముడుఁచుకొనియుండుట.—అనంగ వికారము = అంగహీనవికారము—కోహవికారము.

క॥ ధరితాధరరాగంబులు । పరిజనములఁజెందకెపుడుభాములఁజెందెన్।
స్ఫురితచలరాగసంగతి । పరవిటులనవ్వదలిగీతవైబరినిలచెన్॥ ౧౦౭.

టిప్పణము.

అధరరాగము = హీనరాగము—ఓష్ఠరక్తిమ. చలరాగము = ఖలానురాగము = చెడుప్రేమ = నిలుకడలేనిప్రేమ. (ఖలచంచలయోశ్చలః— నానా)—రాగచలనము.

క॥ ఇలవర్ణగ్రథనంబుల । లలి నెలకొని నిలిచె శృంఖలాబంధంబుల్ ।
సలలితరతికలహంబుల । బాలిచెన్ రశనాదిబంధములు నిశ్చలతన్ ॥ ౨౦౮.

టిప్పణము.

శృంఖలాబంధము = సంకెళ్లతో కట్టివేయుట—అక్షరరచనా విశేషము. వర్ణగ్రథనము = అక్షరములను నిలుపునియమము—రశనాబంధము = త్రాటిచే కట్టివేయుట—నాలుకను కట్టివేయుట—రసనా = నాలుక (శసలకభేదము.)

గీ॥ ఘనతరోత్ప్రేక్షలలనలంకారలితతిఁ । బాదుకొనియెద్విజాఘాతపటిమసురతి।
తలఁదిరమయ్యెమఱిదృఢతలనిలిచె । భంగురత్వంబునరరాగిపటలనెపుడు॥ ౨౦౯.

టిప్పణము.

ఉత్ప్రేక్ష = కావ్యాలంకారము—దీర్ఘదర్శనము. ద్విజాఘాతము = పండ్లుదులియఁగొట్టుట—దంతక్షతము. భంగురత్వము = కౌటిల్యము—శృంగారచేష్టా విశేషము.

సీ॥ ఆభోగభోగిభాగ్యాభీష్టసంపూర్తినారాజు సురరాజు ననుకరించు।
లోకలోకాలోకలోకముత్కారమూర్తినారాజు వలరాజు నతిశయించు।
శ్లాఘ్యధైర్యస్థైర్యసంపత్సువిస్ఫూర్తినారాజు గిరిరాజు నధికరించు।
శుభ్రాభ్రవిభ్రమాదభ్రశుభ్రకీర్తినారాజు నలరాజు ననుసరించు।
గీ॥ నతఁడురిపురాడఖర్వగర్వాపహరణ । గుణరణాద్భుతభేరికాఘోరభూరి।
ధంధణంధణధణాడవాడంబరప్ర । పూరితాఖిలదిగ్భాగనభోవ్రజుండు॥ ౨౧౦.

టిప్పణము.

లోక = భువనము—జనము—సమూహము. ఆలోక = చూపులు.

క॥ ఆరాజమహిషియగుమహి । ళారత్నము సర్వమంగళాసన్నిభయౌ।
భూరితరచంద్రరేఖా । ధారయుసుకుమారయునను దాదతనగుటన్॥ ౨౧౧.

టిప్పణము.

మహిళా = స్త్రీ; సర్వమంగళ = పార్వతి ; చంద్రరేఖ = బాలచంద్రుఁడు— శిరోభూషణ విశేషము (అర్ధచంద్రము) సుకుమార = కుమారస్వామి కొడుగాఁగలది— సౌకుమార్యయుక్త.

క॥ నవమాలికోజ్జ్వలయుతనభి । నవసురుచిరచిత్రకాననయునైయామా।
నవతీమణివసరాజస । మవిబాయుతినలయనుదుసమంచితగరిమన్ ॥ ౨౧౨.

టిప్పణము.

నవమాలిక = నూతనమాల —విరజాజిచెట్టు—చిత్రకానన = విచిత్రములగు వనములు గలది—తిలకముగలముఖము.

గీ॥ అలయనంగవతీనామజలగుహాక్షిమధ్యకోపాంతవయసునమంజులాభి।
రూప్యరేఖావిలాసనిరూఢయైన । కన్యనతిమాన్యసౌజన్యధన్యఁగనియె॥ ౨౧౩.

ఉ॥ వాసవదత్తనాఁగధరవర్ధిలునాసుకుమారిసత్కృశా।
వాసమహాంగసౌష్ఠవమవారణనాత్మసదావలోకనో।
ల్లాసిసహస్రనేత్రమయిలాలితదివ్యపులోమజాసము।
ద్భాసితరూపరేఖగతిభాసిలులోకవిమోహనంబుగన్॥ ౨౧౪.

టిప్పణము.

సహస్రనేత్రము = అనేకనేత్రములుగలది ఇంద్రునిఁగలది. పులోమజ = శచి.

క॥ హీరనిభమధ్యనిర్మల । హీరవిభావిభవభాగహీనరదమహా।
హీరసమనీలవేణిమ । హీరమణీయోరుకటిమహిన్ సతిదలఁపన్॥ ౨౧౫.

టిప్పణము.

హీర = సింహము—వజ్రము—సర్పము. (హీరస్సింహాహివజ్రేషు—నానా)

క॥ హరిసమరమణీయానన । హరిరుచిరవచోవిలాసహరినిభవేణీ౯
హరిమధ్యహరితనుద్యుతి । హరిహరియారమణిబొగడనలవియె యెందు౯॥ ౨౧౬.

టిప్పణము.

హరి = చంద్రుఁడు—చిలుక—సర్పము—సింహము—బంగారుచాయ.

(యమానిలేంద్రచంద్రార్క—విష్ణుసింహాంశువాజిషు । శుకాహికపిభేకేషుహరిర్నా క
పిలేత్రిషు—నానా)

గీ॥ మాలతీరుచిరంబులామాలతీమ । తల్లిదరహాసతనురుచితల్లజములు।
పద్మినీరుచిరంబులాపద్మినీమ । తల్లివరయానఘననాభితల్లజములు॥ ౨౧౭.

టిప్పణము.

మాలతి = వెన్నెల—జాజిపూవు, మాలతీమతల్లి = స్త్రీశ్రేష్ఠము (మాలతియనఁగాఁ
బ్రాయపుస్త్రీ.) పద్మిని = ఆఁడయేనుగ—సరస్సు—పద్మినిజాతిస్త్రీ.

గీ॥ కలితఘనసారసచ్ఛాయనలరుఁగలికి । కచకరాననహాసవికాసరేఖ।
విదితసారంగమదహాదివిభ్రమంబు । వెలఁదితనుయానచికురదృగ్వ్యలసనంబు॥ ౨౧౮.

టిప్పణము.

ఘన = మేఘము; సారస = కమలము, (చంద్రుడు)—ఘనసార = పచ్చకర్పూ
రము—సారంగమద = కస్తూరి;—సారంగ = ఏనుఁగు—భృంగము—జింక.

క॥ మధురాధరనిర్జితమగు । సుధవదలకవాదియగుచుసారిదిఁ గెదిరితా।
నధమమగుమగువపృథుకటి । నధరీకృతమగుచునిలచెనచలత్వమునక౯॥ ౨౧౯.

టిప్పణము.

సుధ = అమృతము; వాది = వాదముకలది = ద్వేషి—వకారమాదియందుఁగలది = వసుధ.

క॥ నీరజపల్లవములురమ । ణీరమణీయాంఘ్రిరుచిత్రృణీకృతనిజశో।
భారాజినడఁగెవిముఖా । కారరజోలవమహావికారస్థితులన్॥ ౨౨౦.

టిప్పణము.

విముఖ = ఓడిన—ముఖవర్ణరహితమైన;

తా॥ నీరజపల్లవములు పాదములకోడి రజోలవములు—అనగా—దుమ్ము—అయిన వనుట—నీరజపల్లవములకు ముఖవర్ణములు లోపింపఁగా రజము—లవము—నిలుచును.

క॥ కేసరమాకోమలితను । వాసనకౌనగాకముఖవివర్ణత్వమునన్।
వాసిచెడిహస్తజితమై । రోసివడిన్ దిరిగియధరరుచితనుఁగొలువన్॥ ౨౨౧.

టిప్పణము.

కేసరము = చంపకము; ముఖవివర్ణత్వము = ముఖవైవర్ణ్యము—ఆదివర్ణలోపము. సరము = పుష్పమాల; తిరిగి = వెనుకతిరిగి = అనగా రసరూపమై యనుట—రసము = అమృతము.

క॥ గంధనాగమజ్జగంధియానమువని । ర్గంధఘుగుచురోమరాజిఁదొడర।
మొనసిజనితహ్రస్వముఖవర్ణతాప్తిను । రోజగరిమకోడిదోసినిలిచె॥ ౨౨౨.

టిప్పణము.

గంధనాగము = మదగజము; నిర్గంధము = గర్వభంగముకలది—గంధమనువర్ణములు లేనిది = నాగము = పాము. హ్రస్వముఖవర్ణము = కొంచమైన ముఖచ్ఛాయ—దీర్ఘరహితమైన మొదటియక్షరముకలది = నగము = పర్వతము.

క॥ ఘనసారముచిఱునగవున । కొనయకనిస్సారమగుచునింతికచభరం।
బునకోడిసగమగుచునీ । సునమస్వస్తిలిభజించిచొప్పడఁగేఁదుదన్॥ ౨౨౩.

టిప్పణము.

ఘనసారము = పచ్చకర్పూరము. నిస్సారము = సారహీనము—సార—అనునక్షర రాహిత్యము — ఘనసారశబ్దమందు — సారవర్ణములు లోపించగా ఘనము నిలిచినది—ఘనము = మేఘము; సగమగుచు = చింతచే క్షీణించి యనుట—ఘనము సగముకాగా—న—యను నక్షరము నిలిచినది—న = శూన్యము, మధ్యస్థితి = కొనుయొక్క స్థితి—సాధారణ స్థితి.

క॥ కనకముమందారంబును । వనజాననదేహకాంతివాసనలసమం।
బెనయమికిఁ బగచిఘనతరు । లను నాఖ్యఁ బొలఁగెఁగడు నపార్థస్ఫురణన్॥ ౨౨౪.

టిప్పణము.

కనకము = సంపెఁగ—ఉమ్మెత్త. మందారము = పారిజాతము—జిల్లేడు—ఘనతరులు = గొప్పవారు—గొప్పవృక్షములు.

తా॥ కనకమందారములు స్త్రీయొక్క దేహకాంతి వాసనలకు సమానములుగాక మిగుల నపార్థస్ఫురణచేతఁ గొప్పవృక్షములలోఁ జేరక క్రమముగ ముమ్మెత్తచెట్టునకును—జిల్లేడుచెట్టునకును నామములై నిలిచెననుట.

క॥ ఇలమాల్యవత్సుకేశో । జ్జ్వలయగు నా బాలబహువిశంకటరక్షః।
కుల వైభవంబుగ తిఁదా । నలరుచు జననేత్రపర్వమై విలసిల్లున్॥ ౨౨౫.

టిప్పణము.

మాల్యవత్సుకేశోజ్జ్వల = పుష్పమాలికలచే నొప్పు మంచి వెండ్రుకలుగలది—మాల్యవంతుఁడు—సుకేశుఁడు—అను రాక్షసులచే నొప్పునది—రక్షఃకుల = రాక్షసవంశము.

ఉ॥ మేరుమహామహీంధ్రఘన మేఖలభాతి సుజాతరూపశో।
భారమణీయయున్ విమలభాస్వరశారదరాత్రిభాతివి।
స్తారితతారకాభిరుచిసాంద్రయు సత్పరిషద్విభాతివి।
స్తారకుచిద్విజప్రవరపంక్తియునైయలబాలపొల్పగున్॥ ౨౨౬.

టిప్పణము.

సుజాతరూప = మంచిబంగారు—మంచి సౌందర్యము. తారకా = నక్షత్రములు—కనుగ్రుడ్లు—పరిషత్ = సభ; శుచిద్విజప్రవరపఙ్క్తి=పవిత్రులగు బ్రాహ్మణశ్రేష్ఠులసమూహము—తెల్లని మంచిదంతములవరుస.

క॥ బాలికయౌవనమునఁ నతి । లాలితగతినొప్పె జనితలావణ్యరుచి।
వ్యాలీఢయగుచు వీచీ । జాలస్థూలాంబురాశిసన్నిభయనఁగన్ ॥ ౧౨౭.

టిప్పణము.

లావణ్యము - లవణభావము—సౌందర్యము. వ్యాలీఢ = కూడినది.

క॥ వరసుమనోహరయైసుం । దరిమందసమీరణంబనందగమఱియున్ ।
దరుణి సదాకల్పకయై । సురుచిరనందనము నాఁగ శోభిల్లెఁగడున్ ॥ ౧౨౮.

టిప్పణము.

సుమనోహర= పుష్పములనుహరించునది—మంచిమనోజ్ఞ. సదా కల్పక= సర్వదా కల్పవృక్షములతోఁ గూడినది—మంచిభూషణములు గలది. ఆకల్పకము = భూషణము.

క॥ భరితవయఃపరిణామ । స్ఫురణంబునఁ దరుణిధరణిశోభిల్లియుఁదా।
పరిణయపరాఙ్ముఖత్వముఁ । బొరసెన్ బరమాద్భుతాభిభూయిష్ఠగతిన్ ॥ ౧౨౯.

టిప్పణము.

వయఃపరిణామస్ఫురణము=యౌవనపరిపాకము. పరిణయపరాఙ్ముఖత్వము=వివాహవాంఛలేమి.

క॥ ఎంతయువింతగనపుడతి । కాంతముగవసంతములకె కాంతాచింతా।
వంతరతికరణచణరతి । కాంతమ్ము రతిముఖితమును కాంతమునగుచున్ ॥ ౧౩౦.

టిప్పణము.

కాంతముగ=మనోహరముగ. రతి=ఆసక్తి—సురతము. రతికాంత=మన్మథుఁడు. సుతనుకాంతము = స్త్రీపురుషులు గలది.

క॥ నవపల్లవములుదగెమా । ధవవనలక్ష్మీవివాహధామాగతసో।
త్సవఖగరవభాషాపా । టవకుటజటిచటులపటుజటాపటలమనన్॥ ౨౩౧.

టిప్పణము.

సోత్సవ = సంతోషయుక్తులయిన, కుటజటి = వృక్షములను జడదారులు. (అనోకహాఃకుటసాలః ఫలాశీద్రుద్రుమాగమః. అమరము.)

ఉ॥ కోరకరాజిరాజిలెనకుంఠపికానకనాదసూచితో।
దారవిహారపాంథజనతాప్రవిదారకమారచైత్రయా।
త్రారచితాళిఝూంకరణరాగయుతాగలతాంగనాపరీ।
వారకరాగ్రదీపసమవాయవిభాయతినద్భుతంబుగాన్॥ ౨౩౨.

టిప్పణము.

కోరక = మొగ్గలు; రాజి – సమూహము; అకుంఠ = తెక్కువకాని; ఆనక= భేరి; పాంథ = విరహి; జనతా = జనసమూహము. చైత్రయాత్ర = యుష్పయాత్ర = దాడి; సమవాయ = సమూహము.

సీ॥ (1) సుమనోవరశివాభిశోభితంబుకుబేరవరుణశ్వసనశక్రవసుయుతంబు।
(2) మహితసుపర్ణమన్మథసమాకలితంబుజీవతరణిచంద్రసేవితంబు।
(3) గాలవశాండిల్యకౌశికసహితంబుసంభ్రమద్ద్విజరాజిసంకులంబు।
(4) హైమవతీశారదాగమోపేతంబురంభోరుగణికావిరాజితంబు।
గీ॥ (5) విపులఘంటారవాధికవిభ్రమంబు । కుసుమఫలచందనామోదగుంభితంబు।
దనరెనభినవమాధవవనరమాస । మానవసమానితోద్వాహమంటపంబు॥ ౨౩౩.

టిప్పణము.

(1) సుమనోవర = బ్రహ్మ—మంచిపుష్పములుగల. శివ = ఈశ్వరుఁడు—శివా = ఉసిరికచెట్టు—జమ్మిచెట్టు. (శివాథ వేదామలకీథ వాంనీ హారీతకీసక్తు ఫలాస్ఫగాలః నానా.) కుబేర = కుబేరుఁడు—నందివృక్షము. వరుణ = వరుణుఁడు—ఉలిమిరిచెట్టు. శ్వసన = వాయువు—మంగచెట్టు. శక్ర = ఇంద్రుఁడు—కొడిసెచెట్టు. వసు = అష్టవసువులు—జిల్లేడు—ఒకపుష్పము.

(2) సువర్ణ = గరుత్మంతుఁడు—రేలచెట్టు. మన్మథ = మన్మథుఁడు—వెలగచెట్టు. జీవ = బృహస్పతి—పాలతీఁగె. తరణి = సూర్యుఁడు—చాగచెట్టు. చంద్ర = చంద్రుఁడు—కంపిలపుఁజెట్టు.

(3) గాలవ = గాలవముని—లొద్దుగచెట్టు. శాండిల్య = శాండిల్యముని — మారేడుచెట్టు. కౌశిక = కౌశికముని—గుగ్గిలపుఁజెట్టు. ద్విజరాజి = బ్రాహ్మణసమూహము—పక్షిసమూహము.

(4) హైమవతి = పార్వతి — తెల్లవస—ఉసిరిక. శారద = సరస్వతి —ఏడాకులరఁటి. అగమ = రాక—వృక్షము. కాంత = సుందరులగు—ప్రేంకణపుఁజెట్టు. రంభా = రంభయనునచ్చర—అరఁటిచెట్టు. గణికా = వారస్త్రీ—అడవిమొల్ల.

(5) ఘంటారవ = ఘంటానాదము—గిలకచెట్టు. మాధవ = విష్ణువు—వసంతుఁడు.

శా॥ ఏ మేమాధవియేమెమాలతిమరే మేయేమెవాసంతియం।
చామోదించిపరస్పరంబుఁగలకంఠాకుంఠనాదంబులం।
ప్రేమంజీరిలతాతనుప్రతతిసంప్రీతాళిగానక్రియా।
సామగ్రింజెలరేగెకాసుమరజోజాలంబుఁబైఁజల్లుమక్॥ —౨౩౮.

టిప్పణము.

మాధవీ = మాధవియను స్త్రీ—పుప్పొల కురువిందలత—మాలతి=మాలతియను స్త్రీ—జాజితీగె—వాసంతి = వాసంతియను స్త్రీ—అడవిమొల్ల. (వాసంతీ మాధవీ యూథ్యోపాటలాయాం క్రమేళకే) నానా. ఆమోదించి—సంతోషించి—వాసించి. లతాతనుప్రతతి= లతాంగుల సమూహము—లతలయొక్క గొప్పసముదాయము—అళి = తుమ్మెద—అళి = చెలికత్తె.

చ॥ సలలితరీతిమాధవుఁడసారపలాశవినాశకృన్మహా।
బలుఁడునుఁబొలితాతనుసుపర్ణలసత్సుమనోవిరాజియుఙ్।
ఫలితమనోరథప్రమదభాషితమంజులవాగ్ద్విజాళిసం।
కులుఁడునునై ఘటించెధరకున్శుభమవ్వనలక్ష్మిసంగతిఙ్॥ ౨౩౬.

టిప్పణము.

మాధవుఁడు = విష్ణువు—వసంతుఁడు—అసార=బలహీనులయిన—ఎండిన, పలాశ = రాక్షసులు—ఆకులు. (పత్రేపలాశంహారితే రాక్షసేకింశుకేపుమాఙ్, నానా.) మహాబలుఁడు = విశేషబలవంతుఁడు—వాయువు, అతను = మన్మథుఁడు—అధికమైన. సుపర్ణ=గరుడుఁడు—మంచియాకులు. సుమనః = దేవతులు—పుష్పములు ద్విజ = బ్రాహ్మణులు—పక్షులు.

చ॥ సలలితనూతనార్తవలసద్రుచియౌవనరేఖఁబొల్చెఁగొ।
మ్మలనలరించెఁబల్లవసమాజములామనినంచుమించునా।
సలలితనూతనార్తవలసద్రుచియౌవనరేఖఁబొల్చెఁగొ।
మ్మలనలరించెఁబల్లవసమాజములామనిఁజిత్రవైఖరిఙ్॥ ౨౩౭.

టిప్పణము.

నూతనార్తవ = క్రొత్త సమర్తసంబంధమగు—నూతనపుష్పములు (ఆర్తవంస్త్రీరజః పుష్పమృతుసంబంధినిత్రిషు) నానా—లసద్రుచి యౌవనరేఖ = ప్రకాశించుకాంతిగల తారుణ్యవైఖరి—ప్రకాశించుకాంతిగల వనరేఖ. కొమ్మలు = స్త్రీలు—శాఖలు. పల్లవ= చిగురు—విటులు.

ఉ॥ మాలతియోస్తుశశ్వదసమానసముత్కలికాప్రవాళయుం।
లాలితచిత్రపత్రసమలంకృతయుఙ్ విలసద్విలోలభృం।
గాలియునై తదీయనికటాంచితకాంతదృఢానుషంగము।
ద్వేలతఁగాంచిమించెవనవీథిమధూజ్జ్వలలీలఁగ్రాలుచుఙ్॥ ౨౩౮.

టిప్పణము.

మాలతి = యౌవన స్త్రీ—జాజితీగె—రాగ = అనురాగము—రక్తము. ఉత్కలికా = శంకానూయాది సంచారిభావములు—మొగ్గలు—ప్రవాల = నిడుదవెంట్రుకలు—చిగురు—“వాలఃకచే శ్వాదిపుచ్ఛె హీజేరేతు నపుంసకం—నానా.” చిత్రపత్ర = చిత్రితమకరికాది పత్రములు—విచిత్రములగు నాకులు. భృంగ = ముంగురులు—తుమ్మెదలు. “భృంగస్త్వళిని ధూమ్యాటెషిద్గేభృంగంతు తుంతరే” నానా—కాంత = ప్రియుఁడు—తియ్యమామిడిచెట్టు. అత్రముకూచ్చత్రావత్రైల కాంతఃపిండపులశ్చనః. అభిదానరత్నమాల. ప్రేంకణపుఁజెట్టు—(కాంతంచారా.స్త్రీతురయోషి త్ప్రియంగావుపతేపినా.) నానార్థరత్నమాల. మధు = మద్యము—తేనె.

క॥ ఇలవెల్లెడమధుసంగతి । నలరనిఘనతరులుగలుగుటరిదివినుముకా।
వలనతిముక్తమునివ్రజ । మలఘుతపోవర్షనాప్తినలరుకతమునఁ॥ ౨౩౯.

టిప్పణము.

మధుసంగతి = మద్యసహవానము = మద్యపానము — వసంతయోగము. ఘనతరులు = గొప్పవారు—గొప్పవృక్షములు. అతిముక్త = మిగులముక్తులగు—పువ్వులగురువింద. ముని = యతులు—వృక్షవిశేషము. (మునిర్వృద్ధద్రుమర్షిషు) నానా. తపోవర్షనాప్తి = గ్రీష్మకాలాధిక్యప్రాప్తి—తపస్సుయొక్క—తీణగలిచే. (ఉష్ణఉష్ణాగమస్తపః) అమరము. అలరు = సంతోషించు—పుష్పించు.

క॥ లోలరసాలోజ్జ్వలసుమ । మూలనిలీనాళితతివిమోహకమారా।
భీలశరపుంఖలిఖితవి । శాలాక్షరపంక్తియుచువిచారము నెఱపెఁ॥ ౨౪౦.
క॥ వృంతవినిర్గతవికచల । తాంతాంతద్విపరగుంజదళిశింజితమ।
త్యంతమునుగంతుధాటీ । సంతతశంఖారవంబుసదృశవహించెఁ॥ ౨౪౧.

చ॥ అరుణవధూజనాభినవయావకపంకకృతారుణాంకసూ।
పురరణితాతిమార్దవవిభూషితపాదపయోజయోగభా।
క్స్వరుచిరపల్లవప్రసవశోభితరాగమశోక మొప్పెనా।
వరతరుణీవిమోహపరివర్ధితరాగముఁబూను కైవడిన్॥ ౨౮౨.

టిప్పణము.

యావక = లత్తుక, పంక = బురద. రణిత = మ్రోయుచున్న, అశోకము = మోదుగుచెట్టు.

శా॥ ఈషన్మ్లానత్వవికాసభాసివకుళాహీనప్రసూనాతిసం।
తోషాపాదకసౌరభోత్తమమధుస్వాదుప్రక్రియన్మించెన।
ద్దోషాభూషితవక్త్రసంభరితమాధుర్యోల్లసత్సీధుగం।
డూషప్రాప్తిసముల్లసత్పరిమళాటోపభ్రమాపాదియై॥ ౨౮౩.

టిప్పణము.

వకుళ=పొగడచెట్టు. స్వాదు=ఇంపైన. సీధు=మద్యము. గండూష=పుక్కిలి.

ఉ॥ శ్రోణిరహించె నెంతయును గుంజదమందమిళిందబంధుర।
శ్రేణివినీలకాంతిపరిచిహ్నితదివ్యధగద్ధగన్మహా।
శోణశిఖాంచితంబగునశోకగుళుచ్ఛము మన్మథార్ధని।
ర్వాణచితానుమాపపరివర్ధితసర్వజనానుతాపమై. ౨౮౪.

టిప్పణము.

గుళుచ్ఛము = పుష్పగుచ్ఛము. అర్ధనిర్వాణ = సగముకాలిన. చిత = కాష్ఠము.

ఉ॥ రాజిలెనాసవార్థవిచరన్మధుపాశ్రితఫుల్లమల్లికా।
రాజివసంతసంక్రమణరాజితసవ్యలతాంగనావరి।

భ్రాజిమహేంద్రనీలయుతభవ్యసితాసితకాంతిసంపదు।
త్తేజితతారహారవరదివ్యకళాయతినద్భుతంబుగాఁ॥ ౨౮౫.

టిప్పణము.

ఆసవ = తేనె, తారహార = ముత్తెపుసరము.

చ॥ విరహిజనప్రభంజకుఁడువీఁడుమారుఁడుశూరతస్మరో।
త్కరములుసానవెట్టనధికంబుగడంబుననెత్తుపాంథభీ।
కరఖరశాణచక్రములకైవడిఁజూడఁగనొప్పెనాగకే।
సరవికచప్రసూనములుసారసమీరవిలోలముల్వనిన్॥ ౨౮౬.

క॥ మహివిరహిహృదయమత్స్య। గ్రహణోత్సుకమన్మథప్రకల్పితబహుదు।
స్సహపాలావలులోయన। మహితములగుపాటలీసుమంబులువెలసెన్॥ ౨౮౭.

టిప్పణము.

పాలావలి = మత్స్యములఁ బట్టుటకు నిర్మింపఁబడిన సాధనవిశేషము. (కోడము.)

వ॥ మఱియు నవ్వసంతసమయంబు. (1) విజృంభమాణసహకారకోరక నికురుంబనిపతిత మధుకరమాలామదకలఝుంకారహుంకారజనిత పథికజ్వరంబును. (2) కోమలమలయమారుతోద్ధూత చూతప్రసవరసాస్వాదకషాయ కంఠకలకంఠ కుహూకుహూరావభరిత సకలదిఙ్ముఖంబును. (3) వికచకమలషండనిలీయమాన మత్తకలహంససకులకోలాహల ముఖరితసరోవరనివహంబును. (4) పరభృతఖరత్రోటిపాటితపాటలీకుట్మలపటలవివర వినిర్గతమధుధారాసారశీకరనికరసమారబ్ధ దక్షిణసమీరణమారవారణప్రణీతపథిక వధూహృదయంబును. (5) దుష్కులుని భాతిజాతిహీనంబును. (6) రావణునిపోల్కి నాపీతలోహితపలాశశతసంసేవ్యమానంబును. (7) రాజచంద్రునిమహిమసమృద్ధకువలయంబును. (8) వాస్తవికునివలె వర్ధితసుఖాసంబును. (9) సత్కవికావ్యప్రబంధంబు క్రియఁ ననవబద్ధతుహినంబును. (10) సత్పురుషుని మాట్కిదోషానుబంధరహితంబును. (11) కైవర్తునిచాట్పున బద్ధరాజీవోత్పల జాలంబును. (12) సమృద్ధకాసారసార్థంబు లాగున నానందితమరువకంబును. (13) దేవేంద్రుని విధంబున నింద్రా

ణీయరుచిరంబును. (14) మహీధరుని పొలుపున నధరీకృతదమనకంబును. (15) సిద్ధప్రభావంబున నామ్లానసుభగంబును నైరయొప్పు నకాల్యంబున (16) గంధర్వకేళీలంపటలాటీలలాటతటలులితాలకధమ్మిల్ల భారకుసుమపరిమళ సమృద్ధమధురిమగుణంబును. (17) కామకలాకలా పనిపుణకర్ణాటక సుందరీసుందర స్తనకలశ యుగళఘుసృణఘూళీపటలపరిమళామోదభరితంబును. (18) రణరణకరసితాపరాంతకాంతాకుంతలోల్లసితసంక్రాంతపరిమళమిళితాళిమాలామధురఝుంకార ముఖరితనభస్థలంబును. (19) నవయౌవనోద్ధత కేరళీకపోలపాళీపత్త్రాళీపరిచయ చతురంబును. (20) చతుష్షష్టికళావిదగ్ధముగ్ధ ముఖరమాళవీనితంబబింబసంవాహన సుభగంబును. (21) సురతపరిశ్రమ పరవశాంధ్రపురంధ్రీనిరంధ్రపీనపయోధరభారనిదాఘజలకణనికరశిశిరంబును నగు మలయమారుతంబు సర్వజనాహ్లాదకరంబుగ వీచుచుండె నప్పుడు.

టిప్పణము.

---

(1) నిపతిత=వ్రాలిన ; కల=అవ్యక్తమగు ; పథిక=విరహి.

(2) ఆస్వాద=త్రాగుట ; కషాయ=ఒగరుగల.

(3) షండ=సమూహము, నిలీయమాన=వ్రాలుచున్న.

(4) పరభృత=కోవెల, క్రోట=ముక్కు. పాటిత=చీల్పఁబడిన, పాటలి=కలిగొట్టుచెట్టు సమారబ్ధ=చర్చిత, క్వణిత=గానము చేయఁబడిన.

(5) జాతిహీనము=కులహీనము—మాలతీకుసుమములు లేనిది.

(6) ఆపీత=విశేషించి త్రాగఁబడిన, లోహిత=రక్తముగల. పలాశ=రాక్షసులు. ఆపీత=ఈషత్పింగళలోహిత వర్ణముగల, పలాశ=మోదుగుచెట్టు.

(7) కువలయ=భూమండలము—నీలోత్పలము.

(8) వాస్తవికుఁడు=వాస్తునిర్మాణపరుఁడు, (వాస్తువు=గృహము)—వర్ధితసుఖాశము = వృద్ధిచేయఁబడిన సుఖమందలి యాశఁగలది—ఖ=ఆకాశము—ఆశా=దిక్కులుగలది.

(9) అనవబద్ధ=విడువబడిన—తుహినము=అప్రయుక్త ప్రయోగములుగలది.

(10) దోష = పాపములయొక్క—అనుబంధము సంబంధము—దోషా = రాత్రులయొక్క—అనుబంధం=దైర్ఘ్యం.

(11) కైవర్తుఁడు=చేపలఁబట్టు బెస్తవాఁడు—జాలికుఁడు, రాజీవ=మత్స్యవిశేషము—కమలము—ఉత్పల = మత్స్య విశేషము—కలువ — (రాజీవమబ్జే రాజీవో మృగే మత్స్యే—నానా.) (ఉత్పలశ్శకులశ్చాలో రాజీవో మద్గురస్తిమిః—కోశము.)

(12) సమృద్ధ=ప్రవృద్ధము—కాసార = సరస్సు—సార్థం = సమూహము—మరువక = మరువము—మరు = నీళ్లులేనిప్రదేశములయందలి—బకము=కొంగలుగలది (సబలకభేదము)

(13) ఇంద్రాణి=శచి—రుచిర = కామరము,—వావిలిచెట్టు—రుచిర = మనోజ్ఞము. ఇంద్రాణీ స్యాత్సిందువారే పౌలోమీరతిబంధయోః—నానా.

(14) అధరీకృత = అణచఁబడిన—దమనకము—శత్రువులుగలది—దవనముగలది.

(15) షిద్గ = శృంగారి—అమ్లాన=హర్షయుక్తుఁడు—అమ్లానవృక్షవిశేషము—సుభగ = సుందరము.

(16) లంపట = లాలస = ఆయాసపడినది—లులిత = చెదరిన—వ్రాలిన—ధమ్మిల్ల = కొప్పు—సమృద్ధ=వృద్ధి చెందిన.

(17) కామకళా=కామశాస్త్రంబు—కలాప = సమూహము, ఘుసృణ=కుంకుమపువ్వు.

(18) రణరణక=ఉత్కంఠ = మిగులననుట, రసిత=ధ్వనిచేయు—అపరాంత = పశ్చిమదిగంతము—సంక్రాంత-కూడిన—ముఖరిత – మ్రోయుచున్న.

(19) పత్రాళీ=మకరికాపత్రసమూహము.

(20) సంవాహన=సంమర్దనం = పిసుకుట.

(21) నీరంధ్ర=దట్టమగు—నిదాఘజల=స్వేదోదకము—శిశిర=చల్లని.

సీ॥ సారశీతలవారిపూరకాసారోర్మివారశీకరభాక్సమీరమగుచు।
వానతాగలతావితానసంపుల్లప్రసూనకామోదనిదానమగుచు।
రామణీయకగృహారామరామాళ్యవిరామగానరవాభిరామమగుచు।
నాతతసౌఖ్యప్రభూతసంతతముదానీవృతభూతలజనవ్రాతమగుచు।
గీ॥ దోఁచెగుసుమరజోధూళిధూసరంబు । బహుళకలకంఠకలకంఠభాసురంబు।
వాసనావాసకేసరకేసరంబు । మీసరంబగుమధుమాపవాసరంబు॥ ౨౪౮.

టిప్పణము.

కేసర = పొగడచెట్టు—సురపొన్న—చెట్టు—ధూసరము = బూడిదెవర్ణముగల— వాసనావాస = పరిమళస్థానములగు.

క॥ ఆరామవిభుఁడుసఖీనము । దారామువినుపింపనిజనుతాహృదయాభి।
ప్రాయంబుఁదెలిసియొకసదు । పాయముఁజింతించెభిన్నభావుండగుచున్॥ ౨౪౯.

క॥ ధరణిం గలరాకుమారుల । సురుచిరరూపముల నెల్ల సుందరి యొకచోఁ
బరికింపఁ బొరయుబహుని । ర్భరమోహోత్సాహవివశభావము మదికిన్॥ ౨౫౦.

క॥ తరుణియుపశోకనివలచిన । వరపరిణయవాంఛ మదిన వారణఁ బొడమున్।
గరమిదియు కార్యమని తా । ధర నెల్లెడలన్ స్వయంవరము చాటింపన్॥ ౨౫౧.

సీ॥ లాటగాంధారకర్ణాటసౌరాష్ట్రవరాటనాటాంధ్రాధిరాజవరులు।
వంగకాశ్మీరకళింగకోసలకేరళాంగబంగాళధరాధిపతులు।
చోళమాళవమళయాళపాంచాలనేపాళగౌళావనీపాలమణులు।
వత్ససాల్వావంతికుత్సబర్బరసింధుమత్స్యతురుష్కాభిమానధరులు।
గీ॥ భోజఘూర్జరకుకురుకాంభోజవిభులు । కొంకణోత్కలటెంకణక్షోణివరులు।
బహుళరథదంతితురగసద్భటులు గొలువ । వచ్చి రచటికి వేవేగ నిచ్చ నలరి॥ ౨౫౨.

సీ॥ గంభీరరుచిసముజ్జృంభితమణిశాతకుంభకుంభస్తంభసంభృతంబు।
చీనిచీనాంబరశ్రేణికామాలికాకాండవితానాభిమండితంబు।
ఘనసారమృగనాభికాసాంకవామోఘఘుమఘుమాయితగంధగుంభితంబు।
కామనీయకతరలాస్యకామినీగాయినీరమ్యవీణాగానరంజితంబు।
గీ॥ బహుళయంత్రవిచిత్రాతిబంధురంబు । రత్నపాంచాలికారాజిరాజితంబు।
సకలరాజాధిరాజాళిసంకులంబు । నగు స్వయంవరమంటపమల రెనపుడు॥ ౨౫౩.

టిప్పణము.

శాతకుంభ = బంగారు, చీనిచీనాంబర = చీనా కొచ్చింజైనా దేశములబట్టలు; వితాన = మేలుకట్టు, సాంకవ = పునుఁగు, లాస్యకామినీ = నట్టువస్త్రీలు, గాయినీ = సంగీతముపాడుస్త్రీలు, పాంచాలికా = బొమ్మలు.

క॥ పరికలితనందిఘోష । స్ఫురితంబై రాజసభ వసుంధర బహుని।
ర్భరపార్థసమరధారుణి । కరణిం గననొప్పె నపుడు కడుచిత్రగతిన్॥ ౨౫౪.

టిప్పణము.

నందిఘోష = అర్జునునిరథము. వందిజనులధ్వని (వందిమాగధవంశజ్ఞా వందిమంగళపాఠకాః॥ (కోశము.)

క॥ ఆరాజసభారంగము । భూరిసురాజోపహారభూషితమగుటన్।
వీరనృపాస్థానముగతి । ధారుణినొప్పారెఁగడుసుదారప్రభలన్॥ ౨౧౫.

టిప్పణము.

రాజోపహార=రాజయోగ్యములగు కానుకలు. ఉపహార=ఉపాయనము, (కానుక) సామగ్రి—ర. ల. వర్ణములకభేదమగుటచే లాజోపహారభూషితమని స్వయంవరమంటప పరమున.

క॥ బహుళవితానోజ్జ్వలమై । మహితంబగుదాపసాశ్రమంబనవలరెన్।
బహుసుమనోవిలసితమై । మహినాసభతనరెస్వర్గమాన్యంబగుచున్॥ ౨౧౬.

టిప్పణము.

వితాన = యజ్ఞము—(మేలుకట్టు. [ఉల్లోచము] చందువా) "వితానస్త్రక్రతూల్లోచా వితానంత్రిషుతుచ్ఛకః" కోశము. సుమనః = దేవతలు—పుష్పములు.

క॥ పరిదగ్ధదహ్యమానా । గరుమహిషాక్షాదిదివ్యగంధద్రవ్యో।
త్కరధూపధూమసౌరభ । భరభరితంబగుచునాసభాస్థలివెలసెన్॥ ౨౧౭.

టిప్పణము.

అగరు = ధూపద్రవ్యవిశేషము. మహిషాక్ష = గుగ్గిలము.

సీ॥ అంగీసదాభంగసంగీతరాగప్రభంగీతరంగాభిభాసురంబు।
లాటీమహామోఘవీటీకలితనవ్యపాటీరవాసనాబంధురంబు।
చోళీపృథూరోజపాళీధృతప్రసూనాళీలసత్సౌరభాంచితంబు।
భోజీవలన్మాళిందాజీవవరకర్ణరాజీవపరిమళభ్రాజితంబు।
గీ॥ మాళవీకేరళీతనుమహితమలయ । జప్రకృష్టతమామోదసంభ్రమంబు।
విసరెనానభవపుడలవీరమార । వారణంబుమందసమీరణంబు॥ ౨౧౮.

టిప్పణము.

ప్రభంగీ = పరిపరివిధములు, వీటీ = తాంబూలము, వలత్ = సంచరించుచున్న, మిళింద=తుమ్మెద, ఆజీవ=ప్రాణప్రాయమైన, మలయజ=పచ్చకర్పూరము. మారవారణ=మన్మథగజము.

ఉ॥ అంత సభాముఖంబునమహారణవీరభటాభిరక్షిత।
ప్రాంతచరత్సఖీజనకరప్రచలద్బహుచామరానిలా।
త్యంతవిలోలకుంతలసమంచితయైయలరాజకన్యసం।
క్రాంతవిశేషభూషణవికాసవిభాసితరూపరేఖతోఁ॥ ౨౪౯.

ఉ॥ మంగళవాద్యఘోషములుమండితవిప్రవధూకులాంగనా।
మంగళగీతినాదములుమానితరాజపురోహితోక్తస।
న్మంగళమంత్రరావములుమాగధకీర్తితమాననీమహా।
భంగగుణస్తవధ్వనులుబాషగతింబెరయన్ క్రమంబునన్॥ ౨౫౦.

శా॥ చంచత్కాంచనరత్నశోభితఘనస్తంభాదికంబుస్మహో।
దంచత్పుష్పఫలాదిశాఖిలశుభద్రవ్యోజ్జ్వలంబున్సదా।
కించిత్సౌరభధూపదీపవిసదాకీర్ణంబునై మించుస।
న్మంచంబంచితరీతి నెక్కెనయనానందంబుఁగావించినన్. ౨౫౧.

ఉ॥ మాళవకేరళాధిపులుమత్స్యశకాంగకళింగవంగబం।
గాళతురుష్కభూవిభులుగౌళవిదేహవిదర్భచోళనే।
పాళకురుక్షమావరులుపాండ్యపుళిందవరాటలాటపాం।
చాళమహీధవుల్ సరయసంభ్రమసంభరితానురాగులై॥ ౨౫౨.

సీ॥ (1) సమధికరూపానుసారప్రవృత్తులైయాఖేటకాసక్తులనఁగఁబరగి।
(2) తవిలితధాగతధ్వంసనోద్యుక్తులైయువనిమీమాంసకులనఁగఁబరగి।
(3) అమితమారప్రవృద్ధాశావిశాలురైశారదదినములసరణిఁబరగి।
(4) ప్రకటకార్తస్వరప్రకలితులైకడునతులితహేమాద్రులనఁగఁబరగి।
గీ॥ (5) సౌరిదిద్రోణశాస్త్రిసూచకులైకర । మపుడుకురుకుమారులనఁగబరగి।
రహిసభాంతరమునరాకుమారకులెల్ల । నలరిరాక్షణముననద్భుతముగ॥ ౨౫౩.

టిప్పణము.

(1) రూప = మృగమును, అనుసార = అనుసరించిన అనఁగా వెంటనంటిన, ప్రవృత్తులు = ప్రచారముగలవారు. ఆఖేటక = వేట. రూప = సౌందర్యమును, అనుసార = అనుసరించిన అనగావలచిన—ప్రవృత్తులు = ఉనికిగలవారు. (నడవడి)

(2) తథాగతి = బుద్ధదేవుని - అనగా - బౌద్ధులను ధ్వంసనోద్యుక్తులు. తథాగత ధ్వంసనోద్యుక్తులు = యెటువచ్చినవారినటు—అనఁగా-కార్యాకార్య—సమయాసమయములఁ జూడక—చంపనుద్యుక్తులు. అథవా—తమవంటివేషములనుధరించివచ్చినవారుగాని-తామేకార్యమునకుగానువచ్చిరో ఆదేకార్యముగూర్చి వచ్చినవారు గాని. తథాగతులు—రాజులు తాము తాము వానవదత్తను స్వీకరించువలెనను వాసక్తితో నితరులను చంప నుద్యుక్తులైరనుట.

(3) ఆశా = దిక్కు—వాంఛ.

(4) కార్తస్వర = క = కుత్సితమగు — ఆర్త = పీడితమైన = స్వర = ధ్వనిచేత—ప్రకలితులు=కూడినవారు. (క=కుత్సితము - కాపథమునందువలె)—బంగారు.

(5) ద్రోణ = ద్రోణాచార్యులయొక్క—శాస్త్రం = శస్త్రసమూహము. ద్రోణ = కాకులయొక్క—శాస్త్రం = అనగా శకునశాస్త్రం—రాజులు శకునములు చూచుకొని రనుట.

క॥ మానవనాథులుపాండవ । సూనులుగతినలరిరరసి మాడఁగ నతితా।
నూనవిహితాక్షహృదయా । జ్ఞానహృతక్షములుదివ్యచక్షులునగుచుఁ॥ ౨౬౪.

టిప్పణము.

విహిత = విశేషహితమైన—హితముకాని—అక్షహృదయ = జూదము—అక్ష = ఇంద్రియము—హృదయము—మనస్సు—హృతక్షములు=అపహరింపఁబడిన భూమిగలవారి-పోఁగొట్టుకొనఁబడిన తాలిమిగలవారి—దివ్యచక్షు = అజ్ఞానుఁడు—సుగంధద్రవ్యవిశేషము-పార్థాత్మజ్ఞానినోరపి—శ్లోకము.

క॥ పరనృపసంహారణోద్యమ । సరభసులనఁదనరిరపుడుస్వబలార్థివిని।
ర్భరహృదయులగుచుధరణీ । ధరసూనులు మాడనద్భుతంబుగనచటఁ॥ ౨౬౫.

టిప్పణము.

స్వ = తమయొక్క—బల = సైన్యములయందు—అర్థి = ఇచ్ఛగలవారు—వాసవదత్తకొఱకు నితరరాజులతో యుద్ధము చేయను తమతమ సైన్యములను బిలువనిచ్చించిన వారైరనుట—సు = సుందరియగు—అబలా= స్త్రీయగు వాసవదత్తయందు—అర్థి=కోరికగల.

గీ॥ భూపవరులువిశ్వరూపావలోకన । జనితమగుచునింద్రజాలచిత్ర।
మైనప్రత్యయమునవలగుచునాసభ । ధార్తరాష్ట్రులనఁగఁదనరిరపుడు॥ ౨౫౬.

టిప్పణము.

విశ్వరూప=కృష్ణమూర్తియొక్క విశ్వరూపమును—అవలోకన=చూచుటవలన—జనిత = కలిగిన—ఇంద్రజాల=మాయయను—చిత్రమైన=అద్భుతమైన—ప్రత్యయం=జ్ఞానం. వి=పక్షిని—శ్వ = కుక్కను—రూప = మృగమును—అవలోకన = చూచుటవలన — జనిత=కలిగినది. ఇంద్రజాల = ఇంద్రజార = శచి (జ. ద. వర్ణములకును—ర. ల. వర్ణములకును నభేదము.) శకునములు జూచుటవలన గలిగినదియును—శచీదేవిని స్మరించుటచే నద్భుతమైనదియును—నగు జ్ఞానము కలవారైరనుట—స్వయంవరములయందుఁ గలుగు కలహములను శచీదేవి పోఁగొట్టుచున్నదను సంప్రదాయము గలదు కాన కొందఱు రాజకుమారులు—వాసవదత్తకొఱకు యుద్ధములు గలుగునో—యేమో. అను శంకతో శకునములు చూచుకొని, తన్నివారణార్థము శచిని స్మరించిరనుట—

గీ॥ తవిలిసాంవత్సరికఫలదర్శనులును । సుశకునశ్రావకులును నైసారిదిరాకు।
మారులలరిరిపరికింపమహితఖంజ । నాభులును వ్యాధసన్నిభులగుచునచట॥ ౨౫౭.

టిప్పణము.

సాంవత్సరికఫలదర్శినులు=జ్యోతిష్కులచేఁ జెప్పఁబడు ఫలములను జూచువారు. సంవత్సరసమాప్తికి పూర్వమందు కలుగబోవు ఫలములను చూపునవి— ఖంజన = కాటుక పిట్టలు కాటుకపిట్టల గమనాగమనముల నాలోకించుటచే సంవత్సరఫలము తెలియవచ్చునని వాడుక.—

శకునశ్రావకులు = పక్షులనువంచించుటకుగాను దీముపిట్టలను బలుకఁజేసి వినువారు—వ్యాధులు = వేటకాండ్రు—శకునములు వినువారు.

క॥ క్షితిభాస్వద్దర్శనమీ । లితులై కుముదాకరములలీలసమస్త।
క్షితివరులుబోలిచిరాసభ । నతిమోహంవిలోభమాత్మనలముఁగలఁగుచుఁ॥ ౨౬౮.

టిప్పణము.

భాస్వత్ = సూర్యుఁడు—ప్రకాశించువాఁడు.

క॥ కరమధరీకృతులయ్యును । స్థిరులైగాసుతులుపరవశీకృతనిజని।
ర్భరదేహస్థితిఁదనరిరి । పరమాద్భుతరసనిమగ్నభావములలరఁ॥ ౨౬౯.

టిప్పణము.

అధరీకృతులు = భూమిగాఁ జేయఁబడనివారు—భూమిగాఁ జేయఁబడనివారు—స్థిరులగుట సిద్ధించదు—తిరస్కృతులు.

ఉ॥ ధారుణినాథులిట్లువివిధంబులమారవికారమాత్మల।
న్నారెఁగలంపనుండుటలుచయ్యనవాసవదత్తగాంచిదు।
ర్వారవిరక్తభావముధ్రువంబుగనూల్కొనఁదత్క్షణంబక।
ర్ణీరథమట్టెడిగ్గిరమణీయగృహాంతరసీమకేగినఁ। ౨౭౦.

టిప్పణము.

మారవికారము = మోహవికారము. విరక్త = వైరాగ్యము—ఇచ్ఛలేమి. కర్ణీరథ= మంచము = మంచె.

ఉ॥ భూపకుమారకుల్గరముపొంపిరివోయెడుమోహకోపసం।
తాపవికారముల్సముచితంబుగనాత్మలదాఁచిలేశముం।

దోఁపఁగనీకసత్కృతులనూనముగాఁగనియేగిరెల్లసే।
నాపరివారముల్దముఘనంబుగఁగొల్పఁగనంతినిచ్చటన్ ॥ ౨౭౧.

టిప్పణము.

బొంపిరి = పూర్ణము. సత్కృతులు = మర్యాదలు = పూజలు. సముచితంబుగ = యుక్తమగునట్లుగ.

ఉ॥ వింతగనాఁటిరాత్రి పృథ్వీవరనందనగాఢనిద్రన।
భ్యంతరసీమనున్నసమయంబున స్వప్నమునందుఁగాంచెన।
త్యంతముదంబెలర్పఁగ జయంతివసంతిలతాంతకుంతసం।
క్రాంతవిలాససాంద్రునినొకానొకరాజకుమారచంద్రునిన్ ॥ ౨౭౨.

శా॥ ఆరాజేంద్రునిరూపసౌష్టవము రామాకర్షణప్రౌఢివి।
స్ఫారస్వర్ణమృగప్రభం దనరు నాసత్యాత్మునుద్యన్నహో।
శూరత్వంబురు సత్త్వసంకలితతేజోయుక్తినత్యంతము।
ర్ణోరాశిప్రతిమానవైఖరిఁ సదాలూఢస్థితిన్బొల్పగున్ ॥ ౨౭౩.

టిప్పణము.

రామా = రాఘవుఁడు—స్త్రీ. సత్త్వ = బలము—జంతువులు. అర్ణోరాశి = సముద్రము.

చ॥ అతఁడుకుహూముఖంబుగ తినంచితహారిసుకంఠవిభ్రమో।
న్నతిఁగడుమించు నెంతియుఘనాఘనవైఖరిభూరిభూజనా।
హితకరకప్రభాయతిరహించుసముజ్జ్వలితాంగదోఃపశో।
భితవిభవాప్తివాలిరుచిఁ బెంపువహించుసమంచితంబుగన్ ॥ ౨౭౪.

టిప్పణము.

కుహూముఖము = కోకిల; హారిసుకంఠవిభ్రమోన్నతి = మనోజ్ఞమగు మంచికంఠస్వరవిలాసాధిక్యము—హారయుక్తమగు కంఠవిలాసాధిక్యము. ఘనాఘన = వర్షుకాబ్దము;

భూజనాహితకరకప్రభాయతి = భూజనులకు నహితములగు వర్షోఫలములు—భూజనులకు మిగులహితమగు హస్తప్రభ; (ఇచటసావర్ణ్యమునకప్రత్యయము). అంగద = అంగదుఁడను వానరుఁడు—బాహువలయము.

సీ॥ ప్రకటాభిరూప్యకల్పకమూలకందంబు కలితలావణ్యముక్తాఫలంబు।
వైదగ్ధ్యసహకారవాసంతసమయంబు రూఢసద్గుణరత్నరోహణంబు।
బహుదానధర్మసంపత్కోశనిలయంబు కరుణామృతాసారకంధరంబు।
దివ్యయశఃకౌముదీచంద్రబింబంబు చండప్రతాపార్కమండలంబు।
గీ॥ శౌర్యబడబానలామోఘసాగరంబు । మహితవిజయరమాస్వయంవరవరంబు।
గాఁగ నాతనియాకృతిఘనతరాద్భు । తావహక్రియ నలరారు ననుదినంబు॥ ౨౨౫.

గీ॥ అతఁడు చింతామణియను భూపాగ్రగణ్యు । తనయుఁడనియును మఱియుఁ గందర్పకేతు।
నాముఁడనియును నాతి స్వప్నమున నెఱిఁగి । తత్పరాయత్తచిత్తయై తత్తరమున॥ ౨౨౬.

క॥ కనుఁదెఱచి యతనిఁ గానక । కనుమఱలన్మూసి యతనిఁ గానక చింతన్।
వనజేక్షణ శయ్యాగృహ । మున నాతని నరసి యరసి మూర్ఛిలియెంతన్॥ ౨౨౭.

క॥ తెలిసి సకలంబుఁ గలయని । తెలిసి కలం దాను గన్న దివ్యపురుషుని।
గ్గలసి బహుసౌఖ్యరీతుల । మెలసి మనవ్వలపుఁ గదిరి మేనుఁ గగుర్పన్॥ ౨౨౮.

చ॥ క్షితిఁ దనసృష్టికౌశలవిశేషముఁ జూపురతిజ్ఞ గత్త్రయా।
యతిసమవాయరూపపరమాణుగణంబులఁ గూర్చి మంజులా।
మృతరససేచనంబున నమేయనిజానుభవానుభావని।
శ్చితగతి నామహామహుసృజించె విరించి నమంచితంబుగన్॥ ౨౨౯.

క॥ అటు గాకున్న తదీయో । త్కటరూపవిలాసరేఖగల దెధరణిన్।
చ్చుటనయిన నతఁడు నను ని । చ్చుటవలదిన ధన్యనగుదు సర్వవిధములన్॥ ౨౩౦.

మ॥ తిలకింపన్ దమయంతి యా నిషధధాత్రీనాథచంద్రున్ శకుం।
తల దుష్యంతమహేంద్రు చంద్రమతి నిత్యంబు స్హరిశ్చంద్రు మై।
థిలి ధన్యాత్ముని రామచంద్రుఁ గడుఁ బ్రీతిం గోరుటల్ సారెని।
ప్ఫలమంచున్మది నెంతు నన్నతఁడు సంభావించి చేపట్టినన్॥ ౨౩౧.

మ॥ రతికందర్పవిమోహనుస్గనుట వ్యర్థంబంచు భావింతు సం।
తతమున్ రోహిణి చంద్రుఁ బొందుట నిరర్థంబంచు నూహింతు స।

మ్మతిపౌలోమిపురందరున్వలచి ప్రేమన్ గోరుటెన్నన్ వృథా।
స్థితి యంచున్మది నెంతు నాకతఁడు ప్రీతిం జిక్కునే జొక్కుచున్॥ ౨౮-౨.

మ॥ అనిచింతించుచుముక్తరాగ్నికణమధ్యస్పష్టస్థితిం గాంచురీ।
తినితాంతాంతికదావపావకసముత్థితప్రజ్వలజ్జ్వాలికా।
భినివేశస్థితి గాంచుభాతివిరహాభివ్యక్తసంతాపతీ।
ప్తనిజాంగస్థితిఁ గాంచి కామినిపవదీప్తశ్వాసనిశ్వాసయై॥ ౨౮-౩.

టిప్పణము.

ముక్తరాగ్ని=తుసాగ్ని—ముక్తరమనఁగా నుమక.

ఉ॥ లాలితమందమారుతములన్వలయోగ్రసమగ్రపావకా।
ఖిలశిఖాపరంపరలు పేర్చితకుగ్గబళింపసుక్కుచున్।
వ్రాలివసంతకాలసుమరాజిరజోజలరాశిమున్గుచున్।
దేలికఠోరమారశరతీవ్రతకుగ్గడుసోలితూలుచున్॥ ౨౮-౪.

చ॥ ప్రసవదసప్రమత్తమధుపవ్రజమంజులగుంజితంబులు।
ల్లసితరసాలసాలకిసలగ్రసనవ్యసనైకకోకిల।
ప్రస్మృమరగీతముల్మధురపక్వపలప్రకరప్రసారలా।
లసశుకశారికాకలకలంబులు వేమరునొవ్వఁజేయఁగన్॥ ౨౮-౫.

ఉ॥ వావిరికేళికాకాగృహావిపర్ధతలాలితనవ్యమంజులా।
రావసముల్లసద్బహుళరాజమరాళమయూరకీరపా।
రావతముఖ్యముల్ హృదయరంజకభావజమంత్రతంత్రసా।
ఖ్యావహలీలలంగనుటలారసియాత్మవిరాళిమించఁగన్॥ ౨౮-౬.

క॥ అలరాజన్యకుమారకు। లలితాంచితరూపరుచివిలాసముతనహృ।
త్ఫలకలిఖితంబుగతిని। శ్చలముగమదినిగళితంబుచాటున్వమఱియుఁన్॥ ౨౮-౭.

టిప్పణము.

హృత్ఫలకలిఖితము = హృదయమను పలకయందు వ్రాయఁబడినది; నిగళితము = శృంఖలాబద్ధము.

శా॥ ఉత్కీర్ణంబును ప్రాణమిశ్రితము ప్రత్యుప్తంబుసంకీలితం।
బుత్క్రాంతరమర్మసంగతిముమాంసోపేతిమంగాంగకం।
చత్కీలాలయుతంబుశల్యగతమజ్జాసంప్రయుక్తంబునై।
యుత్క్రాంతస్థితిఁదోఁచినస్మరుగువమోహాస్వాదవిభ్రాంతయై॥ ౨౮౮.

టిప్పణము.

ఉత్కీర్ణము = విభక్తము. ప్రత్యుప్తము = ఆరోపితము. సంకీలితము = శంకుబద్ధము— మేకుచే బిగింపఁబడినది. కీలాలము = రక్తము. మజ్జ=ఎముకలలోని క్రొవ్వు.

క॥ అధికోన్మత్తయుమూకయు । బధిరయునంధయునుశూన్యభావయునగుచుఁ ।
విధువదనఘూతిబాధత । విధముననలరారెవిరహవేదనకడిమిఁ ॥ ౨౮౯.

సీ॥ తూగురాగార్ణవాస్తోకతరంగప్రకంపితాంగాంగియైకదలుకరణి।
నిల్పుదర్పకబాణనికరకీలితగాత్రవల్లియుస్థిరవృత్తిపఱులుకరణి।
పఱచుశ్వాంగారాభిభావనావిషురసప్రాప్తభయార్తయైపారుకరణి।
వ్రాలునాతతశితివాతిహృత్ప్రాణజాలయైధారుణిఁగూలుకరణి।
గీ॥ పొరలునిజతల్పకలితసంఫుల్లహల్ల । కాంచితాంగారకణికలనడలుకరణి।
నేడ్చుకరగతనిధిఁదాఁచునెడమమఱచి । కిరముపిలపించునిదుషేదకరణితరుణి॥ ౨౯౦.

క॥ కలికియిటువిరహవేదనఁ । గలఁగుటఁగనివెసఁదదీయకారణమమరం।
దెలిసిచెలులెల్లనెయ్యము । కలిమిఁశైత్యోపచారికలనాతురలై॥ ౨౯౧.

చ॥ విడివడిమోముదమ్మిపయిఁవ్రేలుసుపేశలకేశపాశము।
న్మడియిడిజాలువారనతిమోముననాఁటుదృగగ్రపూరముల్।
దుడిచితుషారవారివలితుంపరలింపుజనింపనల్లనం।
బడిబడిమేననించికలపంబులలందవెలందినొయ్యనఁ॥ ౨౯౨.

ఉ॥ కల్పితకౌసుమాస్తరణకమ్రమృదూజ్జ్వలహంసతూలికా।
తల్పమునందుఁజేర్చివివిధంబులశైత్యమహోపచారముల్।
సల్పియుఁబుజ్జగించియుఁబ్రసంగవశాగతపూర్వసత్కథా।
నల్పవిచిత్రముల్దెలియనాడియుఁబాడియుదాపమారమిఁ॥ ౨౯౩.

టిప్పణము.

కౌసుమ = పుష్పమయమైన—ఆస్తరణ=రత్నకంబళి—పఱుపు.

చ॥ భగవతిభక్తపాలనకృపామతివల్లననిద్రనిచ్చియీ।
ముగుదను(బ్రోవు మోభువనమోహనకామదయారసాప్తినీ।
మగువను(గావు మోమలయమారుతప్రేమవహించిలేమనిం।
పుగమన(జూడు మోర్వదికభూరివియోగభగానలార్చులన్॥ ౨౯౪.
ఉ॥ భూతములారకీరపరపుష్టమరాళమయూరశారికా।
జాతములారసారమధుజాతమదాంచితచంచరీకసం।
ఘాతములారతామరసకాంచనకేసరకుందకుట్మల।
వ్రాతములారమీరుపరవర్ణిని(బ్రోవరెయేచకర్తృలిన్॥ ౨౯౫.
సీ॥ అమృతోపమస్వాదుతమభక్ష్యసుచిరశాల్యన్నంబుభుజియింపసున్నమయ్యె।
మణిముక్తానేకభూషణదుకూలాద్యలంకారంబు సవరింప(గారమయ్యె।
భరితసుగంధబంధురగంధపుష్పసంభారంబుభరియింపభారమయ్యె।
మసృణసాంకవపంకఘుసృణసంకలితసిందూరంబుతిలకింపదూరమయ్యె।
గీ॥ సారకాసారవారనీహారవారి। పూరమాతప్తతైలాతిఘోరమయ్యె।
నిద్రకక్షుద్రరౌద్రదారిద్ర్యమయ్యె। సతివకక్కటయిట్టి(కనేదిగతియొతెలియ॥ ౨౯౬.

టిప్పణము.

సంభారము=సామగ్రి, మసృణ=చిక్కని, ఘుసృణ=కుంకుమపువ్వు.

క॥ అళులుమధుపములుకోకిల। ములుపరభృతములుసమీరములుగంధవహం।
బులుకాముడుకందర్పుడు। కలికియబలయేమికీడుగానున్నదియో॥ ౨౯౭.

టిప్పణము.

మధుపములు = తుమ్మెదలు—మద్యపానము చేయునవి, పరభృతములు=పికములు—శత్రురక్షితములు ఆనగా శత్రుపక్షులు, గంధవహంబులు = వాయువులు—గర్వముకలవి,

కందర్పుఁడు = మన్మథుఁడు—కుచ్ఛితదర్పముగలవాఁడు, (గురుబాలప్రబోధిక.)

చ॥ అనిచెలులాడు వేళ వనజాయతలోచన కాత్మసంభవుం
డనుపమశీతలానిలశతాంగమునం బరివారయుక్తినా
తనిశితాస్త్రశస్త్రసహితప్రథితప్రకటాట్టహాసభీ
షణగతిఁ దోఁచినట్లయిన సంభ్రమితాత్మకయై రయంబునన్॥ ౨౯౮.

టిప్పణము.

ప్రథిత = ప్రసిద్ధమైన ; ప్రకట = స్ఫుటమైన ;

ఉ॥ కాతరనేత్రమూర్ఛమును గంగని కామిను లెల్ల భీతిఁ జెం
తా తరళాకులాత్మలయి నాగునశీతలవారి నాస్యకం
జాతము మీఁద జల్లి బహువామరవాలనవాతశీతవా
తాతిసహాయభూతి వనజాననఁ దేర్చి యథోచితంబుగన్॥ ౨౯౯.

సీ॥ క్షణమాత్ర మతిచిత్రకనకారవిందసుందరనిమ్నగాపులినస్థలముల
క్షణమాత్రము సుచైత్రగంధవహోల్లసత్కుందళికదళికాకాననముల
క్షణమాత్రము స్నాత్రసారతుషారాంబులలితశీతాంశుశిలాతలముల
క్షణమాత్ర మాచ్ఛత్రసమసహకారచందనతరుచ్ఛాయావితర్దికముల
గీ॥ క్షణము కాసారకేళికాచంక్రమముల । క్షణముడోలావిహారగప్రసక్తగతుల
క్షణము మదనాద్యుపాలంభసంభ్రమములఁ । జెలువ నలరించి యప్పుడా చెలులు చెలఁగి॥

క॥ వాసవదత్తకుహితగతి । భాసిలు కందర్పకేతుభావము తెలియన్
వాసిగఁ బనిచిరి మృదుభా । షాసముచితమాలికాఖ్యశారికనిటకున్॥ 3౦౧.
క॥ అలమాలిక యాశారిక । యుల రాజకుమారిచరితమంతయుఁ దెలియం
దలఁచి యుటనిలిచి తడసితి । నలుగకుమిఁక నొకటిఁ దెలియుమది వినుపింతున్॥ 3౦౨.
క॥ కందర్పకేతుఁడ దెముక । రందుండను సఖుఁడు గొలువ రాజితసుమనో
బృందములనందమగుమా । కందతరుచ్ఛాయ నొప్పెఁగనుఁగొనుమిచటన్॥ 303.
చ॥ అనిశుకమూరకుండుటయు నాధరణీశకుమారుఁ డెంతయు
న్మనమున సంభ్రమంబడర మాలికమాలికమాలికాయుటం

చునుపలుమాఱుఁజీరినగుచుంబెనఁగారికసెత్తిసెత్తియూ।
ర్కొనికొనియాడిముద్దుగొనికోరికలీరికలెత్తనత్తఱిన్॥ ౩౦౪.

ఉ॥ వాసవదత్తఁగూడిప్రతివాసరమున్సుఖగోష్ఠినుండను।
ల్లాసముమీఱనాలలనలాలననిచ్చుఫలోపహారముల్।
గ్రాసమొనర్పనాతికరకంజమునన్నిరతంబుఁబొందవి।
న్యాసముసల్పఁగల్గుటఘనంబగునీసుకృతంబుశారికా॥ ౩౦౫.

చ॥ లలనమనోగతంబునిఖిలంబునుఁదెల్లమునీకుచూడనా।
కలికిమనోనురాగమధికంబుగదాపరికింపనిప్పుడా।
వెలఁదిభరించుమద్విరహవేదనవేడిగదాతలంపనా।
పొలఁతివిమోహదాహమునఁబొక్కఁగదాగణింపనెంతయున్॥ ౩౦౬.

చ॥ నినుఁగననాఁటిఁగన్నకరణిన్మదినింపుజనించెనాకునా।
వనజదళాయతాక్షికడువాడిమిగాడినకంతుబాణము।
ల్దనువడినేచఁగావిరహతాపమునోర్వఁగజాలకెంతయు।
న్వనటమునింగఁబోలునిలువంజనదింకటనేఁగఁగాఁదగున్॥ ౩౦౭.

చ॥ అనిముదమారఁబల్కసమయింబునెంతయుఁజిత్రమైవినూ।
తనమగునీకథాక్రమముదారునమధ్యమలోకవాసులె।
ల్లనుఁగడుసంభ్రమంబుమిగులన్వినఁబల్కఁగడిగ్గివచ్చెనో।
యనవనజార్తబింబమపరాద్రిపయింబొలిచెన్ఘనంబుగన్. ౩౦౮.

వ॥ అప్పుడు. ౩౦౯.

సీ॥ రాజితసిందూరరంజితసురవరాదభ్రసామజకుంభవిభ్రమంబు।
కర్బురఘనగరుత్కలితవాసరతామ్రచూడచూడాచక్రసుందరంబు।
వారుణీరమణీయవారవిలాసినీమణికుండలవిభాసమంచితంబు।
నవనవసంధ్యాభినవ్యసీమంతినీసరసయావకపత్రసన్నిభంబు।
గీ॥ స్ఫుటమహానటపటుజటాచూటపటల । బద్ధవాసుకిఫణరత్నబంధురంబు।
రమ్యముగనొప్పెరహిబహురక్తిమాభి । మండితంబగుమార్తాండమండలంబు॥ ౩౧౦.

టిప్పణము.

కర్బుర = చిత్రవర్ణములుగల (నానార్థరత్నమాల.) తామ్రచూడ = కోడిపుంజు. చూడాచక్ర = కోడిచుట్టు, యావకపత్ర = లాక్షాకృతపత్రరేఖ, మహానట = తాండలేశ్వరుఁడు.

క॥ భువిజనులకద్భుతంబుగ । రవియపుడొప్పెసఁగెనధికరక్తిమకలిమిన్ ।
సవిషాదుండుపరిత్య । క్తవసుండుననగుచుదుర్విదగ్ధునికరణిన్ ॥ 3౧౧.

టిప్పణము.

రక్తిమ = ఎఱుపు; సవిషాదుఁడు = వ్యసనయుక్తుఁడు—మేఘయుక్తుఁడు; వసు = ద్రవ్యము—కిరణములు, దుర్విదగ్ధుఁడు = దరిద్రుఁడు.

గీ॥ వారుణీసంగతస్థితివఱలిభద్రుఁ । గలితరక్తాంశుకస్థితినలరిశాక్య ।
భవ్యసంజ్ఞాభిసంయుక్తిఁబరగిప్రాజ్ఞుఁ । బోలిరవిదోఁచెనస్తాద్రిఁబొలుచునపుడు॥ 3౧౨.

టిప్పణము.

వారుణీ = పశ్చిమదిశ—మద్యము, భద్రుఁడు = బలదేవుఁడు = బలరాముఁడు. రక్తాంశుకము = కాషాయవస్త్రము—ఎఱ్ఱనికిరణములు, శాక్యుఁడు = బుద్ధుఁడు, సంజ్ఞా= ఛాయాదేవి—తెలివి (సంజ్ఞానామ్నిరవేర్జాయాయాం చైతనేప్యర్థసూచనే—నానా.)

క॥ పగలువగఁగులుకునళినీ । మృగలోచనవలచికలసిమెలఁగినకలుషం।
బగలరవిచరమనగమున । భృగుపాతమొనర్చెననగుభిల్లునఁగుంకెన్ ॥ 3౧3.

టిప్పణము.

భృగు = కొండచఱి—భృగుపాతము = కొండ, చఱినుండి దుమికి ప్రాణత్యాగము చేయుట. ఇది దివాసంగమముఁ జేసినవారికి ప్రాయశ్చిత్తము. (భృగురైత్యగురౌశంఖౌ జమదగ్నిప్రపాతయోః—నానా.)

చ॥ మొనసి ప్రచేతసుం డలత్రిమూర్తిమయాత్మకుఁ సూర్యుఁ డానెదు।
ర్కొనవిరచించు నవ్యమణికుట్టిమమండితమండపాంతనూ।
తనపటుపాటలాంశుకవితానవితానము బోలె నెంతయుఁ।
ఘనమగుసాంధ్యరాగ మధికప్రథ నొప్పె విచిత్రవైఖరిన్॥ ౩౦౪.

టిప్పణము.

ప్రచేతసుఁడు = వరుణుఁడు, కుట్టిమ = రత్నఖచితభూమి, వితాన= మేలుకట్టు—సమూహము.

మ॥ చరమాబ్ధి న్వెలసిల్లువిద్రుమలతాసంఘప్రభాజాలమం।
బరకాసారవిఫుల్లహల్లకకలాపస్ఫూర్తి కందర్పపు।
ష్పరథప్రాంచితకేతకచ్ఛలినభస్సౌధాగ్రమాంజిష్ఠసుం।
దరశోభాతిశయంబు నాఁదరె సంధ్యారాగ మప్పట్టునన్॥ ౩౦౫.

టిప్పణము.

కలాప = సమూహము, కూటమి. పుష్పరథము = విహారరథము. మాంజిష్ఠ = హరిద్రాసంబంధమైన.

వ॥ మఱియు నాసంధ్యాసమయంబు. (1) రజోలుఠితోత్థిత కులాయార్థికలహ వికలకలవింకకుల కలకలవాచాలశిఖరంబులగు శిఖరినికరంబులును. (2) వసతిసాకాంక్షంబులగు ధ్వాంక్షంబులును. (3) అనవరతదహ్యమాన కాలాగరుధూపపరిమళోద్గారంబులగు వాసాగారవివరంబులును. (4) దూర్వాంచితతటినీతటనివిష్టగోష్ఠీవిదగ్ధజనప్రస్తూయమానకథాశ్రవణోత్సుకశిశుజన కలకలకరవ్రాత్కూపిత సమృద్ధులగు వృద్ధులును. (5) విరచితకందర్పముద్రులగు క్షుద్రులును. (6) కాముకజనానుబధ్యమానదాసీజనవివిధాశ్లీలవచఃశ్రుతివితసీకృతలగు కామినులును. (7) సంధ్యావందనోపవిష్టులగు శిష్టులును. (8) రోమంథ మంథర కురంగకుటుంబాధ్యాస్యమానప్రమదిష్ఠగోష్ఠీనాగణ్యంబులగు నరణ్యంబులును. (9) నిద్రావిద్రాణ ద్రోణకాకకులకలిల, కులాయంబులగు గ్రామసముదాయంబులును. (10) కాపేయవికలకపికుల, కలిలంబులగు నాశ్రమతరు

నిచయంబులును. (11) నిర్గమవేచ్ఛావికలజరత్తరుకోటరకుటీర కుటుంబికౌశికకులంబులును. (12) విశ్రాంతకథానుబంధప్రవర్తమాన పథికజన గృహాగమ నత్వరంబులగు చత్వరంబులును. (13) సమాసాదితకుక్కుటంబులగు కిరాతజననిష్కుటంబులును. (14) కృతయష్టిసమారోహణంబులగు బర్హిణంబులును. (15) విహితసంధ్యాసమయ వ్యవస్థులగు గృహస్థులును. (16) స్వపతిసంకోచోదంచదుచ్ఛ్రితరకేసరకోటిసుకటకుశేశయోదరకోటరకుటీరకుటిలశాయికంబులగు షట్చరణచక్రంబులునుం, గలిగి. (17) లక్ష్మికరణి స్వయంవరగృహీత పీతాంబరంబును. (18) వారవధూటివిధంబున పల్లవానురక్తంబును. (19) కామినిఁబోలె కాశేయాతామ్రపయోధరంబును. (20) బభ్రువుగలి కపిలతారకంబును నై కనుపట్టినప్పుడు. ౩౧౬.

టిప్పణము.

---

(1) లుఠితము=పొరలినది; కలవింక=ఊరఁబిచ్చుక; శిఖరి=వృక్షము. (2) వసతి=గూడు; ధ్వాంక్ష=కాకి. (3) ఉద్గారము=వెళ్లఁగ్రక్కుట; వాసాగారవివరము=గవాక్షి—కిటికి. (4) దూర్వా = గఱికి; గోష్ఠి = సల్లాపము, విదగ్ధజన = నేర్పరులగువారు; ప్రస్తూయమాన = చెప్పఁబడిన; సమృద్ధులు=ఆఢ్యులు. (5) కందర్పముద్ర = కామచేష్ట. (6) అనుబధ్యమాన = నియమింపఁబడిన; అశ్లీల = శిగ్గులేని; విరసీకృతులు = అసహ్యపడినవారు. (7) ఉపవిష్టులు = కూర్చున్నవారు. (8) రోమంథము = నెమరు; ప్రమదిష్ఠ = మృదువైన. (9) నిద్రావిద్రాణ = నిద్రాధీన; ద్రోణకాక=మాలకాకి; కలిల = యుక్త; (10) కాపేయ=చపల; కలిల=కూడిన. (11) కుటుంబి=వసించు. (12) చత్వరము = నాలుగుత్రోవలుకలిసిన ప్రదేశము—చతుష్పథము. (13) నిష్కుటము = గృహోపవనము. (14) బర్హిణము = నెమలి. (16) కుశేశయ = తామర. (17) స్వయంవరమునఁ బెండ్లాడినవిష్ణువునుగలది—స్వబలముచేతఁ బొందఁబడిన రక్తవర్ణముగల యాకాశము చేఁ గూడినది. (18) విటులయందనురాగముగల—చిగుళ్లవలె నెఱ్ఱనైన. (19) కాశేయ = కుంకుమ; పయోధర = స్తనము—మేఘము. (20) బభ్రువు = ముంగిస; కపిల=గోరోచనవర్ణముగల; తారక = కనుగ్రుడ్డు—నక్షత్రము.

సీ॥ (1) నక్షత్రసూచనాదక్షతాయతిమహాగణకప్రభావాభిగణనఁ గాంచి।
(2) ప్రకటితతారకాధికబలాయతిమహాదనుజచమూస్థితిఁ దనరఁగాంచి।

(3) సంచరత్కౌశికానసముదాయతిమహానందనాతిశయంబుఁ జెందఁగాంచి।
(4) కుంఠితకువలయోత్కంఠతాయతి మహాభాస్కరోదయరేఖఁ బరగఁగాంచి।
గీ॥ (5) వారితద్రోణవిహగవిహారకలన । ద్రుపదరాజాత్మజోద్వృత్తిఁ దొడరఁగాంచి।
మించిజగమెల్లవడినాక్రమించి మ్రింగు । భీషణత్వంబుదోఁపఁ బ్రదోషమడరె॥ ౩౧౭.

టిప్పణము.

---

(1) గణక = జ్యోతిష్కుఁడు.
(2) తారక = తారకాసురుఁడు—నక్షత్రములు.
(3) కౌశిక = దేవేంద్రుఁడు—గుడ్లగూబ.
(4) కువలయ = కలువ—భూమండలము.
(5) ద్రోణవిహగ = మాలకాకి—ద్రోణాచార్యుల బాణములు.

క॥ ఘటమానదళపుటాంచిత । పుటకినులన్మదితమధుపపుంజము దిరిగెన్।
బటుతిమిరతిమిరహతినిజ । చటులగతిన్ బాసికుటిలచంక్రమగతులన్॥ ౩౧౮.

టిప్పణము.

ఘటమాన = ముకుళించుచున్న, పుటకిని = పద్మిని, తిమిర = చీఁకటి — నేత్రరోగము.

చ॥ జలవిహగారవంబు విలసత్ప్రతిబింబితసాంధ్యరాగము।
న్గలుగుసరః కృపీటములఁ గానఁగనయ్యె సరోజినుల్ ప్రియా।
ప్రలయవిషాదరోదనమపారము గానతిభక్తియుక్తిను।
జ్జ్వలితచితాగ్నికీలలనవారణఁ జొచ్చికలంగుఁ గైవడిన్॥ ౩౧౯.

టిప్పణము.

సరోజిని = తామరతీఁగె, ప్రలయ = మరణము, చిత = సాద.

సీ॥ (1) ఉద్దీపితంబు సముద్యన్మహానీలపటుతరమధుకరపటలికలన।
(2) సంవర్థితంబు ప్రజ్వలితాగ్ని హోత్రవిస్ఫుటవిశంకటధూమపటలికలన।
(3) మాంసలితంబు భామాకేశసంస్కారపరమసౌరభధూపపటలికలన।
(4) మేచకితంబు సమిద్ధపేచకిఘటాకటదానశీకరపటలికలన।
గీ॥ (5) మఱియుఁ బుంజీకృతంబు తమాలపాద । పచ్ఛటాపాటితప్రభాపటలికలన।
నిదియనఁగనొప్పి భువిదివియెల్లనుండి । చటులగతిఁ గాంచె ఘనతమఃపటలమపుడు.

టిప్పణము.

విశంకట = విశాలమైన, మాంసలితము = బలిసినది, మేచకితము = నల్లనైనది,
పేచకి = గజము—పేచకీద్విరదః పద్మతికోశః.

ఉ॥ ప్రావరణంబు రాత్రియను పాంసులకున్బలితౌషధంబుదై।
న్యావిలవృద్ధవారవనితావళికిన్బ్రియమిత్రమత్యసం।
భావితదుర్జనాళికినపత్యమసత్కులికాలకాలర
క్షోవరమాళికిందగనకుంఠితగాఢతమోవ్రజంబిలన్॥ ౩౨౧.

టిప్పణము.

పాంసుల = జారస్త్రీ; ప్రావరణము = ముసుకు పలితౌషధము = ముదిమికిమందు;
నెరసిన వెంట్రుకలకుమందు.

క॥ వితతప్రత్యక్షుద్ర । వ్యతిరస్కృతిబౌద్ధమతము వైఖరివినివా।
రితసకలాంతరసంగతి । క్షితిదుష్టమహత్త్వసమరుచిం దమమొలసెన్॥ ౩౨౨.
క॥ క్షితినంధతమసమనలము । గతిబహుకాష్ఠాపహారకస్థితిఁ దగిసం।
తతముఁగురురాజసైన్యముగతి ముదితోలూకముఖవికాసముగాఁచెన్॥ ౩౨౩.

టిప్పణము.

కాష్ఠాపహారకము = దిక్కుల నావరించినది — కట్టెలను కాల్చునది—ఉలూక =
గుడ్లగూబ—దుర్యోధనుని మేనమామయగు శకునియొక్క కొడుకు.

సీ॥ (1) దుర్భరభూభారనిర్భుగ్నదిక్కరికరసముద్యాంతశీకరములనఁగ।
(2) దూరభ్రమణఖిన్నతోయజాప్తతురంగమాస్యఫేనస్తబకాళియనఁగ।
(3) పటుమహానటజటాపటలచాలనసముజ్ఝితగాంగఝురపృషద్వితతియనఁగ।
(4) సాంధ్యరాగానలశమనవేళాసముత్కీర్ణస్ఫులింగప్రకీర్ణమనఁగ।
గీ॥ (5) వెసజగత్త్రయవిజిగీష వెడలుమగని । పుష్పరథమునఁగడుఁబరిపూర్ణరక్తి।
లలితగతిరతి వెదచల్లులాజలనఁగఁ । బ్రకటముగఁదోఁచెఁదారకానికరమపుడు॥ ౩౨౪.

ఉ॥ నీరజయోనిచంద్రకఠినీశకలంబుఁదమోమషీయుతో।
దారనభస్స్థలాజినముఁదాలిచిపూనికమీఁ అమర్త్యసం।
సారసుఖంబులన్గణనసల్పుచునిల్పునభావసూచనా।
ధారకశూన్యబిందుసముదాయమునాఁదగెఁదారకౌఘముల్॥ ౩౨౫.

టిప్పణము.

కఠినీశకలము = బలపపుముక్క.

మ॥ మగనింజంద్రుఁడెదుర్కొనంగడఁగి ప్రేమన్ జక్రవాళంబునాఁ।
దగునశ్మంతమునన్సముజ్జ్వలితసంధ్యారాగవహ్నింమహా।
గగనభ్రాష్ట్రమునందమందరజనీకాంతావతంసంబువె।
ల్లఁగఁ బేల్చన్ బ్రసరించులాజలనఁగ్రాలుం దారకానీకముల్॥ ౩౨౬.

టిప్పణము.

అశ్మంతము = పొయ్యి. భ్రాష్ట్రము = పెనము—స్వేదని.

క॥ గాసిలెననతిదీర్ఘతరో । చ్ఛ్వాసము సంశ్లేషవక్త్రసంఘటనమునై।
వాసిఁగను చక్రమిథునము । భాసురసుకవిప్రబంధబంధురమగుచున్॥ ౩౨౭.

టిప్పణము.

దీర్ఘతరోచ్ఛ్వాసము = నిట్టూర్పు—గొప్ప పరిచ్ఛేదము. సంశ్లేషవక్త్రము = సంశ్లేషార్థముగల వృత్తవిశేషము—కూడినముఖము.

చ॥ కమలకుసుంగసంచరణకారణలగ్నమరందలుబ్ధము।
ద్ధమధుపమాలికాకలితగాత్రముశోకముమూర్తిమద్రఘూ।
త్తమఘనశాపవాక్యచయదండధరాతతచండపాశబ।
ద్ధముగతిసొప్పిప్రాణదయితన్విడనాడితొలంగెనెవ్వగన్॥ ౩౨౮.

క॥ హిమకరదయితునొదుర్కొను । గమకమునన్వికచముఖవికాసముగలయా।
కుముదినికిరుపార్శ్వంబుల । భ్రమరంబులుదూలికాళిపగిదిఁదనర్చెన్॥ ౩౨౯.

క॥ ఇనవిరహతాపదుఃఖిత । వనజవధూతిలకమపుడవారణఁబొగిలెన్।
ఘనకింజల్కవ్యాజం । బునహృదయముఁగఱఁచునధికమూర్ఛరవస్త్రీన్॥ ౩౩౦.

సీ॥ (1) ప్రాచీలలాటసంభరితబంధూకప్రసూనచిత్రకచక్రసుందరంబు।
(2) లోకత్రయీజయోత్సేకమన్మథశుభప్రస్తావకలశాభిభాసురంబు।
(3) చటులదిక్కాంతాప్రసాధికాకరధృతాలక్తకపిండాభిలాలితంబు।
(4) యామినీరాజకన్యామణీహస్తసమాలోలమణికందుకాంచితంబు।
గీ॥ (5) రాజితోదయగిరిశిఖరప్రఫుల్ల । విపులమందారసుమగుచ్ఛవిభ్రమంబు।
వొలిచెజనలోచనోత్సవోజ్జ్వలవిభాభి । మండితంబగుశీతాంశుమండలంబు. ౩౩౧.

క॥ చంద్రుఁడలలక్ష్మణాన్వితి । సాంద్రమహోదారరామచంద్రునిమతిని।
స్తంద్రానురక్తతారుఁగ । పీంద్రునిఁదలఁపించెఁదదనుహితగుణగరిమన్॥ ౩౩౨.

క॥ వినుతింపరక్తమండలుఁ । డునుమృదుకరనికరసహితుఁడునువిబుధసదా।
వనధుర్యుఁడుశార్వరభే । దనచర్యుఁడునగుచురాజుదగెరాజనఁగన్॥ ౩౩౩.

క॥ హిమకరమండలగతరా । గముక్షీణంబయ్యెవిరహికాంతాహృత్సం।
క్రమితమగుఁగరణిజనసం । భ్రమకరముగఁదోఁచెధవళిమంబమలరుచిన్॥ ౩౩౪.

క॥ మారప్రేరితబహుదు । ర్వారవియోగానలంబువడిదగలింపన్।
సారెరతిద్రిప్పస్ఫటికో । దారవ్యజనంబునాసుధానిధివెలసెన్॥ ౩౩౫.

సీ॥ (1) భావసంభవసార్వభౌమసంభృతసముద్భాసితశ్వేతాతపత్రమనఁగ।
(2) మానితోదయశైలమానీంద్రహస్తప్రసంగతస్ఫాటకలింగమనఁగ।
(3) యామినీయమునార్ఘురాయస్థలసముజ్జ్వలసమంచితచాలపులినమనఁగ।
(4) ఘూర్ణితగగనమహార్ణవోద్దీర్ణవిశాలలోలవళిత్తశంఖమనఁగ।
గీ॥ (5) చండతరకాలకాలోరగాండమనఁగఁ । గగనగంగాభవశ్వేతకమలమనఁగ।
వరచకోరతఫఃపలవర్యమనఁగ । చంద్రుఁడలరారెబహుకళాసాంద్రుఁడగుచు॥

క॥ లోకత్రయజయదీక్షా । స్తోకమనోజాభిషేకశోభితనవదూ।
ర్వాకలితరజతకలశము । జోకమ్మ గాంకుండుదోఁచెసురుచిరలీలన్॥ ౩౩౭.

మ॥ ప్రమదామోహకమారవీరకృతదీప్యత్సారదామోఘుపిం।
డమొతన్నార్ఘ్యవిభేదకాత్మభవచండప్రాసయుక్సాణచ।
క్రమొతద్భూర్యభిమానహారకమహాకామభ్రమచ్చక్రబా।
ణమొనానొప్పెమ్మ గాంకమండలము రాణన్ కాంతినిస్తంద్రమై॥ ౩౩౮.

శా॥ క్షీరాంభోనిధిమగ్నమున్న హుతరాక్షీణామృతాసారవి।
స్తారక్షాళితమాపయి న్మతియు శ్వేతద్వీపసంస్థాపితో।
దారప్రాభవశోభితంబునగు చందంబొప్పె లోకంబువి।
స్ఫారస్వచ్ఛసితప్రథంబొలిచె దీప్యచ్చంద్రికాసాంద్రమై॥ ౩౩౯.

ఉ॥ అంతట రాకుమారకుఁడు హర్షమెలర్పఁగఁ గాల్యకృత్యమా।
ద్యంతముఁదీర్చి మేలగుఫలావళి నాకలిఁదీర్చి మాలికన్।
జెంతమహీజశాఖనటు జేర్చి సఖుంశౌనగూర్చనవ్వనా।
భ్యంతరసాలమూలకుసుమాస్తరణాంచితశయ్య నొయ్యనన్॥ ౩౪౦.

ఉ॥ ధూర్తమ్ముగా వళిందోలఁగఁదోలు మమిత్రుఁడు గావనిద్రసం।
పూర్తిసుఖంబెనంతటన భోజలజాకరసీమ కాలకై।
వర్తకుఁడంధకారతరివర్యము నెక్కి చరించుచున్ రయు।
స్ఫూర్తిహరించుమత్స్యములఁబోలి క్రమంబుగ మాసెఁదారకల్॥ ౩౪౧.

చ॥ ప్రమదమొనర్చె నవ్యమధుపానకృతాదరపుష్పలిణ్ణినా।
దము శతపత్త్రిపుస్తకము దాలిచి దివ్యసరఃకృపీటపీ।
తమునఁ బ్రభాతమాని ప్రకటస్థితి నధ్యయనంబొనర్చను।
త్తమమగు సామగానమహితంబయి యొంతయుఁ బాంధకోటికిన్॥ ౩౪౨.

ఉ॥ రాజిలె నాసవార్థవిచరన్మధుపాళి సముల్లసద్రజో।
రాజిమధుప్రపంకిలవిరాజితవారిరుహాలవాలవి।
భ్రాజితటాకభూస్థలులరాత్రికృషీవలుఁడుంచు నాతమో।
బీజసమాజవిభ్రమము పెంపువహించి సమంచితంబుగన్॥ ౩౪౩.

చ॥ భ్రమరవినీలదీధితులు భాసిలెనప్పుడు భానురాకసం।
భ్రమమునకుక్రదూత దెలుప న్మధుసంగతి నోలినంబుజా।

స్యమువికసింపఁగోకనదకియ స్వాపఁగూడిసరోగృహంబున।
న్గమలినిసంతరించినసుగంధయుతాగరుధూపమోయనన్॥ ౩౪౪.

చ॥ అలహరిరాకకున్ గలఁగునట్టితమోవిభుఁగూడియామినీ।
లలనపలాయనాచరణలాలసబుద్ధివిశాలరోదసీ।
నిలయనభోంగణస్థరజనీకరభాస్వరులూఖలంబునన్।
జలిదికినైనడింపవెలిఁజల్లినబియ్యముఁబోలెఁదారకల్॥ ౩౪౫.

టిప్పణము.

రోదసి = భూమ్యాకాశమధ్యప్రదేశము. ఉలూఖలము = రోలు పోలెను = అనుకరించెను (ఇది సమాపకక్రియ.)

క॥ వ్రాలెనుడుగణము ప్రాతః। కాలకపిప్రచలితాంధకారతమాల।
వ్యాలోలదశదిశాశా। ఖాలూనపతత్సుమప్రకాండముకరణిన్॥ ౩౪౬.

ఉ॥ రాజిలెనన్నుఁగూడిద్విజరాజుక్షణక్షణవిస్ఫురత్కళా।
రాజియుసత్పథక్రమవిరాజియునైయదెవారుణీస్పృహం।
దేజముఁగోలుపోయిచలిదేరియధోగతినేగనంచుఁబ్రా।
చీజలజాక్షినవ్వనఁజెన్నువహించెనుషఃప్రభావళుల్॥ ౩౪౭.

క॥ స్ఫురదరుణతరుణకేసరి। ఖరనఖరవిదారితాంధకారమదాంధ।
ద్విరదతనురక్తపూరము। కరణినుషస్సాంధ్యరాగకాంతులువెలసెన్॥ ౩౪౮.

క॥ భూరినభస్సరసింగల। తారాకుముదములుగోయఁదమకంబునవే।
పారెరవిజాచుఁగరముల। తీరుననొప్పారెఁగిరణదీధితులుదివిన్॥ ౩౪౯.

క॥ ఉదయాచలకూటాంచిత। విదితజపాకుసుమకాంతివిభ్రమవిభవా।
స్పదమగుచుసాంధ్యరాగము। మదిముదమొదలించెవిబుధమండలికెల్లన్॥ ౩౫౦.

క॥ త్వంగత్తుంగపతంగతు। రంగఖురాగ్రాహతాబ్జరాగపరాగా।
భంగరుచివిభ్రమంబుబో। సంగఁబ్రభాతారుణంబెసంగెన్జదలన్॥ ౩౫౧.

క॥ ప్రకటోదయగిరిగతనై। రికనిర్ఝరవారిపూరరీతిన్దగన।
త్యకలంకసాంధ్యరాగా। ధికదీధితిప్రాణిలోకదృక్పర్వముగన్॥ ౩౫౨.

క॥ తారాతండులశబలిత। భూరినభోంగణచరద్విభూషితసమరూ।
దారకృకవాకుచూడా। కారభ్రమఁగొల్పెనుదయకాంతిచయంబుల్॥ ౩౫౩.

సీ॥ లలితదినారంభలక్ష్మీకరాగ్రదీవ్యన్న వ్యరత్నదర్పణమనంగ।
వరనభఃపురమహాద్వారగోపురసముత్తంభితాయతహేమకుంభమనఁగ।
ప్రాచీలలాటసంభరితకుంకుమరజఃస్ఫీతచిత్రకబిందుచిత్రమనఁగ।
పూర్వాచలాభోగభోగీంద్రసంధ్యారుణస్ఫటాస్ఫుటితరత్నంబనంగ।
గీ॥ చిత్రసంధ్యారుణామోఘసూత్రసంఘ। సంగ్రథితపూర్వదిగ్వధూస్వర్ణకాంచి।
సంఘటితదివ్యదీనారచక్రమనఁగ। బాలరవిబింబమద్భుతభంగిఁదోఁచె॥ ౩౫౪.

టిప్పణము.

ఉత్తంభిత = ఎత్తఁబడిన, చిత్రక = తిలకము, స్ఫటా = ఫణము, సంగ్రథిత = కట్టఁబడిన, దీనారచక్ర = కాంచనకింకిణీసమూహము.

క॥ ఆరయనారయుసంహృత। తారకుఁడునుగోపతిత్వదర్పితుఁడునునై।
వారిజసఖుఁడుప్రతాపో। దారతఁగడుశక్తివజ్రధరులహసించెన్॥ ౩౫౫.

టిప్పణము.

సంహృతతారకుఁడు = పోఁగొట్టఁబడిన నక్షత్రములు గలవాఁడు సంహరింపఁబడిన తారకాసురుని గలవాఁడు. గోపతిత్వ = కిరణాధ్యత్వము—స్వర్గాధిపత్యము. శక్తివజ్రధరులు = శక్తినిధరించిన కుమారస్వామిని, వజ్రమునుధరించిన యింద్రుని.

ఉ॥ అంతటనిద్రలేచివసుధాధిపసూనుఁడుకాల్యకృత్యమా।
ద్యంతముదీర్చిమాలికయుఁనాత్మసఖుండునుదానునవ్వనా।
భ్యంతరదివ్యభూరుహఫలాదులనాకలిఁదీర్చిహర్షమ।
త్యంతమెలర్పఁగానుమపురాభిముఖుండయిపోయిమందటన్॥ ౩౫౬.

మ॥ భువిశ్రీకౌద్రపురీశరాఘవపదాంభోజద్వయీచింతనా।
త్సవరోద్దంహనుమంతరాయకృతచిత్రశ్లేషహృద్యాంధ్రవా।
సవదత్తాఖ్యమహాప్రబంధమునశశ్వన్నవ్యసారస్యసం।
స్తవనీయంబగుపూర్వభాగమిదియాచంద్రార్కమైపొల్పగున్॥ ౩౫౭.

SREE

SUMITRA CHARITRAM.

సుమిత్రచరిత్రము.

A POEM,

written in adaptation

of

the story of the "Winter's Tale Drama" of Shakespeare

the greatest English Poet & Dramatist

BY

JAYANTI BHAVANARAYANA,

Telugu Pandit, M L S School, Jagannayakpur, Coconada.

PUBLISHED IN

SREE VYJAYANTI.

Madras:

PRINTED AT THE VAIJAYANTI PRESS,

32, Mount Road.

1900.

Price As. 6.]

[Registered Copyright.

శ్రీ

సుమిత్రచరిత్రము.

ఆంగ్లేయ నాటకకవులలో నగ్రగణ్యుఁడగు

"షేక్స్పియరు"

మహాకవివరునిచే రచియింపఁబడిన

"వింటర్సుటేల్" అను నాటకకథననుసరించి వ్రాయఁబడిన

పద్యకావ్యము.

ఇది

కాకినాడ - జగన్నాథపురము మ్యూనిసిపల్ లోవరు సెకండరీ

పాఠశాలయందాంధ్రోపాధ్యాయుఁడగు

జయంతి - భావనారాయణచే

రచియింపఁబడియె.

శ్రీవైజయంతియందుం బ్రకటితము.

---:o:---

చెన్నపురి:

శ్రీ "వైజయంతీ" ముద్రాశాలచే

ముద్రితము.

ఈ నాటకకథయందువచ్చు పాత్రములు.

సుమిత్రుఁడు—సింహళద్వీపపురాజు.

చంద్రవర్మ—మలయాలయదేశపురాజు.

మంజువాణి—సుమిత్రునిరాణి.

బహుమానుఁడు—సుమిత్రుని సభికులలో నొకఁడు.

కృష్ణుఁడు—సుమిత్రునికుమారుఁడు.

సత్యసారుఁడు—సుమిత్రుని సేవకులలో నొకఁడు.

చతురాస్యుఁడు—సుమిత్రుని సేవకులలో నొకఁడు.

వక్రచిత్తుఁడు—సుమిత్రుని సభయందలి ప్రభువు.

మిత్రవింద—వక్రచిత్తునిభార్య—మంజువాణిసఖి.

మాలిని—మంజువాణిదాసి.

రామవర్మ—చంద్రవర్మకుమారుఁడు.

ప్రమతి—సుమిత్రునికుమార్తె.

భద్రుఁడు—ప్రమతిని గామించుటకై రామవర్మ గోపవేషమును ధరించినప్పుడు పెట్టుకొనిన మాఱుపేరు.

వీరుగాక ప్రమతిని బెంచిన గొల్లవాఁడు మొదలగు మఱికొందఱు వత్తురు.

శ్రీరస్తు.

శ్రీభీమలింగాయనమః.

సుమిత్రచరిత్రము.

ప్రథమాశ్వాసము.

క. శ్రీశైలజేశ! దక్షిణ, కాశీపురవాస! ఘోరకలుషనిరాసా!
కాశశరదభ్రశశిసం, కాశోజ్జ్వలదివ్యమూర్తి! ఖలసమవర్తీ! ౧.

వ. దేవా! దివ్యచిత్తంబునఁ జిత్తగింపుము. భవదీయనిర్హేతుక జాయమాన పరిపూర్ణ కృపా రస వీక్షణాతిశయంబున నా యొనర్పంబూనిన సుమిత్రచరిత్రంబునకుం గథా విధానం బెట్టిదనిన. ౨.

శా. మారాకారుఁ, డరాతిభూధవచమూమత్తేభసింహుండు, స
ద్వీరాగ్రేసరుఁ, డార్యసన్నుతుఁడు, పృథ్వీలోకవృత్రారి, భూ
పారాధ్యుండు, మహానుభావుఁడు, సుమిత్రాఖ్యుం డెసంగున్ జనుల్
ధీరోదాత్తుఁడనంగసింహళమహాద్వీపంబుఁ బాలించుచున్. ౩.

సీ. కాలకాలశిరోధిగాఢహాలంకారంబుమదిని నాఁటని నాఁటిమన్మథుండు
రఘురామఘోరనారాచవహ్నిజ్వాలయొడలనంటని నాఁటియుదధివిభుఁడు
కుంభసంభవతీవ్రకోపపావకకీలతగిలిక్రుంగని నాఁటినగవిభుండు
వీరభద్రేశ్వరక్రూరాంఘ్రిహతినివక్షంబుకందని నాఁటిచందమామ
విపులసౌందర్యమునను; గాంభీర్యమునను, ధైర్యసంపత్సమృద్ధి; నుదాత్తసత్క
ళాకలాపంబులందు; భూలోకమఘవుఁ, డనఁదగినసింహళద్వీపజనవరుండు. ౪.

ఆ. వానిముద్దురాణి, వరసైకతశ్రోణి, నేత్రనిర్జితైణి, నీలవేణి,
నవకిసాలపాణి, నవ్యగుణశ్రేణి, మహికిడిగినవాణి, మంజువాణి. ౫.

సీ. శృంగారరసముమూర్తీభవించినలీలవిద్యుల్లతికనేలవిడిసినట్లు
కాయంబుఁబూనినకల్పవల్లికరీతిఘనపావనతరూపుఁగనినసరవి
సత్యంబుమేనూనిసంచరించినమాద్రిఁదనువుఁదాల్చినశాంతంబుపగిది
శీలంబుదేహంబుఁజేకొన్నచందానసీలువేయవతారమెత్తినగతి

విమలసద్గుణములు శరీరముధరించి, కాశ్యపీస్థలినడయాడుకై వడిగను
వఱలునా రాజచంద్రునివారిజాక్షి, పరమసౌజన్యమునకాటపట్టనంగ. ౬.

గీ. పుణ్యవనితామణీశిరోభూషణంబు, దీనజనములపాలింటిదేవసురభి
యతిథిజనములఁబోషింపనన్నపూర్ణ, చెలిగుణములెన్న శక్యమే శేషునకును. ౭.

శా. వారన్యోన్యమహానురాగమెదలన్ వ్యాపింపనుద్యానసం
చారప్రక్రియలన్, వినోదకథలన్, సద్గానగోష్ఠిన్, గవి
త్వారూఢిన్, విలసిల్లుచుండిరతిసౌఖ్యాబ్ధిన్, వినిర్మగ్నులై
క్షీరాంభోధిశయానుఁడున్ సిరియుఁబోడ్కన్ లోకులగ్గింపఁగన్. ౮.

క. పతియును సతియును గైరవ, హితుఁడున్ గౌముదియుఁబోలె నెనసియిటు సుఖో
న్నతినొందుచుఁదమ రాజ్య, స్థితులరయుచుఁగా పురంబు సేయుచునుండన్. ౯.

క. అంతట కాననకమలా, కాంతము; క్షీరాబ్ధిపుత్రికాతనయజయో
దంతము; నిర్జితయువతీ, స్వాంతము చనుదెంచెనలవసంతము హాళిన్. ౧౦.

క. పొలిచెన్ జలజాకరములు, జలజంబులచే; లతాంతసమితిం గుజముల్;
వలపునవారిజనేత్రలు, చలువలఁగరువలియునవ్వసంతమునందున్. ౧౧.

గీ. విడిచెవాకట్టు; వాయసవితతిపొందు, పరభృతంబులకును; శుకోత్కరమునకును
దేనెలొలికెడుపలుకులుజానుమీఱె, గాలికెనలేనితాలిమిగీలుకొనియె. ౧౨.

గీ. విరహఖిన్నలఁజిక్కంగ; వెల్లఁబాఱ, వడవడవడంక; విడువకెప్పుడును నావు
లించునట్లుగఁదానొనరించుచుండె, నతనుఁడద్దిర! యవ్వసంతాగమమున. ౧౩.

గీ. అంగములసుప్తిమదవిలాసాతిశయము, పల్కులమదాభిరతియు; భ్రూభంగకలన
వక్రదృష్టులుసతులకువఱలఁజేసె, కుసుమసమయోదయంబునన సమశరుఁడు. ౧౪.

సీ. గందంపుమలనోలిఁగాణయాచిగనెలిజలజాతసౌరభంబులనుగ్రోలి
సరసిజాకరపాళిశ్రమదీఱఁగాఁదేలిఘననికుంజాలిఁజక్కగనుసోలి
విరులనింపగుమేలితరువులపైప్రవాలిపువులయుండలిధూళిబోవఁద్రోలి
మల్లెనాజవరాలిమాటికిబ్రతిమాలిజాతీవఘుటిపైజాలిమాలి
గాలి; పోషితసమదాలి; కాద్రవేయ దుఃఖనిర్మూలి; పరమమృదుత్వశీలి
విరహిణీలోకమానసవిపినకీలి; చలువలొసఁగుచువీఁచె వైశాఖమునను. ౧౫.

వ. ఇట్లు సమస్తధరారుహసందోహంబునకు మహోత్సవంబునొసంగు వసంతంబున నొక్క
దివసావసానసమయంబున సుమిత్రుండు కళత్రద్వితీయుండై గృహారామంబున వినోద
విహారంబు సలుపుచుఁ దనవారిజాక్షిఁగాంచి యిట్లనియె. ౧౬.

గీ. "మందమారుతబాలకస్పందమునను, గందళితమాచుమకరందబిందుసమితి
చిందుకురవిందశ్రీవిస్ఫురిపందిరులను, గాంచితే మన్మథునియోలగమును గేరు. ౧౭.

ఉ. సంపెఁగపూవు మొగ్గలి వెసారసపత్త్రవిశాలలోచనా!
సొంపును నింపుచున్నయవి చూచితి వేవనలక్ష్మి భక్తిమైఁ
జంపకబాణుపాదజలజాతములన్ భజియించుచున్ నివా
ళింపఁగ నిడ్డదీపములలీలఁ జెలంగెడు నేత్రపర్వమై. ౧౮.

గీ. అతనుచాపవిముక్తములగు మఁదోలుతఁ, బొందినగిరీశదేహవిభూతి విపుడు
కడుఁబరాగమిషంబున వెడలఁగ్రాయు, చున్నటులనొప్పసురపొన్న గున్న పువులు. ౧౯.

చ. కరమనురక్తిబాలసహకారధరాజముపైఁగిసాలయో
త్కరరసమద్యమానితమకాంతలముద్దిడుగండుఁగోయిలల్
గరితకుఁదీయపల్కులను గౌతుకమబ్బఁగఁజేయుచున్నదీ
సరసిజపుష్పమధ్యగతషట్పదరాజము చూచితే సఖీ. ౨౦.

గీ. మధుపనికరంబులకుఁబానమందిరములు, నిండువలపులగమికిఁబాణింధమములు
చలువకరుపలికుట్టుకునిలుచు వోట్లు, కంటెయరవిందపుష్పముల్ కమలవదన. ౨౧.

క. కలకంఠకంఠనాదం, బులనొప్పరసాలభూజముం బొడగంటే
చెలువలఁబాసికలఁగుబోటుఁ, గులకిదిపెట్టనివిసంబుకువలయనేత్రా. ౨౨.

చ. వెలిఁగెడునింగలంపుజిగివీసరపుచ్చెడిపూలవంగి; శా
ఖలఁజిఱుగాలియూఁపఁగను గ్రాలెడిమోదుగుచెట్లచేధరా
జలజదళాక్షియప్పడెవసంతుని గూడఁగఁ గెంపురంగులన్
వెలయుమడుంగుగట్టిననవీనవిలాసినిరీతి భాసిలున్. ౨౩.

సీ. కలహంసరాజముల్ కైవారమొనరింపఁజిగురాకుటెక్కెముల్ చెన్నుమీఱఁ
గలకంఠచయముమంగళనాదమొనరింపఁగడలఁబుష్పోడిదుమ్ము గ్రమ్ముకొనఁగఁ
బరిమళమిళితపుష్పములుతూపులు గాఁగవలిగాలి వాదు బేరులు గఁదనర
శారికాకీరముల్ సైన్యనాథులు గాఁగషట్పదంబులు సైన్యసమితి గాఁగ
సన్నిహితబాంధవుండగుస్మరుఁడు తనకు, సలుపసాచివ్యమును బాంధసమితి నేఁచ
సంపెఁగలతేరి నెక్కి వసంతుఁడిపుడు, దండయాత్రనొనర్చు నుత్పలదళాక్షి. ౨౪.

చ. ములుకుబుచూతపుష్పములు; మోదుగుపూవిలు; నారితుమ్మెదల్;
నలుపఱుచంద్రుఁడెల్లి; మదనాగముచందనమారుతంబు; శో

యిఱుగుమిబట్టువారలుగనిం పెసలారెడుపుష్పబాణునిం
గలసిచరించునీయలరు కాఁపవఁజీరుసుఖంబునీకిడున్." ౨౫.

వ. ఇట్లయ్యుద్యానవనింగల వినోదంబులు తనమనోనాయికకుంజూపి తెలుపుచుఁ బ్రస్తావ
వశంబున నిట్లనియె. ౨౬.

సీ. "రాజ్యంబుచక్కఁగా రాజిల్లుచున్నదిశాత్రవబాధలేశమును లేక
మహనీయగుణశాలియైనమంత్రీంద్రుఁడబ్బెను బాకవైరికిబృహస్పతియుఁబోలె
విశ్వాసపాత్రులౌభృత్యులుదొరకిరిరాఘవునకుఁగపిప్రతతి పగిది
దైవభక్తినిజనుల్ దనదారిరల్లరుక్మాంగదు రాజ్యంబుననుకరించి
సతివిగుణవంతురాలవద్భుతచరిత్ర, పీవుకడుఁగూర్చురాణివైయొసఁగినావు
అరయనన్నియుదిష్టమేయైననిపుడు, లోలలోచన! నాకొక్కలోపమొదవె. ౨౭.

వ. అది యొద్దియందు వేని. ౨౮.

క. మలయాలయాధినాథుఁడు, విలసద్గుణుఁడాశ్రితార్తివిదళనుఁడుకృపా
కలితుఁడురవికులశశిప్రౌ, జ్వలుఁడొక్కఁడుదనరుచంద్రవర్మయునంగన్. ౨౯.

ఉ. ఆతఁడునాకుఁబ్రాణసఖుఁడౌటనుజీవముపోల్కిఁజూతు; న
న్నాతఁడునట్టులేకనువహర్నిశలొక్కెడఁజిన్ననాఁడుసం
ప్రీతిభుజించుమన్ శయనవేళలహాయిగనిద్రవోవుచున్
జేతములొక్కచందముగఁజేసిమెలంగినకారణంబునన్. ౩౦.

క. ఇరువురమొకగురునికడన్, గురుతరవిద్యలనునేర్చుకొంటిమి; తండ్రుల్
పరలోకగతులుగాఁగనె, యరిగితిమవనీంద్రపదవినందుటకొఱకై. ౩౧.

గీ. సఖుఁడుమలయాలయమునకుస్వామియయ్యె, సింహళద్వీపరాజ్యంబుచెందెనన్ను
నాఁటఁగోలెనుదవ్వయ్యెనాతిమిన్న! యొకరినొక్కరుకనుఁగొనుచుండుకలిమి. ౩౨.

ఆ. కనులఁజెలిమికానిఁగనకుండినముబహూ, కృతులవలనఁబత్రితతులవలన
నరసికొనుచునుంటిమన్యోన్యనుక్షేమ, మబ్జపత్రనేత్ర! యనవరతము. ౩౩.

ఉ. ఆతనినొక్కసారియిటకాదరమొప్పఁగఁబిల్వనంపి; సం
ప్రీతిబహూకరించి, మనప్రేముడినంతయునుగ్గడించి; వి
స్ఫీతభవద్గుణోత్కరముచేఁజెలికానికిఁదృప్తిచేసి; సం
జాతకుతూహలంబువనుజానరొ! ప్రొద్దులుపుచ్చనెంచెదన్. ౩౪.

ఉ. ఈయభిలాషమంతయునిఁకెన్నఁడుతీఱునొ; చెల్మికానినా
యాయతబాహుయుగ్మముననక్కునఁజేరిచికౌఁగిలించుచున్

హాయిగమాటలాడుకొనునట్టియదృష్టమదెన్నఁడబ్బునో
తోయజనేత్ర! మిత్రునకుఁదుల్యుఁడుమిత్రుఁడెసుమ్ముభూస్థలిన్. ౩౫.

సీ. ఇడుమలబ్బినవేళ హితబోధమొనరించి యొలమినిగలిగించుఁజెలిమికాఁడు
చిత్తంబు చెడుపనుల్ చేయంగఁబాల్పడ్డఁజెప్పిమాన్పించును జెలిమికాఁడు
కడలేనిశోకసాగరమునఁబడినప్డు చేయిచ్చిరక్షించుఁజెలిమికాఁడు
ప్రాణహానియొకండుప్రాప్తించుతఱిఁదనజీవమైననొసంగుఁజెలిమికాఁడు
ఆలితోడను బంధుజనాలితోడఁ, దెలుపఁగూడనికందువపలుకులెల్లఁ
దెలుపఁజెవిచెంతలను జేరిచెలిమికాఁడు, భువినిజెలికానిఁబోలుబంధువులుగలరె. ౩౬.

క. తలిదండ్రులుమిత్రుండును, దలఁపఁగనీముగురెహితులుతక్కినవారల్
చెలులగుదురుతమలాభం, బులకైలోకంబునందుఁబూర్ణేందుముఖీ. ౩౭.

క. గడియింపవచ్చుఁగనకము, గడియింపఁగవచ్చుమంచిక్రాల్గంటితెగన్
గడియించుటకుదుతనకుం, గడుఁగూరిచిప్రోచుచెలిమికానినిజెలియా. ౩౮.

గీ. మంచిగందంబుఁబన్నీరుమహితసౌర, భంబుగలిగినపుష్పచయంబుఁగూడ
శ్రమమడంపఁగఁజాలవుసాహచర్య, సరససల్లాపములఁబోలితరళనయన." ౩౯.

గీ. అనిప్రసంగించుచుండనయ్యవసరమున, వచ్చెనుసుమిత్రుఁగనఁజంద్రవర్మయటకు
రమ్మటంచునువినయపూర్వముగనతఁడు, కమ్మలెన్నియొవ్రాసినకారణమున. ౪౦.

వ. ఇట్లువచ్చిన భూభృచ్చంద్రునిరాక యచ్చటిప్రతీహారులవలన నెఱింగి సుమిత్రుండు తన మచ్చెకంటి వెంటరా నెదురువచ్చి యచ్చంపుమచ్చికయచ్చుపడ నెచ్చెలికానిం గ్రుచ్చి కౌఁగిటంజేర్చి యంతిపురికిందోకొని చని వాసుదేవుండు కుచేలునికింబోలె నాతిథ్యంబుఁగావించె. చంద్రవర్మయు విశ్రాంతిపొందిన యనంతరంబ సుమిత్రున్విలోకించి యిట్లనియె. ౪౧.

ఉ. "సేమమెనీదుచుట్టలకు! సేమమెనీయనుఁగుంబడంతికిన్
సేమమెనీదుపుత్రునకు! సేమమెనీపరివారకోటికిన్
సేమమెనీదుపాదయుగసేవనొనర్చెడుభృత్యపాళికిన్
సేమమెనీదురాష్ట్రమునఁజేరివసించెడుమానవాళికిన్. ౪౨.

గీ. అరిభయంబులొకించుకపొరయకుండఁ, బ్రజలనందఱుబిడ్డలపగిదిఁగనుచు
రాజ్యమేలుచునుంటివేరాజచంద్ర, ధర్మమావంతయేనియుఁదప్పకుండ. ౪౩.

క. హితతంత్రులగుచుమంత్రులు, సతతంబునురాజకార్యసరణిఁదెలిసినీ
మతిననుసరించియుందురె! శ్రితజనసురలోకభూజ! రిపుసంజ్ఞాజా! ౪౪.

గీ. వారిధరములువృష్టిసంపాతమునను, భూతసంఘాతమునుబ్రోచుపోల్కిఁగుజము
లమలఫలములనందజాతౌఘములను, మనుచుక్రైవడిఁజుట్టాలమనుపుచుంటె ! ౪౫.

గీ. అలయకారునవెలిఁగెడుకలువదాయ, వలెనువేఁడిమిగలవాఁడిపాలయఁజేసి
జనులనందఱను చిత్తవర్తనమునందు, మెలఁగఁగట్టానరించితే! మేదినీశ ! ౪౬.

క. గర్భంబునరాజిల్లెడు, నర్భకునకుఁదగినపగిదినాహారంబుల్
నిర్భరమతిఁగైకొనియెడి, గర్భిణిగతిఁబ్రజలహితముఁగనుఁగొనుచుంటే ! ౪౭.

క. నిరవద్యపద్యగద్యో, త్కరరచనాప్రౌఢులైనకవిసింహంబుల్
నిరతమునీపురవరమునఁ, బరమసుఖోపేతులగుచుఁబరఁగుదురుగదా ! ౪౮.

గీ. భూరిధనరాసులున్నయగారములకుఁ, గాననాంతరపర్వతాకరసమస్త
శస్త్రగోకులమునకురక్షణముజరుగు, పొంటెఁదగువారినిల్పితే ! భూమిపాల ! ౪౯.

ఉ. దారులబాటసారులకుదప్పికఁదీర్పఁగఁజాలినట్టివాః
పూరతటాకదీర్ఘికలఁబొల్పుగనిల్పితెయచ్చటచ్చటన్
జోరులుచేరకుండఁగనుశూరులురేలుపురంబులందుసం
చారముసేయుచుండుటకుశాసనముందగఁజేసినాఁడవే ! ౫౦.

వ. మఱియు స్వామ్యమాత్యజనపదకోశసైన్య మిత్రదుర్గంబులను రాజ్యాంగసప్తకంబును, సంధివిగ్రహయానాసనద్వైధీభావసమాశ్రయంబులను షడ్గుణంబులును, ధర్మార్థకామంబులను త్రివర్గంబును, ప్రభుమంత్రోత్సాహంబులను శక్తిత్రయంబును, నెఱిఁగివర్తింతువే! సత్త్వరజస్తమోగుణవిశేషంబులు శేషంబులేకుండవిమర్శింతువుగదా ! త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులను జ్ఞానేంద్రియపంచకంబును, వాక్పాదపాణిపాయూపస్థలను కర్మేంద్రియపంచకంబును, మనంబునను నేకాదశేంద్రియంబుల వశపఱిచికొని కామోద్రేకకారణంబులగుద్యూతమృగయానారీసురాపానార్థదూషణంబులును, క్రోధోద్రేకకారణంబులగు వాక్పారుష్యదండపారుష్యంబునను సప్తవ్యసనంబులహృదయంబుఁ దగులనీయక కపటసచివకటుకుటిలవాక్పటలంబులకు లోనుగాక వినయావక్రపరాక్రమక్రమజ్ఞానతంత్రులగుమంత్రులసదుపదేశంబున దైవికమానుషికచింతలనెంతయు సతంతసంబునఁగాలంబుఁబుచ్చుచు నిత్యంబాస్తికచింతనంబువనిస్తులుండవై యశుభవి రావశుభవిలాసంబులఁగాలంబు సుఖలీలంబుచ్చుచుందువే! ఆవేశవివశుండవు నాత్మస్తుతి పరాయణుండవునుగాక నేరములనివారింతువే ! " యనవుడు నతని కుశల ప్రశ్నముల కన్నింటికిఁ దగునుత్తరంబు లొసంగి సుమిత్రుం డిట్లనియె. ౫౧.

క. “వెదుకంబోయినతీవియ, పదములకుంజుట్టుకొన్నపగిదిని నిన్నీ
యదనున దలఁచుచునుండఁగ, నెదుటం బ్రత్యక్షమైతి వీప్సితమడరన్. ౪౨.

గీ. మిత్రరత్నమ! నీవు నామీఁదికరుణ, వఱలవిచ్చేయుటంజేసి పండె నేఁడు
మామకీయపురాకృతమహితసుకృత, మరయ నాభాగ్యమే భాగ్యమవనియందు. ౪౩.

గీ. ప్రాణతుల్యుఁడవగు నీవు పజ్జనిలిచి, కాంచుచుంటను నాదు సౌఖ్యంబు లిపుడు
పూర్ణతవహించె; నానందమునను దేలి, యాడుచుండెను నాహృదయంబు సఖుఁడ! ౪౪.

గీ. నిన్నుఁ గన్గొనకున్కి నాకిన్నినాళ్లుఁ, గన్నుఁగవవాచెఁ జుమ్మి సంగాతకాఁడ
నాదు సఖి మంజువాణి యీనాతిమిన్న, నీదు రాకయె తలపోయు నెమ్మనమున. ౪౫.

క. ఈవనితనన్నుఁ దనకుల, దైవతముగఁ దలఁచిమిగులఁ దాత్పర్యమునన్
సేవించుచుండు, నేనును, జీవము వలెఁ గాంచుచుందుఁ జెలి నెల్లపుడున్. ౪౬.

సీ. సెకకంటితలమీఁదఁ జేయి పెట్టఁగవచ్చుఁ గలనెని బొంకెఱుంగ నిదియనుచు
గుడికేగి దీపంబుఁ గొట్టి చెప్పఁగవచ్చు జీవహింస యొకింత చేయదనుచు
నగ్గుండైనఁ జేనంటఁగా వచ్చు సోదరులరీతిని గాంచుఁ బురుషులననుచుఁ
జెలువకోటులనైనఁ జీలుపఁగా వచ్చుఁ గసవుగాఁ బెఱసొత్తు గాంచుననుచు
ఘనులుగల దివ్యతరసభాగ్రముల నిలిచి, జడుపుదిగనాడి కతపత్రమిడఁగవచ్చుఁ
జుట్టముల పోల్కి నందఱఁ జూచుననుచుఁ, గ్రమగుణరాశి యీయింతి కైసఖుండ!” ౪౭.

చ. అనితనజాయసద్గుణములాప్తునకున్ వినిపించి; యామెవం
కనుదిలకించి యిట్టులనుఁ “గ్రమకురంగవిశాలలోలలో
చన! వినుమీతనిన్ గురువు చందమునన్ గృహదైవతంబు రీ
తిని బొడగాంచి పూజలనతిప్రమదంబునఁ జల్పగా వలెన్. ౪౮.

గీ. అడవియుసిరికకాయయుఁ గడలియుప్పు, వలెను మలయాలయమునుండి చెలిమికాఁడు
సింహళమునుండి నేనును జేరినాము, కాశికాపురిఁ జిననాఁడు కమలవదన! ౪౯.

వ. అప్పుణ్య నగరంబున. ౫౦.

సీ. వేదవేదాంగప్రవీణత్వమునఁ జతుర్ముఖులక్ష్య పెట్టని పుణ్యమూర్తి
ఆధ్యాత్మతత్వవిద్యారహస్యంబున శుకమహర్షి నిగేరు శుభ్రయశుఁడు
సకలశస్త్రాస్త్రవిశారదత్వంబున రఘురాము మెచ్చని రమ్యగుణుఁడు
ప్రవిమలనీతిశాస్త్రజ్ఞాననైపుణి విబుధదేశికు మీఱు విబుధవరుఁడు
అఖిలపండితమానసాహ్లాదకరుఁడు, దివ్యవిజ్ఞానపరిహృతాత్మీయశిష్య
హారహృద్గతఘోరాంధకారుఁడలరు, గాలవుండను భూసురాగ్రణియొకండు. ౫౧.

గీ. అత్తఱినిదేశదేశంబులందుఁ దనరు, రాజపుత్రకులే తెంచి రహిని గొల్చి
విద్యలను నేర్చుచుండి రావిప్రుతోడఁ, గఱపుచుండెను ద్రోణులకరణి నతఁడు. ౬౨.

క. ఏమును భక్తినిజనిత, ద్భూమీశ్వరసుతులఁ గూడి పోలుపుగ విద్యల్
నేమమునఁ గఱచితిమి గురుఁ, డామోదమునొంది నేర్ప నజ్ఞాతముఖీ. ౬౩.

సీ. రాచపాఱుండు పూర్వము పజ్క్తిరథ భూమిపాలబాలకులఁ గాపాడినట్లు
వామలూరుభవుండు భూమిజాతనయులఁ బోడగని కడు వేడ్కఁ బ్రోచినట్లు
సాందీపనామభూబృందారకుఁడు నందనందనులను గన్నచందమునను
గుంభసంభవుఁ డాత్మడింభకాఙ్క్షనుల విప్రసంభదృష్టిని గాంచి సాఁకినట్లు
మాగురుఁడు మమ్ము పుత్రులమాదిరిగను, గాంచి యామూలచూడంబుగా సమస్త
విద్యలను నేర్పి పరమప్రవీణులుగను, జేసి యని పెనుజుమ్మి రాజీవనయన. ౬౪.

గీ. మాయుపాధ్యాయునియుఁ గూడ మమ్ము మిగులఁ, గనికరంబునఁ గాంచుచుఁ గాలమెఱిఁగి
యోరేమి సుచునుగన్న కుమారులట్లు, పోషణంబొనరించెను బువ్వబోణి. ౬౫.

క. కరుణామృత సంపూరిత, బరిపూర్ణమనస్కుఁ డైయుపాధ్యాయులు తా
మిరవులకని పెడుతఱిమా, యిరువురదీవించె నిట్టులిందునిభాస్యా. ౬౬.

క. మురదానవహరవిజయుల, నరవిని మీరనవరతము సఖులై ధరణిన్
జిరముగ నేలుమ సౌఖ్యో, త్కరులై జివింత్రు గాక తఱుగని మైత్రిన్. ౬౭.

గీ. అను మదీవించి యనుపలేక నిపెమమ్ము, నాఁటికిని నేఁడుగనఁ గల్గినాఁడు మిత్రు
సకలబంధుసమాజమీసమయమునను, వచ్చినట్లు బ్బె నామది మచ్చెకంటి." ౬౮.

వ. అని యిట్లు తమవిద్యాభ్యాసక్రమం బవ్విద్యుల్లతాంగికిఁ గర్ణరసాయనంబుగ వినిపించి పూర్వాపరకాలవ్యత్యాసంబును, బాల్యావస్థయందుపాధ్యాయసన్నిధానంబున నభ్యసించిన యపూర్వవిషయంబులును, శైశవక్రీడావిలాసంబులును, సహపాఠకులతో వినోదవిహారంబు సలుపుతఱిం బ్రవర్తించిన చర్యలును, దలంచుకొని నిరుపమానానందమందాకినినోలలాడుచుఁ, దదీయసల్లాపములయందెల్లప్పుడు నుల్లాసంబుఁ జూపుచుఁ, బొంతనున్న మంజువాణితోడం గూడనుడువుచు హాయిగా దినంబులు పుచ్చుచుండిరంత. ౬౯.

ఆ. కాలమిట్లు సౌఖ్యకరముగా నెకకొన్ని, నాళ్లు గడవ నొక్కనాఁడు మిత్ర
వంశజుండు చంద్రవర్మసుమిత్రుని, గాంచి పలికెఁ గూర్మిగడలుకొనఁగ. ౭౦.

క. "అనఘా! మిక్కిలి నాళ్లు, య్యెను నేనిట కేగుదెంచి యేమయ్యెనో నా
ఘనతరరాజ్యము వేగమ, చనవలె నెలవు సఁగఁ గద వైశికకులభూషా! ౭౧.

క. ఎవఁడు యథేచ్ఛసుఖంబులఁ, దవులునొ చెడునతఁడుకీర్తిఁదప్పకమాయుక్
ప్రవిమలమానస! కలబం, ధువులందఱు కేలి సేయుదురు గదవానిన్. ౬౨.

క. తనకుం దనదేశీయులు, తనువగుటను వారిఁబాసితడవుగ దూరం
బున నిల్వఁదగు నెన్నఁ బునకు, మనమునఁ దలపోసి చూడుమా మిత్రవరా. ౬౩.

గీ. నరులకష్టసుఖములరయక దవ్వుల, నిలిచి స్వేచ్ఛనుండు నృపమహేంద్రు
డుండె నేమియింటఁ? బండె నేమిచితాగ్ని? ననుచు దూఱుచుందురవనిజనులు." ౬౪.

వ. అనుడు సుమిత్రుండు మిత్రముం బాయంజాలక తత్ప్రయాణంబుడుపనెంచి యిట్లనియె.

ఆ. "నీవు వచ్చి కొన్ని నెలలైనఁగా లేదు, పయనమునకుఁ బమకఁ బడెద వేల!
సచివులున్నవారు సకలంబు నెఱవేర్పఁ, గొన్ని నాళ్లు నిలువుమన్న యిచట. ౬౫.

క. ఈనిలయము నీనిలయం, బీనా సేవకనికాయ మెంతయు బత్తిన్
మానక నిను సేవింతురు, భూనాయక! యేమి కొఱఁత పొసఁగెను బోవన్?" ౬౬.

గీ. అనుడు మలయాలయాధిపుఁ డనియె నిట్లు, "ప్రాణతుల్యుండవగు నీవు పజ్జ నిలిచి
యాదరించుచునుండఁగ నబ్బు నెట్లు, లోపమునఁ దిసింహళద్వీపనాథ. ౬౭.

గీ. అభిజనము దుస్త్యజము గాదె యరసి చూడఁ, గాన నడ్డంబు చెప్ప కీక్షణమునందె
యనుమతింపఁగదయ్య ప్రయాణమునకుఁ, దడసినను రాచకర్జముల్ చెడును గాదె. ౬౮.

గీ. నెమ్ములకు నీరదములకు నీరజాప్తు, నకును బద్మంబులకుఁ గల్వలకును నెలకు
నెంతదూరంబొ నెమ్మది నెంచి చూడఁ, జెడియె నే నెయ్యమింతేని! చెలిమికాఁడ! ౬౯.

క. ఆమడలు దూరమైనను, భూమీశ్వర! హృదయకమలములు దవ్వగునే!
నామది యెచ్చట నున్నను, నీమీఁద నతవిలియుండు నిర్మలచరితా." ౭౦.

వ. అని పలికి యాతండెంతబతిమాలినను వినక ప్రయాణంబునకుఁ ద్వరపడుచుండ నాచంద్ర
వర్ణం గాంచి సుమిత్రుని కళత్రంబగు మంజువాణి మంజులతరవాక్ప్రకాసంబు చిలుక
నల్లన నిట్లనియె. ౭౧.

సీ. ఏవాఁడు నిన్ను దద్దైవంబుగా నెంచి సేవించుచుండును జిత్తశుద్ధి
నేవాఁడు నీరూపమే ప్రొద్దుదర్శింపవాంఛించుచుండును బరమభక్తి
నేవాఁడు బంధుజనావళిలో నిన్నుఁ బ్రథమగణ్యునిగాఁగఁ బరిగణించు
నేవాఁడు తనబహిర్జీవంబు చందానఁ గాంచుచుండును నిన్ను గారవమున
నెవఁడు సర్వంబు నీవని యెంచుచుండు, నెవఁడు నీసాయమాసించు నెపుడు పోరి
నట్టి చెలికాని మాటఁ ద్రోయంగఁదగునె, సర్వమెఱిఁగిన నిను బోఁటిసజ్జనునకు. ౭౩.

క. కావున మాగేహంబున, దేవర కొన్నాళు లాతిథేయంబును స
ద్భావంబునఁ గొని పిదపం, బోవం దగుఁ దావకీయ పురవరమునకున్. ౧౪.

ఆ. వీడలేక నిన్ను వేవితంబులు వేఁడు, చెలిమికాని మోము చిన్నవోవఁ
బయనమగుట నీకుఁ బాడియే జలజాప్త, కులసుధాబ్ధిపూర్ణకువలయాప్త." ౧౫.

గీ. అనుచుఁ దనభర్త కోరిక ననుసరించి, పలుతెఱంగుల వేఁడ నప్పార్థివుండు
లేమ పలుకుల కెదురాడలేక నిలువ, నిశ్చయించెను గొన్నాళ్లు నెమ్మి నచట. ౧౬.

చ. హరహర! నాఁటఁ గోలె విపదంబుధి ముగ్గి కలంగు ఘోరవా
సరములు వచ్చె నా పరమసాధ్వికిఁ, దాఁ గడు వేడుకొన్నఁ ద
ద్ధరణిపుఁ డియ్యకోకతని తన్విమృదూక్తుల నిల్పుట న్మనం
బెరిసె సుమిత్రభూపతికి నేమన వచ్చును గాలవక్రతన్. ౧౭.

చ. తనచెలికాని యోగ్యతయుఁ, దామరసాననసత్స్వభావమున్
ఘనుఁడు సుమిత్రకుండు చిరకాలము నుండి యెఱింగియున్ గటా!
మనుజుఁడు పూనరాని యసమానతరోగ్రతఁ దాల్చె వారిపై
మనమతి తుచ్ఛసంశయనిమగ్నము నొందుటఁ జేసి యొక్కటన్. ౧౮.

సీ. చంద్రబింబముఁ బోని చెలియ ముద్దుమొగంబు ప్రతిపదిందుం డయ్యెఁ బ్రభువునకును
బండువెన్నెలఁ బోని పడఁతి చిర్నవ్వు వహ్నికీల యయ్యెను మహీపాలకునకుఁ
దేనియల్ చిలికెడు తెఱవనున్బలుకులు ములుకులయ్యె సుమిత్రభూమిపతికి
నతిమనోహరమైన సతిచేష్టలత్యంతతాపహేతువులయ్యె ధరణిపునకుఁ
గలికి యెడ మున్ను కనుపడ్డ గరిత తనపుఁ, జిన్నెలన్నియు నా రాజసింహునకును
గటకటా! లంజెజాతిలక్షణములయ్యెఁ, గడవ శక్యమె ప్రారబ్ధకర్మచయము. ౧౯.

క. పెనిమిటి యనుమతిఁ దప్పి, తినిబడయుట కొఱకె యామె దినదినమును నా
ఘనునియెడఁ జూపు వినయము, జనపతిహృద్వేదనాతిశయతకు నయ్యెన్. ౨౦.

గీ. మును సుమిత్రకుఁ డెంత ప్రేముడి వధూటి, మీఁదఁ జూపెను, చెలికాని మీఁద నెంత
కరుణ వఱపెనొ, యిపు డంత కఠినతయును, హేయాగ్రతయుఁ జూపు ఘోరదైత్యుఁడుగ మారె

వ. ఇట్లు సుమిత్రుండు మిత్రకళత్రంబులయెడఁ గుమిత్రుండై దురాగ్రహదహనంబు హృదయ
గహనంబును దహియింప సహింపంజాలక సహవాసియగు బహుమానుని రహస్యం
బుగఁ బిలిపించి యిట్లనియె. ౨౧.

ఉ. "వింటివె చంద్రవర్మ బహువిశ్వసనీయుఁడు మిత్రుఁ డంచు నా
యింటను జేర్చినందులకు నించుకయుం బిడలంపక క్కటా!

తుంటరియౌదు నాకధికద్రోహ మొనర్పఁగ నెంచి నాదువా
ల్గంటిమనంబులోఁ గొనెనిలన్ మతియిట్టిదురాత్ముఁడుండునే. ౯౩.

క. మిత్రద్రోహంబేయుప, విత్రుఁడు గావించువానివిడువక కత్తిన్
గాత్రంబింతింతలుగా, క్షత్రియవర! సలుపవలెదక్షిణకాలమునన్. ౯౪.

వ. కావున నీవు దురితంబనియెంచక యొక్కయుపకృతి సలుపవలయునది యొద్దియనిన.

మ. అనఘా! నాదుపరాభవానలము చల్లాఱంగ నీవేళ నీ
వనుమానింపక కాలకూటము తదీయాహారమందుంచియు
చ్చెనఁటిన్ గాలునిమందిరాంగణమునన్ జేర్పంగదే, నామనం
బునకుత్సాహము సంఘటింపఁగదవే, పూతాత్మ! శీఘ్రంబుగన్." ౯౫.

మ. అనిపల్కన్ బహుమానుఁడెంతయును దూరాలోచనాతత్పరుం
డును, లోకానుభవంబుగల్గినఘనుండున్, యోగ్యుఁడున్ గాన నా
తనిసాన్నిధ్యమునందు "వల్లె" యనియుత్సాహంబువంబల్కె నె
మ్మనమందా చెడుసందియంపునుడి నమ్మండయ్యె నావంతయున్. ౯౬.

వ. ఇట్లు నమ్మక యప్పుడు తానేమిచెప్పినను జాతత్వశంకాపంకసంకలితహృత్పంకజుం
డగు నా లంకేశ్వరున కింకను గింక హెచ్చునని యెఱింగినవాఁడు కావున మాఱువలు
కక తత్క్షణంబ మలయాలయక్షితిపతికడకుం జని యిట్లనియె. ౯౭.

క. "తనసతినీయెడఁ జూపిన, వినయమునకు సంశయించివిషమాహారం
బుననిడినినుఁబొలియింపఁగ, నను నేమించెను సుమిత్రనరపతిఖలుఁడై. ౯౯.

క. చిరకాలానుభవంబున, ధరణీశ! భవద్గుణాళిఁదానెఱిఁగియునీ
కరణినిదుష్కార్యమునకు, దొరకొనియెనుభార్యయెడలదుశ్చింతనుఁడై. ౧౦౦.

క. అతిమైత్రివైరమునకుం, గతమను నానుడిని జంబుకమనీయగుణా
న్విత! చండక్రోధనుఁడగు, నితనికడన్ నిలువనీకు నెగ్గొదవుసుమీ. ౧౦౧.

క. లేలెమ్ము కలము నెక్కుము, జాలము సేయంగఁబోకు జననాయక! నే
మాలిమినైనను నీమల, యాలయమునఁ జేర్తుఁ జెట్టయలవడకుండన్. ౧౦౨.

క. ఇటువంటిఘాతుకునిచెం, గట నిల్చుటకన్న ఘోరకలుషము గలదే
తటుకునఁజను డెంచెదనీ, కొటికకునను గూడఁ దోడుకొనిచను మనఘా! ౧౦౩.

క. ఈపాపాత్ముఁడు పశ్చా, త్తాపంబును బొందుదనుకఁ దాలిమినైనే
నీపాదచ్ఛాయలనే, లోపములేకుండ మనెదలుంఠితకలుషా!" ౧౦౪.

ఆ. అనుడుఁజంద్రవర్మహర్షించిబహుమాను, గుణమునకును మెచ్చుకొనిబిటానఁ
గలము నెక్కించనియొమలయాలయమునకు, నన్యులెఱుఁగకుండనర్థరాత్రి. ౧౦౫.

వ. ఇట్లమ్మహారాజు బహుమానుని సహాయంబున స్వదేశంబుఁ బ్రవేశించి యతనికిఁ దన ప్రధానసచివపదంబొసంగి ప్రాణసఖునిగాఁ దిలకించుచు సుఖంబుగ దినంబులు గడపుచుండె నంత. ౧౦౬.

సీ. అటసింహళద్వీపమందుసుమిత్రుండుబహుమానుమాడనిబాదు వెఱఁగి
కాలఁదాఁచినభుజంగముభంగిమండుచుసరగునరాణివాసమునకరిగి
తనయుండుకృష్ణుఁడెంతయువింతకథయేదొవినిపించుచుండఁగవీనులొగ్గి
వినుచున్నమంజువాణినిగాంచిప్రియపుత్రునీవలకీడ్చిరాజీవనయిన
యెడలమోపిననిందనునుడివితిట్టి, బందిగంబునఁబెట్టంగఁబనిచెఁగొమరుఁ
డావురనియేడుచ్చుచుండదయావిహీన, హృదయుఁడైతుచ్ఛసంశయమొదవుకతన.

గీ. చిన్నవాఁడయ్యెఁగృష్ణుండుకన్నతల్లి, యెడలమిక్కుటమైనప్రేముడినిగల్గి
యున్నకతమునవామెకట్లొదవినట్టి, సడికిగుండెలువగులవిచారమందె. ౧౦౭.

క. జననింబందిగమునకుఁ, గొనిపోవుడుఁగృష్ణుఁడెదదిగులువడియోరెం
బునునిదురనుడిగిక్రమముగఁ, దనువేదిగవిడువఁదగినదశకున్వచ్చెన్. ౧౦౯.

తే. అట్లురాణినిజెఱసాలయందునునిచి, పిలిచిచతురాస్యసత్యసారులను ‹‹ మీరు
తిరువనంతపురంబునకరిగియచటి, సత్త్రిగుడినున్నయోగిని సరసఁజేరి. ౧౧౦.

క. కలదో ! లేదో ! ప్రేముడి, కలికికినామీఁదనరసికడురయమునరా
వలయు’’ ననిపనిచితద్భ్రా, తలపతితననగరుఁజేరెఁదలఁగనిచింతన్. ౧౧౧.

వ. ఇట్లుచేరి నిజాంతర్గతంబున. ౧౧౨.

సీ. ‹‹ గురువులకడనేర్చుకొనినక్రొత్తడిసుద్దులింతకయునుమదినెంచవైతి
చిరకాలమునమండివరకీర్తిఁగనినవాకులగౌరవంబేనిఁదలఁపవైతి
నరనాథసభలనౌన్నత్యంబుఁగన్ననీగురునిగొప్పనియునరయవైతి
మహితపతివ్రతామణియైననీతల్లిఘనతయైననుసుంతగాంచవైతి
వినుపసీలకునాశించికనకసౌధ
మునకుఁజిచ్చిడికొనినట్లుమొనసితెడ్డు, వాకిశుష్కపవాసంబునాశనంబు
చేసినటుతుచ్ఛసుఖమునకాసనొంది, చెఱచుకొంటివెయిలువడిచెడిపకాన ౧౧౩.

చ. కరముపవిత్రమైనకులగౌరవముల్ నశియించెఁబూర్తిగాఁ
బరువునుగీర్తియుంజెడియెఁ, బాసెవివేకమునాదునెమ్మదిన్,

దురితమునన్ను నింగితిని, దుఃఖములొక్కటఁజుట్టుముట్టె, మై
బరువుగఁదోఁచెనీయుదనఁబాపపులంజెరో! నీకతంబునన్." ౧౧౪.

వ. అని యనేకప్రకారంబులఁ దనమనోహారిణిం దూఱుచుఁ బరితాపభరంబునం గడుం
గ్రాఁగుచుండెనట. ౧౧౫.

ఉ. అంతకుమున్నె గర్భవతియౌటను జేసిసుమిత్రధారుణీ
కాంతునికాంతకష్టములగాసిలుచాఁడునిసుంగునొత్తున
త్యంతమనోహరాకృతికినాలయమైనతగుదాని శ్రీరమా
కాంతనుబోలువానిఁగ నెఁగక్కసపుంజెఱసాలయందొగిన్. ౧౧౬.

మ. కనిగాటంబగువేఁడినీరుకనులంగ్రమ్మంగ నాబిడ్డమో
మునసెమ్మోమును జేర్చి "హాతనయరో! మూర్ధాభిషిక్తుల్ మహా
ఘనులౌరాజులరాణులుండఁగను నాగర్భంబునందయ్యయో!
జననంబందితివేల! భావిసుఖముల్ సర్వంబునాశిల్లఁగన్. ౧౧౭.

గీ. కన్నతల్లిరో! నీవెంతకలుషహీను, రాలవో నేను నైతమునంతకలుష
హీనురాలనెసుమ్మిహాయిట్టినింద, కలిగెనేమందుమత్పూర్వకర్మమునను." ౧౧౮.

క. అనియిట్లుత్తలమందుచుఁ, దనతనయుంజూచికొనుచుఁదామరసవిలో
చనయూఱటఁగనియెట్టటొ, దినములఁదానెట్టుచుండెఁదేఁకువమీఱన్. ౧౧౯.

ఆ. అంతరాజబంధువగువక్రచిత్తుని, మందగమనమిత్రవింద ; రాణి
కనుఁగఁజెలిమిబోటియగుటచేఁజెఱసాల, కడకుఁజనియెనామెకన్నెఁజూడ. ౧౨౦.

వ. చని యామృగమధ్యయయ్యణుమధ్యసాన్నిధ్యంబునకరుగుట యసాధ్యంబనిగ్రహించి
ద్వారంబుకడనిలిచి యామె కుపచారంబుసేయ నేగుపతెంచిన పరిచారికయగు మాలిని
యను లోలలోచనంగాంచి యిట్లనియె. ౧౨౧.

గీ. "కలికిరో! నీవుమనరాణిగారికడకుఁ, జనివినయభయభక్తులాత్మనుజెలంగ
నాకుమాఱుగఁజలిపివందనశతంబు, పలుకవలయునుమద్వాక్యములుగనిట్లు. ౧౨౨.

గీ. అమ్మరో! నీవునాయెడనమ్మకంబు, నిలిపియొకసారినీముద్దునిసుఁగునాదు
వశముచేసితివేనిభూవరునికడకు, సులభముగఁదోడ్కొనిపోయిచూపుదాన. ౧౨౩.

క. ఆపాపమొగముఁగాంచిన, భూపాలునిమనసుకరఁగిపోలఁతిరో! పశ్చా
త్తాపంబునొందినీయెడఁ, జూపినఁజూపంగవచ్చునంతేనిదయన్." ౧౨౪.

సీ. అనవుడు "మీరుచెప్పినపల్కులన్నియు దేవిచెంగటికేగి తెలియఁబఱుతుఁ
దల్లిరో! నేఁటిప్రాతఃకాలముననామె తనచిన్నిబిడ్డపైనెనరుపూని

కొనిపోయి జనపాలకుని పాదములమీఁదఁబడవైవ సాహసించెదు మహాత్ము
రాలెవ్వ తెయ్యనైన నలవడునా! యని చింతను బొందఁజొచ్చినది" యనుడు
సంతసమునొంది "మాలినీ! క్ష్మాతలేంద్రు, పజ్జ లవసించి నేఁ దనపక్షమునను
ధైర్యము వహించి వాదింపఁదలఁచుకొంటి, నని వచింపుము రాణికి హర్ష మెసఁగ." ౧౨౫.

గీ. అనుడు మాలిని వల్కు "నోయలరుబోణి!, యనపరాధినియగు రాణికనవరతము
నుపకృతి నొనర్పఁగోరుచున్న నీకు, నీశ్వరుఁడు శాశ్వతసుఖంబు లిచ్చుఁగాత." ౧౨౬.

గీ. అనుచు దీవన లొనరించి యామె క్షణంబ, దేవిగారికి సర్వంబుఁ దెలియఁబఱచి
యామెకై సేసి యొసఁగిన యనుఁగునిసుఁగు, వెసను మాలిని సుమిత్రవిందకిచ్చె. ౧౨౭.

వ. ఆమెయు నా నెత్తురుకందువును బొత్తులలోనిడికొని రాజసభాభవనంబునకు వచ్చు
చుండ మధ్యమార్గంబునఁ దద్భర్తయగు వక్రచిత్తుం డెదురుపడి కలతెఱంగారసి భూ
పాలుని కోపంబునకు వెఱచి తనతరుణితో నిట్లనియె. ౧౨౮.

సీ. "గగనస్థనక్షత్రగణము రాల్చెడులీల దివిభువి దిర్దిరఁ ద్రిప్పుకరణి
బ్రహ్మాండనికరంబుఁ బగులఁగొట్టెడుభంగిఁ బ్రళయకాలానలజ్వాలపగిదిఁ
దిగ్గొట్టికలఁ గాల్చుసెగ కంటిపోలికఁ దోఁకద్రొక్కినదందశూకమట్లు
కోలఁగొట్టిన లేచు కొదమబెబ్బులివలె నంగదనడరు హర్యక్షమటుల
దేహమెఱుఁగక యత్యంతతీవ్రకోప, పరవశుండయి యున్నాఁడు ధరణివిభుఁడు
భార్య పట్టున నీవా మెపట్టినటులఁ, దోడుకొనిపోవు టెంతయుఁ గీడు సుమ్ము. ౧౨౯.

క. కనలున శరీర మెఱుఁగని, మనుజునకు హితంబుఁ దెల్పమాను నెతనపూ
నినదుష్టకార్యమును; గా, వున నచ్చటికేగు టుడుగు పూర్ణేందుముఖీ." ౧౩౦.

క. అని పెక్కువగలఁ దెలిపిన, పెనిమిటిబోధంబు సకియ పెడచెవినిడి తాఁ
జనియెను రాజసభాంతర, మునకున్ దేవికి నిబంధము క్రింజేయన్. ౧౩౧.

వ. ఇట్లు చని క్రమ్ముకొనియున్న జనమ్ములమధ్యమ్మునుండి మార్గమ్ము చేసికొని భూనాథుని
పాదసన్నిధానంబునకుం జని యాకందువును దదీయపదారవిందంబులపైఁ బడవైచి
యిట్లనియె. ౧౩౨.

క. "క్షితినాయక! చూడుము నీ, ప్రతిబింబంబైన నెత్తురుపాపమొగంబున్
పతియానను వ్రతయును గుణ, వతియును నగుభార్య మీఁద వదలుము కినుకన్. ౧౩౩.

గీ. జన్మములు వేయి సలిపిన జనుని కన్న, నలుకదిగఁ ద్రావువలఁతి యేయధికుఁడనుచు
వేదములు వల్కు టెన్నఁడు వినఁగలేదె, రాజవంశప్రదీప! సూర్యప్రతాప! ౧౩౪.

క. చిరకాలవర్ధితంబగు, పరమస్నేహంబువలనఁ బడఁతి గొనంబుల్
పరిపూర్ణంబుగ నెఱిఁగియు, ధరణీశ్వర ! తుచ్ఛశంక తగునే నీకున్. ౧౩౫.

సీ. ఇంతి నీయానతికి సుమంత దాఁటదు తలపోయుఁ గులదైవతముగ నిన్ను
నెఱుఁగదు నీకంటె నితరమింకెద్దియు నీ మేలె వాంఛించు నిత్య మెదను
మగువ నీతోడిదే జగమని యుప్పొంగు నినుఁ బాసి నిముసంబు నిలువలేదు
తనవారు నీవారలను భేద మెంచదు కలనైన నీ పేరె తలఁచుచుండు
నట్టి భువనైకపావని నమలమతిని, లేని జారత్వశంకను బూని ఘోర
బాధలను బెట్టు టింతయుఁ బాడియగునె, యెంత దానను నీకు నే నెఱుకపఱుప. ౧౩౬.

క. కులకాంతమీఁద రిత్తగ, నలుకను వహియింపఁగూడ దాయమ కన్నీ
రొలికిన సిరి గేహంబున, నిలువదు త్రుటికాలమైన నృపకులతిలకా ! ౧౩౭.

ఉ. పండును బోలు కాపురము పాడఱ చేసికొనంగఁ బోకు ; భూ
మండలిలోన నీకులము మైల యొనర్పఁగఁ బోకు ; పూర్వమం
దుండిన కీర్తి పోనిడకు ; మోరిమి నవ్వగ జోఁపఁ బోకు ; నీ
యండజయానపై జలము నందఁగఁ బోకు నృపాలశేఖరా. ౧౩౮.

సీ. తలిరుటాకులఁ బోలు కలికి కేల్దోయి కాకర్కశంబై నశృంఖలయుగంబు
రాజభోజనములు రహి మెక్కు జిహ్వ కాయుగ్రకష్టలు మెక్కు నోగిరంబు
పద్మంబులను బోలు పాదయుగ్మమున కాపదుకులు దాపిన యెడలనడక
సుమకోమలంబైన సుందరాంగముల కాకటకటా గాటంపుఁ గటిక నేల
నీకు లవమైన దయ లేదొ నీతి లేదొ, నానయే లేనొ లేక మనంబె చెడెనొ
కాకయుండిన నిటువంటి కఠినదండ, నంబునకు నిచ్చగింతురే నరవరేణ్యా. ౧౩౯.

చ. విను విను మాను మీ తెగువ ; వీనులఁ జేర్పుము నాదు పల్కు ; ముం
దఱ యముతీవ్రవేదనల నందెడు దుర్గతి సంభవించు ; నా
మనవిని జిత్తగించి మఱుమాటల నాడక దేవినిక్ భవ
త్తనయను సత్కృపం గనుమి ; తామసముం దిగనాడుమీ ప్రభో." ౧౪౦.

గీ. సుదతి యీరీతి న్యాయనిష్ఠురము లాడి, హితము నుడివిన కొలఁది మహీశ్వరునకు
నంతకంతకు నాగ్రహం బతిశయించి, "నినుఁగుఁ దోడ్కొనిపొ"మ్మని కసరఁ జాగె. ౧౪౧.

గీ. మిత్రవిందయు సుంత సుమిత్రు నలుక, కులుకక నిసుంగు నెంటిగా నుంచి చనిన
మనసు కరఁగక పోవునా ! యని తదీయ, పదములం దిడి శిశువు నప్పడఁతి యేగె. ౧౪౨.

వ. ఇట్లామిత్రవింద భాధవనంబును బాసి వెడలినతోడన కృపాశూన్యుండగు నానృపాలుండు వక్రచిత్తునిబిలిచి యిట్లనియె. ౧౪౩.

క. “వననిధినిదాఁటి యటని, ర్జనవనమునశిశువువిడిచి సరగుననరుదె”
మ్మనవుడువాఁడును “వల్లె”, యనెనప్పుడుమంత్రి యూనికనువినయమునన్. ౧౪౪.

చ. “కటకట! నోరులేనిచిఱుకందువుదీనియెడన్ గృపన్ దొలం
గుటతగునయ్య; నాదుపలుకుల్ చెవిఁజేరిచి కావుమయ్య; యు
త్కటగహనంబునందిడినఁగల్మషమబ్బునుమానుమయ్య; హృ
త్పుటమును గాల్చుకోపమును బోవఁగఁజేయఁగదయ్యభూవరా! ౧౪౫.

చ. తలఁపకమంచిచెడ్డలుప్రధానముక్రోధము గాఁగఁజూచి; తాఁ
జలుపునుగర్జ మెవ్వఁడువిషాదమునొందును వాఁడుపిమ్మటన్
గలతెఱఁగించుకారయక గారవుముంగిని గొట్టిచంపిక
ట్టలజడిమీఁదఁగన్నవసుధామరు చందమునన్ ధరావరా! ౧౪౬.

వ. ఏలిక కక్కథ వాక్రుచ్చెద దత్తావధానులరై చిత్తగింపుఁడు. ౧౪౭.

గీ. గౌడదేశంబునందొక్క గ్రామమునను, దేవశర్మాభిధానభూదేవుఁడొకఁడు
నిగమజడుఁడుండునతనికి సుగతి నొసఁగు, నందనులు లేమి కొంతయుఁగుందుచుండె.

చ. అతనివధూలలామసుగుణాన్వితయొప్పునయాజ్ఞసేని; యా
సతియనపత్యకానఁదనసాటి నెలంతుకలెల్లఁబుత్రసం
తతిఁగని పెంచుచుండఁగనుదానునుముచ్చటనొందుచున్ సుత
ప్రణతికినైయనారతము వందురుచుండెహృదంతరంబునన్. ౧౪౯.

సీ. కనుఁగొన్న యోగిసంఘముపొంతలకుఁబోయి కాళ్లుకడుపులుపట్టి కరమువేఁడి
వేళ్లువెల్లంకులు వేమారుకట్టించుకొనుచును జూచినకోవెలలకుఁ
జని దేవతలకెల్లఁజాగిలిమ్రొక్కుచుఁబొడగన్న నదులందుమున్కలిడుచు
భువిలోనలేనినోములనెల్లనోముచుఁగడపుచుండెను గొంతకాలమిట్లు
కలికిపిమ్మటనీశ్వరుకరుణవలన, గర్భవతియయియొకనాఁడు కనియెమదనుఁ
బోనిసౌందర్యశాలినిబుత్రునొకని, దేవశర్మముదబ్ధిని దేలియాడ. ౧౫౦.

ఆ. కనకకనకకన్న కాన్పుగావునవారు, కాలుఁబొమ్మనుండి నేలమీఁద
నోవనీకప్రాణములభంగిఁగాంచుచుఁ, బెంచుచుండిరనుఁగుబిడ్డఁబ్రేమ ౧౫౧.

సీ. ఒకనాఁడుబ్రాహ్మణికచాబ్జదళనేత్రబిడ్డను బాలిచ్చిప్రీతితోడఁ
దొట్టిలోనునిచినిద్దురపుచ్చియచ్చోటజీవితేశ్వరునిల్పి కావలిగను

బోరుగువీధినిమున్న పుట్టింటివారిని, గనుఁగొనఁగాఁగోరిచనిరొ ; నాఁడు
పర్వదినంబౌటఁబార్థివుకడనుండి, దానమిచ్చుటకు నాహ్వానమొకటి
వచ్చెవిప్రునకాతండుబహుదరిద్రుఁ, డగుటనయ్యదిగొనఁగఁగట్టాసపొడమి
యంతదనుకను గాచినయనుఁగుఁగూనఁ, బాసిపోఁజాలకెడఁదనిప్పగిదిఁదలఁచె. ౧౫౨.

గీ. "నేఁటికాలంబునకుధరానేతపుదయు, కలిగెనామీఁదఁ; బండితుల్ పలువురుండ
వారినెవ్వరిఁగాదనిభక్తితోడ, నాకెయిడనెంచివర్తమానంబుపంపె. ౧౫౩.

గీ. జనవిభుఁడునన్నుభాగ్యవంతునిగఁజేయు, వలయునని యెడితలఁపునఁబిలువనంపి
నపుడెనాపాలిదౌర్భాగ్యమవసరమున, కీయసంవర్గ్యమునుగూర్చెనేమిబుద్ధి. ౧౫౪.

ఆ. ఇంతివచ్చునెప్పుడేఁ; బోయినానంబు, పుచ్చికొనుటయెపుడు ; పొలఁతిరాక
యున్న నేమి ! పోదునన్న నీబొట్టియఁ, గాచువారలెవరుఁగానరారు. ౧౫౫.

గీ. శోకమూనెదనన్నఁదమ్మాభిభుండు, దానమన్యులకిచ్చునుదక్షిణంబ
యొకయుపాయంబుతోఁచుచున్నదిపుడు, దానినొనరించిపోవుటుత్తమము నాకు.

చ. తడవులనుండి పుత్రునివిధంబునఁబెంచుచున్న బభ్రువున్
బుడుతకుఁగాపుగానునిచిపోయెద"నంచెదనిశ్చయించియు
వ్వడువునవాచరించిచనెఁబార్థివచంద్రనిశాంతసీమకున్
వడివడిదానముంగొనెడివాంఛమహీసురసత్తముండొగిన్. ౧౫౬.

ఆ. మనపుబిడ్డమీఁద ; మైరాజమందిర, మందునిల్వెనాథరామపుంశు
అచటఁగృష్ణసర్పమాతొట్టిచేరుల, గుండఁబ్రాఁకివచ్చుచుండెఁదమిని. ౧౫౭.

వ. ఇట్లు తలిమంబున నిదురించు బాలునిపైకివచ్చు కాలసర్పంబును విలోకించినకులంబు సుకరంబుగా నెగిరి మెడపట్టుకొని తుత్తునియలుగాఁ గొఱికివైచె. ఇట భూసురుం డును రాజగృహంబునఁ గాసు వీసంబులం గ్రహించి పుత్రప్రేమ తన్ను త్వరపెట్టఁ బుడమిని మడిమలుమోపక డోలాయమాన మానసుండై మహావేగంబున వచ్చుచుండె నంత. ౧౫౮.

సీ. తనస్వామియైనవిప్రునిపాదశబ్దంబు, బభ్రురాజముచెవిఁబడినయంత
కాలసర్పంబురక్తంబంటికొన్నట్టి, నోటితోఁదావచ్చుబాటపాడుగు
ననురక్తబిందువుల్ పెనుకాల్వగాజాఱఁ, దలదువారంబుపొంతలకునెగుచు
వైాయి సంతోషంబుపొదలనాతనికాళ్ల, వేళ్లనుబడిచాలఁబెనఁగఁజొచ్చె
జ్ఞాసుపుఁడురక్తలిప్తముఖంబుగలుగు, నకులమును గాంచివికలమానసముతోడఁ
దనకుమారునిఁజంపివచ్చెననితలఁచి, యిట్టులనియెనుదుఃఖంబుపట్టలేక. ౧౬౦.

క. "పెంచినవిశ్వాసంబా, క్రించుకయుఁదలంపకకట! యీసోయగపుం
జుంచుకొమాఱునిఁగనికర, మెంచకయోదోసకారి! యెటుచంపితివే." ౧౬౧.

క. అనిదురహంకారంబునఁ, దనచేరువఁదనరు చున్నదండముహస్తం
బునసంకించినకులమును, బెనునిద్దురపొమ్మటంచుబిట్టుగమోదెఁ. ౧౬౨.

గీ. మోఁదుశిరమునఁదగులంగముంగిగ్రుడ్లు, వెడలనిడిసేలఁబడివిలవిలనుదన్ను
కొనుచునొకయఱపఱచిగ్రక్కునను జేరె, నసువులుపరిత్యజించియమాలయుంబు.

గీ. అట్లుముంగినిజంపిబ్రాహ్మణుఁడుముద్దు, కొమరునిదలంచిగుండియల్ గ్రుద్దుకొనుచు
లోనికినిజనియూరొయెలలోనఁజెక్కు, చెదరకుండఁగనిదురించుశిశువుఁగాంచి. ౧౬౪.

క. ఎలమినిబడిపదపడిఁబాం, తలఁదెగిపడియున్న నల్లత్రాఁచునుగనివి
శ్చలుఁడై యద్భుతమందుచుఁ, గలయూపుగ్రహించిదుఃఖకంధిమునింగెఁ. ౧౬౫.

వ. ఇట్లు మునింగి శోకోద్రేకమ్మున నురమ్ము శిరమ్ముఁ గరమ్ము గోరమ్ముగాఁ గరతలమ్మునం గ్రుమ్ముకొనుచు నక్కటక్కటా! యెక్కడ నెవ్వనికిం గలుగని కలుషంబు తనకు సంప్రాప్తమయ్యెగా యని పెద్దతడవొక్క పెట్టున వెక్కివెక్కి యేడువంజాగె. కావున నేపనియును సావకాశంబుగ విమర్శింపక తమక పడి యొనరింపం జనదు. నా మనవిని విని యీనీతునుఁగు నిసుఁగును నిర్జనవనమున కనుపక కనికరమునఁ గనుఁగొని మనుపుటుచితం" బనవుడు కోపపిశాచావేశపరవశుఁడగు ధరణీశ్వరుం డప్పలుకులు పెడచెవి నిడియె. ౧౬౬.

గీ. వక్రచిత్తుండుదయలేనివాఁడుగానఁ, గటకటా! కందుపునుఘోరకాననమున
విడువఁదలపోసియొకచిన్న పడవనెక్కి, తఱలెధరణీశ్వరునియాజ్ఞఁదలనుదాల్చి.

చ. దురితలతాలవిత్ర! భవదుఃఖమహార్ణవయానపాత్ర! ము
ష్కరపురదైత్యజైత్ర! సురసంయమినిష్కుటచైత్ర! భూమిభృ
ద్వరతనయాకళత్ర! హరిపద్మజవాసవముఖ్యదేవతా
వరనుతిపాత్ర! వైరికులవార్ధిలసద్బడబాగ్నిహోత్రమా! ౧౬౭.

క. కరుణావరుణాలయ! భా, స్కరశశిశిఖినేత్ర! ముక్తికాంతాప్రాణే
శ్వర! చిన్మయవిగ్రహ! దు, ర్భరమృత్యుప్రాణభంగ! వార్ధినిషంగా! ౧౬౯.

క. శాపాయుధపుత్రకపృ, త్తాపహరా! భుజగహార! ధననాథసఖా!
పాపాటవీదవానల! తాపత్రయహరణ! పండితస్తుతచరణా! ౧౭౦.

గద్యము.

ఇది శ్రీమదాపస్తంబసూత్ర కౌశికసగోత్రపవిత్ర జయంతికులకలశార్ణవరాకాకైరవమిత్ర భావనారాయణపౌత్ర రామనార్యపుత్ర వేంకమాంబాగర్భశుక్తిముక్తాఫల శ్రీమదాకుండివ్యాసమూర్తిదేశిక పదసేవాపరాయణ భావనారాయణప్రణీతంబయిన సుమిత్రచరిత్రంబున ప్రథమాశ్వాసము.

శ్రీ శివార్పణమస్తు.

శ్రీరస్తు.

శ్రీభీమలింగాయనమః.

సుమిత్రచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీమజ్జయంతిరామధ, రామరహృత్కమలకర్ణికాంతరభృంగా!
కామమదభంగ! దాక్షా, రామపురీభీమలింగ! రమ్యశుభాంగా! ౧.

వ. దేవా! యనంతర కథావిధానంబును సావధానంబుగ నవధరింపుము. ౨.

ఆ. వక్రచిత్తుఁడట్లు వనసీమ కేగను, మిత్రభూధవుండు మెలఁత యెడలఁ
గరుణమాలికులట గానిశ్చయము చేసి, కొన్నవాఁడుగా నగ్రాహుఁడగుచు. ౩.

ఉ. దైవతవాక్యరత్నసముదాయముఁ దేఁగ నేగినట్టియా
సేవకులైనఁ బట్టణముఁ జేరక పూర్వమెయూర్మిమాలిరా
జీవదళాక్షి సాధ్వి నసుశీలవిమర్శ మొనర్పరచ్చకున్
భూవరుఁ డీడిపింపఁ దనబుద్ధిఁ దలంచె దురాగ్రహంబునన్. ౪.

ఆ. తలఁచి చెంతనున్న తన సేనకులఁ జూచి, "చెఱను బెట్టఁబడిన చెలియ నిటకుఁ
దెండ"నంగ వారు "దేవ! హసా"దని, కదలి యపుడు బందిగమునకరిగి. ౫.

సీ. పెనుముళ్ల పంజరంబునఁ జిక్కి తపియించు, రమణీయ రాజకీరంబు పగిదిఁ
గాకులాయసంగతమౌ మవెతలొందు, చెలువంపుబాలకోకిలము లీల
నెఱినిపాదుండు పన్నినవాగురులఁ దగు, లొక్కనిపొక్కు కలరవాంగనవితాన
మొగిలిపూదుప్పుగమ్ముకొనంగ నేతెన్ను, తెలియక యల్లాడు తేఁటిపోలె
బందిగంబున నున్నట్టి పరమసాధ్వి, మంజువాణి నిదుఃఖనిర్మగ్నహృదయ
నిరపరాధినిఁ గనుఁగొని నెమ్మనముల, నలజడినిబొందు చిట్లని తలఁచిరపుడు. ౬.

చ. "కటకట! కన్నకూఁతునకుఁ గల్గినదుర్గతి నాలకించి; హృ
త్పుటమును గాల్పశోకశిఖి; మూర్ఛ మునింగియొకింత సేపు; ప
మ్మటఁ దెలివొందిమాటికిని మాటికి హా! సుతయంచు నేడ్చునీ
కుటిలశిరోజ నెట్లు సభకుం గొనిపోవుదమం"చు సాస్రులై. ౭.

గీ. చిత్తముట్టూఁతలూఁగని శ్లేష్టులగుచు, “ధారుణీశ్వరు నాజ్ఞ నుదాఁటెనేని
ప్రాణహాని” యటంచు నుభయము నొంది, కమలపత్రాయతాక్షి చెంగటికి నేగి. ౮.

క. కనుఁగవనీరొలుకఁగవం, దనములనతిభక్తిఁజలిపి “తల్లీ! నిన్నుఁ
జనవిభుఁడు త్రోడితెమ్మనె, ఘనదోషంబెదియొ యోలగంబుననరయన్. ౯.

క. అమ్మాటలీటెపోట్లవి, తమ్మునవెమ్మదికినాఁటఁదగఁగణికయు “హా దై
వమ్మా!” యనియాక్షణమున, సొమ్మసిలెన్ దుర్భరాతిశోకము కతనన్. ౧౦.

ఆ. ఇట్లుసొమ్మసిల్లి యొలనాగతనయంత నేదతేఱి రాజసేవకులను
గాంచి “యన్నలార! కమలోద్భవుని గీఁత, దాఁటవశమె” యనుచుఁ దరలెనబల. ౧౧.

ఆ. ఇట్లు వెడలితనదుపట్టికిసంప్రాప్త, మైనచెడుగు తనదుమానసమున
కపుడుజ్ఞప్తివచ్చియామ్మకడుపుడు, కునకుఁదాళలేకకుందెనిట్లు. ౧౨.

గీ. “భవ్యసంపదలకు నాలవాలమైన, యొకమహారాజగృహమున నుద్భవించి
మిగులగోముగఁబెరుగంగఁదగిననిన్ను, నడవినడలంగలిఖియించెనావిధాత. ౧౩.

చ. తనయరొ! తావకీయముఖతామరసంబును గాంచినంతనే
మనమునఁగోపతీవ్రమణుమాత్రమయేనియుఁదగ్గునే మునిన్
గనినయనుంగుతండ్రికని; క్రన్నఁబంచితిఁగానియిట్లుహా
వనములపాలు సేయుననిభావమునందలపోయనైతినే. ౧౪.

సీ. దరిలేనిదుఃఖసాగరమధ్యమందున్నఁ, జెఱసాలలోఁబడిచివుకుచున్న
ఘోరాపదలుచుట్టుకొనివేపుచున్నను, వ్యాఘులాక్రోటవచ్చిపట్టుకొన్నఁ
గడుపారఁదినఁగూడుగలుగకయున్నను, జూడఁజుట్టములేకసొలయుచున్న
భర్తనాపైనెంతపగఁబూనియున్నను, నిందలెన్నియొవచ్చినెత్తిఁబడిన
నేమహావస్తువును జూచియేనుశోక, మడఁచుకొనుచుంటినావస్తువక్కటకట!
యడవిపాల్సేసితివెదైవమా! యిఁకెట్లు, మేనఁజీవంబులనుదాల్చి మెలఁగుదాన.” ౧౫.

వ. ఇట్లు సాకారయగు శోకదేవతయుంబోలె రాజసభాభవన ముఖద్వారంబు సమీపంబునకువచ్చి నిలువంబడియె. ౧౬.

ఆ. అపుడు తనదు దేశమందలిపెద్దలు, సచివచయముబంధుసముదయంబు
నిండియున్న సభను నీరేజదళనేత్ర, నిలువఁగట్టు చేసినృపవరుండు. ౧౭.

చ. కొలువుననున్నవారిఁగనికోమలితప్పును దెల్పియారయన్
వలెననికోరె; నత్తఱినివారిజపత్రవిశాలనేత్రయా

దలఁదగ వాంచి నేరమెనొ తానొనరించినదానికైవడిన్
నిలిచెను వారితీర్పువిననిర్భరదీనముఖాంబుజాతయై. ౧౮.

వ. తదవసరంబున. ౧౯.

ఆ. తిరువనంతపురికి దేవతా వాక్యంబు, తేఁజనినభటులు తీవరముగ
వచ్చి తత్సభాగ్రభాగంబునను నిల్చి, మానవేంద్రునకు నమస్కరించి. ౨౦.

ఆ. ముద్రవైచి మిగుల భద్రంబుగాఁ దెచ్చి, నట్టిజాబు తత్పురాధిపతికి
గౌరవముగ నొసఁగి కరములు జోడించి, యొక్కమూల నిలిచి నొదిగి వారు. ౨౧.

గీ. అప్పుడు సుమిత్రధరణీశు నాజ్ఞఁ బొంది, సభికుఁ డొక్కఁడు విడఁగొట్టి జాబు ముద్రఁ
గొలువువారలు వినునట్లు లెలుఁగు నెత్తి, చదువఁ దొడఁగెను దద్వాక్యసరణి నిట్లు. ౨౨.

సీ. " నిరపరాధిని సాధ్వి నిర్మలచారిత్ర, మహితగుణశ్రేణి మంజువాణి
నిష్కళంకుం డతినిశ్చలచిత్తుండు, సత్యసంధాఢ్యుండు చంద్రవర్మ
యాలోచనాపరుం డగు బహుమానుఁడే, నిక్కంపు భృత్యుండు నృపవరునకు
జారత్వశంక నిష్కారణంబుగఁ బెట్టు, కొనిన కూళ సుమిత్రజనవిభుండు
అడవి విడువఁ బంపఁబడిన ముద్దులబిడ్డ, దొరకకున్న యెడల దుఃఖమునను
గడుఁ గృశించి తుదకుఁ గడతేఱు సింహళ, క్ష్మాతలేశ్వరుండు సంతులేక." ౨౩.

చ. అని చదువన్ సుమిత్రవసుధాధిపుఁ డానుడు లించుకేని యున్
మనమున విశ్వసింపక నుమానము నొందెను మంజువాణికిన్
ఘనముగఁ గూర్చు నెచ్చెలులు గాటపులంచము భృత్యకోటికిన్
య్యననిడి యీకుతంత్రమహాహా! కలిగించిరటంచు నెంతయున్. ౨౪.

క. తన సందియ మెల్ల సభా, జనములకుం గూడ వినిచి జననాయకుఁ డ
వ్వనితామణిని విమర్శన, మొనరింపఁగఁ దత్క్షణంబ యుత్తరు వొసఁగెన్. ౨౫.

ఆ. అపుడు చూచువారలందఱు నిర్విణ్ణ, చిత్తులగుచు రాచచెలియఁ గాంచి
" పరమసాధ్వి కెంత దురవస్థ కలిగెహా!, తరమె కాలగతిని దాఁటుటకును. ౨౬.

క. తొలి బాముల నొనరించిన, బలుకొలలం గలుగు ఫలము పడయక యుండన్
దలమే నొసటన్ గన్గల, బలియునకేన్ విధికి నేనిఁ బద్ధాత్మునికేన్." ౨౭.

వ. అని యనేకవిధంబుల విచారించి. ౨౮

సీ. " దగ్ధదైవమ! నీకు దయ మురాదెయిసుమంత, కోమలిపై " నని గొణుగువారు
" నిర్దోషురాలిపై నేరంబు మోపెనీ, దుర్మార్గుఁడ " నుచును దూఱువారు

"వెడఁగుసందియ మొండువిభునకుజనియించె, నకట! యేమనవచ్చు" ననెడువారు
"న్యాయాధిపతులైనన్యాయంబుపరికింపఁ, గలరో? లేరో!" యనికలఁగువారు
"ముందువెనుకలుచూడకతొందరపడి, దండనముచేసిరేనియుఁదప్పకుండఁ
బాతకముసిద్ధమ" నుచునుబలుకువారు, నగుచుఁజూపఱుగునగుసలాడిరంత. ౨౯.

మ. ఒకభృత్యుండరుదెంచికన్నుఁగవనీరొల్కంగదౌవారిక
ప్రకరంబున్ వడిఁద్రోసికొంచుధరణీపాలోత్తమాంఘ్రిద్వయిన్
వికలాత్ముండయిమూర్ఛనొందెజనముల్ నిశ్చేష్టులైచూడ: నా
యకులుందత్తఱపాటుతోడనిదియేమంచుం బ్రశంసింపఁగాన్. ౩౦.

వ. ఇట్లు మూర్ఛిల్లి కొంతవడికిం దెలివొంది నోటనెకపట్టున మాటరాకయెట్టకేల కెలుంగు దెచ్చికొని యిట్లనియె. ౩౧.

శా. "భూపాలాగ్రణి! కృష్ణఁడాత్మజననిన్ మోమోటలేకీపుడు
సక్రోధావేశమునన్ విమర్శసలుపంగొంపోయి నావన్నయా
పాపంపుంబలుకాలకించి; యెడఁదన్ బల్మాఱులజ్జించి; సం
తాపంబాత్మదహింపమైమఱచి; ప్రాణంబుల్ త్యజించెన్ వడిన్." ౩౨.

చ. అనవుడుమంజువాణిమదినారటమందుచుగర్భశోకమా
త్మనువివశంబుచేయఁగ నైధైర్యముసర్వముదూలి "హాసుతా!
ననువిడనాడిపోయితివె, నాయవమానముచూడలేక, యే
మనివిధిమాఱుదాననిఁకహాసుకుమార! కుమారరత్నమా! ౩౩.

గీ. పూర్ణచంద్రునిబోలునీముద్దుమోము, కలువలనుమేలమాడునీకన్నుదోయి
కనకకాంతులహసియించుతనువిలాస, మకట! నేఁజూడకెట్లోర్తు రాకుమార! ౩౪.

ఆ. నిన్నుఁగనకయున్ననిమిసంబునాకొక్క, యుగమువలెనెతోఁచుచుండునయ్యయొ!
మేనువాసినీవుమీఁదిలోకంబున, కరుగనెట్లులోర్తు రాకుమార! ౩౫.

సీ. తల్లీ! యటంచుఁ జెంతకునల్లఁజనుదెంచి, కూరిమిమైఁబల్కువారలెవరు?
వీనులుసొగియుంగవింతవింతలకతల్, గారాబమునఁజెప్పువారలెవరు?
సంగాతకాండ్రతోడంగూడిమాడియొ, య్యారంబుగానాడువారలెవరు?
నీతండ్రియొడిలోననెమ్మిమైఁగూర్చుండి, పద్యముల్ చదివెడువారలెవరు?
నేత్రములశోకజాశ్రువుల్ నిండుకొనఁగ, మాటిమాటికిని న్నెంచిమరుగుచుండు
ధాత్రినెవరూఱడింతురుతండ్రి! నీవు. భవ్యదేవేంద్రలోకనివాసివైన. ౩౬.

క. అల్లారుముద్దుపలుకుల, నుల్లంబునకుత్సవంబునొదవింపఁగదే
చల్లంబలుకుమికనుఁగవఁ, నల్లనఁజెంగటికిసరగనరుదెంచిసుతా! ౩౭.

క. పోలునుబొందెలుఁగకభూ, పాలుఁడునను బందిగమునఁబడవైచిననో
బాలక! నిన్నుంగనుఁగొని, తాలిమిమైదుఃఖమునకుఁదాళితితండ్రీ! ౩౮.

సీ. కిసలయమ్రదిమంబుహసియించునీమేని, సోయగంబిఁకనేడఁజూతుతనయ!
అమృతంబుగురియునీయందంపుఁబలుకుల, వీనులనిఁకనెందువిందుఁబుత్ర!
చింతాంబునిధిలోనఁజిక్కిపొక్కెడువేళ, నేర్వఁబోకనువారలెవరుకొడుక!
నిద్దంపుఁబండువెన్నెలఁబోలునవ్వునఁ, దాపమెవ్వరడంత్రుతగఁగుమార!
హారఘనసారతారకర్పూరములను, జల్లఁదనముననిరసించుసరవినెవరు
కౌఁగిలింతురురానను ఁగన్నతండ్రి! యీవవిచ్ఛిన్నపదవికినేగితేని. ౩౯.

ఉ. ఎవ్వరివేఁడుకొందు, పరులెవ్వరునన్నొగినాదరింతు, రిం
కెవ్వరునాకుదిక్కు, మఱియేగతిజీవములన్ భరింతు, హా!
యెవ్వరుతాపమాఱుపుదు, రీశ్వరుఁడిట్లుదయావిహీనుఁడె
నెవ్వగపాలుసేయుటకునిన్నుదివంబునఁజేర్చెఁబుత్రకా! ౪౦.

గీ. వీఁడులంజియకుదయించినాఁడటంచు, సూడులెల్లఱువ్రేలెత్తిచూపకుండఁ
దనువుదిగనాడిసుఖివైతెయనుఁగుఁగుఱ్ఱ, నేనెయాఱడికోర్చినిలిచియుంటి." ౪౧.

చ. అనిపలవించి "హాతనయ! హాతనయా! తనయా!" యటంచురో
దనమొనరించుచున్ వగకుఁదాళఁగజాలకమూర్ఛవోయెన
జ్జనవిభుభార్య, దుఃఖమునసఖ్యులునిల్చిరిబొమ్మలట్ల, క
న్గొనలనుశోకజాశ్రువులనూనముగాఁ బ్రవహింపనత్తఱిన్. ౪౨.

చ. తనసుతుఁడట్టులీల్గెననుదారుణవార్తసుమిత్రుమానసం
బునకొకవాఁడినారసపుఁబోటువలెన్ దగులంగభార్యపైఁ
గనికరమించుకంతగలుగంగనుదత్పరిచారికావళిం
గనుఁగొనిపల్కెఁగన్నులనుగ్రమ్మెడునశ్రులఁగ్రుడ్డఁగ్రుక్కుచున్. ౪౩.

క. "చెలులార! మీరలిప్పుడు, చెలిఁదోడ్కొనిపోయివెలికిశీఘ్రంబుగనీ
తలకృత్యములొనరింపఁగ, వలె" ననవుడువారలెల్ల "వల్లే" యనుచున్. ౪౪.

క. కొనిచనిరిరాజచంద్రుని, వనితామణినవ్వలికినివసుధావరుఁడున్
దనయునిగొనములనెంచుచుఁ, దనభృత్యునిఁజూచిపలుకుఁదరుగనివగతోన్. ౪౫.

గీ. “తనువుదిగనాడిస్వర్లోకమునకుఁజనుచుఁ, దనయుఁడేమనె నూతనతంత్రి నెంచి
తెలుపుమ” నవాఁడుకనులనీరొలుకుచుండఁ, బార్థివేంద్రునిఁగనుఁగొనిపలికెనిట్లు.
ఆ. “దేవ! నీసుతుండు దివికేగునదనునఁ, గనులనీరుఁదచ్చికొనుచునీకుఁ
దెలుపుమనుచుఁగొన్నిపలుకులానతియిచ్చెఁ, జిత్తగింపుమయ్య చింతమాని.” ౪౭.
ఆ. “నీదురాగ్రహంబునీదుసందేహంబు, వదలియింకనైనఁబరమసాధ్వి
యైననాదుతల్లినవమానపఱుపక, కరుణఁజూడుమయ్యకన్నతండ్రి! ౪౮.
ఆ. నీదుకోపమునకునేబలియగుచుంటి, నిక్కమింకనాకునీళ్లువదలి
శాంతినూనితేనిచాలమేలగుఁగాక, యున్నవంశనాశమొదవునయ్య.” ౪౯.
వ. మఱియుం దల్లితోడం గూడ నిట్లు తెలుపుమనియె. ౫౦.
క. “ననుమఱచిపొమ్మునాకై, వనటంబడిక్రుంగఁబోకుపార్థివుమదిలో
ననుమానమేమదనుకను, దనుపునజీవములునిల్పుతాలిమిఁదల్లీ!” ౫౧.
వ. అనిపలికి మిమ్ముందలంచి పలుతెఱంగుల పలవించి పలవించి శరీరంబువిడిచె నని తెలుపు
చున్న సమయంబున. ౫౨.
ఆ. మిత్రవిందవచ్చినేత్రగోళకముల, నశ్రుజలముకాల్వలగుచుఁబాఱ
క్ష్మాతలేంద్రుపాదజలజాతములమీఁద, వ్రాలియిట్లులనియెవంతమిగుల. ౫౩.
క. “ధరణీశోత్తమ! తావక, సరసీజదళాయతాక్షిసంతాపంబున్
భరియింపఁజాలకక్కట!, సురలోకముఁజేరెఁగనఁగసూనుని” ననుచున్. ౫౪.
క. ఆపలుకులెల్లవినిధర, ణీపాలాగ్రణిమనంబునీరైపశ్చా
త్తాపంబు నొందఁజొచ్చెను, “గోపంబుననింతదెచ్చుకొంటి”నటంచున్. ౫౫.
ఆ. మంజువాణి; సాధ్వి; మహితగుణాన్విత; నిరుపమానచరిత; నిర్మలాత్మ;
దోషరహితయనుచుఁదోఁచెసుమిత్రుని, నెమ్మనమునకిపుడునిశ్చయముగ. ౫౬.
ఉ. కానకకన్నగారవపుఁగందువొకండుననీగ్గెఁ, బుత్రియున్
గానకుఁబంపఁగాఁబడియెఁ, గావుననామెలభింపకుండినన్
దానవపత్న్యుఁడైకెడయుదారినిజంబుగఁదోఁచఁబట్టిభూ
జానికినమ్మకంబొదవెన్వాంతమునందలవేల్పుపల్కులన్. ౫౭.
ఆ. తానుబెట్టువెతకుఁదాళంగఁజాలక, మానసంబుకలఁగిమగువమిన్న
తనువువిడిచెననుచుఁదలఁచిసుమిత్రుఁడ, క్రొమ్మనెంచియిట్లుకుందఁజొగె. ౫౮.
క. “నినుఁబోలుపరమసాధ్వికి, ననుపమచరితకునునిర్మలాత్మకుఁగీడుల్
పొనరింపసాహసించిన, చెనఁటికినాకేలతనువు! ఛీకాలుపనే. ౫౯.

గీ. ఉవిదరో! నీవురవ్వకునోర్వలేక, పాపకర్మునిజడునినన్బాసియయయొ!
కలుషభూయిష్ఠమైనభూతలమువిడిచి, భూరిసుఖదంబుస్వర్గంబుచేరినావె. ౬౦.

సీ. కలనైననొకయీఁగకాలంతనామాటజవదాటియెఱుఁగవుచంద్రవదన!
యొకసారియైనవేడుకకును నాతోడఁగలహింపనొల్లవుకమలనయన!
మిన్నొక్కపెట్టునమీఁదనుబడినను ధైర్యంబువిడువవుతలిరుబోణి!
మెడలమీఁదనుగత్తియిడినప్పుడైనను గల్లలుపలుకవుకంబుకంఠి!
బధిరపంగ్వంధభిక్షుకవ్రాతములను, రక్షణమొనర్తువరసికార్తస్వరాంగి
నన్నుఁబోలిననిర్భాగ్యనకునునిన్నుఁ, బోలినపొలంతినిలుచునా ! పూవుబోణి. ౬౧.

గీ. చిరతరంబుగనీగుణోత్కరముచెఱిఁగి, యుండియును గాలవశమునసొదవిశంక
కటకటా! రిత్తయాఱడికట్టితినని, నన్నువిడనాడిపోతివేనాతిమిన్న." ౬౨.

క. అనితనయాలిగుణోత్కర, మునుమాటికిఁదలఁచిపొగిలి భూపతియంతన్
దనయునిమరణము హృద్యౌ, దనమొనరింపంగనిట్లుతల్లడపడియెన్. ౬౩.

గీ. "హాశరత్కాలపూర్ణహిమాంశులపన!, హాయనర్ఘావతంసమా! హాకుమార!
హాయనుఁగుకుట్టి! నిన్నునన్యాయముగను, జంపికొంటిని నావంటిజడుఁడుగలఁడె. ౬౪.

ఆ. హాకుమార! తల్లికబ్బిననవమాన, మునకుఁదాళలేకపొగిలిపొగిలి
జీవములనువిడిచిచేరితే! స్వర్గంబు, పరమనీచునన్నువదలివైచి. ౬౫.

సీ. ఏకడఁగాంతురాయిందుబింబముఁబోనిమురిపెంపునీముద్దుమొగముఁదనయ!
యేవంకవిందురాయెవలేనిచక్కెరపలుకుమించిననీదుపలుకుఁగుఱ్ఱ!
యెన్నడుచేర్తురాయెలమినాహృదయసంపుటమెల్లనిండఁగౌఁగిటనుదండ్రి!
యెప్పుడుగలుగురాముప్పిరిగొన్నమోహముననీచెక్కుముద్దాడఁబట్టి!
పల్లవంబులఁబోనినీపాదయుగళి, బంగరుపుఁజిఱుగజ్జియల్ పరిఢవిల్ల
దంచనల్లననడయాడుచుండఁగన్నుఁ, గవతినియనేడఁజూతురాకన్నతండ్రి!" ౬౬.

గీ. అనుచునందనుఁదలపోసివనటనొంది, మాటిమాటికిఁదలదోర్చిమనుజవిభుఁడు
శోకశిఖిచిత్తమునుజుఱచుఱనుగాల్పఁ, దాళఁజాలకమూర్ఛిల్లెఁదత్క్షణంబ. ౬౭.

ఆ. అపుడుమిత్రవిందయవనీశునకుశీత, లోపచారవిధులనొయ్యఁజలిపి
తెలివిగలుగఁజేసిపలికెనాతనిహృదం, తరమునకునులెస్సఁదాఁకునట్లు. ౬౮.

సీ. "సతిననువ్రతనట్లువెతలపాల్సేయుటకానికర్జముసుమ్మిమానుమంటి
నీప్రతిబింబమైనెగడుచునున్ననిసుఁగుముద్దుమోమైనఁజూడుమంటి

నిక్కంబునీమదికెక్కుడువలుకైవఁదాలిమివహియించితాళుమంటి
ననుపమగుణహారమునకు మేరువువోని సెనరుకొంచెమెడందనిలుపుమంటి
దురితమొకవునంటిఁ, బరువుపాడగునంటిఁ, గీర్తిపూర్ణముగను గెడయునంటి;
వంగసంపుఁబెంపువఱదపాలగునంటి, విడఁగుకినుకనడఁచివేయుమంటి. ౧౯.

ఉ. కొంచియమైననాదుపలుకుల్ చెవిఁజొన్పకతామసంబునన్
జంచలనేత్రనాగతిని సభ్యులమ్రోలకుఁదప్పనాకయీ
డ్పించిదురంతకష్టములఁబెట్టితి, పుత్రునిజంపికొంటి, కో
కింపుటచేఁబ్రయోజనమొకింతకగల్గునె ధారుణీధవా ! ౨౦.

క. కోరెలుఁగనిపసికందువు, నేరమునీకేమిచేసెనిష్కరుణుఁడవై
ఘోరవనంబునకనిపితి, క్రూరా ! యిక్కొలనుబాపికొననేరుతువే. ౨౧.

క. కన్నకుమారునిఁగెడపితి, చిన్నినిసుఁగునడవిపాలుచేసితివకటా !
యున్నలమిన్నను మ్రింగితి, మన్నదొరా ! వగవనేల ! మనుమిఁకసుఖివై. ౨౨.

ఉ. ముద్దులమూటగట్టుచిఱుబొట్టియబొత్తులలోననిల్పి, నీ
యొద్దకుఁదెచ్చి, కాళ్లపయినుంచి, కృపారసదృష్టిఁజూడుమం
చొద్దికవేఁడనాపలుకునొక్కటియుంజెవిఁజొన్పకక్కటా !
పెద్దపులుల్ చరించువనిఁబెట్టఁగఁబంచితినిర్దయుండవై. ౨౩.

ఉ. బందిగమందుఁదళ్లినిడి, బాధలుపెట్టుచునున్నవార్తనీ
వందనుఁజాలకించినయనంబులనశ్రువులోడ, నెంతయున్
గొందలమంది, నిర్దురయుఁగూడనువీడెవటంచుఁదెల్పనీ
డెందముహా ! కరుంగన, కడిందివిచారమదిప్పుడేటికే. ౨౪.

క. కడచినపనులకువగచుట, కడువడినీరతివపిదపఁగట్టిదుటయునో
యొడయుఁడ ! మొఱకులతెఱఁగఁడ, జడికింవాన్రుసఁగకెడఁదసైరణఁగనుమీ.” ౨౫.

వ. అని యిట్లు ప్రభువనిచూడక తేగనాడు నమ్మగువం బొడగని సుమిత్రధరిత్రీ కళత్రుం
డు నేత్రంబులం జాఱు కన్నీరు చీరచెఱంగునం దుడిచికొనుచు నిట్లనియె. ౨౬.

క. “ జారత్వశంకయునియెడు, క్రూరగ్రహమొకఁడుపట్టుకొనివేపఁగనీ
ఘోరంబుసంభవించెను, నారీమణి ! నన్నుదూఱిననుఫలమేమీ ! ౨౭.

ఆ. నాదుదుష్కృతంబునన్నట్లుబాధింప, నీవునొవ్వనాడనేలవెలఁది !
పూర్వజన్మకృతముపొందకతీఱునే, హరునకైనఁజక్రధరునకైన. ౨౮.

శా. క్రూరున్ రావణుఁ జంపి తెచ్చినసతిన్ గుంభింప్రియానంగటా !
పాపుం డెవ్వఁడొ పల్కుపల్కువలనన్ బాపంబునాకొక్కటన్
ఘోరారణ్యమునం దుడించుమనెఁ గాకుత్స్థాబ్ధిపూర్ణేందుఁడౌ
శ్రీరామక్షితినాయకుండు వెడఁగే సీమంతినీరత్నమా ! ౭౯.

చ. పరమపతివ్రతామణి నిభార్యను నిద్దురఁ జొక్కియున్న సుం
దరిని మహావనాంతరమునన్ విడనాడి తదీయవస్త్రము
ద్ధురగతిఁ జించి, తాల్చి బహుదుఃఖమునం జని యెన్ నలక్ష్మా
వరుఁడు వివేకశూన్యుఁ డెకువలయపత్రవిశాలలోచనా ! ౮౦.

కం. తొలిబాములనొనరించిన, కీలలన్నియు నొక్కపెట్టుగుమిగూడి వెతల్
గలిగింపఁ జివరకిట్టులె, పొలఁతిరో ! వేళావిశేషమున వచ్చుఁ జుమీ. ౮౧.

ఉ. అట్టివిపత్తు వచ్చుసమయంబునఁ దెల్వివసప్రదేశముం
బట్టును, మిత్రులాడుహితవాక్యములించుకయేని వీనులం
బట్టవు, తుచ్ఛశంకలను భావము శారదమేఘతుల్యమా
బిట్టుగ నిందపాలగును బిమ్మట మానవుఁ డంబుజాననా ! ౮౨.

గీ. ఇదిమదీయపురాకృతమేల నన్ను, నిందచేసెద" వని పల్కి నృపవరుండు
సతికి సుతునకు దహనసంస్కారవిధులు, జరుపనుత్తగవొనరించి సభను విడిచి. ౮౩.

ఆ. అంతిపురికి నేగి యడవి నివిడువంగఁ, బడినతనయకొఱకు పుడమినైన
విడువనెంచి మిగులవెతలను గుడుచుచు, నెట్టుచుండె దినములెట్టులెట్టొ. ౮౪.

ఆ. అచట వక్రచిత్తుఁ డా నావపై రాజ, పుత్రితోఁ బ్రయాణమును బొనర్చి
కొంతదూరమరుగ ఘోరసమీరణా, సార మొకటఁ బట్టఁ జాగె నపుడు. ౮౫.

సీ. గగనంబునంటు వృక్షగణాగ్రనికరంబు లవనీవధూటి ముద్దాడుచుండె
నొండొంటితోఁ బ్రామఁకులొరయుచుండుటను ధూమమ్ము నల్దిక్కులఁ గ్రమ్ముకొనియెఁ
బలుతెఱంగుల వాయువులు వివధూళిదండాకారమున మింట నలముకొనియె
శరనిధివీచికోత్కరశీకరంబులు మేఘోదకముతోడ మేలమాడెఁ
గురిసె వడగండ్లు చినుకులఁ గూడి, పిడుగు, లడరి యున్నతవస్తులహతము చేసె
వక్రచిత్తుండు వడవడవడఁక నావ, యిచ్చవచ్చినచందాన నేగుచుండె. ౮౬.

వ. అంతఁ గొంతవడి కా సమీరాసారంబు తగ్గుటం జేసి యక్కలంబు చంద్రవర్మరాజ్యంబు చేయు మలయాలయ ప్రాంతంబున నొక్క కాంతారంబు చేరువ తీరంబుఁ జేరె నప్పుడు వక్రచిత్తుండు. ౮౭.

గీ. ఆపురనియేడ్చుచున్నయయ్యనుఁగునిసుఁగుఁ, గనికరముమాలితద్ఘోరకాననమున
విడిచితానెక్కివచ్చినపడవమీఁది, కతిరయంబునఁజనుచున్నయవసరమున. ౭౭.

గీ. పొంతఁబొదఁబొంచియున్నట్టిపులియొకండు, వచ్చిపైఁబడియాదుష్టుమచ్చమాపె
ధారుణీశునికడుబెట్టిదంపుటాజ్ఞ, తానుచేసినకతముననదండనముగ. ౭౮.

సీ. రాజేంద్రుచెంతకురమణిశిరోమణితనయనుంగుకొమార్తనుపుత్రిణిని
నవరత్నమయభూషణంబులఁగైసేసితులలేనిపట్టుదుస్తులనుదొడిగి
యనిపెననంతరంబునవక్రచిత్తుండువిపినాంతరంబునవిడుమవేళ
నొకయాకుపసరునటొకకాగితముమీఁదఁబ్రస్ఫుటంబుగవ్రాసిప్రమతియనుచుఁ
జీరకతికించిచనియొనాచీటియందె, ఘనతరాన్వయసంజాత, కాలవశత
వచ్చెదుర్దశయనికూడవ్రాసెఁ, గాని, యక్షరంబులఁబోల్పవీలబ్బదయ్యె. ౮౦.

వ. తదవసరంబున. ౮౧.

ఉ. గొల్లఁడొకండుదవ్వులనుగోవులమేపుచువక్రచిత్తుఁడా
పిల్లనుడించిపోవుటయు, బెబ్బులివానినిరూపుమాపుటల్
తెల్లముగాఁగనుంగొని, యతిత్వరితంబుగనేగి, ... ద్దిసం
ధిల్లఁగఁగొఁగిటంబొదివితెచ్చెనునైజకుటీరసీమకున్. ౮౨.

గీ. తెచ్చితనముద్దుటిల్లాలికిచ్చినిసుఁగుఁ, దనకుదొరకినచందంబువినిచిపలుకుఁ
“గలికిరో! దీనిఁగడుపునఁగన్నబిడ్డ, కన్నమిన్నగఁబొడగని కావవలయు. ౮౩.

సీ. పరిపూర్ణచంద్రబింబముఁబోలునెమ్మోముకలువపూవులనేలుకన్నుదోయి
పగడాలఁదెగనాడుజిగిమీఱువాతెఱతిలపుష్పమునుబోలుకలికిముక్కు
శరదిందుకాముదినిరసించుచిఱునవ్వుచిందంబునందంబుచెందుగళము
నిద్దంపుటద్దంపునిగ్గునవ్వెడుచెక్కులపరంజిహసియించునట్టిమేను
కనఁగనెుకభాగ్యశాలినిగర్భమందుఁ, బొడమిననిసుంగుగాఁగనఁబడుచునున్న
దతివ! దీనిని ప్రాణంబుప్రాణమట్టు, లారయలకంటనుబడకుండనోముమీవు.” ౮౪.

క. అనవుడు “వల్లె” యనియు, వ్వనజాయతపత్రనేత్రప్రమతినిప్రేమం
బునఁజూచిపెంచుచుండెను, దనకడుపునఁబుట్టినట్టితనయకుఁ దెలుఁగునన్. ౮౫.

ఉ. వల్లవవల్లభుండధికభాగ్యయుతోడలభించినట్టియా
పిల్లనుదాఁచఁగావలసెఁజేదటికంబొకఘోరశత్రువై
పెల్లుగఁదన్నుఁగష్టములఁబెట్టుటచే, నదికారణంబుగాఁ
బల్లియపీడియొండెడనివాసముసేయఁదలంచెనెమ్మదిన్. ౮౬.

వ. ఇట్లు తలంచి యొక్కనాఁడు తనహృదయేశ్వరిం బిలిచి రహస్యంబుగ నిట్లనియె. ౯౭.

చ. “మనకున నేకరత్నమయమండనసంఘముతో లభించెనీ
యనుఁగునిసుంగు, దీని నెఱులారసి కేనియుఁ గీడుమూఁడుఁగా
వునమతియొక్కపల్లియకుఁ బోయి సుఖించుట మేల” టన్నన
వ్వనితయు భర్తయానతికి “వల్లె” యనెన్ గడుభక్తి పెంపునన్. ౯౮.

వ. ఆకాలంబున. ౯౯.

క. మలయాలయరాజ్యమునకుఁ, దలమానికమనఁగఁ దనరి తఱుఁగనిసిరులన్
జెలువై యనంత సేనము, పొలుచున్ భూరమణినుదుటిబొట్టో యనఁగన్. ౧౦౦.

క. ఆపురము చెంతలక్ష్మికిఁ, గాపురమై తనరుకోట్టికకుఁ జనియట నా
గోపకుఁడొకగృహముం గొని, కాపురమును జలుపుచుండెఁ గౌతూహలియై. ౧౦౧.

గీ. ఇట్లు కాపురముండి వ్రజేశ్వరుండు, ప్రమతి భూషలఁ గొన్ని విక్రయమొనర్చి
పశువులను గొని తనసాటివారిలోనఁ, గలిమిబలుములమిక్కిలి ఘనతకెక్కె. ౧౦౨.

గీ. పార్థివతనూజఁ దనముద్దుపట్టి వలెనె, కాంచి పెంచుచునుండెను గాని సుంత
తెలిసికొనఁజాలఁడయ్యెను దైవమిన్న, సింహళద్వీపనాయకశిశువటంచు. ౧౦౩.

వ. ఇట్లత్యంతానురాగంబునఁ బెంచుచుండ నా రాజపుత్రి శుక్లపక్షక్షపాకర బింబంబు
డంబున దినదినప్రవర్ధమానయయ్యె నంత. ౧౦౪.

సీ. కొదమతుమ్మెదదిమ్ము నదలించు నెఱికురుల్ కనుబొమ్మగవ పోడగునిసియాడెఁ
దెలితామరలకు వెచ్చెలికత్తియలఁ బోనికనుదోయి నునుసిగ్గుగడలుకొనియెఁ
జక్కరపలుకుల నెక్కసక్కియమాడు పలుకులఁ బ్రౌఢత్వమలమికొనియెఁ
జివురుసోయగ మెన్ను చెలువంపుఁగెమ్మోవి పగడంపుజిగులను బరిహసించె
నారుచీమలబారును గేరఁజాగెఁ, దళతళత్కాంతి చెక్కులదలము మీఱె
నడలు రాయంచ బెడఁగును నవ్వఁ దొడఁగె, వనజనయనకు నూత్నయౌవనమునందు ౧౦౫.

క. సింగారము రూపూనిన, భంగిని, ద్రొలుకరి మెఱుంగు పరఁతెంచి ధరి
త్రిం గొలిన తెఱఁగున, న, య్యంగనవఱలెన్న వీనయౌవనమందున్. ౧౦౬.

ఉ. ఆరమణీలలామము వ్రజాలయమం దభివృద్ధి నొందియున్;
వారలకన్న విద్యలన వారిగ నేర్వకయుండియున్, ధరి
త్రీరమణాబ్జలోచనలతీరున రూపవివేకవైభవౌ
దారత నొప్పె నైజగుణతత్త్వము మాఱునె యెడనుండినన్. ౧౦౭.

క. ఆమెనుజూచినమనుజాలు, భూమీశ్వరదివ్యసౌధములనిలఁదగుక
న్యామణియేలాకొ గొల్లల, సీమలవసియించెననుచుఁజింతింతురెవనన్. ౧౦౮.

వ. అట్లు జవ్వనంబుననివ్వటిల్లు నాపల్లవపాణిని గొల్లండిల్లు కదలనీయక యెల్లతెఱం
గులనరయుచుఁ, దగినవల్లభు వెదకి విక్రయింప శేషించిన యాభరణంబు లరణంబుగా
నొసంగి పరిణయంబుసేయ నిశ్చయించుకొని యుండెనప్పుడు. ౧౦౯.

చ. చెలువునమీనకేతనుఁడు, శిష్టజనస్తుతిపాత్రుఁ, డంచితో
జ్జ్వలగుణరత్నభూషణుఁడు, పాపవిదూరుఁడు, ధైర్యసారసం
చలితసువర్ణభూధరుఁడు, సత్యవచోనిధి, రామశర్మనా
నలరుసుతుండొకండుమలయాలయభర్తకుఁజంద్రశర్మకున్. ౧౧౦.

శా. ఆతండొక్కదినంబునందుమృగయావ్యాసక్తిమైనేగుచున్
బ్రాతఃకాలమునన్ వ్రజాలయముఖద్వారప్రదేశంబునన్
బ్రీతిన్గాంచెనుబూర్ణచంద్రవదనన్, బింబాధరోష్ఠిన్, గుణ
స్ఫీతన్, గోకిలవాణి, సింహళమహాద్వీపాధిరాట్పుత్రికన్. ౧౧౧.

మ. కనియాశ్చర్యమునొంది ''యిట్టికలికిన్, గాత్రస్వరాంగిన్, లస
ద్వనజాతాయతపత్రలోచన, శరత్పర్వేందుబింబాననన్,
వనితాలోకశిరోమణిన్, గుణవతిన్, బంధూకబింబాధరన్,
ఘనవేణిన్, గరిణీమనోజ్ఞగమనన్, గన్గొంటిమేయెయ్యెడన్. ౧౧౨.

క. నెలఁబోలుమోము, క్రొందే, నెలఁబోలుసువాక్యగరిమ, నెలతాబలుతి
న్నెనఁబోలుంబిఱుఁదులు, చి, న్నెలగనియగునీమెఁబొగడనేర్చునెవిధియున్. ౧౧౩.

ఆ. గుణమణీరజంబుఁగూర్చిశృంగారంపు, రసమునందు, వలపులెసఁగుమలయ
పవనుఁగూడఁజేర్చిపలుమాఱుమర్దించి, స్రష్టయీమెసృష్టిసలుపఁబోలు. ౧౧౪.

ఆ. మోముచందమామమొగిగెల్వనెనుదన్ను, నిరులనంగసోఁగమురులుదనరు
నధరబింబమునకునాసించివచ్చిన, చిలుకలనఁగముద్దుపలుకులలరు. ౧౧౫.

ఆ. వనితసోయగంబువర్ణింపఁదిలకింప, జిహ్వలొక్కవేయిశేషునకును
గనులువేయిదివిజకాంతునకొసఁగంగఁ, బోలుపలుకుపూవుబోణిమగఁడు. ౧౧౬.

సీ. అమృతాంధసులకైననలవిగానిఫలంబుగోపకుల్ వసియించుకొటికఁబొడమె
రతియైనవతిభక్తినుతిచేసిపూజింపఁదగినవేలుపుగొల్లతెగలమెలఁగెఁ
జక్రవర్తులమనస్పర్థకైనజాలురత్నంబువ్రజమందిరముననలరె
రాజేశ్వరులకందరానిపదార్థంబువెడఁగుగొల్లలమందవెలసెనేఁడు

ఏమహాత్మునకబ్బునోయీ మెఱఁగలసి, యీరాజవంజవసుఖములననుభవింప
వాఁడెసుకృతాత్ముఁడరయంగ వానిగృహమె, భూతలస్వర్గమని చెప్పఁబోలునహహ.

ఉ. ఔరవిధాత! నీమహిమమద్భుతమేమనవచ్చు, నిట్టియొ
య్యారిఁ ద్రిలోకసుందరిధరాధిపదివ్యనిశాంతసీమలం
జేయుపకేలచేర్చితివిసీ! యొకగోనగృహాంగణంబునన్
భూరిరుచిం జెలంగుమణిబూదినిదాఁచిన యట్టులక్కటా!" ౧౧౮.

ఆ. ఇట్లుమగువసొగసు నెంతయుఁగొనియాడి, మరుఁడుగురియుకుసుమశరములకును
నిలువలేక మోహజలధినిమగ్నుఁడై, తనయెడంపనిట్లుతలపఁదొడఁగె. ౧౧౯.

ఉ. "ఏలసమస్తసంపద! లిఁకేటికి రాజ్యముగీజ్యముల్, క్షమా
పాలనముల్, సువర్ణమయభవ్యగృహంబులు, నిష్కుటంబులున్!
వేలుపువాలుగంటులను వేమఱుసోయగమంగుమించునీ
బాలిక గాఁగిటందనుపుభాగ్యము దైవము కల్గఁజేసినన్. ౧౨౦.

ఉ. వేఁడిమి మాపితండ్రినను వేమఱుఁదిట్టిపరిత్యజించినన్
వాడలవాడలంగలుగువారుదిసంతులుగొట్టినవ్విసన్
జాడలె తెంగిబంధుజనసంతతిమాటికిరవ్వచేసినన్
వీడఁగఁజాలమోహమును వీసమయేనియునీ వెలందిపై." ౧౨౧.

చ. అనితలపోసి తానొకధరాధిపపుత్రుఁడనిట్టినీచపుం
బనికెటుచొత్తునంచును లవంబును సంశయమందకాగ్రజాం
గనను బరిగ్రహింపఁగడకట్టొనరించి బిడానగొల్లమా
డ్కినిజననెంచె, నీచమునుగీచమదేటికిఁగామికారయన్. ౧౨౨.

వ. ఇట్లుచన నిశ్చయించి, వేఁటతమి న్వెనుకఁబడి యప్పుడు తన్నుంగదిసిన పరివారం
బున కుచిత సత్కారంబులొనరించి యయ్యై మిషలంగల్పించి వారివారియగారంబుల
కనిపి యనంతరంబ. ౧౨౩.

సీ. చెలువంపుసరిగంచుజిలుఁగుగుప్పటిచుట్టికేలఁబిల్లంగ్రోలుగీలుకొలిపి
నెమ్మిపించెముభూషణమ్ముగాఁదలఁదాల్చి చెవిదమాలకిసాలనివహమునిచి
మొగమునసొగసుగామృగనాభిసవరించిసుమహారవితతివక్షమునఁజేర్చి
భుజములఁగురువిందపూసపేరులుగట్టిగడితంపుఁగోలకక్షమునవిఱికి
రాచచిన్నియ లెడలించి రామవర్మ, గొల్లఁడైవచ్చెఁబ్రమతిఁగన్గొనెడువేడ్కఁ
దన్నుఁజూచెడుపాయంపుఁదలిరుబోండ్లు, విరివిలుతుఁడొక్కొయనికడువింతపడఁగ.

వ. ఇట్లువచ్చిన కుమారు నాగోపాలుని రూపంబునఁగా వృద్ధగోపకుం డాశ్చర్యంబునొందుచు నిట్లనియె. ౧౨౫.

ఆ. "ఎవరివాఁడవయ్య! యిచ్చోటికేగెదు! నామమెద్ది! నీవునళినబాణుఁ
డేమియగుదురయ్య! యెఱిఁగింపు"మనవృద్ధ, గోపకునకురాచకొమరుఁడనియె ౧౨౬.

సీ. "వల్లవబాలుండ; భద్రుండు నాపేరు; మలయాలయేశ్వరుమందిరమున
నాలగాపులపైనధికారినై యుండునాతండు ప్రాణంబురీతినన్ను
గారాబమునఁ జూచి కన్నకుమారునికరణి నెల్లప్పుడు కాచుచుండు
రాజసూనుండగు రామవర్మకు నాకు నాతఁడే నేననునంత మైత్రి
యప్పుడా రాజనందనుఁడిచటివనికి, వేఁటకు దేరనలసి నేవిశ్రమింప
వచ్చితి"నటన్న వృద్ధగోపప్రభుండు, వేడ్కనొందెఁ దదీయసద్వచనమునకు. ౧౨౭.

గీ. ఇట్లు వేడుకనొందివ్రజేశ్వరుండు, ప్రియకుమారికఁ బ్రమతినిబిలిచిపలుకుఁ
"దల్లిరో! భక్తినతిథిసత్కారమిపుడు, సలిపికృతకృత్యురాలవై వెలయు"మనుడు.

సీ. అడుగుదామరలకెంపందందుఁ బొలసికుంకుమువన్నెపూసినకొమరుదాల్ప
నొడలిచక్కనిబాజులడరిగోడలుతిన్నియలుహొన్నలందినయట్టులలరఁ
గనుదోయిమించులక్కజముగాఁ బర్వముఁ గలవిరుల్ చల్లినపొలుపుదెలుపఁ
గ్రొవ్విదజిగిమీఁదకును నొఁగినీలిదువ్వలువమేల్కట్టుచెల్వమును బడయఁ
గలికిముసిముసినగవు వెన్నెలలు గాయఁ, బ్రమతి చనుదెంచె నారాచకొమరుకడకుఁ
జక్కఁదనమిట్టులేనీదుసదనమునకుఁ, గలుగఁజేసెదమందని తెలుపుపగిది. ౧౨౯.

వ. ఇట్లు పితృశాసనంబునం జనుదెంచి భూలోకమన్మథునిలీలం గ్రాలునృపాలబాలకుం గాంచి యత్యద్భుతరసాక్రాంత హృదయారవిందయై తనలోఁ దానిట్లని వితర్కింపం దొడంగె. ౧౩౦.

క. "కందర్పుఁడొ త్రిదశేంద్రుని, నందనుఁడో చంద్రుఁడో నలకూబరుఁడో
డెందములరింమనీతని, యందంబువిలాసవతులకందఱకుబలే. ౧౩౧.

ఆ. ఇతనిఁగలసి మెలసి యెల్లప్డు సంసార, రాజ్యభోగములనరహిని దేలు
వారిజాక్షిపుణ్యవైభవం బేపుణ్య, వైభవంబు చేయుపలుకులేల" ౧౩౨.

గీ. ఇట్లుతలపోసియాశరదిందువదన, తనదుకులదైవతంబుచందమునఁ గాంచి
నతిథిపూజలొనర్చెనత్యధికభక్తి, రాజపుత్రుండుకుతుకవారాశిఁదేల. ౧౩౩.

వ. ఇట్టులా కాముకీకాముకులకుఁ బ్రథమదర్శనసమయంబుననె బద్ధానురాగంబు సిద్ధించు టం జేసి పృథ్వీవరకుమారుండు భద్రనాముకుండై ప్రచ్ఛన్నవేషంబునఁ దదీయఘోషాంగనానిలయంబునకుం జని దినదినంబును బంధుత్వగౌరవంబు నెఱపుచు. ౧౩౪.

సీ. ప్రాచీనరాజన్యబలశౌర్యగానలనొగిఁ జెప్పి యలరించు నొక్కనాఁడు
పిల్లనగ్రోవి మోవినిఁబూని పాడియత్యుత్సాహ ముదవించు నొక్కనాఁడు
అత్యంతనీతిదాయకపుసుద్దులువల్కి సాక్కించుమక్కువ నొక్కనాఁడు
మందపైఁ గవియుదుర్మార్గజంతులఁ జంపి యక్కజంబొదవించు నొక్కనాఁడు
పెద్దపులిజున్ను తెమ్మన్న వెఱపులేక, తెచ్చి ప్రియపూర్వకంబుగ నిచ్చి వేడ్క
యొసవఁ జేయును నెమ్మది నొక్కనాఁడు, ప్రమతిపై మోహమున ధరావరసుతుండు.

గీ. భద్రుఁడిం చుక సేపు కన్పడక యున్న, విరహవేదనఁ బెపెయించు వెలఁదిమిన్న
ప్రమతి యించుక సేపు కన్పడక యున్న, విరహవేదనఁ దపియించు విభుసుతుండు. ౧౩౫.

క. వారలయనురాగమునక, పారము దంబుధిని దేలివల్లవుఁ డాసిం
గారంపుఁ గనినతనికిఁ, గూరిమి నొసఁగంగఁ దలఁచు కొనుల్లమునన్. ౧౩౬.

వ. ఇట్లు తలంచి “యిం కొన్నాళ్ళ వానంతరంబున పరిణయప్రయత్నంబులు గావింత”మని తనదేవేరికి తెలియంగించె. ప్రతిమయుఁ దల్లివలన నీసమాచారంబువిని డెందంబున నానందంపు మిం డైనంతనట. ౧౩౭.

గీ. ఇల్లు పట్టక తనపుత్రుఁ డిచ్చవచ్చి, నట్లు తిరుగుచునుంట యనవిని; మక్క
గవ ఎమునని ద్దుగను “బ్రమతి” యటంచుఁ, గలుపరించుట యొనుగనికలఁ గిన్కపుఁడు.

గీ. బంటులను బిల్చి తనపుత్రువర్తనంబు, నరసి రంపెనవారును నపుడె కదలి
సర్వమును విమర్శ గావించి చంద్రవర్మ, పాలికే తెంచి యిట్లని పల్కఁ దొగిని. ౧౪౦.

గీ. “ధరణినాయక! నీయాజ్ఞ తలను దాల్చి, మాఱువేసాలతోఁ డఁగుమారు వెంటఁ
జనితిమాతండు గోపవేషముధరించి, క్రోశదూరంబునందున్న ఘోషమునకు. ౧౪౧.

క చనియొక జంగిలి పొంతం, దనరారెడు నొకరసాలతరురాజముక్రిం
దను గూరుమండియా రెలుఁ, గునఁదనలోఁ దానె యిట్లు గొణఁగం దొడఁగెన్. ౧౪౨.

సీ. “నీమొగంబును నిండు వెలనుగన్గొనకున్న నతివరో! పరితాపమాఱు టెట్లు
నీనవ్వు చిగురు వెన్నెలలు సోఁకకయున్న మదనాంధకారంబు మాయు టెట్లు
నీముకెమ్మోవి తేనియలఁ గ్రోలకయున్న విరహవిదాహంబు వీడు టెట్లు
నీనిండు కౌఁగిట నెమ్మిఁ జేర్పకయున్న పలకాఁక బలుధాకపడలు టెట్లు

నీదువచనామృతంబును నాదుచెవులఁ జిలుకకున్నను దేహంబునిలుపుటెట్లు
పరుగునను వచ్చి కడుపునఁ బాలువోసి, రక్షణముసేయు శేఖర! రాజవదన. ౧౪౩.

ఆ. క్షేమ! చెంతనీవు లేనిక్షణంబొక్క, యుగమువలెనె తోఁచుచుండు నాకు
నీవు చెంతనున్న నెలలెల్ల క్షణముల, పగిది దోఁచుచుండు మగువ నాకు. ౧౪౪.

క. నినునమ్మితి నీదానఁడ, నను వేఱుగఁ జూడఁ బోకు నళినదళాక్షీ!
చను దెంచి సరగ నిచటికిఁ, గనుఁగవకుత్సవ మొనర్పఁ గదవే యబలా! ౧౪౫.

వ. ఇట్లు పలవించి పలవించి కన్నుగన్నట్టివారి నడుగుచున్న యవసరంబున. ౧౪౬.

ఆ. తనశరీరకాంతి ధరణీరుహములకుఁ, బసిఁడిపూఁత పూయఁబడఁతి యొకతె
వచ్చి రాచకొమరుఁ గుచ్చి కౌఁగిటఁ జేర్చి, కుస్తరించి తోడుకొనుచుఁ జనియె. ౧౪౭.

క. రమణియు నీకొమరుఁడు ప్రియ, తమముగ మాటాడువాక్యతతి నెఱిఁగి యమా
విమలాబ్జనేత్ర నామము, ప్రమతి యనం దనరు నర్థవంతంబగుచున్. ౧౪౮.

వ. అట్లయ్యుత్తమనాయికానాయక రత్నంబు లరిగిన యనంతరంబ తత్ప్రదేశ సంచారులగు గోపకుమారులం బిలిచి యడుగ నీ "ప్రమతి" యొకవల్లవపల్లవపాణి యనియును; నీభద్రుండు భూపాలుని కీలారుల కెలికాఁడనియును నుడివి"రన. భూరమణుండు వారలనగారంబుల కనిచి బహుమానునిం బిలిపించి తనసూను వృత్తాంతం బాద్యంతంబును వినిపింప నతండును "మధుపూత్సవంబు సమీపించుచున్న యది గావున నచ్చటికి గొల్లలు తమయిల్లాండ్రతోడను; బిల్లలతోడను; నరుదెంతురు. అప్పుడు నిగూఢవేషంబున మనమును బోయి కర్తవ్యమరయుద" మన నమ్మహీశ్వరుండు సమ్మతించె. ౧౪౯.

ఉ. శ్రీకర! సుప్రసాద! సరసీజభవార్చితదివ్యపాద! సు
శ్లోకశివావినోద! శ్రితలోకసదావనమోద! భక్తహృ
ద్వ్యాకులభంగ! ఘోరతరదానవలోకతమఃపతంగ! ద
ర్వీకరరాజహార! సువివేకిమనోంబుజబాలభాస్కరా! ౧౫౦.

క. విషధరనికరవిభూషణ!, విషమశరప్రాణహరణ! వృజినవిదళనా!
విషరుహరవిశశిలోచన!, విషరుహదళనేత్రబాణ! విద్విడ్ఢనా! ౧౫౧.

క. శాపాయుధబాలకహృ, త్తాపహరా! పవనభంగ! ధరణీశతాంగా!
తాపసహృదబ్జభృంగా!, కాపురుషాన్నదవిభంగ! కంఠినిషంగా! ౧౫౨.

గద్యము.

ఇది శ్రీమదాపస్తంబసూత్ర కౌశికసగోత్రపవిత్ర జయంతికులకలశార్ణవరాకాకైరవమిత్ర భావనారాయణపౌత్ర రామవార్యపుత్ర వేంకమాంబాగర్భశుక్తిముక్తాఫల సకలబుధజనసేవాపరాయణ భావనారాయణప్రణీతంబయిన సుమిత్రచరిత్రంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీభీమలింగార్పణమస్తు.

శ్రీరస్తు.

శ్రీభీమలింగాయనమః.

సుమిత్రచరిత్రము.

తృతీయాశ్వాసము.

క. శ్రీవేంకమాంబికాకృతి, సేవాపరితృప్తహృదయ! శ్రితసుమనస్సం
భావితపదకమల! మహా, దేవా! భీమేశలింగ! దివ్యతరాంగా! ౧.

వ. దేవా! యనంతరకథావిధానంబు సావధానంబుగ నవధరింపు మట్లు బహుమానుండు పలికిన పలుకులకియ్యకొని మలయాలయేశ్వరుండు శక్రోత్సవసమయంబు ప్రతీక్షించుచుండె. ౨.

గీ. అంతనొకనాఁడు వల్లవులమరనాథు, నుత్సవముసేయుసమకట్టియూరిబయలఁ
బొదలుభూధరరాజంబుపొంతకరిగి, సలుపుచుండిరిపూజలాసమయమునను. ౩.

సీ. ఆనందరసపూరితాంతరంగములతో సారెకుఁద్రుళ్లుచుఁ గేరువారు
కులమువారలతోడఁ గూడిబంతులుసాగికూర్చుండి విందులుగుడుచువారు
తమభార్యలకుఁ బ్రియతమమైనవస్తువులెలమినిగొని తెచ్చియిచ్చువారు
బొమ్మతప్పెట్లనాదమ్ముపిక్కటిలంగ వ్రజిపైగీతముల్ పాడువారు
కొమ్ముబూరలుగొనియాకసమ్ము వగులు, నట్లుగానూఁదిసంతోసమందువారు
పద్మదళనేత్రుసుద్దులుపలుకువారు, నగుచువల్లవులుత్సాహమందుమండ్రి. ౪.

సీ. దధిదుగ్ధముఖపదార్థముల చేబృందారకాధీశు జలకంబులార్చువారు
గ్రావజాచరణరాజీవద్వయంబుహృజ్జలజంబులనునిల్పికొలుచువారు
ఘనఫలాహారముల్ గొనివచ్చి గాలిగంగలకిచ్చి ప్రస్తుతుల్ సలుపువారు
భూసురాశీర్వాదములకునానందించి భూరిదక్షిణలిచ్చి మ్రొక్కువారు
దర్శనాగతవిబుధసంతతికినర్ఘ్య, విధినిగౌరవమొనరింపవేచువారు
హితజనాళికిబహుమతులిచ్చువారు, నగుచుసంతోషపరవశులైరివ్రజులు. ౫.

గీ. పటకుటీరసమీపభూభాగమునను, వఱలుశాడ్వలతలమున వ్రజకుమారు
లాడుచుండిరితలిదండ్రులధికకౌతు, కమునవిస్తారితాక్షులైకనుచునుండ. ౬.

వ. ఇట్లు వల్లవులెల్లను మహోల్లాసంబున సురవల్లభునుత్సవంబు జరుపుచున్న సమ
యంబున. ౭.

సీ. కొప్పునవలరాజకుసుమమాలికలతోఁగురులనంపెఁగతావిసరసమాడఁ
గంఠసంగతమౌక్తికప్రకరములతోఁమాణిక్యరోచులుమాఱుమలయ
వరకపోలచ్ఛవుల్ దరహాసచంద్రికల్ గలసియొండొంటితోఁజెలిమిసలుప
ముక్కుముంగరకెంపుమోవిరంగులసొంపుమొగమునకొకవింతసొగసుగూర్పఁ
గలికిపదియాఱువన్నెబంగారునగల, జిగులుదేహప్రభలతోడఁజేరివెలుఁగ
క్షితినిజరియించుచంచలాలతికవోలెఁ, దరలివచ్చెనుబ్రమతిసంతసమెలర్ప. ౮.

ఆ. ఇట్టులేగుదెంచియిలువేల్పులకుమ్రొక్కి, తల్లిదండ్రులకుముదంబుగదుర
వందనములొనర్చిపార్వతీదేవ్యాల, యంబుఁజొచ్చివినయమతిశయింప. ౯.

పంచచామరము.

కరద్వయంబుమోముఁజేర్చి ; కన్నుదోయిమూయుచున్ ;
శిరంబువంచి ; తద్భవానిచేష్టలెంచి ,,శాంకరీ !
నిరంతరంబునీదుపాదనీరజంబులన్మదిన్
గరంబుభక్తిఁగొల్చునట్లుగాననుగ్రహింపవే. ౧౦.

సీ. ఆద్యంతశూన్యమైయలరుతత్వమునీవ నిఖిలవస్తువులందు నెగడెదీవ
మూఁడుమూర్తులకునుమూలకందమునీవ పంచభూతములంగుఁబ్రబలుదీవ
అందఱుశక్తులకాధారమేనీవ సచరాచరంబైనజగమునీవ
దుష్టులపాలింటిశోఁకచుక్కవునీవ శిష్టులకునుబెట్టుచెట్టువీవ
బహుళపాపౌఘములనెల్లభస్మముగను, బొనరుచుభక్తులనుబ్రోచుజననివీవ
పరమశివునర్ధదేహమైపరఁగెదీవ, తల్లి ! నిన్నెన్ననేనెంతదాననమ్మ. ౧౧.

ఆ. ఏనుగోరికొనినయెమ్మెకానిని నాకు, జీవితేశ్వరునిగఁజేయుమమ్మ
తొంటిసతులతోడఁదులఁదూఁగఁజాలుక్రొ, త్తడితనమ్మునిమ్మదయదలిర్ప." ౧౨.

గీ. అనిపలుతెఱంగులనువేఁడియులరుబోఁడి, దేవళంబునువెలువడిజీవితేశుఁ
డైనభద్రునివెనుకంగనభిలషించి, మెలఁగఁదొడఁగెఁదదుత్సవస్థలమునందు. ౧౩.

సీ. పురుహూతవిగ్రహంబునునిల్పివల్లవుల్ వేడ్కమైఁబూజగావించుచోటుఁ
గర్పూరహారతుల్ కాళీమహాదేవికలరుబోండ్లర్పించునట్టిచోటు
సురపాలపల్లవప్రాకారతోరణములచేఁజెలువారుపందిళ్లుగలుగుచోటు
బల్యన్నములఁదెచ్చిభక్తిమైగాలిగంగలకిచ్చునలతలపాలుపుఁజోటు

బర్హిబర్హంబుఁ గైకొని పద్మనేత్రు, సుద్దులను గాన మొనరించుచోట్లఁ జూచి
ప్రాణనాయకుఁ గానక పడఁతిమిన్న, విరహమును బొంది కన్నీరు విడువఁజొచ్చె. ౧౪.

క. అడుగఁదలంచును గంటం, బడిన సఖీమణుల ; సిగ్గు పైకొన నుడుగున్ ;
బడఁతుల నేఁచకు మనుచున్, వెడవిలు వోరఁ గేలుసాచి వేఁడును వెసఁగై. ౧౫.

వ. ఇట్లు పికవాణి యోపికమాలి మారమదాపతాపంబునఁ గోపంజాలక తదుత్సవంబున నిలువనోల్లక దవ్వులం జెలంగు నొకమాకందంబు క్రిందం గూరుచుండి ప్రాణేశ్వరు శృంగారప్రసంగంబుం దలంచుకొనుచు దుఃఖంబు నపనయించుచుండె నంత. ౧౬.

చ. కమలిని క్రుంగ ; జక్కవలు కారియ నొందికలంగఁ ; దగ్గుల్
ప్రమహితకౌతుకంబునను బల్లుఱుఁ బొంగ ; సుమాయుధుండు నే
ర్పమరఁగఁ బాంథపాళిపయి నల్గులు లాఁగిండిలుకంగ ; నల్లప
శ్చిమమున కిర్లగొంగ కసుఁ ఘుమునం జని క్రుంగె నర్కుఁడున్. ౧౭.

సీ. ఆభీరబాలకులాలజంగిలితోడఁ జేరిరి నైజకుటీరసీమఁ
బశ్చిమాధిపదివ్యభవనస్థగితరత్నరక్తిమం బన సాంధ్యరాగ మడరెఁ
గర్షకుల్ తమ సేద్యకర్మముల్ ముగియించి చనిరి గేములకు విశ్రాంతి నొందఁ
దతతమోదైత్య నేత్రప్రవద్విస్ఫులింగములనఁ జ్యోతిరింగణము లలరె
గూండ్లఁ దూరెను విహగముల్ ; గుడ్లగూబ, లెల్ల దెసలకు వెలువడె నెరను వెదకఁ ;
దమ్ములను గూర్కుమదషట్పదమ్ము లెలమి, నంధకారంపుపాంసులనలఁచఁ దొడఁగె. ౧౮.

గీ. అంతరిక్షాబ్ధికన్యాముఖాంబుజాత, కలితప్రస్వేదజలబిందుగణ మనంగ
స్వచ్ఛరుచిఁ బొల్చె నక్షత్రసముదయంబు, మల్లికాపుష్పనికరంబు మాడ్కి మింట. ౧౯.

చ. కుముదినిహృత్పుటాంతర మకుంఠముదబ్ధిని నోలలాడఁ, జ
క్రములు వియోగతాపమునఁ గ్రాఁగి కలంగుచు నోడుపీడఁ ద
త్కమలినికిన్ముఖాబ్జమున గాటపు విన్నఁదనంబు గూడఁ ; జం
ద్రముఁ డుదయించెఁ దూర్పునఁ గరంబు చకోరము లుత్సహింపఁగన్. ౨౦.

చ. “ఎఱుఁ డొకకొంతదవ్వు చెడఁ బాసి చనంగ నెతమ్మికొమ్మయున్
బరమసతీత్వగౌరవముఁ బాడఱఁ జేసి మిళిందభర్తమం
దిరమునఁ జేర్చి కూడె”నని దెప్పుచు నవ్వు నొనంగఁ గల్వపూ
విరిసెను ; బద్మినీరమణి విన్నఁదనంబున వాంచె నౌదలన్. ౨౧.

గీ. పాలమున్నీరు బడబాగ్నివలనఁ బొంగి, తెల్లివిరిసె ననంగను ; వెండికొండ
యొరగలిఁ గరంగి లోకంబు లెల్ల నిండె, ననఁగ నెల్లెడ వెన్నెల లలమికొనియె. ౨౨.

క. గగనసరిత్తున్న వలరా, వగమ్ముంచినచంద్రుఁ గాంచి వనటను మాటా
డఁగ లేక కనుల నశ్రులు, మొగినింపెననంగ మంచు బొట్టులు గురిసెన్. ౨౩

ఉ. అత్తఱిఁ జిత్తజల్లు గనవంగుఁడు తీవ్రతరాశుగంబులన్
బిత్తడి బొమ్మపైఁ గురియ భూమిపయిం బడి సొమ్మసిల్లి; రే
కెత్తిన తెల్విమైఁ దలిసి; కీరతురంగుని బారికోర్వక
ట్టుత్తలమందఁ జాగెఁ దన యుల్లమునన్ ప్రియమిత్రు నెంచుచున్. ౨౪

చ. « మొనయు పిసాళి తేంట్లబలుమూకలకున్; వలి గాలి ధాకకున్;
మనసిజుఁడేయు గాఢతర మార్గణపంక్తులఁ బుట్టు కాఁకకున్;
వనజవిరోధి రాకకును; బల్మిఁ గూయు పికాళిపేఁకకున్;
దనువును నిల్పి రేయిఁ క్రియను దాల్మి వహింతును! జీవితేశ్వరా! ౨౫

ఉ. నీ ముఖచంద్రమండలము నెమ్మి మెయిం గనకున్న నెట్టులీ
కామమహాతమంబడఁగుఁ! గన్నన నీ యధరామృతంబు నే
నేమఱిఁ గ్రోలకున్న నెటు వీడును నీ విరహజ్వరార్తి! భా
మా ముఖపుండరీక నవభాస్కర సన్నిభ! సద్యశస్కరా! ౨౬

ఉ. సౌరవిలాసి నీ హృదయ సంపదలై నహరింపఁ జాలునీ
భూరితరాతిరూపమును బోల్పఁగఁ జూచిన యంతమాత్ర నే
మారక తోరసాయక సమాజకృశానుని పాలు గాకయే
సారసపత్ర నేత్రకు వశంబు ధృతత్వము నూని నిల్వఁగన్. ౨౭

చ. « ఇది యుక్త మొందునంచుఁ జని యిప్పటికైనను రాకయుంటివో
సదయుఁడ! నిన్ను నేమనఁగఁ జాలుదు; ధర్మ మెయేఁచ ముగ్ధలన్;
మదనమహాగ్ని మధ్యఁ బడి మ్రగ్గెడు నాదురవస్థ కొంతనీ
మదికిని నాఁటె నేని లవమాత్రము జంపోనరింప నెంతువా! ౨౮

క. ఆలింపుము నా మనవిని; దేలింపుము దక్షి నీదుతీయనినుడులన్;
బాలింపుము మన్మథుఁడను, పాలసు పెనుబారిఁ జిక్కి బడలకయుండన్. ౨౯

ఆ. కూర్మి కాఁడవైనఁ; గూర్చు చుట్టమవైన, నీవసుమ్ము నమ్ము నిక్కువమ్ము
ముమ్మె నాదు హృదయమును నీకు నొసఁగితిఁ, దనువు గూడ నిదిగొ గొనుము సఖుఁడ!"

చ. అని పలవించుఁ; గన్నుఁగవ నశ్రులు నించు; వహించు గంపమున్;
దమ విక నేలయుంచుఁ గడుఁ దత్తఱపాటున నేవగించు; దాఁ

పువవగ కాని సంచుఁగనిపొంచుఁ; గలంచుఁదలంచుఁ; దన్నుఁదాఁ
ననిశముఁగుస్తరించుఁ; గుసుమాయుధుఘూర్ణ యెంచుఖిన్నయై. ౩౧.

ఆ. కైరవాప్తుఁదిట్టుఁగలహంసములఁగొట్టు, జిలుకగములఁబట్టి చెఱను బెట్టుఁ
గెంపుకంట్లనట్టువంపుఁబిట్టలరట్టు, గలుగునట్టుదిట్టుక సరికొట్టు. ౩౨.

ఉ. చీమ దిటుకన్కుమన్నఁదనజీవవిభుండనిభ్రాంతిపొందితా
వేమఱుఁదొంగితొంగికను; విన్నఁదనంబును బొందుఁగా నిచోఁ;
దామరసాక్షి మోహపరితాపము దేమనవచ్చునద్దిరా!
కామునిఁబోలు మేటివిలుకాఁడలకాముఁడెయెంచిచూచినన్. ౩౩.

ఉ. మానవనాథుఁడంత బహుమానుని త్రోడను మాఱువేసమున్
బూని పురందరోత్సవము పొంతకు వచ్చెను వృష్ఠిగోపస
న్మానము నొంద; దీక్షను కుమారుని చర్య పరీక్ష సేయు; నా
మానినితల్లిదండ్రులను మాటలతోడ నెమందలింపఁగన్. ౩౪.

ఉ. వచ్చినవాఁడు ఱేఁడనుచు వల్లవవృత్తుఁడెఱుంగకుండియున్
బొచ్చెము లేక యాదరణముం బొనరించెను గార్త్రికమైఁ; బరుల్
వచ్చిననైన నుత్సవపుఁబట్టులగౌరవమాచరించుటల్
హెచ్చిన ధర్మమైప్రజాలయింట్లను బూర్వమునుండి చెల్లుటన్. ౩౫.

ఆ. ఇట్టులాదరించి యెంతయు నతిథిప, త్కారవిధులు జరిపి తమ్ముఁగలిసి
యుత్సవమునఁజొచ్చి యుల్లాసమందంగ, వేఁడికొని యొమిగుల వినయమునను. ౩౬.

క. జననాథుఁడందులకునీ, కొనియాసం దడిని దనదు కోమరుని పోకల్
కని పెట్టఁదిరుగుచుండెను, గవలెదమాటికిని రేఁపఁగా సచివునితోన్. ౩౭.

వ. ఇట్లు తిరుగుచు నయ్యుత్సవంబున కెడగలుగంజని యొకానొకతావున. ౩౮.

సీ. కళలెల్ల నిండిచక్కఁగ వెలింగెడి చంపమామఁ గేరెడు ముద్దుమోముదాని
శతపత్రనికర సంగత సౌకుమార్యంబు హసియించు నేత్రద్వయంబుదాని
గున్నమామిడిపంటిగుజ్జానిహాయు చిల్కల మేనతికమాడు పలుకుదానిఁ
బదియాఱువన్నె క్రొంబసిఁడి చాయలనిగ్గునగఁజాలు నెమ్మేనిజిగులదానిఁ
జిన్నివాతెఱ నమృతంబు చిలుకుదాని, విమలసద్గుణపుంజమై వెలయుదాని.
నడఁకువకు నాటపట్టయి యులుదానిఁ, బ్రమతిఁగన్గొనె నాశ్చర్యభరితుఁడగుచు. ౩౯.

క. కనుఁగొని యాముమచక్రం, దనమును వేనోళ్లఁబొగడి తనసుతుఁడు వరిం
చినవల్లవకన్యయెకో, యని మనమున సందియంబునందుచునుండెన్. ౪౦.

సీ. రతిఁ గేరు సతి సౌకుమారి మెచ్చి యతనుండు మేనూని ప్రత్యక్షమైనయట్లు
కామినీ మోహాంధకారంబు వోరింప బాలభానుఁడు నేలవాలినట్లు
తరుణీమణీ మనస్తాపంబు వాపంగ నింగి జాబిలి భూమి నిలిచినట్లు
సురసుందరుల నవ్వు సుదతి సొంపును జూడ జగతి క్రిందను తుంటు డిగినయట్లు
రంభపై వలగ్గిన లకూబరప్రభుండు, తెఱవదాస్యంబుఁ గోరి యేతెంచినట్లు
భద్రవేషంబునను రామసర్మప్రముతి, సరసకగు డెంచె నెంతయు సంతసమున. ౪౧.

వ. ఇట్లు వచ్చిన నిజసూనుని మానవనాథుం డానవాలుపట్టి బహుమానునికిం జెప్పి “యి
క్కాముకీకాముకులకుం జరగు శృంగారప్రసంగంబు నాలింతువు గాని నా వెను వెం
ట రమ్మ”ని తోడ్కొని చని యొక రహస్యస్థలంబున డాఁగియుండె నక్కడ ప్రమతి
రాకొమరుం జూచి యిట్లనియె. ౪౨.

ఉ. “జాలము జేసి; పుష్పశరజాలము పాలొనరించి పోవనే
లీల సహించె నీమనసు; లేశమయేని యునీకు నక్కటా!
జాలి జనింపలేదొ; పెఱచాన యొకర్తుక నాపయిం దమిం
డీలువడంగఁ జేసెనొ; వడిన్వినిపింపుమ నుంగుచుట్టమా! ౪౩.

ఆ. అన్నిటికిని నీవె యని నమ్ముకొని మహా, కాననములనైనఁ గౌతుకమున
నిన్నుఁ గూడియుండనే నెంచుకొనియుంటి, నకట! వేఱు సేయనగునె నీకు. ౪౪.

గీ. వామనము నిట్లు నవనీతకోమలముగఁ, జేసి నీహృది పడుకుగాఁ జేసినట్టి
కమలసంభవునవలెఁ గాక నిన్ను, వ్యర్థము గనన ఫలమేమి! వన్నెకాఁడ! ౪౫.

గీ. అలిగి విడనాడ విడనీ యుదతి వమనసు, పురుషుని యెడం దమాత్రమప్పొల్కఁ గాదు
మగల మగువల మదు లొక్కపగిది యగుచు, వాక్కునర్థంబు చందాన వఱలుటరుదు. ౪౬.

చ. గురువిరహంబునం దనువు క్రుయ్యఁగ; వెన్నెల నెండి; మారుతీ
వరమగు పూలకోర్ల బలువానను నాని; సుగంధశైలదు
ర్భరపవనంపుఁ బెన్వడను బాధలనొంది; తపంబు నీకునై
జరుపుచున్న దానఁ బ్రసన్నుఁడవేటికిఁ గావు! చెప్పుమా. ౪౭.

క. విరహదవానలమునఁ బడి, పరితాపము నొందుచుండు వారలకుత్కం
బరముఁగ యుంగమని యొతిఁగిన, సరసుఁడవై తేనిజంపు సలుపవుగాదే. ౪౮.

క. కనుఁగొనుము కంఠసంగత, ఘనమౌక్తికహారవితతి కామజ్వరపీ
డనమునఁ బ్రాఁగి హారినీ, లనికాయాకృతి ధరించె లలితగుణాఢ్యా! ౪౯.

క. కాలాగురులేపనముం, బోలెం దలిర్చెడుసుమేనఁ బూసినగంధం
బాలరియైమదనుఁడుశర, జాలముతనువునను జిత్తజల్లుగఁ గురియన్." ౫౦.

క. అనిపలికిపొంగివచ్చెడు, వనటనడంపంగలేకవనితామణియొ
య్యననేడ్చెంబరపుష్ట, స్వనముననిజజీవితేశుస్వాంతముకరుఁగన్. ౫౧.

ఆ. భద్రుఁడంతగోపభామినీరత్నంబు, నూరుతలముఁ జేర్చి గారవించి
కురులుచిక్కుదీసిగురుతరప్రేమని, ట్లనియెఁదనదునుడులనమృతమొలుక. ౫౨.

చ. "మనముభవస్థనంబునను మాటికిలగ్నముచేసిపోవనే
వనితకుసాధ్యమౌను ; మగువా ! తగవాయిటులాడబేలవై !
తను వెటసంచరించినను దప్పకప్రాణము లెప్డునీదుప
ద్వజయుగంబుచెంగటనె దాస్యమొనర్చెడునంచెఱుంగవే. ౫౩.

చ. సరసిజనేత్ర ! నీకనులసన్న మెలంగెడువాఁడఁగాక ; నేఁ
బరుఁడనె ! బేలవైయిటులపల్కెదవేటికి ! రాజకార్యత
త్పరతను నింతసేపు నొకతావుననిల్వకతప్పదయ్యె ; హృ
త్సరసిజమందు నామొహలసంది యమందకు మెంతమాత్రమున్. ౫౪.

ఆ. చక్రవర్తిపదముసంప్రాప్తమైనను, వదలివైతుగడ్డిపరకవోలె
నీదుచెలిమివిడువనేరనిద్దియెనాదు, నిశ్చయమ్మునమ్మునీరజాక్షి ! ౫౫.

గీ. జాగుచేసిననేరంబుసైపుమింక, నెన్నఁడిట్టులనొనరింపనింతిమిన్న !
అతనుఁ జేసెడితీవ్రసాయకములకును, దాళఁజాలనుసాఁకుముదయదలిర్ప. ౫౬.

చ. అలుకదొరంగి నాపయిఁగృపామృతవృష్టినిజిమ్మి కౌఁగిటన్
నిలుపుము ; మోవితేనియలనిమ్మునొసంగుము ; లాఁతివానిగాఁ
దలఁపకవైరశమంపడఁగఁదన్విరొ ! వీవఁగనిమ్ము ; నీదుప
జ్జలరుహసన్నిధానపరిచారకుఁ జేయుము కేలుమోడ్చెదన్." ౫౭.

వ. అని మోహాతిరేకంబునఁ బలికినపలుకులకచ్చిలుకలకొలికి యలరి తన చెలువున కా
లింగన సుఖంబొసంగి ; చుంబనగానంబుం గటాక్షించి ; సల్లాపసుఖ కల్లోలిని నో
లలాడించుచుండెనంత. ౫౮.

ఉ. వెన్నెలతేనితోఁవడవువేడ్కమెలంగియనంతరంబరే
యున్నలమిన్ననైజగృహమల్లనఁ జేరెడువేళఁగ్రొవ్విదన్
జెన్నలుగుల్కుమల్లెపువుచెండొగిజాచెననంగసత్ప్రభా
-ఖ్యన్నతివేగఁజక్కనచునోత్సవముంబొనరించెధూర్తనన్. ౫౯.

ఆ. పగలుసేయు ఱేఁడువచ్చునన్నెగడునఁ, బొలుచుచున్న చంద్రువలను గాంచి
చుక్కలెల్లమిగుల ద్రుక్కనువానితో, దివ్వెయులును గూడఁ దెలివితప్పె. ౬౦.

గీ. అలజగద్బాంధవుని రాకకరుణమందు, మేదినీనిర్జరాశీర్వినాదమనఁగఁ
గర్ణపర్వంబుసేయుచుఁ గడుఁ జెలంగె, ద్విజనికరసుస్వరంబులు దిక్కులందు. ౬౧.

సీ. పద్మినీనికరంబు ప్రాగ్భవంబునఁ జేసికొన్న పుణ్యములకు ఫలమనఁగఁ
బ్రాక్సతీమణిఫాలభాగంబునం దొప్పు తీరైనసిందూరతిలకమనఁగ
పరచక్రవాకజంపతులనొక్కటిగాఁగఁ గలుపవచ్చిన గేస్తగాఁడనంగఁ
బ్రజలొనర్చెడు పుణ్యపాపములఁ బరికింపసర్వేశుఁ డంపినచారుఁడనఁగ
నంధకారాంబునిధిశ్రమమందుదేహ, ధారులమయూఖరజ్జుసంతతులచేత
మీఁదికెత్తంగవచ్చినమిత్రుఁడనఁగ, బాలభాస్కరుఁ డుదయాద్రిఁ బరిఢవిల్లె. —

వ. ఆ సమయంబున. ౬౩.

గీ. అటవిగూఢంబుగానున్న యవనిపతికిఁ, బసఁదినుడివినదుపులఁ బ్రౌఢమయ్యె
వీనులకుఁ జాలమధురమైవిందు సేయు, నచ్చెరువునొందనిజమంత్రికనియెనిట్లు.- ౬౪.

ఉ. "హీనతరాన్వవాయములనింతటిచక్కఁదనంబుగల్గి కోం
దే నెలఁజిల్కుపల్కులమదింగరఁగించెడుముద్దుగుమ్మలం
గానముపూర్వమెయ్యెడలఁ ; గౌతుకముంగలిగించెడుం బలే !
దీనిమనోహరాకృతియు ; దీనిచొకాటపుముద్దుపల్కులున్. ౬౫.

గీ. వనితసంభాషణమునఁ బ్రవర్తనమున, హీనకులజాతియనుటకునించుకైన
కొరకదాధారమేమియుఁ గ్రుచ్చితముసేను, గనుఁగొనినయంతదనుకనోయనఘచరిత!"

చ. అనబహుమానుఁడిట్లనియె "నామతిసందియమేల! నీపెపా
వనమొనరించెగోపకులవారిధి ; నీ మెసురూపసత్ప్రవ
ర్తనములఁగన్న మన్మథశరంబులఁజిక్కరెయోగులైన ; నీ
యనుఁగునినుంగు మేలుపడుటబ్బుర మేవరపాలశేఖరా!" ౬౭.

చ. అనవుడు గొల్లవానికడ కానృపచంద్రముఁ డేగి "యోయినీ
తనయకుఁ బ్రేమగల్గనొకదాసునిపోలికనుండి ; మోహసం
జనకమృదూక్తులన్వినయసంపద యచ్చుపడంగఁ బల్కు నా
జనుఁ డెవఁడ" న్నగోపుఁ డురసాధవమాలిని గాంచియిట్లనున్. ౬౮.

ఆ. అతఁడు భద్రుఁడనెడు నాభీరబాలుండు; మనసునందునాకొమార్తెమీఁద
ఫలవుమిక్కుటముగ నలరారుచున్నట్లు, తెలుపుచున్న వాఁడు దినదినంబు. ౬౯.

వ. అతనికి నా కుమారికను హాళిని బెండిలియాడు యోగిమా
శతధృతి వ్రాసె నేనియును స్వప్నమునందును జూడఁబోనియ
ద్భుతమగు లాభము స్గైను మఁబొల్తుక రాఁగలదం" చుఁబల్కు తా
. మతి నిదలంచె భూషణసమాజము నమ్మఁగనున్న వంచ గిక. ౨౦.

ఆ. గొల్లవానినపుడు కుపలయాక్షీ కుండు, వదలి సుతుఁడు రామ సక్తయున్న
తానకమున కేగి తనయొలుంగును మార్చి, పలికెఁ బరుఁడె వండొ పలికినట్లు. ౨౧.

గీ. "ఓ కుమారక! వేడ్క గానుత్సవంబు, జరుగుచుండఁగ వానినసడ్డ చేసి
మఱియొక పదార్థమునను నీదు మనసు పులగ్న, మయినటులఁ దోఁచుచున్న దీయవసరమున. ౨౨.

ఆ. నాదు జవ్వనంబు నమడెందమునకును, దగిలినట్టి మంచి చిగురుబోండ్ల
కెన్నొ సూడిదలను నెలమి మైఁబంపించి, వశముచేసికొనెడి వాఁడవున్న. ౨౩.

చ. అలుతవినోదవస్తువుల నమ్మెడివాఁడొ గిఁబోవు చుంట ; నీ
తెఱవకు నొక్క టైనఁ గొని తెచ్చితొ సంగిక యుంటఁ జూడనీ
తెఱఁగు విచిత్రమయ్యె దుశ్వేదీయ మనోగతమే మొ తెల్పు చె
చ్చెర నన్నుతిద్వయంబునకుఁ జేయ వెఱందువు గోపబాలకా!" ౨౪.

వ. అనవుడు రాజతనయుండు తన జనకుని కంఠస్వరంబు గుఱుతిడఁ జాలక పరుండను
తలంపున నిట్లనియె. ౨౫.

క. "వినుమట్టి స్వల్పవస్తువు, లను నీయమలెక్కగొనదు లవమైనను, నా
మనసున నెదాఁచఁబడెనీ, వనితామణికిష్టమైన వస్తువు మనసీ!" ౨౬.

వ. అని పలికి తన కలికి వంకఁ దిరిగి యిట్లనియె. ౨౭.

ఆ. "పూర్వమెపుడొ నిన్నుఁ బోలిన నవనీత, కోమలాంగి నొక్కఁ గోరివలచి
మెలఁగియున్న యీ మనస్సు వూలకింపనా, మనసు తెలుపువాఁడవినుము ప్రమతి!" ౨౮.

వ. అని యంతటితోనైన విరమింపక మరల ధరణీశ్వరువంకఁ దిరిగి "మా పరిణయనిర్ణయంబుఁ
గనుము. ఈ నెలఁతకు నా పలిపిన వాగ్దానంబునకీవు సాక్షిభావంబు వహింపు" మని
యడుగ నప్పుడమి ఱేఁడప్పుడ తన ప్రచ్ఛన్న వేషంబుం బరిత్యజించి నిజస్వరూపంబుతోఁ
ప్రత్యక్షమై కుమారుని గద్దించుచు నిట్లనియె. ౨౯.

క. "కనుఁగొని యెదఁ బరిణాయమో, ఎనమోకలుషాత్మ! పూతసవితృకులమున
జనియించి గోపకన్యను, గొని యిలువడినడఁగఁజేసుఁగోరితె! చెడుగా. ౩౦.

ఆ. సాటిలేని యశము సంపాదనము చేసి, వంశమునకు మిగుల వన్నె లెత్తు
వనుచు నమ్మియుంటి నక్కటా! నీవిట్లు, పలువవగుదువనుచుఁ దలఁపనైతి. ౩౧.

చ. గరిమమహాకులీనయగుకన్యను దోఁకొని వచ్చి; నీకు నేఁ,
బరమకుతూహలంబునను బట్టపుదేవిని జేయ నెంచ! సా
దరమతి వెట్టిగొల్ల ముగుదం గొని నిర్మల మైన కీర్తియుక్
బరువును బాముచేయుటకుఁ బాల్పడితే! దురితాత్మ! యిర్య్యేడక్." ౯౨.

వ. అని బహుప్రకారంబులఁ గుమారుని దూఱి యనంతరమా నారీమణివంకఁ దిరిగి యిట్లనియె. ౯౩.

గీ. "ఇంకముందెప్పుడైనను నిటకు మరల, నితఁడు వచ్చుటకంగీకరించితేని
నీకు నీతండ్రికిని గూడ నెనరువిడిచి, మరణదండనవిధియింతు మగువమిన్న" ౯౪.

క. అని బెదరించి యమాత్యునిఁ, గని "నీవీదుండగీనిఁ గదురయమునఁ దో
కొనిరమ్ము" ని నుడువుమఁజనె, జనపాలుఁడు కినుక నాత్మసదనంబునకున్. ౯౫.

గీ. పార్థివకుమారికా స్వభావంబు డాఁగి, యుండ నేరదు గానవట్లు గ్రుఁడగు మఁ
బ్రభువు వెడలంగ నతని క్రూరప్రసంగ, మునకుఁ గోపించి ప్రమతి యిట్లనుచుఁ బలికె. ౯౬.

సీ. "మనకందఱకును జేటొనగూడనున్న ననపుడించుక యయుభయమందలేదు
ఇరుమూఁడు సాకులా ధరణీశుఁ బలికించి "మీరాజభవనంబుమీఁద వెలుఁగు
భాస్కరుండే శంకపడకుండ మా గొల్లగూడెంబు మీఁదను గూడ మొగిని
వెలుఁగుచు మిత్తుమమ్ముల కొక్క రీతి నేకను చున్న వాఁడు వేగనులతోడ"
ననుచు మొక్కమోటవిడిచి నేన తని మదికిఁ, దాఁకునట్లుగ మొగముమీఁద నెవచింప
వలయునను కొంటి" ననుచు బలికి పిదపఁ, గొందలము గ్రమ్మ నిట్లనుఁ గుందరదన. ౯౭.

ఆ. "ఇంతదనుక నేనదేమె మొకలఁ గాంచఁ, బోలు; నింకనిపుడు మేలుకొంటి
నిట్టివిషయములను నిసుమంతయేని నా, హృదయమునకుఁ గష్ట మొదవనీను. ౯౮.

గీ. నను విడిచి మీరు మీత్రోవఁ జనుఁడు నాదు, మేఁకలను జుట్టుపట్టుల మేపికొనుచుఁ
బిలికికొనుచును బాల; నా వెతలు నేను, పడెద" ననుచును నిస్పృహఁ బలికెఁ గలికి. ౯౯.

వ. అని పలికి కొంతవడికిం దెలివి తెచ్చుకొని తనపజ్జల నిర్విణ్ణుండై యున్న రాజపుత్త్రుం గాంచి కన్నులనీరు వెట్టుకొనుచు నిట్లనియె. ౧౦౦.

సీ. "పార్థివత్వము తృణప్రాయంబుగా నెంచి తగ గోపవేషంబుఁ దాల్చినావు
కమనీయ రాజసౌధములవద్యాజియించి నీ చమూగృహములనిలిచినావు
ఘనులుండు పేరోలగములు కాదని రోసి మామంద కొలువుగా మార్చినావు
సచివసామంతపారచయంబు నెడఁబాసి వెడగుగొల్లల చెల్మి వేఁడినావు

కాంతిమ(దత్న పటలసంఘటితభూష, ణములువలదనిబర్హింఛముధరించి
మాకులము వారితోడనుమ పలినావు, నాలిమిత్తంబుననునరనాధతనయ ! ౯౧.

ఉ. దైవము నేఁడు సర్వముపృధాయొనరించెనిఁక ట్లుప్రాణముల్
పోవకయుండనిల్పుగును ! బొందినివీడిననిల్వనేర్చునే
జీవములెన్నఁడైనను ! ప్రసిద్ధగుణాకర ! మేనువాసియా
దైవతలోకమునఁగనెదఁదావకపత్క్రమలంబులెంచుచున్. ౯౨.

ఆ. చెలిమికాఁడ ! నిన్నుఁగలసిసుఖించెదు, భాగ్యమిపుడు నాకువ్యర్థమయ్యెఁ
గనుకముందుజన్మమునసైనభగవంతుఁ, గొలిచినీదుముద్దుచెలియనగుదు. ౯౩.

వ. ఇప్పటికింతయే యదృష్టంబనుకొని నిశ్చింతస్వాంతుండవై నిశాంతంబున కరుగుము. భవజ్జనకుని కోపానలంబుపాలుగాక తదాజ్ఞానువర్తివై ప్రవర్తింపుము. నాయెడంగలుగు మోహలతాజాలంబును వివేకకరవాలంబున మూలచ్ఛేదంబుగావించి మరణంబున కనుజ్ఞనొసంగుము. నీపడినప్రయాసంబునకుఁ దగినప్రత్యుపకారంబు సేయఁజాలని నానేరంబు సైరింపుమిదె జోహారులు లొనరించెద" నని వియోగదుఃఖాతిరేకంబునం బలుక నారాకొమరుం డతివ్యాకులహృదయుండై కన్నీరుమున్నీరుగాఁగాఁ నయ్యన్నులతలమిన్నంగాంచి గద్గదస్వరంబున నిట్లనియె. ౯౪.

ఆ. "రమణి ! నీవులేనిరాజ్యంబునాకేల!, రత్నరాసులేల ; రామలేల !
కోటలేల ! పూలతోఁటలేల ! పసిండి, మేడలేల ! కడిఁదివాడలేల ! ౯౫.

ఆ. నీవులేకయున్న నిఖిలంబుశూన్యంబు, నీవునాదుచెంతనిలిచియున్న
నిరయమైననాకుసురలోకతుల్యంబు, చారుశారదేందుసదృశవదన ! ౯౬.

సీ. పార్వణచంద్రబింబముఁ గేరునీముఖకమలంబుఁగన్నారఁగానకున్న
నమృతప్రవాహంబుననుకరించెడునీదుచిన్నారిపలుకులు చెవిఁజేర్పకున్నఁ
బల్లవప్రమదిమంబుఁబరిహసింపఁగఁజాలునీకేల నెమ్మేనునిమురకున్నఁ
గటికరాలైననుగరఁగెడుచందానవీణియమీటి మెప్పింపకున్న
నతనుఁడుగ్రతనిక్షుశరాసనమున, మార్గణావళి సంధించిమర్మమరసి
యేసియుసురులుగొనకున్నె యింతలోన! నింతి ! నీతోడిదేలోకమింక నాకు. ౯౭.

క. ననుఁబరునిగవీక్షింపకు, నెమవెంటనెపత్తుమరుని వెతకోరుచఁజా
లను ; మరణోత్సవమిపుర, మునుగలసియొయనుభవింతమువిలాసవతీ. ౯౮.

ఆ. ఇట్టులొకరినొకరెడఁబాయఁజాలక, పొగులుచుండమంత్రిపుంగవుండు
వారివలపుమెచ్చి కారుణ్యముదయించి, తనమనంబునందుఁదలఁచెనిట్లు. ౯౯.

ఉ. "జీవసమానయై తనరు జీవనజాయత నేత్ర మీదినీ
భూవరపుత్రి చిత్తమునఁ బుట్టిన గాఢతరానురాగమున్
భూవిభుఁ డల్గినంతట నెపోవఁగ నేరదొకించుకేనియుం?
గావున వీరి నొక్కటిగఁ గల్పుటకున్న నుపాయ మున్నదా." ౧౦౦.

క. అనితలఁచి వారి నేకం, బొనరించి చిరత్నమగు దయోల్లంబున నె
క్కొనియున్న యోగ్యతగ వాం, ఛనొకం డేర్పుకొనఁగ సమకట్టె నొగిన్. ౧౦౧.

వ. ఇట్లు సమకట్టి బహుమానుండు తనపూర్వప్రభుండగు సుమిత్రుండు కళత్రపుత్రికా వియోగంబునం గరంబు పరితపించి పశ్చాత్తప్తుండగుట యెఱింగియున్నవాఁడు గావున మలయాచలేశ్వరుం డెంతమాత్రము నలిగిన సుఖుండయ్యును రాజసౌందర్యనాభిలాషంబును సభిజనాభిమానంబును మానసంబున విడకుండుటం జేసి మరల నొకపరి నిజదేశంబునకుఁ గనిష్ఠుల యింటి యానాయికానాయకరత్నంబులం గూడఁదవత్తోడొందోద్యోగనిపోవం దలంచి యిట్లనియె. ౧౦౨

క. "లంకాపురమును బోలిన, సాంగత్యము లేదు; చను దెంచుమదిన్
బంకకనా వెంటను మీ, రంకిలి లేకుండ శుభములలవడ్డనటన్." ౧౦౩.

సీ. మనుజులెవ్వారుఁ బ్రవేశింపఁగ నగపడ మనంగ నలుపక్కల మహాజలధి దనరు
రేయుంబగి ళ్ళొక్కరీతి మహోగ్రరథంబులు గాచి మనుంబల ఘట్టంబుఁ
బోతులేఁగకు సైన్యంబు రమునఁ జేరదు పురము రాజేంద్రుఁ డౌనము లేక
శరణాగతత్రాణ బిరుదైకచిహ్నుఁ డత్యంత గుణిసుమిత్రాఖ్యవిభుఁడు
కాపురంబుండె మీకు యోగ్యస్థలంబు, వలసినపదార్థనికరమ వారిగాఁగఁ
దెచ్చియిచ్చెదమ నిశ్చయము విడిచి, పోవుదము రండు నావెంట పోతమెక్కి. ౧౦౪.

గీ. చంద్రవర్మకు సింహళక్ష్మావిభునకుఁ, బూర్వమత్యంతమగు మైత్రి పొదలుచుండెఁ
గాని యిప్పుడు పగగల్గెఁ గాలవశతఁ, గావునను నాతఁడు చటికిఁ గదలిరాఁడు. ౧౦౫.

క. చిరకాలము మును నేనా, పురవరమునఁ గాపురంబుఁ బొనరిచితి దుర్భా
వరునికడ వాసివ్యము, జరిపి గడించితి నిజాండి చను విక్రముఁడుగన్. ౧౦౬.

వ. అని పలికి రాజకుమారుని వంక దృష్టి నిగిడించి యిట్లనియె. ౧౦౭.

గీ. "ప్రభువు ప్రతిమాలినీ తండ్రి పరిణయమున, కుత్తరువు నిచ్చునందాక నొక్కకీడు
గలుగకుండఁ గమిత్ములఁ గాచునట్లు, చేసెదను చింతపడఁబోకు క్షితిపతనయ!" ౧౦౮.

చ. అనవుడు రాజు సంతసము నందుచు నందులకీకొనంగ నా
య్యనఁ బ్రయత్నంబు సేయుటకు నర్హపదార్థములయ్యమాత్యుఁడే

ధనమును వెచ్చపెట్టికొని తత్పరతం దమ వెంట గోపవృ
ద్ధుని సహితంబుగ మ్మునియెం గొయ్యలితోడను గూడి వచ్చెరన్. ౧౦౯.

గీ. “వల్లె” యని వల్లపుండు తనవనితఁ గూడి, యమ్మ మిగిలినధనకూఁతుస్వామ్ము లెల్ల
ముల్లెగాఁగట్టి శకటమునను నామె, తొల్చువలువలఁ గైకొని తరలె నపుడె. ౧౧౦.

గీ. నాఁట నేయుండలును గూడి నాఁక నెక్కి, జలధిమధ్యమున సుఖయాత్ర జంపికొన్ని
దినములకును బంగాళదీవ కరిగి, ఘనిఁ జేరిరి కరము సంతసముతోడ. ౧౧౧.

క. వచ్చినబహుమానధరా, భృచ్చంద్రకుమారకులను బ్రేమ సుమిత్రుం
డచ్చుగ నాదరించెను, వచ్చిగ నాతిథ్యమిచ్చి యలమిదలిర్పన్. ౧౧౨.

వ. ఇట్లాదరించిన యనంతరంబ కన్నుల నీరు వెట్టుకొనుచు బహుమానునివంక వీక్షించి యిట్లనియె. ౧౧౩.

చ. “పలువతనంబు నిష్ఠుముగ్రము గాఁ బొందెను చంద్రదీప్తికి
ముల నిడుమంచు నీవుఁ జెడుబోధము లాఁ తప్పనెపుమా
చెలువను మిత్రరత్నమును జిన్నికొమారితను బ్రేంగికొన్నచో
మలినమనస్కుఁడం దు బలుమాఱును మాటక యూరడింపుమా.” ౧౧౪.

వ. అని చింతించు భూకాంతుని సాంత్వనవచనంబుల శాంతచిత్తుం జేసి పిదప బహుమానుండు రామన్న వృత్తాంతం బాద్యంతము వినిచి యతనికాఁబోవు దేవి యనిశా నిపించిన ప్రమతి మీఁద నేయమ్మ దినిశ్వరుండు దృష్టి నిగిడించి చూచి తన మగువ మొగమునను చిన్నియలయ్యన్నులయున్న మొగంబు వంక బాడగని శ్రోత్రిగాఁ బొంగి వచ్చెడు కొందలంబును డింగుపఱుపంజాలక కన్నుల నీరు వెట్టుకొనుచు నిట్లనియె.

సీ. “నిందితవికచారవిందంబు వదనంబు రసంబులఁ గుటకన్నుఁగవయుఁ
దిలపుష్పమును నవ్వఁ ఘ్రాణనాళంబు బింబంబు గాసియించు పెదవి సంచు
నింద్రనీలచ్ఛాయ నెగ్గాడు కురులును విదియ చందురు నేలు నుదుటిసొంపుఁ
జిందంబు చందంబుఁ జిన్నపుచ్చు గళంబుఁ జిలుకల గెలుచు నున్నలుకు గారుఁ
గిసలయంబుల పగిలించు కేలుదోయి, నల్లయావంబుఁ గనఁగనయ్యారె! నాదు
జాయకును గల్గుగవ్వల క్షణము లెల్లఁ, గానిపించు మనున్న పీక న్నెయందు. ౧౧౫.

చ. కనికరమేది నాయనుఁ గుఁగందువు నట్టి లఘుశరకాననం
బునకును బంపకున్న యెడఁ బోల్చుక సైతమునిట్టి నీయగం
బున వలరాయచుండుఁ జూడి పూర్ణమనస్సును బొంది ; సుకన్యకా !
చెనఁటికి నాకు నీశ్వరుఁడు చేకుఱఁ జేయు నె యట్టి భాగ్యమున్. ౧౧౬.

చ. అనివగనొందిరాజసుతునల్లనఁగన్గొనిపల్కెఁ "నక్కటా!
ఘనుఁడగునీదుతండ్రిచెలికారమకారణమొక్కసందియం
బునుమనమందుఁబెట్టుకొనిమూఢుఁడనై చెడఁగొట్టుకొంటి; నా
యననొకపారిచూడవలెనన్నముదంబుదయించెనిత్తఱిన్." ౧౧౮.

చ. అనివచియించుచుండఁగవ్రజాధిపుఁడాధరణీశుఁగాంచి "యో
యనుపమదివ్యతేజ! భవదాత్మజఘోరవనాంతరంబునం
దునుపఁగఁబంచివత్సరములొక్కటనెన్నియతిక్రమించెనో"
యననరనాయకుండు "పదియాఱు" నెఁగన్నులనీరునించుచున్. ౧౧౯.

క. తనకుందోఁచినవత్సర, మునువిడువఁగఁబడెనటంచుభూమీశుఁడుప
ల్కినవత్సరమొక్కటియౌ, టనుగొల్లఁడుసందియుంబెడందంబొందెన్. ౧౨౦.

గీ. ఘనతరాన్వయసంజాతయనుటకామె, విలువవలువలుభూషణంబులునుదగిన
సాక్ష్యముగనుంటఁజింతింపఁజాగెనతఁడు, ప్రభుకుమారికయొకొయనిబహువిధముల.

గీ. ఇట్లుచింతించితుదకుమహీశ్వరుండు, విపినసీమనుబూర్వంబువిడువఁబడిన
దనకొనుచునున్నకూఁతురేయరసిచూడఁ, బ్రమతియనినిశ్చయముచేసెవల్లవుండు.

వ. అనంతరంబ నాఁటికిఁ గొలువుచాలించి ధరణీపురందరుండు నిజమందిరంబున కరిగె. తక్కినవారలును దమతమ విడుదలకుం జనిరి. మఱునాఁడరుణోదయంబునన లేచి కాల్యకృత్యంబులందీర్చి మహారాజును; రామశర్మయుఁ; బ్రమతియు; బహుమానుం డును; మిత్రవిందయు; దక్కంగల పెద్దలును సభనలంకరించియున్న సమయంబున గోపవృద్ధుం డరుదెంచి తనకుఁ బ్రమతి లభించిన విధంబును; నాయమం గొనివచ్చిన మనుజుండు పులివాతంబడఁడాఁ బొడగనుటయుఁ; జెప్పి నాఁడా శిశువున కలంకరిం పఁబడిన యమూల్యాంబరంబులును; గంఠాభరణాద్యలంకారంబులును; దదీయవస్త్రాం బునకుం గట్టియున్న కాగితంబును గొనివచ్చి మేదినీశ్వరుపాదసన్నిధానంబునం దిడు టయు; మిత్రవింద వానినిం బరిశీలించి చూచి శోకజాశ్రువులు దృగ్గోళకంబులనుండి జొటజొటంజాఱ ధారుణీశ్వరున కిట్లనియె. ౧౨౩.

ఉ. "పండెనునీయదృష్టమునృపాలకచంద్ర! భవత్కుమారియీ
యండజయాన; కాగితమునందలియక్కరముల్ మదీయనా
థుండెలిఖించెనిశ్చయము; దుర్విచలంబునఁగొన్నయమ్మను
ష్యుండతఁడేసుమీయిఁకఁద్రిశుద్ధిగనమ్ముముకావుమీయమున్. ౧౨౪.

చ. స్మరణకుఁ దెచ్చుకొమ్ము చెడు నందియుముల్ త్యజియించి ; నాఁడు నీ
తరుణి నినుం గనీదు పదతామరసంబుల చెంతఁ గంపుచో
సరిగపసిండిదువ్వలువఁ జక్కఁగఁ దాఁగ యిసేసె ; దానినే
గురుతరభక్తిఁ గొల్లఁడిగి గోఁగొని వచ్చెను జూడుమీ నృపా ! ౧౨౫.

క. ఇదె కంఠాభరణము నా, టిదె సుమి ; యీయస్మ మొగము లేవంగననీ
మదవతి నిబోలియున్నది, పదిలుఁడ వైయొక్కసారి పరికింపఁగదే." ౧౨౬.

ఆ. అను సుమిత్రవిందయంగ మచ్చంబులు, గానిపింప నోలగంపు వార
లచ్చెరంబు నొందియవనీశు పుత్రిగా, విశ్వసించి రెదలవిడిచి శంక. ౧౨౭.

గీ. పోయె నను కొన్న యారాజపుత్రి మరలఁ, జిక్కఁగా వున వేలుపు చెప్పినట్లు
నిలిచె రాట్కులమను హాళి ; చెలువుఁ డీగ్గె, న పెడువగ మిత్రవిందను నలమికొనియె.

వ. అప్పుడు సుమిత్రుం డత్యానంద పారవశ్యంబున నించుకతడవు నోటమాటరాక యూ
రకుండి పిమ్మట కూఁతుం జూచి యత్యాతురతతో నిట్లనియె. ౧౨౯.

సీ. "రాఁగదే నా పాలి రతనంబుల కొటార ! రాఁగదే నాదు సురద్రుమంబ !
రాఁగదే నాదు పురాకృత పుణ్యంబ ! రాఁగదే మత్కృతవ్రతఫలంబ !
రాఁగదే మత్స్వధరాజ దివ్యపతాక ! రాఁగదే జితతామరసనయన !
రాఁగదే సుగుణవిరాజితహృత్పద్మ ! రాఁగదే నిందితరాజవదన !
రాఁగదే నాదు వంశవర్ధని ! బిడాన, రాఁగదే నాదు సౌభాగ్యరాశి ! నిన్ను
నడవివిడువఁగఁ బంచిన యట్టిఖలుఁడఁ, గ్రూరుఁడను నన్ను దయఁగనుంగొనుము తల్లి!"

ఆ. అనుచుఁ గూఁతుఁ గౌఁగిటను జేర్చి ముద్దాడి, "తనయఁ జూచికొనఁగ జననికకట !
ఋణము లేక పోయెనే" యని పలుకుచుఁ, వ్యసనపడఁ దొడంగెఁ బ్రభువరుండు. ౧౩౧.

వ. ఇట్లు కొంతతడవు దుఃఖించి మఱియు నేమో చెప్పం దలంపుగొని "నీతల్లి ; నీ
తల్లి—" అను పలుకులు దక్క మఱేమియుఁ బలుక నేరక సంతోషమ్మొకవంకను ;
దుఃఖమ్మొకవంకను దన్నుం గ్రమ్మ నిశ్చేష్టుండై యుండె. ౧౩౨.

ఆ. అపుడు మిత్రవిందయవనీశ్వరుని చెంత, కరుగుదెంచి యిట్టులనియె "దేవ !
దేవిగారిఁ బోలు దివ్యసుందరవిగ్రహంబు గలదు మా గృహంబునందు. ౧౩౩.

క. మనగరమునకుఁ గ్రొత్తగఁ, జనుదెంచిన శిల్పియొకఁడు జాణతనమునఁ
బొనరించెఁ ; గనినరాణియె, యనిభ్రాంతిం బొందవలయు నవనీశమణీ ! ౧౩౪.

గీ. వచ్చి మా నిలయమునను బావనము చేసి, చిత్తగింపవె బహుసుప్రసిద్ధుఁడైన
చిత్రకారుని ప్రౌఢత ! చిత్తమునను, గలుగు నీ వంత లెల్ల నుడొలఁగు నంత." ౧౩౫.

గీ. అనుడు జనపతి భార్యరూపును గనంగఁ, దమిగలిగియుండుటఁ! బ్రమతియుండఁ దానుమున్ను
కాంచియొంటుఁగనిల్లియూకారమెట్టు, లలుగునో మాడ నాసక్తయైనకతన. ౧౩౬.
గీ. అందఱును గూడి యచ్చిత్రవిందసేహ, యునమునగంగినప్పుడప్పొప్పుబోణి
విగ్రహంబునకడ్డుగా వెలయుచున్న, కాంతపటమును దలించెఁగడురయమున. ౧౩౭.
గీ. అచ్చముగ మంజువాణియే యవతరించి, నట్లుకాన్పించు నవ్విగ్రహంబుఁ జూచి
పొరలివచ్చు దుఃఖసాగరము నాఁపఁ, జాలఁడయ్యెను నానరపాలవరుఁడు. ౧౩౮.
ఆ. కనుకకొంత సేపుకదలుటకును మాట, లాడుటకును శక్తి గూడకతఁడు
చిత్రమట్లయుండ మిత్రవిందమహీశు, వంకదృష్టినిలిపి పలికె నిట్లు. ౧౩౯.
ఉ. "ఓరక మీరు క్రూరుపడియుండుటఁ జూచెఁగ శిల్పికౌశలం
బారఁగ చిత్తమందుఁ బరమాద్భుతమందుచునున్న యట్లుగా
సారెకుఁ దోఁచెఁ గాప్రనాంతసమంచు మనంటి! విగ్రహాం
భారమణీలలామ వలెనంపము నొందఁగలేదె! భూవరా!" ౧౪౦.
చ. అనజ యనాయకుండు హృదయంబున ధైర్యము పొదుకొల్పి యా
మెనుమును నేవరించుతి టపుందమిసెల్లకున్నదో
యిరి వెలిపుచ్చె సాక్షియు నెయిప్పుడును న్వెలిఫచ్చిధీరడ
తినినిలుమండె నాకడనెదృష్టినిగుచ్చుచు మానినీమణీ! ౧౪౧
గీ. కానినిజముగనా వాలుగంటి మిన్న, ప్రతిమకనుపట్టునంతటివినయ సుమీ యతి
"పోయికదికాద" నంగనప్పాలఁతి పలుకుఁ, జెలునగవువాతెఱనువింత మొలుగువెట్ట.
చ. జనవర! యిట్లులైనయెడ సాధ్వితరాస్థలినింతకాలముం
దనువునిల్పియుండినను దానిపుడెట్టులనుండునట్టులే
పావరచివిగ్రహంబుఁ దనప్రోడతనంబును జూపినట్టిశి
ల్పినిమతిచాల మెచ్చఁగవలెన్ గవవాఁడెడనుత్సహింపఁగన్. ౧౪౩.
గీ. క్షోణినాయక! మీరిట్లు మాడఁజూచ, నిదెకదలుచున్న దట్లు భ్రమియింతురేమొ
యనిభయముగొల్పుచున్నదిగనుక కాండ, పటము వేయఁగ సెలవీయవలయు" ననుడు.
గీ. "తెరను వేయంగవలద"ని తెలుపవేఁడి, "కనుము బహుమానుఁడా! దానికనులఁ జలన
మిసుగుచున్నట్లు; శ్వాసంబువిడుచుచున్న, యట్లుకాన్పించుచున్న దీయవసరమున."
వ. అని బహుమానునికిం జూపుచుండ నింతలో మిత్రవిందయుదు నడ్డువచ్చి యిట్లనియె.
గీ. "తమకిపుడుగల్గినట్టి సంతసముఁ బట్టి చూడనది జీవనంబులు గూడఁగలిగి
యున్నదని భ్రమను భ్రమియింతురో చాలుఁ, దెరను దింపఁగ నీయకే ధీవిశాల!" ౧౪౬,

క. అనన్యపుఁడు "మిత్రవిందా!, వినుమేండ్లిరువదియునైనవిగ్రహమునన
ట్లనె నేనుదలఁచునట్లుగఁ, బొనరించుచుఁగన్నులారఁబొడగననిమ్మా. ౧౪౯.

గీ. ఆమనోహరమగువిగ్రహంబునుండి, యూరుపిప్పటికినివచ్చుచున్నయట్లె
కానఁబడియెడు నెంతచక్కనిచూలియును, జెక్కుఁగలుగు నెశ్వాసంబుచెందునట్లు.

ఆ. దానిచొక్కపారితజిసిముద్దాడంగ, వాంఛగలదు; నవ్వవలదుమీరు"
లనుచునధికమోహమునఁబల్కునమ్మిత్ర, విందయిట్లులనియెవిభునిఁజూచి ౧౫౦.

గీ. "దేవరా! తాఁకుఁడా మెవా తెఱచునిడిన, యొట్లుగఁగదపచ్చిగా నెసఁగుచుండె
ముద్దిడినదంబుకొనుచుమీమోవికింక, జవనికనుగింతునా!" యనజనవిభుండు.౧౫౧.

క. వలదట్లెయుంచనిమ్మా, యెలనాగరో! వత్సరంబులిరువదియైనం
దిలకింతునిట్లె"యనుమనఁ, బలుతెఱఁగులఁ వేఁడికొనియెఁబఁడతుకమిన్నక్. ౧౫౨.

వ. ఇట్లువారు సంభాషించుచున్నయెడనుకను బ్రమతి నిశ్చలచిత్తయై నిలువంబడి సావ
ధానంబుగ నానిరుపమానవిగ్రహంబుపై దృష్టినిలిపి "మత్ప్రియజననీముఖారవిందం
బత్యానందంబునం గనుంగొనుచు నెంతకాలంబైన నీలీల నిలువంగలు"ననిపలికె నంతట
మిత్రవింద మరల ధాత్రీశ్వరునివంక దృష్టినిగిడించి యిట్లనియె. ౧౫౩.

సీ. "ఆలోకనాతిసౌఖ్యముకొంతివహువంగఁ జెరగిరయై ననుదించునిఁడు
తమకట్లుసేయఁజిత్తముగోల్పకున్నను నింతకంటెనగొప్పవింతయొకటి
కలదువానిని నేనుసలుపుటకైనను నెలవునాదయసేయవలయుమీర
లదియెద్దియనిననీయందంపుబొమ్మనుగపలునట్లుగఁజేయఁగలనుజుండి
యంతెనేకాదుతమయాజ్ఞయయ్యె నేని, పీఠమునుండిదిగివచ్చిప్రియముమెఱయ
సంబుజంబులఁబోలుమీహస్తయుగముఁ, బట్టుకొనునట్లునహితమేర్పఱచఁగలను.

ఉ. ఏనటులాచరించినను నెల్లఱు నెద్దియొక్షుద్రదేవతం
బూనికఁబంపుచేసికొనిపోకలువ్రొవుమనున్నదంచురో
మానవనాథ! కాదనిప్రమాణముచేసెదచింతు"నన్న నా
చానను జూచియిట్లులను క్ష్మావిభుఁడద్భుతమగ్నచిత్తుఁడై. ౧౫౪.

గీ. "ఇంతి! నీవామెచేతఁజేయింపఁగలుగు, దానినెల్లను జేయింపుతక్షణంబ
కనెదఁగన్నారఁ; జిత్రంబుఁగదలునట్లు, చేయుదానికిమాటాడఁజేయుటెంత. ౧౫౫.

గీ. కనుకనీవేమిపలికించిననుగరంబుఁ, దమినివినియెద"ననవుడుతలిరుబోణి
యుంతకునుముస్నెపిలిపించినట్టిపాట, కులుగడంగిరిశుభగీతములనుబాడ. ౧౫౬.

ఉ. అప్పుడు మాపటద్భుతమునందఁగ విగ్రహమల్లపీఠమున్
గుప్పనడిగ్గి తాని యడుగుంగవ చెంతకు నేగి చేతులన్
గొప్పగఁ జాచి కూర్మి మెయిఁ గుత్తికఁ గౌఁగిటఁ జేర్చె; దైవమున్
దప్పులు సైచి భర్తను సుతం గరుణింపుమటంచు వేఁడఁ మన్. ౧౫౮.

వ. ఇట్లు కౌఁగిలించుకొనిన యనంతరంబ యవ్విగ్రహంబందుండిన నృపపురందరున కిట్లనియె. ౧౫౯.

ఉ. మానవనాథ! నీవిటుల మాటికి నన్నిలకించి యబ్బురం
బూనఁగనేల! నేఁ బతికియున్న భవత్ప్రియ మంజువాణి నే
మానముఁ గాచి కోలునకు మార్గముఁ గానక డాఁగియుంటి నీ
మానవతీలలామ ననుమన్నన సేయుట నీ మొగీమునన్. ౧౬౦.

క. నాఁడటుల నేను ప్రాణము, వీడితినని తెలిపి మిత్రవిందయె నాకే
కీడొదవకుండఁగను గా, పాడెను వన ప్రాణమట్లు పార్థివచంద్రా! ౧౬౧.

గీ. అక్కృతంబున నీకు కోపాగ్ని హోత్ర, మునకు బలి గాక బ్రతికితి భూమినాథ!
పట్టికనఁ బడునం వాక బయలుపడఁగ, మనసు గోలుపమి నుంటి నిమ్మగు వకడనె. ౧౬౨.

వ. నేఁడు కుమారిక అభియించిన కతంబున భవద్దర్శనంబు సేయం గలిగితి" నని పలికి యత్యాదరంబునం గూఁతుం గౌఁగిలించుకొని ముద్దాడి శిరంబు మూర్కొని మరల ప్రాణేశ్వరుం జూచి యిట్లనియె. ౧౬౩.

గీ. "ఈవు చేసిన యొగ్గుల నెల్ల నాఁడె, మఱచితి నిగాని హా! నోము మాలినట్టి
నిసుఁగునడవి కీఁబంచిన నెగులొకండె, మఱపురాద" నికన్ని రుమాగువనించె. ౧౬౪.

గీ. అప్పుడు విభుండు కన్నుల నశ్రులురుల, మెలఁత పదముల ప్రాలి క్షమింప వేఁడ
"ననుచితంబ" ని ప్రాణేశు నల్లనెత్తి, యక్కునను జేర్చి యోదార్చె నబ్జవదన. ౧౬౫.

సీ. పోయిన దనుకొన్న పూబోణి బ్రతుకుటఁ జిననాఁడె యడవిని జేర్చఁబడిన
పుత్త్రిక నిజగృహంబునఁ బ్రవేశించుటఁగని దీర్ఘకాలంబు వనటమునిఁగి
యున్న విభుండిప్పుడొందిన యానందమింతంత యనుటకు నెడము లేదు
ఏవంకఁ గనుఁగొన్న నెవ్వలేని యుత్సాహ వాక్యంబులే చాలవన్నె మీఱె
మంగళధ్వను లెల్లెడ మలయుచుండె, నప్సరసలను బోలిన యబ్జముఖులు
గాన మొనరించి రత్యంత కౌతుకమునఁ, బౌరులందఱు సంతోషభరితులైరి. ౧౬౬.

ఆ. హీనజాతి నాతి గా నెన్నఁబడినప్డు, కూడఁ దమదు ముద్దుకూఁతు మెచ్చి
మేలుపడిన యా నృపాలాత్మజునిఁ గొని, యాడి రెలమి మిగుల నాలుమగలు. ౧౬౭.

గీ. పిదపభూవల్లభుఁడుగోపవిభునిఁగాంచి, పరమవాత్సల్యమునఁదనపట్టిఁబెంచి
పెద్దఁజేసినకతమునఁబెక్కువగల, మెచ్చుతనికిబహుమతులిచ్చెమిగుల. ౧౭౯.

గీ. తాముచేసినయత్నమంతయునుగుదకు, మంచిగఫలించుటనుబహుమానవిభుఁడు
మిత్రవిందయుమగులనుమిక్కుటముగ, సంతసమునొందఁగడఁగిరాసమయమునను.

వ. అటఁ జంద్రవర్మయుఁ దొలుదొల్తఁ దన సూనుండును బహుమానుండును గానఁ బడ మికిఁ గలఁతనొంది యంతకుమున్నె బహుమానుండు స్వదేశంబునకు జనుమన్న సంగతి నెఱింగినవాఁడగుటం జేసి సింహళంబున నొరకుదురని యూహించి సత్వరంబుగ బయలువెడలి తరణి నెక్కి సుమిత్రుని జీవితకాలంబునందెల్ల మిగుల సుదినమైన య మహానందసమయంబున నెద్దియుం గొఱంత యొదవకుండ సలుపుటకొఱకు నచ్చట నుట్టిపడి రాజమందిరంబుఁ బ్రవేశించి వారలం గలిసి సంతోష మనుభవించుటయే కాక తనమీఁద నిష్కారణంబుగ జారత్వశంక నిరూపించినవాఁడగుటం జేసి తన మొగంబు చూచుటకు లజ్జించుచున్న సుమిత్రుని యపరాధంబు మన్నించి పూర్వ స్నేహంబుం జూపుచు ననిర్వాచ్యమైన సల్లాపసుఖం బనుభవించె. ౧౮౦.

గీ. చంద్రవర్మక్ష్మావరచంద్రముండు, ప్రమతినిప్పుడుతనముద్దుకొమరునకును
జేసికొనఁడే మొయునుశంక చెదరిపోయె, నాసుమిత్రాధిపునిహృదయంబునుండి. ౧౮౧.

ఆ. మున్నుతలఁచినట్లుముదితతానొకగొల్ల, పడుచుగాకసార్వభౌమపుత్త్రి
యగుచుసింహళమునకతిబాధ్యురాలైన, రాణియయ్యెఁబ్రజలురహింనిమెచ్చ. ౧౮౨.

గీ. అంతనొకమంచిమూరుతమందురామ, వస్త్రసుప్రమతికిమహావైభవముగఁ
బరిణయముచేసెసింహళప్రభువరుండు, భూసురాశీర్నినాదమింపుగఁజెలంగ. ౧౮౩.

వ. అట్లుచిరకాలం బాపత్పరంపరలంబడి కృశించిన యప్పరమపతివ్రతాశిరోమణియగు మంజువాణిశ్రమలెల్లను నాఁటితో నివారణమైన కతంబునం దనయుతోడం బెనిమిటి తోడం గలిసి సకలసంపదలం దులఁదూఁగుచు బహుకాలం బాజవం జవసుఖంబుల ననుభవించుచుండె. ౧౮౪.

గీ. ఏరుచదువుచునరీకథవారుసతుల, యెడలనునిరాపనిందలనిడక ; యసుబు
కరణిఁగనుఁగొంచుసర్వేశుకరుణవడసి, సౌఖ్యములనొందుదురుగాతసంతతంబు. ౧౮౫.

చ. పరమదయాలవాల ! నిరపాయసుఖప్రద ! నిత్యనిర్మలా !
నిరుపమసత్ప్రభావ ! నవనీతసమానమృదుస్వభావ ! భా
స్కరశశివహ్నిలోచన ! వికారవిమోచన ! లోకపీడనా
కరదివిజారిదుర్మదవిఖండన ! కైరవమిత్రమండనా ! ౧౮౬.

క. వ్యాసాదిమౌనిహృదయని, వాసా! వందారుభక్తభవదుఃఖహరా!
శ్రీసఖవిధివాసవనుత!, భాసురశుభచరణ! పక్షపట్టశరణా! ౧౭౭.

క. కాలవ్యాళాభరణా!, కాలమహామునిపోషక! కల్యాణాకారణా!
ఫాలవిలోచన! త్రిజగత్పాలక! త్రిపురగర్వదావజ్వలనా! ౧౭౮.

క. పదునెనిమిదవ పర్వం, బిది గోకర్ణమహానుభావస్మరణమున నె
న్నిదియు పవమానంబు, నిది పవనయున యగిం నిగ్గడెనిదినెనా! ౧౭౯.

గీ. దయను శ్రీగౌరివరమానసత్పారణ యగు, భక్తిపరిపూర్ణచేయుమీ పుణ్యకంబు
మాకు పుణ్యకలుగనియంచిపసవి, నాకు ముచేస్రోవ వేలక నాగ! ౧౮౦.

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్ర కౌండిన్యగోత్రపవిత్ర జగన్నుతిమహితకులశార్ణవ రాకా
కైరవమిత్ర భావనారాయణపౌత్ర రామనార్యపుత్ర వేంకమాంబాగర్భశుక్తిముక్తా
ఫల శ్రీమదామండవ్యాసమూర్తి దేశికపదసేవాపరాయణ భావనారాయణప్రణీతం
బయిన సుమతిచరిత్రంబను నుపాఖ్యానము సర్వంబును సంపూర్ణము.

శుభమంగళమస్తు.

సీ. కవిరాజశుకపికాకారాంశుభారతీకీర్తి
శ్రీపనప్పాకాశ్రితమాయాఘుండుజనాళికిసురక్షితమగు
శ్రీయనంతార్యవిశిష్టప్రజ్ఞాసంపదవాసుగోవర్ధనపగసు
కమనీయసద్గుణమునయరాజకుండాంధ్రగతిలేమ సాక్షిమాని
శ్రీనివాసాఖ్యలెంతయు శ్రీయనుడు, గరుడగామిపీఠికంబు ముద్ర
ణంబుసేయించెంగా నగణ్యభక్తి, గాంగాపినితుచే వేర్వంపనములు,

THE

TRAVELLER

(A NEW ORIGINAL TELUGU POEM.)

BY

BRAHMASREE

ADIBHATTA NARAYANA DASS GARU

OF

VIZIANAGARAM.

A REPRINT FROM

SREE VYJAYANTI

THE HODGSON LIBRARY * NIZAM COLLEGE *

PRINTED BY

G. RAMASAWMY CHETTY & Co.,

MADRAS.

1895.

Registered Copy-right.] [*Price 4 Annas*

విజయనగరపురవరనివాసియగు

బ్రహ్మశ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారిచే

రచితమయిన

బాటసారి

అను నూతన ప్రబంధము.

ఇది

పనప్పాకము శ్రీనివాసాచార్యులు (బి. ఏ.,) గారిచే

లేఖకప్రమాదాది దోషములులేక

పరిష్కరింపఁబడినది

శ్రీవైజయంతినుండి పునర్ముద్రితము

చెన్నపురి:

జి. రామస్వామిసెట్టి అన్డు కంపెనివారిచే

ముద్రింపఁబడెను.

శ్రీరస్తు.

శ్రీ విజయనగరనివాసియగు

బ్రహ్మశ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారిచే

రచింపఁబడిన ప్రబంధము.

బా ట సా రి.

ఉ॥ ఒక్క మహానుభావుఁడుమహోదధియానముచేసిముప్పునం।
దక్కి తొలంగిపోవునిజదారసుతార్థముసైమహానదీ।
పక్కణసీమలన్వెదకివారలుసుస్థితినుంటఁగాంచిపే।
రెక్కనుబాటసారియయియిక్కథపేరయశోవిహారియై॥ ౧.

ఉ॥ ఎప్పటనుంటి నేనిదటికెట్టులవచ్చితిఁగన్నులెంతయున్।
విప్పినఁగానరావిదియునిక్కమయేమిది పెద్ద్రమోతనా।
కచ్చొనువైవిసంబమునఁగటా తెలిసెన్మదిదిట్టసేతుఁబై।
వచ్చిననీటితాకునను బ్రాకుచునెట్టననొడ్డుచేరితిన్॥ ౨.

గీ॥ చిన్నకొడుకుతోఁజెలియయేమయ్యెనో । కొండదగిలియోడకొట్టఁబడిన।
తెన్నుదోఁచకుండెఁదెలిపినీయదుమబ్బు । గ్రమ్మిరేయిమిగులఁగానరాదు॥ ౩.

గీ॥ ఇట్లుబాటసారియెంతయుదిగులంది । కడువివేకశాలిగానఁగొంత।
దెప్పిరిల్లిప్రేమఁదెంపలేకవిరాళిఁ । జెందిముద్దరాలిఁపొందుఁదలఁచి॥ ౪.

ఉ॥ పాపపుదైవమెంతపొరపాటొనరించెనువన్నెగిల్చెన।
యొయ్యపికవాణియోవికసితోత్పలలోచననిన్నుఁబాసియె।
ట్లోపుదుజాముక్రిందమనముంటిమిముచ్చటలాడుకొంచునా।
హాపరిపూర్ణచంద్రవదనామనకింకఋణంబుచెల్లెనా॥ ౫.

గీ॥ అనుచుమూర్ఛనందియతఁడెట్టకేలకుఁ । దెమ్మదేరిడెందముమ్మలింప।
నలసినట్టియంగములఁగూర్చుకొనిలేచి । నిలిచినాల్గుదెసలుఁగలయఁజూచి॥ ౬.

క॥ కానీదైవమయిక్కడ । కాననుఁదెచ్చితివియెట్టుకానీమీఁదన్।
బూనిసైరింతునదిగో । పైనెగడెడుఁదూర్పుతెల్లవాఱుచునుండెన్॥ ౭.

చ|| అనుచతఁడంతఁ గాంచెఁ జటులానిలసంచలదూర్మిమాలికో
ల్బణవికటధ్వనిప్రబలవార్నిధిసంప్లవనీయమానను
తనరవిబింబ మొక్కదెసఁ దక్కినదిక్కులఁ జిక్కటిల్లియు
క్కనవడిమిన్నుఁ దన్ను నొకకొండను వంతను గాంచి వెండియున్|| ౮.

గీ|| తోడరి యొక్కొండ నడుమ నెక్కొనె నెల్తోల్పు । కొనుచు వడి సైపలేక పొలాయనఁబియ్యెడి
కీడ్గలంబను బండలనీడ్చుకొనుచు । నేపు మైఁద్రుళ్లిపడు సెలయేఱు గనియె|| ౯.

గీ|| కాంచి యతఁడట్టి క్రొత్తలోకంబునందు । నున్నతీరున నచ్చెరువందె వేలు
వంకఁ బోలేక యెద్దియుఁ బాలుపోక । తెంపుతోఁ దడకాయేటి తెన్ను వట్టె|| ౧౦.

సీ|| ఆయేటికిరువంకలం దేటవాలుగ మెట్లమర్చినయట్లు మిట్టనెఱయఁ
బండినమావిళ్లఁ బనసలు నిమ్మలు నేరేళ్లు మఱివింతతీరుచెట్లు
లెడనెడఁ గొలలతో నింపారి వంగిన కపురంపుటనటులఁ గమ్మతావి
వెదజల్లు గొజ్జంగిపొదరిండ్లు సందందఁ జిన్నిపూదేనియల్లిల్లుకొట్లు
కన్నులకు వింత పండువు గాఁగ నతఁడు । చూచుచీశ్వరసృష్టికిఁ జోద్యపడుచుఁ
గొండవసగ మెక్కి క్రమఁ దీర్చుకొనఁగఁ దలఁచి । కూర్చునియె నొక్క సంపఁగి గున్నక్రింద||

సీ|| నెమరవేయుచు లేళ్లు నీడలనాగెలోఁ బొదలలో నెమలులు కుదురుకొనియె
లోతుమడుగులనీఁతాడె నేన్గులు పందులు బురదలఁ బొదుకొనియెఁ
గొమ్మలపైఁ జేరుకొనియెఁ గ్రోఁతులు పుల్గులన్నియు దొఱ్ఱలయందుఁ జొచ్చె
లోపలఁ బడి పులులాపలింతలుడిపె నొందులలోఁ బాములూర్పులుడిచె
నడవి సందడి తగ్గ నల్లపలయందుఁ । జెలఁగి పొగఁ జిమ్ముకొంచుఁ గార్చిచ్చు పోవచ్చె
రెండు జాముల వేసవి మండిపడుచుఁ । గొంపె బీటలు వాఱఁగ నెంపె గాచె|| ౧౨.

క|| ఆయెండ తాకు వడియున్ । హాయిగఁ జలినీరు జల్లునాయేటిదరిన్
రేయి పవలు లేక నిద్దుర । పోయి యతఁడు మేలుకాంచెఁ బొలుపుగ నంతన్|| ౧౩.

గీ|| కపిలినవ్వుచుఁ బొంగి సందడులు జేసెఁ । గప్పురిపుదివ్వె వెలెఁ జంద్రుఁ డొప్పు మీఱెఁ
గొండ యంతయు మెండుగ వెండిబాతి । పండు వెన్నెల కన్నుల పండువయ్యె|| ౧౪.

ఉ|| అంత నతండు కన్నులకు హాయిగ వెన్నెల గాయఁ గాంచి తా
నెంతయు సంతసించి పరమేశుని పైఁ దన భారముంచి ని
శ్చింతతఁ బోవ నెంచి నలుచెంతలు పాఁ బరికించి దారయొ
క్కింతయుఁ దప్పకుండ సెలయేటి దరింబడి పోవుచుండఁగన్|| ౧౫.

గీ|| పులుగు గూళ్లలు బెబ్బులి బొబ్బరింత । లవి నందందమనమున కడరు సేయఁ
దపఁబడుచ తండు నడిరేయి దాఁక నడిచి । దారికడ్డుగ నొకకొండ దగులఁ జూచి|| ౧౬.

చ॥ ఇదియొకసూదికొండతెరపీయకయీసెలయేరుదీనిలోఁ।
పుఁదొలిచివచ్చుచున్నయదిపోవఁగనాకిఁకమీఁదదారియే।
య్యదియిటఁబ్రొద్దుమాఱువఱకాఁగెదనంచొకచాపరాయిపై।
న్నదియఁగమోపిమింటికెసఁగన్గొనుచుండలపోసెనిట్టులన్॥ ౧౭.

గీ॥ వెల్లబాఱినజాబిల్లివేఁగుచుక్క । యెనుసఁగంబునవెలయుచున్నయట్లు।
చిన్నికొమరునితోముద్దుచెలియతేలు । మండెఁగాఁబోలుమున్నిటనింటివారఁగ॥ ౧౮.

ఉ॥ ఎక్కడినావయాఁ తలభియించెనహోమునపాలదిక్కుతే।
కక్కటనిన్నుఁబాసిచెలియాయిటులొంటిగనుంటఁబ్రాసెనే।
మ్రుక్కడిపైనమింతపనిపుట్టునటంచునెఱుంగనైతినే।
చక్కనినిన్నువంటిసతిజన్మశతంబులనైనఁగల్గునే॥ ౧౯.

క॥ అనిబిట్టుసొమ్మసిలినె । ట్టనఁదెల్విఁబొందియంతటంజేగుఱుబూ।
సినసస్లుప్రొద్దుసాఁడిమఁగఁ । గనుఁగవనీరొత్తుకొంచుఁగనుఁగొనిపలుకన్॥ ౨౦.

గీ॥ ఔరగాఁడిసూర్యుండ యద్భుతంబు । గడ్డబ్రతుకువలెనీకరకౌశలంబు।
అల్పభోమంబులంజూపియధికదివ్య । ములనుగిప్పడనీయకమోసపుచ్చు॥ ౨౧.

క॥ అనియిట్లుబ్రతుకుపైరో । తనుబట్టియుసూఁబట్టితసకక్షులని।
చ్చినలోకబాంధవుఁడన । కనిష్ఠురములాడిపలిఁదుగిమనోన్ముఖుఁడై॥ ౨౨.

క॥ పరికించికొండతూర్పన । కరగడియొక్కింతసాగినాఁటినిఁదుఁన।
జోరబాటిమొట్టకేలుసఁ । జెరుప్రుక్కిఁగాచిరాలివెలుఁగునుతించెన్॥ ౨౩.

సీ॥ చుట్టునగట్టులుబెట్టినయట్టులుబలుకొండలనెనందునిలిపినాఁడు।
నీటిమట్టముగాఁకనాఁటినపల్దట్టులవృక్షపఙ్క్తులెవఁడుపెంచినాఁడు।
కనుమాపుమార్గంబుగాఁజవరిముగనెంతయులోఁతుగనెవఁడుద్రవ్వినాఁడు।
పలువన్నియలపద్మములతోపల్లొపలగుపూలనారెవ్వఁడుబోసినాఁడు।
సృష్టివైచిత్ర్యమహాహాయూహింపఁదరమె । యేమనుష్యులసేతకీయింపుపచ్చు।
నేనుజూచినసెలయేరుదీనిలోనఁ । దొడరికాఁబోలునక్కొండఁదొలిచినడియె। ౨౪.

క॥ ఇటులబ్బురనడియతఁడా । తటాకమునస్నానమాడితపనుంగనిదూ।
రుటకైపొక్కుచునంజలి । పుటమ్ముతోనీరుపట్టిపొగఁడఁగఁజొచ్చెన్॥ ౨౫.

గీ॥ భయముఁగొలిపెడిచీకటిపిసలపమునుఁద । రింపఁజేసెడుతరణినీకిదిగొమ్రొక్కు।
అహితములఁగొట్టిహితములనాచరించి । యేలుచుండెడుమిత్రనీకిదిగొమ్రొక్కు॥ ౨౬.

క॥ అనవర్ఘ్యమొసఁగియొద్దునఁ । దినుబడిదుంపలనుగొన్నిదీసినమలితీ।
యనినీరుద్రాగియొకకా । న్గనీడకుంగడఁగియాతఁడుకూర్చున్నతటిన్॥ ౨౭.

చ॥ గిరులదరంగ నెక్కు మొగిఘీంకృతినాదముపుట్టెనంతటన్।
ధరణివడంకునట్టులుపదంబులదప్పడుపోఁ జెవిమ్మటన్।
గరములఁబట్టిచెట్టులు పెకల్చుచువీనులవీఁచుకొంచుబ।
ల్దఱుచుగఁగొండలీనినవిధంబున నేన్గులు పెర్వఁ జేఱఁగన్॥ ౨౮.

గీ॥ తమ్ముమాలినధర్మంబు తెగడుటం దుఁ। జలలనలరించుతమ మొదలులనుగావఁ।
బూనిచాచినసీపలము పొదుచుకొనియెఁ। బాదపంబులునదుమింటభానుఁడొప్పె॥ ౨౯.

క॥ అబ్బురము వెలుపుఁ బెనఁగొన। గొబ్బునసతఁడొక్కమఱ్ఱికొనకెక్కెసర।
స్సుబ్బఁగ నేనుఁగు కదుపులు। గుబ్బునదిగి పెప్పిఁదీర్చుకొనిచెలువారన్॥ 30.

ఉ॥ కొమ్ములఁజొన్పియొల్ల పడఁద్రుమ్మునుగొన్ని జలమ్ముఁ బీల్చిపైఁ।
జిమ్మునుగొన్ని తామరలు చెంగలునెల్లెకలించుఁ గొన్ని తోం।
డమ్ములనీటియందునఁ బటాలునమోదునుగొన్ని పట్టునం।
దమ్ములనీఁదుఁగొన్ని సురతంబులఁ జొక్కను గొన్ని యేనుఁగుల్॥ 3౧.

గీ॥ దంతియూథమ్ములిట్టులుతనివితీఱఁ। జెలువులొప్పలఁ దేలాడిపసువులిడుచు।
మూఁకగానుదెసలుపెట్టుచుఁబోవుచునిది। మూలలకుఁజేరెఁబడమటఁ బ్రొద్దుగ్రుంకె॥ 3౨.

గీ॥ అంతవఱకుఁజెట్టునందుండిదవ్వుల। నాతఁడొక్కయున్నతాలయంబు।
డెందమలరఁగాంచి క్రిందికిఁ దిగియొక। త్రోవఁదోఁటనుండిపోవుచుండ॥ 33.

సీ॥ ఏవైపుఁజూచిననావైపునఁ జెమందితావులీనెడువింతపూవుఁబొదలు।
నేవంకఁజూచిననావంకనే ఫలియించునానావిధవృక్షచయంబు।
లేదిక్కుఁజూచిననాదిక్కునననంతతమునీరుజల్లుయంత్రములుమఱియు।
నేతట్టుఁజూచిననాతట్టునన తీర్చికట్టినమణిమయకుట్టిమమ్ము।
లద్భుతానందములు బెనయంగఁజేయఁ। గనుచుఁగొలయందువిహరించుకరణిఁజనుచుఁ।
నొంటిపాటునకై వగపొందియుండె। ... దనచెలిఁదలఁచియిట్లు పలవించె॥ 3౪.

సీ॥ పించియంబులవిప్పి పెండ్లియాటలకొప్పియాడునట్టి నెమలిజోడుఁ జూచి।
తనమిటారికి కెంపంబుతలిరుటాకువిడెంబునానుకోయిలమొకిమానిఁ జూచి।
కమ్మతేనెలమెక్కి కొమ్మకౌఁగిటఁజొక్కి పాడుతేతుమ్మెదజోడెఁ జూచి।
పడతితోడుతనప్పసందుగుబురులముచ్చటానుచుఁదినుచిల్కజోనిఁ జూచి।
యంతగంతులహెచ్చిరవంతనొచ్చి। నేస్వరమటంచు మెచ్చినిట్టూర్పుపుచ్చి।
బయలుకౌఁగిళులకుఁజొచ్చి హాయలునిచ్చి। సచ్చిపోగలుచునుంటిచానయిటువచ్చి॥ 3౫.

గీ॥ ఇన్ని సౌధ్యంబులు జూచియేగుచుంటి। మనమునకునిచ్చదగులదుమఱియదేమొ।
కానితలఁపునమెలఁగుచక్కనివెలంది। బిడ్డలంబాసివచ్చుటకడ్డులేమొ॥ 3౬.

గీ॥ అనుచు వలవంతఁ దూలు మనసుతోను రేయి । గడిన వేళకునద్దివ్యభవనమునకు।
వచ్చియాలోఁ బలికిఁ జొచ్చి యచ్చెరువుగ । నచటి సౌధ్యంబుఁ గాంచి యిట్లని నుతించె॥ ౩౭.
సీ॥ కమలాకృతియుఁ జుట్టుకై వారమప్రకోసు గలిగి యేడంతస్థములఁ జెలఁగి।
మొదటిదానంతస్థమున కేడుమతి యమునాపయి వాని కాత్రిల్లు వరుసతోడ।
నొక్కొక్కటియె తగ్గియుండెగదుల సంఖ్య దనరు నంతస్థమంతస్థమునకు।
నొక్కొక్క బలుకంబమూలయై యంతస్థమునకొక్క వర్ణంబు బొలుపు మీఱు।
ధాన్యరాసులకుఁ దొలియంతస్థముజల । యంత్రముల కాపయి దియుమూఁడవదివటు।
కానయిది యాగింపులకై దనయది । సభకు నాపైది శయ్యకర్చనకుఁ దుదిది। ౩౮.
శా॥ ఓరా యేమి మహాద్భుతంబిది నిజంబా చిత్తవిభ్రాంతియా।
యేరీ యెవ్వరుఁ గాన రారిచట నూహింపంగ శక్యంబుగా।
దే రాజ్యంబున నుంటి నో యెవరిదో యీ సౌధరాజంబు నా।
నారత్నాంచిత మైత మంబు డిపియానందంబుఁ గావించెడున్ ॥ ౩౯.
గీ॥ అన్ని యంతస్థములయందుఁ గానుకు లేక । వెలయు నేత నాలు బలుకంబములనిమూల।
ములుగ గోడలు గాఁదిన్ని యలుగ శ్రీని । గరిణి నెంగైననిట్టి చిత్రంబు గలదె॥ ౪౦.
క॥ ఎచ్చోటనుండి చూచిన । నచ్చెరువుగ సౌధమెల్ల గనుపడెనుఁగదా।
యచ్చపుమణిమయమగుటన్ । హెచ్చుగ నిది యిట్లు ప్రతిఫలించుచునుండెన్॥ ౪౧.
క॥ భువిలోఁ గిరిచిదోభాగం । భవిష్యతి యనంగ నిపటు స్పష్టంబాయెన్।
దివిజేశ్వరునకయిననీ । భవనోన్నతిఁ బొందనెట్లు ప్రాపింపం బోనూ॥ ౪౨.
మ॥ సరులాకానని మేషభావమిచటం గాన్పించుటన్ వ్వేల్పుల్।
దురునన్నెవ్వరుఁ బల్కరింపరది యేదో మాయ కాఁ బోలుఁ బా।
పురెయి నొచ్చి బనులెల్ల సేయుటకు గీల్బొమ్మల్లడం జెంబోరి।
బోరిఁ గాంచిత రాగ శబ్దముల సమ్మోదంబుఁ గావించుచున్॥ ౪౩.
గీ॥ అనుచుఁ దుదిమిద్దపైనుండి యాతఁడుమగ । యాడ బొమ్మల నొప్పెంబు [illegible]।
నంతలో ఘలఘంటఘణఁగ నుచు మ్రోగె । వెంటనే సౌధమున వింతవెలుఁగు దోఁచె॥ ౪౪.
గీ॥ చుట్టుచెలువలు గొలువఁగ సొంపుతోడఁ । జెలఁగు తెనముద్దు కోమలి చేట్టబట్టి।
చుక్కలందున రోహిణి ప్రక్క నొప్పు । చందురుని వలెనొక దివ్యజనుఁడు దోఁచె॥ ౪౫.
క॥ అద్దివ్యపురుషుఁడత్తఱిఁ । దద్దయు జలకంబు లాడి తరుణులు గొల్వన్।
ముద్దియ చేతింగొని తుది । మిద్దనుఁ జని యీశు భక్తి మించి నుతించెన్॥ ౪౬.
ఉ॥ కారణకారణుండ! త్రిజగత్ప్రభువా! సకలాంతరాత్మ! సం।
సారవిదూర! ఘోరకలుషఘ్న! దయాంబుధి! సర్వజీవనా।

ధార! యశోవిహార! విబుధస్తవనీయచరిత్ర! దీనమం
దార! నమోనమోయనుచుఁదత్పరుఁడైయతఁడంతదిగ్గనన్॥ ౪౭.

గీ॥ పలుకులెవ్వియులేకభ్రమాన్వడినవాని । నార్తిమూర్తీభవించినయట్టులున్న
దిస్సమొలవానిమిక్కిలిడస్సియున్న । బాటసారినిఁగన్గొనిపలికెనిట్లు॥ ౪౮.

మత్తకోకిల॥ ఓరయెవ్వఁడవీవుసుంతభయంబునొందకసౌధమే
తీరునంజేరఁగల్గినాఁడవుదిగ్గునన్నముఁజూచిక
న్నీరువంచెదవేలనిన్గననెమ్మిబుట్టెనుమాకునీ
యూరుపేరువినంగవేడుకలూరుచున్నదితెల్పుమా॥ ౪౯.

క॥ అనిదుస్సలుచనొసఁగినం । గొనమొలపైబిగియఁజుట్టికొనిశేచియతం
డనునాయేలికతోఁగ । న్గొనలందునవేడినీరుగొబ్బునజారన్॥ ౫౦.

మ॥ అనఘాయేమనితెల్పువాఁడనినుఁగన్నారంగఁగన్గొన్నయం
తనెనారాత్మజులున్నచోటువెదుకంగాఁబోయిశోకంబునె
మ్మనమాశంగొనసాగెనంగములకున్స్రగ్గశ్రమల్దవ్వుల
య్యెనుసౌఖ్యంబునిజత్వమందుగతియయ్యెన్ధన్యతంబొందితిన్॥ ౫౧.

క॥ మున్నీటినావముప్పనఁ । జిన్నికొడుకుతోఁసముద్దుచెలియదొలంగన్
గన్నీటఁగొంపఁదమపుచు । నెన్నోగండములదాటియేనిటులుంటిన్॥ ౫౨.

గీ॥ అనుచునిట్టూర్పునిగిడింపనతఁడుమిగుల । జాలిఁబడిబాటసారిదాకేలువట్టి
తండ్రినీవలెనీవారుతప్పిబ్రదికి । రేమొసైరించుముందుమేలెనయవచ్చు॥ ౫౩.

క॥ తెలివింగొనికసవినవది । కలచలెదలపోసిహాయిగనుమనిమఱపుం
గొలిపించువింతపూఁదే । నెలఁజొక్కంజేసియాతనిందోడ్కొనుచున్॥ ౫౪.

గీ॥ కుడుచుమిద్దియకాతఁడుగొబ్బునఁజని । చేడెలంగూడిముచ్చటలాడుకొంచు
నాసవములానిసలుచవులారగించి । యాటపాటలవెన్నెలబైటనుండ॥ ౫౫.

సీ॥ సన్నపుటెలుఁగుతోఁగిన్నెరజతజేసిప్రభువుపైఁబాటలుబాడునొకతె
యదుగొచందురుఁడునాకంటెఁజూడుఁడియనియేలికమోముముద్దిడునొకర్తె
చెల్లరేవెన్నెలచీరఁగట్టితిననితొడవులూడిచినవ్వఁదొడఁగునొకతె
యీతలోనాకెవ్వరేనయనినున్ననిరతనంపుఁదిన్నెపైఁబ్రాకునొకతె
కోయిలలవెక్కిరింపుచుఁగూయునొకతె । యొద్దియోతలపోయుచునేడ్చునొకతె
యేమియల్లరియనియదలించునొకతె । సోలియాడెడునొక్కతెచొక్కునొకతె॥ ౫౬.

ఉ॥ చల్లనిరేయిఁదమ్మెరలుచక్కిలిగింతలువెట్టవెన్నెల
జ్జల్లఁగనవ్వనెచ్చెలియచక్కనిమోమునువల్లభుండుజా

బిల్లిగనెంచిసందిటనుమువీపఁగముద్దిడియందువాస్తవం।
బెల్లనెఱింగిమైమఱచుచెంతయుముద్దిడుమాటిమాటికిన్॥ ౫౭.

గీ॥ ఒడలుతెలుపఁగకరక్తులందోలలాడు । వారిపలెఁబానుగూడవికారపడుచుఁ।
దలఁపులోనున్నచెలియవవ్వులఁజెలంగు । పగిదిపొరపాటుతోఁదొట్రుపాటుఁజెంది॥ ౫౮.

శా॥ ఏమేయెట్టులవచ్చినావుపసివాఁడేఁగోచ్చేటనున్నాఁడహా।
స్వామీప్రాణముమర్లిచేరినటులస్వచ్ఛంగదాచెల్వయం।
చామోదంబునఁగౌఁగలింపఁజనియంతిందెల్పితోనాసవం।
బీమోసంబొనరించెఁగానిచెలియేదీయంచుసిగ్గొందినన్॥ ౫౯.

క॥ కనియందటొక్కమొగిఁబ । క్కనమొండోరుగాంచినవ్వకొనిరంతటమిం।
టనడఁగసాగెంజుక్కలు । వెనువెంటంజందమామవెలవెలబోయెన్॥ ౬౦.

సీ॥ ఒంటిపాటునఁజొక్కియురువయికెంపెక్కివిన్నుతూర్పునదూరవేగుచుక్క।
యెక్కలజాడించిముక్కవాడిగఁజేసికుక్కుటకోయనికూసెఁగోడి।
నీటితావులవారితోఁటలలోమీఁటియొఁపలువల్లనసేయుచుండెగాలి।
యైదుజాములవద్దుగాఁదోఁచునిఁకఁబ్రొద్దుపొడమెడునవిచాటఁదొడఁగెఁగఁట।
పట్టులెడఁబాసిపిట్టలుబయటఁబోయె । దలలురిక్కించిమొక్కలుచెలువుమీఱె।
బలిమితోఁడుతనిద్దురబరువుజారె । దిబ్బునన్వేసవినిరేయితెల్లవాఱె॥ ౬౧.

గీ॥ అంతఁదనకాంతనవ్విభుఁడందలమునఁ । జెలులుగొలువఁగనగరికిఁజేరఁబనిచి।
యదివఱకెపిల్వవచ్చినయపవిహంద్ర । నగుపఱచిబాటసారితోననియెనిట్లు॥ ౬౨.

శా॥ కంటేవేఁటకుఁబిల్వవచ్చిరిఫుడేగంబోలువేరమ్మునా।
వెంటన్గుఱ్ఱమునెక్కుమంచొకయరబ్బీనిచ్చిపేకెఁజెఁగే।
ల్దంటంబట్టఁగఁజేసిమైమఱవులందట్టంబుగావించిబ।
ల్బంటుల్జాగిలముల్గపంగియిరుప్రక్కేవల్గాచియేతేరఁగన్॥ ౬౩.

గీ॥ తానునెక్కవింతతరగతిగుఱ్ఱంబు । పైపవారుసేసిబయలుదేరి।
గడియలోననెక్కకాఁడడవికిఁజేరి । బాటసారితోఁపఁబలికెనిట్లు॥ ౬౪.

మ॥ చెలికాఁడాయదెకొమ్ముపందిబురదంజెర్లాడియీవైపువే।
రలుకందూపువలెంగడంగెడురవంతైనందిగుల్బొందక।
వ్వలచేయీటెనువర్దమంచుఁదనయశ్వంబుందగన్బందియా।
దలపైపాటఁగఁజేసివెంబడిపిఱుందన్బల్లెముంగ్రుచ్చుటన్॥ ౬౫.

క॥ మెడఁద్రిప్పలేకబల్లెముఁ । దొడలోనెరముకొనువదియుఁదునియలుసేయు।
న్వడినీటెఁగ్రుచ్చెనానిం । బడవైచెన్బాటసారిప్రభువానఁగన్॥ ౬౬.

గీ॥ అంతలో నొకఁడు మహాప్రభువా పన్న । వాఁడె యొకటి దుప్పి నీడుచుఁ బోను
చల్లవాకలో నికరుగు చున్నదియని । విన్నవింప విభుఁడు వేడుకపడి॥ ౧౭.

మ॥ భళి రా రేచులు వాగిలంబులు సికొల్పం జేసి పో వీకుఁడీ।
పులినంచుం జెలికానితో మిగులఁ దన్పుం బొంది బాకుల్దుపా।
కులు చేఁబట్టి బిరాన ఫ్రాయి యదటుం గొంకేమియు న్లేకక।
న్నుల నిప్పుల్గురియించు చు బెబ్బులియొదన్నాయుం గగుండేసినన్॥ ౧౮.

క॥ వ్రేటుపడియుఁ బోఁగతోఁ జనె । మీటినటుల బాటసారి మీఁదం బడఁబే।
కీ పెంబులి నోటఁ జొన్పుచు । మా పెనతఁడు తన్ను విభుఁడు మాటికి మెచ్చన్। ౧౯.

గీ॥ ఇట్లు వేఁట వెఱపి యేపారు బడలిక । చెడఁ బనాసపండ్లు బులావిగుజ్జు।
ములను మార్చి యొక్క పురిదెసఁ బోవుచు । హితునిఁ జూచి యధిపుఁ డిట్టు లనియె॥ ౨౦.

క॥ ఓయన్న యింత వాఁడెవె । నీ యూర్వ్లాపు తెంపు నేర్పుం గంటిన్।
నీ యడిగిన దెల్ల నిడెద । హాయిగ నా యొద్ద నుండుమా యిట మీఁదన్॥ ౨౧.

క॥ ఎనిమిది యామడలు వెడలు । పునమతీయంతకును రెట్టి పొడవు నీమి।
త్రుని రాజ్యమెట్టులుండెను । కనుమానలు నెట్లఁగనిలి కాచుచునుండెన్॥ ౨౨.

గీ॥ దొడ్డకాలము నుండె నిక్కంపుఁ దూపు వందు । నదియు నీకంటఁ బడవచ్చు ననుకొని యొద।
నందులోఁ బుట్టి పెరిగి రాజ్యమున కెల్ల । మిం చియొక పెద్దయేరు పండించుచుండు ౨౩

క॥ నిన్న మనమున్న సౌధం । బెన్నం డికొండఁ దోలి చియొవ పోనచిరో।
యొన్నఁగఁ జాలము మేమది । యెన్నెన్నో తరములబడి యేలుచునైనన్॥ ౨౪.

గీ॥ ఇంకఁ బల్లంబుఁ జేరితిమిట నాలు । గామడల మేరమన కోటయలరుచుండె।
గడియలోఁ గాల్వపైఁ బోగ నెవమీఁద । నేగునము వేగరమ్ము ప్రాద్దెక్కకుండు॥ ౨౫.

గీ॥ అనుచుఁ దన్నుఁ గూర్చితనదు రాజ్యముఁ గూర్చి । బాటసారితోడఁ దేఁటపఱిచి।
యతనిఁ దోడుకొను మనవ్విభుఁ డేగునా । యేటి కాల్వ కుఁగుడియె సమలందు॥ ౨౬.

లయగ్రాహి। నింగికిఁ జెలంగి సుదలంగలిసి పందిరివలెంగ సెఁగి నీడల నొసంగు బలుపోకల్।
సంగడిగ నల్లి నలవంగములకొమ్మలఁ బెనంగి కొనసాగు విడెముం గొలుపు టాకుల్।
రంగు మయి పండుకొలలం గలిగి నిచ్చెనల నంగిన యనంటుల బెడంగయిన మోక।
ల్పుంగలిగ నిల్వ చెలువంగను మనంటు లెనయుం గఁబరపాపలు తెఱంగులగు మాకుల్।

చ॥ చెలువుగఁ గాచు వేన్పనస చెన్నగి కొబ్బరి బాగ్లు రేవులం।
బొలుపుగ మేటి యుయ్యెలలపోలిక నూఁడలడించి మించుమ।
ఱ్ఱులు నమయూర్కి చెప్పఁగ మఱుంగగు వానలు నూర్లు సల్లెలు।
న్వాలసలు నత్రముల్మతియుఁ బచ్చని పైరులతోఁ బొలంబులున్॥ ౨౭.

గీ॥ కనుచుఁ బడవకాల్వకట్టులలోఁ దూరి । మబ్బులందు డాఁగి మరలమరలఁ ।
దోఁచు ప్రొద్దుపగిదిఁ దొడరఁగ నివ్వాళిఁ । బట్టువారికెల్ల బసిఁడినిడుచు॥ ౭౯.
చ॥ పనిపని యవ్విభుండు పనసంగడికాని నిజూచి మిత్రుఁడా ।
కనుమదె పెద్దయేఱు పవికైవడి నూడలు మిన్నుముట్టుచుం ।
పెనెటుల నైదుకోసులవెపెల్వయియొడ్డులు తీసిపాఱుచుం ।
డెను యెటులంబిరంగులు పడిన్నన రాకకు మ్రోఁగుచుండెనో । ౮౦.
గీ॥ అనుచుఁ జెప్పుచుండునంతలోఁ బెనుహోఱు । పలెఁ బెగుబాగ పడపట్టె యమును ।
గొనఁగ నాల్గుజోళ్ల గుఱ్ఱములబ్బాన్చిన । బండిమీఁదవారు బయలుదేరి॥ ౮౧.
సీ॥ ఆమహాపటమైయంతట నేటినీరుబికెడు పెన్నరలొప్పవిూఱఁ ।
బెద్దమేడలు గల్గి విరివియై దిద్దినయట్టు తిన్ననివీసులందమూర ।
మిన్నఁగప్పుచుఁ బొగ మేఘములవలెను శిల్పిశాలలనుండి వెలఁగుచుండ ।
సందువెట్టఁగనీక జనములంగల్గ సంతలనుండి రాకపోకలనుసలుప ।
బిచ్చగాండ్రును వెలయాండ్రుఁ బేరునకయి । నంగలుగిక వెలయుచుండు నగరియందుఁ ।
దనరువింతలు వేర్వేఱఁ దనహితునకుఁ । జూపుచా ప్రభువేగెడు చొప్పునందు॥ ౮౨.
చ॥ తెలిపియొకింతయూకచను దెంచెడిమూకఁ దొలంగఁ బుచ్చుబ ।
ల్తురుపుసవార్లయూర్పులఁ తలుక్కను వెంపెకుఁ బొల్చుకత్తులం ।
బరఁగుతుపాకులూనినసిపాయిదళంబుల జోళ్ల చప్పుడుల్ ।
పొరిఁబొరి భేరిమ్రోఁతలు సముద్రపుఘోషవలెం గడంగినన్॥ ౮౩.
సీ॥ తడఁబడి కొప్పులు సడలఁగఁ బయ్యెద లెడల మేడలపయి కెక్కువారు ।
కనులారఁ జూచి దీవనపాటఁ బాడి దోసిళ్లతోఁ బువ్వులు సల్లువారు ।
పట్టణమందలి పట్టులకుం దండ్రివలెఁ గోకలిడునంచు నలరువారు ।
ధర్మమొకింతయుఁ దప్పనివాఁడు కావున దైవమితఁడని మ్రొక్కువారు ।
దేవి దేభాగ్యమనుచు నుతించువారు । చక్కఁదనమెంచి చేష్టలుదక్కువారు ।
నగుచుఁ జెలువలు గనుచుండునంత । లోన మెల్లనఁ దనకోటలోని కరిగె॥ ౮౪.
క॥ ఆకోటకు నల్దల్లం । బ్రాకారమగడ్తయుం జొరనశక్యములౌ ।
నాకోటలోని మేడలు । నైకొన్న సొగసును బొగడఁగనశక్యంబౌ॥ ౮౫.
గీ॥ అట్టినగరియందు నధిపుని వలెబాట । సారికొల్వఁ బడుచు సంతసంబు ।
వడయలేక విభుని కడ కొక్కనాఁడేగి । కనులనీరువంచు పనియెనిట్లు॥ ౮౬.
మ॥ అకటా రోగికి విందొనర్చునటులీవందించు భాగ్యంబు రి ।
త్తకదా చెల్వను బాసి మేటివలవంతం గుందు నీసంగడీ ।

నికిరాజోత్తమయార్తబాంధవుఁడవౌనీప్రాపుఁబోనాడినే।
నిఁకనెందేగుదునాలిబిడ్డలనునేనేతీరునంజూచెదన్॥ ౪౭.

సీ॥ తానుముందుగలేచిస్నానంబుగావించిపొందమ్మికలెనాకుమోముఁజూపు।
నిల్లునీటుగఁజేసియెంతయుఁగ్రొంజవ్వులూరువంటలుగడుపారమేపు।
నేపైకిఁజనిమళ్లియేతేరనాయడుగులఁబట్టినిమిరిబడలికవాపు।
నామాటకెన్నఁడైనంజవదాటకనానేరమెట్టిదియైననోపుఁ।
గల్మిలేములనిల్లొక్కకరణిజరపు । నన్నిటికినెక్కుడంచుమర్యాదనెఱపు।
మఱియుబీదలపైఁగనికరముఁబరపు । నట్టియిల్లాలిఁబాసినేనెట్టులుందు॥ ౪౮.

క॥ అనివగచుబాటసారిం । గనియధిపుండూఱడించికనికరమునని।
ట్లనెనన్నయింకవగవం । బనిలేదొకమేలునార్తిఁబలికెదవినుమా॥ ౪౯.

గీ॥ పట్టణముఁజేరునపుడెనీవారికొఱకు । నరయఁబంపినవారలుతిరిగివచ్చి।
చల్లగానీదుజవరాలుఁబిల్లవాఁడు । బ్రతికినారంచునిప్పుడేపలికిరిసుమ॥ ౫౦.

క॥ అనిచెప్పినవినిసందియ । మునువేఱ్ఱయునబ్బురంబుముప్పిరిగొననే।
మ్మనమునఁదశఁబడియెద్దియు । ననఁజాలకకొంతనిలిచియతఁడిట్లనియెన్॥ ౫౧.

శా॥ నన్నుంబెంచినతండ్రియోప్రభువయోనాపాలిదైవంబవా।
రున్నారాయెటులైననుంబ్రతికితామున్నారయెందున్నవా।
రెన్నండిచ్చటికేగుదెంచెదరుబంట్లింకెట్టులంజెప్పినా।
రన్నానాకొకమాటలోనసెలవిమ్మాయంతయున్నొక్కెడన్॥ ౫౨.

గీ॥ అనుచుఁదత్తఱపడుచుండునతనితోడ । నధిపుఁడిట్లనువినుసందియంబువడకు।
మనమిటకురాకమున్నెనీమగువవచ్చె । నెద్దియోవ్రాసిపనినట్లెఱుకవడియె॥ ౫౩.

క॥ అనిచెప్పియవ్విభుండా । తనిఁదోడ్కొనియోడరేవుదాపుననింపొం।
దినగంటకంబమునకుం । జనియందలివ్రాలనిట్లుచదువంబోడఁగన్॥ ౫౪.

అక్కర॥ పెనుగాలినోడమున్నీటఁగొంతపైవిడిచెడంగ।
వెనుకొన్నవేఱొకయోడయందతింబెనిచితెచ్చె।
ననుఁగట్టుకొన్నయతండొకండెకన్పడకయుండె।
నినుఁగొల్తుఁగంబమువానిఁగాంచినన్వేదకఁబంపు॥ ౫౫.

గీ॥ ప్రభువిటులుచదువఁగావినిబాటసారి । తానునొకనూఱుసారులద్దానిఁజదివి।
యాపెగుర్తులుచెప్పఁడీయనియడిగినఁ । గొందఱచ్చటనిట్లుపేర్కొనఁదొడఁగిరి॥ ౫౬.

చ॥ పిఱుఁదులమీఱియుంగరపుఁబేర్లవలెందలచొందిజాఱుమే।
ల్నెఱిసవరించఁబోకమెయినిండఁగమాసినచీరఁగట్టిపె।

న్వేఅపునఁజూచులేడికరణిన్నులుదట్టులఁగాంచుమూర్ఖుల।
న్నెఅపుచుబల్గిగుల్వఁడెడునీయెలపాయపుఁకి తికన్నడెన్। ౯౭.

గీ॥ తెలిమొగిలిపువ్వులేఁత తమ్మికలలెళ్లతెళ్లఁ। గలుగు నెక్కిళ్లనుండివాగ్గులనేను।
వలుపుతిత్తియయులపటైఁబడుటనీదు। వెలుపవలపంతికోకవింత వెలువఁదప్పె॥ ౯౮.

క॥ వినుమిలుకుత్తెరమునఁబడు। నెనిమిదియామసిలమేర నెనఁగినరాజ్యం।
బునకిపటిసరుసుల గొంఁ। జనుదంచినయోపిన్నీదుచానం దెచ్చెన్ ౯౯.

గీ నెలపొడుపునాఁడునీదు నెచ్చెలి మాయిపట। గాదియొక్క తెచియుతి చూపార్చుచుండె।
పంటకంబులఁగొనియిచ్చి వ్రాసినీనిఁ। గావుఁడనిమాకుఁబెక్కురూకలిడినినియె॥ ౧౦౦.

క॥ అనినమ్మకింబుపుట్టిం। చినఁగొండ తెలుఁగునఁబొంగి నెలి చ కినులఁగ।
ట్టినమాడిక్కఁదోఁచి నుకకొం। తవిలిచియాచాటుసాగిలపో సెవిటుల్ ౧౦౧.

గీ॥ కట్టుకొన్న చెలిమికట్టులఁదప్పితిఁ। గట్టుకొన్నవాఁడెనెట్టులైతిఁ।
గట్టరానిమనసుఁగట్టి బతికితినిన్। గట్టుకొన్నవాఁడనుగఁజెల్లె॥ ౧౦౨.

గీ॥ బొట్టిబ్రతికినదని నాకుఁదేఁటపడియెఁ। గాలినాయుని మెఱుఁగదెచ్చానయకట।
పిట్టవలెనాపె తెక్కలు వెలయునేనిఁ। బ తెఁగనకుందు నే తెప్పపాలుగాన॥ ౧౦౩.

చ॥ అనితలపోయుచున్నఁగను నాతని నేలికబుగ్గగించియు।
ట్లనుఁజలికాఁడనీదు వెలియన్గనుఁగొందువు సైఁచుమంచు నాఁ
డనినవినిక్కమయ్యెనుగదాయిక ఁగుందకునిన్ను నంపుఁగో।
పున నొకమేలునీవలనఁబొందికఁగావలెనమ్ము చెప్పెదన్। ౧౦౪.

గీ। షట్టులావిభుఁడాతనిదిట్టఁజెచి। కోటలోనికిఁదోడ్కొ నికొంతతడవు।
వేడుకలఁబుచ్చియాతనితోడ నొంటె। నరిగియొకపూవుతోఁటలోననియెనిట్లు॥ ౧౦౫.

క॥ కనఁడుగినవి తశాస్త్రము తనంతజతిపడిన దుష్టతత్వజ్ఞుఁడుపొం।
గునఁబలనినుఁగన్నదినుు। లంఘూనీహితుఁడులోనలరుంజుమ్మా॥ ౧౦౬.

గీ॥ అదుగొవచ్చెడుఁజూడు నాయన్నకొడుకు। వెలఁగిక్రొల్పులినాడించు జట్టికాఁడు।
తండ్రికెకప్పడుగానన్నుఁదలఁచుచుండు। నెల్లచదువులు నేర్చునీపిల్లవాఁడు॥ ౧౦౭.

సీ॥ మావంశమునఁగలమర్యాదఁజెప్పెదనన్నదమ్ములు పెద్దపిన్నవరుసఁ।
బరఁగి రాజ్యము సేయవలయును మాయన్న యేలి రాజ్యంబు నాకిచ్చె నేను।
వీనికి నుసఁగెదవీఁడు నాకొడుకులకిచ్చు నేలుబడియిట్లెసఁగవలయు।
నిరువదియ్యేండ్లకేలిక యైమఱియిరువదియ్యేడు లేలవలయుఁ।
బిమ్మటన్నమానాఁడువిడిసియున్న। కొండపైకేగిహాయిగనుండవలయుఁ।
బెద్దలేర్పాటుసేసినదిద్దుపాట్లు। మఱియుఁజెప్పెదవినుముమామతముఁగూర్చి॥ ౧౦౮.

చ॥ కలయుం దెత్తెడిమేనుదోఁచెడిజగత్కార్యంబులుంజిత్తసం।
చలతన్వాస్తవమందుఁబోల్కఁగనుమీసప్రపంచంబునన్।
జ్ఞులకున్నిక్కముగాఁగనంబడెడుఁబ్రాజ్ఞుల్పూర్ణభావంబుని।
శ్చలమాటందమకన్న వేఱుగనశేశత్వంబుఁబ్రాపించుచున్॥ ౧౦౯.

గీ॥ గొప్పవారిప్రతిమకొప్పరుమావారు । గొప్పవారియొప్పఁగోరుచుంద్రు।
కల్లపెద్దతప్పగాఁడెగడంబడు । తెలివికొలఁతగానికులములేదు॥ ౧౧౦.

క॥ మామతమన్నంగిట్టని । మామయొకండుండెమేనమామయితనికిన్।
నీమగువయున్న రాజ్యం । బామోపముఁజూపనేలునాతఁడుదోయ్యై॥ ౧౧౧.

క॥ ఆతఁడుజగడంబిష్టుడు । మతోడన్నెట్టుకొనియెమతములువేఱై।
మాత్రోవలురెండునెడం । బైతిన్నగఁగలయవద్దతెన్నునఁదప్పన్॥ ౧౧౨.

క॥ గుడిసుంకముబడిసుంకము । గడంతిసుంకఁబునేలుబడిపట్లవటన్।
మడిమైలలంచుఁబిల్వం । బడునీరునునిప్పనదటివారలచేతన్॥ ౧౧౩.

గీ॥ అన్నవినులేకలేకయామధిపునికొక । కూఁతునొదవెనునామేనకోడలదియు।
వీఁడునెకనోటఁదమవిన్ననాఁడుకలిసి । యుంటనెండొరులఁడవిలియుండిరపుడు॥

క॥ అన్నిటనీడుంజోడుం । గన్నానీచిఱుతలకటకట్టిఁడిదైనం।
బెన్నడుజతగూర్చెదునూ । యన్నాయారాచమతమెయడ్డయ్యెఁగదా॥ ౧౧౪.

గీ॥ ఒంటిపాటునఁగ్రుమ్మరుచుండుమదపు । టేన్గువలెనాకలినిదురలెఱుఁగఁడెకట।
యాదేశమునకొంటినరుగఁదలఁచి । సైఁచకున్నాఁడునాకేమితోఁచకుండె॥ ౧౧౫.

గీ॥ బలముసంగీతసాహిత్యవైభవంబుఁ । జక్కఁదనముస్వతంత్రరాజ్యంబుఁబిన్న।
వయసుఁగలిగినవానిఁదప్పమతియెవనిఁ । గిట్టుకొనసుల్లనంచునక్కన్నెనిలిచె॥ ౧౧౬.

ఉ॥ ఇన్నియుఁగల్గినట్టియొరుఁడెందుననీతనికన్నలేమిన।
క్కన్నియతానెతింగినదికావునఁపండ్రికినట్లుచెప్పనం।
తన్నలుదట్లరాజులకతంపెది వెల్లడిసేయఁబంచెనూ।
యన్నయిఁకైదునాళ్లగడువైకనుపించెడుజమ్ము పెండ్లికిన్॥ ౧౧౭.

గీ॥ అకటమాయన్నయితనినాకప్పగించె । నేనునీకప్పగించితినీదుకొలఁది।
యెఱిఁగియటుగానమీరిరువురుఁగడంగి । తరుణులనుగూడివేవేగమరలిరండు॥ ౧౧౮.

క॥ మీరేతెంచినతోడనె । నారాజ్యంబన్నకొడుకునకునిచ్చెదనా।
త్మారాముఁడమైమనమ । క్కాఁఅడవినాంతిఁబొందఁగావలెసుమ్మా॥ ౧౨౦.

గీ॥ అనుచుబాటసారికయ్యధిపుంపెన్న । కొడుకునప్పగించిగడుసుబంట్లఁ।
దోడుచేసియేటియోడరేవుపఱకు । నంపకంబువెట్టియరిగెనంత॥ ౧౨౧.

క॥ కట్టెపలికదలిమేల్కని । బెట్టిదముగనావులించిపెంబొగలెగయ।
న్నట్టెటంబడిపర్వులు । వెట్టెంబేరోడజనమువేడుకపడఁగన్॥ ౧౨౨.

గీ॥ అపుడుబాటసారియారావపట్టితో । నూడఁచిత్తరువులకుల్లసంబుఁ।
బొందలేనితనదుడెందంబుఁదెలుపుచు । ననుఁగుఁదనముతోడననియెనిట్లు॥ ౧౨౩.

క॥ ఓడకపెంపుడుసింగఁపుఁ । గోడవన్వచ్చెదీవుకొమరుఁడవకటా।
జోడయినచేడియలవిడ । నాడియునికిమనలకొకటియైకనట్టెన్॥ ౧౨౪.

శా॥ అన్నాకన్నెతనంబునుండితగులైయాముద్దరాలెంతయు।
న్నిన్నుంగన్గొనునంచువింటిఁదనకున్నీవేడ్కఁదెల్పంగనీ।
కెన్నండేయదియానవాలిడియెనీవీక్షీరుచేట్పాటుతోఁ।
జెన్నందూలుటలేలనాఁజెలఁగిరాసింగంబుబెంపందుటన్॥ ౧౨౫.

గీ॥ మీఁదజగముఁబొఱగమేల్కనియున్నిదు । రించునట్టిమదిచలింపముద్దు।
గుమ్మయుంపినట్టికమ్మఁజేకొనిచవు । లూనఁజదివెబాటసారికిట్లు॥ ౧౨౬.

క॥ వలపుందెలుపఁగఁజాలదు । కలంబునమనచిన్ననాఁటికలసిమెలఁగుట।
ల్దలఁపునకువచ్చినయెడ । న్నిలుచుంబ్రాణములునాఁచనేరంబావా॥ ౧౨౭.

గీ॥ వావిమేనఱికముపసితనంబుననుండి । చనవుసేఁతయెంచుకొనినసొమ్ము।
దవ్వలయ్యెనిండుజవ్వనఁపుంగోర్కె । కఱవుదీరనెపుడుకందునిన్ను॥ ౧౨౮.

గీ॥ మనలమతముననీమామమతముచెల్మిఁ । బూనుతెన్నుననేర్పుచుకానిఁద్రిప్పి।
యాపఁజాలనాయెపెబాటుపాటి । రమ్మునీబలశౌర్యదర్పమ్ముఁజూపి॥ ౧౨౯.

క॥ పలుమఱుఁదనపైనీచూ । పులఁబొఱఁగనీదుడెందముంగొనినీచే।
తులనంటిముందుగనుబెం । డిలినీకీసవతికమ్మనెఱపుంజుమ్మా॥ ౧౩౦.

సీ॥ చిలుకబూచులకుల్కిజిలిబిలిగాఁబల్కిసాబాలుగాఁదిన్నచల్దిబువ్వ।
చిఱుజగడములానిబిరబిరఁబొత్తూనితనివిదీరకయాడుదాఁగుమూత।
పట్టుపంతములాడిబాగుగఁగవఁగూడిమెలపునఁబాడినమేలుకొల్పు।
అంటుజంటగఁగట్టిదంటగనీర్వట్టినిలుపుసంపఁగినున్నతొలిసమర్త।
ఆనవాళ్ళవినన్నుఁగన్నారఁజూపఁ । నేగుదెంచినయీగాలిపోగుబొమ్మ।
మనసువచ్చినయట్లువిస్మరులఁకొల్పఁ । బొగలుచున్నదినిక్కఁపుబొమ్మయిపట॥ ౧౩౧.

క॥ అనివగమీఱఁజదివిదాఁ । పునఁగలయచ్చెలువచిత్రముందనకన్దోఁ।
యినలఁదుకొంచూర్పులనిడు । చునతేఁడుచెలివాలుగనులఁజూచియిటులనున్॥ ౨౩౨.

గీ॥ మొదటవావులెఱింగినముద్దుమాపుఁ । బిదపఁగురులుంచుదాపునబెదురుమాపుఁ।
దవిలియెడబాయఁజాలనిదివులఁజూపుఁ । గనులదోబూచిమాపునకన్నెచూపు॥ ౧౩౩.

చ॥ అనిదిగులందునాతనికినంతటఁజూచుచుబాటసారియు।
ట్లనుఁజెలికాఁడయచ్చెలువనంటకయేయిటువేగుచుంటివే।
మనియెదనెల్లవేడుకలనందఁగఁజేసినవానిఁబాసిపా!
క్కనుఁదలంచియైననికఁగుందకుచూడుమురేయిమించెడున్॥ ౧౩౪.

సీ॥ ఆకసంబుననడుఁగంటిచుక్కలుఱవలట్లుచీకటినీటనలరుచుండెఁ।
గరఁగినవెండినీర్బరపినయట్టులునలలవాలుగమీలుబరఁగుచుండె।
మీఁదిక్రిందులఁబొల్చుమింటినట్టనడుమగారడియద్దమైకడలిదోఁచె।
దొప్పచేతులవలెఁదూగాడుకరటముల్గొప్పజంతువులఁజోకొట్టుచుండెఁ।
జుక్కజాడలఁబోగయోడచొక్కుచుండె । గాడుపుద్దెసలంజోలఁబాడుచుండె।
నెగడిగడియారమిఁదిగోపన్నెండుకొట్టె । నిపుడుచెలికాఁడమనమునిద్రింపవలయు॥ ౧౩౫.

క॥ అనిరాకొమరున్నిద్రకుఁ । జొనిపితనకుఁగన్నుమూఁతచొప్పడమిమన।
మ్ముననగుపడుతనచెలియకు । ననఁగఁదొడఁగెబాటసారియడలుచునిట్లన్॥ ౧౩౬.

మ॥ తరుణీకన్గవఁబోలితెల్వియెడనిద్రంజొక్కనష్టాంటిపా।
చెలుఁగంబోవనినిన్నునన్నెడఁపెసేమేకూళ్లదైవంబుపో।
నిరవంతైనఁదొలంగకుండునుగదానీరూపునాలోనన।
ద్దిరనాకిద్దియెచాలుఁజూచుకొనెదందెల్లంబుగానెప్పుడున్॥ ౧౩౭.

క॥ నిడువాలుకనులుతీయని । నుడువులుముంగురులుచెదరునుసలుస్మెల్సు।
త్తడిమేనుసన్ననడుముపొ । గడఁగునీనడకకనులఁగట్టుంజుమ్మా॥ ౧౩౮.

సీ॥ అడుగులుఁగందనెన్నడుమువడఁకనీవుదసలుచూడకనీళ్లుతెచ్చుపొఁసాలు।
చెక్కిళ్లకిరుదట్లఁజివురుచేతులఁజేర్చియొప్పగానీవుపాయ్యూదుతీరు।
దాకేలువెన్నుమీఁదనుమోపినెమ్మేనువంచుమనీవువడ్డించుచెల్వు।
కొనగోళ్లనీనియల్దునుముచుమడుపులమచ్చికతోడనీవిచ్చుసొగసు।
నన్నుఁగనినప్పుడెల్లనీకున్నజోక । నేనుజబ్బుగనున్నప్డునీదువంత।
నాదుచుట్టములందునీయాదరింపు । లెంతకనితలపోయుదునెట్టులోతు॥ ౧౩౯.

క॥ ఇదియేమిచోద్యమోఁగద । ముదితానిన్దలఁచినేనుబొందెడుశోకం।
బెదకింపైతోఁచుచును । న్నదియిటుఁదక్కనతలంపులన్నిఁటికన్నన్॥ ౧౪౦.

ఉ॥ ఎన్నఁడునిన్నుఁగందుఁజెవికింపుగనీదగుముద్దుమాటలిం।
కెన్నఁడువిందునక్కటచెలీయిపుడెక్కడనున్నదానవో।
నాన్నయటంచుబిడ్డఁడనునప్పుడునీయెదయెట్టులుండునో।
న్నన్నతొలంగుప్రాణములనాసయెపోవగనీకనిల్పెదున్॥ ౧౪౧.

గీ॥ అనుచుఁబెక్కుతెఱంగులనతఁడువగచి । నెగడునిద్దురఁదనదుకన్నీటఁదుడిచి।
రేయిపోవుటఁబొడగాంచితెలివిఁదెల్సి । ముచ్చటించెనిటులశోకమున్మగించి॥ ౧౪౨.

శా॥ అన్నాహాయిగనిద్రవట్టినదియేహాచూడుమాయోడకు।
న్మన్నీర్వాయలువిచ్చియత్తుకొనకెంతోలోతుగాఁదోఁచునె।
న్నెన్నోకోసులమేరనద్దిరయిదేమీకొంపలుంజెట్టులు।
న్నిన్నున్నన్నునివెల్లయున్వెనుకకున్వేబర్వులంబెట్టెడున్॥ ౧౪౩.

చ॥ అదెమనమేగఁబోవుపురియబ్బురమైపొడగట్టుచుండెఁబ।
న్నిదమొనరించుగుజ్జుమటునిల్పదునోడపయిన్సిపెంబులా।
ప్పిదముగసన్నలందెలుపనేగిరపాటునమిట్టిపల్లము।
ల్గదియుచుఁజూడుతెప్పలలలంబడియిచ్చటికేగుదెంచెడున్॥ ౧౪౪.

గీ॥ ఇట్లువారిర్వురుముచ్చటించుకొనుచు । నాసయువ్విళులూరసంతోసమలర।
నోడదిగిపసిపలఁజొచ్చియొక్కగడియ । కొడ్డునకుఁజేరిహాయిగనున్నయంత॥ ౧౪౫.

గీ॥ వారుదమకునెదురువచ్చినయారాచ । కన్నెచెలులఁగాంచికలతెఱంగు।
వినఁగవేడ్కపడఁగవిన్పించిరవ్వారు । కేలుదోయినొసటఁగీలుకొలిపి॥ ౧౪౬.

క॥ మమ్మేలురాచకన్నియ । మిమ్ముందనప్రాలతోఁటమేడఁగలియఁగా।
నిమ్మొనరిచివేవేగమె । రమ్మనియిదెకెంపుటుంగరముగుఱుతిచ్చెన్॥ ౧౪౭.

క॥ అనిచెలులిచ్చినయుంగర । మునుగన్గవనద్దుకొంచుముద్దిడికొంచు।
క్కునఁగదియించుచుఁదనచిటి । కెనవ్రేలనమర్చికానికిఁబలికెనతఁడున్॥ ౧౪౮.

గీ॥ నీదుపసిఁడిచెలియనెమ్మేనిజిగిఁదెల్పు । నీదుకెంపుమోవినిగ్గుఁదెల్పుఁ।
గానిచెలువమనసుగనిపెట్టుచెప్పక । యుంటివేమెముద్దుటుంగరంబ॥ ౧౪౯.

క॥ చెలియేమిసేయుచున్నది । పలుమఱునిడువాలుగనులఁబర్వుచునీతోఁ।
బలికినపలుకులుగలవా । తెలుపుమనఁగఁజెంతనున్నతెఱవలఱుచున్॥ ౧౫౦.

చ॥ తెలిపిరితేఁటిసీవుచనుదెంచుటకున్నకునంబుఁజూపుమా।
వెలఁదియుఁజెంపకంబుపసిపిల్లనిముంగలఁగాయపండుల।
న్నిలుపుచుఁదాపురాకవినినివ్వెరతోనొకకొంతనమ్మక।
వ్వలనగుపర్చువేడ్కనుపొందువసేసెనుమమ్ముబోంట్లకున్॥ ౧౫౧.

చ॥ కలకలనవ్వువేలుపులకైకయిమోడుచుపైటసర్దుకొం।
దలసటఁజూపుముంగురులనద్దములోసవరించుదిట్టమా।
డ్కులఁబచరించుమమ్ముఁగనుఁగొంటకుసిగ్గలరించునెత్తలం।
బలుమఱునూచుమాచెలువపట్టఁగఁజాలనివేడ్కయుబ్బుటన్॥ ౧౫౨.

క॥ అనిచెలులుసెప్పితోడ్కొనఁ । దనివింగొనిరాచపట్టితనకైయేర్ప।
ర్చినపూఁదోఁటవిడిందికి । ననుఁగుంజెలికానితోఁ బనరిఁగఁదపయకఱ॥ ౧౪౩.

గీ॥ అపుడుబాటసారియా రాచపట్టికి । జరుగువేఱ్కఁజూచిసంతసించి।
యనుమతితనచెలియయున్నచొప్పెటుగాంతు । ననుచుఁదనమదిననుకొనియెనిట్లు॥

సీ॥ కొన్నాళులడియాసఁగొనుచుండుడెందంబుసెప్పనేఁ దలకెల్లనొప్పియొప్పి।
తలఁచనిభోగముల్దమయంతఁజేకూరునప్పుడు రాకుంపెనొప్పిరొప్పి।
కొన్నాళ్లపాట్టకక్కుర్తికై యందందదిక్కుమాలినబొందిత్రిప్పిత్రిప్పి।
యనురాగపడకుఁడోయయ్యలా రాయనిగొప్పనావలవంతఁజెప్పిచెప్పి।
యదియటులగానియెడనేమియగాదునేను । మఱియుఁబ్రతుకుటలామొండిమొరడువలెను।
గాదుబ్రతికెదనింకనీమీఁదనేమి । యగుననానాఁటికెట్టులొయరుగుటగద॥ ౧౪౪.

గీ॥ మిగులలోకానుభవముగలుగుటఁబట్టి । నాదుమదిదిట్టపడుచునింతపఱకైన।
నిల్వఁగలిగితిఁగానినన్విడిచిలోక । మెఱుఁగనిచెలియయెపబాటునెట్లుసైఁచు॥ ౧౪౫.

గీ॥ పిల్లవానినెవరికైనఁబెంచనిచ్చి । యకటననుఁజూడలేననియాసదొఱఁగి।
నాదునిల్లాలునాజీవనమిదియఱకె । బలిమిచేతనుసురులెడఁబాసెనేమొ॥ ౧౪౬.

క॥ కానియెడన్నగవేసముఁ । బూనిమగువలోనమిగులఁజొక్కుచునేనెం।
దైననగుపడుదునాయని । తౌనూరులువల్లెలందునారెడునేమో॥ ౧౪౭.

గీ॥ తలిరుటడుగులలోముండ్లుదగిలెనేమొ । పసిఁడిమేనెండబెతొఁకునబడలెనేమొ।
పట్టుమెత్తనినెఱులంటఁగట్టెనేమొ । నాకనులపండువింతఁగానఁబడదేమొ॥ ౧౪౮.

సీ॥ నినుదెప్పపాటైనఁగనకున్ననూర్వనికన్నులుగాజులుకాయవలసె।
క్షణమైననీమాటవినకున్నసైఁచఁగఁబోనిచెవులెట్లుమొలువవలసె।
నీదుపేర్చవిగొంటనిముసమైననుమాననట్టినాలుకగడ్డకట్టవలసె।
గడియయైననిన్నునెడపసినీరగుచుండుగుండెబండ్రాయిగనుండవలసె।
కటకటానాదుచిన్నిబంగారుబొమ్మ । నాదుప్రాణమయెచటనున్నావొవాలు।
కన్నుఁగవనీరువఱదలుగార్చుచెట్లు । కుందుచున్నావొయిపుడునన్నుందలంచి॥ ౧౫౦.

గీ॥ విన్నఁబోయియిట్లువెతఁజెందునాబాట । సారిమోముఁగాంచిజాలిమించి।
యపుడురాచకొమరుఁబెచ్చెలికానికిఁ । దలఁపుమళ్లినట్లుపలికెనిట్లు॥ ౧౫౧.

గీ॥ అయ్యయింకమీఁదహాయిమనకుఁగల్గు । నంచుగుర్తుచెప్పనాకసంబు।
వేఁడిగాడ్పువేసవింబాసిచల్లని । మబ్బుగ్రమ్ముచున్నమాడ్కిఁగంటె॥ ౧౫౨.

సీ॥ తొలితెల్లకొంగలవలెనున్నమొయిళులుగొప్పలైనీలిరంగులఁదనర్చె।
దూదిపింజలవలెనొడ్డమబ్బులసేకిగాడుపుపరుపులుగానొనర్చె।

వెండికమ్మిచ్చ్రదిప్పి వేసినయట్టులు మెఱుపుతోడుతఁ బెద్దయుఱుముపుట్టె।
నేలఁగమ్మనితావి నెగడించుచందందవలుదలై లెక్కచిన్కులు మొదలిడె।
మింటికి న్మంటికిఁదఱుచుమీఱువాన। ధారలందీగెలబిగించియారజంపు।
కాలవాద్యంబుతోఁగవగల్పిరసము। చిందునట్టులగాలిపాడందొడంగె॥ ౧౭౩.

గీ॥ వంగియక్కన నొకచిఱుతంగదించి। చూడువచ్చెడు నెవతొయీ మేడదరికి।
జడిసిపిల్లకు నక్కలుచాటుసేసి। పట్టునకుఁబర్విడెడికోడి పెట్టఁబోలి॥ ౧౭౪.

క॥ అనుచుండినమదిఁద్రిప్పినఁ। గనుఁగవనగుపడఁగనీక క్రమ్మిననీటన్।
మునికొంగునఁదుడుచుకొనుచుఁ। గనుఁగొనియాబాటసారికడునబ్రముననే॥ ౧౭౫.

గీ॥ లేచినిలిచినిదానించిమాచికేలు। దోయిఁదట్టుచు నెఱుఁగుచుదొడ్డమాట।
నిదిగొ నావాసి నాయయ్యయిదుగొకంటి। ననుచు నెదురేగె నేస్తునికబ్బురముగ॥ ౧౭౬.

క॥ అప్పుడు బాదియు నాతని। జప్పునఁబరకించిపోల్చిసరగననియెమా।
యప్పానీబిడ్డండిదె। యొప్పగనీయాలునిచటనున్నదిసుమ్మా॥ ౧౭౭.

గీ॥ ఇచటి రాచకూఁతు రెంతయుఁగూర్మితో। మమ్ముఁబెంచుచుండె మామొరవిని।
వెదకి వెదకివిసికిసాడఁజొత్తునంచుమా। యమ్మ రేపునిశ్చయమ్ముసేసె॥ ౧౭౮.

గీ॥ పాలుపొంగుఁజూపిపైమూఁతలుబిగించి। పడెడుపోల్కిడెందముడికినిదుర।
నైననమ్మికనులయందునీరై పార్లుఁ। జెలియవంతయేమిచెప్పదింక॥ ౧౭౯.

గీ॥ ఇచటబుడుతనికింజల్దియిడుచు నేను। దిరుగఁజప్పునవానయుమ్మిరిగవచ్చె।
నంతబిరబిరనీమేడచెంతఁజేరి। మిమ్ముఁగనఁగల్గెనాయదృష్టమ్ముచేత॥ ౧౮౦.

క॥ అనిచెప్పినఁదత్తఱపా। టును వేక్కయునబ్బురముకిడుంగనితనమే।
ల్వినిపించుమనుచునద్దా। పినాలికడకంపిబుడుతఁజేకొనియతఁడున్॥ ౧౮౧.

ఉ॥ అక్కనఁజేర్చుముద్దిడునహాయనిముచ్చటలూరుఁజిన్నినా।
చక్కనితండ్రిని న్నెడయఁజాలితి నేయనికంటనీరిడున్।
జక్కరవెట్టుమచ్చికలుసల్పుఁగురుల్దుడుచున్నగించున।
మ్మక్కనిపించువిద్దియలనాడఁగఁజేయఱునుమాటిమాటికిన్॥ ౧౮౨.

గీ॥ బాటసారియంతఁబట్టఁజాలనివేడ్కఁ। జెలఁగిసంగడీని చేతికిఁడన।
యనుఁగుఁగొడుకునిచ్చిజనకగర్వంబుతో। నొసటఁగేలు మోడ్చినుడివెనిట్లు॥ ౧౮౩.

గీ॥ అలసినట్టేటిలోనఁద్రుక్కలనుద్రిమింగు। కొనుచుఁగొట్టుకొనెడునష్టమనుపడోఁచు।
నడుగుమీయయ్యగానొడ్డునందుఁజేర్చు। నూపగానీవునన్నుఁగాపాడినావు॥ ౧౮౪.

ఉ॥ ఇంచుకవాండ్రనైనఁ దమకెక్కుడుగాఁ గనుచుండ్రు కోర్కెకా।
సించక కొల్చుచుండ్రు కడు నెగ్గిడువారికినైన మాఱుచె।
ల్లించరు కల్లలిచ్చకము లెన్నఁడుఁ బల్కరు కూర్మియెల్లెడం।
బెంచుదు రార్తబాంధవులు మిమ్ముఁ దలంచినఁ గీడు లంటునే॥ ౧౭౫.

గీ॥ మున్ను నీటిలోన మున్గి యూపిరియాఁడ। కున్న మాడ్కి నిడుమ నొందుచుంటి।
నిపుడు పైకిఁ దేలిన పగిది మీ ప్రాపుఁ। బట్టి యన్న హాయిఁ బ్రతుకఁ గంటి॥ ౧౭౬.

గీ॥ అనుచుఁ బల్కఁగ వినియా రాచకొడుకనె। సంగడీఁడ యుట్టి సమ్మదమ్ము।
మనకుఁ గలుగుటకును మాయార్యకారిణ। మతఁడు మాయు దేవుఁడనఁగవచ్చు॥ ౧౭౭.

గీ॥ అయ్య నీయాలి గావచ్చు నదిగొ వచ్చు। చుండె నిరువట్లఁ జెలువలనుప్పమీఁతి।
మీఁదియంతస్థమందు నే మెలఁగుచుందు। నింక మీరిచట స్మచ్ఛటించుకొనుఁడు॥ ౧౭౮.

క॥ అని రాచపట్టిచనె వె। ల్గును వెన్గొను చందమామ కొమరున దాది।
స్మనుగొని తనయిల్లాల్రాఁ। గనుఁగొనెనా బోటసారిక నుపండువుగాన్॥ ౧౭౯.

గీ॥ పిదప నాలుమగల్లు పెన్వేడ్కనొందొ। రువులకాఁగిళ్లఁ గొబ్బల్దడవుగఁ జొక్కి।
నంతఁ బెనిమిటి తోడ నాయతివ పలికె। జాలియున్నిగ్గఁ గగ్గివ మేళగింప॥ ౧౮౦.

క॥ నీకాఁగిటఁ బడుపున్నెము। చేకూఱునను కొనలేదు చీకటి గానీ।
లోకమగు పడియెనిన్నా। ళ్లాకలి నిద్దురలుడిపివ్వలయ్యెం జుమ్మా॥ ౧౮౧.

గీ॥ ఆసయున్నందెయము డెందమందుఁ బెనయ। నెంతయో యోర్చితుడికిసు మంతయైన।
మీఁది జాడయుఁ బొడగట్టమింద దెగించి। చిచ్చుఁ జొరనుంటి నింకేమి సెప్పుదాన॥ ౧౮౨.

గీ॥ అనుచుఁ బల్కెడు చెలియ నక్కునఁ గదించి। కురులు దువ్వుచు ముద్దులు గొనుచు బోట।
సారియనె ముద్దరాలయీశ్వరకరుణను। దొరఁగె మనకాపదలు నాదు తెలుఁగు వినుము॥ ౧౮౩.

సీ॥ అపుడట్లు మున్నీటి యందుఁ బెంగాలికిఁ దలడిల్లు నోడ చాపలనుడించఁ।
జని మెట్టవాకునఁ జప్పునఁ దుల్లి పైఁబడితి నేమని చెప్పవాఁడఁ బిదప।
మున్గితేలుచు మన దేమూలకో కొట్టఁగఁ బడియొక యంతటఁ దెల్వి వచ్చియొడ్డుఁ।
జేరితినని పోల్చి చేతులు గాళ్లు మెల్లనఁ గూర్చుకొని లేచి నినుఁ దలంచి।
యేల బ్రతికితినని యేడ్చియేడ్చి యొక్క। కొండమీఁదుగ నొక కోనిడిపండఁ జేరి।
వానిన గరుననీదు చేర్వాలుఁ జదివి। పుణ్యవశమున మరల నిన్ బొందఁగంటి॥ ౧౮౪.

క॥ పడఁతీ వెనుకటి వంతల। కడరపలదు మనకు హాయి నందించిన రా।
కొడుకె దనడ తెంచెదుసం। దడితో నేనచటికే గెదనని పలుకుచున్॥ ౧౮౫.

ఉ॥ వడివడి నేఁగి యిట్లనియె బాపురె యేలిక వేడ్కలెవ్వియో।
పాడమినయట్లు తోఁచెన నఁబొంగుచు రాకొమరుండు సెప్పెని।
క్కడి మన కార్యము ల్పానఁగెఁ గాంచితిమా మనతండ్రి నాకొసం।
బడి తనకూఁతు నిచ్చుటకు బాసయొనర్చె ననుస్సుమిత్రుఁడా॥ ౧౫౬.

గీ॥ నన్నుఁబోలువాని నామామ వెదకియుఁ । గాంచలేక యిట్లు కట్టువడియె।
వేఱుమతములగుటఁ బెండ్లిమానగిరున । సలుపుకొనఁగ సెలవొసంగి నాఁడు॥ ౧౫౭.

గీ॥ అనుచు నతఁడు బల్కు నంతఁ జెలులు జుట్టు । గొలుచుచుండఁ బెండ్లికూఁతు గరుగు।
దంపెపహారయలు మీఱ దివ్వెలకు నడుమఁ । దనరు నట్టి తెలిమతాబుఁ బోలి॥ ౧౫౮.

కం॥ అప్పుడు మంగళతడబడి । గుప్పున బూఁదావులీను కొప్పున పెలసి।
గొప్పఁ బసి నాటి పనువున । నప్పఁడతుక మగని కేలి నందిరయమునన్॥ ౧౫౯.

గీ॥ ముత్తెపుఁజిఱుగవ్వ మొల్కలెత్తుచుండ । జీఁకటి మెఱుఁపు వాల్జూపు జిమ్ముచుండ।
గుల్కు గుబ్బలఁ బయ్యెద కొంగుసదుర । గొంచు బాలాయను మఁబల్కరించు నంత॥ ౧౬౦.

మత్తేభవిక్రీడితము॥ పాంసుమమేను గుర్బా శునందమి బాదలఁగఁబువ్విలుతుని వెరా।
సింగము మైము పుంగొని వంగిటి వెలులఁగనుఁగొనక కవుఁగిటిలో।
సంగిగ యుంచి తనుంగడు ముగ్ధవనగి వెలి బెనఁగి మరలునటుచు।
న్నుంగి పదాఁకులవా తెరసోకులను బలుమఱు నొసఁగెఁ జెలువముగా॥ ౧౬౧.

గీ॥ ఇట్టులానందపార్థిలోఁ దేలాడు । సఖులఁ దోడ్కొని యాబాటసారి కడలి।
దాటి కొన్నాళ్లకుండన మేటిసంగి । డీనిని స్పెండ్లికొడుకు పెండ్లి డినిగనియెను॥ ౧౬౨.

కం॥ తేఁడాకనునీకొడుకున్ । గోడలినిన్నీ రెనాదుకోమలిబుడుతల్।
నేడు మొదల్నీ వారము । నేడుక తోమమ్మునికఁ బెంచఁగ నిలయున్॥ ౧౬౩.

గీ॥ అపుడు విభుఁడు బలికె నాబాటసారితో । నయ్యమాపటుంబమందు నీవు।
నీదుసంతతియును నెగడెదవెల్ల ప్రొద్దు । లగుమ నీరుఁబాలునలరుమాడ్కి॥ ౧౬౪.

చ॥ అనియిటు పల్కుచేనిక పహాయిగినంత టనుండి బాటసా।
రి సెగడిమంత్రియై తగినకీర్తిని రాజ్యము నిర్వహింపుచుం।
దనదుకుటుంబ మేపునఁ దనర్పఁగ శాశ్వతకీర్తి మీఱఁగా।
మనిరొయనేక వర్షములు మాన్యులలో పల మెప్పుఁబొందుచున్॥ ౧౬౫.

ప్రస్తావనోకవిత్వములు.

హిందూదేశ చక్రవర్తినియగు విక్టోరియారాణింగూర్చి.

ఏయమ్మపాలింపనెల్లహిందువులకునిర్భయభోజననిద్రలొదవు।
ఏరాణిశాసింపమూఱుదేశంబులుచేరువలయ్యెసంచారములకు।
ఏదేవియాజ్ఞచే నేర్లుకట్టువడికోరినతావులందుజీవనము [illegible]సఁగు।
ఏచక్రవర్తినియేలఁగధనధాన్యవిద్యాయురారోగ్యవృద్ధిదవరు।
నట్టివిక్టోరియాంబయాస్యశశిబింబ । వితతసింహాసనప్రదీపితనితంబ।
కోవిదజనావలంబసద్గుణకదంబ । నేఁడుపుట్టినదినమఁట నేస్తులార॥
ఎనుబదేండ్లప్రాయమెంతయోసుగుణంబు । నేలయందుసగమునేలుచుంట।
కడుపునిండమంచిగంపెడుపిల్లలు। ఎవరురాణిఁగన్నతల్లితల్లి॥
శ్రీయాదాంగ్లేయరాజ్ఞీ చిరతరవిభవాదీనవాత్సల్యమూర్తిః।
దేయాద్విక్టోరియాంబాస్మితముఖకమలాహిందురాజ్యాభిలాషమ్।
డ్యూకాఫ్కెంట్వాత్మజాతాంశతదశనషాణ్యాదిదేవఃప్రసాదాత్।
గేయాత్సర్వత్రలోకేప్రతికవితిలకైఃపాలినీంభారతోర్వ్యాః॥

శ్రీరస్తు.

శ్రీమాన్ మాడభూషి నరసింహాచార్య

కవివర్యవిరచితంబగు

వల్లీపల్లవోల్లాసము

అను శృంగారమహాప్రబంధము.

ఇది

శ్రీ వైజయంతీ పత్రికనుండి

తత్పత్రికాధిపతుల యనుమతి నొంది

పనప్పాకము శ్రీనివాసాచార్యులు (బి. ఏ.,) గారిచే

పునర్ముద్రితంబయ్యె.

చెన్నపట్టణము:

జి. రామస్వామిశెట్టి అండు కంపెనివారి ముద్రాక్షరశాలయం

దచ్చొత్తింపఁబడి ప్రకటింపఁబడియె.

వెల ౧౦ అణాలు.

శుభమస్తు.

వల్లీపల్లవోల్లాసము.

ప్రథమాశ్వాసము.

శా॥ శ్రీలక్ష్మీకరకర్ణభూషణములై చెన్నొందుపద్మోత్పలో।
ద్యల్లోల్లాసనిదాన నేత్రయుగళీదివ్యార్క చంద్రద్యుతిన్।
దైత్యాళీకాఘతమోనివారణముఁ జిత్రంబొప్పఁగావించునా।
శ్రీలక్ష్మీనరసింహనామకశుభాద్రిస్వామిని న్గొల్చెదన్॥ ౧.

చ॥ సురుచిరపాణి పల్లవము సొంపునఁ గన్గవ తేఁటినీటునన్।
గురుకుచయుగ్మ రమ్యసుమగుచ్ఛములన్ మధురాధరప్రథా।
సరసఫలశ్రుతిన్ దనరి శౌరిమహీజము చుట్టుకొన్న మా।
హరిసఖికల్పవల్లి సకలార్థసమృద్ధి నొసంగి ప్రోవుతన్॥ ౨

చ। నిజపదకంజభావనల నిర్జరకోటి సుఖంబునొందుటల్।
గజవదనాదిపార్షదనికాయము దెల్పుచుఁ గొల్వఁగొల్వునన్।
విజయముఁజేయుచున్ దనదు వేత్రశిఖాచల నాస్పదంబుగాఁ।
ద్రిజగము నేలు విష్ణుభటదేవుని సూత్రవతీశుఁగొల్చెదన్॥ ౩

ఉ॥ ఎవ్వఁడు శ్రీమనోహరున కింపుగవాహనమై చెలంగుచున్।
నివ్వటిలెన్ ధ్వజవ్యజన నిత్యసుహృన్మణిపీఠలీలఁదా।
నెవ్వఁడు సర్వవేదమయుఁ డెవ్వనిఁగొల్చు సుపర్వభూవిభుం।
డవ్విహగాధినాథుని సమగ్రసుఖస్థితికై నుతించెదన్॥ ౪.

చ॥ విపులఫణామణిప్రభల వేమఱు భానుకృశానుతారకా।
ధిపతనుకాంతులన్ దెగడి తేజము మీఱఁగఁ జక్రపాణికై।
యపరిమితాతపత్ర శయనాంశుకపీఠ నివాసపాదుకా।
దిపరికరంబులన్ దనరు దివ్యమనీషుని శేషుఁగొల్చెదన్॥ ౫.

ఉ॥ భూతసరోమహన్మునుల భూరికృపానిధి భట్టనాథునిన్।
శ్రీతతభక్తిసార కులశేఖర సత్పదరేణుమిశ్ర వి।
ఖ్యాతమునీంద్రవాహపరకాల పరాంకుశ భాష్యకారులన్।
జేతులఁజాచి మ్రొక్కి మదిఁజేర్చెదఁ దత్పదసారసంబులన్॥ ౬.

గీ॥ సర్వతంత్ర స్వతంత్రులై జగమునందుఁ । దేజరిల్లిన వేదాంత దేశికులను।
మాటిమాటికి సేవింతు మదిఁదలంతుఁ । బూని నేఁజేయుకావ్య సంపూర్తికొఱకు॥ ౭.

గీ॥ జగతిఁ శ్రీశైలవంశ సంజాతులగుచు । సకలవేదపురాణ శాస్త్రములుచదివి।
బ్రహ్మవిష్ణ్వంద్య చరణులౌ రంగనాథ । దేశికులఁగొల్తు మత్కృతి తేజమునకు॥ ౮.

క॥ అతిశయమతిసంయుత సం । స్కృతవైకృతకవిసమాజ కీర్తితులను మ।
త్కృతిముఖమున నుతియించెద । నతులితవాల్మీకినన్నపాహ్వాయకృతులన్॥ ౯.

గీ॥ వృత్తనియమాశయాభావవృత్తిఁ గాల్చి । కపటవాక్యపదార్థసంగ్రహమొనర్చి।
మలయుకుటిలాళి మాన్యసాహాస్యసంటి । కుకవికృతిఁజూడఁడెల్లరు సుకవులెపుడు॥ ౧౦.

వ॥ ఇవ్విధంబున నిష్టదేవతా ప్రార్థనంబును, స్వాచార్య ప్రముఖ గురు పరంపరాభి వంద నంబును, సుకవిసత్కారంబును, కుకవి తిరస్కారంబును గావించి యనంతరంబ. ౧౧.

సీ॥ ద్విజరాజకేతన ద్విజరాజధవళిత ద్విజవాహసన్నిభ ద్విజగణంబు।
కార్తవీర్యార్జున కార్తికేయార్జున కీర్తితక్షితిపాల రత్నంబు।
రాజీవపరమహో రాజీవనిధిరాజ రాజసమ్మిత వణిగ్రాజితంబు।
కర్షణాంచితబాహు ధర్షితవైరిసంకర్షణామిత సత్కర్షకంబు।
చటులవిక్రమ పటురటచ్ఛటచయంబు । నటవిటశ్రేణిరంజితనరచయంబు।
మత్తవేదండతండంబు మహితచక్రి । తురగనికరంబునూఁజివిట్పురవరంబు॥ ౧౨.

ద్వంద్వప్రాసకందము.

ఆపురమవనిరమణిమణి । నూపురమై శోభదీప్తి నొప్పకరమహో।
గోపురమైన్యకోటికిఁ । గాపురమైతనరురాజ్య కమలాకరమై॥ ౧౩.

గీ॥ ఆపురంబునవిలసిల్లు భూపమౌళి । రత్ననిచయప్రభాపుంజరంజితాంఘ్రి।
రమ్యుఁడౌ శోభనాద్రీశ్వరాయరాజ । శేఖరుఁడుతేజమునవిందుశేఖరుండు॥ ౧౪.

సీ॥ ఎవానిఁ ందిరం బింతిరామందిరా నందమై లోచనానందమయ్యె।
ఎవని యశం బిందుబింబోపమంబై లోకసంతోషమాచరించె।
నెవ్వానిఘనర మిత్త్రుధన్వసమానమై మానినీజన మపహరించె।
నెవ్వానిసౌందర్య బినమండలాకారమై వైరితాపముడైవెలుఁగె।
నెవ్వాని విక్రమంబ గాభిరామ । విపులసృతనాధినాధ సంపృతమదేభ।
నతఁడురథభటకరితురగానుబృహ్మ్వ । నేలుచుండెనుశోభనాద్రీశ్వరుండు॥ ౧౫.

గమనుఁడయియేకచక్రమ రాజమువలె సకల మనుజపుంగవులకు వి।

క॥ అజగతీరమణుఁడుసుర । భూ రాజిల్లుచు నుండు రాజరాజై జగతిన్॥ ౧౬.

భ్రాజిత ధనముల నొసఁగుచు । డుడు. ౧౭.

వ॥ ఇవ్విధంబుననుండుచు నొక్క

సీ॥ సకలాగమపురాణశాస్త్రజ్ఞులొకచెంతఁ దర్కశాస్త్రోక్తులఁ బ్రసంగములు సేయ
సంగీతసాహిత్యసారజ్ఞులొకచెంత శృంగారకావ్యముల్ చెలఁగి చదువ
వరకంకణారావ కరకాంతలొకచెంత విమలానుపమ చామరములు వీవ
రమణీయసౌందర్యరాజన్యులొకచెంత రాజకార్యప్రచారములు దెలుప
వారకామినులొకచెంతఁ జేరియాడ । వందిమాగధులొకచెంత వరుసఁ గొలువ
సకలసామ్రాజ్యలక్ష్మీప్రసన్నుఁ డగుచు । నివ్వటిల్లుచుఁ గొల్వున్న నవ్విభుండు॥ ౧౮.

మ॥ ననుగోపాలదయావశముల్లసితనానాశాస్త్రవిజ్ఞానునై
ఘృణశీలాంచితశేముషీవిలసితున్ భూరిప్రభావోన్నతున్
వినతాసూనుకటాక్షలబ్ధకవితావిఖ్యాతచాతుర్యుఁ జ
య్యనరావమ్మని చేరఁ బిల్చి రమణీయాహ్లాదచేతస్కుఁడై॥ ౧౯.

గీ॥ కమలశంఖరథాంగరేఖలఁ జెలంగు । తనదుకరమున నాదు కేల్దనరఁ బూని
సరసమోచారసస్వాదుచతురవాక్య । ములనిట్టులఁ బల్కె నానృపతిలక మెలమి॥ ౨౦.

చ॥ మృదుపదవాక్యగుంభనల మేదురమై శ్రవణాతిశాయి స
మ్మద మొదవంగఁ జేయు రసమంజులమై సదలంకృతిన్ మహా
భ్యుదయమగు నవ్యకావ్యము శుభాద్రినృకేసరి కర్పితంబుగా
మదిఁ దిలకింప సత్కవిసమాజ మొనర్పుము నేర్పు మీఱఁగాన్॥ ౨౧.

వ॥ అనిపలికి బహుమానపురస్సరంబుగాఁ దాంబూలం బొసంగినం గైకొని మదనగోపాల చరిత్ర చిత్రితంబగు నొక్క శృంగారకావ్యంబు రచియింపంబూని కవిసమయ సుప్రసిద్ధంబుగావున నిజవంశానుక్రమం బెఱింగించెద. ౨౨.

సీ॥ మహనీయగుణరత్నమాపభూష్యన్వయకలశాంబురాశిశీతలకరుండు
కమనీయుఁడై ధ్రువకాశ్యపగోత్రుఁ డాపస్తంబ సూత్రుఁడు పరమయశుఁడు
వేదశాస్త్రపురాణ విద్యానవద్యుండు సకలధర్మాధర్మసారవిదుఁడు
సంస్కృతప్రాకృతశౌరసేనాదిసద్భాషావిశేషప్రబంధకరుఁడు
అతఁడు మద్వంశకూటస్థుఁ డఖిలరాజ । పూజనీయాంఘ్రిరాజీవరాజితుండు
వాదివేదండ పంచాస్య వైఖరీన । మంచితుఁడు వేంకటాచార్యుఁ డార్యవిభుఁడు॥ ౨౩.

క॥ ఆవేంకటగురుచంద్రుఁడు । పావనగుణశేషమాఖ్య భామామణితో
శ్రీవెలయఁగ గార్హస్థ్యము । భావింపుచునుండె విబుధపరిబృఢుఁ డగుచున్॥ ౨౪.

క॥ నవసేవధిసంమితసుత । నవకంబౌదంపతులకు నయమొందఁగను
ద్భవమైగుణగణమణిసం । భవమై విలసిల్లె సర్వవైభవహితమై॥ ౨౫.

ఉ॥ ఆనవకంబునందనరె నాగమశాస్త్రవిశారదుండు శ్రీ।
మానుసమానసుందరుఁడు శోభితభూరియశోంచితుండు సం।
తానమహీరుహోపమిత దానమహీసురకోటిమోద సం।
ధానుఁడు శ్రీనివాసుఁడు బుధస్తవనీయ కళావిలాసుఁడై॥ ౨౬.

గీ॥ శ్రీనివాసార్యుఁ డిలయందు శ్రీనివాసుఁడనఁగఁ జెలువొంది వేంకటమ్మాఖ్యసాధ్వి।
తోడగృహమేధియై కడుఁ బ్రోడయగుటఁ । బండితాఖండలుండనఁ బరఁగెనతఁడు॥ ౨౭.

క॥ ఆపండితజనశేఖరుఁ । డాపన్నగశాయి ఘనదయన్ వంశసము।
ద్దీపకతనూజరత్నముఁ । బ్రాపించెను వేంకటార్య భాస్వదభిఖ్యన్॥ ౨౮.

క॥ కృష్ణాంగజన్మవిలస । త్కృష్ణాలహరీసమాన కృత్యాంచితయా।
కృష్ణాంబతోడరమతో । విష్ణువువలె వేంకటార్య విబుధుండలరెన్॥ ౨౯.

గీ॥ పంచరత్నంబులో లేక పంచబాణు । పంచశరములో యన సుత పంచకంబు।
వారిసుకృతంబులెల్లను వన్నెకెక్క । నుదయమయ్యెఁ దదన్వయాభ్యుదయమునకు॥ ౩౦.

గీ॥ అయిదుగురిలోనఁ దండ్రికిదయితుఁడగుచు । సకలవేదపురాణశాస్త్రములఁ జదివి।
యమితభాషావిశేషములభ్యసించి । తేజరిల్లెను వేదాంతదేశికుండు॥ ౩౧.

క॥ వేదాంతవేద్యవిలస । త్పాదాంబుజసక్తషట్పదాయితఘనస।
మ్మోదాంతరంగుఁడై భువి । వేదాంతాచార్యుఁ డలరె విద్వద్ఘనుఁడై॥ ౩౨.

క॥ అనసూయారుంధతులను । ఘనపాతివ్రత్యమునను గదుముచుఁ గృష్ణ।
మ్మను వెలయుసతీమణితోఁ । దనరెన్ వేదాంతగురుఁడు దద్దయు వేడ్కన్॥ ౩౩.

వ॥ అమ్మహాత్ముండు లక్ష్మీనృసింహకటాక్షలబ్ధ సమస్తవిభవుండును, సకల విద్యానవద్య సారామృత హృదయకనకకలశ విరాజితుండును, వితతవిచిత్రవసువసన వితరణసమ్మోదిత దీనజనమండలుండును, సర్వతంత్రస్వతంత్రుండును, బతంజలికరణి సరసపద విజృంభణారంభణుండును, నక్షపాదునిపగిదిఁ బదార్థ శోధనదక్షుండును, జైమినికరణిఁ గర్మకాండ విచారణనిపుణుండును, వేదవ్యాసునివలె సమస్తవేదవేదాంగపురాణేతిహాసాది విజ్ఞానుండునై, సత్యంబున హరిశ్చంద్రుండు, సౌభ్రాత్రంబున ధర్మనందనుండు, కల్యాణగుణాశ్రయంబునఁ గమలామనోహరుండని సమస్తవిద్వద్వరులు దన్నువినుతింప శ్రీకృష్ణమాంబా మనోరంజనుండై, వేదాంతాచార్యుం డార్యశిరోభూషణుండయ్యె నంత. ౩౪.

సీ॥ ఎవ్వండు విశ్వంభరేంద్రులసభలందు నఖిలవిద్వజ్జయంబనఁ జెలంగె।
నెవ్వండు యవనక్షితీశులచదరులోఁ బండితరాజప్రౌఢికెక్కె।
నెవ్వండు హూణావనీంద్రులకోర్టులో సదరమీనని ఖ్యాతిఁ జాల నొందె।
నెవ్వండు భూదేవతేంద్రులగోష్ఠిలో వజ్రిపూజ్యుండన వన్నెమీఱె।

నలఁడుసురధేనుకల్పవిఖ్యాతదాన । సముదయంబునజనులనుసంతసింపఁ
జేయుచునుసర్వసంపద్విశేషములను । దేజరిల్లెనువేదాంతదేశికుండు॥ ౩౫.

కII ఆవేదాంతాచార్యుఁడు । భూవలయమునందుసకలబుధసన్నుతుఁడై।
శ్రీవెలయఁగనియెమ్ముల । నేవురఁదనయులనుబడసెం బ్రచరితులన్॥ ౩౬.

కII వారిజలోచనుకరుణను । వారితసురవాహినీప్రవాహసుకవితా।
ధోరణిఁగల్గిచెలంగితి । ధీరుల్ శ్రీనారసింహదేశికుఁడనఁగన్॥ ౩౭.

వII మఱియు వైనతేయకటాక్షలబ్ధ విద్వత్కవిరాజ సమాజ మనోరంజక సంగీత సాహిత్య పాండిత్య విచిత్రకవిత్వ నిర్మాణనిపుణుండనై, నేరచియింపంబూనినప్రబంధమున కధీశ్వరుండైన శ్రీశుభాద్రిస్వామినిన్ వర్ణించెద॥ ౩౮.

సీII మహనీయవిజ్ఞానమహిమయుక్తవైష్ణవనిత్యసూరిశ్రేణినివ్వటిలఁగ।
దివ్యపద్మోత్పలదేదీప్యమానవారాహపుష్కరిణీవిరజజెలంగ।
వేదశాస్త్రపురాణవేదాంతవిద్ఘనస్మార్తమానీశ్వరసమితిమెలఁగ।
శుకపికారావసంశోభితానోకహసురుచిరక్రీడాద్రిసొంపుగనఁగ।
విధిశివాదిసమస్తవిబుధవరేణ్య । సేవితాంబుజపదనారసింహమూర్తి।
సంగతావాసమై శ్రీశసదనమనఁగఁ । బరఁగుమేదినినాగిరిపల్లిపురము॥ ౩౯.

కII ఆపురపరిసరమునఁదగె । గోపురమంటపవితానగురుతరసుశ్రీ।
దాపరమైశుభశైలము । శ్రీపరమానందదాయిశిఖరాంచితమై॥ ౪౦.

సీII లక్ష్మీలతాశ్లేషలసమానతనుకాండభుజశాఖసంతానభూజమగుచు।
శార్ఙ్గనందకజిష్ణుచాపసౌదామినీరారాజదసితాభ్రరాజమగుచు।
స్ఫత్త్రినేత్రద్వంద్వవిధుచండకరబింబభాసుర శ్రీవిష్ణుపదమునగుచు।
భువనదుష్కృతతమఃపుంజాపనోదనోదీర్ణమహాదివ్యతేజమగుచుఁ।
దనరిశ్రీరాజ్యలక్ష్మీశతనువహించి । భక్తజనులనుసంపత్ప్రసక్తిఘనులఁ।
జేయుచునుశోభనాచలశిఖరమునను । జెన్నుమీఱునుశ్రీనారసింహమూర్తి॥ ౪౧.

సీII రాజ్యలక్ష్మీసముద్భాసితుండయ్యునుబరహిరణ్యక్షేత్రహరణుఁడగుచు।
శంఖచక్రగదాసిశార్ఙ్గసంయుతుఁడయ్యుఁగరరుహాయుధసమాకలితుఁడగుచుఁ।
గందర్పశతకోటికల్పగాత్రుండయ్యుజ్వాలాకరాళాంగజాలుఁడగుచు।
సంపూర్ణవిధుబింబసదృశాననుండయ్యుదంష్ట్రోల్లసన్మృగేంద్రముఖుఁడగుచు।
సకలసురనరమునిజనాశ్చర్యకరవి । చిత్రచారిత్రయుక్తిచేఁజెన్నుమీఱి।
సిద్ధసంసేవ్యశుభగిరిశిఖరమునను । సిరులఁజెలువొందులక్ష్మీనృసింహవిభుఁడు॥ ౪౨.

క॥ ఏతాదృశానుపమవి । ఖ్యాతాద్భుతవితతచరితకలితునకు సమా।
ఘాతసురవ్రాతమనో । జాతామితసాధ్వసునకు జగదాత్మునకున్॥ ౪౩.

క॥ గాఢాశ్లిష్టరమాకుచ । లీఢమృగీనాభిమంజులితవక్షునకున్।
ద్రూఢఫణిప్రౌఢఖగ । వ్యూఢునకును మూఢమందరోర్వీధ్రునకున్॥ ౪౪.

క॥ పుణ్యజనావళిగణ్యహి । రణ్యకశిపుభూధరభిదురకరరుహునకున్।
బుణ్యౌఘువరేణ్యాగ్రశ । రణ్యసరోజాతచరణరమ్యునకున్॥ ౪౫.

క॥ కుక్షిస్థితప్రపంచున । కక్షీకృతచంద్రభాస్వదమృతాంశునకున్।
రక్షోధిపవక్షోరుధి । రక్షోచితనఖరశిఖరరమ్యకరునకున్॥ ౪౬.

క॥ నక్రపరాక్రమనిర్జిత । విక్రమగజరాజవరదవిశ్వాత్మునకున్।
శక్రదమనచక్రశమన । చక్రగదానందకాబ్జశార్ఙ్గధరునకున్॥ ౪౭.

క॥ శ్రీభూనీళాదేవీ । శోభోల్లసదుభయపార్శ్వశుభవక్షునకున్।
శోభనఘృణిశోభితమణి । శోభనమందిరునకు సురసేవ్యునకున్॥ ౪౮.

క॥ లక్ష్మీనయనవనోత్పల । లక్ష్మీకరపార్శ్వకైణలక్ష్మాస్యునకున్।
లక్ష్మీకృతవిశ్వాకృతి । లక్ష్మీనరసింహునకు విలక్షణఘృణికిన్॥ ౪౯.

వ॥ సమర్పితంబుగా నా రచియింపంబూనిన వల్లీపల్లవోల్లాసంబను సత్యాపరిణయాఖ్యాన
ప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన. ౫౦.

చ॥ సలలితనైమిశాటవిని శౌనకముఖ్యులు సత్రయాగమున్।
సలుపుచు రౌమహర్షణిని సంతసమొందఁగఁ గాంచిమున్ను కో।
సలవిభుకన్యనేకరణి సత్యను శ్రీహరి పెండ్లియాడెని।
శ్చలమతిఁ దెల్పుమన్న మునిచంద్రులతో నతఁడిట్లనెంపయున్॥ ౫౧.

సీ॥ లసదాగమస్ఫూర్తి వెసఁబూని హంసాధ్వసరణులై తనరు భూసురులు హంసలు।
తేజోబలోద్ధతి విజృంభిణీశుల కెరలి రంజిల్లు భూపరులు కరులు।
కమనీయ నవరత్నకాంచన చక్రకోటులను శోభిల్లు వైశ్యులు రథములు।
పరమధర్మాభాతిపరజీవనక్షేత్ర దారతఁ దగినపాదజులు భటులు।
రమ్యసుమనః ప్రమోదాంగ రాగలలిత । పల్లవావాప్తిచేమించు ప్రౌఢవారు।
కాంతలారామములు గల్గిఘనత నొందె । భూస్థలిఁ గరంబు కోసలపురవరంబు॥ ౫౨.

గీ॥ భవ్యగుణరత్నబహుసుధా భవనరాజ । మంగళోదయసదనంబు మహితభోగ।
లసితపురుషోత్తమ శ్రీవిలాసలలిత । మగుచు విలసిల్లె నప్పురమబ్ధికరణి॥ ౫౩.

సీ॥ కస్తూరికారేణు కలితపన్నీరాంబు శీకరానీకసంసేవితంబు।
తారాఫలస్ఫూర్తి తరళముక్తాజాల రంగవల్లీసముద్భ్రాజితంబు।

విద్రుమస్తంభాగ్రవికచనీలోత్పల శ్రీరాజదంభోజతోరణంబు।
ఘనతరసామోద కర్పూరచందనాగరుధూప ధూపితాంగణచయంబు।
వారకాంతాదృగంచల వర్ధమాన । విటజనశ్రేణిచిత్తజ విలసనంబు।
సకలశృంగారకేళికాసౌధహర్మ్య । రాజమానంబు తన్మహారాజగృహము॥ ౫౪.

చ॥ శుకమధురానులాపగతి సుందరపల్లవరాగసంపదన్।
వికచసుమాభిరామసురభిన్ హరిచందనసంగతిన్ లసత్।
పికకలరావసంయుతి రతిప్రియకృత్యముల వారకామినీ।
నికరము రీతి నప్పురవనీనివహంబలరారు రమ్యమై॥ ౫౫.

సీ॥ శారదపూర్ణిమాచంద్రబింబాస్యలై యలకాంధతమసంబు ననుకరించి।
మధుకీరకోకిలమంజులవాణులై పక్వబింబాధరప్రాప్తిఁగాంచి।
తనరారు మృగరాజతనుమధ్యసీమలై కరికుంభవక్షోజగరిమఁ బెంచి।
బిసనాళమృదుబాహులసమానలై రాజహంసయానంబుల నతిశయించి।
చంద్రికాస్మితసాంద్రలై చరణనఖర । వారిజంబులవిలసిల్లి వన్నెకెక్కి।
చిత్రలావణ్యగణ్యతఁ జిగురుబోండ్లు । లాపురంబున విహరింతు రెప్పుడుమీఱి॥ ౫౬.

సీ॥ సతులతో వెలఁదుఁ జూపవదేమి పొన్నపువ్వదియనటులదీవి నయ్యెఁ గాదె।
చేడెకల్వసరంబుఁ జూపనీవదేలనదియనుగాఢసరోరుహంబుగాదె।
యింతిరో విరిబంతులిందుల ప్రియమునేయవి హేమవల్లీనమములుగావె।
మగువరో గాఁచెదు మల్లెలుగోర్కె మేనవిసుధారసపూరభవములయ్యె।
నను మనసరసోక్తిసరణులనలరిపుష్ప । లావికలు షిద్ధసము పభాషామెలమి।
నుల్లసిల్లంగఁజేయుచునుల్లసమునఁ । బువ్వులమ్ముచునుందురప్పురమునందు॥ ౫౭.

శా॥ నీడాంతస్థితకేకికోకిలశుకానీకస్వనానోకహ।
క్రీడాభూధరకూటకోటివిలసచ్ఛ్రీమంజుకుంజంబులన్।
జోడుం బాయకకిన్నరుల్ సతులతో సూనాస్త్రసంప్రీతిగాఁ।
గ్రీడాతల్పరులై సుఖింతురుగతవ్రీడాత్ములై తత్పురిన్॥ ౫౮.

ఉ॥ అన్నగరంబునందనరు హైమసముజ్జ్వలహర్మ్యసీమలన్।
సన్నుతగాత్రుఁడై గతివశంబునఁ జంద్రుఁడు సంచరింపఁగా।
సన్నలు చంద్రశాలలును సౌధములంచును దేజరిల్లె నా।
పన్నగరాజుకైన నదెలుప నశక్యమే భవనప్రభావముల్॥ ౫౯.

ఉ॥ ఆపురసౌధభాగములనంబుజనేత్రలు కామికోటితో।
శ్రీ రతిసూను కేళివివశీకృతలై మధుపానగానరో।

జాహృతమంజుగంధమహాపితతచ్ఛ్రీమవారిధారలై।
దీపితకామభోగములఁ దేజము నొందుదు రందమొందఁగన్॥ ౬౦.

చ॥ ఇనుఁడుదయాద్రి నెక్కి మఱికింపగు మేడలగోష్ఠఁగాంచి వా।
హనముఁ గడ్డమానను మరంబరవీధికి నేగి సౌధభా।
జ్మణిమయసింహరాశి రనమంది రమర్త్యతి నిల్చి మెల్ల నే।
చనుటను గాదె మధ్యగగనంబున మందగతి నొందె నాతఁడిన్॥ ౬౧

క॥ ఆపురగోపురమణినిజ। రూపము వీక్షించి రవిమహాస్త్రలి హసధీఁ।
గోపించి హీరహారుల న। నాట్టునఁ జూచి కాదె నటులిటు తిరుగన్॥ ౬౨

క॥ సాలాభిరామనగరీ। సాలాంచలశాఖలందు శారదతారా।
జాలము విలసితముక్తా। జాలము మరిగి వసించుఁ జతురత మిగులన్॥ ౬౩

క॥ ప్రాకారసీమలం గునఁ। బ్రాకటశాఖాంతరములు భాగించుటనే।
భాకరరథము నిరోధము। లేక వెడలుఁ బల్సగణి నిలింపులు జూడన్॥ ౬౪

క॥ అగరుఁ గదత్సురకాంచన। వరణాంచలఖచితరత్నవరకాంతులఁ గా।
వరణాయుతుఁడై గాఖర। కిరణుం డరుణాభిధానకీర్తుఁ డయ్యెన్॥ ౬౫

గీ॥ కనకమయకూటకలితమై కాంచనాద్రి। కగణిగంజిల్లుతెప్పలీపగ ఱముకను।
వారినిధిసప్తకము జుట్టువారెనగఁ। గిరమలరెఁ బరిఖాప్తకంబు జుట్టి॥ ౬౬

సీ॥ రాజహంసవిలాసరాజమానాంగమై బహువిధనానావిధిప్తగణము।
లసమానపల్లవోల్లాససంవాసమై సమానానురాగిణీసదనమగుచు।
రమణీయగుణశాలిరామాభిరామమై భగవద్గోష్ఠీసమాధరితమగుచుఁ।
బురుషోత్తమగణనీయపురుషోత్తమహితమై లక్ష్మీవిహారాభిలలితమగుచు।
మానసపరోవసంతరామాయణాంబు। నినులతో సామ్యమొందు నేవధివిశేష।
మహితగోపురసౌధహర్మ్యప్రసక్తి। నలరు నన్నగరీనామ మంబరతము॥ ౬౭.

క॥ ఆపురమున విపులయశో। భూపకిరీటాగ్రఖచితభూరిమణివిభా।
దీపితచరణుఁడు సుగుణ। శ్రీపరిబృఢసముఁడు వగ్నజిహ్వ భుఁజలరెన్॥ ౬౮

సీ॥ తనదీర్ఘబాహుసంతానభూరుహశాఖ వసుమతీవల్లికాస్పదము గాఁగఁ।
దనయశోమండలంబను ఘనసారంబు దిగ్వధూటీతనువులఁ దేజరిల్లఁ।
దనప్రతాపము రిజ్మదావళఘనకర్ణ తాళవృంతములవర్ధనము నొందఁ।
దనతీక్ష్ణధారాకతరవారిపన్నగం బరిజీవమారుతంబారగింప।
ధరణివితరణమునకు సురతరుపయోధి। చంద్రసురధేను సురమణిసదృశుఁడగుచు।
మదనశతకోటిలావణ్యమహితగాత్రుఁ। డగుచు విలసిల్లెఁ గోసలనగరవిభుఁడు॥ ౬౯.

ఉ॥ ఆవసుధాధినాథుఁ డమరాధిపసమ్మితవైభవంబునన్।
భూవలయంబు నేలుచును భూవిబుధామరభూజమై కడున్।
భావజకేళులందు నిజభామినులన్ దనియంగఁ జేయుచున్।
శ్రీవెలయంగ రాజమణిశేఖరుఁడై విలసిల్లుచుండఁగాన్॥ ౨౦.

క॥ అంతటఁ గోసలధరణీ। కాంతునకు జగత్త్రయాదికారణలక్ష్మీ।
కాంతకరుణనలకంతువ। సంతజయంతాభపుత్రసంతతి కలిగెన్॥ ౨౧.

వ॥ ఇవ్విధంబున నవ్వసుంధరాధురంధరుండు, విబుధాధినాథసభామధ్యసురవధూజేగీయమాన యశోవిశాలుండై, శర్వనికరణి సర్వమంగళావాసశరీరుండయ్యు సమదృష్టిసమేతుండును, శ్రీమన్నారాయణునిపగిదిఁ గమలాలంకృతుండయ్యుఁ బుణ్యజనమిత్రుండును, కళానిధిసరణి నమృతహృదయుండయ్యు నిష్కలంకుండును, దివాకరునివలె స్వప్రకాశితలోకనికరుఁడయ్యు నపంకజబంధుండును, ధనంజయునిరీతి సుభద్రాభిరాముఁడయ్యు నిస్సహాయవిజయుండును, హరిశ్చంద్రునివలె సత్యవాక్యవిశారదుండయ్యు నిత్యైశ్వర్యుండును, నఘునాతనపురాతనసుమహీరమణాతిశాయివైభవాలంకృతుండై, యావార్య శౌర్యధైర్యాదిగుణమణివిరాజితుండై, ధరామండలంబుఁ బరిపాలనంబు సేయు సమయంబున. ౨౨.

క॥ ఆరాజోత్తమునిమహిషి। శ్రీరాజీవాయతాక్షి సితకరబింబ।
శ్రీరాజమానముఖియై। శ్రీరంజిల్లంగ నిట్టు చింతించె మదిన్॥ ౨౩.

చ॥ తనయులు పెక్కు గల్గినను దన్వి కిఁబుత్రికపుట్టకున్న ని।
త్తనువు నిరర్థకం బనియొ దం దలపోయుదు రింతు లంచుఁ దా।
మనమునఁ గొంత సేపు నృపమానిని చింతయొనర్చి యేమి సా।
ధనమునఁ గన్యకావదనదర్శనజన్యముదంబు గల్గునో॥ ౨౪.

చ॥ అనిమదిలోఁ దలంచి నతియజ్ఞనుమంబుల వేడ్కతోఁ బయో।
వనధిసుతాంఘ్రిపూజనము వాసిగఁ జేయుచు నద్వ్రతోపహా।
ననియమ మాచరించి సురసత్తములన్ గడు సన్నుతించుచున్।
మనుజులు వింతనొంద నృపమానిని యుండె నభీష్టసిద్ధికై॥ ౨౫.

క॥ ఈవిధమున భామామణి। భావంబున నిందిరాంఘ్రిపద్మము లెపుడున్।
భావించుచుఁ బూజించుచు। వేవిధముల మ్రొక్కులిడుచు నేఁడుచునుండెన్॥ ౨౬.

క॥ ఈకరణి నుండి యొకనాఁ। డాకమలదళాక్షి సలలితాంతఃపురశ।
య్యాకల్పితాంగలతయై। చేకొని యుండంగ నిదురసిరి చెలువొందన్॥ ౨౭.

వ॥ అప్పుడు. ౨౮.

సీ॥ సోముగోమున గెల్చు మోమునం జెలువొప్ప చిన్నివెన్నెలలీలం జెన్నుమీఱ।
సిరిమించు కెంగేలం జెలువొప్పు దుకెందమ్మి పైని జూపులు తేంట్లపగిది మెఱయం।
గ్రొమ్మించు హారాయలుతో కొమ్మిసేయం దలంచు మేనికడాని మేల్మెఱుంగులలరం।
గావిపాపసపసల్ గవిని తెల్లనికాంతి చెలువొందుమహాతాంబుచీరదనరం।
పైటపై తాణి అవిక పైంబరిశోవిల్లం । దళుకుతళుకు నురతనంపుంగులుకుచిలుకు।
మేల్మిబంగరుసొమ్ములు మేనమరంగం । గల్కులసెలంతిచూపట్టెంగలనుసతికి॥ ౪౯.

క॥ కలలోనం గమలంగనియ । కలవాణిన తాంగియగుచు గౌరవమొదవన్।
గలవాక్సుమములం బూజా । ఫలనంబొనరించి పల్కె గద్గదగళయై॥ ౫౦.

గీ॥ ఎవరి ముగువ వమ్మ యీవసంతిపురమున । కేమిపనికి వచ్చితిపుడు తెలుపు।
మనంగ నిల్లు పలికె నా రాజభామిని । తోడగరుడగమను తోయజాక్షి॥ ౫౧.

ఉ॥ క్షీరపయోధిగర్భమున శీతమయూఖునితోడం బుట్టితి నై।
త్యారిహృదంతరాళగృహమందు వసించినదాననమ్మ నా।
పేరలక్ష్మి కల్కియని వేల్పులు పల్కుదురమ్మ నేడు నీ।
కోరికిం దీర్పగాం దలంచి కూరిమి వచ్చితినమ్మ కోమలీ॥ ౫౨.

సీ॥ ఆమాటవిని రాజభామిని హర్షించి వినమితాంగంబుతో వేడ్కమీఱం।
గూర్మి నీసరియైనకూంతు నిమ్మనుచు నుతిభక్తి వడిగిన నబ్జవదన।
సఫలమౌ నీకోర్కి సత్యంబు లెమ్మని పల్కె నమేల్కాంచి కల్కి మదిని।
వింత నొందుచుం బతివిభునకీవిధమంతరంగంబునను దెల్పి రంగు చెలంగ।
సిద్ధసంకల్పయై తపస్సిద్ధి నొంది । సంతతానందసంభృతస్వాంతయగుచు।
విపులసౌధాంతరములందు విభునితోడ । నిండువేడుక విహరించుచుండె నపుడు॥ ౫౩.

క॥ ఈకరణిం దేజరిల్లిన । యాకమలదళాయతాక్షి కనురూపంబై।
శ్రీకరమగు నాలమరెన్ । శ్రీకరముగ గడుం దదీయచిహ్నములలరెన్। ౫౪.

సీ॥ నల్లకల్వలరేతి నలుపైన కందోయి తెలిదమ్మి ఱేకుల తెలివినొందె।
బంగారుపసిమిచేరంగైనచన్దోయి మొనలనల్లనికాంతి మొలకలెత్తెం।
గలదు లేదను మాట కలదైన లేంగౌను కన్నులకుం జూడ ఘనత నొందె।
సొగసైన పెన్నిటి సుడి వన్నె నలరారు పొక్కిలి మొనకయ్యె పాలుపుమీఱె।
వళులు మెల్లనం జనుటకు సెలవులడిగెం । దెలుపుమించిన పసిమిచేం జెలంగె మేను।
గతుల మందత మిక్కిలి యతిశయించె । నంతకంతకు దౌహృదంబతివకలరె॥ ౫౫.

గీ॥ ఈవిధంబున విలసిల్లి యిందువదన । సంతసంబున నొకమంచిసమయమునను।
గలిమిచెలి సాటికూంతుం బాగనం జెలంగె । దివ్యశశిరేఖ శుక్లద్వితీయ కరణి॥ ౫౬.

క॥ బాలికగల్గినజగతీ । పాలుఁడుముదమందిశాంతిపౌష్టికవిధులన్ ।
మేలుగఁజేసెధరామర । మౌళులకొసఁగెన్ సహార్ఘ్యమణివసనములన్ ॥ ౨౭.

క॥ ఈకరణిఁ దేజరిల్లుచు । నేకాదశదినమునఁ దునింతియుఁగానున్ ।
జేకొని బాలన్ ముసముసఁ । బైకొని పేఁటలను భేరిభాంకృతులలరన్ ॥ ౨౮.

క॥ సత్యంబీచెలికమలా । సత్యవయవసుమధిరాంగిభాసురయనుచున్ ।
సత్యానామమునిడిమది । నత్యానందమునఁ బొంగి రాదంపతులున్ ॥ ౨౯.

గీ॥ నాగ్నజితియనిజనులెల్ల నయముగాను । దల్లిదండ్రులు సత్యనాదయఁ జెలంగ ।
జెల్మిమీఱసుదంతని చెలులుఁ పిలువ । నలరెనబ్బాలికాసత్య మనుసముముగ ॥ ౩౦.

సీ॥ ఈలీలఁ బొత్తిళ్ళ నింపుగాఁ గొన్నాళ్లు తల్లిదన్నులపాలఁ ద్రావి పెరిగి ।
అత్తత్తయనిపిల్చి యడుగు వేయఁగ నేర్చి యొత్తుకొమ్మని చేతులెత్తి పిలిచి ।
చిలుకపల్కులు నేర్చి చిన్నారి పొన్నారి పాటలఁ బాడుచుఁ బరిఢవిల్లి ।
బొమ్మల పెండ్లిండ్లు పాలుపొందఁగాఁ జేసి వెలఁదులతోఁ జరావియ్యమంది ।
విరులుగోయుచుఁ బరువంపుసరులుఁ గూర్చి । నేర్చియుయ్యాలనూఁగుచు నెయ్యముగను ।
మీఱి శైశవబాల్యకౌమారదశలఁ । దేజరిల్లుచు బాలికాతిలకమలరె ॥ ౩౧.

వ॥ ఇట్లు దినదినప్రవర్ధమానయై. ౩౨.

సీ॥ కన్నెలతో మంతుల్ దిన్నెలఘటియించి వెన్నెలకుప్పలు వెలఁదియాడుఁ ।
పదములందెలు మ్రోయఁ గుదిసిపయ్యెద మాఁగ బడఁతి చేడియలతో బంతులాడు ।
రమణీయమణిపద్మరాగపచ్చికములఁ గోమలి యోమనగుంటలాడు ।
రాజమంత్రులఁ గూర్చి రహిమించు బలములో సంగనామణి చదరంగమాడు ।
మఱియు మగువలతోఁ గూడి విరులసొందల । వెలయుపొన్నలనీపల వేదికలను ।
విపులసౌధాంతరంబుల వేడ్కమీఱి । యాటపాటల విహరించు నతివయపుడు ॥ ౩౩.

ఉ॥ ఇంపుగఁ జల్వవల్వ కటినించియొదన్ బలుకెంపురాల్పిగా ।
రింపుమెఱుంగుఁ గంచెలధరించి చొకారపువేణిమాల వ ।
ట్రంపుఁ జకచ్చకల్ దనరిరంజిలుసొమ్ములు దాల్చి నేస్తతో ।
సొంపుగ సంచరించు సతి సోద్యము మీఱఁగ రంగశాలలన్ ॥ ౩౪.

గీ॥ లలితఘనకావ్యనాటకాలంకృతులను । జదివి వీణానుపాణియై సరసముగను ।
లాటకర్ణాటనాటవరాటముఖ్య । రాగములఁ బాడుచుం దనరారు నెపుడు ॥ ౩౫.

గీ॥ కలికి కరకంకణక్వణత్క్వణన మెసఁగఁ । బావురముఁ బట్టి మింటికై వైవనది వి ।
విహగతులఁ దనరుచుఁ దన వెలఁదిఁ గలసి । చెలువుమీరంగఁ జిలువవ్వ వెలయఁజేయు ॥ ౩౬.

గీ॥ ఇవ్విధంబునఁ గ్రీడించు పువ్వుఁబోణి । మెఱుపుఁదీవియకున్ హొయల్ గఱపఁజాలు।
మేనదినదిన మొకవింతగాను జూడ । నివ్వటిల్లెను సరసంపు జవ్వనంబు॥ ౯౭.

సీ॥ చామరంబుల నంగఁజాలెను నెఱికురుల్ ముంగురులలరె సారంగములనఁ।
గంతువిండ్లను జూడఁగను బొమల్ విలసిల్లెఁ గలువ ఱేకుల నంగఁగన్నులమరెఁ।
బున్నమ చందురు పాలుపు నొందె మొగంబు దరసుందరంబయి దనరె గళము।
చెండ్లతోఁ గజనిమ్మపండ్లతోఁ సరిమీఱెఁ గుచములు నడుము సంకోచమయ్యె।
శ్రోణిభరమయ్యె సైకతశ్రేణి సమము। ఊరువులనంట్లబీరముల్ దూఱసాగెఁ।
గల్కిగమనంబు రాయంచ నుల్కఁ జేసె । నిటులు నవయౌవనంబున నింతి కలరె॥ ౯౮.

వ॥ అంత.

క॥ శ్రీలలనామణితోఁ సరి । పోలిన బాలికను గాంచి భూవరుఁడు ఘన।
శ్రీలక్షణములు గలవరుఁ । డేలీలల భించు ననుచు నెదఁ జింతింపన్॥ ౯౯.

క॥ అరయఁగఁ దనమందను గుల । గిరులవలెన్ దనరి నేఁడు గిబ్బలు పుడమిన్।
గిరలుచు ఱంకెలు వైచుచు । నుఱుమాడుచుఁ బంటచేల నురులఁ బొడుచుచున్। ౧౦౦.

క॥ ఆవిధము జనులు దెలుపఁగ । భూవలయాధిపుఁడు తనదు భూరిబలముతోఁ।
నావృషభంబులఁ బట్టఁగ । భావించుచు వచ్చి చుట్టు వాఱఁగ నంతన్॥ ౧౦౧.

క॥ గొల్లలు గములై పెల్లునఁ । బల్లియలను వల్లెత్రాళ్లు పలుపులు నెల్లన్।
మొల్లముగఁ బూని గిబ్బల । నుల్లమునఁ బట్టుకొనఁగ నుబ్బుచు నుండన్॥ ౧౦౨.

గీ॥ పగ్గములు ద్రెంచి గొల్లల నుగ్గడించి । భటులఁ బడఁద్రోచి కొందఱి ప్రక్కలవియఁ।
ద్రొక్కి కొందఱి తలలు నెత్తురులు దొరలఁ । దాఁకి యాఁబోతులమ్మందఁ దావుఁ జేరె॥ ౧౦౩.

వ॥ ఇత్తెఱంగున రంగుమీఱు నయ్యాఁబోతు సింగంబులకుఁ దురంగమాతంగంబులు పొంగణంగి మెలంగినం గమంగొని యజ్జగతీరమణుండు వృషభసంశిక్షణంబునం బలాధ్యక్షుల నియమించి వెండియు. ౧౦౪.

క॥ ఎవ్వండే నిధరాధిపుఁ । డివ్వసుమతిలోన నెక్కుఁడీవృషభములన్।
నివ్వటిలఁ బట్టి కట్టిన । నవ్వరునకు నాదు తనయ నర్పింతు ననన్॥ ౧౦౫.

గీ॥ ఆప్రతిజ్ఞ సమస్తధరాధినాథు । లాదరంబున విని వచ్చి హర్షమునను।
గిబ్బలను గాంచి మదిలోని యుబ్బణంగి । చనిరి వారలు నిజనివాసములకపుడు॥ ౧౦౬.

వ॥ ఇవ్విధంబున నవ్విశ్వంభరాధరు లావృషభశ్రేష్ఠంబులఁ బట్టంజాలక చనుచున్న సమయంబునఁ గోసలధరారమణుండు నిజప్రతిజ్ఞానిర్వాహకవరాన్వేషణతత్పరుండై యున్నయెడ. ౧౦౭.

క॥ అంతవసంతాగమమున । గుంతరవాక్రాంతమమలకోమలదళమ।
క్రాంతమనోభవమళిరవ । దంతురితదిగంతరాళతలమైయలరెన్॥ ౧౦౮.

వ॥ అప్పుడు. ౧౦౯.

ఉ॥ అందముగానిజీర్ణదళనాంబరమున్విసనాడివేడుకన్।
గెందలిరాకువల్వఁదులకింపధరించిమిళిందచాళమున్।
బొందుగఁబాల్చిమాధవునిపొందునవాసకసజ్జలీలనా।
నందమెసంగవన్యరమనవ్యరుచిందనరారెనత్తరిన్॥ ౧౧౦.

చ॥ కనదళిపాళిచూచుకవికస్వరగుచ్ఛకుచప్రకాశతన్।
ఘనశుకరావవాక్పటిమఁగాంతఫలావళిభూషణంబులన్।
దనరిపరాగగంధమునుదాల్చివనావనికాంతయావసం।
తునకనురాగమొప్పఁగనుఁబోఁచెనుపత్త్రమయాగపుంబునన్॥ ౧౧౧.

క॥ తరుణార్ద్రవనీతిమనో । హరయౌవనరేఖపల్లవాద్యుతినలరెన్।
దరుణార్ద్రవనీతిమనో । హరయౌవనరేఖనమరునంగనసరిదై॥ ౧౧౨.

గీ॥ అవ్వసంతునివితరణంబతిశయించె । వివిధఫలభోజనంబులవిప్రతతుల।
సకలసుమహితమధురసాశనపరంప । రాప్తినభ్యాగతాళులనలరుచుండ॥ ౧౧౩.

గీ॥ లేఁతనెలవంకలైకెంపులీలనమరి । పొలుపునొందినమోదుగుమొగ్గలమరె।
మధుసమాగమమునవనిమగువకిపుడు । కరరుహక్షతశృంగారకళలువోలె॥ ౧౧౪.

ఉ॥ మాధవనూతనాగమనమంగళతూర్యరవంబులోరతి।
నాథునివందిమాగధఘనధ్వనులోవిపినాభిరామల।
క్ష్మీనృతరమ్యభూషణసమీరితశింజితరీతులోయనన్।
మాధవమాసమందుఁబికమంజులరావముగొప్పెనెల్లెడన్॥ ౧౧౫.

వ॥ అప్పుడు. ౧౧౬.

క॥ కోసలవిభునందనమధు । మాసంబునసరసమృదులమంజులసుమనో।
వాసితవనకేళికిసవి । లాసగతిఁజనియెసద్విలాసవతులతోన్॥ ౧౧౭.

వ॥ చని యయ్యారామంబున రామామణులతో నక్కుమారరత్నంబు వనకేళీలోలుఁడై విల
సిల్లుచున్నసమయంబున లీలావతు లాబాలామణితో హేలాగతులఁ జనుచు.

సీ॥ వెలఁదికేలంటినవిరిసెమాకందంబు సన్నుతాంగిహసింపఁబొన్నమీఱెఁ।
గనకాంగిపాటపాడినఁబ్రేంకణముపూచెఁ దిలకినిచూచినఁదిలకమలరెఁ।
గల్కిపల్కినఁబూలఁగుల్కెఁగోఁగుచెలంగెఁజానమోమెత్తినఁజంపకంబు।

కోమలియెదఁజేర్పఁగురవకంబలరారెఁ గాంతతన్నివనశోకంబుదనరె।
వనితనిట్టూర్పననుసింధువారమొనరె । నువిదపుక్కిటిమధువుపైనుమియమిగులఁ।
బొగడవిలసిల్లెవిరులతోఁబోలుపుమీఱె । ననుచుదోహదములుసల్పిరతివలపుడు॥ ౧౧౯.

రగడ॥ తరుణివనాంతలతాతరుజాలము । తరుణిమఁగన్గొనఁదలపంజాలము।
ముదితచూడుమిదె మొల్లలబృందము । ముదితమనుకరామోదమరందము।
కదళినటించుచొ కాటపుదళములఁ । గదలిచూడువేగమెద్దృగ్దళములఁ।
బొగడలనెల్లనుబోలుపగునీవలు । పొగడఁదరమె పొన్నలజాడలు।
నగములలోనున్నతిఁజూపించిన । నగమనరేపున్నాగముఁగాంచిన।
సరసిజములమనుసారమునిండెను । సరసములై కాసారములుండెను।
వరసహకారమునకుళిపరాగము । వరుసఁజూపెనే వలనుసరాగము।
కలభాషిణినీగళరవమామరు । కలికింఖాణముగదుముక్ నేమలు।
కుందముమనపల్ కుదురుననందము । కందమటవెయిక్కడనా చందము॥ ౧౨౦.

సీ॥ తరుణిరోతనుసమ్మితలతామతల్లులఁ బవకరాధరసామ్యపల్లవములఁ।
జికురపుంజాంచితశ్రీమిళిందమ్ములఁ గుచయుగోపమసూనగుచ్ఛములను।
వదనబింబసమానవారిజాతమ్ముల సరసనాసాసమచంపకములఁ।
గమనీయనేత్రాభఖంజరీటంబులఁ బొక్కిలికెనయైనపొన్నవిరుల।
సరసవాక్సమశుకపికశారికలను । గమనసన్నిభఘనమరాళములగములఁ।
దొడలనిగనిగఁగలయంటితోఁటలగమి । నెలఁతకనవమ్మమదికింపుఁడలఁపమ్మ॥ ౧౨౧.

క॥ అనియనురాగంబుపఘుర । వనరుహముఖ్యాళులందవారితలీలన్।
వనదేవతలోసొచా । మనులోయననుల్లసిలుచుమానినులుచనన్॥ ౧౨౨.

సీ॥ శ్రమవారికణజాలలసదురోజములందు రహిమించెనుబయోధరక్రమంబు।
బంగారుకాంతులఁబరిఢవిల్లినమేను దీఁగెలబడలికల్ దేజరిల్లె।
ఖరకరప్రభలచేఁగందినవెమ్మోము నందమ్ముకెందమ్మినపహరించెఁ।
దలిరుటాకులఁబోలితనరారుచరణముల్ రక్తోత్పలంబులై రహిఁజెలంగె।
సరససారసకాసారజలతరంగ । సంగతాంబుకణాభ్యంతరంగలలిత।
మారుతంబులపైఁదోఁచెమానసములు । సతులకారామవిహరణశ్రమమువలన॥ ౧౨౩.

క॥ ఈలీలనులీలావతు । లాలోలలతాసమంచితారామవనీ।
కేళులజాతశ్రమలై । యాలోజలకేళిలోలలైచనియెదుటన్॥ ౧౨౪.

క॥ సారసకువలయకైరవ । సారసకలహంసచక్రసారంగరవా।
సారసమాక్రాంతమహా । సారసముల్ గాంచిరచటసంరంభమునన్॥ ౧౨౫.

వ॥ అంత. ౧౨౬.

క॥ తరుణీమణులయ్యోషఁదమ । సరసోజ్జ్వలభూషణములుసడలించు నెడన్।
బరువంపువిరుల నెఱసిన । విరితీవెలాయనఁగఁజూడవిలసిల్లిరొగిన్॥ ౧౨౭.

క॥ ఆకొలనుసొచ్చిముదమున । నీకీయింతికినిజోడునీలాలకతో।
నాకొమ్మఁజూడసరియగా । నీకమలదళాక్షియుద్దియింపుగఁదనరున్॥ ౧౨౮.

చ॥ చిలుకలకొల్కి! కొమ్మ! సఖి! చేడియ! ముద్దియ! మచ్చెకంటి! తొ।
య్యలి! యెలనాగ! బిత్తరి! వయస్య! పణంతి! కురంగనేత్ర! యో।
యలికులవేణి! యింతి! జవరాల! నెలంతరొ! రమ్మటంచు నె।
చ్చెలియలఁగూడి సత్య విలసిల్లుచు సారస కేళికై చనెన్॥ ౧౨౯.

గీ॥ లలనలవలంబితాన్యోన్యలలితకరస । రోజలై తేజరిల్లిసరోజలములఁ।
జొచ్చిజలకేళిసలుపుచుఁజోద్యముగను । నాటపాటలవిహరించిరాదరమున॥

మ॥ వనకేళిశ్రమవారణంబునకునవ్వామాక్షులాసత్యతో। ౧౩౦.
వనకేళిన్ విలసిల్లిగ త్తటిని శైవాలంబులన్ జిమ్ముచున్।
వనజాతమ్ములఁద్రుంచుచున్ జలచరవ్రాతంబులన్ దోలుచున్।
వనజాలమ్ములనోలలాడుచుఁగడున్ వాటమ్ముగానీఁదుచున్॥ ౧౩౧.

మత్తకోకిల॥ ఓలయోమృదువాగ్ధగంధర! యోలయోదరకంధరా।
యోలయోనవపల్లవాధర! యోలయోసుపయోధరా।
యోలయోజితకామభామిని! యోలయోగజగామినీ।
యోలయోవనితామతల్లిక! యోలయోతనువల్లికా॥ ౧౩౨.

క॥ అళినీలాలకలీగతి । జలకేళియొనర్చ నెఱులు జాఱికటితటిన్।
మెలఁగుచునుండఁగఁజూడవ । ములుసల్పెడికేకిపింఛములగతిసలరెన్॥ ౧౩౩.

ఉ॥ వారిజగంధులత్తటినివారిజకేళులవెక్కునీఁదుచో।
వారకపైటచాటుననువాటిలుచన్నులుతేజరిల్లె బం।
గారపుదీఁగెలందుఁగవగాఁదగిప్రాలినచక్రవాకముల్।
మారుఁడనుగ్గిరాతువలమాటునఁజిక్కిమెలంగుకైవడిన్॥ ౧౩౪.

వ॥ ఈలీలనమ్మరాళగమన చేడియలుం దానును జలకేళుల విలసిల్లి సరోవరమ్ము వెడలి॥ ౧౩౫.

చ॥ జలరుహనేత్రయత్తటినిసారసతీరముఁజేరియుండుచో।
వలిపముమేననంటి మెయివాటిలుకాంతులువర్వఁబైనిరం।
జిలఁగనుమించుబోణికడుఁజెన్నలరారెనుజూడవేడ్కఁగా।
మెలపునఁబల్కనారిచినమేలిమిబంగరుబొమ్మకైవడిన్॥ ౧౩౬.

వ॥ అంత. ౧౩౬.

సీ॥ తడివల్వ సడలించి తరుణి యొక్కతె కావి పావడ ధరియించి రేవమీఱె।
జిల్గువల్వము మేనఁ జెలియ యొక్కతె కట్టి రవికరోపమమైన రవికఁ దొడిగె।
నెఱికురుల్ తడియార్చి నివిరి కొప్పునమర్చి విరిసరుల్ వెసనిల్పె వెలఁది యొకతె।
నుదుటఁ గస్తురిబొట్టుఁ గదియించి నెమ్మేన రతనంపుసొమ్ములు రమణి యునిచెఁ।
గులుకుఁబన్నీట మెలఁది నకలంకమెసను । గలికి యొక్కతె యలఁదె నాకలువకంటు।
లటులలంకృతగాత్రలై యలరి చనిరి । సత్యతోఁ గూడి మణిమయసౌధములకు॥ ౧౩౭.

తే,గీ॥ చనిసరసభోజ్యముల ఖండశర్కరాది । కలితపానీయములఁ గాంచి కాంచి చంద్ర।
కాంత వేదికల నుసూనకలితతల్ప । ములను సుఖియించుచుండె నమ్ముదితయపుడు॥ ౧౩౮.

వ॥ అని తెల్పినఁ బరితుష్టాంతరంగులై శౌనకాదిమహామునులు రోమహర్షణతనూభవు నవ్వలి
వృత్తాంతంబుఁ దెల్పుమని యడుగుటయును. ౧౪౦.

మ॥ గజరాజావనదక్షపక్షతనయా గ్రైవేయకత్వస్ఫుర।
న్నిజనామోత్కటధామధామనిచయోద్వేలోల్లసత్కౌస్తుభా।
శ్మజితోద్యద్రవిబింబబింబసదృగోష్ఠ శ్రేష్ఠగోష్ఠాంగనా।
వ్రజరుచ్యాననశోభశోభనమహోగ్రావాగ్రగజాగ్రగృహా॥ ౧౪౧.

మాలిని॥ దినమణిశతతేజా దీనమందారభూజా।
సనయగుణసమాజా శంబరద్విట్తనూజా।
మునిమనసరోజా ముక్తిసంధాయిపూజా।
వినతవిధిబిడౌజా విశ్వలోకాధిరాజా॥ ౧౪౨.

గద్య॥ ఇది శ్రీమాడభూషికులపయోవారాశిసుధాకర వేదాంతాచార్యతనూభవ వైనతేయకటా
క్షలబ్ధవిద్వత్కవిరాజమనోరంజక సంగీతసాహిత్యకవిత్వచతురనరసింహాచార్య ప్రణీతం
బైన వల్లవీపల్లవోల్లాసంబను సత్యాపరిణయాఖ్యానప్రబంధంబునందుఁ బ్రథమాశ్వా
సము సంపూర్ణము.

శుభమస్తు.

వల్లవిపల్లవోల్లాసము.

ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీలక్ష్మీతటిదంచిత । నీలాంబుదరుచిరదేహనిరుపమమణిపుం।
జాలంకృతనిర్జరమకు । టాలంకృతచరణశోభనాచలరమణా॥ ౧.

వ॥ అవధరింపుము మదనగోపాలచరిత్రశ్రవణాసంజాతకుతూహలులగు శౌనకాదిమునీంద్రులకుఁ
దత్కథాసీధుపరిమళితహృదయకమలుండై సూతుఁడిట్లనియె, నివ్విధంబున సత్కోసల
రాజనందనారత్నంబు విలసిల్లుచున్నసమయంబున నొక్కనాఁడు. ౨.

సీ॥ మగువయొక్కతెసూనమంజరీవ్యజనంబుఁ గేలఁబూనిచిగాలిఁగీలుకొలుపఁ।
గలవాణియొక్కతెకర్పూరభాగముల్ దనరారుతాంబూలదళములొసఁగ।
జలజాక్షులిరుగెలంకులఁజామరంబులఁబూనినంజిల్లియింపుగనువీవఁ।
గనకాంగియొక్కతెకనకదండంబుచేపగఁగుల్కుగొడుగుఁజేఁబట్టిమెఱయఁ।
దగినబంధుజనంబులతతిఁజెలంగఁ । దనయుఁగాకవెంతఁజెలువొందఁదనదుతన్వి।
తోడనిష్టానులాపములాడుకొనుచు । నంతిపురిఁగొల్వుఁదీర్చెనయ్యవనివిభుఁడు॥ 3.

క॥ ఈకరణిఁదల్లిదండ్రులు । ప్రాకటముగఁగొల్వునందుభాసిలుచుండన్।
రాకేందుముఖులతోడను । శ్రీకరముగసత్యయునటఁజేరెనువేడ్కన్॥ ౪.

క॥ వచ్చినకూఁతుంగనిమది । నెచ్చినవేడ్కనువసుంధరేశుఁడప్పుడుతా।
నిచ్చెందొడపైనిడుకొని । యచ్చోనిటుపల్కెసుజనులచ్చెరువందన్॥ ౫.

క॥ ఈజగమునఁదగినవరుం । డీజలజాననకుఁజూడనెవ్వండనియా।
రాజేంద్రుఁడనఁగబంధువు । లాజాడనుబెండ్లిమాటలాడుచునుండన్॥ ౬.

క॥ శారదనీరదపారద । శారదలఁదిరస్కరించుశారీరరుచిన్।
నారదుఁడాత్మవిచారవి । శారదుఁడాసమయమునను జనుదేరంగన్॥ ౭.

ఆ॥ నగ్నజిద్విభుండునయమొప్పఁగామౌని । చంద్రునెదురుకొనుచుసరసమైన।
పూజలొసఁగితెచ్చిభూరిపీఠంబున । నునిచియిట్టులనియెనుచితలీల॥ ౮.

శా॥ ఏదైవంబులఁబూజచేసిసతతంబేమేమిధర్మంబులన్।
మోదంబొప్పనొనర్చినారమొకొమిమ్ముంజూడఁగాఁగల్గె మా।

పాదాంభోజపరాగసంగతిమహాపాపంబులంబాపు మీ।
రేదేశంబులసంచరించియిటకిట్లేతెంచుటల్ నారదా॥ ౯.

వ॥ అనిన నమ్మానవేంద్రునకు దేవమునీంద్రుండిట్లనియె. ౧౦.

గీ॥ శ్రీనివాసునియర్చావిశేషదివ్య । దేశములరమ్యపుష్కరతీర్థములను।
సత్రయాగాదిసత్కర్మసముదయముల । నలరుచున్నట్టిపసుమతీతలమునందు॥ ౧౧.

సీ॥ శ్రీరాజదుభయకావేరీగునీమధ్యసీమనుమహనీయశేషశాయి।
శ్రీరంగనాథునిసేవించికాంచీవరదరాజులభజించిరమ్యశేష।
గిరియందువేంకటేశ్వరునంఘ్రులమ్రొక్కిశోభనాచలమందుసొంపుగాను।
సిరులంజెలువొందులక్ష్మీనారసింహునిభక్తిపూర్వంబుగాబ్రస్తుతించి।
భద్రశైలంబునను రామభద్రుంగాంచి । చెలంగిసింహాద్రిపైనరసింహుంజూచి।
యటులంబురుషోత్తమక్షేత్రమందువిభుని । సేవ్యుండైనజగన్నాథుసేవంజేసి॥ ౧౨.

వ॥ మఱియు దక్షిణ దివ్యక్షేత్రంబుల సంచరించుచు గంగా కావేరీ కృష్ణవేణీ గౌతమీ యమునాది పుణ్యతీర్థంబుల స్నానంబుసేయుచుం దద్దగ్నమజ్జనవిశేషకౌతుకపులకిత గాత్రుండనై కొన్నిదిన బులీరీతి వర్తించుచు బదరికాశ్రమవాసి నారాయణచరణసేవా కుతూహలుండనైవచ్చుచు ద్వారకానగరంబున లీలాగృహీతశరీరుండైన హరింగాంచి తదీయ విలాసావలోకనపరవశుండనై కొంతకాలంబాపురంబుననుండి తదనుజ్ఞాలంకృత శిరస్కుండనై మరలివచ్చి నిన్నుంగాంచితినని తెలిపిన నక్కోసలవిభుండు వినమితాం గుండై యిట్లనియె.

క॥ ద్వారకచక్రపదంబున్ । వారకనానగరమేలువసుదేవజుసు।
శ్రీరమ్యచరితమున్విన । గోరితిమౌనీంద్రతెల్పకూరిమిమీరన్॥ ౧౪.

వ॥ అనియడిగిన మౌనీంద్రుండిట్లనియె. ౧౫.

సీ॥ వరణాగ్రహితసుధాకరశిలాదీధితి ప్రకరచంద్రాయితభాస్కరంబు।
సౌధాగ్రకామినీసంగీతసాహిత్య సమ్మోదితామరీసముదయంబు।
కల్పవల్లీసుమాక్రాంతకాంతామోద వాసితారామప్రకాశితంబు।
లలితశీతలతోయకలితప్రవాహ సంశోభితక్రీడాద్రిసురుచిరంబు।
రమ్యసౌదామనీలతారాజమాన । వారకాంతాసమాచారవర్ణితంబు।
సరససుందరనరవరసముదయంబు । భువనరుచిరంబు ద్వారకాపురవరంబు॥ ౧౬.

చ॥ అఖిలపురాణశాస్త్రనిగమాగమమంత్రసమాజపద్ధతిన్।
ముఖరితవక్త్రులై దివిజపుంగవమాన్యుని రాకరించి స।

స్తఖబహుళర్ధి నల్లశతమన్యు హసించి వసింతురాత్త భూ।
ముఖభవులస్వకీవరసమున్నతహర్మ్యములన్ మనంబునన్॥ ౧౭.

ఉ॥ పౌరవిరోధమున్ గతినభానసమన్విత సత్త్వసాతమున్।
వైరులధాటికోడియొరుపంచవసించి శరమ్ములేయుటన్।
సారెకు సత్ప్రతాన ము వెస స్తదిఁ దల్పనిరుద్రులుద్రులా।
గౌరతురంగులర్కు లరికర్కశులప్పురి రాజశేఖరుల్॥ ౧౮.

మ॥ ధనపాలుండును బేరుఁడా యెనను చుందర్కి గంచితత్సర్వ వి।
వ్యనిధి వ్రాతములాతనిస్వ వలితత్వంణ్యాసలింజేరెనో।
యనవైశ్యోన్నతరమ్య గేహములధాన్యస్వాంబరానర్ఘనూ।
తనరత్నావళు లా ప్పైశంఖములు నష్టంబుల్ మహాపద్మముల్॥ ౧౯.

గీ॥ హలముఁ గేలఁ బూనిబలరాముఁడిల నేమి। ఫలము జనులకొసఁగి పలరెననుచుఁ।
జెలఁగు రాజనంబుఁ దలుచు ఖండింపుచు। మోపహాయులచటి పాపభవులు॥ ౨౦.

చ॥ హరహయుధాటికోడి కలశాంబుధిఁ జొచ్చినభూధరంబు లీ।
పురిఁ దిరుగన్ వలంచి శరపూగము గట్టఁగఁ గాపు వెట్టి తా।
మరయఁగఁ గుంభినీధగములై చెలువొందఁగ నిర్ఝరంబుల।
య్యురుమ పధాగలై యలరెనో యనఁ బొల్చుఁ బురింగ కేంద్రముల్॥ ౨౧.

గీ॥ శుభఫలప్రదనాదివ్యసుస్థియుక్తి। మహితసంపత్తి కరదేవమాతలుగలిగి।
రోచమానమహావర్తరుచులఁ దనరె। సింధువులనంగఁ దత్పురి సైంధవములు॥ ౨౨.

క॥ కాంచనపటు కేతనపట। సంచలనభవానిలప్రశాంతా భ్రభవ।
చ్ఛంద స్నిగ్ధనరతిశ్రమ। మంచితమణి చక్రమగురథౌఘంబనటన్॥ ౨౩.

ఉ॥ బెబ్బులిమీసముల్ వడిసి పేరిమినుఱ్ఱ్యలనూఁగు నోపికల్।
గొబ్బున మత్తవారణము కొమ్ములఁ బట్టు చుద్రోయు సత్త్వముల్।
అబ్బుగమైన సింహములనైన నెదుర్కొనుసాహసంబులున్।
జొబ్బిలుచుందు రెల్లపుడు శౌర్యమెలర్పఁగఁ దత్పురీభటుల్॥ ౨౪.

వ॥ మఱియు నప్పురవరంబు మర్త్యమభువనదర్శనకుతూహలాగత పాతాళనిలయభోగిభోగాంచపరుణమణిప్రభాపుంజరంజితసలిలమీనకర్కటమకరఖరికరసుధాకరసముల్లాససంజాతగగనోపమాన శరనిధిపరిఖాసమావృతంబును, మేరుధారుణీధరసంబరాధరీకరణచణసమున్నతవరణాచలఖచితరత్నప్రభాపటల ధగద్ధగాయిత గీర్వాణపట్టణప్రాకారగోపురంబును, సమున్నతహర్మ్యసౌధప్రాసాద చంద్రశాలాది భవనాంతరనితాంత పుంభావాంతతాంతకాంతాస్తనాంతఃప్రదేశావాంత శ్రమసలిలసంతాన మలిమ్లుచీభవద్గగనధునీశీకర

శీతల నందనవన మాకంద మందార మంజరీ పరిమళ ఘుమఘుమితాంతర మాధవీనికుంజ నిర్గళ న్మరుత్కందళ విరాజితంబును, నరుణకోమల పల్లవరాగ శుకపిక వాణీవిలాస కాముకగేహాయిత సముల్లసిత వకుళవంజులపున్నాగ మాకందకుంద మందారాది భూరుహ విరాజమానోపవన మధ్యభాగభాసమాన క్రీడాగిరి పరిసరశశికర ప్రాసాదనిష్యంద కాంచనమయ వితర్దికాస్థగిత చంద్రకాంత జలపూరిత కమలకల్హార సుగంధబంధుర దీర్ఘికాక్రీడదమందానంద పౌరజన బృందంబును, గారుత్మతరదంపకేతన శతవిరాజమానాట్టాలక గోపురాలంకృతంబును, లసమానశోభాపుంజ నిగనిగాయమానోదార శశిశు నాసీర శిలాతలభాసమానవేదికావిలాసంబును, ముక్తారత్నశ్రేణీధుర్య గేహాళీ సౌందర్యల సిత గారుత్మతమణిని ర్మితాగ్ర సముదగ్ర ప్రవాళ స్తంభాంచిత ద్వారరాజవజ్రమయకవాటంబును, సరసహీరమణిమంజుల సాలభంజికాపుంజరంజిత బలభిన్మణిస్థగిత శాతకుంభ స్తంభ సహస్రభాసిత రాజసభానికేతనంబును, కైలాసనగరముపగిది నీలకంఠాభిరామంబును, శ్రీరామసైన్యంబుపలె సుగ్రీవగజాభిరామంబును, శ్వేతద్వీపంబుకరణిఁ బరమపురుషవిరాజితంబును, శ్రీపతివక్షస్థలసమంబై వనమాలికారంజితంబును, చతుర్ముఖసదనంబుకైవడి బహుశ్రుతివిశ్రుతంబును, రాజరాజనివాసంబుపోలికఁ బుణ్యజనానందకరంబును, సంక్రందననగరంబువైఖరి సుమనోవిలాసితంబై, యయోధ్యానగరంబుమాడ్కిఁ బంక్తిరథాంచితంబై, సమస్తసంపదాకరంబై, సకలభూచరఖేచరలోచనానందకరంబై, బ్రహ్మాండంబున మెండుమీఱి యొప్పుచుండు. ౨౫.

క॥ ఆనగరంబునకధిపతి । యైనగసమధైర్యుఁడింబుజాక్షుఁడుకమలా।
జానిపరాక్రమనిర్జిత । గోనగరేవిభుఁడుమదనరేగోపాలుఁడనన్॥ ౨౬.

వ॥ అమ్మహానుభావునియవతారక్రమంబును, లీలావిశేషంబును, బలపరాక్రమాతిశయంబును, ననుపమానసౌందర్యంబును, గళ్యాణగుణాకరత్వంబును, విచిత్రచరిత్రంబును వివరించెద సావధానచిత్తుండవై యాకర్ణింపుము. ౨౭.

సీ॥ క్షీరాంబునిధియందు శేషతల్పంబునవిలసిల్లుచున్న శ్రీవిష్ణుమూర్తి।
వసుమతీభారంబువారింపఁగఁదలంచివసుదేవతనయుఁడైవన్నెమీఱఁ।
బొత్తిళ్లలోనుండిపూతనహింసించిశకటంబుఁబడవైచిప్రకటముగను।
సుడిగాలియైపైనఁబడినతృణావర్తుఁడాదిబాలుఁడైయెగసిచదిపి।
తల్లితనుఁబోలఁగట్టినన్నుల్లసమున । మద్దులనుగూల్చిచెలువొందిమహిఖరాది।
రాత్రిచరులనుదునిమిపర్వతముకేలఁ । దాల్చిదేవేంద్రునోడించెదానవారి॥ ౨౮.

సీ॥ బృందావనమునవాభీరసుందరులతోఁగందర్పకేళులఘనతనొందె।
హింసాపరోత్తంసుఁగంసునిఖండించియుగ్రసేనునిదాననుగ్రహించె।

సకలరాజన్యమస్తకములఁదనపాదకమలంబులునిచిలోకంబులేలెఁ
గర్తనైపుణవిశ్వకర్తసృష్టద్వారకాపురమ్ముననుండెఁగాపురముగ
సనకముఖ్యచతుస్సంయమిచిత్తసరస । సదనగణనీయగుణగణవరసుకీర్తి
సార్వభౌమసమున్నతచక్రవర్తి । హృతపతత్రకరార్తిశ్రీకృష్ణమూర్తి॥ ౨౯.

ఆ॥ ఆమహానుభావుఁడఖిలలోకేశ్వరుం । డట్లుద్వారకాపురాధినాథుఁ
డగుచుమిగులసిరులనలరారుచునుసర్వ । విబుధకోటినేలువేళయందు॥ ౩౦.

ఉ॥ భండనమందురుక్మిశిశుపాలజరాసుతులంజయించియా
కుండినపట్టణాధిపునికూరిమిపుత్రికవాసుదేవుఁడా
ఖండలుఁబోలుఁదోలిసుధఁగైకొనుపన్నగవైరికైవడిన్
మెండుగఁదెచ్చిలోకములుమెచ్చఁగఁబెండిలియయ్యెనర్మిలిన్॥ ౩౧.

గీ॥ జాంబవంతునకనిఁబరాజయముసొసఁగి । జాంబవతికన్యఁదెచ్చియాశార్ఙ్గధరుఁడు
పెండ్లియాడెనుసురలెల్లవెల్లిగొనెడి । సంతసంబునఁగడువిరుల్చల్లియలర॥ ౩౨.

చ॥ మునుకొనిసత్యభామనుసముజ్జ్వలగాత్రినిఁబెండ్లియాడియా
వనితమనోరథంబుఁబరిపాలనసేయఁదలంచిదేవనా
ఘనిసబలుంజయించిహరిదోర్బలముల్లసిలంగఁగల్పశా
ఖినిఁగొనినిష్కుటంబునసశ్రీప్రతతుల్గననిల్పెవేడుకన్॥ ౩౩.

ఉ॥ అందముమీఱఁబాండుతనయాచరితంబగురాజసూయమున్
బొందుగనిర్వహించిమహిఁబొల్పగుఖాండవమున్దహించిసం
క్రందనుపొంగఁజేసివనిఁగవ్వడితోవిహరించుచున్మహా
నందమునన్మురారిరవినందనఁబెండిలియయ్యెఁగూరిమిన్॥ ౩౪.

క॥ విందానువిందులను గో । విందుఁడునిర్జించిజగతివిశ్రుతకీర్తిన్
బృందారకులగ్గింపఁగ । నందంబునమిత్రవిందనటుపెండ్లాడెన్॥ ౩౫.

వ॥ ఇవ్విధంబున సతులతో రతులవిలసిల్లుచున్న వెన్నుని సౌందర్యాతిశయంబు వర్ణించెద వినుము. ౩౬.

క॥ హాటకరుచిరమణిమయకి । రీటముహరిశిరమునన్నకీచులఁదనరెన్
గాటుకగుబ్బలికొప్పునఁ । బాటిలురవిబింబమనఁగఁబాటవమెసఁగన్॥ ౩౭.

క॥ మృగమదతిలకమునగధరు । నగగుల్కునళికమునందువాసిగమెఱసెన్
సొగసైననగుమొగంబునఁ । దొగయనిపైప్రాలుచిన్నితుమ్మెదయనఁగన్॥ ౩౮.

గీ॥ లలితచికురాళులధరహల్లకముపైని । వ్రాలునవనిభీతినయ్యంతరాళమునను
నిశితశరకార్ముకంబులనిలిపెననఁగ । నరయఁగన్నులఁగనుబొమ్మలలరెహరికి॥ ౩౯.

గీ॥ తనరుమీసమ్ములనుమిళిందములుదశీని । గన్నుఁదమ్ములపైఁదుముకందలంప।
బమ్మవిలుకాఁడునడుమసంపంగిములికిఁ । గూర్చెననునాససోగయైగులికెహరికి॥ ౮౦.
గీ॥ బవిరిగడ్డంబుమీసంబుఁబరిఢవిల్ల । శౌరివదనంబువిలసిల్లెసరిసముగను।
మబ్బుతునియలమాటునమసలుచుండి । పంబుమీఱినచంద్రబింబంబుపగిది॥ ౮౧.
సీ॥ శ్రీకారములతీరుచెలువొందుఁజెవులందుఁజెక్కుటద్దములేచెక్కులందు।
బింబరాగంబుచేపంబుమీఱునుమోవిరదనముల్ రాజీవరాగమణులు।
చిఱునవ్వుచంద్రికసిరులచేవిలసిల్లుసరసుందరతచేతఁదనరుగళము।
ఆజానులంబిబాహాదండములుమత్తనేదండతుండపరమోదియములు।
కాంతవనమాలికాకౌస్తుభాంతరాళ । వాసలక్ష్మీపయోధరభాసమాన।
మృగమదోపమలాంఛనమిళితమగుచు । వక్షమమరెనుబుండరీకాక్షునకును॥ ౮౨.
సీ॥ నిఖిలప్రకృభవాండనీహమానుపరంబుగగనంబుకానుసోయగముఁజూపెఁ।
వరనాభికంజంబుపైవ్రాలుతుమ్మెదబారుచెన్నలరారునారుహారోయలు।
కరితుండములఁగేరుకనదూరువులతీరుకమనీయంబులనబ్రబపడుములుదినరు।
ఘనజంఘులలనిషంగములునావిలసిల్లుహల్లకఛదనంబులంగుళములు।
దరరథాంగవరాంకుశధ్వజసరోజ । కులిశహలముఖ్యరేఖలఁజెలువునొంది।
సరసిజారుణకోమలగరిమసలరి । చరణయుగళంబుతనరారుమురహరునకు॥ ౮౩.
గీ॥ నల్లనిబలాహకములీలనుల్లసిల్లు । మేనఁబచ్చనిపలిపెంబుమెఱుపుఁదీఁగె।
కరణినొప్పారునెల్లనికలపమరుణ । కిరణఘృణికాంతిమునఁగనాదగదరునకు॥ ౮౪.
గీ॥ పంచశిరములవిలసిల్లుపన్నగముల । మాడ్కిరాజిల్లెభుజములుమధుహరునకు।
మాళుల దునవెలుఁగొందుమణులకరణి । నంగుళంబులఁజెలువొందెనుంగరములు॥ ౮౫.
గీ॥ గళభుజభూకటులతోడఁగదరియెదురు । కొనినననిబల్మిచేఁబట్టికొనెననంగ।
నంచితపరారిముఖ్యసంచాయుధములఁ । గరముఁగనరారుశ్రీహరికరములెలమి॥ ౮౬.
గీ॥ తనరెనిరుపమనంతాసితవిబుధుండు । ఘనతులోచ్చావినీవభావనలననుచు।
మనుజులెన్నంగగోపకుమారుఁడెలమి । శ్రవణసంగతమకరాంకసహితుఁడయ్యె॥ ౮౭.
ఉ॥ మణికనకప్రభాకలితమంజులభూషణదీధితుల్ మహా।
ఘననిభశౌరిదేహమునఁగ్రమ్ముకొనన్ విలసిల్లుచుండెనం।
జనధరణీధరంబునవిసారివిభావసుపాటలీభవ।
ద్ఘృణిగణదీప్తులోయనఁగఁదేజమునొందుచుమాటిమాటికిన్॥ ౮౮.
సీ॥ శౌరిప్రతాపతేజోరాశియెదుటఖద్యోతబింబంబుఖద్యోతమయ్యె।
హరియశోరాశిముందరఁజంద్రబింబంబుతారకాకాంతికాధారమయ్యె।

వసుదేవసుతదయారససుధావృష్టి చేఁదనరె లోకములౌషధములకరణి।
గోవిందకల్యాణగుణకల్పశాఖికి సురలు కోరికముల సొంపు నొందెఁ।
బత్రిహాయముద్రితనాటకసూత్రమునను। బొంగిరము రీతి విశ్వంబు పొరలి తిరిగె।
నట్టి శౌరిని నెన్నంగ నలవి యగునె। నలువకైనను నేనొల్లఁ జిలువకైన॥ ౪౯.

సీ॥ సూనబాణుని తండ్రియైన గోపాలునియందలి సౌందర్యమడుగ నేల।
పుండరీకాక్షుఁడై పాలుపు నొందినవాని యవయవాతిశయంబులడుగ నేల।
లక్ష్మీసమాశ్లేషలసమానుఁడౌ వాని యైశ్వర్యసంతతులడుగ నేల।
వాసుదేవాఖ్యచే వన్నె మీఱినవాని యఖిలాధిపత్యంబునడుగ నేల।
విశ్వసృష్ట్యాదికర్తయై వెలయువాని। యందు లీలాతిశయముల నడుగ నేల।
సచ్చిదానందమయుఁడైన శార్ఙ్గపాణి। యమితకల్యాణగుణముల నడుగ నేల॥ ౫౦.

సీ॥ రుక్మిణీకమనీయలోచనోత్పలపూర్ణరాకాసుధాకరరమ్యవక్త్రు।
జాంబవతీవక్త్రజలజాంచితమరందలోలుపమధుకరీలోలనేత్రు।
సత్యభామాసతీసౌదామనీలసన్నీలనీరదరమాశాలిగాత్రు।
మిత్రవిందామిత్రప్రీతిమయమూర్తివినోదగర్జితతుల్యనాదపాత్రు।
మదనశతకోటిలావణ్యమహిమరాశి। దివిజగణనీయగుణగణ్యు విభవశరణ్యు।
దివ్యచారిత్రు దేవకీదేవిపుత్రు। నెన్నశక్యంబె జగమందు నెవరికైన॥ ౫౧.

గీ॥ ఆమనోహరసౌందర్యమావిచిత్ర। చరితమారూపయౌవనసంపదయును।
నామహాభాగ్యగుణగణమామహాప। రాక్రమముఁ జూడ నెవరియందైనఁ గలదె॥ ౫౨.

క॥ అనియనిమిషముని తెల్పిన। వినిహరికథ మనుజవిభుఁడు వేడుకతోనా।
మునిచంద్రుని వినుతించుచు। ననుపమముగఁ బూజఁజేసె నతిహర్షమునన్॥ ౫౩.

వ॥ అంత నారదుండును శ్రీకృష్ణలీలావిశేషవర్ణనంబువలన నన్నృపతిజనుల నభినందింపంజేసి నగ్ని
జిద్వల్లభునాజ్ఞవడసి బదరికాశ్రమంబునకుం జనియె నక్కోసలధరారమణుండును శౌరి
చరిత్రశ్రవణకుతూహలితాంతరంగుండై కొలువుడిగ్గి శుద్ధాంతంబునకుం జనిన యనంత
రంబ॥ ౫౪.

గీ॥ శౌరిసౌందర్యసద్గుణసరసచరిత। ముల్వినితలంచుచున్ సత్య మోహజలధి।
మగ్నయై చేడియలతో నమరలి దివ్య। భవనమున సూనశయ్యపైఁ బవ్వళించి॥ ౫౫.

వ॥ ఇట్లని వితర్కించె. ౫౬.

ఉ॥ నారదమౌని యేలనరనాథునిఁ జేరఁగ వచ్చె వచ్చినన్।
నీరజనాభు దివ్యకథ నేర్పున నేటికిఁ దెల్పెఁ దెల్పినన్।
గూరిమి మీఱఁ దద్గరిమఁ గోరిక నేటికి వింటి విన్నన।

మ్మారునిబారికేలవను మ్రాన్పడఁజేసెను దైవమక్కటా॥ ౫౭.

ఉ॥ వెన్నెలరాయనిం దెగడు వెన్నునిముద్దులుగుల్కు మోము నా
కన్నులపల్లఁగా నెపుడు కన్గొనఁగల్గు నెవానికాఁగిటన్
బన్నుగఁజేర్చి మోవిమువిసంటఁ జూఱుక్కున నెక్కుడున్నదో
క్రొన్ననవిల్తుకేళులను గూరిమి మీఱ సుఖించు టెట్లొకో॥ ౫౮.

గీ॥ నందనందనుఁడీపట్టణమున కేల। వచ్చు నచ్చిన గిబ్బలయెన్నొసంచి
యులరినను గౌఁగిటను జేర్చునను మఁగోంత। నేఁపుచింతించిమా[illegible]॥ ౫౯.

మ॥ తమకం బగ్గలమాయె డెందమున నేఁ దాళంగలే నేము పా
యమునా కెవ్వరు దిక్కు తాపమున దేహంబేమి గానున్నదో
కమలాప్తోలుని చెంత కేగి యెవరే కాంతంబునం దెల్పియో
శ్రమఁదీర్పన్ దమకింతు రంబుజవిభూ సంకల్ప మెట్లున్నదో॥ ౬౦.

గీ॥ తల్లిదండ్రులతోఁ దనితలఁపుఁ దెలుప। వలెనటంచుఁ బలాచియా నాలను జూడ
సిగ్గు నో రెత్తనియదేమి సేయువాఁడ। గన్నెలాఁ బుచ్చాటువారిలుగా దెపుడు॥ ౬౧.

గీ॥ నెలిమి చేమంచి చెట్టులు దెలులును దురఁ। దగినవారని నమ్మి చెప్పఁగదల తు
నేనివికవికలాడు కేకానిపనులు। చక్కసేయఁగ నేర్తురే నిక్కముగను॥ ౬౨.

వ॥ అనివితర్కించుచు సమయంబున ౬౩.

ఆ.వె॥ మన్మథమున నెచ్చి మాటుండు వచ్చని। విటపతేటి నారి నేగ నెక్కు
బెట్టి బెట్టి పంబు నెట్టి గోలుఁగూర్చి। తిగిచియేచు మఱుక్కనఁ గఁడగెర్చి॥ ౬౪.

క॥ మరుశరములు సతిగురుదున। గిరులపువ్వుల వ్రుడదిశ నగిరి యోగముఁ బనఁగన్
బరగెన్ శ్రమజలవర్షము। కురిసెన్నిట్టూర్పు గాడ్పు గుబ్బగవిచెన్॥ ౬౫.

సీ॥ చంద్రాననకుఁ బూర్ణచంద్రాతపము మహాఘుర్ణోష్ణకరకాంతికరణిఁ దోఁచె
మృగరాజమధ్యకు మృగనాభికలితమాకలపమ్ము పసనాభిపలెను దోఁచెఁ
బల్లవాధరకు మేల్ పల్లవితేమ్మెగల్ ప్రజాంకురమ్ములవగిది దోఁచె
జలజాయతాక్షికుజ్జ్వలసూనజాలముల్ పటుసూచికాతతి భంగిఁ దోఁచెఁ
గుటిలచికురకు శుకపికాగ్ర్యటులు రుంతు। దములు గాఁదోఁచెఁ జెలులవాక్యములు వీను
లకు వసహ్యములయ్యె బాలికకు యోగ। విప్రలంభంబు వలనన వ్వేళలందు॥ ౬౬.

చ॥ చిలుకలరావముల్ నెలికిఁ జిల్కులు గాఁగ నిపించె న త్తఱిన్
మలయనగాశుగమ్ములటు మానినికొప్పెశితాశుగంబులై
లలితసుగంధచందనశరమ్ములు చూడ శరంబులయ్యెన
య్యలికులవేణికి స్మరుశరావళిఁ గాజుగ మెల్లఁదోఁపఁగన్॥ ౬౭.

వ॥ ఆసమయంబున. ౧౭.

చ॥ పిలువకమున్నె తాఁబలుకుఁ బేలతనంబునమాటలాడుచుఁ
గలఁచుచుఁగల్వరించుఁగడుఁగౌఁగిటఁజేర్చు బయల్దనంతనే।
కులుకుచునవ్వుసొమ్మసిలుఁగూరిమిచేఁదలయూఁచునల్కన।
న్వలమురిదాల్చుపైవలపువాసిగనిల్పెలతాంగివింతగన్॥ ౧౮.

గీ॥ చెలులసరదాపులసఁజూచిచెలిమిమాని। చిమ్మికొనగోటఁగన్నీరుఁదమ్మికంటి।
నేల్పుమదిఁదల్చి నేమఱు వెలఁదిమిగుల। వగలఁబొగులుచుమరుబారిఁదగిలియుండె॥ ౨౦.

క॥ లీలావతులాలీలను। బాలామణిచెందుచున్న పరితాపముఁదా।
రాలోకించుచుగములై। యాలోచనచేసిపల్కి రాసమయమునన్॥ ౨౧.

చ॥ కిసలయపాణి నేడుకనుగీరముపిల్చినఁబల్క వేమినీ।
దెసవిలసిల్లునెచ్చెలులఁదేరికనుంగొన వేలకొమ్మయీ।
పసగలగంధమీవు మెయిపాటిలఁజేయవదేమికోమలీ।
కుసుమసరమ్ములందినను గొప్పునఁగూర్పవదేమి నెచ్చెలీ॥ ౨౨.

సీ॥ సొంపొందుబత్తేటిగుంపులౌ తగుకురులింపుగాఁగొప్పుఁగావింప వేల।
నుదుటఁగస్తురిబొట్టుఁగదియించిమేననందమ్ముగాసొమ్ములుదాల్ప వేలఁ।
దళ్కుచెక్కులనుగంధముఁబూసి నెఱతావివిరిసరుల్ నేడుకఁదురుమ వేల।
కన్నుఁదమ్ములఁగాటుక నొసంగియడుగు కెందమ్ములలత్తుకఁదాల్ప వేల।
గుల్కు కపురంపుఁబల్కులుబల్క నేల। కోర్కిదీరంగనన్నంబుఁగుడువ వేల।
విడెముపుక్కిటనింపఁగావింప నేల। తెలవనీకేటికీలాటి తెలఁగుచెపుమ॥ ౨౩.

ఉ॥ కోమలియేమెనీచెలిమిఁగూడినవారముగామమాపయిన్।
ప్రేమయొకింతలేకయిటుభేదమొనర్చెద నేల నేమఱున్।
గామునిపువ్వుటమ్ములకుఁగందెఁగదేమ్మృదువైన మేనునీ।
కేమనుజేంద్రుపైనివలపింతటనైనను దెల్పవేసఖీ॥ ౨౪.

గీ॥ వెలఁదినీచనుబంతులుద్వేలమదన। తాపమునుజెందికసుగందెఁదలిరుటాకు।
కాదనన్ జాలిరంజిల్లునీదుమోవి। వేఁడినిట్టూర్పుపైసోఁకివాడెనమ్మ॥ ౨౫.

ఉ॥ పున్నమనాఁటిచందురునిబోలెడినీదుమొగంబునందులే।
వెన్నెలవంటినవ్వుకడు నేడుకమీఱఁగఁగానరాదయో।
కన్నియనీదుచెక్కులవికాసమువీడెను వెంటవెంటనే।
కన్నులనీరునిండినను కాటుకజాఱెనిదేమికోమలీ॥ ౨౬.

గీ॥ ఈవిధంబునఁజేడియలింపుమీఱఁ । బలుకరింపఁగఁగోసలపతితనూజ।
భావమునమీఱుభావజుబాధఁజెలుల । తోడసిగ్గునమెల్లనఁదోడరిపల్కె॥ ౭౭.
ఉ॥ దేవమునీంద్రుఁడిచ్చటికిఁదేజముమీఱఁగవచ్చికొల్వునన్।
భావజుతండ్రిదివ్యకథభాసిలఁదెల్పిననాఁటనుండితా।
నావిభుపైనినాదుహృదయంబునిరూఢిగనాటియున్నదిం।
కేవిధినైనవానిమదికింపుగఁజేడియలారకూర్పరే॥ ౭౮.
క॥ కన్నియలారమనోవ్యధ । పన్నుగఁదెల్పెదనుదాఁపఁబనియేమిఁకనే।
విన్నదిమొదలుగవెన్నుఁడు । కన్నులఁగట్టినవిధంబుగాఁగనుపట్టెన్॥ ౭౯.
గీ॥ హరిమనోహరరూపంబుసరసచరిత । మమితకల్యాణగుణములునప్పుడుదేవ।
మౌనితెల్పినవిధమెల్లమదినినాటి । మఱపురాదేమిసేయుదుమగువలార॥ ౮౦.
గీ॥ చిన్ననాఁటనుండిచెలఁగియేనొనరించు । నేస్తమెపుడుదలంచినేర్పుమీఱ।
నాదుకోర్కెదీర్చినన్నుపాలింపరే । మీకృతంబుమఱువమెలఁతలార॥ ౮౧.
క॥ అనిపల్కెనాఁతిమఱువే । దనచేఁబొగలుచునుమిగులఁదల్లడపడె న।
వ్వనితలుగముల్లైమానినిఁ । గనుఁగొనియారీతిహితముగాఁబల్కిరొగిన్॥ ౮౨.
క॥ నీవెన్నఁడైనఁబన్నుగ । నావెన్నునిమున్నుకన్నులారఁగఁగంటే।
నీవింతవగలఁబొగిలెద । వీవింతలున్నపతివిన్నేమనునొసుమీ॥ ౮౩.
క॥ పాయనుబరితాపంబును । పాయముఁజింతింపవమ్మపణఁతులకెపుడున్।
బాయముపరికింపఁగనస । పాయముకాదమ్మకొమ్మబంగరుబొమ్మా॥ ౮౪.
గీ॥ బోటిరోనీవుపెద్దలచాటుదాన । వాటపాటలుమానియానాఁటికిటుల।
హాటకాంబరుపైబుద్ధినాటఁజేయ । సాటివారలునగరెయోపాటలోష్ఠి॥ ౮౫.
వ॥ ఇవ్విధంబునఁ బల్కునెపనకాంతారత్నంబు రతికాంతజనకస్మరణసంజాత వేదనాతిరేకచలితస్వాంతయైకుసుమకోదండనిష్యందామందమరందబిందుసందోహానందితమిళిందశింజినీమంజుఝుంకారటంకారసంకలితకందర్పశరాసారంబువలన నరుంతుద శుకపికశారికానికరారావంబువలన నప్పల్లవాధర డిల్లఁబోయియున్న సమయంబునఁ జెలులన్నెలఁతం గనుంగొని దురంతచింతాక్రాంతయై యుపవనాంతరసంచారంబువలన సంతాపంబు విశ్రాంతింజెందునని భ్రాంతింబొందించి బలాత్కారంబున నయ్యింతిం దోడ్కొని యారామంబునకుంజని యచ్చట హంసకారండవ చక్రవాకాది విహగకూజితాక్రాంతవికచకమలకల్హారపరిమళ ఘుమఘుమితశీతల సలిలపూరితసరస్సీరవిరాజమానసుధామయ సౌధపరిసరంబునవిచికలనిచయమంజుకుంజాయతవితానంబుదిగువ శశికాంతమణికీలితవిదర్ది కోపరిభాగంబునఁ గిసలయవిరచితశయ్యపై నక్కోమలినునిచి నెలరాల గిన్నెలచలువలూరు

పన్నీటమెలందిన కలపమ్ముపలుదగుబ్బల నల్లన నలఁదుచు, నలరుననఁటులవలన జాఱిన కప్పు
రంపు రజంబుపయిం జల్లుచు, సరసపరిమళసుమసముదయాన్విత వ్యజనంబులఁ జల్లగా
విసరుచు, లలితశైత్యోపచారంబులు నేర్పుమీఱ సలుపుచున్న సమయంబున. ౮౬.

క॥ మానస రాహతి నొగిలిన । చాన వెతల్ గానలేక జాతినపగిదిన్ ।
భానుఁడు గ్రుంకెను సపయుల్ । మానవతీపరిభవంబు మహిఁ జూతురొకో॥ ౮౭.

వ॥ అప్పుడు. ౮౮.

గీ॥ ద్యుమణిరథనేమిహరిఖురోద్ధూతచరమ । శైలగైరికరేణువుల్ పదలుగప్పె ।
ననఁగఁ బడమరఁ బల్మరాగాతిశాయి । యంబరంబైన సాంధ్యరాగంబు వ్రెడమె॥ ౮౯.

గీ॥ వెలఁదిరొమ్ములందు విరహాగ్ని విపులధూమ । మనరెనిట్టూర్పులనసంగ నమరెఁ దమము ।
కణఁగి యొగసిన విస్ఫులింగములకరణి । మెఱచు తారకలంతసంతతటనుదోఁచె॥ ౯౦.

ఉ॥ మారుఁడు పూలకోలలను మాటికిమాటికి నేయసాగినన్ ।
పారకకన్నుఁ దమ్మితరిపాంతిని గ్రుంచుననం మదోద్ధుగా ।
నీరజవైరి పాల్చికడు నింగిఁ జెలంగి సతీవిలాపముల్ ।
గూరిమిఁ గాంచిన వ్వెనన్ గ్రొన్నెలవెన్నెలనించెన త్తఱిన్ ॥ ౯౧.

క॥ చెలియెడఁ బొల్చినవిరహా । నలమనుచెలువుని విలోకనము చేయుటకై ।
నెలరేఁగివచ్చెనోయన । మలయానిలుఁ డలరుఁ బొదలమరువునఁ బీచెన్॥ ౯౨.

ఉ॥ అంతఁగొఱంతలేక జగమంతయు వెన్నెలనిండియుండఁగా ।
వింతగఁ జల్వతెమ్మెరలు వీవఁగఁ గోకిలకీరశారికల్ ।
పంతమెలర్పఁగా నమరుపప్లులు ఝుమ్మని మ్రోయుచుండఁగాఁ ।
గంతుఁడు చిల్కతేజి సుముకార్ముకముం ధరియించి నెమ్మదిన్॥ ౯౩.

గీ॥ గండుతుమ్మెదగొనయంబు మెండుమీఱఁ । బెట్టికట్టల్కగోలలఁ బెట్టి దుముగ ।
దిగిచి చేకోలఁ దిమురుండుమగువచన్నుఁ । గనదుమనేసి డాసిసఁగలికియులికి॥ ౯౪.

గీ॥ కమ్మవిలుకాని నెఱపుప్పవట్టమ్ములెడను । గ్రమ్ముకొనిచిమ్మగను గొమ్మ సొమ్మసిలుచు ।
మూర్ఛనొందినఁగనుఁగొని ముదితలపుడు । నేపతోఁ జకయిఁకకర్జమే రియనుచు ॥ ౯౫.

వ॥ ఇత్తెఱంగునఁ జింతాక్రాంతలై యవ్వలంతులు కంతుంగొలుపకున్న నిన్నెలంతకు సంతా
పంబు విశ్రాంతి నొందదని తలంచుచు వెండియు. ౯౬.

సీ॥ గంధంబుపన్నీటఁ గలిపియంతటనల్కి చెఱకుకంబంబులు చెలువుమీఱ ।
విరిజాజిగొజ్జంగివిరులు పందిలివైచి క్రొంపు ముగ్గులగ్గలికఁ బెట్టి ।
పరువంపుఁబూలతో మరుసంపుఁదడిగట్టి పాలుపైసవగగుల్క చలువజగతి ।
పైనఁ గెందమ్మిదప్పరము వన్నెనమర్చి యగరుధూపములిచ్చి మృగమదమున ।

మదనురతియుఁ గ్తునిఁగఁ జేసియెదుటమెట్ట । తామరపుగద్దెపై నిల్పి తరుణు లెలమి।
గంధమాల్యాక్షతలు పూజగా నొసంగి । యొప్పుగా నుపహారమ్ములొసఁగి యపుడు॥ ౯౭.

క॥ పుట్టితివించివికడుపునఁ । బట్టితివిసుమాయుధంబుఁ బ్రమథాధిపునిన్ ।
గొట్టితివి యశిముజగమునఁ । జుట్టితివిసురిల్ నుతింపసాంపునమదనా॥ ౯౮.

గీ॥ శంకరవిరించిహరులు నిశ్శంకముగను । జంపలాక్షీదృగంచలచలితమాన।
సాంచితులుగా రెనీదుమాహాత్మ్యమునను । బంచశరమారిచిల్కు బాబావజీర॥ ౯౯.

గీ॥ నందురుఁడు మేనమామ వసంతిమలయు । మారుతంబులు మిత్రులుమాతలక్ష్మి।
తండ్రి హరిగాననీకీవిధమున మేము । సోదరులమయ్యు మముదయఁ జూడవయ్య॥ ౧౦౦.

వ॥ ఇత్తెఱంగున వినుతించుచుఁ గంతునివలన నావంతైన సంతసంబుచేకూనమికి నవ్వెలంతులు వింతనొందుచు నవ్వసంతసఖు సపరివారంబుగా నుద్దేశించి మఱియు నిట్లనిరి. ౧౦౧.

సీ॥ అందమాయేచుటమందమాయతమామిళిందమాపున్నమచందమామ।
వైరమామాతోమయూరమావాచాలకీరమాతిగునెనీమేరమాన।
కోపమాలేకమాపాపమాహరభృత్యలాపమామీకుఁబలాపమాన।
వింతమాచెలితోడఁ బంతమాతగునావసంతిమా కరుణార్ద్రచింతమాన।
మదనసుపతులచెంతనాకదనగరిమ । పదరపురపనిశరములబొదవితయయొ।
మదనగోపాలుఁగవఁగూడిముదితనీదు । మదమణంగించుఁబాళునెమ్మదిఁజెలంగి॥ ౧౦౨.

గీ॥ పాలమున్నీటిలోపలబాపబాగ్ని । కరణిజగదీశుకడుపునఁబరిఢవిల్లి।
మగిడిహరుకంటిమంటలమండిపడియుఁ । బఁతులనలంచెదవునీవు పంచబాణ॥ ౧౦౩.

ఉ॥ తియ్యనివిల్లుఁ గాల్చికడుతేనియఁలీనెడుపువ్వుటమ్ములన్ ।
జయ్యనఁ బూనిమేటిబలశాలివజీరుఁడనంచుఁ జిల్కపై।
నెయ్యము మీఱ నుల్లసిలు నీమనమెంతయుఁ గ్రూరమయ్యెనీ।
కయ్యమునన్ విపాగఫలకల్పనఁ జేసైతివి మాడ మన్మథా॥ ౧౦౪.

గీ॥ మంచివాఁడవటంచుఁ బ్రపంచమునను । నిన్నుఁ గొల్చెదరింతులు నేర్పులేక।
తేనెబూసినతరవారితీక్ష్ణధార । కరణివిలసిల్లు నీచిత్తసరణిమదన॥ ౧౦౫.

గీ॥ శేరెమా చెలిసాటిచెల్లెండ్రు నీకు । నింతడయశాలియే లెదవేలనయయొ।
సోదరీగేహశోషణసోద్యముగను । జేయునీకిదిచిత్రంబెశీతకిరణ॥ ౧౦౬.

క॥ పన్నగమునిన్నుఁ గఱచినఁ । బన్నుగఁ బ్రతికిసవిధంబుపరికింపఁగనా।
పన్నసతీదుష్కృతమని । పన్నగపతినైనఁ గేలఁ బట్టెదఁ బవనా॥ ౧౦౭.

గీ॥ పాలుఁబోసి త్రాఁచుపాములఁ బెంచిన । పగిదిమిమ్మునిలిపి పంజరములఁ।
బెంచినందులకిటు వంచింపఁదగునశా । రికలఁగూడి హంసశుకములార॥ ౧౦౮.

ఉ॥ నల్లనివాఁడవైయిటులచానలనేఁచెదవేలపాండ్రదనీ।
వల్లనవీవమేనుమలయానిలతోఁపము నొందెదేఁగీరమా।
మెల్లననీవుగూయఁజెలిమిక్కిలిసొక్కనుజూడఁగారతీ।
వల్లభుతోడఁజేయుసహవాసమునన్ ఖలులైతిరక్కటా॥ ౧౦౯.

వ॥ అని కందర్పచంద్ర మందమారుతమిళింద శుకపికశారికాదుల నిందించి యమ్మందయానలు మగిడి మగువనుద్దేశించి యిట్లనిరి. ౧౧౦.

చ॥ అలసుఁడుదక్షిణానిలుఁడనంగుఁడు రాగుమయూరకోకిలల్।
చిలుకలుపుట్టగుడ్డు మధుసేనప్రబమత్తములాద్విరేఫముల్।
చలువలఁ జేఁడునిష్కళుఁడుజాలవసంతుఁడుమీఁఱుఁగాన నా।
కులతనువీరికైయడలికొమ్మమనోవ్యథఁజెందుటొప్పునే॥ ౧౧౧.

వ॥ అని సతురగవచనంబులఁ బలుకుచున్న సమయంబున. ౧౧౨.

గీ॥ అరుణకిరణుఁడుపద్మినీవరుణమునకు । వచ్చునేఁగాలమనియెడుబాణకారి।
తాఁగకామంగలము నేయఁదనరెననఁగఁ । జక్కఁగాఁదూర్పునను వేగుఁజుక్కపొడమె॥ ౧౧౩.

గీ॥ అత్తటివిరాళి నొందునయ్యతివవెతలఁ । గాంచితనప్రేయసి ప్రతీచికంతుబాధ।
నిక్కరణిఁజెందునని తోఁచి వెక్కసముగ । నస్తగిరిచాటునకు నేగెనమృతకరుఁడు॥ ౧౧౪.

చ॥ కలువలఁ జేఁడు సేయునిజకాంతినిపైనికప్రసారముల్।
బలిమినిజేసిపర్వనిభానుఁడురోషకషాయితాంగుఁడై।
యలరుచువచ్చె నోయనఁగసంబుజరాగసరాగదీధితుల్।
బలపరిపంథిదిక్కునప్రభాతమునన్ ప్రభవించెనత్తఱిన్॥ ౧౧౫.

క॥ భ్రమరావళిసరసిజనీ । రమణికిఝుంకారమిషమునరవినాథాభ్యా।
గమమునఁదెలుపునద్దూతిక । క్రమమునఁగాసారదీర్ఘికలభాసిల్లెన్॥ ౧౧౬.

క॥ చక్కవలుగతికిడాసెను । తెక్కలగమిమిసిమిమూనె తేఁపులుఁగులకున్।
మక్కువలుఁవాసెఁజీకటి । దిక్కులకుందూసెఁదొగలుతెలివిన్బాసెన్॥ ౧౧౭.

ఉ॥ భానుఁడుపూర్వభూధరముపైవిలసిల్లఁగఁదన్మయూఖముల్।
మానవతీకచాగ్రకుచమండలకర్ణకరాంతరంబులన్।
మానుగహల్లకస్వదనమంజులకుంకుమపంకపల్లవ।
శ్రీనలినాయితంబులయి చెన్నలరారుచునుండెనత్తఱిన్॥ ౧౧౮.

వ॥ అప్పుడు. ౧౧౯.

గీ॥ చెలులు సత్యను మేల్కొల్పి తలిరుఁజొంప । ములఁగుసుమములఁదద్దయుఁబొలుపుమీఱు।
పొదలనడుమనుమెల్లనబోటితోడి । కొనుచుఁజనుసెడనిల్చిరకొల్లలనుచెంత॥ ౧౨౦.

వ॥ అంతట. ౧౨౧.

గీ॥ సరససారసమైనయూసరసిసరస । మెలఁతనత్తన్వి నిలిపిన మేనిసెగను।
నీండ్లుసలసలమనికాఁగ నీరజములు । స్రుక్కె నచ్చటిమధుపమ్ము లెక్కెదిశల॥ ౧౨౨.

వ॥ ఇవ్విధంబున నెన్నరాని మనోజపరితాపమ్మునఁ బొగలుచుఁ దిరుగుచున్న నయ్యింతికిఁ బడంతులు శ్రమోపశాంతికరోపచారంబులు సలుపుచు మోహాగస సరసవచనంబుల నూరడించుచున్న సమయంబున. ౧౨౩.

సీ॥ ద్వారకాపురవరోద్యానవాటికదివ్యకమలకల్హారాదికలితమైన।
కాసారముల నిత్యవాసియైనమరాళరాజంబు దనరమ్యరమణితోడ।
సరసంబుగా మానససరంబు మొదలైనకొలఁకుల విహరించి కోర్కిమీఱ।
మరలివచ్చిన పుడాసరసీవరంబున వాలి వారిజగంధవాసితంబుఁ।
బ్రోలివిశ్రాంతి నొందిసరోజనాళ । ములు నిజప్రియురాలితో సలలితముగ।
ననుభవించుచునచ్చటి నతిశయములు । గనియు విహరించుచుండెఁ గౌతుకమున॥ ౧౨౪.

వ॥ ఆసమయంబున. ౧౨౫.

సీ॥ మరులునున్నగదువ్వి కొప్పుఁ బెట్టక పూలసరములు సడలించి సరభసమున।
శ్రమవారిశీకరసందోహకలితమై వాడిన నెమ్మోము వంచి వగల।
చెక్కుటఁ జేయిఁ జేర్చి చిన్నఁబోయి మనోజవేదన నొందుచు వెచ్చనైన।
నిట్టూర్పు వేమఱు నిగుడించి నెచ్చెలుల్ ప్రొడియుచితోపచారములను।
మనసుగొలుపక దైవమాయనుచుఁ గన్ను । దమ్మిగవనీరుఁ గొనగోటఁ జిమ్ముకొనుచు।
మారుఁడను బోయవలలోనఁ జేరియున్న । మృగియనాఁ దల్లడిల్లు నమ్మగువఁ గాంచి॥ ౧౨౬.

వ॥ ఇత్తెఱంగున ననంగవేదనను మెలంగుచున్న నక్కురంగనయనం గాంచి మరాళాంగన మనంబునఁ గటకటంబడి తనవిభునితో నిట్లనియె. ౧౨౭

క॥ అక్కటయీవనితామణి । చక్కఁదనమున మనము తిరుగుజగమందు నమీ।
రెక్కడ నేనియుఁ గంటిరె । మక్కువ నీరంగఁ జూడ మనసై చెలఁగున్॥ ౧౨౮.

క॥ కిన్నరలలనామణియో । కొన్నన విలుకాని ముద్దుగుమ్మయొ మతియున్।
బన్నగరమణియొ నగపతి । కన్నెయొ యెన్నంగఁ గమలగర్భునివశమే॥ ౧౨౯.

వ॥ అయినను. ౧౩౦.

క॥ నీరజనాభుని కరుణన్ । మీరలెఱుంగని దికలదె మేదినిలోనీ।
చారుతరగాత్రి విపులవి । చారము నొందుటకు నేమిసంగతి కనుఁడీ॥ ౧౩౧.

చ॥ అనినమరాళరాజము నిజాంగనతో నిటు పల్కెఁ గల్కిరో।
వినుమిది నగ్నజిద్విభుని విశ్రుతనిష్కుటసీమ మాపనీ।

వనితన్నృపాలపుత్రి మఱుబాధలఁ జెందినరీతిఁ దోఁచునీ।
వనరుహనేత్ర తలంగనినవానిగి వీరలనర్యఁ జూచినన్ ॥ ౧౩౨.

వ॥ అనిన హంసాంగన యిట్లనియె. ౧౩౩.

గీ॥ లలితకోమలపల్లవకలితమైన । పువ్వుఁదీఁగ వాడిగినయీపువ్వుఁబోణి।
మేనువిరహానలంబున గ్లానిఁజెంద । నకట దైవమా జేయుమానా జనకైన॥ ౧౩౪.

వ॥ అని వెండియు. ౧౩౫.

క॥ ఈకాంతామణిమదిలో । నేకాంతుని పైని మోహమిడి పొగిలునొ నే।
నేకాంతంబునఁ దెలిసెద । నీకాంతలవలన ననుచు నేఁగెనచటికిన్॥ ౧౩౬.

క॥ కలహంసాక్షి వెరటయా । కలవాణులనెంత కేగి కలరివములను।
క్కలకంఠివార్త నడిగినఁ । గలకలవాక్కులను దెలుపఁగఁ గిరివెలియల్ ౧౩౭.

సీ॥ వినవమ్మ రాయంచ వెలఁదిరో యీకొమ్మ కోసలధరణీశు కూర్మిబిడ్డ।
సత్యయనెడి పేర సతులలోఁ జెలువొంది సౌందర్యమునకబ్ది సతినిమించి।
తనరు నందనఁ గాంచి తండ్రి యీజగమందుఁ దగినయల్లునిఁ జూడఁదలఁచునంతఁ।
దనదు మందిరు రానదిత నేడుగిబ్బలు వెలయంగ నెవ్వండు వీనిఁ బొడవి।
పట్టికట్టునొ వానికే పడఁతి నిత్తు । నని ప్రతిజ్ఞ నొనర్చిన వెనుక నొక్క।
నాఁడు నరపతి చెలులతో వేడుకలర । సంతిపురిఁ గొల్వుదీర్చునయ్యవసరమున॥ ౧౩౮.

గీ॥ నారదుఁడువచ్చి నీరజనాభుకథలఁ । దెలిపెనవివిన్న గోలెని త్రైలవమిగుల।
నతనుతాపమ్మునందినులతిక ప్రసుకృఁ । జేయుచున్నది మేమేమి సేయఁగలము ౧౩౯.

ఉ॥ నెన్నుఁడు మాపురంబునకు నేడుక మీఱఁగ వచ్చియున్నఁడో।
సన్నుగఁ బంతగించి నృపభర్మకరంబులఁ గట్టియున్నఁడో।
కన్నియకోర్కె దీరనలకౌస్తుభధారి నిగూఢుఁడున్నఁడో।
కన్నులకర్వుదీరనిఁక గౌతుక మేమికఁ గాంచుటున్నఁడో ౧౪౦.

క॥ అని చెలులు చెప్పసత్యం । గనుగొని రాయంచ చానకరుణన్ బలికెన్।
వినవమ్మ నీదు కోరికెఁ । దనరఁగ నేఁదీర్ప నేస్తుఁడిఁక త్రాముకొమ్మా॥ ౧౪౧.

వ॥ అది యెట్లంటేని. ౧౪౨.

ఉ॥ వనజదళాయతాక్షి వినువారక ద్వారకవాసభూషమా।
కనిశమునందనందనుని యందలమేముధరాతలంబునన్।
పనరువిచిత్రముల్ గనిముదంబునవచ్చుచు వచ్చె మీఱనీ।
వనమున నిన్నుఁజూచితిమి వానికి నీకథ వింటి మంతయున్॥ ౧౪౩.

క॥ ఓచెలినీచక్కఁదనం । బీచక్కరవింటివానియొగుపుగ నడిమిన్ ।
ఆచుక్కలదొరపోడిమి । నాచక్రధరునకుఁ దెల్పియనువుగఁ దెత్తున్ ॥ ౧౪౪.

క॥ కనవమ్మనన్నుఁ గన్నుల । వినవమ్మానాదుమనవి వేడుక మీఱన్ ।
మనవమ్మకొమ్మనెమ్మదిఁ । జనవమ్మాసౌధమునకుఁ జక్కఁగ బొమ్మా ॥ ౧౪౫.

వ॥ అనిపలుకుచున్న నమ్మరాళాంగన పలుకులు చెవులకుఁ గప్పురంపుఁబలుకులై గులుకు నక్కలికి చెలికుపిలుకానిములుకులవలననులుకక రాయంచకలికినుద్దేశించియిట్లనియె. ౧౪౬.

గీ॥ ప్రాణదానంబుకన్నను బ్రబలమైన । దానమిటలేదటందురుధన్యులకట ।
నందనందనుఁదోడ్తెచ్చియందముగను । నన్నుబ్రతికింపుముమరాళసన్నుతాంగి ౧౪౭.

గీ॥ వెన్నుఁడిటకునచ్చి వేడ్కనీశుల్కంబు । నిర్వహించిమించి నేర్పుమీఱ ।
నన్నుఁగౌఁగలించినావెతఁదీర్చునా । బమ్మవారుపంపు పట్టి గంధి॥ ౧౪౮.

వ॥ అనిపలికి బాష్పపూరితనేత్రయైన నయ్యింతిం గాంచి హంసాంగన యిట్లనియె. ౧౪౯.

క॥ మాటికిమాటికిమఱినా । మాటలువినిపచ్చివృషభమణులఁదిగిచిము ।
మ్మాటికిబంధించినవల । మాటునమ్మృగములనుబట్టుమాడ్కిం జెలియా ॥ ౧౫౦.

చ॥ కలికిరొమేరమీఱుమరుకమ్మనితేనియలూరుల్కుముల్కులన్ ।
చిలుకలగుల్కుపల్కులశశిద్యుతికాకలగాలిధాకలన్ ।
దలఁకకుమమ్మనిన్నుహరితెద్దయుఁగౌఁగిటఁజేర్చునమ్మనా ।
పలుకునిజమ్ముకొమ్మరొశుభమ్మొనఁగూడుననమ్ము నెమ్మదిన్ ॥ ౧౫౧.

వ॥ ఇవ్విధంబున నమ్మధురాధరనూరడించి యమ్మరాళమిథునంబు ఖేచరమార్గంబున ద్వారకానగరంబునకుంజనియె. అంతట సత్యయుఁజెలులంగూడి మరాళీవచనంబులఁగించి దాగితధృతియై సౌధాంతరంబునకుంజని చిత్తంబు కాంచనాంబరాయత్తంబుగావున జిత్తజవేదనాక్రాంతయైయున్నకూఁతుంగని తల్లిదండ్రులు విషాదపరిపూర్యమానహృదయులై యిదియేమని తొయ్యలులనడిగిన నచ్చెలియలధీరచిత్తలై తద్వృత్తాంతంబంతయునుడివిన నారాజమహిషి యొయ్యనఁ దనయనుద్దేశించి యిట్లనియె. ౧౫౨.

గీ॥ అందరానిపండ్లకాసించుతెలియని । వారపగదిఁగంసవైరికొఱకుఁ ।
జింతనొందియిటులుకంతువేదనఁజెంద । నాయమాటవినీకునలిననేత్ర ౧౫౩.

వ॥ అనుతల్లిపలుకులకు నప్పల్లవాధరడిల్లఁబోయిన నవ్వసుమతీ వల్లభుఁడుగాంచి యిట్లనియె.

గీ॥ తల్లినీహృదయంబంతదల్లడిల్ల । నేటికమ్మమురాంతకుండిటకువచ్చి ।
ముదముమీఱస్వయంవరముననునిన్నుఁ । బెండ్లియాడువిధంబు నేర్పేమఁదలఁతు ॥ ౧౫౫.

క॥ ఈవిధమునఁగోసలధర । ణీవల్లభుఁడూరడించి నేర్పునఁగూఁతున్ ।
శ్రీవిభుసందర్శనమును । భావింపుచునుండెజనకపరిబృఢుపగిదిన్ ॥ ౧౫౬.

వ॥ అంత. ౧౫౭.

గీ॥ రాజహంసలు ద్వారకా రాజధానిఁ । జేరి వగ మీఱి మురవైరి చెన్నుమీఱు।
నిష్కుటాభ్యంతరాంచిత పుష్కరిణుల । నిండు వేడ్క విహరించుచుండెనంత॥ ౧౫౮.

క॥ అప్పుడు గ్రీష్మసమాగమ । ముప్పెను జగమందు నెండలుప్పతిలంగా।
నప్పతిదిగ్వాతంబులు । గుప్పన వీవంగ నగ్నికులు తల్లడిలన్॥ ౧౫౯.

వ॥ మఱియును. ౧౬౦.

ఉ॥ స్నానములయ్యె యామినులనూనములయ్యెఁ బగళ్లు తాపసం।
ధానములయ్యె నెండలతి దారుణశీలములయ్యె గాడుపుల్।
గ్లానములయ్యె జంతువులు మల్లెలు జాజులు కొల్లలయ్యెను।
ద్యానములన్ బ్రహాంచితములయ్యెను రాజపథంబుల త్తఱిన్ ౧౬౧.

క॥ బాడబవహ్ని జ్వాలల । వేఁడిమి చేజడత నొంది వేసవితఱినిన్।
గాడినియుపరపయోనిధి । వీడి సనిట్టూర్పులనఁగ వెలసెన్ గాడ్పుల్। ౧౬౨.

క॥ బలిమిని బశ్చిమవాతం । బులకు నెదుకోఁగనుచుఁజనెడి ప్రొద్దుహయంబుల్।
అలసట చేనల్లనఁజన । నలసములై యహములవారె నాసమయమునన్॥ ౧౬౩.

చ॥ సిరిసరిణంబులోత్తఁగ నుసింసువులింపుగ జోలఁబాడఁగా।
ఎనుసను వేదముల్ విభవవర్ణన సేయఁగ నేత్రపాఁటులున్।
బరుపడి సద్దుసద్దను చుభాసిలుచుండఁగ శార్ఙ్గిఁ క్షీరసా।
గరహిత శేషతల్పమునఁ గామ్యమునన్ బవళించెన త్తఱిన్॥ ౧౬౪.

వ॥ వెండియు. ౧౬౫.

చ॥ కులుకుచుఁ జల్వపందిరులఁ గొమ్మలు పాంథులకున్ బ్రియంబుగా।
విలసదుశీరవాసనల విశ్రుతశీతలతోయధారలన్।
సలికుచ నాగరాలవణసారమనోహరగోరసంబులన్।
సలలితశర్కరాంబువుల సౌఖ్యముఁజేయుచునుందు రెప్పుడున్॥ ౧౬౬.

వ॥ అట్టిసమయంబున. ౧౬౭.

ఉ॥ సారసకేళులన్ గులుకు సన్నపుఁజేలములన్ మనోజ్ఞపా।
టీరజలంబులన్ రుచిఘటించు సుభోజ్యములన్ విడెమ్ములన్।
సారసరమ్యపేయముల సారసశయ్యల సాంద్రచంద్రికా।
సారములన్ బ్రియంబెసఁగ శౌరి సుఖించుచునుండె నయ్యెడన్॥ ౧౬౮.

వ॥ ఇవ్విధంబున భీష్మంబైన గ్రీష్మంబున విలసిల్లుచు వెండియు. ౧౬౯.

సీ॥ నందనందనుఁడొక్కనాఁడు కన్వడిఁగూడియా రామవిహారణంబాచరించి।
కాసారకేళిసౌఖ్యంబుగాఁగావించి వివలి పెంపుఁబచ్చనివలువఁదాల్చి।
నుదుటఁగస్తురిబొట్టుఁగదియించి నెమ్మేనఁబన్నీరుపాటీరపంకమలఁది।
విరిజాజిగొజ్జంగివిరులపందిరులచేమరువంపుదళ్లిచే నెఱపువిరాలు।
పారిజాతమహీరుహపరిసరమున । రత్నకాంతులవిలసిల్లురమ్యవేది।
నేదికోపరితలమునసాదరమున । నలరుచుండెనుఖాసీనుఁడగుచుఁబేర్మి॥ ౧౭౦.

క॥ సిరిధరుఁడునరునితోసా । దరముగఁబరిహాసములనుదినరారుచునుం।
దరవదనేంమాద్యత్కృతి । దరినుండి కనెలువవిరాజఁదత్సమయమునన్॥ ౧౭౧.

క। ఆరాజహంసి మెల్లన । శ్రీరాజీవాయతాక్షుచెంతకుఁజనిలక్ష్మీ।
రాజమానవిజయము । పేరాజయటంచుఁబల్కి యవనతతను నై॥ ౧౭౨.

ససమయూరివృత్తము.

పన్నగశయానపనపట్టణములెల్లన్ । బన్నుగఁగనుంగొనుచువచ్చితెడిలీలన్।
గన్నఁగవచిల్లగనుగన్నవిధమెల్లన్ । విన్నపముసేయుమిము నేఁడిదననుజ్ఞన్॥ ౧౭౩.

వ. అని రాయంచమించుబోణి విన్నవించిన వెన్నుండు సంతసించుచు నెండియు. ౧౭౪.

క. రమ్మనిహంసాంగననుగ । రిమ్మున మైనిమిరిసాదరమ్ముగఁగనితో।
రమ్ముగఁదెల్పుమనఁగనుగ । సమ్మహారితోడనమ్మురాళిమురల్కెన్॥ ౧౭౫.

మత్తకోకిల॥ దేవదేవపగంబునంవొగిఁదేజరిల్లువినోదముల్।
భావముల్లసిలంగఁజూచుచుభాసురంబుగఁగోసల।
క్ష్మావిభుపమహావనంబుససంచరించుచునొక్కచో।
భావజాతుగసమ్మితాంగనిభామనొక్కతెఁగాంచితిన్॥ ౧౭౬.

వ. ఆచెలియచెలువము వేలువహోరకైనఁదలుపనలవిగాదైనను నాతెలిసినవిధంబునవర్ణించెద వినుము. ౧౭౭.

క. నీలమ్ములులలితాంబుజ । నీలమ్ములు నెలఁతకురులునిరుపమచిమారీ।
వాలమ్ములుమరున్నైదువ । వాలమ్ములుతలఁచిమాడనను దేవసుతా॥ ౧౭౮.

క. ఎన్నదురుహాయలుపెఱుచుగ । నెన్నదురిపెఱుఁగ రన్ పరేందువుపగిదిన్।
బన్నగబొమలుఫినుస్సు । పన్నముత్తైతనరునతికిఁబంకజనయనా॥ ౧౭౯.

క. నమ్ములుగగనమ్ములుమడ । నమ్ములు నీలాబ్జపిలనమ్ములుఘనవిా।
నమ్ములు తెఱనవిపులనయ । నమ్ములునమ్మునిజమ్మునలినదళాక్షా॥ ౧౮౦.

క॥ అక్కపలయులాఁదననుసుఁ । జెక్కులుమరునద్దములనుజెక్కులుపట్టున్।
జక్కనిసంపెఁగటెక్కుప । ముక్కనవిలసిల్లుంరా సముద్దయకుహరీ॥ ౧౮౧.

క॥ పగడాలతోడ నెపుడుం । జగడాలానరించు మోవి జగదాకారా।
మగరాలను గలుగన్నిగ । నిగరాలుగఁ జేయు నౌర నెలఁత రదనముల్॥ ౧౨.

క॥ అమ్మగువ తళుక్కు గుళుక్కను నెమ్మొగము హొయల్ వచింప నేఁదగుదు నెపాం।
దమ్ములబృందమ్ములచం । దమ్ములఁగ నియ్యపహసించు నాననమహనా॥ ౧౩.

సీ॥ కలవాణి వగగుల్కు గళదరమ్మునకు మంగళరేఖలపసంజికల్లు గాఁగ।
అసమాన మృదుబాహుబిసనాళములకును బసఁబూనికరములబ్జములు గాఁగ।
బంగారు వలిగుబ్బ బొంగరమ్ములకు నాప్తై మొనల్ ముల్కులసగిరిఁగాఁగ।
నల రారు నూగారు కలువతీఁగెకు నాభి గంభీరమైన పుష్కరిణి గాఁగ।
లలితలావణ్యలహరికి వళులు పేరుదు । లూర్మి సైకతములు గాఁగ నువిదమేని।
లతకు వయసు వసంత కాలంబు గాఁగ । దెలుపనైక్యం బెయా చెలి చెలువమహహ॥ ౧౪.

క॥ కలమవి శేషోదరముల । గలమహిమ తిరస్కరించు కౌతుకమునఁ బి।
క్కలరిమ వివరింపఁగఁ । గాక్కలరహి నిరసింపఁజాలుఁ గళికాఖంబుల్॥ ౧౫.

క॥ ఆజడ నలరెడు సోయగ । మాజిగి కెమ్మోవి సొగసు నాకౌను హొయల్।
ఆజిగిబిగి చన్నవనులు । నాంజనరాల్ రతనమా దెయచ్యుతకటికెన్॥ ౧౬.

సీ॥ పగడాల జగడాల జగడాల నల్బునా నగదీవి కెమ్మోవి చిగురుఁదీవి।
అలిగుంపు బలుసొంపుఁ దులకింపు చెలువంపు నిరువంపు విరులింపు కురులపెంపు।
నెలబాలు మై మేలుగల జాలు నగఁజాలు నును సోగను మిఁటు నుదురు తీరు।
అలకుందముల చందములఁ గ్రిందుగాఁ జేయు బలువాణి గుబి పాళి చెలి నవాళి।
అద్దముల నిద్దపు నిగలు రద్దు సలుచు । నక్కువలఁ బూతక్కినను పెక్కు చెక్కు టెక్కు।
జక్కవల దక్కఁ జన మెల్లఁ జిక్కు సలుచు । నిబ్బరంబగు సిబ్బెంబు గుబ్బలరయ॥ ౧౭.

గీ॥ కలువల గుంపు చేఁగనుముకస్బ్యమలంగి జకార్ట్కంబులన్।
నళినదళంబులన్ గనులు నాసిక కాంచనసూనలక్ష్మిఁ జేఁ।
గులుకు కుచంబులన్ గుసుమగుచ్ఛములన్ బులినంబు చేఁగటిన్।
దలిరులఁ బాణిపాదములు తన్వికిఁ జేసె విధాత నేర్పునన్॥ ౧౮.

క॥ ఘనసారసఘనమాటను । ఘనసారసఘనత నొందె కామినికచముల్।
ఘనసారసహితములగుచు । ఘనసారసహితములయ్యెఁ గామినికుచముల్॥ ౧౯.

క॥ దరమాకౌను సుధాసో । దరమా కెమ్మోవి నాభి దరసుందరమా।
దరమా గళమిక కాకో । దరమా నూగారు నెన్నఁ దరమా విధికిన్॥ ౨౦.

సీ॥ మృగరాజమధ్యమ మెఱుఁగు పాలిండ్లతోఁ గరికుంభయుగము రాపెఱచియునికి।
శుకవాణి రతనంబు సొబగు బల్గు దురుతోఁ సరిపోరకరక బీజములు బెదరి।

తుహినాంశువదనకస్త్రీయితోరంబుతోఁ దమ్మిరేకులుదొమ్మిదలఁచి బెదరి।
గజరాజయానపొన్నరిమశేఁదొడలతోఁ గదళికల్ భీతిల్లికడినమనఁగ।
మరలియవిమూర్ధ నముమెంచుదెబ్బారలఁడాగె । జలములను గుంకెమిగులచంచలములయ్యె।
నారయావిరబోణియొయ్యారమెవరి । కైనవివరించిచూడజగానఁగాను। ౧౯౧.

చ॥ జలమునఁగంజముల్ నిలిచియింపకమా శ్రమవాసియైనగాం।
నలమునుండికెంజిగురుచాలతపంబొనరించికాదెయా।
నెలఁతవిశాలరమ్యమృదునేత్రనసాధ్యసామ్యమొంద।
నిశ్చలనిరామాభిరాములకసాధ్యములున్న వెముజ్జగంబులన్। ౧౯౨.

క॥ మిన్నగుమొగిమలనెలకలి । మిన్నగునగురామెఱుంగుమెయినడుమునకున్।
మిన్నగురులెన్నఁగురులెల । మిన్నగుఁగాదనఁదగుంగామీకడిళికలన్॥ ౧౯౩.

భంగ్యంతరకల్పన.

క॥ మిన్నగుమొగముననెలకలి । మిన్నగురాదానికాను మెరుగనువుపలెన్।
మిన్ననవామిన్ననవా । మిన్ననగాఁజాలనేమినెుపొ నెధరన్। ౧౯౪.

క॥ తమ్ములనెదురించునువా । దమ్ములఁగన్నాయిచెలిరదమ్ములుగనం।
దమ్ములకుఁదమ్ములకుం । దమ్ములనన్ బలుకఁగాపుసమ్మెద నెుదవున్. ౧౯౫.

చ॥ వదనముసోమఁగాంచిమదివారిజముంచుఁదలంచి తొక్కులన్।
గదలిచిమేనువంచిదుముకందమకించిమరిం విముండుటన్।
నుదురగునాసికాకనకకుట్మలముల్ వెసఁగాంచినిల్చుతు।
మ్మెదలాయనంగముంగుసలుమించెలతాంగిలలాటసీమపై। ౧౯౬.

క॥ శ్రీచతురతవీసమరున్ । శ్రీచతురతవీనులఁదుచెలువొందుకడున్।
మోచారసమమగురిమ । మోచారుశరంబుపలుకుమునితికనఁదగున్। ౧౯౭.

గీ॥ నెలఁతనిద్దంపునెమ్మోమునిండుచందు । మనకునెలనవ్వువెన్నెలమించులఁగనరఁ।
గన్నుఁగల్వలువికసించివెన్నుమీఱ । లలితకర్ణంబులను శ్రీవిలాసముమరె. ౧౯౮.

గీ॥ కలికినెమ్మేనుకొమ్మించుతళుకుకన్న । మిన్నవన్నియకలదనియెన్నఁదగును।
మరుదివాణంబుహారాయలునేమఱుఁదలంపఁ । గనకపలదళతళతళరిమనాంచు ౧౯౯.

క॥ రాయంచనుగనుఁగొనిభళి । రాయంచనునానినుందరపురయానమరే।
రాయెంపఁదగినసాగసరి । రాయంచవజీరువిత్తరపుబొమ్మలలోన్॥ ౨౦౦.

గీ॥ ఇట్టినెమ్మేనిహొయలుచేనింపుమీఱి । చెలులనడుమునఁజెలువొందిచిన్నబోయి।
సూనబాణశరాహతిసొలిమిగుల । వగలఁబొగలుచునున్నయామగువఁజేరి॥ ౨౦౧.

గీ॥ మూచినానెమ్మనంబునఁజోద్యమంది । చెలులచెంతకుఁజనివారిఁజెలిమిఁజేసి।
యీనెలంతకుఁదలిదండ్రులెవరుమనుని । యిలలఁబడుటకుఁగతమేమి తెలుపుఁడనిన॥ ౨౦౨.

వ॥ అక్కన్నియలిట్లనిరి. ౨౦౩.

క॥ ఈకాంతామణికోసల । భూకాంతునితనయ దేవముని నాథుఁడుల।
శ్రీకాంతువిధముఁదెల్పఁగ । నీకాంతునివశము నొందిదీనతఁజెందెన్॥ ౨౦౪.

వ॥ అనిపలికియమ్ముద్దియలు నీవెకడనుండునాఁడు వినిష్కుటంబునకువచ్చుటకుఁ గారణంబె య్యదియనియడిగిన స్వర్గకాననంబున నగధరుని పారిజాతపరిమళలసదుపవనంబున విహరించునాఁడు గాంధర్వనగరంబున మానససరంబునకుఁజని మరలివచ్చుచు మీవనంబుఁ జేరితినని విని యమ్మానవతీమణి నన్నుఁజేరంబిలిచి దేవాభవదీయసౌందర్యవైభవాతిశయంబుల నావలనవిని మగిడి మనోభవాకాంతియై చింతనొందు నక్కాంతారత్నంబు నేనూరడించినఁ గొంతదడవునకుం దెప్పిరిలి మీపైఁబ్రేమముప్పిరిగొన నప్పల్లవాధర మెల్లమెల్లన నిట్లనియె. ౨౦౫.

క॥ నాజననమునాకీతిర । తీజానిపరాక్రమంబు తేజముమీఱన్।
రాజీవాక్షులు తెలుపఁగ । రాజిల్లుచువింటిగాదె రాయంచచెలీ॥ ౨౦౬.

గీ॥ నందనందనుపాదారవిందములకు । మ్రొక్కినావిధమెల్లనుజక్కఁదెలిపి।
మోహజలనిధిలోఁబడిమునుఁగుచున్న । నన్నుదరిఁజేర్పరాయంచవన్నెలాఁడి॥ ౨౦౭.

వ॥ అని గద్గదగళయై నలినలోచన కొన్ని సందేశంబులు విన్నపంబుఁజేయుమనిపల్కె నవివిన నవధరింపుము నందనందన భవదీయకల్యాణగుణ సౌందర్యవైభవాతిశయంబులు విన్నదిమొదలు జగన్మోహనకరంబైన తావకరూపంబు కన్నులఁగట్టినవిధంబునఁ గనుపట్టియుండి డెందంబు భవన్నాగరవిలాసంబులయందు మిళింద్రాయమానమైయున్న దీపున్నమవెన్నెలకాకకుఁ, జలునతెమ్మెరపీకకు, శుకపికశారికాకేకిసముదయంబులధాటికు, నులుకుచున్న నాపై మయిందుపంచ గ్రత్తి సోంకుకోలలఁజెండాడుచున్నవాఁడు కావున యుష్మద్దర్శనం బహర్నిశంబుఁగోరుచున్న నానేత్రచకోరంబులకు నీదు వదనేందుమండలం బాహ్లాదకరంబుగావించి స్వీయావరపూర్వకంబుగా నామనోరథంబు సఫలంబుఁజేసి నను౦ జేకొనంగవలయును. ౨౦౮.

మ॥ కమలాలింగితమైకడుంజెలఁగునీగాత్రంబు నేత్రంబులన్।
భ్రమనీరంబాడగాంచికౌఁగిటనుసంరంభంబునంజేర్చినీ।
కమనీయాధరబింబసంభృతసుధన్ గాంక్షించికైకొన్ననీ।
సుమబాణంబులవేఁడిపోడిమియణంచున్ శూరవంశాగ్రణీ॥ ౨౦౯.

గీ॥ సదయనాదుమనవిమదినుంచివేంచేసి । వృషభములనుగట్టివేడుకలర।
నన్నుఁగౌఁగిలింపకున్నఁబ్రాణంబులు । విడుచుదాననిజమువిమలచరిత॥ ౨౧౦.

వ॥ అని కోసలరాజనందనపుత్తెంచినసందేశంబులు నారాజమరాళాంగనయు నంగజజనకునకు విన్నపంబుఁజేసియుఁ దగినయర్థంబెద్ది యదిసేయ నవధరింపుమనినఁ బుండరీకాక్షుండు వెండియు. ౨౧౧.

క॥ కన్యఁ డిపవనముఁ గాంచిన । నిన్నటి లుచునతఁడు నొగపు నేయఁపుమీఁదన్ ।
అవ్వనితామణికోరిక । నెవ్విధమున నైనఁ జేయుఁ జిదికర్గమునన్ ॥ ౨౧౨.

వ॥ మగలి మరాళాంగన యిట్లనియె. ౨౧౩.

సీ॥ గళమున శంఖము ల్నిలిపి కచ్ఛపము గ్రఘుల పైనఁ గాల్చిరుగ ।
తలముల నీలముంచి సురదములఁ గుందము నావహించి దంచి ।
ఘలమకరంబుఁ బూనివరకంజము హారంబు జముల్ల సీగనుచున్ ।
గులికెను వెరావిఁ గన్నులముకుందనినుమనిఁ జేర్చఁ జూచితే॥ ౨౧౪.

వ॥ కావున. ౨౧౫.

క॥ నవనిధులు కలిగిలసవధి । నవ తూనపయునను గెలఁగిన యమందిన యా ।
జవరాల్ రతిసముతోడను । గనగాడుటనీకెతనుగోలక మొప్పున్ । ౨౧౬.

వ॥ మఱియును. ౨౧౭.

క॥ వెలఁదులు లహలపి మొలంగుట । కలుగు రెజ యుగనుమలగ వ్యాప్తని సక్ ।
గళిశిపలు రాయయగనని । ములుగలవెగడోఁగని నిను హెరాహి గెహాని. ౨౧౮.

క॥ వెలిమిని దలి పెపవిసుగా । వెలిప న్నిని సీవినుఁ డవసిరి దెలు ప్రాపన్ ।
వలపుఁ గగములఁ బోదుఘము । బలభి స్తణిరు చిరకాయువరిము నిగయా॥ ౨౧౯.

వ॥ అను రాయంచ మించు భోణిపలు లాకర్ణించి కన్యడి భావాంబనాలోకించి సంతసించుచుఁ గాంచనాంబరుం డంతఃపురంబునకుం జని వనాంగనాంగోలుండై సుఖించుచుండెనని తెలిపినఁ బరితుష్టాంతరంగుఁడై శౌనకాదిమహామునులు శ్రీమహాత్మ తనూభవునితో నవ్వలివృత్తాంతంబుఁ దెలుపుమని యడుగుటయు. ౨౨౦.

శా॥ నానాజంతునివాసవాసవశతానందేందుభ్యన్ముఖ్యదే ।
వానీకార్చితపాదపావసలతాంతా ఘోర సద్భేదనా ।
గానికృస్త్ర శిపిహారహారివలయోపెంసత్వ సీటంగిధినా ।
పాపల్లప్రియభావభావజపహా సత్షేపిగూహోత్సవేలా. ౨౨౧

పంచచామరము॥ హిరణ్యదైత్యభేదనా సుహృద్విధాసనా మూదనా ।
మహారాజ్ఞశ్రీ భిదాదనా హహాసదృప్తంగ మోదనా ।
మహాత్ప్రతీపసావనానిగ స్వసూరినేదనా ।
స్థిరాగిరావి మోపనాబ్జుపీడ్యగన్నిషూపనా ॥ ౨౨౨.

గద్య॥ ఇది శ్రీమాడభూషికులపయోరాశిసుధాకర వేంకటాచార్యతనూభవ వైనతేయకటాక్ష లబ్ధవిఖ్యాతి విరాజమాన సంగీతసాహిత్య కవిత్వ చతుర నరసింహాచార్య ప్రణీతంబైన పల్లవీపల్లవోల్లాసంబను సత్యాపరిణయాఖ్యాన ప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

పల్లవిపల్లవోల్లాసము.

తృతీయాశ్వాసము.

క॥ శ్రీరమణీమణిశరవిధు । లోగస్థలకాంచనాంచితోజ్జ్వలమణిస
న్నాహరాజమానమంజుల । హారాద్యాభరణశోభనాంగలరమణా॥ ౧.

వ॥ అవధరింపుము మదనగోపాలచరిత్రశ్రవణసంజాతకుతూహలులగు శౌనకాదిమునీంద్రులకుం
దత్త్వఘాసీఘుసరిమళితహృదయకమలుండై సూతుండిట్లనియె, నిర్విఘ్నంబుగా నందనందను
నుండాసందడంబున నిందిరాలోలుండయ్యెను గోపలనందనాస్వయంవరోత్సవగమనకుతూ
హలాంచితాంతరంగుండైయున్న సమయంబున. ౨.

క॥ వర్షాగమముపుడమరెన్ । గర్షకులుహాలములఁబూనికడువేడ్క నూరం
కర్షణమునిగిదరాజిలె । హర్షమువిూఱంగఁగృషులపలరుచునుండన్॥ ౩.

క॥ కరమురుదుగఁదోలుకరిరల । కటకపకరములుదోఁచెగంభీరధ్వయుల
కరగర్జితములనడలిన । గురుచెడికదుృవాలుతారకలనఁగమహిన్॥ ౪.

క॥ సింహాసుఁడైకుజుఁడంబు డ సంహారుఁడెనిశ్రకుఁడెతనిసంతతితోన్
రంహామునఁద్రోయఁబడెనన । సింహార్బైనిం బగోపగణములురాలెన్॥ ౫.

సీ॥ పూర్వసమీరముల్ప్రాలుపడఁదఁగానిదెజీమూతపుంజముల్వెలఁగితోఁచె
నింద్రచాపంబుసొంపెనయంగఁగాన్పించెమెఱుపుఁదీఁగెలకాంతిమించమించె
పటుచుగాఘనగర్జితంబులువినిపించెఁజాతకవ్రాతముల్సంభ్రమించె
సృష్టికర్షకమనస్తుష్టిగావర్షించెసాగసౌన్నత్యంబుసన్నగించె
నదులుకూలంకషోదకోన్నతివహించెఁ । గేకినికరమునర్తించదగేకనాడె
మతిశయించెనుబెగ్గురులాక్రమించె । ములవఁజిగిరించెమేదినిదోలుకరించె॥ ౬.

గీ॥ పుడమిమినిప్పులురాలిగాడ్పులునిదాఘు । కాలమునవీచినవవార్షికమున మగలె
రాజ్యమువఁబజబాధించిరహినిబాధ । సత్యహీనతమరలుదుష్ప్రభులకరణి॥ ౭.

వ॥ ఆసమయంబున. ౮.

ఉ॥ వెస్సనినీరవారిములవేగమెసన్నని మునర్చియిచ్చుటన్
వెస్సనిసత్సకార్యములవేడుకమీఱఁగనాగగించుచున్

హెచ్చగుసౌధభాగములనింతులఁగొఁగిటఁ గ్రుచ్చి మెచ్చుచున్।
బచ్చడముల్ముసుంగునిడిభాసిలుచుండెను వెన్నుఁడయ్యెడన్॥ ౯.

ఉ॥ శ్రీహరిభర్మహర్మ్యములఁజెన్నలరారఁగనయ్యెడన్బయో।
వాహవినిర్గళద్గుబగుబద్ధ్వనులన్వెలుఁగొందిశైష్మిస।
మ్మోహముమీఱఁగుల్కుకుచముల్గదియించికవుంగలింపఁడా।
నాహరిణాక్షిఁగ్రైకొనెనయత్న సమాగతసౌఖ్యమొందుచున్। ౧౦.

వ॥ ఇవ్విధంబునఁ గృష్ణుండు రుక్మిణీసత్యభామాదినితంబినీమణిమనోరంజనీయచరిత్రుం డయ్యును దక్షిణనాయకుండుగావున నాగ్నజిత్తియందు డెందంబునిలిపి తదీయ సౌందర్యాతిశయంబుఁదలంచి వలచుచు నెండియు. ౧౧.

సీ॥ వగగుల్కుకార్మొగుల్వన్నియఁబ్రోవఁ బెగాంచిమగువ వేనలిహొయల్దలంచి।
తీరైన కొమ్మించుతీవచందముఁగాంచి మెలఁత మేనిక డాని మెఱుపుఁదలఁచి।
తనరారుదేవేంద్రధనువుపొందికఁగాంచిపొలఁతుకనునుసోఁగబొమలుఁదలఁచి।
సరసమైచెన్నొందుకరకసందఁగాంచి వెలఁదిసన్ననిసఫుల్వాలుపుఁదలఁచి।
చెలఁగుగేదంగిపువ్వులకలిమిఁగాంచి । తరుణి నెమ్మెయిఘుమ్మనుతావిఁదలఁచి।
మదనవశగాంతరంగుఁడైమదనగోప। బాలుఁడిట్లడినిలిరాళిఁజాలనొందె॥ ౧౨.

వ॥ మఱియును. ౧౩.

చ॥ మదవతులీయెడన్ప్రియులమంజులకేళులఁగూడియుండియున్।
మదనశిలీముఖప్రచలమానసులౌదురయోగవిప్రలం।
భదశనుజెందికోసలన్ప పాలతనూజనియీపయోదసం।
పదఁగనితాళలేకమరుబారికిసేమనితల్చుచుండెనో॥ ౧౪.

వ॥ అని వితర్కించుచుఁ గాంచనచేలుం డారాయంచనిమించుబోణినిరావించి యిట్లనియె.

క॥ నీవలరుచునలకోసల । భూపాలయాధిపునితనయఁబోడగనిదయతో।
నా వెలఁదితోడఁబెట్లను । మా వెలివావుఁ బపురతనమామ్మదురవమా॥ ౧౬.

క॥ నాపైనీవలపుఁదలఁచి । నీపైదయకిసలయింపనేర్పదలిర్పన్।
నేపైనమైచెలంగఁగ । నాపైవర్షాగమంబుతద్దయుమెఱసెన్॥ ౧౭.

వ॥ అని మఱియును. ౧౮.

క॥ వచ్చుశరదాగమంబునఁ । జెచ్చెరవృషభములఁబట్టిచిదిమెదన్పుఫులన్।
దెచ్చెదనినుఁగౌతుకమున । నచ్చెరువందగనుజదలనమరగణంబుల్॥ ౧౯.

వ॥ కావున. ౨౦.

గీ॥ అంతపర్యంతమీరతికాంతుచులుకుఁ । జిలుకులకుగాలివీకకుఁజిలుకకులుకు।

పలుకులకునుల్క వలదు నీపల్కు నిజము। గాఁగ నమ్ముము నీరజాసకమలనయన॥ ౨౧.

వ॥ ఇక్కరణి నక్కోమలికిఁ దెలియం బలికి పెను తెలుంగుల నక్కువలయనయన నూరార్చుచు, నీవక్కడ నుండుమని ప్రకృతగమనుండై నిపన నమ్మరాళాంగన తనవిభునితో రంగవిరాజి కోసలనగరంబునకుం జని విపులసౌధాంతరాళంబునఁ జెలులనడుమ మురహరునిఁదలంచి, మరుశరంబుల వెగడొంది విరహాగమనంబుఁ గోరుచున్న నచ్చెలియెదుటఁ బ్రాలినఁ జెన్నొదిఁగిన్న ఖేదసందంబున సత్యదిగ్గనలేచి హంసాంగన నెదుర్కొని, మార్గాయాసోపశాంతికరవచనరచనలఁ గుశలంబడిగి గారవించిన, నారాయంచపువ్వుబోణి కాంచనాంబరుండు వివరించిన సందేశంబు విన్నవించిన, నమ్మించుబోణి సంతసించి ఘనాగమనంబునకుఁ జాతకంబుకరణిఁ, జంద్రోదయంబునకుఁ జకోరంబుఁ బగిది, హృదయంబున నందనందను నాగమనంబుఁ గోరుచు, విరాళినొందుచు, మరాళవచనంబులమగిడి ధైర్యంబు నుందుచు విలసిల్లుచున్న సమయంబున. ౨౨.

క॥ శరదాగమము ప్రహిమరెన్। శరదాగమముఁ గనిక్రొన్ననతి చెలఁగెన్।
శరధులవలె ఘూర్ణిల్లుచు। శరదులతో రాజులవని చరులై రేకుల్॥ ౨౩.

వ॥ మఱియును. ౨౪.

క॥ నవరాత్రములందు నవా। సవరిపుమందిరములందు నవ్యావిశేషో-
త్సవములు సలుపుచు నేత్రో। త్సవములవర్తించు రిపుడు తద్దయు భక్తుల్॥ ౨౫.

ఉ॥ ఆసమయంబునన్ జలరుహాక్షుఁడు నిద్దుర మేలుకొల్పుచు
ద్భాసతితోఁ బయోజలధిమధ్యమునందు ఫణీంద్రశయ్యపై
భాసిలుచున్న గిరిశవిధిపాకరిపుప్రముఖామరోత్తముల్
వాసిగ సన్నుతించి కొలువన్విలసిల్లుచునుండె వేడుకన్॥ ౨౬.

క॥ పద్మాకరములు విలస। త్పద్మాకరతన్వహించి తనరెను వారా।
సద్మాభ్రము శుభ్రచికా। సద్మాభ్రంబై చెలంగె సరసత పులన్॥ ౨౭.

క॥ పులినములు మెల్ల మెల్లన। పొలుపుగఁ గాన్పించె నదులఁ బోలఁ దులుమరుకే-
శులఁ బ్రియులఁ గూడి పిన్నన। నలరఁగ జఘనములకరణి నాసమయమునన్॥ ౨౮.

క॥ అంబుజలోచనుఁ డాసమ। యంబునఁ గోసలతనూజపతిముదమునఁ జి-
త్తంబునఁ దలఁచికిరీటివ। తంబునఁ బరజనముతోడఁ దనరుచు వెడలెన్॥ ౨౯.

సీ॥ కాంచనమకుటసంఘటితరత్నచ్ఛాయ రవికోటికాంతిఁ దిరస్కరింపఁ
గస్తూరికాతిలకప్రభాస్యము సాంకచంద్రబింబస్ఫూర్తిఁ జౌకళింపఁ
బీతాంబరప్రభావృతశరీరద్యుతి విద్యుదంచితమేఘవిధముఁ జూప
రమణీయచందనరాగంబు పెంపొనఁ జదలసంధ్యారాగసరణిఁ దోఁప

శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గముఖభు । జంబులనలంకరింపఁగ సరసకనక।
భూషణోల్లసితాంగుఁడై గాలుపుమీఁది వేడుకలరరథస్థుఁడై వెసశౌరి। ౩౦.

వ॥ ఆసమయంబున. ౩౧.

ఉ॥ సాంకవగంధసమ్మిళితచందనలిప్తశరీరులయ్యునే।
ణాంకవరేణుదీప్తులతో స్వసమంచితులై యనూత్నులై।
రాంకవనిర్మితాస్తరణరంజితకుంజరవాహనంబులన్।
శాంకవమిత్రమార్గ్యులులు పల్లున నేగిరశౌరియుండుటన్॥ ౩౨.

వ॥ మఱియును. ౩౩.

క॥ వంగద్వక్త్రతలసితతతు । రంగములునెక్కి వృష్ణిగత్వంబులసా।
రంగవహాహగదివనచిర । రంగలరఁగ శౌరికిరుగెలంకుల వేడ్కన్॥ ౩౪.

క॥ రథములు వివిధగతులసా । రథులు నడుచరివృలనలెఁజెలఁగి భోజమహా।
రథికులు హరితోడ మనో । రథములు విలసిల్లనిరిరహిమీఱంగన్॥ ౩౫.

క॥ హేతిశరాసనములుగలి । గాతిశయాయుధములను గాదులవలెవి।
ఖ్యాతపరాక్రములై నవ । జాతిపరులనరిగిరప్పుడు శార్ఙ్గినితోడన్। ౩౬.

వ॥ వెండియు. ౩౭.

ఉ॥ మంగళతూర్యనాదములు మంగళమర్దలభూరిభేరికా।
రంగవమేఘరావముతునం మతంగరథాంగభ్రసనా।
వంగఘటానుషంగసతురంగబలోద్ధవపాంసుపటిక్కులం।
రంగదజెలంగి పొంగితనరంగ సురలోకమందిరపంక్తిన్॥ ౩౮.

గీ॥ తురగఖురఘట్టనోద్ధూతధూళిమింట । నంటివారణబలనిర్గతమ్ము గాఁగ।
ధారలను శాంతి నొందఁగ జావారి । చన్నమీఱు ముదంబునియ్యసంపన్నుఁడగుచు॥ ౩౯.

వ॥ అప్పుడు. ౪౦.

క॥ అర్జునుఁడు గాండీవముఁగొని । యార్జవమునఁగృష్ణువెనుక సరి సరసుఁడై।
గర్జితధనువ్రలసమరుదుఁ । బర్జన్యుఁడిం ద్రుఁడగు గార్భ్యకరఁగిన భంగిన్॥ ౪౧.

వ॥ ఇత్తెఱంగున రథాంగధరుండు నాయకానీతంబైన సైన్యసుగ్రీవమేఘపుష్పబలాహకంబులను తురంగంబుల పంబు మీఱు రథంబున నారోహణంబు చేసి చతురంగసైన్యంబుతో నగరంబు వెడలి రాజమార్గంబునఁ జనునప్పుడు సమయంబున జవాతిశయంబున సారంగంబుల పగిది దేవమణిశుక్రప్రముఖమహావర్తంబుల సర్గణంబులకరణి హేషారవంబుల ఘూర్ణిల్లుచుఁ దనరు తురంగంబుల ఖురశిఖాసంఘట్టనసముద్ధూతమహీపరాగంబు బృంహితగర్జితాంచిత బలాహక తులితదంతావళకపోలనిర్యన్మదాంబుధారాసేచనంబున నణంగి చెలంగ,

సుధాసుధాధవళసమున్నతహర్మ్యప్రాసాదసౌధశాలాలిందవేదికావిరాజమాన వాతాయనస్థిత యువతిజనవికీర్యమాణనానావిధవిచికిలసుమనిచయంబు విచిత్రతరంగాయమానమై తేజరిల్ల, మంగళతూర్యనినదంబు భంగురభేరికాధణంధణరావంబునం గలిసి రథచక్ర ఖణఖణారావం బులవిలసిల్లి, ఘటకోటిప్రకటితాస్ఫోటితంబులవిస్తరిల్లి, వందిమాగధజయజయధ్వనుల నుల్లసిల్లుచు, దిక్కులుపిక్కటిల్ల మెల్లమెల్లన రాజపథంబుం గడచి, కాంచనరత్నకీలిత ప్రాకారంబతిక్రమించి, మీనకర్కటమకరశింశుమారగ్రాహక్రాంతంబై, తారాఫలస్ఫూ ర్తినతిశయించు గగనంబుకరణిఁ గంజిల్లి, పరిఖాయితంబైన సముద్రంబుఁ జూచుచు, శాలి ప్రసవతతులు ... కమాకులంబులైన ... జలపదజాంగలప్రదేశంబులఁ గనుంగొనుచు, దినదిన ప్రయాణంబులఁ గోసలనగరంబునకుం జనుచు, మార్గంబున విమలకమలయానయానవిలాసాం చితంబై, శైవాలపినద్ధబంధురంబై, ... ప్రకాశసమున్వితంబై, గంభీరా వర్తనాభిగభీరప్రభాజితంబై, విపులపులినప్రకాశితంబై, శోభాస్పదంబై, హల్లకాధర వికాసితంబై, మత్స్యబాహులాలితంబై, ... కమలవదనకరప్రకా శంబై, మలయసమీరసమీరితతీరకుసుమనికుంజపుంజపరాగమృదువసనవిభాసితంబై, నితంబినీరత్నంబుపగిది రాజిల్లు మాగధనదీరత్నంబు పరిసరంబుల నారికేళరసాలసాల హింతాలతాల ... మాలకృతమాలతమాలపున్నాగక్రముకకదళీవకుళకంకేళికుటజకురవక తిలకామలకపనసకురంటమందారకోవిదారప్రముఖానేకమహీరుహముల్లసితో ... శిఖరశతం బులవలన ... పరిభూతఘర్మకాంతిదీధితిరాజితంబై, మేరుధరాధరముకైవడి మెండు మీఱు ... శిఖరప్రాంతంబులఁ జమరీమృగవరాహసింహవ్యాఘ్రశరభాది మృగాకీర్ణంబై, మయూరాదివిహంగనానానాదితంబై, కర్ణనేత్రానందకరంబైన వన ముం గాంచి, యచ్చట సేనానివేశంబు చేయించి, తరుణారుణకిరణారుణిమ మరంజితరాంక వనిరక్తంబులై, కనకకలశప్రకాశాంచితంబులైన ... పటకుటీరంబులనివసించి కన్య ... వినోదంబుల నిర్వర్తిల్లుసమయంబున. ౪౨.

ఉ॥ చల్లదముల్వడిందొడిగిసంతనగాబిగియించి కాసెలం
బల్లెములుఖడ్గముల్వలుదఫాలుజముదళముల్ధరించి పెం
ఫుల్లసరోజనేత్రయదుపుంగవుసన్నిధిఁ జేరి మ్రొక్కి తా
రల్లమునంతసిల్లమ్రోయుచుల్మ్రొదుచుంబలి ... త్తటిన్॥ ౪౩.

గీ॥ పులులు నెలుఁగులు నేదుబందులును చిఱుత। పులులుపందులకదుపులుపొలుపుమీఱు।
కొమ్ముటేనుఁగుగుంపులీకోనలందుఁ। గలవు వేఁటాడవలసినఁ గమలనయన॥ ౪౪.

వ॥ కావున. ౪౫.

క॥ రమ్యతురంగము పైనిక । రమ్యటు వేంచేసి చూడు రహివీరవరా।
యమ్మున దేవనచరనిచ । యమ్ముల నెల్ల స్వధింతు మంబురుహాక్షా॥ ౪౭.

క॥ అనిచి రాలాపంబుల । ననుపమముగ భటులు వల్కి హరివినిసంక్రం।
దనతనయునితో గూడక । ఘనమృగయాలోలుడగుచు గౌతుక మొదవన్॥ ౪౮.

చ॥ మును చెవిచాయ నారసిక మూయక సీదురుమాలు గట్టి భా।
షణములు మేనదాల్చి సరసంబుగ గస్తురిబొట్టుదీర్చి నా।
కృనికలపమ్ము బూనిక టిగట్టి గటిట్టు పృథక్టిజుట్టి పా।
ర్వనివలిపెము పైనిడి నపంతునికై నడిదేగ రిల్లుచున్ ౪౯.

వ॥ వెండియును. ౪౯.

ఉ॥ బంగరుమోము పట్టియును బన్నులు కెంపులు గుల్కి ప్లమున్।
రంగ దుకంపమాల్యమునరం జిఖు నిమువజకాంతులన్।
సంగతమైన శేఖరము దక్కగ బూనిన నేగ గూత సా।
రంగము నప్పు తెల్ల నిటు రంగనుసెక్కి మురారి నేడుకన్॥ ౫౦.

గీ॥ తొలుత విలుకాండు బల్లెపుగుతులును వెనుక । నిగుడ కెలమ త్తవారణమునగ దళము।
బల్లుపాకీజరాయిలకొండుచుట్టు । వెన్నువిరాజగి వెలుగ వ్వన్నుగాంచి। ౫౧.

సీ॥ కలు దనగోళ్లను గొప్పగి రముకొంచె పృరుదోసమించిన నాలుక మిట్టయురము।
జగిరొక్క బెడవక ండ్లను గలిగి మైవంపి వెలరేగి బెబ్బులి జీడిగొంట।
పడిగంద్రడగొడ్డలి సుడిగాలి రొంగి బమించె గాడెను సారి మేయయములను।
గొప్పకన్నులు తెల్లగ్గొరి జంకకాళ్లను నల్ల నినాలుక తెల్ల బొమలు।
గల్గ నూరిణములను జలక ట్టవెరి । మొదలుగాగల జేగలు గలుపృవీరా।
నేలు వేలుగ బట్టు మువివిధశీ ప్కి । ధారిలై నేడ్కి మృగయులు దిరిగి పృథు॥ ౫౨.

గీ॥ ఫల్గును డుగాండి వమునిత భల్లములను । బూనిమదవారణము పైని మోదమలర।
నల్ల సిల్లు మవనమృగయాధిములను । గాచుచును శౌరితో జనెజోద్యముగను॥ ౫౩.

వ॥ ఇవ్విధంబున వెన్నుండు మృగవ్యక్రిడాలోలుండై యానమయంబున నయ్యనీకంబుతో రైవతగిరిప్రాంతంబున సకలమృగభీశరణ్యంబగు మహారణ్యంబుజొచ్చి యల్లనల్లన బల గమ్ముల నెలయించుకొనుచు నను నన్న సమయంబున. ౫౪.

క॥ బొరుతుల పడియలముసుంగులం । జెరువుల గొలకులను బంటచేల నెలవులన్।
దరులగిరుల గుహలను బొ । దరుల స్పృగయుల్ల హొద్దిశగ్న దుజనుచున్॥ ౫౫.

వ॥ మఱియును. ౫౬.

క॥ సెలయేరుల మడువులఁ గని । వలఁ ద్రొగ్గుచు గాలములను వడిగా నిడుచున్ ।
చెలరేఁగుచుఁ గొందఱు మీ । నులఁ బట్టిరి జలజలోచనుఁడు చూడంగన్ ॥ ౫౭.

వ॥ వెండియు. ౫౮.

గీ॥ బైరిడేగలఁ గొంగలఁ జలమునించి । జేసిడేగలఁ గాఁజులఁ బీరమునించి ।
మఱియు సాయిని డేగలు సురెపములను । జూపుచుండిరి కొందఱు చోద్యముగను ॥ ౫౯.

వ॥ ఆసమయంబున. ౬౦.

క॥ అటఁ జని కాశార్హుఁడు ది । క్తటములఁ బర బెదరి వనమృగగణములు మహా ।
త్కటముగఁ బరవ సముత్కట । పటహములను నొక్కమాటు వడిఁ జరిపించెన్ ॥ ౬౧.

వ॥ అప్పుడు. ౬౨.

క॥ గిరిదరులవలన వెడలిన । గిరులం గని జాగిలములఁ గేరుచు మాయన్ ।
గరమరుదుగ నవి సనిసూ । కరములమర్త్యములఁ బట్టి కఱచి చెలంగెన్ ॥ ౬౩.

క॥ కిటి యొకటి వెఱవ నిలు నిలు । మిటు తిరుగుమటంచుఁ బలికి యెదిరిన దానిన్ ।
దిటముగఁ గని సందీశను । నిటలమ్మునఁ బొడిచె నొకఁడు నేరుపు మీఱన్ ॥ ౬౪.

క॥ ఒక్క పులి పైని దుముకఁగ । నెక్కు చెదరక నుదుపాకిఁ జేఁ బూని కడున్ ।
గ్రక్కున నేయఁగఁ బడెనది । డొక్కలవియ నెంతశూరుఁడో వాఁడకటా ॥ ౬౫.

వ॥ ఇవ్విధంబున మృగయు లుల్లసిల్లు సమయంబున. ౬౬.

సీ॥ వాలమ్ములఁ జమూరు వాలమ్ములను ద్రుంచి కోలమ్ముల వధించి కోలములను ।
ఆశుగైణమ్ముల నాశుగమ్ముల నేసి శరభమ్ములకుఁ జూపి శరభయములు ।
కరుల సాయక భిన్న కరులు గాఁ గావించి భల్లూకముల ముంచి భల్లములను ।
నమ్ముల వనలులాయమ్ముల హింసించి మార్గణమ్ముల నెంచి మార్గగతుల ।
మఱియు శార్దూల శల్యాది మకీతరక్షు । శంబర వృకాది జంబుక శశకముఖ్య ।
మృగసమూహమున స్ఫుటిఖగ చయంబు । సంహరించుచు వేఁటాడె శౌరి యపుడు ॥ ౬౭.

క॥ ఇవ్విధమునఁ గవ్వడితో । నవ్వనమున వేఁటలాడి హర్షము మీఱన్ ।
నివ్వటిలి దళము గొలువఁగ । నవ్వలమురిదాల్పు మరలె నటు బహలికతోన్ ॥ ౬౮.

గీ॥ వెన్నుఁ డల్లన నల్లనమున్న దిగిన । పటకుటీరంబులకు వచ్చి పార్థుతోడఁ ।
బొల్పు మీఱంగ మజ్జనభోజనములు । చేసి యా రాత్రి నచ్చటఁ జెన్నుమీఱె ॥ ౬౯.

వ॥ ఇత్తెఱంగున నగధరుండు విచిత్రలీలలనలరారుచు మఱునాఁడు సేనాసమేతంబుగాఁ గోసల నగరంబునకుం జనిన హారిరాక ఘణిహారులవలన నగ్నజిద్ధరారమణుండు విని నగరంబు నలంకరింప నుద్యోగించి చతురంగబలంబుతో నెదుర్కొని యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి యిట్లని నుతియించె. ౭౦.

దండకము॥ శ్రీమానినీరాజ మానానమానాసీర కార్తస్వరాకార కోటీరకోట్యంచితానర్ఘ శ్రీరత్నప్రభాపుంజ రాజాజదంభోజపాదా భవద్దివ్యచారిత్రమెన్నంగ నేనెంతవాఁడన్ హరీ మున్ను దైనందినంబైన సంవర్తకాలంబునం దీజగంబెల్ల నేకార్ణవంబౌచు వర్తింపఁగా మత్స్యరూపంబుఁ దోరంబుగాఁ బూని పాథోధిమధ్యంబునన్ సోమకున్ వ్రచ్చి వేదంబులం దెచ్చి యాబ్రహ్మకీవిచ్చి మన్నింపవే! నాఁడు దేవాసురుల్గూడి పీయూషపాళాభిలాషంబునన్ వారిధిన్ మందరాగంబుఁ గవ్వంబుగాఁ జేసి త్రచ్చంగ నీవద్రిభారంబుఁ గూర్మంబవై తాల్చి పాలింపవే! దేవలోకాఖ్య చేతన్ హిరణ్యాక్షునిం ద్రుంచి దంష్ట్రాగ్రనాళంబునన్ భూమిగోళంబుఁ బంకేజకోశంబుగా మోచి లోకంబులన్ గావవే! చిత్రచారిత్ర నీభక్తవాత్సల్యమెన్నంగ నాపన్నగాధీశుఁడైనన్ సమర్థుండె! ప్రహ్లాదసంరక్షణాయత్తచిత్తుండవై యుక్కుకంబంబునన్ బుట్టి శ్రీనారసింహాకృతిన్ రాక్షసేంద్రేభమున్ జీల్చి బ్రహ్మాదులగ్గింపవర్తింపవే! వామనత్వంబునన్ బూని వైరోచనిం బట్టి వంచించి లోకంబుఁ ద్రైవిక్రమస్ఫూర్తిచే వాసవాధీనముం జేసి మోదంబుఁ గావింపవే! భార్గవాభిఖ్యతన్ గార్తవీర్యార్జునున్ గూల్చి లోకంబు నిఃక్షత్రముం జేసి యీ మేదినిం గశ్యపాధీనముం జేయవే! రామరూపంబునన్ వార్ధి బంధించి లంఘించి పౌలస్త్యు హింసించి వైదేహినిం గూడి పట్టాభిషిక్తుండవై పృథ్వి పాలింపవే! భూమిభారంబు వారింప బ్రహ్మేంద్రరుద్రాదులున్ నిన్నుఁ బ్రార్థింపఁగా వాసుదేవుండవై కంససాల్వాదులం గూల్చి లీలాకృతిన్ దాల్చి యీరీతి వర్తించు మీదివ్యకళ్యాణచారిత్రమున్ దెల్పశక్యంబె బ్రహ్మాండభాండంబునం దేరికైనన్? ననున్ నీకృపాదృష్టికిన్ బాత్రునింగాఁ గటాక్షింపవే శ్రీరమాలింగితాంగా సురారాతిభంగా విహంగేశతురంగా నమస్తే నమస్తే నమస్తే నమస్తే॥ ౨౧.

చ॥ అనియనురాగపూర్వముగ నాహరి నిన్నుతించి కోసలా।
వనిపతి తూర్యనాదములు వందిజయధ్వనులుల్లసిల్లఁగా।
మనుజులు సంతసిల్లఁ బురమానవతుల్ విరులాలిఁ జల్లఁగా।
ఘనమగు రాజమార్గమునఁ గౌతుకమేర్పడఁ దోడితెచ్చుచున్॥ ౨౨.

క॥ కాంచనమణిమయఘనసౌ । ధాంచలమందిరములందు హర్షము మీఱన్ ।
గాంచనచేలుని నునిచిరి । భాంచితచేతస్కుఁడయ్యె నావిభుఁ డెలమిన్॥ ౨౩.

వ॥ ఇత్తెఱంగున రమాకాంతుండు నగ్నజిద్ధరణీకాంతపూజితుండై విడిదిఁ బ్రవేశించి విలసిల్లుచుండె నంత నెలంతలు సుదంతపాలికిం జని చతురవచనంబుల నిట్లనిరి. ౨౪.

క॥ చెలి చెలువంబుగఁ గలుముల । చెలి చెలువుం డిటకు వచ్చెఁ జెలిమి దలిర్పన్ ।
వలరాయని దాకకుఁ గలు । వలరాయని కాకకులుక వలదిఁక [illegible]॥ ౨౫.

క॥ నమ్మము లెమ్మికఁ దేవచ । నమ్ములు వగఁ గల్గు భూషణమ్ములు వేడ్కన్।
గొమ్మా తాల్పుము మైఁగ్రా । క్రొమ్మాకలకుమ్మునలఁదుకొమ్మా యటులన్॥ ౬౫.

క॥ అని చిగురుబోణులిత్తెఱఁ । గునఁ బలుకుచునుండు వేళఁ గోమలికిన్నె।
మ్మనమున సిగ్గును సంతస । మును విరహంబును గరంబు ముప్పిరిగొనియెన్॥ ౬౬.

వ॥ అంత హంసాంగన యంతరంగంబున సత్యాంగనారత్నంబుతో నిట్లనియె. ౬౭.

క॥ హరిదర్శనమునకే గెద । హరిణాక్షి నీకటాక్షమలరఁగ మమ్మున్।
గరుణింపుమింక మీకిం । కరులమనన్గల్గు పల్కు గౌతుకమొదవన్॥ ౬౮.

క॥ నీరక్షీరవివేకము । నారూఢిగఁ జేయు మీర లాహరితోనే।
తీరునఁ దెల్పెద రోమరు । నారసములకడిమి నణఁచినను దయఁ గొనఁగన్॥ ౭౦.

వ॥ అనిన హంసవిలాసిని యాపల్కు లాకర్ణించి మన్నించి తనవిభునిన్గూడి నగధరునిపొలికిం జని నాగ్నజితీసందేశంబు విశదంబుగాఁ దెల్పుచు నిట్లనియె. ౭౧.

సీ॥ మున్ను నీచరితంబు విన్నది మొదలుగాఁ బడఁతికి మానసము బ్రమగఁదోఁచె।
వలపు మీఱఁగ నిన్నుఁ దలఁచినదాదిగాఁ గలికికి దినము సక్రారణిఁ దోఁచె।
నరయ నీ దరికి నన్నంపినదాదిగా వెలఁదికి జాములవ్వ్యాధిగఁ దోఁచె।
వెలయ నీరాక సేఁ దెలిపినదాదిగా లేమకు గడియలాకీలిఁ దోఁచె।
నీవు చతురంగసేనతో నేర్పు మీఱ । రాజమార్గంబునను నీపురంబుఁ జేరి।
తేజరిల్లంగ వినుమయా తెఱవకిప్పుడు । నిముసమాజాష్టగాఁ దోఁచె నీరజాక్ష॥ ౭౨.

క॥ కావున నావిన్నపమిఁక । భావంబునను నిచి కరుణ భావింపుచు నీ।
వా వెలఁది కోర్కి సఫలముఁ । గావింపుము వేగ మునను గమలాధ్యక్షా॥ ౭౩.

వ॥ అను మరాళాంగన పల్కు లాకర్ణించి వెన్నుండు మనంబున వివరించి పార్థుని రావించి యిట్లనియె. ౭౪.

క॥ కోసలధరణీవిభుని ని । వాసంబునకేగి సరసవచనరచనలన్।
వాసిగ సత్యను మాకై । భాసురముగ నడిగిరమ్ము పాండుతనూజా॥ ౭౫.

వ॥ అని వెన్నుండు పుత్తెంచిన ఫల్గునుండు గర్గానుమతంబున నగ్నజిదాలోకనంబుఁ గావించి పల్లవవచనంబుల నిట్లనియె. ౭౬.

క॥ విష్ణుపరాక్రముఁడౌ మా । కృష్ణునకు న్నీదుతనయఁ గీర్తితనయరో।
చిష్ణుశరీర నొసఁగివ । ర్ధిష్ణుఁడవై చెలఁగు వసుమతీపతితిలకా॥ ౭౭.

క॥ యదువీరుఁడు కన్యాశు । ల్కదుఁడని మదిలోనఁ దలఁపకము రాగికిస।
మ్మదమున రేపటి విదియను । కదియను నీతనయ నొసఁగు ధరణీరమణా॥ ౭౮.

వ॥ అని విజయుండు తెల్పిన వచనంబులకుఁ గోసలనగరవల్లభుండు సంతసిల్లుచు నిట్లనియె.

ఉ॥ తామరసాక్షుఁడచ్యుతుఁడువారయశోనిధిసర్వదేవతా।
కామితభోగదాయిమధుకైటభదారణుఁడవ్యయుండుల।
క్ష్మీమదిరేక్షణావిభుఁడుచెన్నలరారుచునల్లుఁడైనను।
ద్ధామతనెందునాదుసుకృతంబుకరంబుగఁబండునందునా ౬౦.

క॥ జన్యావారితునకుసా । జన్యాదిగుణాంచితునకుజగదాత్మునకున్।
గన్యాదానముఁజేసిన । ధన్యంబైనాదుయశముతిద్దయువెలయున్॥ ౬౧.

వ॥ అయిన నొక్కసందేశంబు విన్నవించెద నాకర్ణింపుము. మున్ను లక్ష్మీకటాక్షంబున మత్కుమారీరత్నం బుదయించి దినదినప్రవర్ధమానయై విలసిల్లుసమయంబున నిక్కన్యకుఁ దగినవరుండెవ్వండని యాత్మగతంబున వివరించువేళ నామందను గైలాసశిఖరాకృతిఁ దనరుచు నేడాఁబోతులుద్భవించి బలంబుగనతిశయించి కాపరులనతిక్రమించి పౌరుల బాధింప బలాధ్యక్షులవలన నావృషభంబుల నొక్కప్రదేశంబుఁ బ్రవేశంబుజేయించి రాజన్యులలో నెవ్వండేని వీనిబంధించిన నతనికి నానందన నొసంగెదననిచాటించిన ధరారమణులువచ్చి యా గోవృషంబులఁ జూడంజాలక చనిరిగావున నీజనార్దనుండును బెబ్బులులపగిది నబ్బురంబుగ జొబ్బిలుచున్న నాగిబ్బలయుబ్బణంచి వీర్యశుల్కయగు నానందనన్బరిగ్రహించి నన్నానందింపంజేయవలయుననిన నతండునవ్వృత్తాంతంబంతయు శౌరికివిన్నవించి తదభిమతంబు రాజునకుందెల్పిన నతండాభీరులఁబిల్వంబంచి యా వృషభంబులందెప్పించి నందనందనుని సపరివారంబుగా నచ్చటికిరావించి నగ్నజిద్భూవల్లభుండు శౌరినుద్దేశించి యిట్లనియె. ౬౨.

గీ॥ శౌర్యముంకువగాఁజేసిశౌరివీనిఁ । బట్టికట్టితివేనినాపట్టినిపుడు।
నీకొసఁగిపెండ్లిచేసెదనిక్కమనఁగ । నగధరుఁడునవ్వికాంచెగోనగములపుడు॥ ౬౩.

క॥ కాంచిననయ్యాఁబోతులు । కాంచనపటధారిపైకిఁగాల్ద్రివ్వచుమీ।
క్షాంచలములఁజూచుచురో । షాంచితముగఱంకెలిడుచునాడుచునుంచెన్। ౬౪.

మ॥ అతిరూక్షేక్షణుఁడైయదుప్రవరుఁడుక్షాధ్యక్షగోత్రంబులన్ ।
శతధారాయితబాహుదండములనిచ్చన్బట్టిఘట్టింపఁగాఁ।
గుతలంబల్లలనాడెఁజుక్కలురలెన్గొండల్దలంకెన్సుర।
ప్రతతుల్పుష్కరవీథినుండియుపరిత్రస్తంబులయ్యెంగడున్। ౬౫.

వ॥ వెండియు. ౬౬.

గీ॥ అన్నిఁటికినన్నిరూపులైవెన్నుఁడలరి । యాలబోతులపైబాలకేళిలీల।
నలుపనవివానికొమ్ములశౌరియెదను । బొడిచిగెలిచినవానినమ్మురహరుండు॥ ౬౭.

గీ॥ బెట్టిదంబుగఁ గొమ్ములఁ బట్టి సెట్టి । ముట్టెలవియంగఁ గొట్టుచు దిట్టముగను।
దొడరి పిడికిటి పోటుల మెడలు తొడలు । నడుములదరంగఁ బొడుచుచు నడఁచి పట్టి॥ ౯౮.

గీ॥ పగ్గములవానిఁ గట్టిన పద్మనాభు । పైవిరులవాన గురిసె నప్సరసలాడి।
రాదరంబున ఫల్గునుం డపుడు హరిని । గౌఁగిలించుచుఁ దనరారెఁ గౌతుకమున॥ ౯౯.

గీ॥ శౌరివిక్రమసౌందర్యసరసచరిత । రూపయౌవనసద్గుణాటోపములను।
గాంచి కోసలవిభుఁడు సాఁ గౌతుకమునఁ । గోర్కెదీరంగఁ బల్కెను గోపసుతుని॥ ౧౦౦.

క॥ సత్యం బిది ముమ్మాటికి । సత్యను నీకే నొసంగి సంక్రందనసం।
స్తుత్యయశోలంకృతకృతి । కృత్యతఁ బాటింతు నింకఁ గేశవ కృష్ణా। ౧౦౧.

వ॥ అని పల్కి విజయునిం జూచి "శుభస్య శీఘ్రం" బన్నవిధంబున నిక్కార్యంబున కాలస్యంబు సేయక వాసుదేవుని పెండ్లికుమారునిం జేయవలయు ననిసూచన యొనర్చిన నతండును నృపపుంగవునకు హృదయంగమంబుగా సమంచితభాషణంబుల మంచిదె సంతోషమాయె నని పలికి గోవిందుని నిజమందిరమునకుఁ దోడ్కొనిచని మంగళస్నానం బొనరించి యలంకరింప నుద్యోగించె నంత ౧౦౨.

క॥ దువ్వెనలఁ గురులు నున్నఁగ । దువ్వి యొయారముగ వైచుతోరపుసిగలై।
క్రొవ్విరిసరులారపుగ నిడి । రవ్వలమురిదాల్పు చిత్తమలరఁగ నింతుల్ ౧౦౩.

వ॥ మఱియును. ౧౦౪.

గీ॥ మంజులకిరీటమలరంగ మకరకుండ । లములు చెలువొందఁ హేమచేలములు మెఱయఁ।
బునుఁగు జవ్వాజితావులు బుగులుకొనెడు । గందమలఁదంగఁ జెన్నొందెఁ గంసవైరి॥ ౧౦౫.

వ॥ వెండియు ౧౦౬.

గీ॥ నిల్వుటద్దంబు ముందర నెలకొనంగఁ । దిలకమలికమ్మున నవురఁ గులుకుదీర్చి।
శివుఁడు రేవెల్గు రేఖఁ దాల్చినవిధాన । భాసిలఁగఁ గట్టి ముత్యాల బాసికంబు॥ ౧౦౭.

క॥ ఈవిధమునఁ గౌంతేయుఁడు । గోవిందునిఁ గూర్మి పెండ్లికొమరునిగా సం।
భావించిన వినికోసల । భూవిభుఁ డాసమయమున ముదమొదవ నెదన్ ॥ ౧౦౮.

క। బంగారుగోడలందున । రంగగులత్తుక నమర్చి రహితోరణముల్।
ముంగిళ్ల నిడి హారంగుగ । శృంగారింపఁగ బురంబు సిరిచెలువొందెన్ ॥ ౧౦౯.

క॥ చెలువలంగనిమనసత్యం । జెలువొంద నలంకరింపఁ జేయుఁడని వన।
వ్వేలఁదులు వల్లెయని । వెలయఁగ జనిమగువఁ గాంచి వేడుకమీఱన్ ॥ ౧౧౦.

గీ॥ మానికపుబొమ్మకొమ్మ రమ్మాబిరానఁ । గోర్కెలీడేర హరి పెండ్లికొమరుఁ డయ్యె।
ననుచు వ్రీడావనతముఖి నలివనపుడు । సొంపెసఁగ గద్దెపై వసియింపఁ జేసి॥ ౧౧౧.

గీ॥ అపుడుము త్తైదువలుశోభనాక్షతలను । దలనుగీలించిదీవించిసలలితముగ।
వేడుకలుమీఱఁబాటలుబాడునంతఁ । జానయొక్క తెసంపంగినూనెఁదెచ్చి॥ ౧౧౨.

గీ॥ కుంతలమ్ములుగదలఁజెక్కులుసెమర్పఁ । గౌనుమణఁకంగహారముల్కడునటింప।
ఘల్లుఘల్లునబంగారుగాజులులియ । సలలితంబుగఁదలయంటిసంభ్రమమున॥ ౧౧౩.

సీ॥ కొనగోళ్లదువ్వచుఁగురులచిక్కడలించినెఱజాజిగొజ్జంగినీరుఁబోసి।
వడినీరుపాయఁగాఁబిడిచిగొబ్బునవిప్పికదలించినెమ్మేనఁగమ్మపిండి।
యలఁదిపన్నీటనుజలకమార్చిమడుంగువలువచేఁదడియొత్తివన్నెమీఱ।
వలిపెమ్ముఁగట్టిమైఁగలపమ్ముఁబూసిమంజులమైనకంచెలనలరఁదొడిగి।
కీలుజడవైచిపూసరాల్గీలుకొలిపి । లలితభూషణమణిహారములనొసంగి।
లలనలీరీతిసత్యనలంకరింప । మదనసామ్రాజ్యలక్ష్మినామగువదనరె॥ ౧౧౪.

వ॥ ఇత్తెఱంగున నగరంబునలంకరించి తనకుమారిం బెండ్లికూఁతుంగావించి యజ్జగతీరమణుండు సుముహూర్తంబాసన్నంబయ్యె నాలస్యంబుసేయక విచ్చేయవలయునని తనమంత్రులఁ బార్థుపాలికింబనిచిన నతండును బుండరీకాక్షుని వేదండసమారూఢుంజేసి.

సీ॥ పంచవాద్యంబులుపరిఢవిల్లఁగభూరిభేరికానాదముల్భోరుకొనఁగ।
సరసంపుబిరుదధ్వజంబులుచెలగంగవందిమాగధులుకైవారమొసఁగ।
నాగరుల్భూసనముల్నయమొప్పఁజల్లంగమహాతాపుదీధితుల్రహివెలుంగఁ।
జందనాగరుదివ్యసాంబ్రాణిధూపితంబై రాజమార్గంబునలరఁద్రోవ।
రానిబలగంబుతోడననూనలీల । వచ్చినగరంబుసొచ్చియవ్వారణంబు।
డిగ్గినెలకొనిరాశౌరిమొగ్గరముగ । నెదురుకొనెరాజునెమ్మదిముదముమీఱ॥ ౧౧౫.

వ॥ అంత. ౧౧౬.

క॥ అడుగులకుమడుపులొసఁగుచు । నెడనెడనప్పడమిఱేఁడునింపుదలిర్పన్।
గడువేడ్కశౌరిఁదోడ్కొని । తడవునరఁగఁబెండ్లిచవికెదరికిన్జనుచున్॥ ౧౧౭.

గీ॥ గులుకుమగరాలతళ్కుబోదెలనుగప్పు । రాలకంబములనుగెంపురాలపట్టి।
యలకలికిపచ్చరాలతల్పులునుగల్గి । పరిఢవిల్లెడుగొప్పరయుప్పరిగనడుమ॥ ౧౧౮.

గీ॥ పలునిగారింపుపనులచప్పరముక్రింద । నొఱపుమీఱెడుయపరంజియఱుగుమీఁద।
నలరుమణిపీఠముననుశ్రీహరివసింపఁ । జేసెనక్కోసలేంద్రుండుచెన్నుమీఱ॥ ౧౨౦.

వ॥ ఇత్తెఱంగున ధరారమణుండు రథాంగధరునినునిచి తనకుమారికను దోడితెమ్మని మించుబోణులఁబనిచిన నవ్వేలంతులుసంతసిల్లుచుంజని తల్లిచెంగట మెఱుంగుటీఁగెపగిది వెలుంగుచున్న కురంగనయనంగని బంగరుబొమ్మా వెన్నునకు నిన్నుఁగన్యాదానంబుసేయఁదలంచి

మీతండ్రి నిన్నుఁ బిలుచుకొని రమ్మని మమ్మునని పెనిచి పలుక సిగ్గును జెలువన్నవ్వును పొంగ
బునఁ జెలంగ నక్కన్నియ చెలులవదుము విలపిల్లుచు వచ్చు సమయంబున. ౧౨౧.

సీ॥ లేఁగొను పైనెక్క లేమ కేల్గీలించి చేడియ నల్లనఁ దోడి తేఁగ।
కలికియొక్క తె చనుంగవపైని యించుక జారుపైటన మర్చి సరవి రాఁగ।
మగువయొక్క తె కాంతవగ గుల్కు మోమున సమరు లేఁ జెమట చేలమునఁ దుడుప।
లలితాంగియొక్క తె లలనకీల్జడఁ జారు నేదంగి రేకులఁ గీలుకొలుపఁ।
కువలయశ్రీల విలసిల్లు కొమ్మ చూపు। లంఘ్రులన్న పనీలం పుటం బెలనఁగ।
వెలయు సిగ్గును హర్షంబు బ్రేమ మాన। సమునఁ బెనఁగొనఁగ సతి పెండ్లిచవికిఁ జేరె॥ ౧౨౨.

వ॥ ఇత్తెఱంగున నక్కురంగనయనను సంగనామణులు దోడి తెచ్చి రథాంగధరుని చెంగట
నిలిపిన. ౧౨౩.

గీ॥ మించు క్రొమ్మించు తీవను మించు మొయిలు। లీలఁ జనితోడ విలసిల్లు నీలవర్ణుఁ।
గాంచి భూసురకామినుల్ కౌతుకమునఁ। దగును వీరలకని మదిఁ దలఁచి రెలమి॥ ౧౨౪.

వ॥ అప్పుడు. ౧౨౫.

క॥ కరములఁ గంకణములున। య్యిరువురకున్ బూన్చి పెద్దలింపుగ దీక్షా।
కరులం గావించిరి శ్రీ। కరమని తాపసులు పలుకఁ గామోదమునన్॥ ౧౨౬.

వ॥ అంతఁ గోసలనగరీకాంతుండు కాంతాసమేతంబుగా శ్రీకాంతు వెంతకుం జని. ౧౨౭.

క॥ గర్గార్యాదిపురోహిత। వర్గమిదె ముహూర్తమనుచు వాసిగఁ బలుకన్।
భర్గాదిసర్వసుమన। స్స్వర్గాంచితు నెదుటను నిచి సత్యను వేడ్కన్॥ ౧౨౮.

గీ॥ లలితకాంచనభృంగారుజలము తనదు। వనితలార్పఁగ హరిపాదవారిజములు।
కనకపుంబళ్లెరంబునఁ గడిగి వేడ్క। గంధమాల్యాదులొసఁగుచుఁ గౌతుకమున॥ ౧౨౯.

వ॥ మఱియును. ౧౩౦.

క॥ మధుసూదనునకొసంగెన్। మధుపర్కము దివ్యరత్నమయహారములన్।
బ్రథితముగ గోత్రనామము। లుధరావిబుధుల్ పఠింపలోలతనపుడున్॥ ౧౩౧.

క॥ వసురుద్రాదులు గొలువఁగ। వసుదేవుని సుతునికొసఁగె వాసిగఁ దనయన్।
వసుధామరులకు నభిమత। వసువులు నిడి నృపతి యలరె వాంఛ దలిర్పన్॥ ౧౩౨.

క॥ పరిజనులంతఁ బ్రమదసం। భరితులగుచు దంపతులకుఁ బరికింపఁగ నీ।
తెరచాలదనుచు నవ్వుచుఁ। దెరయొనిచిరి నెలఁత సిగ్గు దీరి చెలంగన్॥ ౧౩౩.

క॥ పంచశరుండానదుమను। పొంచితఱకుఁ ధమ్మిల్లములు...
నించెనన జూఱుకుఁ జూపులు। మించెను నిరువురి పయిన్నభి మింపఁగ మనముల్॥ ౧౩౪.

క॥ కల్యాణమునరపతిసా । కల్యమొనఁగఁజేయుచుండఁగాఁగామినులా।
కల్యాణంబుగలక్ష్మీ । కల్యాణముఁబాడిరపుడుకౌతుకమొదవన్॥ ౧౩౫.

క॥ మంగళతూర్యరవంబుజె । లంగఁగఁసత్యాసతీగళంబునవేడ్కన్।
మంగళసూత్రముఁగట్టుచు । నంగజగురువలరెహృదయమానందింపన్॥ ౧౩౬.

గీ॥ అమరదుందుభిరవగర్జితములతోడ । సురలుసుమవృష్టిఁగురియనప్సరసలాడ।
సరసగాంధర్వగానవిస్ఫురణమొనఁగ । నారదుండాడెమింటవిన్నాణముగను॥ ౧౩౭.

క॥ బంగారుపళ్లెరంబుల । రంగుగముత్తియఁపుఁబ్రాలురహినించిసతుల్ ।
పొంగుచునిరుగడలందన । రంగస్వామిబ్రాలుచెలిశిరంబుననుంచెన్॥ ౧౩౮.

వ॥ అప్పుడు. ౧౩౯.

గీ॥ వనితసరసంపునెఱిగుంపువలనఁజారి । వెలయుతలఁబ్రాలువగఁజూడవింతయయ్యె।
మొయిలుగడనింగివిలసిల్లిముత్తియములు । కుప్పకుప్పలుగావానఁగురియుకరణి॥ ౧౪౦.

పృథ్వీవృత్తము॥ పొలంతులువలంతులైపాదవిసేసలందివ్యఁగా।
వెలందివెఱగొందుచున్విభునిమౌళిపైనించకెం।
పులంగదిమిరంగునన్బ్రాలుపుమీఱుచున్నారుచుల్ ।
జెలంగెఁదనుసంగతిన్నిరులనింద్రనీలాలనన్॥ ౧౪౧.

వ॥ అంత. ౧౪౨.

క॥ హరిహరిణాక్షికరమ్ముల్ । గరమునఁగీల్కొలిపిచెలఁగికరమరుదుగబం।
గరుపెండ్లిపీటపైసుం । దరముగవసియించిముదమెదందలుకొత్తన్॥ ౧౪౩.

వ॥ అప్పుడు. ౧౪౪.

గీ॥ పడఁతులయ్యెడశుభవేదినిడినపావ । కంబునను వేల్మిలాజహోమంబొనర్చి।
రంగలరుకొంగుముండ్లమరంగసప్త । పదములను మెల్ల మెల్లనఁగదలినడిచి॥ ౧౪౫.

వ॥ మఱియును. ౧౪౬.

క॥ బంధువులుదెల్పనప్పుడ । రుంధతిదర్శనముఁజేసిరుచిరాకృతియా।
గంధేభయానతోడను । సింధురవరదుండుదనరెసిరిచెలువొందన్॥ ౧౪౭.

వ॥ అప్పుడు. ౧౪౮.

మత్తకోకిల॥ రంగుమీఱిమెఱుంగుమించుజెలంగుమేఘముకైవడిన్।
బొంగుచుస్వామిపెండ్లిపీటనుబొల్తితోవసియింపఁగా।
మంగళంజయమంగళంశుభమంగళంబనిమానినుల్।
మంగళారతులిచ్చిపాడిరిమత్తకోకిలకీర్తులన్॥ ౧౪౯.

వ॥ అంతియు. ౧౫౦.

గీ॥ వేడుకలరంగ మురవైరివిని భక్ష్య । చోష్యపానీయభోజ్యవస్తువులఁ దనరు।
భోజనమొనర్చి రాగానభాజనముల । బాంధవజ్ఞాతిసహజసంపన్నులగుచు॥ ౧౫౧.

క॥ ఈరీతి నాల్గుదినములు । కూరిమి మీఱంగ సల్పి కువలయవిభుఁడున్।
వారక నైదువరాతిరి । నారూఢిగ నాగవల్లి నటు గావించెన్॥ ౧౫౨.

వ॥ ఇత్తెఱంగున నగ్నిజిద్ధరావరు నందు సాకల్యంబుగాఁ గళ్యాణంబొనరించి సంతసించి యప్పిరించిజనకునకుఁ గిరీటమకరకుండలగ్రైవేయక హారకేయూరాది భూషణంబులును నానావిధ శస్త్రాస్త్రంబులును మఱియు వినోదోచితవస్తువుల నొసంగి తమకు వందనం బొనరించి నిలిచిన నందనకుఁ బత్నీసమేతుండై నవరత్నంపుటొడిబియ్యంబు నించి సరసాంబరాభరణంబులును గ్రామంబులును నాలమందలును దాసీజనంబులును మఱియు మనోహరవస్తువులు సరణంబుగా నొసంగి యదువృష్ణిభోజాగ్రణులను సముచితంబుగా సత్కరించి తక్కినపరిజనుల మనోరథంబు సఫలంబుగావించి తననందన నందంబుగా గోవిందునికరంబున నునిచి కరుణార్ద్రచేతస్కుండై పరికించి యాశ్వసించి వెలువొంది వందిమాగధకైవారంబులును భేరీభాంకారరావంబులు నుల్లసిల్ల బంధుసహితంబుగా గోవిందుని ననతిదూరంబుగా ననిచి మరలి నిజమందిరంబుఁ జేరి దారపుత్త్రాదియుతంబుగా నానందించుచు సకలభోగంబు లనుభవించుచు రాజ్యంబుఁ బరిపాలనంబు సేయుచు సుఖంబున నుండె నంతట వాసుదేవుండు నాగ్నజితిన్బెండ్లియాడి తోడ్కొని చతురంగబలంబుతోఁ గదలి ద్వారకానగరంబునకుఁ జేరు నభ్యంతరంబున. ౧౫౩.

గీ॥ మున్ను సత్యాస్వయంవరమునకు వచ్చి । బలిమి నని సల్పి యాలబోతులకు నోడి।
నట్టి రాజన్యవీరు లయ్యంబుజాక్షు । విక్రమం బెల్ల వినిమది వెఱఁగు నొంది॥ ౧౫౪.

వ॥ మఱియును. ౧౫౫.

క॥ తమతమబలములతోడన్ । సమరోత్సాహమున నృపతిసముదయములున।
క్కమలాక్షువాహినికిన । డ్డమువచ్చిరి భేరికాదిధాంకృతులలరన్॥ ౧౫౬.

వ॥ వెండియు. ౧౫౭.

క॥ వచ్చి బలమ్ములుగదిమివి । యచ్చరులత్యంతవిస్మయము నొందితమున్।
మెచ్చఁగఁ బటుభల్లంబులఁ । గ్రుచ్చియదూత్తములనృపులు గ్రుమ్మిరి పెలుచన్॥ ౧౫౮.

వ॥ అప్పుడు. ౧౫౯.

క॥ బెబ్బులులపగిదియాదవు । లబ్బలుయూథపులఁ గదిసియహమహమికలా।
గుబ్బుగ సంగ్రామంబున్ । నిబ్బరముగ సల్పి రపుడు నేర్పు దలిర్పన్॥ ౧౬౦.

క॥ ఇరువురబలమ్ములిత్తఱి । శరశస్త్రాస్త్రములరణముసల్పుచునుభయం।
కరనాదమేదురములగు । శరధులవలెఁ గలసెనమరసంఘము పొగడన్॥ ౧౬౧.

వ॥ అట్టిసమయంబున. ౧౬౨.

క॥ కేకయసృంజయశకబాం । హ్లీకాదిధరాధినాథులేకంబయ్యా।
భీకరయాదవసైన్యము । ప్రాకటముగఁజుట్టుముట్టిపెకొనిరివేసన్॥ ౧౬౩.

క॥ భీకరశరవృష్టిన్ స్వా । ర్వీకృతరణితములఁగటకవిద్యుత్ప్రభలన్।
స్వీకృతకల్పాంబుధరో । గ్రాకృతులై విమతనృపతులలరఁగఁగడిమిన్॥ ౧౬౪.

వ॥ అప్పట్టున. ౧౬౫.

ఉ॥ పాండుతనూభవుండుతనబాంధవుల త్తతిసంతసిల్లఁగా।
గాండివమేత్తైరన్దిగిచికల్పకృశానుసమానుఁడైలస।
త్కాండములన్నిగిడ్చినృపకాండములన్దెగటార్చిపేర్చిత।
త్కాండమునన్నుదంబెసఁగఁదద్దయునెత్తెనుదేవదత్తమున్॥ ౧౬౬.

వ॥ ఇవ్విధంబున విజయునివలన రణంబునఁ బరాజయంబునొంది విమతజగతీరమణులు కాందిశీకులైనంగని నందనందనుండు పాండునందనుపరాక్రమంబభినందించి సేనాసమేతంబుగాఁజని మధ్యందినంబున నొక్క నదీతీర విరాజమానరమణీయారామశోభితంబగు ప్రదేశంబున వసియించి విలసిల్లుసమయంబున. ౧౬౭.

ఉ॥ ఆలలితాటవీస్థలినహార్యసమీపవిరాజనాపగా।
కూలమునందుఁగ్రమ్మికొనిఘుమ్మనితావులెసంగఁబొంగుహిం।
తాళవిశాలతాళమధుధారలఁగాంచితగీయసేవనా।
లోలతనొంది రాదధికులున్బ్రమదాంచితచిత్తవృత్తులై॥ ౧౬౮.

వ॥ మఱియును. ౧౬౯.

క॥ యదువీరులుమధుసేవను । మదవిహ్వలచిత్తులగుచుమధుసూదనుసం।
పదనెన్నుచునాడుచున । మ్మదమొందుచుగంతులిడిప్రమాదమెనయుచున్॥ ౧౭౦.

వ॥ వెండియు. ౧౭౧.

గీ॥ అక్రమాలాపధావనహాసనగాన । నర్తనవిహారపాతననమనవారి।
కేళులనుబాలలీలలఁగెరలిమిగుల । సంతతానందసంభృతస్వాంతులైరి॥ ౧౭౨.

వ॥ ఇవ్విధంబున నయ్యనీకాగ్రణులు మధుపానసంజాతచేష్టావిశేషంబుల నర్ణవంబులకరణి ఘూర్ణిల్లుచుఁ దౌర్యత్రికాదివినోదంబుల నారాత్రి నచటనివసించి మఱునాడు మురవైరిననుసరించి ద్వారకానగరోపకంఠవిరాజమానోద్యానవనసమీపంబునకుఁ జనుసమయంబున. ౧౭౩.

ఉ॥ కోసలకన్యనచ్యుతుఁడుకూరిమిమీఱఁగఁబెండ్లియాడియు।
ల్లాసమెలర్పవచ్చెననిలగ్గుగఁజారులుదెల్పసజ్జనా।

వాసముద్వారకాపురమువన్నియలూరనలంకరించి తా।
భాసురలీలరాముఁడుసబాంధవుఁడైయెదురేగెనత్తఱిన్॥ ౧౭౪.

వ॥ అప్పట్టున. ౧౭౫.

క॥ తనకెదురుగవచ్చినరా । మునిపాదమ్ములకు మ్రొక్కి, మురహరుఁడపుడా।
వనితామణితోఁగూడి । యనఘాంగదేశబంధుసద్గుంబలరన్॥ ౧౭౬.

వ॥ వెండియు.

క॥ అటఁగృష్ణుండును బహితో । త్కటఢక్కాపటహభేరికాతూర్యగవా।
గ్భటులున్నలుదిక్కులఁబి । క్కటిలన్నిజపురముఁజేరెఁగౌతుకమొదవన్॥ ౧౭౭.

క॥ రథమునఁదనసతినిడుకొని । మథుసూదనుఁడెఱుఁగదేగ మానినులమనో।
రథములుదీరఁగహరిపైఁ । బృథుసుమవర్షంబుఁగురిసి రెంపుడులిప్పన్॥ ౧౭౮.

క॥ ఈతెఱఁగునఁబౌరజన । వ్రాతంబుకడుంజెలంగి వసుదేవసుతుం।
డాతెఱవతోడఁసతత । శ్రీతతమగునంతిపురముఁజేరెముదమునన్॥ ౧౮౦.

క॥ భూసురకాంతలఁగాంచెడు । భాసురనీరాజనములుపరికించుచున।
కౌసలనందనతోడ । న్వాసిల్లెన్నరిరసానుబంధమెలర్పన్॥ ౧౮౧.

వ॥ అప్పుడు. ౧౮౨.

క॥ దేవకికిన్వసుదేవున । కావనజాక్షుండుమ్రొక్కెనంగనతోడన్।
దీవనలొసంగివారును । భావరులనెకండుసేయఁదొడఁగెనంతిన్॥ ౧౮౩.

గీ॥ సూర్యుఁడస్త్రాద్రిజేరెనవాప్యతమము । నిండెబ్రహ్మాండమువరాజమండలంబు।
నుదయమయ్యెనుజంద్రికలూదవెదిశల । మదనుఁడలరెనుసామ్రాజ్యమదమునొందె॥ ౧౮౪.

వ॥ ఆసమయంబున. ౧౮౫.

ఉ॥ హరిజలకంబొనర్చిహృదయంబిగురొత్తఁగగంధమాలికా।
సురుచిరభూషణంబులనుశోభనచేలములన్ధరించి కాం।
తరసమనోజ్ఞపాయసఘృతప్లుతిభక్ష్యఫలేష్టశాకభో।
జ్యరసములన్భుజించిమధురాంబువుఁగ్రోలిసుఖంబునొందుమన్॥ ౧౮౬.

సీ॥ మంజులస్తంభాగ్రరంజితమాణిక్యకాంతులుదీపాధికతభజింప।
శృంగారమైనమెఱుంగుబంగరుకీలుబొమ్మలుకొమ్మలపోల్కిఁ దనర।
తోరణగండ్లనుసోఁకెడుతెమ్మెరల్చామరవిక్షేపసరణి వెలయఁ।
బొలుపొందపంజరములఁజిల్కపల్కులుశృంగారగాథలైచెన్నుమీఱఁ।
బద్మరాగప్రవాళసోపాననీల । మణికవాటప్రఘటితవజ్రమహితకుడ్య।
మరకతాంచితవేదికాస్ఫురణమరు । చారుతరమైనకేళికాసౌధమునను॥ ౧౮౭.

సీ॥ పగడాలకోండ్లబల్లగరాలపట్టెలచింద్రంపుపట్టెడజిగిఁజెలంగు।
హంసతూలంబుచేనలరెడిముకమాలుపాన్పుననించినపారిజాత।
సుమజాలములపైనిసొంపుగాఁగప్పిననన్నంపువలిపెమ్ముచెన్నుమీఱ।
బాలీసుటెక్కులబంగారుకాంతులెసంగుసింగారంపుశయ్యపైనఁ।
బవ్వళించినకంసారిభావమెఱిఁగి । పువ్వుఁబోఁణులుసత్యన్బ్రిభూతగత్న।
లసితభూషణరాజినలంకరింపఁ । దొణఁగిరప్పుడువేడుకల్గడలుకొనఁగ॥ ౧౭౮.

చ॥ సురుచిరశీతలాంబువులసుందరికింజలకంబులార్చిమేల్।
సరసపురంగుపావడమొసంగిచొకాటఁపుచీరెఁగట్టిసుం।
దరరుచిమించుకంచెలఁబదంపడిసంతనచేసితావులన్।
గరమరుదైనహాయల్గులుకుగంధమలందిసరుల్ఘటింపుచున్॥ ౧౭౯.

వ॥ మఱియును. ౧౮౦.

ఉ॥ అందముగుల్కుకుందనపుహొంగములున్నశిపువ్వుపైఁడిబా।
జ్బందులుసందిదండెలునుబాపటిబిందులుముద్దుటుంగరా।
లందెలుకమ్మలుంమురువులాదిగమిక్కుటమైనసొమ్ములం।
దందనలంకరించిరిభయానలుకస్తురిబొట్టుమున్నుగాన్॥ ౧౮౧.

గీ॥ ఈగతినలంకరించియయ్యగురుబోండ్లు । నిలువుటద్దంబుఁగడు మోలనిలిపిపలికి।
రతివరోనీవువిభునికిహర్షమొదవఁ । జేయనిఁకఁజనుమనఁజెలిసిగ్గునొందె॥ ౧౮౨.

వ॥ వెండియు. ౧౮౩.

గీ॥ తమ్మునరచూపులనుజూచిదంభలీల । బొమలుముడివైచిచిఱినవ్వుమోమునందు।
మొలకలెత్తంగనెమ్మేనఁబులకలొదవ । పొలఁతిభావంబుఁబొడఁగనివెలఁదులపుడు॥ ౧౮౪.

క॥ వలమురివాలుపుపైమును । వలపునబెగ్గడిలునీకువనితాసిగ్గే।
వలనుండివచ్చినేఁడ । వ్వలరాయనితంద్రడిమనసువలపించుటకున్॥ ౧౮౫.

గీ॥ పతిసమీపమునకుఁబనిచినదనుకనే । పడఁతులకునుసిగ్గుబొడముచుండుఁ।
బిదపఁబ్రియునకెంతమునమొదవింతురో । యొనరుజూతుగమ్మయిందువదన॥ ౧౮౬.

వ॥ అయిననువినుము. ౧౮౭.

గీ॥ ముదితరమ్మనిపిలువకమున్నెమగనిఁ । బొదువఁదగదమ్మవగకాఁడుపొలుపుమీఱి।
సకియదరిఁజేరవెన్కకుఁజనియదేమొ । విషమొసంగినఁగొనవమ్మవేడ్కఁగొమ్మ॥ ౧౮౮

వ॥ మఱియును. ౧౮౯.

చ॥ చెలువుఁడునీదుచన్గవనుజెక్కులగంధమలందఁబ్రేమతోఁ।
గులుకుచుఁగౌఁగిటన్బొదువుకొమ్మమకుందుఁడునీదుమోవిజొ।

ర్చిలుమఘవానియయ్యలరువిల్తునికేళి నొనర్ప నేర్పనన్।
దలఁగకవానితోఁ బెనఁగితద్దయుఁగూడుముకొమ్మ నెమ్మదిన్॥ ౨౦౦.

గీ॥ అనుచుఁజేడియలిత్తెఱంగున నుసత్య । నల్లనల్లన గేళికాహర్మ్యమునను।
హంసతూలికశయ్యపైనలరుశౌరి । సౌగమునకన్పిమరలిరిసంతసమున॥ ౨౦౧.

క॥ అంతరమాకాంతుఁడుదన । చెంతన్గ్రొమ్మించుతీవెచెలఁగుకయివడిన్।
వింతగవిలసిల్లెడున । య్యింతిఁగనుంగొనియెవేడ్కలింపుదలిర్పన్॥ ౨౦౨.

వ॥ మఱియును. ౨౦౩.

క॥ కుందనపుపైఁటచెఱగుము । కుందుఁడుచేఁబూనితిగిచికోమలియిఁకనీ।
కుందగునసిగ్గురమ్మని । కుందరదననెదనుజేర్చుకొనియిటుపలికెన్॥ ౨౦౪.

చ॥ కలువలఁ జేనందగుమొగంబిటుత్రిప్పుముచూడుకన్నులన్।
లలితమృణాలబాహులతలంబిగియారఁగఁగౌఁగిలించినీ।
కులుకుకుచద్వయంబులనుగోమలినాయెదఁజేర్చిమోవితే।
నెలుచవిఁజూడనిమ్ముదయనిప్పటిలన్ననునేలుకోమలీ॥ ౨౦౫.

వ॥ వెండియు. ౨౦౬.

సీ॥ కొమ్మనీకెమ్మోవికమ్మతేనియలానఁగల్గకుండినసుధాకాంక్షజను నె।
కలికినీగులుకుచన్గవనంటకుండినదుర్గాధిపత్యంబుదొరకు నెట్లు।
చెలియనీశ్రోణిపైఁజెయ్యాపకుండినఁజక్రవర్తిత్వ మేసరణినడుచు।
నింతినీయూరుపయింబరుండకయున్న ఫణిశాయిభావమేపగిదిఁజెల్లు।
వెలఁది! గళముననఖపఙ్క్తినిలుపకున్నఁ । బాంచజన్యధరత్వంబుపరగునెట్లు।
కాంతనినుఁగౌఁగిటనుజేర్పఁగలుగకున్న । బాహుచతురాకృతిత్వమేభంగినలరు॥ ౨౦౭.

వ॥ మఱియును. ౨౦౮.

గీ॥ కలికిరోకౌతుకమునలేఁగౌనునంద । గులుకుపుక్కిటఁబిరుదులఁగోర్కెదీరఁ।
గరముకరమూనకున్ననుగలదెనాకుఁ । దలఁపభువనత్రయాధిపత్యమ్ముమృగాక్షి॥ ౨౦౯.

గీ॥ అనుచుఁదద్దయుఁజేలించిహాళినించి । తమికటాక్షించివలపించుదయితునెదుటఁ।
గాంచిచన్నులుగల్లఁగాఁగౌతుకమునఁ । గౌఁగిటనుజేర్చిగులుకుచుఁగలసెఁగలికి॥ ౨౧౦.

మ॥ అసకృచ్చుంబనదంతదంశననఖవ్యాపారసంశ్లేషన।
ర్మసుధాపూరవచోవిశేషమృదుమర్మస్పర్శసంజాతమో।
హసముల్లాసనుమాస్త్రకేళులనుబ్రహ్మానందభూయిష్ఠమా।
నసులై సౌఖ్యచనుండిరయ్యురువురున్నవ్యానురాగంబులన్॥ ౨౧౧.

వ॥ వెండియు నివ్విధంబున నవ్వధూవరులు విలసిల్లుచున్న సమయంబున యుగపచ్చుంబితేతరేతరమంజులతాంబూల సుగంధబంధురాధరాభిరామంబై, యనురాగాతిశయసాంగత్యకుంచితపరస్పరకంఠవలయోత్స్థిల దవ్యక్తమనురిమాంచత్కారపోలారవంబై, సమకాలప్రవృత్తానోన్యాన్యసంవిష్టమనోజ్ఞావయవంబై, సహానటన్నిధుననిఘువనసమయచటులమణితరణితవిలసితంబై, సుఖాకరంబైన సురతంబు ప్రవర్తించునెడ మదనజనకుండు మెండుమీఱి హృదయంబుగదియించి ధైర్యంబుగలంగించి డంబుమీఱు దన్నవంగొనగోటమీటుచు మాటిమాటికి నూరూరంజేయుచు, నారడిబెట్టుకెమ్మోవి మునిపంటనొక్కుచు, మరుని ముకురంబులపగిదిం గొనురుమీఱు చెక్కులం జపేటంబులనుంచుచుం, గ్రొమ్మించుతీవెకరణి మెఱయు నప్పువ్వుబోణి మనోహరంబైన శరీరంబుం దనబాహాంతరాళంబునబంధించి జయించినంగాంచి యమ్మించుబోణి మదనకదనంబున నప్పరిభవంబుసహింపక రతిరహస్యరాద్ధాంతరహస్యవేదినిగావున రసవశంబునం బురుషాయమాణయై శౌరినిదిరస్కరించి పెనంగిన నయ్యిరువురు ననంగక్రీడావిశేషంబులంజెలంగుచు సమకాలస్ఖలనశమితమదనకదనసన్నాహులై ప్రసుక్కుచు శయ్యపైప్రవాలియు ననవరతోన్ముఖంబైన ప్రేమాతిరేకంబున నన్యోన్యవ్యాప్తతైకైకబాహాలింగిత పులకితగాత్రులై తత్కాలోచిత మనురాలాపజల్పనాశీలురై యున్నసమయంబున. ౨౧౨.

క॥ తూరుపుతెమ్మెరమొలకలు । తోరంబుగవీచిమించె దోరపుకాంతుల్ ।
వారకతిమిరమణంగెగా । కూరుతమలుకుక్కుటములుకూయంగదొణంగెన్॥ ౨౧౩.

వ॥ అట్టియెడ. ౨౧౪.

క॥ మంగళతూర్యరవంబులె । లంగవిహంగములుపంజరస్థులఘనసా।
రంగవరదమేళ్కొమ్మను । రంగనయనతోడననుచురహింబలుకంగన్॥ ౨౧౫.

వ॥ అప్పుడు. ౨౧౬.

సీ॥ అతివచన్నంతులనలరారుకస్తూరియురముపైశ్రీవత్ససరణిమెఱయ।
సురతజాగరముచేసాక్షిగనకన్నోయివారిజాకృతినొందివన్నెకెక్కం।
గళ్కిపన్నానలచేగందినకెమ్మోవిబింబఫలస్ఫూర్తిడంబుమీఱ।
గాంతకస్తురితిలకంబంటియానసంబెణాంకతులితమ్మైయింపుమీఱ।
నెలంతమణిహారములనొక్కెలెలమిమేన । లలితవనమాలికాచిహ్నములనవెలయం।
గాంతపైమోహసంభృతస్వాంతుండగుచుం । గేళిసదనంబువెడలెగోపాలమౌళి॥ ౨౧౭.

వ॥ వెండియు. ౨౧౮.

గీ॥ స్నానసంధ్యాద్యనుష్ఠానదానములను । సముచితంబుగసల్పుచుశౌరివిజయు।
తోడనిష్టానులాపములాడికొనుచు । నిష్టటిల్లుచునుండెనుశేర్పుమీఱ॥ ౨౧౯.

వ॥ అంతట. ౧౨౦.

ఉ॥ వాడినపూలదండలకువాతెరనంటినపంటిగంటులన్।
వీడిచెలంగుపెన్నెరులవేకువనిద్దురఁదేరుకన్నులన్।
బ్రోడజెలంగిమన్మథునిపోరునడప్పినరీతిఁదెల్పుచున్।
జేడియయంసభాగములఁజేతులువైచుచువచ్చెసొక్కుచున్॥ ౧౨౧.

క॥ కాంతలుసంతసమునఁశ్రీ। కాంతునితోరతులఁదేలికాంతాననన।
క్కాంతనుగద్దియనిడియే। కాంతంబునఁజెలులుచుట్టుఁగ్రమ్ముచనేడ్కన్॥ ౧౨౨.

గీ॥ ముకురమెదుటనిల్పిముదితలుకొందఱు। చికురములనుదువ్విచిక్కువడిన।
హారములుసడల్చిహాసువిూఱఁగఁబైటఁ। జక్కఁగానుసరిదిమక్కువలర॥ ౧౨౩.

వ॥ వెండియు. ౧౨౪.

ఉ॥ కన్నులుచల్లఁగాఁగనిమొగంబునమోములనంగఁజేర్చియా।
వెన్నునిఁగౌఁగిలించిమదివేడుకదీరఁగముచ్చటాడిసం।
పన్నతనొందిరోసలన్నృపాలతనూజమనోజవేదనా।
పన్నతదీరమోవిసుధపానమొనర్చిసుఖంబునొందితే॥ ౧౨౫.

గీ॥ కమ్మవిలుకానినెఱపువ్వుటమ్ములకును। సొమ్మసిలిమునుజెందిననుమ్మలికము।
దీరవేడ్కముకుందునిజేరిమదన। కేళులనుసొక్కఁగలిగెనేకీరవాణి॥ ౧౨౬.

గీ॥ కులుకుపన్నీటమెలఁదినకలపమునను। మేదురంబైనవనమాలిమేనుఁగౌఁగ।
లింపఁగల్గెనెవానితోసొంపుమీఱ। మరునికేళులమెలఁగితేమంజువాణి॥ ౧౨౭.

క॥ అనినెచ్చెలియలుబలుకున। చనములువీనులకువిందుసల్పఁగఁజెలిసి।
గ్గునుజిఱునవ్వునుపసమో। మునఁబెనఁగొనసఖులతోఁబెమురియుచునుండెన్॥ ౧౨౮.

వ॥ వెండియు. ౧౨౯.

క॥ హాటకచేలునితోస। య్యాటలఁబాటలనురతులనలరుచునెపుడున్।
బాటలగంధిముదంబునఁ। బాటిలుచుండెనలకలిమిఁభామినిపగిదిన్॥ ౧౩౦.

క॥ అంతటహేమంతమువడ। దంతావళకుంభసన్నిభస్తనదయితా।
ధ్వాంతరహితకాముకకా। లాంతకసమమైచెలంగెనాసమయమునన్॥ ౧౩౧.

సీ॥ కందర్పమాతంగకరపుష్కరోదీర్ణశీకరోపమహిమానీకమగుచుఁ।
గాంతాకుచాభోగగహ్వరఘరదుర్గభాగలీననిధానభావమగుచుఁ।
గాదంబనికురంబమోదాపనోదకసారసోల్లసితకాసారమగుచుఁ।
గహ్లారకచకోరకాళికాసలిభయంకరదివాకరదివ్యకిరణమగుచు।

గళితయౌవనవేశ్యాంగతులితశీత । లలితసౌభాగ్యసత్ప్రిపాకలితమగుచుఁ
గాంతనవతాలవృంతవిశ్రాంతమగుచు । నపుడువిలసిల్లెఁదత్సమయాగమంబు॥ ౧౩౨.

వ॥ మఱియును. ౨౩౩.

క॥ కాంతలుతతవిరహాగ్ని । క్లాంతలగుచుమోహజలధిఘనతరవేలా
ప్రాంతముతద్రజనీవే । లాంతముగనలేకయుండిరాసమయమునన్॥ ౨౩౪.

చ॥ దివములుసన్నగించెఁగడుదీర్ఘములైకనిపించెరాత్రులున్।
దవమునటించెదీనతనుదద్దయుమించెహిమాంబుధారలీ।
యవనియుఁబాడిపంటలసమంచితమైరహిమించెశీతమున్।
భువనమునాక్రమించెయదుపుంగవురీతివహించియత్తఱిన్॥ ౨౩౫.

వ॥ వెండియు. ౨౩౬.

క॥ వడవడవణఁకుచుసూర్యుఁడు । తడవునరింపకపరాద్రిదరిఁజేరియుఁగా
వెడలఁడుచలికులికియనన్ । బుడమిన్రాత్రియొరులఁబొదువుటయరుదే॥ ౨౩౭.

వ॥ ఆసమయంబున. ౨౩౮.

గీ॥ సరసకమలాకరవిహారచందనాను । లేపవాతాయనాస్తిచంద్రోపలస్థ
లీనివేశనచంద్రశాలానివాస । ములనిరాదరుఁడైయుండిమురహరుండు॥ ౨౩౯.

చ॥ సరసకదుష్ణనీరములస్నానమొనర్చికటూష్ణభోజ్యముల్।
కరముభుజించితానగరుగంధముఁబూసిలవంగజాతిభా।
సురమగుహేస్యమందిచలిసోకనిసౌధమునన్వసించిసా।
దరముగహంసతూలయుతతల్పముపైఁబవళించియంతటన్॥ ౨౪౦.

క॥ చలిచలియనుచురమాధవుఁ । డలచెలిచనుగవనుడాగియానందమునన్।
జెలరేఁగుమవలరాయని । కళలన్విలసిల్లిప్రొద్దుగడుపుచునుండెన్॥ ౨౪౧.

వ॥ ఈతీరు నాగ్నజితితో దనరారుచు ననంతరంబ. ౨౪౨.

క॥ శ్రుతకీర్తితనూజన్వి । శ్రుతకీర్తిన్భద్రకన్యసుచరితధన్యన్।
గ్రతుభుగ్వరులెన్నఁగఁడా । సతివేడ్కనుబెండ్లియాడెనచ్యుతుఁడంతన్॥ ౨౪౩.

వ॥ మఱియును. ౨౪౪.

క॥ పక్షీంద్రుఁడుమున్నమరుల । శిక్షించియమృతముఁదెచ్చిచెలఁగినపగిదిన్।
గుక్షిలిపులఁగదివిహరివి । లక్షణముగఁబెండ్లియాడెలక్షణనపుడున్॥ ౨౪౫.

వ॥ వెండియు. ౨౪౬.

గీ॥ వైష్మియునుజాంబవతిసత్యభామమిత్ర । విందకాళిందికోసలవిభుతనూజ
భద్రలక్షణలాదిగాభామలోలయుఁ । బరిఢవిల్లుచునుండెగోపాలమౌళి॥ ౨౪౭.

వ॥ ఇవ్విధంబున లీలాగృహీతశరీరుండైన మదనగోపాలవల్లభుండు విలాసినీసహస్రంబులతోఁ గందర్పకేళుల విలసిల్లుచు మన్మథానిరుద్ధాది పుత్రపౌత్రకోటితో నానందించుచు దుష్టనిగ్రహపూర్వకంబుగా శిష్టపరిపాలనంబొనరించుచు ద్వారకానగరంబున సుఖంబుననుండెనని సూతుండు శౌనకాదులకుం దెలిపిన నమ్మునీంద్రు లమందానందమకరందసందోహహృదయారవిందులై యతని నభినందించిరి. ౨౪౮.

గీ॥ వల్లవీపల్లవోల్లాసముల్లసమున । వినినఁజదివినవ్రాసినజనులకెపుడు।
మదనగోపాలమౌళిసమ్మదముతోడఁ । సకలసంపదలొసఁగునుసంతతంబు॥ ౨౪౯.

చ॥ శ్రీకమనీయరూపతులసీదళగుంభితదివ్యమాలికా।
స్వీకరణానురూపకవిశేఖరదత్తరసోల్లసత్పదా।
ర్ధాకృతిశోపహారనికరాకలనోపచితస్వరూపభ।
ద్రాకరశోభనాద్రిశిఖరాంచితదీపఘునద్వనీపకా॥ ౨౫౦.

స్రగ్విణి॥ ఇందిరాదృక్చకోరేందుబింబన్ముఖా । వందినీతామితౌవార్యసంపత్సుఖా।
నిందితప్రహాదినీనీతిభాస్వన్నఖా । నందితాగేంద్రకన్యావచస్త్రీసఖా॥ ౨౫౧.

గద్య॥ఇది శ్రీమాడభూషికులపయోవారాశిసుధాకర వేదాంతాచార్యతనూభవ వైనతేయకటాక్షలబ్ధ విద్వత్కవిరాజమనోరంజక సంగీతసాహిత్యకవిత్వచతుర నరసింహాచార్యప్రణీతంబైన వల్లవీపల్లవోల్లాసంబను సత్యాపరిణయాఖ్యానప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

SREE-VIJAYANTI.

Rates of subscription (inclusive of postage).

Per One year (in advance)	**Rs**	**2**	**8**	**0**
Per six months. ,, ..	,,	**1**	**8**	**0**
Single copy. .	,,	**0**	**6**	**0**

శ్రీవైజయంతీకార్యస్థానమున వెలకు దొరుకు గ్రంథములు:—

			వెల.	వైజయంతీ చందాదారులకు
చమత్కారతరంగిణి—				
No 1	ఖేచరోల్లాసము ప. శ్రీనివాసాచార్య (బి. ఏ.) విరచితము	Rs	0 2 0	0 1 6
No 2	మంజువాణీవిజయము. రాయబహదురు ప. అనంతాచార్యవిరచితము	,,	0 4 0	0 3 0
No 3.	మదనమోహనచరిత్ర మాడభూషి వేంకటాచార్య విరచితము	,,	0 4 0	0 3 0
No 4	సోమశర్మాభ్యుదయము కొమాండూరు అనంతాచార్యవిరచితము	,,	0 6 0	0 5 0
కృతితరంగిణి—				
No 1	రుక్మిణీపరిణయము కూచిమంచి తిమ్మకవి ప్రణీతము	,,	1 0 0	0 12 0
No 2.	జూలూరి అప్పయ్యపంతులుగారి (1) శ్రీనివాసతారావళి (2) రామపంచాశత్కందములు (3) యదువంశభూషణ శతకము	,,	0 4 0	0 3 0
No 3	శకుంతలాపరిణయము కృష్ణకవిప్రణీతము	,,	1 0 0	0 12 0
No 4.	ధనంజయవిజయము కొక్కొండ వేంకటరత్నముపంతులుగారిచే రచితము	,,	0 4 0	0 3 0
	భరతాభ్యుదయము: విద్వన్నభినవపండితరాయ మాడభూషి వేంకటాచార్య ప్రణీతము.	,,	1 0 0	0 12 0

[illegible]యువారు వైజయంతీపత్రికాధిపతులకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

శ్రీరస్తు.

మనువసుచరిత్రాద్యనేకగ్రంథార్థనిబోధనచాతుర్యులగు

జూలూరి - అప్పయ్యపంతులుగారిచే

రచింపఁబడిన

శ్రీనివాస తారావళి,
రామపంచావింశత్కందములు,
యదువంశభూషణ శతకము.

అనుగ్రంథములు.

ఇవి

పనప్పాకము - శ్రీనివాసాచార్యులు (బి. ఏ.,) గారిచేఁ

పరిశీలింపఁబడి

ఊ॥ - పుష్పరథసెట్టి అండు కంపెనియొక్క

కళారత్నాకరముద్రాక్షరశాలయందు

ముద్రితమయి

ప్రకటింపఁబడియె.

1893.

Registered Copy-right.

EDITOR'S NOTE.

Juluri Appiah Pantulu Garu is the author of the three sets of verses which I have much pleasure in printing in the following pages. Apart from their merit, which is considerable, I have thought this homage to be due to a Scholar, who, as the primier commentator on such Telugu classical works as the Manu Charitra and Vasu Charitra, has placed lovers and readers of Telugu Literature under a lasting obligation by helping Mr. C. P. Brown, the most renowned friend of that Literature in modern times, in bringing to light valuable writings from unmerited obscurity and neglect.

P. SREENIVASA CHARLU.

EGMORE,
August 1893.

శ్రీరస్తు.

శ్రీనివాసతారావళి.

సీ॥ శ్రీకరపద్మావతీకుచాశ్లిష్టభుజాంతరుండు విభానిరంతరుండు।
సారయశోజితతారహారపటీరనారదుండు కృపావిశారదుండు।
నిజపదానతభక్తనివహదుర్భవబంధమోచనుండు సరోజలోచనుండు।
కాంచనరత్నమయాంచితభూషావిచక్షణుండిభరాజరక్షణుండు।
మహితభువనత్రయీలసన్మంగళప్ర। దాయకుండు నాప్రాణనాయకుండు।
కాంతశ్రీవేంకటాద్రినిశాంతుఁడైన। శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోణి॥ ౧॥

సీ॥ అలభామకుచసీమ నలఁదిన శ్రీచందనంబుచే నొప్పవక్షంబుతోడ।
వెసదానిపసమేనిపసుపాని రాణించు నీటుదుప్పటివల్లెవాటుతోడ।
నాఁబోటికొనగోటిచేఁబాటిలెడు నాఁటులమరిన చెక్కుటద్దములతోడ।
నాధీరపదసారసాలక్తకలితమైకనుపట్టుఫాలభాగంబుతోడ।
వన్నెగుల్కుచు రాఁగనీచిన్నె లేఁడ। వన్నమాత్ర నెయలిగి రాకున్న వాఁడు।
కాంతశ్రీవేంకటాద్రినిశాంతుఁడైన। శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోణి॥ ౨॥

సీ॥ పండువెన్నెలలోన నిండారఁబూచిన యెలమావితోఁటలో నలరుమేటి।
పటికమెట్టికల నురుటమైన చెంగల్వకొలనిచెంగట మందములయపవన।
మొలయంగ లలితమా చలువఊాఊాతిన్నె నలువొందఁగమ్మతావులుఘటించు।
నరవిరిపాన్పుపై నదిమి కౌఁగటఁ జేర్చి చిలుకసామ్రాణివజీరుకేళి।
కలనుదనియించి వలపించి వలచినట్టి। చెలువుఁ డెడఁబాయ నే నోర్వఁగలనటమ్మ।
కాంతశ్రీవేంకటాద్రినిశాంతుఁడైన। శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోణి॥ ౩॥

సీ॥ కురులుచక్కఁగదువ్వి గొప్పకొప్పమరించి సొబగైనవిరిసరుల్ చుట్టునమ్మ।
చొక్కమూకమ్మకస్తూరిచే నీటుగాఁ దిలకంబు నుదుటిపై దిద్దునమ్మ।
కొమరైనచెక్కుటద్దములపైఁ గొనగోటఁ దీరుగా మకరికల్ దీర్చునమ్మ।
కురుమంజిముత్తెంపుసరులచిక్కెడలించి వలుదగుబ్బల గంధములఁదునమ్మ।
ఇటులునను గారవించు ప్రాణేశుఁడకట। రాకయున్నాఁడు నేఁడు నిరాకరించి।
కాంతశ్రీవేంకటాద్రినిశాంతుఁడైన। శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోణి॥ ౪॥

సీ॥ చెలువునిముఖచంద్రకళలు గాంచినఁగాక లలిమోహతమమెట్లుతొలఁగునమ్మ।
ప్రియునికెమ్మోవితేనియలు గ్రోలినఁగాక మారవిదాహ మెట్లాఱునమ్మ।
రమణుని వెడఁదయురమ్ము గ్రుమ్మినఁగాక గుబ్బలపొగరెట్లుకుందునమ్మ।
పతికరుణారసామృతముఁ జిల్కినఁగాక విరహతాపం బెట్లువిరియునమ్మ।
కొమ్మ నేఁదాళలేనమ్మ యెమ్మెకాని। కిమ్ముగా నాదువిరహభరమ్ముఁ దెలిపి।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన। శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోణి॥ ౫॥

సీ॥ వానివాతెరతేనెలానిసోలుటలేమి టారికి నేఁడుచేకూరెనొక్కొ।
కళలూరువాని చెక్కిలిముద్దుఁగొనుటలే జలజపాణికి నేఁడుకలిగెనొక్కొ।
గుబ్బచన్నులవానిఁ గ్రుమ్ముటలే రాజవదనకు నేఁడు చేపడియెనొక్కొ।
వానిఁబైకొనివింతవగలచేఁగూడుటే తెఱవకు నేఁడుసిద్ధించెనొక్కొ।
బాలయీలీల నేజవరాలిపాల। మేలువాఁడయ్యెనోయింతజాలమేల।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన। శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోణి॥ ౬॥

సీ॥ అతివరోదయవాఁడటంచునెంచితిఁగాని యతినిర్దయుండౌటమతినెఱుంగ।
ననుఁబాయకుండునంచని నమ్మితినిగాని మోమైనఁజూచుటలేమి నెఱుఁగఁ।
బ్రియముతోనన్నాదరించునంచుండితిఁగాని నాపైఁగూర్మి మాను టెఱుఁగ।
సరసులలోమేటిసరసుఁడంచని కోరితిని గాని మూఢచిత్తునిఁగ నెఱుఁగ।
నిట్టివానికి నామాన మెల్లఁజూఱ। వుచ్చి తెలియక నేమోసపోతినమ్మ।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన। శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోణి॥ ౭॥

సీ॥ మదిలోన నామీఁదమమత లేకున్నఁ బ్రస్తావంబు గానైనఁ దలఁచరాదె।
యిటనన్నుఁబాయకుండుటకిచ్చలేకున్న రారాదెయొకసారియారకైన।
నాసక్తిమీఱఁగన్నారఁజూచుటమానుకొన్నఁ గ్రేఁగంటఁగన్గొనఁగరాదె।
యనురాగమున ముచ్చటాడనొల్లకయున్నఁ బల్లెత్తినాతోడఁ బల్కరాదె।
యిట్టినిర్దయఁబూనుటకేమియెగ్గు। చేసితినొకానివానికేచెల్లెనకట।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన। శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోణి॥ ౮॥

సీ॥ మదినెంతయల్కనాకొదవినఁ దనమదిచిటులునోయనిబయల్ నేయవెఱతు।
నాపయినొకవేళఁ గోపంబు చేనున్నఁ జనవుచేసుకయిదేమనఁగవెఱతు।
మృదుభావమునియెంచి మేలంబు గానైనఁ బదరివానికిమాఱుపల్కవెఱతు।
మనసు రానుపచార మొనరించు నెడనేదివేళకేమోయని చాలవెఱతు।
నిటులనేనెంతతనచిత్తమెఱిఁగినడచు। కొన్నదయమాలిన న్నేలుకొనకెడాయెఁ।
గాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన। శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోణి॥ ౯॥

సీ॥ మదినింతనిర్దయఁగుదురుకొల్పినవాని నెదఁగోరఁదగదనియెంచుకొంటి।
వలపుఁజెందనివాని చెలిమికాసయొనర్ప నేమిఫలంబనియెంచుకొంటిఁ।
గన్నెత్తిచూడకయున్నట్టివానిపై నేటికీమరులనియెంచుకొంటిఁ।
దోడిచేడెలలోన నాడికలాయెఁగాయిదియె చాలునటంచు నెంచుకొంటి।
నెన్నివిధముల నే నెంచుకొన్నవాని । యెడవిరక్తిజనింపదే నేమి సేతుఁ।
గాంత శ్రీవెంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁదేఁగదే చిగురుఁబోణి॥ ౧౦॥

సీ॥ ముద్దియతిలకంబుఁదిద్దుచో నాం చెక్కుటద్దంబుఁజూచునె యారితనము।
మగువ నే కౌఁటికిచ్చుమడుపఁదుకొను వేళనును మోవి మొనపంటనొక్కుహొయలు।
నెలనాఁగ నే గంధములఁదుచో నాచన్నుగుబ్బలపై వ్రాలుగబ్బివలపు।
నింతి నే మోడివహించినప్పుడునన్ను సరసతఁబలికించుజాణతనముఁ।
దలఁచుకొన్నను నామదితత్తఱించు । నట్టిప్రియుఁడెంతనిర్దయుండాయెనమ్మ।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁదేఁగఁదే చిగురుఁబోణి॥ ౧౧॥

సీ॥ కెంపురాజిగి చెక్కడంపునిద్దాకుందనంపుఁబసిండియందంపుఁదళుకు।
మేడలోపలరతిమీనాంకవిజయముల్ వ్రాసినమేల్పందువాపటంబు।
క్రిందఁబచ్చలకోళ్లకీలుజాల్వాపట్టెమంచముపై మించునంచగఱుల।
పానుపునందునెపైనసూరెపుటంబు తలగడలాని చిత్తములుపల్ల।
వింప నేనును నాప్రాణవిభుఁడు జోడు । గూడియుండుట లెపుడు చేకూడునమ్మ।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁదేఁగదే చిగురుఁబోణి॥ ౧౨॥

సీ॥ తెలివైనపన్నీట జలకమాడిను నేరిబస్మాసొరంగు తాబందుగట్టి।
కళుకుల్కుజిల్గుచెంగావిచీరధరించి రంగైనపైఠిణీఱవికఁదొడిగి।
తివిరిగోరోచనాతిలకంబుదిద్ది గుబ్బలపైనికుంకుమపంకములఁది।
జాలుకొప్పునఁబూలసరులునిండఁగఁజుట్టి నవ్యరత్నవిభూషణములు దాల్చి।
వింతగానిట్లు కైసేసి చెంతఁజేరు । వేళ ననుఁగాంచి తమిమించి సోలునమ్మ।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁదేఁగదే చిగురుఁబోణి॥ ౧౩॥

సీ॥ చానవే పూదేనెసోనవే నీదయనానవే యిఁకలతకూనయనుచు।
నింతివే కంతుచౌదంతివే మల్లెపూబంతివే యేటికీపంతమనుచుఁ।
గల్కివే మదనుపూములికివే నాతోడఁబల్కవే చిల్కలకొల్కియనుచుఁ।
బ్రోడవే కన్నెత్తిచూడవే యీమోడివీడవే నేను నీవాఁడననుచు।
మొల్లమగుప్రేమ నామదిఁజల్లసేయుఁ । జెల్లఁబోయిట్లు నే నల్కఁజెందు వేళఁ।
గాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁదేఁగదే చిగురుఁబోణి॥ ౧౪॥

సీ॥ తళుకుఁజూపులవానిఁ దిలకింపవలదఁటే కలికి యీకన్నులుగలఫలంబు।
అలవానితో మేలమాడంగవలదఁటే చెలియ యీసరసోక్తిగలఫలంబు।
ఉబ్బి కౌఁగిటవాని నొత్తంగవలదఁటే నెలఁత యీగుబ్బలుగలఫలంబు।
మేటిరతులవాని మెప్పింపవలదఁటే లలితాంగి యీమేనుగలఫలంబు।
సుదతి ప్రియుఁ బాసియున్న యీసొబగులెల్ల । నడవిఁ గాసిన వెన్నెలలౌఁ గదమ్మ।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోఁణి॥ ౧౫॥

సీ॥ సుదతిరో నినుఁ బ్రాణపదముగా మది నెంతు నిదిని జంబను మాట లెడసె నేమొ।
తానె నాపాలిటిదైవంబుగా నెంచియుండుట మదిఁ దోఁచకుండెనేమొ।
నమ్మిన చెలి నేఁచ న్యాయంబు గాదని యక్కటా తెలియలేఁడాయె నేమొ।
తనువుగలన్నాళ్లు నినుఁ బాయనని నాకొసంగిన బాసఁ దొలంగెనేమొ।
యింతనీపైన నీమాట లెఱుకపఱిచి । వరుసఁ దమిరేఁచి నాపైనిఁ గరుణఁ బూని।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోఁణి॥ ౧౬॥

సీ॥ పొత్తున నే కాని భుజియింప నొల్లనివానికి నేఁగాని దాననైతి।
మునిపంటమడుపొసంగినఁగాని యొల్లనివానికి నేఁగాని దాననైతిఁ।
బయ్యెదపైఁగాని పవళింప నొల్లనివానికి నేఁగాని దాననైతి।
నిండుకౌఁగిటఁగాని నిదురింప నొల్లనివానికి నేఁగాని దాననైతి।
నిటులు తనకూర్మిఁ గనఁ జేసి కుటిలుఁడగుచు। వంచన మొనర్ప నెల్లు సహించుదానఁ।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోఁణి॥ ౧౭॥

సీ॥ కొమ్మ నీయధరామృతమ్మానకున్నచోఁ గమ్మవిల్తుని సెకల్గుమ్మరించు।
బాల నీమృదువచోలీలఁ గాంచకయున్నఁ గేళిశుకాళి విరాళిఁ గొల్పు।
సుదతి నీకీల్జడఁ జుట్టిపట్టకయున్నఁ గోదమతుమ్మెదరొదల్మదిఁ గలంచుఁ।
జెలియ నీయూర్పు మైఁబొలయకయున్న నీచలువ తెమ్మెర డాకనిలువరాద।
టంచు నర్మోక్తులాడుచు సనఁగి పెనఁగి । మనసుఁ గరఁగించి దక్కించుకొనుఁ గదమ్మ।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోఁణి॥ ౧౮॥

సీ॥ అలదానిముందు మాయలకులోనాయెఁగా నాయింటి చాయ రాఁడాయెనమ్మ।
నామగనాలల్లదేమి బోధించెనో కలనైన నాపేరుఁ దలఁచఁడమ్మ।
తగులాటమైన యాతాటోటువగలాఁడి వలఁ జిక్కి దానిల్లు వదలఁడమ్మ।
కాఁపురంబులగుత్తకత్తెయై పాపజాతి గయాళి చలము సాధించెనమ్మ।
దానిననమేమి పని కొఱగాని మోడి । పూని యిటు రానిపతి నన్ బోలుఁగాని।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోఁణి॥ ౧౯॥

సీ॥ కదిసి మోమున మోముఁ గదియించి కదియించి పదరి పెన్నెఱికొప్పుఁ బట్టి పట్టి।
గుత్తంపుఁ గౌఁగిటఁ గుదియించి కుదియించి కొదమ గుబ్బలు గోరఁ జిదిమి చిదిమి।
నిద్దంపుఁ జెక్కిళ్లు ముద్దాడి ముద్దాడి యధరసుధారసమాని యాని।
కళలయిక్కువలంటి కరఁగించి కరఁగించి నెమ్మి గళధ్వను లెన్నెఱపి నెఱపి।
జాణతన మొప్ప సమరతి సలిపి సలిపి। యిచ్చనిచ్చలు ననుఁ గూడి మెచ్చునమ్మ।
కాంత శ్రీవేంకటాద్రినికాంతుఁడైన। శ్రీనివాసుని దేఁగదే చిగురుఁబోణి॥ ౨౦॥

సీ॥ తుమ్మెదయెలగోలు గమ్ము పుప్పొడి దుమారమ్ము రేఁపుచు హొద్దామ్మి కెక్క।
నిమ్ముల మదకోకిలమ్ము సిద్దిల్లు మ్మరమ్ము గఁ గోలాహలమ్మొనర్ప।
హుమ్మని కెంపు మొగమ్ము తేజీనెక్కి కమ్మవిల్వాఁడు పాతమ్మి దాయ।
దెమ్మెరసరదార్లు నెమ్మితో నుభయపార్శ్వమ్ములఁ గొలువఁ దేజమ్ము తోడ।
నమ్మ నేఁ జెల్ల విరహిజనమ్ము మీఁదఁ। గ్రమ్ముచును దాడి వెట్టెఁ బంతమ్ము మీఱఁ।
గాంత శ్రీవేంకటాద్రినికాంతుఁడైన। శ్రీనివాసుని దేఁగదే చిగురుఁబోణి॥ ౨౧॥

సీ॥ వలరాజు తురుపు కావాదీఱినట్టి రాచిల్క తేజీనెక్కి చికిలి గేదఁ।
గితుపాకి డాకేలఁ గీలించి పుప్పొడి ముందుగట్టన చేసి కుల్లె మొగ్గ।
గుండమురించి నెక్కొను కమ్మకస్తూరి రంజకమ్ము ఘటించి కొంజకెజ్జి।
గన్నేరు విరినిప్పుగాఁ జెక్కి తన పెన్నురమ్మున కెత్తి ధాంధమ్మటంచు।
మ్రోయ నాచన్నుఁగవ నాఁట నేయసాఁగె। జాలిఁ గొనియింక నేఁ దాళఁజాలనమ్మ।
కాంత శ్రీవెంకటాద్రినికాంతుఁడైన। శ్రీనివాసుని దేఁగ[illegible] ౨౨॥

సీ॥ మదనసౌందర్యైకసదన మాసారసవదనఁ గాఱింపనీకదన యనుచు।
సోమభాసురకళాస్తోమ మోమోట లేదా మానకే చెదు లేమ ననుచుఁ।
పవనచాలితపురోపవనమా యువిదపైఁ బవనాన దీనఁ బెంపవు నయనుచు।
శుకమయాస్యజితకింశుకమ శుకోక్తి నూరకమచ్చరించి పల్కుము యనుచు।
నెంత మీరన్నఁ బూఁదూపు లేయఁగాయ। వీవరొద నేయసాఁగె రీవిధ మెఱింగి।
కాంత శ్రీవేంకటాద్రినికాంతుఁడైన। శ్రీనివాసుని దేఁగఁదే చిగురుఁబోణి॥ ౨౩॥

సీ॥ నినుఁ బాసి నేనెక్కు నిముసమైనను దాళఁజాల నీవేళ నన్నేలుకోర।
పతివిడనాడిన సతి బ్రతుకేమని సాటిబోటులు నవ్వఁ జొఁగరటర।
చెలిమి యొనర్చిన చెలి నింత నగుఁబాటు నేయఁబూనిన దైవసాయమటర।
తనువు నీసొమ్ము నీదాన నాపై నింత చలమేలరార నాసామి లేర।
యనుచు నేవిన్నవించిన యటుల వాని। మనసు గరఁగెడునట్లుగా మనవి చేసి।
కాంత శ్రీవేంకటాద్రినికాంతుఁడైన। శ్రీనివాసుని దేఁగదే చిగురుఁబోణి॥ ౨౪॥

సీ॥ రాచిల్క నంపి తేరమణుని యోష్ఠబింబముఁ జెందిపిల్వఁ దామఱచునేమొ।
తేఁటి నచ్చటి కంపి తే ప్రియు మోముఁ దామరఁ జేరిపిల్వఁ దామఱచునేమొ।
కేకి నంపిన నాథు మైకాంతి ఘనమని మరులొంది పిల్వఁ దామఱచునేమొ।
యలచకోరిక నంపన తని హాసజ్యోత్స్న దొరలినఁ బిల్వఁ దామఱచునేమొ।
యిటులుగావున నామనోహరుని నన్నుఁ । గూర్చు నుపకృతి కీవె మేకొనఁగదమ్మ।
కాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోణి॥ ౨౫॥

సీ॥ కరుణతో నాకన్నికముగ వాఁడిటవచ్చి సొలయుచు నా చెంత నిలిచినట్లు।
నిలిచి కొంకుచు నేమి పలుక నేరక యున్నఁ బ్రేమ నే నయి పల్కరించినట్లు।
పల్కరించిన యంత బాళితో నన్నాడించి ముచ్చటలఁ దేలించినట్లు।
తేలించి నా చింత దీఱఁగాఁగటఁ జేర్చి యెలమితో రతుల నన్నేలినట్లు।
ఇటులు మటుమాయకలఁ గాంచియించు విల్తు। పటుశరజ్వాలికలకు లోఁబడితి మిగులఁ।
గాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోణి॥ ౨౬॥

సీ॥ వెలఁది నీతో విన్నవించిన వేళావిశేషమో లేక నేఁ జేయు పుణ్య
ఫలములీడేఱెనో తెలియంగ రాదు నేనిన్న రాతిరిఁ గలఁ గన్నయట్లు।
నావిభుఁడిలు సేరె నా చింత లిఁక దీఱెఁ గోరికల్ చేకూఱెఁ గూర్మి మీఱెఁ।
గరుణ జూలూర్యప్పకవి నేలు నా ప్రాణలోలునితో సుఖలీలఁ గూడి।
మెలఁగు భాగ్యంబుఁ గంటి నిమ్మెయి నిమీఁద । నెన్నటికి నైన దయ లేక యెడసె నేనిఁ।
గాంత శ్రీవేంకటాద్రినిశాంతుఁడైన । శ్రీనివాసునిఁ దేఁగదే చిగురుఁబోణి॥ ౨౭॥

సంపూర్ణము.

శ్రీరస్తు.

రామపంచాశత్కందములు.

క॥ శ్రీకరసుగుణాకరరిపు । భీకరరుచిహానితనముచిభిన్మణిఘృణినా।
శీకోద్భవపాకారిపి । నాకధరాభినుతలోకనాయకరామా॥ ౧॥

క॥ శ్రీమహిజాకామఘన । శ్యామమునిస్తోమవినుతజన్యామరజి।
ద్భీమార్యలలామాఘవి । రామాతిఘృణాభిరామరఘువరరామా॥ ౨॥

క॥ భూరిదయాసారదర । స్మేరదరత్కమలనయనమిహికాంశుశర।
న్నీరదదరనారదశర । పారదపాండురయశోవిభాసురరామా॥ ౩॥

క॥ భీషణఖరదూషణమద । శోషణప్రణతార్తిహరణసురుచిరమణిమ।
ద్భూషణమృదుభాషణబుధ । పోషణచణతరణివంశభూషణరామా॥ ౪॥

క॥ భూసురహితభాసురచరి । తాసురసంత్రాసకరశరాసనబలవ।
ద్వాసవతనయాసుమరు । ద్గ్రాసలసత్త్వదరభోగిగణవరరామా॥ ౫॥

క॥ కరుణారసవరుణాలయ । తరుణారుణకమలచరణదానవహరణా।
శరణాగతభరణాతివి । తరణైకాభరణభవవిదారణరామా॥ ౬॥

క॥ కుండలయుగమండితమృదు । గండస్థలచండదనుజఖండనపటుదో।
ర్దండాశ్రితషండావన । శౌండాండజకాండకాండజనయనరామా॥ ౭॥

క॥ వందనముసనందనముని । వందితచరణారవిందవైకుంఠదశ।
స్యందనవరనందనబుధ । చందనతనులిప్తసురభిచందనరామా॥ ౮॥

క॥ దీనపరాధీనపరా । హీనవిహంగమకులీనహీనాత్ముఁడనా।
నేనాత్వదనూనగుణా । ఖ్యానముసేయఁదగువాఁడహరిహరి రామా॥ ౯॥

క॥ రామాయనివేమాఱొక । భామామణిచిలుకఁబెంచిపలికించినయా।
లేమకుఁగడుప్రేమఁబరమ । ధామ మొసంగితివిగాదెతడయకరామా॥ ౧౦॥

క॥ కొంచకనువిరించినిగిఱు । రించిశ్రుతుల్గొన్నరేయిద్రిమ్మరిమిన్నం।
బించంబడఁగించుటకును । దంచితమీనంబవైతివౌభళిరామా॥ ౧౧॥

క॥ కమఠాకృతినమరాసురు । లమృతాబ్ధినిద్రచ్చువేళనడుగంటినమం।
థమహీధ్రముసమధికస । త్త్వముచేఁదేల్చితివియద్భుతంబుగరామా॥ ౧౨॥

క॥ ధరఁబుట్టుకశరనిధిలోఁ । జొరఁబాఱుకడానికంటిసోఁకుడు కేనిం।
బరిమార్చుటకరుదారఁగఁ । గిరివై తివిగాదెయశముగీల్కొన రామా॥ ౧౩॥

క॥ దంభోళిధరాంభోరుహ । సంభవభవముఖ్యులక్కజంబందసభా।
స్తంభంబునడింభద్రో । హింభంజించుటకుఁబొడమితెలిమిని రామా॥ ౧౪॥

క॥ వడుగనఁదగి పుడమినిమూ । డడుగులుబలినడుగనిడినడరుచుమహిమా।
ఢ్యుఁడవై కడువడిఁజేకొని । తెడసూపకముజ్జగంబులెంతయు రామా॥ ౧౫॥

క॥ ఖ్యాతిగభృగుజాతుఁడవై । నీతనయోర్వీతలాధినేతలనుధరి।
త్రీతలమునశాతకుఠా । రాతతహతిఁద్రుంచిమించితౌనా రామా॥ ౧౬॥

క॥ దశముఖముఖపిశితాశవ । రశతంబులఁద్రుంచిసురలరక్షించుటకై।
దశరథగర్భశరధిపూ । ర్ణశరద్విధుఁడనజనించినాఁడవు రామా॥ ౧౭॥

క॥ హలివై దోర్బలివై భూ । స్థలిపై బలరాముఁడనఁగజనియించిమదాం।
ధులనెల్లనుబొలియించిక । తలభారంబుడిపితౌఁబదంపడి రామా॥ ౧౮॥

క॥ బుద్ధతనుబ్రసిద్ధుఁడవై । శుద్ధమతింద్రిపురసురనిషూదనకాంతా।
బద్ధవ్రతరుద్ధమునుస । మిద్ధగతింజేసితౌమహీవర రామా॥ ౧౯॥

క॥ కలిగర్వముఁదొలగించఁగ । నలగాటపుతేజినెక్కియడిదముకేలం।
దులకింపఁగఁగలికియనన్ । ఖలషండముఁద్రుంచితీవకావే రామా॥ ౨౦॥

క॥ సేవకజనశేవధివని । ప్రావీణ్యముతోడబుధులుపలికినపలుకుల్।
నేవినినిను సేవించితి । నావలనీచిత్తమెట్టులట్లగు రామా॥ ౨౧॥

క॥ అక్కటయనిమక్కువఁగని । గ్రక్కుననననుఁబ్రోవకున్నఁగావఁగవేఱే।
దిక్కెవ్వరునెక్కొనువగ । లెక్కరణింబాయఁదెల్పవేదయ రామా॥ ౨౨॥

క॥ నీవారమునావాగల । దేవారక్షింతుననుటదృఢముగనేనిన్।
నీవాఁడనిదేవిడకు । నేవేగననేరసారెనిజముగ రామా॥ ౨౩॥

క॥ అప్పానినుదెప్పితినని । తప్పుగనీవెన్నఁబోకుదయతోనీవా।
చొప్పనమునుజెప్పితివను । టొప్పగవినుచుంటనంటినోడక రామా॥ ౨౪॥

క॥ మీపదరజమాపదలను । బాపఁదగుందొల్లిశాపభరమునశిలయా।
తాపసకులరూపవతి । న్వేపరముపవిత్రఁజేసివెలయవె రామా॥ ౨౫॥

క॥ నమ్మిననినునమ్మఁగవలె । నమ్మంగాఁదగనివారినమ్మఁగనేలా।
నమ్మినరేద్రిమ్మరిదొర । తమ్మునిదయఁబ్రోచితివికదామును రామా॥ ౨౬॥

క॥ నేనన్నిటఁ హీనాత్ముఁడ । నైన భవత్కరుణఁ జెందు నంతను జనుఁడం।
గా నామా నేనా నీ । తో నా వెతలుగ్గడించ దూఱక రామా॥ ౨౭॥

క॥ నీదాసుఁడనై దీనత । నో దేవర పొట్టకొఱకు నొరులను వేఁడన్।
రాదుగదా నీదెకదా । వాదు మదార్తి నిహరింపవలదా రామా॥ ౨౮॥

క॥ మున్నిట్టి విపన్నులకుఁ బ్ర । సన్నుఁడవై ప్రోచినట్టి సదయాత్ముఁడవీ।
వన్నందుకు నన్నిప్పుడు । మన్నించుట సాక్షిగాదె మహిలో రామా॥ ౨౯॥

క॥ కనకాంబర సనకస్తుత । జనకసుతారమణ నీదు శరణొందియు నేం।
దనుకను నేఁగొనకొనినన్ । వెనుకొను కర్మముల ననుభవింతును రామా॥ ౩౦॥

క॥ ఘోరంబు నసారంబును । దారంబగు భవపయోధిఁ దల్లడపడుచున్।
బారముగన నేరను దరిఁ । జేరుప భారకుఁడవీవె సిద్ధము రామా॥ ౩౧॥

క॥ పరధనములఁ బరకాంతలఁ । బొరిఁబొరిఁగని మోహతాపమునఁ బొరలుదుమీఁ।
దరయక దేవర యిఁకనా । దొర యొకఁడాదుకొనవే ఓ దొరకు నె రామా॥ ౩౨॥

క॥ ప్రాయము చెడిపోయెఁ బశు । ప్రాయుఁడనై నేయరాని పాపము లెప్పుడున్।
జేయుదు మదిరోయక సదు । పాయంబిఁక నెద్ది తెలియఁ బల్కవె రామా॥ ౩౩॥

క॥ జడమతినై చెడు త్రోవలఁ । బడితి నయా నీవు పతితపావన బిరుదాం।
కుఁడవై సదయుఁడవై ననుఁ । బడవైవఁగఁదగదు యముని బారిని రామా॥ ౩౪॥

క॥ కాయంబన పాయంబగు । నేయంబు జభవునకైన నిముసంబున కే।
మాయని తలపోయుచు మదిఁ । బాయక నినుఁగొల్చువారె ప్రాజ్ఞులు రామా॥ ౩౫॥

క॥ ఎన్నఁడు నాకన్నుంగవ । కున్నతిఁ గావించు తావకోజ్జ్వలరూపం।
బన్నిట విని యున్నాఁడఁగ । దన్నా సౌందర్యనిధివటంచును రామా॥ ౩౬॥

క॥ బాధితరిపుయోధసుధా । మాధుర్యము చిలుక నొక్క మాటాడఁగదే।
శ్రీధాత్రీనాథా సుజ । నాధారక చెవులపండువయ్యెడు రామా॥ ౩౭॥

క॥ ఏలాకరు లేలాహరు । లేలాతరుణీలలాము లే పారఁగమి।
లీలాగుణజాలానుభ । వాలోలత లేని వానికరయఁగ రామా॥ ౩౮॥

క॥ అపరాధిని జపలుండను । గపటాత్ముఁడ నన్ను నెట్లు గాచెదవో నీ।
కృపవడయఁగ జపతపములు । నుపవాసము లేమి సలుప నోంపను రామా॥ ౩౯॥

క॥ ఉల్లము రంజిల్లఁగఁ బద । పల్లవముల సేవ చేసి భవదీయుఁడనై।
యుల్లసిలఁగ నెల్లన హా । కల్లరి సంసారసుఖముఁ గైకొని రామా॥ ౪౦॥

క॥ ఏరీతిని దూఱుదున । న్నారూఢిగఁ బ్రోవవైతి వనుచును దీయ।
ప్రారబ్ధము ఘోరంబై । గారింపఁగ నేమి సేయఁ గానగు రామా॥ ౪౧॥

క॥ వేమఱు నిటు నే మొఱలిడఁ । గా మఱు మాటాడ వేమి కారణ మకటా।
పామరుఁడని యేమఱితివొ । తామరసదళాక్ష నీకు ధర్మమె రామా॥ ౪౨॥

క॥ అందేని యునిందేనియు । నెందేనియు నీవ ప్రోవ నీశ్వరుఁడవు నా।
డెందము తిర మొందఁగఁ జే । యం దగు సభయప్రదాతవగుచును రామా॥ ౪౩॥

క॥ నీవే దీనావనుఁడవు । నా వినికా దేమహాత్మ నను బ్రోచుటకై।
వేవిధముల నే వేఁడుట । నా విన్నప మేల చెవిని నాఁటదు రామా॥ ౪౪॥

క॥ తోఁచక యిటు వాచఱచెద । నా చందమటుండనిమ్ము నన్నిఁక నైనన్।
బ్రోచెదఁ బోఁ బ్రోచెదనని । దాఁచక నీ వానతిమ్ము దయతో రామా॥ ౪౫॥

క॥ నీ కర్మము నీకయ్యెడు । నా కేమి కొఱంత దీన నన్ననకుము నే।
వో కాళ్యం దాఁకినలత । వీఁకం దెగఁ జూఁక నెందు విహితమె రామా॥ ౪౬॥

క॥ నీవార్తజనావనుఁడవు । గావా నే నార్తివశుఁడ గానా మఱియే।
భావంబున బ్రోవక ననుఁ । జేవదలఁగఁ జూచెదవు వచింపవె రామా॥ ౪౭॥

క॥ చానలపై సూనులపై । మేనులపై మమత విడిచి మీపదకమల।
ధ్యానామృతపానరతి । న్మానుగ మనువారె భువనమాన్యులు రామా॥ ౪౮॥

క॥ దెప్పరములఁ దప్పించుచు । నొప్పుగ శేషాచలేశు నోజను జూలా।
ర్యప్పనిసిరులొప్పఁగ దయ । నెప్పుడుఁ బోషించువాఁడవీవే రామా॥ ౪౯॥

క॥ ఎందును గవిబృందము మును । మొందఁగ బంచాశదాఖ్య నొనరించితి నీ।
కందమ్ముల నందమ్ముగ । పొందమ్ములు గాఁగఁ గొనుము పొందుగ రామా॥ ౫౦॥

సమాప్తము.

శ్రీరస్తు.

యదువంశభూషణశతకము.

ఉ॥ శ్రీకర యోగిమానసవశీకర కంసముఖాసురేంద్రహృ
ద్భీకర చంద్రశేఖరవిధిస్వరధీశ్వరవంద్య రత్నచా
మీకరభూషణాకర సమిద్ధకృపాకర కాళియాహిద
ర్వీకరగర్వనాశకర కృష్ణహరీ యదువంశభూషణా॥ ౧॥

ఉ॥ బాలతమాలనీల పరిపాలితసర్వసుపర్వజాలగో
పాలవిలాసినీహృదయపంకజరాజమరాళ దుష్టభూ
పాలకజాలశైలసురపాలకశింపను తాతటీలస
త్ఖేలసదానుకూలబల కృష్ణహరీ యదువంశభూషణా॥ ౨॥

ఉ॥ శ్రీతరుణీసమేత నిజసేవకచాతకజాతనీలజీ
మూతబలానుజాత సురముఖ్యజనూత విధూతపాతక
వ్రాతభవాబ్ధిపోత మునివందితపజ్జలజాతసామసం
గీతవిలోలతామహిత కృష్ణహరీ యదువంశభూషణా॥ ౩॥

ఉ॥ తారపటీరహీరవిధిదారసుధారజతాగకీర్తివి
స్తారపృథాకుమారసముదారతరార్తివిదారదీనమం
దారసుమేరుధీర వరధర్మవిచార విపన్నివారయు
ర్వీరమణీభరాపహర కృష్ణహరీ యదువంశభూషణా॥ ౪॥

ఉ॥ ఈశముఖాబ్జనిర్జితనిశేశదినేశసహస్రకోటిసం
కాశపలాశనాశరణకర్కశషోడశకామినీసహ
స్రేశ రమేశ కేశవ పరేశ వికుంఠనివేశ శ్రీహృషీ
కేశసుధాశనాధివశ కృష్ణహరీ యదువంశభూషణా॥ ౫॥

ఉ॥ వాణినుతించి మద్గురులవర్ణనచేసి కవీంద్రకోటికిం
బాణియుగంబు మోడ్చి రసబంధురవాక్ప్రసవాళిచే జగ
త్త్రాణధురీణపద్యశతదామకముల్ రచియించి భక్తిపా
రీణత నిత్తుగైకొనుము కృష్ణహరీ యదువంశభూషణా॥ ౬॥

చ॥ తలఁపఁగ సాహితీచతురతాలవలేశము లేదు లక్షణం
బులతెఱఁగెట్టిదో తెలియఁబోలదు పూర్వకవిప్రయోగవా
గ్విలసనమా యెఱుంగను గవిత్వము చెప్పఁగఁబూని నాఁడన
న్నేలమిఁ గృతార్థుఁ జేయఁదగుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౭॥

చ॥ సనకసనందనాదులు వెసన్నిగమోక్తులఁ బ్రస్తుతింపఁజా
లనిమిము మూఢవాక్యములలజ్జదొఱంగి నుతింపఁజూతు నే
ఘనగజరాజబృందములు పోవఁగూడని నీటఁ జీమ పే
ర్చినతమి నేగఁజూచుగతిఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౮॥

చ॥ అనఘ భవద్గుణానుభవ మబ్బినమాత్రమె చాలు మత్పురా
తనఘనసంచితోద్వృజినతండము గండడఁగింప నెట్లు నా
ననలకణంబు చాల దెయనల్పనగోపమతూలరాశిపై
నెనయుచు వే దహించుటకుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౯॥

ఉ॥ మీ చరణారవిందముల మీఁదఁ దలంపిడు బుద్ధి తోఁచనే
తోఁచదు తోఁచెనా మెఱుఁగుదోఁచియడంగిన భంగి నంతలో
నే చపలత్వమందు నిదినిక్కము నాదగు కర్మ మెట్టిదో
ఖేచరలోకపాలనుత కృష్ణహరీ యదువంశభూషణా॥ ౧౦॥

ఉ॥ మీకథ లాలకించుచును మిమ్ము నుతించుచు మీకు మ్రొక్కుచు
న్నీకము నీయమూర్తి నెలమిం గనుఁగొంచు సదాత్వదీయులై
జోకదలిర్చు సజ్జనుల శోభనపాదరజంబు నాదలన్
శ్రీకరమంచుఁ దాల్చెదను గృష్ణహరీ యదువంశభూషణా॥ ౧౧॥

చ॥ అరయ జగత్కుటుంబి వయి నందున దుర్జనుఁడంచు నీవున
న్విరసతఁ జూడఁగూడదవివేకపుఁ బుత్రులఁ దల్లిదండ్రులే
కరుణ దొఱంగి పోనడువఁగల్గుదురే యొరులాదరింపఁగా
గిరిధర నీవెఱుంగనిదె కృష్ణహరీ యదువంశభూషణా॥ ౧౨॥

చ॥ పతితులలోన నెన్నికకుఁ బాత్రుఁడనౌనను సత్పవిత్రుఁగా
నతులకృపామతిన్మనుపనౌను మునున్నటు నేయకున్నచోఁ
బతగతురంగ నీపతితపావన నామము చెల్లు టెట్టులా
శ్రితులెవరైన నమ్ముదురె కృష్ణహరీ యదువంశభూషణా॥ ౧౩॥

ఉ॥ నెమ్మిగమూఢశాత్రవుల నేకులు మీకు భవాదృశుండని।
క్రుమ్మఁగ మమ్ముఁ బ్రోవ మతిగల్గఁడు వేఱొకఁ డెట్లనం జకో।
రమ్ములు పెక్కు రాజునకు రాజ్యాకరుండె కదయ్య పోషకుం।
డిమ్ముగఁ దద్ద్విజావళికిఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౧౪॥

చ॥ వెలయఁగ ముంగిటన్నిలుచు వేలుపుటావుఁ దొఱంగి గొడ్డుటా।
వులఁ బిదుకంగడంగుగతిఁ బొల్పుగ సర్వఫలప్రదాతవై।
యలరెడు నిన్నుఁ గొల్వక యనార్యులు కొంచెపు వేల్పులందు మి।
క్కిలి భ్రమఁ జెందికొల్చెదరు కృష్ణహరీ యదువంశభూషణా॥ ౧౫॥

ఉ॥ తావకసేవఁ బాసి వనితాసుతగేహము తా జవంజవ।
వ్యావృతులై తదీయసుఖ మక్కట చక్కన గాఁ గణింతు రెం।
తే వివరించి చూడ నది తేనియఁ బూసిన కత్తిచందమై।
శ్రీవర చేటొనర్చుఁ దుదిఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౧౬॥

ఉ॥ కానక తామె యంతటికిఁ గర్తల మందురు స్వల్పపుణా।
సూనులఁ దల్లి యేఱు జలసోలుచుఁ ద్రెళ్లెడువారి వైద్యుఁడు।
న్మానుగ వార్ధిలో మునుఁగు నావను బేరగు కర్ణధారుఁడున్।
శ్రీనిధి ప్రోవఁ జాలిరొకొ కృష్ణహరీ యదువంశభూషణా॥ ౧౭॥

చ॥ తనువుని మేష భంగురము తథ్యము సంపదలింద్రజాలము।
త్తనయులు నాండ్రుఁ జుట్టములుఁ దల్పఁగ నప్పలవారటంచుఁ జ।
య్యన మదిరోసి మీ భజనమున్ దరి నూఁదకయున్న జన్మవా।
ర్ధిని దరియింప నెట్లగును గృష్ణహరీ యదువంశభూషణా॥ ౧౮॥

చ॥ వ్యయమున కోర్చి తా ననుభవంబుగఁ జేయక యర్థికోటికిం।
బ్రియమున నియ్యలేక మదిఁ బేర్చు దురాశను జుంటియీఁగ తే।
నియఁ గడుఁ గూడఁ బెట్టుగతి నిచ్చలు లోభి ధనంబుఁ గూర్పన।
ప్రియతఁ బరుల్ గ్రహింతురది కృష్ణహరీ యదువంశభూషణా॥ ౧౯॥

చ॥ సిరిగలవాని యాచకులు సేరిన చో ధనిలోభి యాచనా।
దరణ మొనర్పఁ దద్ఘన తెతమ్ము వయామదగంధకాంతు చే।
నరుగు మధువ్రతాళి శ్రవణాహతిఁ దోలుగజాస్యమండనం।
బిరుదెస మానిపోవుగతిఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౨౦॥

చ॥ పరసుఁడుగాని మానవుని సంపదకాసయొనర్చుటెల్ల బం
ధురఫలభారనమ్రమగు తోరపుఁబూరుగుఁ జేరియాశుకో
త్కరములు గాంక్ష చేసిన విధంబగుఁ గాదె తలంచి చూచినన్
గిరివరజాధినాథసఖ కృష్ణహరీ యదువంశభూషణా॥ ౨౧॥

చ॥ కులబలరూపసంపదలకుంఠితవైభవమెంత గల్గినన్
వెలయనపండితుండయిన విశ్రుతగంధవిహీనకింశుకో
జ్జ్వలకుసుమంబు చాడ్పునను వానికి నెక్కుఁడు ధాత్రిలో సదో
జ్జ్వలసితశార్ఙ్గచాపవర కృష్ణహరీ యదువంశభూషణా॥ ౨౨॥

ఉ॥ ధాతను మోసపుచ్చి విబుధద్విషదగ్రణియైన సోమకా
ఖ్యాతుఁడు వేదముల్గొని రయంబున నంబుధిలోఁ జొరంగఁ బ్ర
స్ఫీతఝషాకృతిం దనుజుఁ బీఁచమడంచి శ్రుతుల్ పత్రిరా
ట్కేతన ధాతకీవె మును గృష్ణహరీ యదువంశభూషణా॥ ౨౩॥

ఉ॥ తొల్లి సురాసురుల్ దివిరి దుగ్ధపయోధి మథించువేళఁ గో
ఖిల్లు కుభృద్వతంసము గుభిల్లనఁ గ్రుంగఁగఁ గచ్ఛపాకృతిం
బెల్లుగ శైలమెత్తి సుధ వెల్వడునంత సురాళికిచ్చి వ
ర్ధిల్లఁగఁ జేసితీవెకద కృష్ణహరీ యదువంశభూషణా॥ ౨౪॥

ఉ॥ ధారుణిఁ జుట్టచుట్టుకొని ధైర్యముతోడ హిరణ్యనేత్రుఁడ
వ్వారిధిలోని కేగిన నవారితతేజముతోడ ఘోణివై
యారజనీచరేంద్రు నరుదారవిదారితుఁ జేసి కోఱచేఁ
గేరుచు ధాత్రి నెత్తితవుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౨౫॥

చ॥ చటులతరాట్టహాసమున సారెకు నబ్జభవాండభాండముల్
పెటిలిపడంగఁ గంబమున భీకర మొప్పఁగ నుప్పతిల్లి యా
దటుఁ దనుజాపరాధియగు దైత్యునిఁ ద్రుంచి తదీయపుత్రునిం
గిటుకెడ నేసి ప్రోచితవుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౨౬॥

చ॥ ప్రతిగనరాని తేజమునఁ బ్రౌఢతవామనవర్ణివై వదా
న్యతవిలసిల్లు నా బలిని నల్లనఁ జేరి పదత్రయంబు వి
శ్రుతవసుధాతలంబడుగఁ గ్రుక్కకయిచ్చిన యంత విష్టప
త్రితయము నాక్రమించితవుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౨౭॥

ఉ॥ వీతసునీతులైనపృథివీతలనేతలజామదగ్న్యకృత[illegible]।
శాతకుఠారధారను త్రిసప్తకవారములద్భుతంబుగా।
ఘాతమొనర్చి తద్రుధిరకాండముచేఁ బితృతర్పణంబు సం।
ప్రీతిదలిర్పఁజేసితవుఁ గృష్ణహరీయదువంశభూషణా॥ ౨౮॥

చ॥ జనకుని యాజ్ఞ చే వనికి జానకితోఁ జని మాయలేఁడినిం।
గొనకొని త్రుంచి భూమిజను గొల్లడి భానుజుఁ గూడి వాలిమ।
ర్దన మొనరించి కంధి నటు దాఁటి దశాస్యువధించి సీతతోఁ।
నెనయవె రామమూర్తివయి కృష్ణహరీయదువంశభూషణా॥ ౨౯॥

చ॥ బలమున నెక్కుడౌటబలభద్రుఁడనన్వెలసిల్లి పేర్మితోఁ।
హలముఖసాధనంబులరుదారఁగఁ దాల్చి ప్రలంబముఖ్యులం।
దలపడికూల్చి హస్తిపురిఁ దద్దయు నుడ్డగిలంగ నెత్తవే।
కెలన మహాద్భుతంబనఁగఁ గృష్ణహరీయదువంశభూషణా॥ ౩౦॥

ఉ॥ వాసవశత్రుపౌత్రిపురవాసులు భాసురశౌర్యవైభవో।
ద్భాసితులై మెలంగఁ జెఱుపందలపోయుచు బుద్ధమూర్తివై।
చేసినయట్టికృత్యములు చెప్పఁగఁ జోద్యములౌఁగదా బుధా।
గ్రేసరపూజితాంఘ్రియుగ కృష్ణహరీయదువంశభూషణా॥ ౩౧॥

చ॥ అతికలుషాత్ములై కలియుగాంతమునందుఁ జరించు దుష్క్రియా।
రతుల వధింపను త్తమతురంగము నెక్కి శితాసిఁ బూనిత।
త్పతితుల సంహరించి కృతధర్మునిల్పెదు కల్కివీవె కా।
కితరులు గల్గఁబోలుదురె కృష్ణహరీయదువంశభూషణా॥ ౩౨॥

చ॥ అరిదరశార్ఙ్గనందకముఖాయుధహస్తచతుష్టయంబుతోఁ।
సురుచిరశక్రనీలరుచిశోభితమంగళవిగ్రహంబుతోఁ।
స్థిరకగుప్రేఁగువాపుటకు దేవకికిం జనియించితౌ సన।
ద్గిరిశముఖామరుల్వొగడఁ గృష్ణహరీయదువంశభూషణా॥ ౩౩॥

చ॥ ఉదితుఁడవౌతఱిం దగుమహోజ్జ్వలరూపము దక్కి విస్మయా।
స్పదముగ మానవార్భకునిభంగి మెలంగి యశోద పెంపఁ బెం।
పొదవుటకై తదీయగృహమొయ్యనఁ జేర్పుమునాభ వద్దరుం।
డెదముద మొందిచేర్చెఁ దగఁ గృష్ణహరీయదువంశభూషణా॥ ౩౪॥

ఉ॥ పాతకియైనకంసుఁడనుపన్విషయుక్కుచయుగ్మభారయై।
పూతనవచ్చిచన్గుడుపఁబుట్టియుఁబుట్టకమున్నెయట్టిదు।
ర్జాతినిభూతకోటులలరంబరిమార్చితివెట్టిచిత్రమో।
శ్రీతులసీప్రసవాభరణకృష్ణహరీయదువంశభూషణా॥ ౩౫॥

చ॥ అసదృశముల్భవన్నఖహిమాంశులారయనేరికిశక్యమయ్యెపా।
ల్వెసఁగఁగనయ్యశోదరచియించినపొత్తులఁబండిబండిర।
క్కసునికసూత్రమాత్మఁగనిగ్రక్కుననెత్తురుగ్రక్కఁదన్నవే।
కిసలయసన్నిభాంఘ్రులనుగృష్ణహరీయదువంశభూషణా॥ ౩౬॥

ఉ॥ నందవధూటియేవ్రతమొనర్చెనుపూర్వభవంబున్ శతా।
నందునిఁగన్ననిన్నుఁదననందనుఁడంచునుజుంచుదువ్వియా।
నందమెలర్పఁజన్గుడిపినందునిచేతికొసంగిపొంగఁగ।
ల్గెందగనవ్వధూమణికిఁగృష్ణహరీయదువంశభూషణా॥ ౩౭॥

ఉ॥ కెంపులబావిలీలుదులకింపఁగమౌక్తికహారవల్లరుల్।
తుంపెసలాడకుంగురులుదూఁగఁగుచద్వయముల్నటింపనిన్।
సొంపుగనూఁచిపాడువ్రజసుందరులంగనినవ్వునాడువీ।
క్షింపఁగనైతినీసొబగుఁగృష్ణహరీయదువంశభూషణా॥ ౩౮॥

చ॥ అడరెడుకిన్కభోజకులజాధముఁడానుడిగాలినల్లద్రా।
గుడుగమికానిఁబంపనినుఁగొంచువిహాయసవీథికేగున।
య్యెడమెడవట్టివానిఁదిగనీడిచికూల్చవెబోరతోనఁద్రాఁ।
కెడుకడుచిన్నిప్రాయమునఁగృష్ణహరీయదువంశభూషణా॥ ౩౯॥

ఉ॥ చక్కనిముద్దునెమ్మొగముచక్కెరలొల్కెడుదొక్కుఁబల్కులున్।
ముక్కునఁజొక్కమైతనరుముత్తియముంజిగినల్లగల్వడాల్।
చిక్కనితేజముంగలిగిచెన్నలరారిననీదురూపమే।
నెక్కుడుమక్కువందలఁతుఁగృష్ణహరీయదువంశభూషణా॥ ౪౦॥

చ॥ అనిశముమంత్రపూతహవిరాజ్యసమన్వితయాగభోక్తవై।
తనరెడునీవుగోపికలదల్పఁగమ్రుచ్చిలిపాలువెన్నలుం।
గొనుటదియేమికారణమొకోయనినామదినెంతునెవ్వఁడుం।
గనియకతెల్పుమవ్విధముఁగృష్ణహరీయదువంశభూషణా॥ ౪౧॥

ఉ॥ మన్నుఁదినంగఁ బాడియె కుమార మృషావచనుండు గాని మీ।
యన్నయె తెల్పె నన్నఁ దగదమ్మ తదుక్తులు నమ్మ మోమునీ।
కన్నులఁ జూడవమ్మ యని క్రన్నన దల్లికి ముజ్జగంబులీ।
వెన్నక మీఱఁ జూపితవు గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౪౨॥

చ॥ బలువడిఁ ద్రచ్చుచున్న దధిభాండము బ్రద్దలు చేసితం చుఁదా।
నలిగి యశోద నిన్ను బెదరంటఁగ రోటను గట్టివేయ వి।
చ్చలవిడి నీడ్చి కొంచరిగి చయ్యన మద్దుల సందు దూఱి బె।
గ్గిలక యకూలఁ ద్రోచితవు గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౪౩॥

ఉ॥ గోపకుమారవర్గములఁ గూడి కళిందజ పొంతఁ గ్రేపుల।
న్మేపుచుఁ గ్రేపురూపమున మెల్కువతోడఁ జరించు దైత్యునిం।
బాపురె మంచి లేఁగయని పట్టుక చెట్టునఁ బెట్టి కొట్టవే।
క్రేపుల కాపరుల్ వొగడఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౪౪॥

చ॥ ప్రకటితవజ్రనిర్దళిత పాండుర భూధర కూటసన్నిభాం।
గకుఁడు బకాసురుండు నిను గ్రద్దన మ్రింగి సహింపలేక కు।
త్తుక వెడలింప నత్తులువ తోరపుఁ జంచులు పట్టి రెండు చీ।
రికలుగఁ జేసి చంపితవు గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౪౫॥

చ॥ అరుదగు పెంపుతోన జగరాకృతిఁ బొల్చు నఘాసురాస్యగ।
హ్వరమునఁ జొచ్చు గోపసుతవత్సములం గని నీవు వెంటనే।
పరువడిఁ జొచ్చి తద్గళము బ్రద్దలు వాపి వెడల్పవే వెతం।
గొరలెడు వత్సబాలకులఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౪౬॥

చ॥ కమలదళాంతర స్ఫురితకర్ణిక పోలెఁ గుమారమధ్యభా।
గమున వసించి సవ్యకరకంజములోనిడి యూరుఁగాయతో।
నమరుల నోరులూరఁ దని వారఁగఁ జల్దిభుజించునట్టి కో।
ర్కి మదికి నెందు నీకొదవె గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౪౭॥

చ॥ నినుఁ గికురించి వత్సముల నీ చెలికాండ్ర విరించి దాఁచినం।
బనుపడఁ దత్స్వరూపములఁ బ్రౌఢతఁ దాల్చి యొకేఁడు గోపికా।
జనముల గోగణంబులను సంతస మొందఁగఁ జేసినట్టి నీ।
కెనఁగనఁ బోలు నే భువిని గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౪౮॥

ఉ॥ దానవభర్త ధేనుకుఁడు దాళవనంబున బంధుయుక్తుఁడై।
మానవులం గ్రసింపన సమానబలంబునఁ జొచ్చి తద్వన।
గ్లానియొనర్చియమ్మనుజఘస్మరు నీరివధింపఁ గాఁ ద్రిలో।
కీనుత సంతసించితవుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౪౯॥

ఉ॥ సంగడికాండ్రు గోగణము చయ్యన నయ్యమునా సరిత్పయ।
స్సంగతలేలిహానవిషజాలముఁ గ్రోలి విపత్తిఁ దూలి కూ।
లంగఁ గటాక్షవీక్షణములం దిలకించి సజీవులౌచుఁ బే।
ర్మిం గనఁ జేసితీ వెకద కృష్ణహరీ యదువంశభూషణా॥ ౫౦॥

చ॥ అనుపమ కాళియోరగవిషానలతప్తకళిందకన్యకా।
వనమును జీవనంబగుచు వానికి నెక్కఁగఁ జేతునంచ హిం।
స్రమనిపయి నెక్కి దుర్మదము దూలఁగఁ ద్రొక్కి తదంగనాస్తవో।
క్తిఁ గరుణించి బ్రోచితవుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౫౧॥

ఉ॥ వారకచుట్టుముట్టుదవవహ్ని నడంపుము కృష్ణకృష్ణ య।
న్నీరుల గోపగోపికలభీతిలఁ బోకఁడటంచు మించుచుఁ త।
ద్ఘోరదవానలార్చుల నుగ్రోలిత దాస్తులఁ బ్రోచితుల్లస।
ద్ధీరమణీమయాభరణ కృష్ణహరీ యదువంశభూషణా॥ ౫౨॥

చ॥ విలసదపాంగదృష్టులను వేమఱుగన్గొని నొక్కఁ గోపికా।
లలనలు మోహమొందఁగ శిలల్గరఁగన్ స్మరటుల్చి గుర్వ్రభా।
నిలుచును కర్ణరంజనము నేయు భవన్మురళీరవామృతం।
బెలమి మదిష్టమీవుతను గృష్ణహరీ యదువంశభూషణా॥ ౫౩॥

చ॥ జలముల నాడుచున్న వ్రజసారసగంధుల చీరలెల్లద్రు।
చ్చలియల కామినీమణుల చేతను మ్రొక్కులుగాంచి యిచ్చుట।
ల్వెలయఁగ లీలసల్పుటకొ లేక మనంబున వారుగోరు కో।
ర్కులు ఫలియింపఁ జేయుటకొ కృష్ణహరీ యదువంశభూషణా॥ ౫౪॥

ఉ॥ సారససంభవాదికృత సర్వమఖంబుల సర్వభోక్తవై।
యారయఁ దృప్తిఁ గాంచని మహాత్ముఁడ వీవు మహీసురాంగనా।
వారసమర్పితాన్నమని వారిత కాంక్షభుజించి తృప్తిమైఁ।
గేరితి వెంతవింత యిది కృష్ణహరీ యదువంశభూషణా॥ ౫౫॥

ఉ॥ వల్లవులుత్సవంబడఁచివై చిరహాయని వారలన్ శచీ।
వల్లభుఁడశ్మవృష్టిఁబొదువంగనగంబొక కేలఛత్రమై।
యల్లనిలంగఁదాలిచి యథోచితసౌఖ్యముఁ గాంచివారువ।
ర్తిల్లఁగఁ జేసితీ వెకదకృష్ణహరీయదువంశభూషణా॥ ౫౬॥

చ॥ వని యొకనాడు నందుఁడుపవాసముచేసి నిశింగృతావగా।
హనుఁగ గుడుంజలేశభటుఁడాయన వేగొనిపోవఁదోడనే।
చనిముకరాశ్వ చేవినయసత్కృతిఁగాంచి ప్రభావ మొప్పఁదం।
డ్రిని మరలంగఁదెచ్చితవుఁ గృష్ణహరీయదువంశభూషణా॥ ౫౭॥

చ॥ వరుణునిప్రోలికిం జనిభవజ్జనకుం గొనివచ్చినట్టినిన్।
గరమనురక్తినీశ్వరునిఁగా మదిగోపకులుగ్గడించు మే।
లరసిపొసంగ వారలకు నాత్మపదంబును బ్రహ్మలోకమున్।
గిరిధర చూపవేదయనుగృష్ణహరీయదువంశభూషణా॥ ౫౮॥

చ॥ ఒకముకురాస్యముద్దుగొని యొక్కలతాంగినిఁ గౌఁగిలించివే।
ఱొకమధు రాధ రాధరరసోర్మ్మల నానుచునిట్లు గోపికా।
ప్రకరమనోహరస్థితిని రాసమున న్విహరించుచున్న సా।
రెకుమదిలోభజించెదనుగృష్ణహరీయదువంశభూషణా॥ ౫౯॥

ఉ॥ ఒక్కెడ నందగోపముఖులాయ్యన నయ్యభవున్భజించుచు పె।
న్మక్కువ నేగి యున్నతటినందునిఁబట్టుక మ్రింగఁబూను నా।
పిక్కిలి చిల్వఁద్రొక్కి విడిపింపఁగఁ దత్ఫణిదివ్యఁడై చుని।
న్నెక్కుడుభక్తినెంచెఁగిదకృష్ణహరీయదువంశభూషణా॥ ౬౦॥

చ॥ వనమున నిన్నొకంగిర వజవారిజనేత్రలశంఖచూడుఁడన్।
ధనదభటుండు గొంచరుగఁదద్దయుఁ గిన్కను వెంటనంటియా।
వనితలడించి పాఱెడునవజ్ఞుని బట్టివధించి మాళిఁగ।
ల్గినఘనరత్నముంగొన వెకృష్ణహరీయదువంశభూషణా॥ ౬౧॥

ఉ॥ మత్తతనావృషాసురుఁడు మందనుగొందలమందఁ జేయఁగా।
నత్తఱివానితోఁ దొడరి యాగ్రహ మొప్పఁగఁ బోరొనర్చుచుం।
గుత్తుకఁబట్టి నేలఁబడఁగూలిచి కొమ్ము పెకల్చి మొత్తి మొ।
క్కెత్తునఁ జంపితీ వెకదకృష్ణహరీయదువంశభూషణా॥ ౬౨॥

ఉ॥ అప్పుశిలాశికేశిసుర గాకృతిఁ డాసినవానినీవువే।
ద్రిప్పి గిరాలునన్వయివఁ దెప్పి యెపైఁ జను దేరసూరకే।
లాప్పగఁ జొన్ని పెంపఁదగ నూపిరిసల్పక మేనుఁ బ్రయ్యలై।
రిప్పిన నేలఁ గూలెఁగద కృష్ణహరీ యదువంశభూషణా॥ ౬౩॥

ఉ॥ వ్యోముఁడు నాఁ బ్రసిద్ధుఁడగు నొక్క సురాంతకుఁ డాటలోనను।
ద్దామత ముచ్చిలించి పరఁగ తద్దయుఁ జోతురిమీఱ బాలక।
స్తోమము నొక్కకొండగుహఁ జొన్పఁబఱియఁగ వానిఁ ద్రుంచియా।
గీ మెడలించితౌ సఖులఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౬౪॥

ఉ॥ క్రూరతఁ గంసుఁ డంపఁగ నకూరుఁడు భక్తిని వచ్చి మిమ్ము న।
క్రూరుఁడు దోడుకొంచరుగ త్రోవ జలంబుల నాడఁబోవ నా।
ధీరున కంబుమధ్యమునఁ దేజముతో మెఱలించరూపు ధా।
శ్రీరమణీశ చూపితవుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౬౫॥

చ॥ అటమథురాపురిన్ రజకు నాదలఁ గొట్టి పటాళిఁ గట్టియు।
త్కటమతి వాయకుం డొసఁగు సుదాముఁడుఁ గుబ్జయు నిచ్చినట్టి స।
త్పటమణిభూషణప్రసవదామవిలేపము లిచ్చఁ బట్టవే।
ర్చెటికృపవారిఁ బ్రోచితవుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౬౬॥

చ॥ గొనకొను కంసవీరభటకోటులచేఁ బరిరక్షితంబులై।
యనిమిషరాజచాపనిభమైన శరాసన మిక్షుదండము।
య్యనఁ గలబంబు ద్రుంచెదు క్రియం దునియించి యుద్దభటాళిపైఁ।
గినిసి వధించితీవెకద కృష్ణహరీ యదువంశభూషణా॥ ౬౭॥

ఉ॥ బంధురగంధసింధురముపైఁ బడి నట్లు నిపాదిపోలఁగా।
సింధురఘోరముష్టిహతిచే గజశీర్షము వ్రచ్చికంసుగ।
ర్వాంధతవీటిపోవఁ గబలారి మహీధరమాళిఁ గూల్చుమా।
డ్కింధరఁ గూల్చితౌ కరిని గృష్ణహరీ యదువంశభూషణా॥ ౬౮॥

ఉ॥ అల్లన మల్లరంగమరుదారఁ గఁ జొచ్చి ప్రసిద్ధులైన యా।
మల్లులతోడఁ బోరి పరిమారిచి మంచమునందుఁ గంసభూ।
వల్లభుఁ డాగ్రహింపఁ దిగువంబడనీడిచి చావఁ జేసితౌ।
నెల్లరునుల్లసిల్లఁగను గృష్ణహరీ యదువంశభూషణా॥ ౬౯॥

ఉ॥ పావవుఁ గంసుఁ జంపి పిదపం దలిదండ్రుల గారవించి యని
ప్పావుని నుగ్రసేనునిఁ బొసంగ ధరాధిపుఁ జేసినందు సం
తాపము దీఱఁ బల్కి ప్రమదస్థితి మీరు పసీతులై ధరి
త్రీ పరిరక్ష చేసి తిరి కృష్ణహరీ యదువంశభూషణా॥ ౭౦॥

ఉ॥ ఏపడరంగ నుత్కటము నీపన శేషకళాచయంబు సాం
దీపుని యొద్ద నేర్చి గురునిష్ఠను పన్మృత పుత్రు నంతక
ప్రాపితుఁ డైనవానిఁ గొని వచ్చి బుధేంద్రున కిచ్చి కీర్తివి
శేషము మాన్చితీ వెకద కృష్ణహరీ యదువంశభూషణా॥ ౭౧॥

ఉ॥ నిన్నెడఁ బాసి కుందు వ్రజనీరజనేత్రల నూఱడింపరా
గోన్నతి నుద్ధవుం బనిచి యొయ్యన వారలఁ బ్రేమఁ గాంచి యు
న్నన్న విధంబు నంగలసమర్పణ చేసిన యట్టియాత్మ్వలా
ఘోన్నతి మీఱఁ గూడితవుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౭౨॥

ఉ॥ బంధుర వాహినీపటల భాసుర శౌర్యవిభాసి నాజరా
సంధున నేకవారములు సంగరభూమి జయించి దుష్టద
ర్పాంధత మించు కాలయవనాభిధు నమ్ముచికుందు వేఁడి చూ
డ్కిం దరఁ గూలఁ జేసితవుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౭౩॥

ఉ॥ ద్వారక నేలి సవ్యవిభవంబులఁ దేలి విదర్భరాజక
న్యారుచిరస్వయంవరమునందుఁ దలంపడు చైద్యముఖ్యులం
బాఱఁగఁ దోలి యవ్వికచపంకజలోచనఁ బెండ్లియాడి తా
శ్రీరమఁ బోలి చెల్వమరఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౭౪॥

చ॥ మణిఁ గొనెఁ గృష్ణుఁ డన్న సడి మాన్పఁ గొనం జని జాంబవంతుతో
రణ మొనరించి తత్సుతను రత్నముఁ గైకొని సత్యతండ్రిక
మ్మణి యొసఁగంగ నాతఁ డనుమచ్చిక నిచ్చిన సత్యభామ రు
క్మిణి కెనగా వరించితవుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥ ౭౫॥

ఉ॥ చెందిన వేడ్క నర్జునవిశిష్టుఁ డవౌచును వేఁటఁ బోయి పెం
పొందఁ గళిందజావిలసదూర్మిఁ జరించు సరోజనేత్రఁ గా
ళిందిఁ బరిగ్రహించి యవలీల గఖాండవముం దహింపన
గ్నిం దొడరించితీ వెకద కృష్ణహరీ యదువంశభూషణా॥ ౭౬॥

ఉ॥ వినుము వివేకశూన్యను కవిందుఁడు నయ్యను విందుఁడున్ సుయో।
ధనునకు మిత్రులౌచుఁ బ్రమదంబున సోదరియైన మిత్రవిం।
దను గడుఁ గూర్మి నీఁదలఁచినం దదవజ్ఞుల గెల్చి యా శుభాం।
గి నివరియించి తెచ్చితవుఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౭౭॥

ఉ॥ భాసురలీల మత్తవృషభంబుల నేడిటిఁ గట్టి యాడ్చి నం।
గోసలభర్త నీకుఁ దనకూరిమిపట్టిని నాసుదంతను।
న్వాసవనీలకుంతల నివాహ మొనర్ప సహింపనట్టి వా।
రీసునఁ బార్థుచేఁబడరె కృష్ణ హరీ యదువంశభూషణా॥ ౭౮॥

చ॥ మదగజయానఁ గేకయకుమారి మనోహరగాత్రి నీలనీ।
రదనిభవేణి సుందరదరస్మిత మేనమఱందలి న్మదిన్।
ముదమొదవంగ సద్గుణసముద్రను భద్రను బెండ్లియాడితౌఁ।
గదుకక శత్రులం దఱిమి కృష్ణ హరీ యదువంశభూషణా॥ ౭౯॥

చ॥ ఇలఁగల రాజవర్యులకు నేయఁగ రాక విహాయసంబునన్।
విలసిలు మత్స్యయంత్రము భువిం బడ నేసి యుమద్రకన్యకన్।
సలలితభవ్యలక్షణవిచక్షణ లక్షణ శత్రుకోటులం।
గెలిచి పరిగ్రహించితవుఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౮౦॥

చ॥ రయమున సత్యతోఁ జనిదురమ్మున నమ్మురదైత్యుఁ జంపి దు।
ర్నయు నరకాసురుం దునిమి రక్కసుచేఁ జెఱనున్న రాచక।
న్నియలఁ బదాఱువేలనిను నెమ్మది సమ్మతిఁ గోరువారలం।
బ్రియమునఁ బెండ్లియాడితవుఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౮౧॥

చ॥ త్రిదశపురంబు సొచ్చి మణిదీప్తివిభాసితకుండలంబు ల।
య్యదితికి నిచ్చి నాకవిభుఁ డర్చనలిచ్చిన మెచ్చి సత్యకు।
న్ముదముగఁ బారిజాతతరుముఖ్యము శక్రసమేతులైన యా।
త్రిదశుల నోర్చి తెచ్చితవుఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౮౨॥

చ॥ మహిఁ బదియాఱువేలయెనమండ్రుల తాంగులకన్ని రూపముల్।
రహి మెఱయంగఁ దాల్చి సుకరంబుగ సౌఖ్యరసాబ్ధిఁ దేల్చి యా।
మహిళలయందుఁ బెక్కురఁ గుమారులఁ గాంచియునందు రుక్మిణీ।
గృహిణికిఁ జాలదక్కితవుఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౮౩॥

ఉ॥ బాణుఁడు దత్సుతామణి నెపంబున నయ్యనిరుద్ధు బద్ధుఁ గా।
శోణపురంబునందు నుపశుంభదహంకృతి నేగి బాణుఁడా।
స్థాణునిఁ గూడి తాఁకిన నుదర్పమెలర్ప జయించి తత్కర।
శ్రేణులఁ ద్రుంచి మించితవుఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౮౪॥

ఉ॥ తావకలాంఛనాఖ్యలను దాలిచి పౌండ్రకుఁడాప్తయుక్తుఁడై।
చేవ నెదుర్పఁ జక్రహతిచే మృతుఁ జేసితదాప్తుఁడైన కా।
శీవిభుశీర్షము స్త్రితతిచే నతిశీఘ్రత వానిప్రోలికిం।
గ్రేవఁ బడంగ మీటితవుఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౮౫॥

చ॥ జనకుని చావుకై వగచి శర్వునిఁ గొల్చి సుదక్షిణాఖ్యుఁడా।
యనని యమింపఁగా ననలమందున వేల్వ జనించినట్టి కృ।
త్యను వెస నీపయిం బనుప నప్పడ చక్రము చేమరల్చినం।
గినుక నిజేశుఁ జంపెఁగద కృష్ణ హరీ యదువంశభూషణా॥ ౮౬॥

ఉ॥ ఒక్కరుఁడయ్యుఁ బెక్కుగుపయోజదళాక్షుల గారవింపఁ బెం।
పెక్కు తదీయవైభవనిరీక్షణముం దగునంచు నారదుం।
డెక్కుడు భక్తిఁ గన్గొనఁగ నెల్లగృహంబులఁ గానిపించితౌ।
దృక్కులకక్కజం బెసఁగఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౮౭॥

ఉ॥ నారదసూక్తిఁ బేర్చి లలనాసుతవర్గముతోడ నేగి చె।
న్నారఁగ బృథాకుమారకుల నారసి మారుతిచే జరాసుతుం।
బోరను నీల్గఁ జేసి యటఁ బొక్కుచు గారలనున్న యాధరి।
త్రీరమణాళిఁ బ్రోచితవుఁ గృష్ట హరీ యదువంశభూషణా॥ ౮౮॥

చ॥ తనరఁగ రాజసూయము యథావిధిఁ జల్పి యుధిష్ఠిరుండు మ।
న్మనుని నుఁ బూజ చేసినఁ గనుంగొనఁ జాలక దుర్నయోక్తులా।
డిన శిశుపాలుఁ గన్గొని వడిన్నిశితోజ్జ్వలచక్రధారచేఁ।
గినుక శిరంబుఁ ద్రుంచితవుఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౮౯॥

ఉ॥ మాయలవిజ్జవీఁ గెడుసమంచిత సౌంభవిమానగామియై।
పాయక ఘోరు సాల్వు శిశుపాలసఖుం దెగటార్చి యంతటన్।
ద్రోయక దంతవక్త్రుని విదూరథుఁ బోరవధించితౌ జయ।
శ్రీయుతమూర్తి వీవనఁగఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౯౦॥

ఉ॥ పేదటికంబుచేఁ దనదుప్రేయసి తెల్పఁగ గుచేలుఁ డాత్మస।
మ్మోదమెలర్ప మీచరణముల్గన వచ్చినఁ బూజచేసి యా।
త్మోదివిజుండు దెచ్చుపృథుకంబులు గొన్ని గ్రసించి శాశ్వత।
శ్రీదనరారఁ జేసితవుఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౯౧॥

చ॥ మృతులగు నార్వురాత్మజుల మీవలనం గనఁబోలు నంచుము।
న్మృతగురుపుత్రదాన మొనరించిన మిమ్ము నువేఁడు దేవకీ।
సతిపలుకాదరించి బలిసద్మమునం గలతత్కుమారులన్।
హితమతిఁ దెచ్చి చూపితవుఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౯౨॥

చ॥ పొలిసిన విప్రనందనులఁ బూనికఁ దెత్తునటంచుఁ ద్రిప్పటన్।
సొలసి కిరీటి వహ్నిఁ బడఁ జూచిన వల్దని మాన్పి పార్థుతో।
నలరుచు నేగి పూర్వభవదాకృతిఁ గన్గొని తెచ్చితందువ।
ర్తిలెదు మహీసురార్భకులఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౯౩॥

చ॥ తన చెయి సోఁకినట్టి తలదక్కక ప్రక్కలువాయు నట్లు శం।
భుని కృపచే వరంబుఁ గొని పూని తదీయ శిరంబుపైఁ గరం।
బునుప వృకుండు వెన్దగుల నెక్కడ వానిని మోసపుచ్చి యిం।
పెనసిన మూర్తివీ వెకద కృష్ణ హరీ యదువంశభూషణా॥ ౯౪॥

చ॥ మునివరులెల్లఁ గూడుకొని మువ్వురు మూర్తులలోన సాత్వికా।
ధ్యునిఁ గనిరమ్మటన్న భృగుఁ డొయ్యన రాజస తామసంబులం।
దనరు విరించి శంకరులఁ దాఁ గని పిమ్మట వచ్చి తన్నినం।
గినియని వాఁడవీ వెకద కృష్ణ హరీ యదువంశభూషణా॥ ౯౫॥

ఉ॥ వారిజనాభ నినలఁచు వారల కాపదలొంద నేర్చునే।
ద్వారకలోన నుండియును ద్రౌపది చీరలఁ గ్రూరకర్ములై।
కౌరవులూల్వ నక్షయము గాఁ గరుణింప వె నిన్దలంచినన్।
శ్రీరమణీమనోరమణ కృష్ణ హరీ యదువంశభూషణా॥ ౯౬॥

ఉ॥ ఎల్లజగంబులోలి సృజయింపఁగఁ బెంపన డంపఁ గర్తవై।
యెల్లెడ నామరూపముల నేకములై తగు భూతకోటిలో।
వల్లభ తన్ప్రికాశిలి ధ్రువంబుగ నంతకు రాజవౌచు వ।
ర్తిల్లెదు నీకు మొక్కెదను గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౯౭॥

చ॥ అధికతరత్వదీయసుగుణావళు లెన్నెడువారిలోన నే।
నధముఁడఁగాన నా వినుతు లాదరణీయములౌనె యంచు నే।
వ్యథఁబడ నేల పిన్న కొడుకాడెడు వెక్కురుమాటలైనను౯।
వృథ యగునయ్య తండ్రికడఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౯౮॥

ఉ॥ శ్రీలలరంగ శేషశిఖరిన్విహరించి నిజానుపేటగో।
పాలుఁడనంగ భక్తపరిపాలన సేయు మహాత్మ నీకు నే।
వేళ శుభంబె కావలయు వేడుక మీఱఁగ నా మనంబులోఁ।
గేళిఁ జరింపు మెల్లపుడుఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౯౯॥

ఉ॥ ఉన్నతి మీఱఁ జూలురికులోదధిపూర్ణసుధాంశుఁడైన పా।
పన్నకు నల్లచల్లమకు నంచితపుత్రుఁడ నప్పయాఖ్యుఁడ౯।
గ్రన్న నమీకు నర్పణముగా భువి నీ శతకంబుఁ జెప్పితిం।
కెన్నిక కెక్కఁ జేయఁదగుఁ గృష్ణ హరీ యదువంశభూషణా॥ ౧౦౦॥

సమాప్తము.

VYJAYANTI SERIES NO. 3.

SREE

GANGA LAHARI

HODSON LIBR

THE SANSCRIT TEXT

OF

JAGANNADHA PANDITA RAYA

AND

TELUGU METRICAL VERSION

BY

A. VYASAMURTI SASTRULU GARU

Sanscrit Pandit, Normal College, Rajamandri.

REPRINT FROM

SREE VYJAYANTI.

PRINTED BY

G RAMASAWMY CHETTY & Co,

MADRAS.

1895.

Price 3 Annas.] [*Copyright.*

శ్రీ

గంగాలహరి

జగన్నాథపండితరాయల సంస్కృతశ్లోకంబులును,

బ్రహ్మశ్రీ

ఆకుండి - వ్యాసమూర్తి శాస్త్రులవారి

యాంధ్రీకృత పద్యంబులును.

శ్రీ వైజయంతినుండి

పునర్ముద్రితము.

చెన్నపురి:

జి. రామస్వామిసెట్టి అండు కంపెనివారిచే

ముద్రితము.

౧౯౨౫.

భవ, భవదీయమూర్తి మదవాంతరతాపముఁ గాయవాఙ్మనో
భవమగుపాపమున్శిథిలభావముఁ జెందఁగఁ జేయుఁగావుత న్॥ ౫.

శ్లో॥అపిప్రాజ్యం రాజ్యంతృణమివ పరిత్యజ్యసహసా విలోలద్వానీరంతవ జననితీరం శ్రితవతామ్ । సుధాతస్స్వాదీయ స్సలిలభరమాతృప్తిపిబ తాం జనానామానందః పరిహసతినిర్వాణపదవీమ్॥

మ॥ పరివర్జించుచుఁ బ్రాజ్యము న్దృణకణప్రాయంబుగా రాజ్యముం,
ద్దరనీతీరమొహో మదంబ విలసద్వానీరముంజేరి, మా
ధురిదేవాన్నముకంటె నెక్కుడగు నీతోయంబు సంతృప్తిగా
ఎలమన్ద్రావెడువారి సంతసము నిర్వాణమ్మునీ వెంతను న్॥ ౬.

శ్లో॥ప్రభాతేస్నాంతీనాంనృపతిరమణీనాంకుచతటీ గతోయావన్మాత ర్మిళతిత వతోయైర్మృగమదః । మృగాస్తావద్వైమానికశతసహస్రైః పరివృ తావిశంతి స్వచ్ఛందంవిమలవపుషోనందనవనమ్॥

మ॥ తొలుసంజన్మనుఁగన్ధరాపతులయింతుల్వారిపాలిండ్లయం
దలికస్తూరి భవజ్జలంబులను జెంద న్మేలనం, బామెక
మ్ములు సూయమ్మ! విమానిలక్షలును సమ్ముంజుట్టుకో, మేలిమే
నులతో నిచ్చవిహారముల్సలుపఁ, బొందున్నందనోద్యానమున్॥ ౭.

శ్లో॥స్మృతంసద్యస్స్వాన్తం విరచయతిశాన్తం సకృదపిప్రగీతం యత్పాపం ఝడితిభవతాపంచహరతి । ఇదంతద్గంగేతి శ్రవణరమణీయం ఖలుప దంమమప్రాణ ప్రాంతేవదనకమలాంతర్విలసతు॥

మ॥ తలఁపం దత్క్షణమంతరంగముపశాంతంబౌ; సకృద్గానము
న్సలుపన్గొబ్బనమాపుఁ బాపమును సంసారంపుఁదాపంబు; వీ
నులకున్విందొనరించు గంగయని యొందున్విశ్రుతంబీపదం
బలరుంగాత ముఖాబ్జమధ్యమున మత్ప్రాణాంతకాలంబున న్॥ ౮.

శ్లో॥యదంతఃఖేలంతో బహుళతర సంతోషభరితా నకాకా నాకాధీశ్వర నగరసాకాంక్షమనసః । నివాసాల్లోకానాం జనిమరణశోకాపహరణం తదేతత్తేతీరం శ్రమశమనధీరం భవతునః॥

మ॥ దరిసెందున్నవదీయమందువిహృతిందన్పొందు కాకంబులున్
సురలోకేశునివీమపట్టుపయిఁగ్రక్కున్నీడుడెందంబునన్।
హరియించున్గనిమృత్యుశోకములనూయంబానివాసంబెటన్;
బరిహారంబొనరింపనద్దిబలమున్బ్రాపించుమాంత్రికిన్॥ ౯.

శ్లో॥ నయత్నాతూద్వైరపి గళితభేదైరవసితం న యస్మిన్ జీవానాం ప్రసరతిమనోవాగవసరః। నిరాకారం నిత్యం నిజమహిమ నిర్వాసితతమోవిశుద్ధం యత్తత్త్వం సురతటినితత్త్వం న విషయః॥

మ॥ ఎదినిర్భేదములైనవేదములు నీదృక్షంబుగాఁ జెల్పలే।
వెదిజీవాళిమనోవచఃప్రసరణాతీతంబు, నీరూపమౌ।
యదినిత్యంబునిజానుభావమతమంబద్ధంబుతత్త్వంబె, ఏ।
యదినీవౌదువుగావుగోచరవుదివ్యాంభోధిసీమంతినీ॥ ౧౦.

శ్లో॥ మహాదానైర్ధ్యానైర్బహువిధవితానైరపిచ యన్న లభ్యం ఘోరాభిస్సువిమలతపోరాశిభిరపి। అచింత్యం తద్విష్ణోః పదమఖిల సాధారణతయా దదానా కే నాసిత్వమిహ తులనీయా కథయ నః॥

శా॥ ధ్యానమ్ముల్వివిధాధ్వరమ్ములుమహాదానమ్ములున్ఘోరని।
ష్ఠానూనాచ్ఛతపఃక్రతానములచింత్యమ్మియ్యనేవిష్ణుప।
స్థానమ్మందఁగకున్నమమ్ముగఁబ్రసాదమ్మారగన్గించుని।
న్నేనేవారికిఁబోల్పఁబోలెడినిదల్లీనీవెబోధింపుమా॥ ౧౧.

శ్లో॥ నృణామీక్షామాత్రాదపి పరిహరంత్యా భవభయం శివాయాస్తేమూర్తేః క ఇహ మహిమానం నిగదతు। అమర్షమ్లానాయాః పరమమనురోధం గిరిభువో విహాయ శ్రీకణ్ఠశ్శిరసి నియతం ధారయతి యామ్॥

మ॥ కనుఁగొన్నంతనమర్త్యులన్భవభయాక్రాంతిందొలంగించునీ।
యనుభావంబెటఁజెప్పఁదువర్ణనముసేయంజాలు, నీమూర్తి భ।
వ్యనుబూనుందలఁగాలకంధరుఁడమర్షాపేతహర్షాద్రిజా।
ఘనకోపంబునకుందలంకకనిరాఘాటంబుగానెప్పుడున్॥ ౧౨.

శ్లో॥వినింద్యాన్యున్మత్తై రపిచపరిహార్యాణిపతితై రవాచ్యానివ్రాత్యైస్స
పులకమపాస్యానిపిశునైః । హరంతీలోకానామనవరతమేనాం సికియ
తాంకదాప్యశ్రాంతాత్వంజగతిపునరేకావిజయసే॥

మ॥ కడుమాలింజలచిత్తులు, వ్రతిహీనులు న్గావింప నూరంబు,నాం
యుడుగన్ వ్రాత్యులుఁ గొండెకాం డ్రనునరో మోద్భదులై వీరం,జో
న్పడుదుష్కృత్యములెన్ని నెంచ అప్రిపాప, స్సోమలే కెన్నఁడు
న్బుడమిం బోల్చెదవెల్లవారలనుసంపూర్ణార్తినై స్వర్ణదీ॥ ౧౩.

శ్లో॥స్ఖలంతీస్వర్లోకా దవనితలశోకాపహృతయే జటాజూటగ్రంథౌ యద
సివినిబద్ధాపురభిదా । అయేనిర్లోభానామపిమనసిమోహం జనయతాం
గుణానామేవాయంతవజననిదోషఃపరిణతః॥

మ॥ సురలోకంబుననుండిడిగ్గి యవనీశోకాపహారంబుకై,
పురనిర్మంథను చేఁగపర్దమునఁడి న్బొంకంపుఁ గట్టొందవే;
పరిణామంబిదినీగుణంబులకలోభస్వాంతులు న్మోహసం
భరితుల్గా నొనరించుదోసముగ నున్నా ట్రిల్ల భాగీరథీ॥ ౧౪.

శ్లో॥జడానంధాన్పంగూ న్ప్రకృతిబధిరానుక్తివికలాన్ గ్రహగ్రస్తానస్తాఖిల
దురితనిస్తారసరణీన్ । నిలింపైర్నిర్ముక్తా నపిచనిరయాంత ర్నిపతతో
నరానంబత్రాతుం త్వమిహపరమం భేషజమసి॥

మ॥ ప్రకృతిస్తబ్దులు ప్రగుడ్డికుఱుగ సెవుటుల్పంగుల్ గ్రహగ్రస్తులె
ల్లకొలల్దాఁటెడుదార్లు గానక, సురల్గావింపఁజాగంబునా
రకమధ్యంబునఁగూలు మానవుల కుద్ధారంబు సేయంగనీ
వెకదాతల్లి పొగడ్తకెందుఁగనుమందే కాలమందిందులన్॥ ౧౫.

శ్లో॥స్వభావస్వచ్ఛానాంసహజశిశిరాణామయమపామపారస్తేమాతర్జయతి
మహిమాకోపిజగతి । ముదాయంగాయంతి ద్యుతలమన వద్యద్యుతి
భృతసమాసాద్యాద్యాపిస్ఫుటపులకసాంద్రాస్సగరజాః॥

మ॥ అనవద్యద్యుతిమంతమైసగరపుత్రౌఘమ్ము ప్రాపించియిం
ద్రునిమాగాణము, పాడునేఁడునెనరఁగ్రన్నోయమాంద, మింపొందిమో

జననీ! దేని; నెదోనిసర్గశశిరాచ్ఛస్వాదువౌనీజల।
మ్మునమాహాత్మ్యమనంతమద్దిసకలమ్ము న్నించులోకమ్మునన్। ౧౬.

శ్లో॥కృతఘ్నుద్రైనస్యానధర్మఘుడితి సంతస్తమనసస్సముద్ధర్తుంసంతి త్రిభువన తలేతీర్థనివహాః। అపిప్రాయశ్చిత్తప్రసరణపథాతీతచరితా న్నవాన్ దూరీకర్తుం త్వమివజననిత్వంవిజయసే॥

ఉ॥ ఉన్నవిముజ్జగమ్ములసముద్ధరణమ్మొనరింపదీర్థముల్।
చిన్నవెచేసిపాపములుశీఘ్రముతోపముఁజెందువారలన్;।
నిన్నమ! నీవెపోలుదువు నేర్పుటఁగావఁగఁబాపితంపు తె।
న్నెన్నగరానిపెద్దకోలలౌన్నొయొనర్చినక్రొత్తవారలన్। ౧౭.

శ్లో॥నిధానంధర్మాణాంకిమపిచ విధానంనవముదాంప్రధానంతీర్థానామమల పరిధానంత్రిజగతః। సమాధానంబుద్ధేరథఖలుతిరోధానమధియాంశ్రి యామాధానంనః పరిహరతుతాపంతవవపుః॥

చ॥ ఎదొనవముద్విధానము, సుకృత్యనిధానము, లోకరాజికె।
య్యదిపరిధానమద్ది, మిగలందుఁబ్రధాన, మధీనిరోధనం,।
బెదిహృదయప్రసాదన, మహీనపులక్ష్మలకున్నిదాన, మ।
య్యదిజననీభవత్తనువుహర్షముమాకిడుఁదాపశోషముల్॥ ౧౮.

శ్లో॥పునోధావంధానంద్రవిణమదిరాఘూర్ణితదృశాంమహీపానాం నానా తరుణతరఖేదస్యనియతమ్। మమైవాయంమంతుస్స్వహితశతహంతు ర్జడధియోవియోగస్తేమాతర్యదిహకరుణాతఃక్షణమపి॥

చ॥ ధనమదిరంగనుల్దిరుగుధారుణినాథులప్రోలఁబస్వతే।
దినమునుబెట్టిపెట్టి, నిషతిన్బలువంతలఁజెంది, మందబు।
ద్ధినిజహితంబులెన్నొకసతేర్చెడునాయదనేరమమ్మని।
న్నెనయమి, నీదసన్నిముసమేనిపుడేనినుఁగొల్చుసౌఖ్యముల్॥ ౧౯.

శ్లో॥మరుల్లీలాలోలల్లహరిలులితాంభోజపటలీస్ఖలత్పాంసువ్రాత చ్ఛురణ విసరత్కుంకుమరుచి। సురస్త్రీవక్షోజక్షరదగరుజంబాలజటిలంజలంతే జంబాలంమమజననజాలంజరయతు॥

మ॥ అనిలాందోళితవీచిసంచలితపద్మాళీగలద్ధూళిమే।
ళనసంపాదితకుంకుమద్యుతివహేలోల్లాసదుర్లంఘ్యకాంగనా।
స్తనలిప్తాగురుపంకసంకలితముం గల్లీ! భవన్నీరమా।
ర్చునుమజ్జన్నరసంపరాభిధపునర్జన్మచ్ఛిదచ్ఛేద్యముల్॥ ౨౦.

శ్లో॥ సముత్పత్తిః పద్మారమణపద పద్మామలనఖాన్నివాసఃకందర్పప్రతిభట
జటాజూటభవనే। అథాయంవ్యాసంగోహతపతితనిస్తారణవిధౌనకస్మా
దుత్కర్షస్తవజననిజాగర్తిజగతః॥

మ॥ జననంబందితివిందిరావరపదాబ్జాతంబునందింపుగో।
ట; నివాసంబొనరింతుకామరిపుజూటాజూటగేహంబునం।
దు; నతిప్రీతివినష్టపాతకిజనస్తోమాపదున్మోచన।
మ్మున; నీహెచ్చుజగంబునన్ననని! యేమూలంబుసంబోలదో॥ ౨౧.

శ్లో॥ నగేభ్యోయాంతీనాం కథయతటినీనాం కతమయాపురాణాంసంహర్తు
స్సురధునికపర్దోధిరురుహే। కయాచశ్రీభర్తుఃపదకమలమక్షాలిసలిలై
స్తులాలేశోయస్యాంతవజననిదీయేతకవిభిః॥

శా॥ ఇందుంగొండలనుండిపాఱునదులందెక్కెంబురద్విడ్జటా।
సందోహంబెవి; భార్గవీపతిపదాబ్జక్షాళనంబేదిచే।
నెంతల్లీ! పలుకందగు; న్గవులుగించిత్తైననీచందముం।
సందర్శించెదరెందుడెందముననిస్సందేహులైజాహ్నవీ॥ ౨౨.

శ్లో॥ విధత్తాంనిశ్శంకంనిరవధిసమాధిం విధిరహోసుఖం శేషే శేతాంహరి
రవిరతంనృత్యతుహరః। కృతంప్రాయశ్చిత్తైరలమథతపోదానయజనై
స్సవిత్రీకామానాంయదిభవతిజాగర్తిభవతీ॥

శా॥ చేయుంగాతవిధాతకోర్కెకడువిచ్ఛిన్నంబుగాధ్యానముం,।
మూయుంగాతగన్నువెన్నుడుసుఖమ్ముంగోరిశేషాహిపై;।
వేయున్గంతులుకంతువైరిమెప్పుసు; స్వేదోక్తసత్కర్ముల్।
ప్రాయశ్చిత్తములేలనీవుగలుగన్భక్తేష్టసంధాయినీ॥ ౨౩.

శ్లో॥ అనాథస్స్నేహార్ద్రాం విగళితగతిః పుణ్యగతిదాం పతన్విశ్వోద్ధర్త్రీం గద
విగళితస్సిద్ధభిషజమ్ । సుధాసింధుం తృష్ణాకులితహృదయో మాతరమ
యం శిశుస్సంప్రాప్తస్త్వామహమిహ విదధ్యాస్సముచితమ్ ॥

మ॥ అగతిన్, బుణ్యగతిప్రదాయినివి; నాథాపేతుఁడన్, బ్రేమపూ।
రగ; వేఁగూలెద, లేవనెత్తెదవు సర్వంబు; న్గదార్తుండ, మే।
లగదంకారివి; దప్పిఁగుందెద; సుధాహారప్రవాహంబవీ;।
వగుఁ బ్రోవందగు వేళ తల్లి! యిదె సంప్రాప్తుండ నే బిడ్డఁడన్ ॥ ౨౪.

శ్లో॥ విలీనో వైవస్వతనగరకోలాహలభరో గతా దూతా దూరం క్వచిదపి ప
రేతాన్మృగయితుమ్ । విమానానాం వ్రాతో విదళయతి వీథీర్దివిషదాం
కథా తే కల్యాణీ యదవధి మహీమండలమగాత్ ॥

ఉ॥ మేలఁగు నీకథామృతము మేదినిఁ జెందిన వేళయే మొద।
ల్గా యముపురంబునం గలకలంబడఁగెన్; జనిరెందొ దూతలు।
న్దాలఁ బరేతులన్వెదక; దైవతవీథుల వ్రీల్చెడున్ విమా।
నావళులో జగజ్జనమహాఘవినాశనిహర్షదాయినీ॥ ౨౫.

శ్లో॥ స్ఫురత్కామక్రోధప్రబలతరసంజాతజటిలజ్వరజ్వాలాజాలజ్వలితవపు
షాం నః ప్రతిదినమ్ । హరంతాం సంతాపం కమపి మరుదుల్లాసలహరీచ్ఛ
టాశ్చంచత్పాథఃకణసరణయో దివ్యసరితః ॥

మ॥ హరియించున్బ్రతివాసరంబు గురురాగామర్షసంజాతసం।
జ్వరవైశ్వానరహేతిమూర్ఛితమనోస్మత్తీవ్రసంతాపము।
న్మరుదుచ్చాలితవీచినిర్ధుతపృషన్మల్లీసుమస్తోమభా।
స్వరముల్నిర్మలశీతలామృతరసస్వర్వాహినీపూరముల్ ॥ ౨౬.

శ్లో॥ ఇదం హి బ్రహ్మాండం సకలభువనాభోగభవనం తరంగైర్యస్యాంతర్లుఠతి
పరితస్తిందుకమివ । స ఏష శ్రీకంఠప్రవితతజటాజూటజటిలో జలానాం
సంఘాతస్తవ జనని తాపం హరతు నః ॥

మ॥ హరలుందుమ్మికిపండువోలె భువనాభోగైకభాండంబు బ్ర।
హ్మరజాండంబిది దేనిలోన నలువంకం బెందరంగంబులన్।

హరియించున్నరకంబవిస్తృతకపర్దాత్యంతసాంద్రంబుశం।
బరసంఘాతమునీదిశుద్ధినిఖిలాంబా! మాపరీతాపముల్॥ ౨౭.

శ్లో॥ త్రపంతేతీర్థానిత్వరితమిహయస్యోద్ధృతివిధౌకరం కర్ణేకుర్వంత్యపికిలక
పాలిప్రభృతయః। ఇమంతంమామంబత్వమియమనుకంపార్ద్రహృద
యేపునానాసర్వేషామఘమథనదర్పందళయసి॥

మ॥ త్రపఁజెందున్వడిఁబ్రోవనింతెవనిఁదీర్థంబు; ల్సెవుల్మూసికొం।
ద్రుపురార్యాదులు; నిట్టినన్నుబవిత్రుంజేయఁడెందంబునం।
గృపసారస్యముఁబొందునోజనని! నీవేయెల్లజేజేలపా।
పపరీహారమహామదంబడఁతువంబా! దేవతావాహినీ॥ ౨౮.

శ్లో॥ శ్వపాకానాంవ్రాతైరమితవిచికిత్సావిచలితైర్విముక్తానామేకంకిలసద
నమేనఃపరిషదామ్। అహోమాముద్ధర్తుంజనని ఘటయంత్యాఃపరిక
రంతవశ్లాఘాంకర్తుంకథమివసమర్థోనరపశుః॥

మ॥ మాలలునెంతోశంకపడిమానెడిపాపపుగుంపులుండఁగా।
మేలిలునన్నునౌర, వడిమేకొనికావఁగమత్స్యపట్టము।
న్మాలధరించునిన్నునుతియింపఁగనెట్లిరుగారియొద్దులుం।
జాలెదరమ్మ! భక్తజనసౌఖ్యవిధాయినిహర్షదాయినీ॥ ౨౯.

శ్లో॥ నకోప్యేతావంతం ఖలుసమయమారభ్యమిళితో యదుద్ధారాదారా
ద్భవతిజగతోవిస్మయభరః। ఇతీమామీహాంతేమనసిచిరకాలంస్థితవ
తీమయంసంప్రాప్తోహంసఫల ఇతుమంబప్రణయనః॥

మ॥ కడునాశ్చర్యముగల్గులోకమునకున్గాపాడనెవ్వాని; న।
ట్టిఁడెవండున్గనరాఁడునేటికనినీడెందంబునంబుట్టియె।
ప్పుడునున్నట్టితలంపువీఁడుసఫలమ్ముంజేయనేతెంచినీ।
యడుగుల్పట్టెను; నన్నుఁబ్రోవఁగదవమ్మా? తాళకేతుప్రసూ॥ ౩౦.

శ్లో॥ శ్వవృత్తివ్యాసంగోనియతమథమిథ్యాప్రలపనంకుతర్కేష్వభ్యాసస్స
తతపరపైశున్యమననమ్। అపిశ్రావంశ్రావంమమతుపునరేవంగుణ
గణానృతేత్వత్కోనామక్షణమపినిరీక్షేతవదనమ్॥

మ॥ కొలువన్నీచులఁగోర్కి యెప్పుడును, డక్కుం బల్కులుం, జెడ్డయు।
క్తులయభ్యాసము, సంతతంబొరులకున్గొండెంబు చింతించుట।
న్బలు నాదుర్గుణముల్విన న్వినఁగ శర్వప్రేయసీ! తల్లి! భూ।
వలయంబందుని మేషమే నెరుఁడు నావక్త్రంబు వీక్షించునే॥ ౩౧.

శ్లో॥ విశాలాభ్యామాభ్యాంకిమిహనయనాభ్యాం ఖలుఫలంనయాభ్యామా
లీఢాపరమరమణీయాతవతనుః । అయంహిన్యక్కారోజననిమనుజస్య
శ్రవణయోర్యయోర్నాన్తర్యాతస్తవలహరిలీలాకలకలః॥

చ॥ జనులకు నేలకన్నులు విశాలములిం, దతిసుందరంబునీ।
తనుసుధ గ్రోలుపున్నెమును వాల్పకపోయిన; నొపరాభవ।
మ్మునిది మనుష్యవీనులకుఁ బొందకపోవుట నీప్రవాహసం।
జనితతరంగలీలలనుఁ జానగు పెన్నొదజహ్నునందనీ॥ ౩౨.

శ్లో॥ విమానైస్స్వచ్ఛందం సురపురమయంతే సుకృతినఃపతన్తిద్రాక్పాపా
జనని నరకాంతః పరవశాః । విభాగోయంతస్మిన్నశుభమయమూర్తా
జనపదేనయత్రత్వంలీలాదలితమనుజావేషకలుషా॥

మ॥ అతిపుణ్యుండు నిజేచ్ఛ నేగును విమానారూఢుఁడై వేల్పుప్రోఁ;।
ల్కృతపాపుండు వడింబడున్నరకమందిచ్ఛాప్రతీపంబుగాఁ;।
గతియిట్లౌను విభక్తమో గగనగంగా! నీవులేవెందునా।
శితమర్త్యాఖిలపాపవాయశుభరాశిస్ఫీతదేశంబునన్॥ ౩౩.

శ్లో॥ అపిఘ్నంతో విప్రానవిరతముశంతో గురుసతీః పిబంతో మైరేయంపు
నరపిహరంతశ్చకనకమ్ । విహాయత్వయ్యన్తేతనుమతనుదానాధ్వర
జుషాముపర్యంబ క్రీడంత్యఖిలసురసంభావితపదాః॥

మ॥ ధరణీదైవతహంతలున్గురుకళత్రగ్రాహులున్మద్యపా।
నరతుల్బంగరుదొంగిలించునరులున్దల్లీ! తుదన్నీదరిం।
దనుసంత్యాగముచేఁతచేనతనుదానమ్ముల్మహాయజ్ఞము।
ల్పొనరంజేసినవారిపైనమరసంపూజ్యాంఘ్రులై యాడరే॥ ౩౪.

శ్లో॥అలభ్యంసౌరభ్యం హరతిసతతంయస్సుమనసాంక్షణాదేవప్రాణానపి
విరహశస్త్రక్షతభృతామ్ । త్వదీయానాంలీలాచలితలహరీణాంవ్యతి
కరాత్పునీతేసోపిద్రాగహహపవమానస్త్రిభువనమ్ ॥

మ॥ సుమనస్సంతతిసౌరభంబుహరియించున్దుర్లభం బెప్డుఁ బ్రా
ణములన్బాపెడుప్రేల్మిడిన్విరహబాణచ్ఛిన్నులన్వాయుఁడై
సమరుల్లీలఁజలద్భవల్లహరిసంధానంబునన్మాడులో
కములంజేయుఁబవిత్రముల్దివిజగంగా! నీమహత్త్వంబహా॥ ౩౫.

శ్లో॥కియంతస్సంత్యేకే నియతమిహలోకార్థఘటకాః పరేపూతాత్మానఃక
తిచపరలోకప్రణయినః । సుఖంశేతేమాతస్తవఖలుకృపాతః పునర
యంజగన్నాథశ్శశ్వత్త్వయినిహితలోకద్వయభరః॥

మ॥ కలరిందెందఱొమర్త్యలోకసుఖముల్గాంక్షించిసాధించువా
రలుపూతాత్మకులెందఱోపరసుఖప్రార్థుల్పరుల్తల్లి! ని
చ్చలునీయందిడిలోకయుగ్మభరమిచ్చన్నీదయంగూర్కు ని
మ్ములనీపండితరాజునాఁగడుయశమ్ముంగజ్జగన్నాథుఁడే॥ ౩౬.

శ్లో॥భవత్యాహివ్రాత్యాధమపతితయా ఖండపరిషత్పరిత్రాణస్నేహ
శ్శ్లథయితుమశక్యఃఖలుయథా । మమాప్యేవం ప్రేమాదురితనివ
హేష్వంబజగతి స్వభావోయంసర్వైరపిఖలుయతోదుష్పరిహరః॥

మ॥ సడలంజేయఁగఁజాలవీవెటులుఁబాపండాధమవ్రాత్యులం
గడుఁబాపాత్ములఁగావనెయ్యమునుగంగా! నేనునట్లేరుచి
న్విడువంజాలనుబాపసంఘములఁగావింప; న్నిసర్గంబిదె
ప్పుడునెవ్వారికినేనివీడనగు నేభూమిన్నభోవాహినీ॥ ౩౭.

శ్లో॥ప్రదోషాంతర్నృత్యత్పురమథనలీలోద్ధృత జటాతటాభోగప్రేంఖల్ల
హరిభుజసంతానవిధుతిః । బిలక్రోడక్రీడజ్జలడమరుటంకారసుభగస్తి
రోధత్తాంతాపంత్రిదశతటినీతాండవవిధిః॥

మ॥ కడసంజంబురవైరినట్టువలుఁద్రొక్కన్నీలఁగంపించు పెన్ ।
జడలంబాటెడు వెల్లిచేతులపరిస్పందంబునన్లాఁగలోఁ ।
గడబాఱ్చ్నిటిడమాయిటంకృతినిబొంకంబైనమిన్నేటిసం ।
దడిన్నృత్తంబడఁగించునీక్షణము, సంతాపంపుసందోహముల్ ॥ ౩౮.

శ్లో॥ సదైవత్వయ్యేవార్పిత కుశలచింతా భరమిమంయదిత్వామాంబత్య
జసిసమయే స్మిన్సువిషమే । తదావిశ్వాసోయంత్రిభువనతలాద స్తమ
యతే నిరాధారా చేయంభవతిఖలునిర్వ్యాజకరుణా॥

శా॥ నీయందేయిడమేల్తలంపుబరువున్నీవఁడెప్పుడు, నీవడితే ।
నీయత్యంతపుఁగష్టకాలమునదల్లీనన్ను, విశ్వాసమే ।
మాయున్నుజ్జగమం, దథామముగునిర్మాయంపుఁగారుణ్యము ।
న్మాయమ్మా! నగరాత్మజత్రిదివసంప్రాప్త్యైకనిశ్రేణికా॥ ౩౯.

శ్లో॥ కపర్దాదుల్లస్య ప్రణయమిళదర్ధాంగయువ తేః పురారేః ప్రేంఖంత్యో
మృదుళతరశీమంతసరణౌ । భవాన్యాసాపత్న్యస్ఫురితనయనంకోమ
లరుచాకరేణా క్షిప్తాస్తేజననివిజయంతాంలహరయః॥

చ॥ చనవునసాముమేననెఱజవ్వనిగూడుపురారిపెన్జటా ।
వనమునఁబొంగి, నున్నెనఁగుపాపటతెన్నునఁబాఱుచద్రినం ।
దనిసవతాలికిన్కనయనస్ఫురణమ్మునఁబన్నసైనచే ।
తనువిదిలించునీలహరితండముమించెడునమ్మసర్వమున్ ॥ ౪౦.

శ్లో॥ ప్రపద్యంతేలోకాః కతినభవతీమత్రభవతీముపాధిస్తత్రాయంస్ఫురతి
యదభీష్టంవితరసి । శపేతుభ్యంమాతర్మమతుపునరాత్మాసురధునిస్వ
భావాదేవత్వయ్యమితమనురాగంవిధృతవాన్॥

శా॥ మానాత్మన్నినునెందఱోకొలువరేమర్త్యుల్గనంగారణం ।
బానందున్సమకూర్తువీప్సితములం;టాలింపు;నీతోడుసు ।
మ్మూనెన్నామది,యా! నిసర్గమునసెంతోకూర్మినీపైగిరీ ।
ట్స్త్రీ! నారాయణపాదపంకజమధుశ్రీ! శంతనుశ్రీకరీ॥ ౪౧.

శ్లో॥ లలాటే యా లోకే రిహ ఖలు సలీలం తిలకితా తమో హంతుం ధత్తే తరుణతరమార్తాండ తులనామ్। విలుంపంతీ సద్యో విధిలిఖితదుర్వర్ణసరణిం త్వదీయా సా మృత్స్నా మమ హరతు కృత్స్నామపి శుచమ్॥

మ॥ నరులిందున్నిలకంబిడన్నదుటవిన్నాణంబుగానేది, యు
త్తరుణాదిత్యసమానతం దమము విధ్వంసించు ; నప్పూడుచు\
న్సరసీజప్రభవుండు వ్రాయుచెడువర్ణశ్రేణి ; నాగంగమ\
హరియించున్సకలంబు మా వగపు బాహ్యాంబాంతరంబుల్వడి\॥ ౪౨.

శ్లో॥ నరాన్మూఢాం స్తత్తజ్జనపదసమాసక్తమనసో హసంతస్సోల్లాసం వికచకుసుమవ్రాతమిషతః। పునానాస్సౌరభ్యై స్సతతమళినో నిత్యమలినా\ సఖాయో నస్సంతు త్రిదశతటినీతీరతరవః॥

మ॥ నరులన్మూఢులగాఢరక్తమతులం దత్తత్ప్రదేశంబులు
న్విరిపూగుంపు నెపమ్మునన్నగుచు ; నే నేళ్లన్సముల్లాసిత
స్వరగంధంబుల, నిత్యమున్మలినభావంబందు మత్తాళులం
బరిశోధించెడి గంగతీరతరువుల్నాకుం జెలుల్గా వుత\॥ ౪౩.

శ్లో॥ యజంత్యేకే దేవాన్కఠినతరసేవాంస్తదపరే వితానవ్యాసక్తా యమనియమరక్తాః కతిపయే। అహంతు త్వన్నామస్మరణభృతకామస్త్రిపథగే జగజ్జాలం జానే జననితృణజాలేన సదృశమ్॥

మ॥ గురుకష్టంబునఁ గొందఱిందుసురలం గొల్తు ; ర్వితానక్రియా
పరులన్యు ; ల్యమముఖ్యరక్తులూరులు న్భావింప ముత్తోఁప్రవృది
మ్మరి ; నీపేరెతలంచుటన్నెరయఁ గామమ్ముల్జగజ్జాలమునుం
బరిభావించెద బల్బడోఁ సమమసామాన్యప్రభావా ! ప్రసూ ! ౪౪.

శ్లో॥ అవిశ్రాంతం జన్మావధిసుకృతజన్మార్జనకృతాం సతాం శ్రేయః కర్తుం కతి న కృతినస్సంతి విబుధాః। నిరస్తాలంబానామకృతసుకృతానాం తు భవతీం వినాముష్మిల్లోకే న పరమవలోకే హితకరమ్॥

ఉ॥ పుట్టుకఁదొట్టి యెప్పుడును బున్నెము సేయు సదాళిఁ గావఁగా
దిట్టలు లేరె ! వేల్పులునదీమణి ! యొందఱొ పుణ్యహీనత\

కెట్టనదిక్కు లేనిమము నేర్పసలారఁగఁబట్టి ; గట్టు రా।
పట్టి ! హితంబు సేయు మెరుపాలకు, నిన్విడనందుఁగందు మే॥ ౪౫.

శ్లో॥ పయఃపీత్వామాత స్తవసపది యాతస్సహచరై ర్వ్యమూఢై స్సరంతుం క్వచిదపిచ విశ్రాంతిమగమమ్ । ఇదానీముత్సంగే మృదుపవనసంచారశిశిరే చిరాదున్నిద్రం మాం సదయహృదయే శాయయ చిరమ్॥

శా॥ అమ్మా ! నీపయసాని, యాక్షణమ నేనజ్ఞానవున్మిత్రబృం।
దమ్ముగ్గూడుక, యాడనెందొ చని యత్యంత శ్రమం బందితిన్।
గ్రమ్మన్నెల్లని గాలి చల్లనగు నంకమ్మందుఁ బన్నుండఁగా।
నిమ్మానన్నుఁ జిరమ్ము నిద్రుఁ బడవు త్వేంఖద్దయార్ద్రాంత రా॥ ౪౬.

శ్లో॥ బధానద్రాగేవ ద్రఢిమరమణీయం పరికరం కిరీటే బాలేందుం నియమయ పునఃపన్నగగణైః । నకుర్యాస్త్వం హేలామితరజనసాధారణతయా జగన్నాథస్యాయం సురధుని సముద్ధారసమయః॥

ఉ॥ కట్టుము వేగ మేదిటము గానడికట్టును ; బాఁగపిండుతోఁ।
జుట్టుము మౌళిలే నెలను ; జూడకు మేలిగ నన్ను మోఱకుం।
జట్టులయట్టు లోసురలజక్కర ! వేళ సముద్ధరింపఁగాఁ।
గట్టుపకాసుఁ బండితు జగత్పదపూర్వ నినాధునియ్యదే॥ ౪౭.

శ్లో॥ శరచ్చంద్రశ్వేతాం శశిశకలశ్వేతాలముకుటాం కరైః కుంభాంభోజే వరభయనిరాసౌ చ దధతీమ్ । సుధాధారాకారాభరణవసనాం శుభ్రమకరస్థితాం త్వాం యే ధ్యాయంత్యుదయతి న తేషాం పరిభవః॥

ఉ॥ శారదచంద్రపాండుర, నిశాకరఖండసుశీతమౌళి, నం।
భోరుడభీతికుంభవరభూషితహస్తచతుష్క, నిర్జ రా।
హారఝురీసరూపవసనాభరణ, స్మకరాచ్ఛవాహ, నే।
వారుదలంత్రు, వారలకెవండుపరాభవకారియౌనయన్॥ ౪౮.

శ్లో॥ దరస్మితసముల్లసద్వదనకాంతిపూరామృతై ర్భవజ్వలనభర్జితానని శమూర్జయన్తీ నరాన్ । చిదేకమయచంద్రికాచయచమత్కృతిం తన్వతీ తనోతు మమ శం తనోస్సపది శంతనోరంగనా॥

మ॥ దరహాసోల్లసదాస్య కాంత్యమృతవార్ధారాళి సంసారసం।
జ్వరసంభర్జితగాత్రులన్నరులజీవత్ప్రాప్తులంజేయుచు,।
న్నిరతంబేకచిరాత్మచంద్రరుచిసంనిభ్యచ్ఛమత్కారవి।
స్తరణాపాదినిశాంతను ప్రియవపుస్సౌఖ్యంబెసంగించెదున్॥ ౪౯.

శ్లో॥మంత్రైర్మీలితమౌషధైర్ముకుళితంత్రస్తంసురాణాంగణై స్స్రస్తంసాంద్రసుధారసైర్విదళితంగారుత్మతైర్గ్రావభిః। వీచీక్షాళితకాళియాహితపదేస్వర్లోకకల్లోలినిత్వంతాపంతిరయాధునామమభవజ్వాలావలీఢాత్మనః॥

మ॥ కనియెన్నిద్దురమంత్రము ; ల్మొగిడెనిక్కంబెల్ల మందుల్, భయ।
మ్మునుజెందెన్దివిషత్కదంబ ; మమృతంపుంజాలుపోంగున్నసెన్ ;।
వినతానందనరత్నముల్వగిలె ; నీవేళన్భవజ్వాలల।
న్ననుఁదప్తాంగునిగాలియారిపడజన్నా ! చల్లఁజేయంగదే॥ ౫౦.

శ్లో॥ద్యూతేనాగేంద్రకృత్తిప్రమథగణమణిశ్రేణినందీందుముఖ్యం సర్వస్వంహారయిత్వాస్వమథపురభిదిద్రాక్పణీకర్తుకామే । సాకూతంహైమవత్యామృదులహసితయావీక్షితాయాస్తవాంబ వ్యాలోలోల్లాసివల్గల్లహరినటఘటీతాండవంనఃపునాతు॥

మ॥ ప్రమథేభాజిననందిచంద్రఫణివర్గప్రష్ఠమున్సర్వవి।
త్తముజూదంబుననోడి, రోయిపఁగదన్దల్పంబురధ్వంసి, యా।
హిమవన్నందనియుల్లనవ్వుచునినున్వీక్షింపసాకూతము।
ద్భ్రమదుల్లాసితరంగతాండవముమాతాపంబులంబాపెడున్॥ ౫౧.

శ్లో॥విభూషితానంగరిపూత్తమాంగాసద్యఃకృతానేకజనార్తిభంగా।
మనోహరోత్తుంగచలత్తరంగాగంగామమాంగాన్యమలీకరోతు॥

ఉ॥ పొంగుచుఁగొల్వఁజేరునరపుంగవకోట్లయమంగళంబులన్।
దొంగిలఁజాలనేర్పుగలతుంగతరంగములన్విభూషితా।
నంగరిపూత్తమాంగ, సరథాంగకరాంఘ్రిసరోజజన్మయా।
న్గంగమదంగపాళికిఁదగంగనొసంగుతనిర్మలత్వమున్॥ ౫౨.

శ్లో॥ఇమాంపీయూషలహరీంజగన్నాథేననిర్మితామ్।
యఃపఠేత్తస్యసర్వస్యజాయంతేసుఖసంపదః॥

సీ॥ రాజమహేంద్రవరపురబోధనకళాశాలసంస్కృతభాషఁజదువువారి।
కౌజ్జతనంబునుమదొక్కగమమరినయాకుండినంశముక్తాకలాప।
తరళవేంకటబుధతనుజాఁడఁగేసినకుత్తింబరాశరుకొడుకుబత్తి।
నిలిపినశివలింగమిలువేలుపులరంగనిదిగ్జగన్నాథవిద్వద్గధిపకృత।

తే.గీ॥యురుకలుపకరులహారి, పీయూషలహరి। యెదువరులకెల్లసౌఖ్యసంపదలుప్రదలఁ
దెలుఁగుఁజేసితివైజయంతీపతిసుతు। ముదలగొని, మోదమునవ్యాసమూర్తిశాస్త్రి।

గంగాలహరి, శుద్ధపత్రిక.

పుటసంఖ్య	పంక్తి	తప్పు.	ఒప్పు.
2	13	శేగు.	శేఁగు.
4	16	చింత్య.	చిన్త్య.
,,	19	మోక్ష.	మోక్షా.
5	24	భృతన.	భృతస్న.
7	9	రివు.	రిపు.
,,	14	యస్వాం.	యస్యాం.
,,	18	రెండు.	రెఁడు.
8	20	పుష.	పృష.
,,	22	బ్రంహాండ.	బ్రహ్మాండం.
9	15	నెట్లిరుగారి.	నెట్లిరుగాలి.
,,	24	మిత్థ్యా.	మిథ్యా.
10	14	మనుజావేష.	మనుజాశేష.
11	6	రుల్లీలఁజల.	హేలాల్లాసచర.
12	5	యదత్వా.	యద్వితా.
13	16	త్వంనామ.	త్వన్నామ.
,,	19	ల్యమముర్య.	ల్యమముఖ్య.
14	3	ర్వమూర్దైస్ప.	ర్వమూర్ధైస్సం.
,,	24	దరస్మిత.. భస్జితా.	దరస్మిత... భర్జితా.
15	13	మణిశ్రేణి.	ఫణిశ్రేణి.

చూడుఁడు ! చదువుఁడు !! సంతసింపుఁడు !!!

శ్రీవైజయంతి.

ఇది సలక్షణాంధ్రభాషాభివృద్ధికై చెన్నపురి హైకోర్టు వకీలు రాయబహదరు ప. అనంతాచార్యులుగారిచేఁ జెన్నపట్టణమునఁ బ్రకటింపఁబడు మాసపత్రిక. విద్యార్థులకును విద్వాంసులకును సమాదరణీయములైన భాషావిషయములఁగూర్చి చర్చలును, ప్రాచీన గ్రంధములును, నవీకృతులును దీనఁ బ్రకటితంబు లగుచున్నవి. వేయేల! వెల సులభము ఫలమధికమనుట కిదియె నిదర్శనము. చందా పైకము కొంచెము. కనుఁడు.—

సంవత్సరమున కంచెకూలితో రూ. ౧ అ ౮ మాత్రమే.

శ్రీ వైజయంతీ కార్యస్థానమున వెలకు దొరకు గ్రంథములు:—

		వెల.			వైజయంతీ చందాదారులకు		
చమత్కారతరంగిణి—							
No 1.	ఖేచరోల్లాసము. ... . ప. శ్రీనివాసాచార్య (బి.ఏ.,) విరచితము.	Rs. 0	2	0	0	1	6
No 2.	మంజువాణీవిజయము. రాయబహాదరు ప. అనంతాచార్య విరచితము	,, 0	4	0	0	3	0
No 3.	మునిమోహనచరిత్ర. ... మాడభూషి వేంకటాచార్య విరచితము.	,, 0	4	0	0	3	0
No 4.	సోమశర్మాభ్యుదయము కొమాండూరు అనంతాచార్య విరచితము.	,, 0	6	0	0	5	0
కృతితరంగిణి—							
No 1.	రుక్మిణీపరిణయము కూచిమంచి తిమ్మకవి ప్రణీతము.	,, 1	0	0	0	12	0
No 2.	జూలూరి అప్పయ్యపంతులు గారి (1) శ్రీనివాసతారావళి (2) రామసంగ్రామ శతకందములు (3) యదునందన[illegible] శతకము	,, 0	4	0	0	3	0
No 3.	శకుంతలాపరిణయము: కృష్ణకవి ప్రణీతము	,, 1	0	0	0	12	0
No 4.	[illegible] కొక్కొండ వేంకటరత్నశర్మ[illegible] రచితము	,, 0	4	0	0	3	0
No 5.	వల్లీపల్లవోల్లాసము మాడభూషి నరసింహాచార్య విరచితము.	,, 0	10	0	0	8	0
భరతాభ్యుదయము:	విద్యా[illegible]రాయ మాడభూషి వేంకటాచార్య ప్రణీతము	,, 1	0	0	0	12	0
నంది తిమ్మనార్యకృతమగు పారిజాతాపహరణము,	[illegible] దోషములు లేకుండ [illegible] కాగితములపై [illegible] అచ్చువేయించినది .. .	,, 0	6	0	0	4	0

వలయువారు వైజయంతీపత్రికాధిపతులకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

టపాఖర్చుల నిమిత్తములంగొనువారే పెట్టుకొనవలయును.

SREE
KALINDEE PARINAYAM

BY

S. BHADRADRIRAMA SASTRULU GARU,

OF PITTAPURAM.

THE ... NIZAM COLLEGE

A REPRINT FROM

SREE VYJAYANTI.

MADRAS:

PRINTED AT THE VYJAYANTI PRESS,

Lakeside, Egmore.

1896.

Price 4 Annas.

Registered Copy Right.

శ్రీ

కాళిందీ పరిణయము.

ఇది

పీఠికాపురవాసులైన

బ్రహ్మశ్రీ

శొంఠి. భద్రాద్రిరామశాస్త్రులుగారిచే

రచితమైన మహాప్రబంధము.

శ్రీవైజయంతీ పత్రికనుండి

పునర్ముద్రితమైనది.

చెన్నపురి.

వైజయంతీముద్రాశాలలో ముద్రింపఁబడినది.

వెల ౪ అణాలు.

శ్రీరస్తు.

కాళిందీపరిణయము

ప్రథమాశ్వాసము.

ఉ॥ శ్రీమదుమావధూటిమదిసిబ్బితిచేఁదలవంచియాత్తకం
తామలహారనాయకమునందునిజేశునిఁజూచిమోహముం
బ్రేమయునూల్కొనంగశశిబింబముగెల్చెడియాస్యమెత్తఁగా
నామెనుజూచినవ్వుసరసాగ్రణిశంభునిఁగొల్తునిచ్చలున్ ॥ ౧.

క॥ గీర్వాణాంబురుహాక్షుల । ఖర్వప్రమదంబుతోడఁగములైకొలువన్ ।
శర్వాంకపీఠగతయగు । పర్వతరాట్పుత్రినధికభక్తింగొలుతున్ ॥ ౨.

చ॥ వనరుహతుల్యనేత్రుననివారితవిక్రమపాత్రునుల్లస
ద్ఘననిభనీలగాత్రుభవతారణకారణదివ్యగోత్రునిన్ ।
గనకపిశంగనేత్రుమధుకైటభజైత్రుఁజితేంద్రశత్రునిన్ ।
వనధిసుతాకళత్రుమదివాంఛలుమీఱఁగఁజేరికొల్చెదన్ ॥ ౩.

సీ॥ క్షీరవారాశికేనీరజలోచనకోర్కెమీఱఁగముద్దుకూఁతురయ్యె
సకలలోకానందకకళాంచితుండైనచంద్రునకేకొమ్మసహజయయ్యె
దంతావళేంద్రదుఃఖాంతకారణునకేకాంతాలలామశుద్ధాంతమయ్యె
వనరుహసంజాతవనరుహాస్త్రులకునేవనరుహాయతనేత్రజననియయ్యె
నట్టిదశశతలోచనాద్యమరమంద । గామినీకేశపాశసంకలితకుసుమ
పూజితాంఘ్రిసరోరుహపుణ్యచరిత । వనధితనుజాతమముదయమనుచుఁగాత ॥ ౪.

క॥ వితతామరతతివినతుఁడు । సతతశ్రుతిపాఠశుద్ధచతురాస్యుఁడునా ।
చతురాస్యుఁడొసఁగుతనుమా । కతులితగుణగణమునాయువైశ్వర్యంబున్ ॥ ౫.

సీ॥ శింజితమంజీరమంజులారావములావహనంబునకుసుస్వరముఁదెల్పఁ
బాణిపద్మనిషక్తవీణానినాదముల్స్వయవాక్తతితోడవియ్యమంద
నమృతధారావృష్టినలరించువాక్యముల్క్రీడాశుకంబులనోడఁబుచ్చఁ
గరపల్లవప్రోల్లసత్కంకణరవములుకాంచీస్వనముతోడఁగలియుచుండఁ
దమ్మిచూలికివామపార్శ్వమ్మునందుఁ । దమ్మిగద్దియఁగూర్చున్నకొమ్మమాకు
సమ్మదముతోడసరసవాక్యమ్ములిచ్చి । నెమ్మినటియించురసనాగ్రమ్మునందు ॥ ౬.

మ॥ శివునంకస్థలి నాటలాడుచునుదచ్ఛీర్షంబుపైనుండున।
న్నవశీతాంశుమయూఖముల్గనిమదిన్నాళీకనాళభ్రమన్।
జవమొప్పన్గ్రహింపఁదుండమటకున్సారించుచున్నట్టిదం।
తివరాస్యుండుదొలంగఁజేయుతమరుద్దేయుండువిఘ్నంబులన్॥ ౭.

క॥ ఇనశశికుజగురుబుధకవి । శనిరాహుధ్వజులహరికృశానుసవితృభూ।
దనుజేశవరుణమారుత । ధనదేశానులమహాత్ముఁదలఁచెదనెప్పుడున్॥ ౮.

శా॥ శ్రీరామామలపాదవారిరుహసంసేవాపరున్నిర్మలా।
చారాసక్తునివేదశాస్త్రకవితాసంపూర్ణసాహిత్యవి।
ద్యోరుప్రజ్ఞునిసత్పరాశరసగోత్రోద్భూతునిన్మద్గురున్।
సూరస్తుత్యునిసద్గుణాఢ్యుఁగొలుతున్సూర్యప్రకాశాహ్వయున్॥ ౯.

శా॥ గంగారామమనీషిమజ్జనకుసత్కర్మాభిలాషున్సదా।
నంగారాతిపదాంబుజాతయుగసేవాసక్తునిన్వేదవే।
దాంగోరుప్రతిభాన్వితుంబుధజనాహ్లాదప్రదున్భూరిస।
త్సంగాసక్తమనస్కుఁగౌతమసగోత్రశ్రేష్ఠుసేవించెదన్॥ ౧౦.

క॥ కామాంబనుమజ్జననీస । తీమండలవిలసదమలతిలకాయితపు।
ణ్యామితగుణమణిభూషిత । నేమారుమహాత్మలోనవినుతింతుఁదగన్॥ ౧౧.

క॥ భవ్యులజ్యేష్ఠకనిష్ఠపి । తృవ్యులమదిఁదలఁతునచ్యుతేశ్వరసోమా।
ఖ్యావ్యమలధైర్యతేజుల । నవ్యకళాపారగతులనయగుణయుతులన్॥ ౧౨.

సీ॥ పాత్రువిశ్వామిత్రగోత్రునాపస్తంబసూత్రుస్వప్రతివాదిజైత్రుసుగుణ।
రాశినిర్మలవారణాశివంశక్షీరరాశిరాకాయామినీశితశుచి।
భాషుసత్కవితావిశేషువిద్యావరభూషుసత్కర్మనీషుసుమతి।
శాలిబంధుపయోజపాళివికాసనహేళిబ్రాహ్మణకులమౌళిసతత।
భూసుతావరపాదాబ్జభాసమాన । హృదయరోలంబులోకైకవిదితచరతు।
విమలులక్ష్మణసమభిఖ్యవెలయునాదు । మాతృజనకునిసతతంబుమదిఁదలంతు॥ ౧౩.

ఉ॥ లక్ష్మణప్రాప్యజాంఘ్రికమలప్రతిసక్తమతింబయోజభూ।
పక్ష్మలలోచనాకులకృపాయుతుభూపతిదత్తహారవ।
స్త్రక్ష్మనివారణాశికుసాగరపూర్ణసుధాకరుంగళా।
లక్ష్మునినాదుమాతులుఁదలంచెదనెప్పుడువేంకటేశ్వరున్॥ ౧౪.

క॥ రాఘవపాండవభగవద । మోఘకథావిరచనాతిపూతాత్ములౌ।
నాఘనులమునులవిబుధ । శ్లాఘితుఁడగుకాళిదాసుసద్గుణవాసున్॥ ౧౫.

సీ॥ చిగతరార్జితయశశ్శ్రీహర్షు శ్రీహర్షు రాజితసన్ముఖాంభోజు భోజు।
సకలసజ్జనలోకశంకరు శంకరుఁ జండజనశ్రేణిదండి దండి।
నవకవితారసభవభూతిభవభూతి మధురవాగ్జల్లికామాఘు మాఘు।
నురుకువాదాహిమయూరు మయూరు నివైరిమానుషగర్వచోరుఁ జోరు।
నన్నపార్యుఁ దిక్కనసమాహ్వయునిఁ బెద్ద । నార్యు రామభద్రునమలుభాస్క-
రాఖ్యు సోము భీమునలయెఱ్ఱప్రగ్గడ । మఱియుముఖ్యకవులమదిఁ దలంతు॥ ౧౬.

ఉ॥ బాలుఁడనీమహాకృతికిఁ బాల్పడితిన్ రచియింపఁ జక్కఁగాఁ।
జాలనొకో యటంచుమదిసందియమందఁగ నేలసత్కవుల్।
లాలసులై కృపావశతలాలనసేయుదురంచు నెంచెదన్।
బాలునిపల్కు పెద్దలకుబంధురమోదముఁ బెంచకుండునే॥ ౧౭.

క॥ సుకవులకు సత్కృతిచం । పకసంతతిమధుపములకుబలె మోదముఁ బెం।
పకయుంటకొఱఁతగాదిది । సకలామోదంబుఁ జేయఁ జాలుటచేతన్॥ ౧౮.

వ॥ ఇట్లూహితకార్యప్రత్యూహప్రశమనపటిష్ఠవిశిష్ట మదిష్టదేవతావందనంబును, హృదయకమలవికాస కారణగురుచరణధ్యానంబును, సకలశ్రేయస్సంధానబంధురంబగు పితృవందనంబును, మఱియు సదసత్కవి నమస్కార తిరస్కారంబులు నొనర్చి కరిష్యమాణకృతిప్రతిష్ఠాహేతుతమంబగు మద్వంశక్రమంబభివర్ణించెద॥ ౧౯.

సీ॥ క్షీరవారాశిలో శేషాంకశయ్యపైఁ బవళించియున్నతప్రభలునిగుడఁ।
గడలికూఁతురుదనతొడలపైనిడుకొని పాదపద్మంబులుబట్టుచుండ।
సనకాదిమునివరులనిశంబుఁ దనకథల్ వీనులవిందుగా వినుతిసేయ।
నురమునభాసిల్లువరకౌస్తుభద్యుతుల్ శేషఫణామణిశ్రీలఁ దెగడ।
సకలలోకైకరక్షణచతురుఁ డమలుఁ । డాదిమధ్యాంతరహితుఁడు వేదవేద్యుఁ।
డమరవినుతుండు మాధవుం డసురహరుఁడు । చాలదయమీఱలోకంబులేలుచుండు॥ ౨౦.

క॥ సకలజగన్నిర్మాణ । ప్రకటితబుధవినుతశక్తిపాత్రుఁడు భాషా।
చకితదృశావల్లభుఁ డగు । నకలంకుండుద్భవించె నాహరినాభిన్॥ ౨౧.

ఉ॥ ఎవ్వనిచేత గౌతమిమహీస్థలి కల్లనవచ్చి సత్ప్రథా।
యవ్వనరాశిలోఁ గలసె నాతఁడు సంయమిశేఖరుండు వా।
క్రువ్వనశక్యమౌమహిమరూఢివహించినయట్టిగౌతముం।
డవ్వనజాతసంభవునకాత్మజుఁడై యుదయించెఁ బ్రోడయై॥ ౨౨.

క॥ ఆమునిమణిగోత్రాబ్ధికి । సోముండఖిలారిగర్వచోరుఁడు విబుధ।
స్తోమామోదకరుండగు । సోమాహ్వయసూరిగల్గెసుగుణాకరుఁడై॥ ౨౩.

గీ॥ ఆకళానంతునకుమువ్వురాత్మజనులు । దేశభట్టబుధుండమలాశయుండు।
పద్మనాభాఖ్యసౌమ్యుండువరుఁడు వేంక । టాఖ్యకవిహితుఁడునుభువినలరిరందు॥ ౨౪.

మ॥ ముదమొప్పారఁగబద్మనాభకృతికిన్మన్నీటికిన్రేయితోఁ।
డుదయంబందినమాడ్కిసత్సభవిహారోద్యోగుఁడంచత్కళా।
విదితుండాశ్రితసద్విజప్రకరతృప్తిప్రాభవాధాయకుం।
డుదయించెందగనయ్యసూరిసమభిఖ్యోర్వీసురేంద్రుండిలన్॥ ౨౫.

సీ॥ రాజత్స్వధర్మలౌ రాజులార్గురుతమచక్రవర్తిత్వముఁజాలరోసి।
బలితపూతపముచేఁదొలిమేనుదిగనాడిమాఱుపుట్టునద్విజన్మత్వమొంది।
చయ్యనఁదొలివిరాజత్వంబునొందకకవిరాజులైరధికత్వమొంది।
యనఁబొగడొందువారననీసురేంద్రులాయయ్యసూరికిబుచ్చయాహ్వయుండు।
నమరురామసూరియచ్యుతసూరియు । సుజనవినుతుఁడైనసోమసూరి।
పద్మనాభసూరివరకృష్ణసూరియు । ననజనించిరార్గురాత్మజనులు॥ ౨౬.

వ॥ ఇట్లఖండపాండితీయశోమండలాపూరితాజాండులగు నప్పండితాఖండలులలోన. ౨౭.

క॥ ప్రతివాదిగర్వహరణా । చ్యుతుఁడౌటందనదుపేరునుచితార్థముతో।
జతపడిచినకోవిదుఁడ । చ్యుతసంజ్ఞుండలరెఁబండితోత్తమనుతుఁడై॥ ౨౭.

క॥ ఆయచ్యుతసూరికిబుధ । గేయుండగుపద్మనాభకృతివర్యుండున్।
ధీయుతుఁడువేంకటాఖ్యుం । డాయతగుణులుద్భవించిరతులితమతులై॥ ౨౮.

ఉ॥ అచ్యుతసూనులారయశివాపకృతిందమయుత్తమాంగముల్।
ప్రచ్యుతిఁజెందియుండఁగధరాస్థలిఁజెందిరనంగవిశ్రుతిన్।
వాచ్యముగల్గదేయనిశివప్రతిభోన్నమితోత్తమాంగుల।
య్యచ్యుతసూనులవ్విధనినంగఁజూనెంతురుసాంగవిశ్రుతుల్॥ ౨౯.

వ॥ అందు. ౩౦.

సీ॥ వరశుచిధర్మలైప్రబలువారగుటచేనరయనగ్నిత్రయంబనఁగవచ్చు।
విబుధజనామోదవీక్షణులౌటచేహరునినేత్రత్రయంబనఁగవచ్చు।
వివిధోపదేశముల్వేశ్వఱఁజేయుటఁగనఁగవేదత్రయంబనఁగవచ్చు।
సుమనోనుకూలురైశోభిల్లుచుండువారగుటరామత్రయంబనఁగవచ్చు।
ననఁగఁబొగడొందిపద్మనాభాఖ్యసుమతి । కచ్యుతార్యుండుమద్వప్త్రయైనగంగ।
రామసమభిఖ్యసూరియుసోమసూరి । యనఁగమువ్వురుజనియించిరనఘమతులు॥ ౩౧.

క॥ ఆమువ్వురిలోఁగంగా । రామాఖ్యమనీషికెలమిరామపదాంభో।
జామోదులమగుసుందర । రామాఖ్యుఁడువేంకటేశ్వరసమాఖ్యుండున్॥ ౩౨.

గీ॥ ఈకృతియొనర్పఁబూనినయేను రామ । యాఖ్యుఁడనుగూడమువ్వురమఖిలసుమతి।
సద్దయావాప్తికౌతుకసంయుతులము । గట్టినారముమాలోనఘనతరునకు॥ ౩౩.

క॥ సుందరరామునకాదిమ । నందనుఁడుదయించెసజ్జనదయావాప్తా।
నందుఁడుమజ్జనకాఖ్యుం । డెందిపురిని నెల్లసుఖముజెందుచునుండున్॥ ౩౪.

క॥ నామకపితృసోదరునకు । సోమసమాఖ్యునకు నొక్కసూనుఁడు గల్గెన్।
ధీమహితుఁడైనవేంకట । నామప్రథితుండుసుజనప్రమతిపుండున్॥ ౩౫.

క॥ ఇట్టులసత్సద్వంశము । పట్టుహిమయుసంగిచంద్రభాస్వల్లక్షములై।
నిట్టిదనుకనుండ్రసుధుషిః । ప్పట్టిదనుకనువృద్ధిజెందిభాసిలుగాతన్॥ ౩౬.

క॥ ఆతతమతి రామాఖ్యుఁడ । గౌతమగోత్రోద్భవుండెగంగారామః
ఖ్యాతమనీషితనూజుఁడ । సీతాపతిపాదలగ్నచేతస్కుండన్॥ ౩౭.

క॥ శ్రీలలనాప్రియుఁడగుగో । పాలప్రభుచరితములిహపరసౌఖ్యంబుల్।
దేలించుఁగానసరసతఁ । గాళిందీపరిణయంబుఁగావించుమనిన్॥ ౩౮.

క॥ నేనీకృతి కెవ్వరిఁగాంతి । గానొప్పుదుగోయటంచుగతిచిద్దినముల్।
మానితుసీతారామున్ । మానసమున నెంచుచుండె మహిమపల్లిగన్॥ ౩౯.

సీ॥ బుతుమానికమలజ్ఞశ్రుతిసంఖ్యకలియుగవత్సరభావాఖ్యవర్షమందు।
వైశాఖసితపక్షభానువైకాదశియందిందువారదినాంతమందుఁ।
బాపగయామలవారిసాంధ్యక్రియల్సల్పిపరాంయుధస్వామికెరఁగి।
పరిపుష్టమతితోడబహువిధసన్నుతుల్సల్పుచును సృష్టిసమయమందు।
నీవుదలఁచినయదిమాకునిరతమతిని । గృతియొసంగుమన్నపలుకుసుశ్రుతియుఁబోలె।
వినఁబడఁగనేఁగిబాలకితతనుఁజేసుచు । శ్లోకమొకటియొసర్చితిసుందరముగ॥ ౪౦.

శ్లో॥ దోషవ్రాతమహాటవీం మునిజనాంభోజాకరం పార్వతీ।
నేత్రేందీవరయుగ్మమగ్నిదినకృత్తారాధిపత్యాత్మకైః।
విశ్వాంతఃనయనైస్త్రిభిః పురహరం పీఠీపురాధీశ్వరం।
వందే జిష్ణుముఖాదితేయవినుతం పాదాయుధేశం సదా॥ ౪౧.

వ॥ అని యిట్లు వినుతించి యది తదాజ్ఞగా భావించుకొని యమ్మహామహునకుం గృతి యొ
సంగందలంచి షష్ఠ్యంతస్తవం బాచరించెను. ౪౨.

షష్ఠ్యంతములు.

క॥ శ్రీమదుమాపదకుంభయు । గామలకాక్షీరసంభవాంచితవక్షో।
ధామాపహ్నవహృద్గత । కోమలభక్తానురాగగురుతరమతికిన్॥ ౪౩.

గోమూత్రికాబంధము

కం॥ శ్రీకరునకుమంగళపరి । తాకరునకుభక్తలోకతాపహరునకున్ ।
లోకపునకుమంజులహరి । నాకల్పునకుభవలోలతాధిహరునకున్॥ ౪౪.

కం॥ సోమునకుంబీతికాపుర । ధామునకురుకాంతివిజితతారాధిపస ।
ద్ధామునకసురారిస్తుత । నామునకునుగుక్కుటేశనామునకెలమిన్ ॥ ౪౫.

కం॥ పురహరునకుద్విరదాసుర । పురహరునకునురగవరవిభూషితునకుగో ।
పురపరిబృఢనకునకుహిమ । కరనిభదేహునకువృషభఘనవాహునకున్ ౪౬.

కం॥ రాజేశ్వరీసుఖాంబుజ । రాజీవప్రియునకుక్షరాజహయునకున్ ।
రాజీవహితహుతాశన । రాజాక్షునకంచితాధ్వరవిధ్వంసునకున్ ॥ ౪౭.

కం॥ భర్గునకర్ధాంగీకృత । దుర్గునకునుస్వర్ణభక్తతోషణకరస ।
న్మార్గునకుమానిహృద్యాలయాంగ । తర్గునకాంచితాత్మకనమస్కునకున్ ॥ ౪౮.

వ॥ సమర్పణంబుగా నాయొనర్పంబూనిన కాళిందీపరిణయంబను మహాప్రబంధంబునకుం
గథాక్రమంబెట్టిదనిన. ౪౯.

సీ॥ అమలచారిత్రమున్యాసేవితంబైననైమిశాఖ్యంబనెడువనంబునందు ।
శౌనకాదికసర్వమానులుసూతునిగనుంగొనియతినితోసనికెయుల్ల ।
తగదిట్టవిట్టపత్రయములందేకస్లోగలుగుచున్నయునీపుదెలియుచుండుం ।
గానమాకవుకసమానసంబలరంగానతిమ్మొక్కప్రీయసుపరోక్ష ।
యనుచుబ్రార్థింపవాలకభీమతముగ । రోమహర్షణసూనుండురోమహర్ష ।
మెసంగనడనారియొనయలకిట్లులనుచుం । బలుకదొడంగెమునసవాక్ప్రౌఢిమెఱయ ౫౦.

శా॥ శ్రీలావణ్యవతీమనోహరునిమచ్చిత్తాబ్జమస్యంబునన్ ।
వాలాయంబుగనిల్పితచ్చరితముల్భావించిశృంగారస ।
మ్మేలంబొప్పగనంతకంతకుంజవుల్మించంగవాక్పుష్పద ।
గాళిందీసతిపెండ్లిముచ్చటలనాకర్ణింపుడీసంయముల్ ౫౧.

ఉ॥ శ్రీమహితేందుకాంతమణిచిత్రితనిర్మలహర్మ్యరాజిశో ।
భామలితాఖిలాంబుజభవాండముగావునవార్ధికన్యకున్ ।
నేమపుసద్మమైనశికనీజమనాయనవిశ్వకర్మతాం ।
గామమెలర్పఁజేసెదగనన్నులకింపగుద్వారకాపురిన్ ॥ ౫౨.

కం॥ అప్పురియొప్పిదమహహ । యప్పలుకులకేనికైననలవియెచెప్పన్ ।
జెప్పలుమూయనికన్నులు । తప్పకపదినూరులున్నదనివియెమాడన్॥ ౫౩.

ఉ॥ పొట్టకుఁ బెట్టెడన్నమును బుట్టకయెల్లె సత్రభుక్తినే।
పట్టుననిద్రలేకయొకపట్టునులేక చరించునట్టియా।
దిట్టరిమూకకున్న్యయనిదిక్తటులందుఁ బ్రసిద్ధిఁజెందియుం।
జెట్టిఘనత్వమంచునగునింద్రపురంబునుదత్పురంబొగిన్॥ ౫౪.

శా॥ ప్రాకారస్థగితేందుకాంతశశకల్ప్రాతద్యుతుల్గాంచితా।
మాకాశాపగియందునెందియని మేపాజ్ఞాతపత్రేక్షణాల్।
నీకన్నారవిహారసక్తమతులై విచ్చేసినీరంబటన్।
లేకుంట న్వరఁగందిసిగ్గగుదురెన్వీక్షింతురిట్టెప్పలన్॥ ౫౫.

సీ॥ భుజగేంద్రుఁడికన్యకల్ని జగూబుమునకాప్తగర్వంబుమాబోంట్లగలరె భువిని।
అనియెంచిమావీటపలరామమున్నట్లిసరిఖాముఖంబున బయలు వెడలి।
వెలివింటివారిచే నెసఁగిలించునన్వీటిమించుఁబోఁడుల వెలువెంచిమాపి।
యహహాయికన్నెలయందంబువదియింపశక్యమా నేమనసామికైన।
పీఁచెలుఁనేడవసమేడపీరిఁబోల। నేరమదియుంటనిష్మటునిగ్గదేరు।
రోమము స్త్రీసిఁబోలంగలేమటంచు। సరగవచ్చినత్రోవ నెనసెడరదు॥ ౫౬.

గీ॥ అమృతవిధ్ధతిప్రవ్యమంగానతిన్ప్చ। శాస్త్రకావుల నేమరఁజాలుజేను।
పీటసంపూర్ణకళలచే వెలుఁగుచుండు। కాంతిముఖచంద్రులుండు కాంతమునను॥ ౫౭.

ఉ॥ అన్నగకీలలామమున హర్మ్యతలాగ్రము లెక్కియాడురా।
కన్నెలు చంద్రుఁబట్టిముఖకాంతిహరింపఁగ వచ్చినట్టియా।
కన్నపుదొంగఁజూడుఁడని కాటుకఁజిహ్నముగానలందిరుం।
కెన్నమునిట్టురాకుమని హేళనచేయుచునుందురెప్పుడున్॥ ౫౮.

ఉ॥ వారిజసంభవుండనటి బ్రాహ్మణవర్యులతోడనీడుగా।
నేరకతన్నుదెల్పుటకునిక్కమువారిటకేగుదెంచురా।
చారయుచుండువర్ద్ధనలహర్మ్యశిరముల్దనుఁగన్నయట్టియం।
భోరుహమందురానునిదిశాల్పుగఁదెల్పుఁదనాస్యపీఠముల్॥ ౫౯.

గీ॥ తేజమునకీర్తిధైర్యగాత్మ్యత్వశౌర్య। గరిమనిష్పక్షపాతతల్గలిగియుంట।
నరయనద్రీశతత్సుతులైనఁగాని। పోలరవ్వీటిబాహుజపుంగవులను॥ ౬౦.

ఉ॥ ప్రాకటవార్ధిమధ్యగిరిభాసురమయ్యెడునప్పురిన్లస-
చ్ఛ్రీనిలువైశ్యరత్నములు చెన్నుగనంగడులందమేయశో।
భాకలితాచ్ఛరత్నములపారముగానిడియమ్ముచుండరు।
త్నాకరసంజ్ఞయయ్యుదధికబ్బెనుగాదె మహీతలంబునన్॥ ౬౧.

మ. వరకూర్మద్విజమందుధాన్యములనిప్పళ్లొప్పి యుండంగనం
బరముంగాంచిదివేశుమార్గముగఁదాఁబైకొన్నధాన్యస్థితుల్
దురువేగంబునఁబోవుచోనటబిట్టుంకిందిలంఘించనే
ప్పరయంబుంగలసప్తసైంధవిదగంబూన్చంగదాతేరికిన్॥ ౬౨.

సీ॥ నాళీకజాలంబునను మొగంబులుగాఁగనల్లగల్వలనాలునయనములుగఁ
జెలువొప్పజలనీలిచికురబృందము గాఁగఁగోకకులంబులుకుచములుగను
నలమొప్పశంఖముల్లలితకంఠములుగాఁడనిచాల్పులుమించితీగెలు గాఁగ
నెఱిజలావర్తముల్నిమ్ననాభులుగాఁగసైకతశ్రోణులజఘనములుగఁ
బూనిస్రోతస్వినులుదివ్యరూపులగుచుఁ। బిరతమందుననాశ్రితకీర్తిమెఱఁగ
నానియనుమతినటనివాసమొప్ప। గనఁగనొప్పదనవ్వీటియలమెఱుఁగు॥ ౬౩.

గీ॥ కమలసంభవుఁడువిశ్వస్రష్టయనుచు। నిశ్చలంబుగనుండంగనేరనొక్క
యనటిజన్మనులకునెల్లయవయవములఁ। జేసినాఁడలక్ష్మిమొక్క నేరమెఱిగె॥ ౬౪.

సీ॥ వెలఁదిమందారపువ్వెలయొంతతెప్పనేతిపులకనిలుఁదెలుపనశము
నగిలయానపవ్వుపూబ్రుడిఁగప్పనేకికనిరూపముగనఁబాపఁగలదె
కలికిరోయిందఁగడేకలువపూవ్వులపంపునానికిడెబ్బెడఁదరమెమీకు
మగువపూగుత్తులమహిమఁదెల్పవెమాకుఁజేతఁబూనినప్పుడెప్పనేల
పనుమరకతపాత్రదతపత్రమునుసింపఁ। గోరెకాంచెనసరసవాక్పుంజనములు
నుతిపంబులనెసఁగుదుఁగే కైమరుఁ। గూర్పులప్పుడుగక్వటఁగూర్పబోడ్లు॥ ౬౫.

సీ। శివిపరోదయమొకులమెడనూరుదెల్పుమటన్నవఁటిశోటిపుష్పగినను లబులను
మార్గంబుఁజూపవేమదిరాక్షిరోయాపరమునుకోంటెదలవందనమునను
నపబాపిఁజూపవేవలిరాక్షిరోయూగోపాలములవెంతజగుమనును
లలనలమ్ముల వెంకెనిలిపోయిమపమన్నపప్పనేఱఁగనుండఁపచ్చినను
ఇలులరనగక్కనిర్ఘరసంబులవాక్య। గిరిమఁబొంపుసుమములుగనిడఁగఁజేయఁ
జాలియుద్యానసీమలనేలదుముడు। శాలినాలికలప్పటఁజాలఁగనుయు॥ ౬౬.

క॥ తుంగములెత్తుచునటనే। పంకంబులునప్పలేఁడితామరసంబుల్
మెండుగఁబుడమింజల్లును। నుండంబద్దినమధిభ్యమెంచడజగంబుల్॥ ౬౭.

గీ॥ ఇట్టిదట్టిదియనివేడియెన్న నేల। విశ్వయోగ్యార్థవేదియావిశ్వకర్మ
పకలసౌందర్యసంచారసరణియాట। నప్పురంబునకిడెనాభరకాహ్వయంబు॥ ౬౮.

వ॥ మఱియు నచ్చటి ముచ్చట లుచ్చరింప నచ్చెరువు నానందంబునుం బెచ్చుపెరుఁగు నచ్చంబుగ రూపంబున నచ్చరలం బునికిపుచ్చుకొను మచ్చెకంటులు పచ్చవిల్తుని హెచ్చుగు రూపంబునకు నచ్చుఁజూపు రూపాదవిన తగుమగలంగూడి నిగనిగలెగయు మగరాల మేడలపైఁ దొగరేని జిగినగు నగుమొగంబులఁ జిఱునగవు లెగయ సొగసుకాండ్రు వల్కు పరిహాస వచనంబులకుం దమ ముగుదతనం బేర్పడ మెల్లమెల్లన నిడు ప్రతివచనంబులచే నుల్లంబులు పల్లవింపం బల్లవు లుల్లాసంబునం దగ్గరిల్లి యప్పలుకు లగ్గించుచు నిగ్గుదేరు మోమెత్తి మంతనంబునం గంతుకేళులు సంతసంబున వేఁడ నంతకంతకు హెచ్చుమోహంబునం బంతంబుదక్కి రతికేళిం దేలి నిశాంతరతాంతనితాంతశ్రాంతలైన కాంతాలలామంబుల కత్యంతానందంబు నొసంగుచుం గబ్బిగుబ్బలపై నుబ్బు స్వేదబిందుసందోహంబుడిందింపం జాలి యరవిందమరందబిందుబృందగంధబంధురంబును, మదవదిందిందిరామంద మధురనినాదసంయుతంబునగు మందగంధవహంబును, గంధవహనీతమృదుగంధసంభూత పరగజశంకాతిరోషభీషణగంధసింధురఘటాఘీంకారాతిభీతదిగ్గజంబులును, దిగ్గజంబులైనం గరంబునం గరంబుపట్టి కరంబు విక్రమంబేర్పడ నాకర్షింపం జాలు ప్రతియోధులకుం బిఱుదీక విజయాభిలాషంబున నంతకంతకుఁ బంతంబునం బురిగొను బలంబును, బలంబునుంగలిగి యాలంబులం దమోఘవిజయంబులం జెందు యోధనిచయంబును, యోధనిచయం బేయు సాయకంబులచే సంగంబులు తెగిపడినం బడక మారుతాతీతరయంబు గల్గు హయంబులును, హయంబులఁ బూన్చుట యాభరణమాత్రంబు బివితమంతటన పరిగిడనోపునని చూపఱులచేఁ బొగడొందు మేరుమహీధరశృంగంబులం బోలు శతాంగంబులును, గల్గి జిష్ణుశుచి సమవర్తిపుణ్యజనప్రచేత స్సదాగతి ధనదేశ్వరసంయుతంబై యష్టదిక్పాల పురంబులం బోలు; నమితగంధర్వాకరంబై యమరావతిం బోలు; సకలశివాకరంబై కైలాసశైలంబుం బోలు; బహులక్షపాభిరామంబయ్యుఁ దమోగుణశూన్యంబై, బహుకళాపూర్ణ ద్విజరాజభాసురంబయ్యు నకళంకాత్మసంయుతంబై, యొప్పు నప్పురంబు నిఖిలజగత్సారంబై యొసంగెడు. ౧౯.

సీ॥ ఏమహాదేవునికోమలగుణగణం బామ్నాయపంక్తికి నాభరణము।
ఏమహాపూరుషునిభామవక్షస్థలం బిందిరాదేవికిమందిరంబు।
ఏదయావంతునిసాదరాలోకంబు భక్తలోకములకుఁబారిజాత।
మేసుందరాంగునిభాసురరూపంబు గోపీకుచాంతరగోపనీల।

మతులితానంతసద్గుణయుతుఁడుమాని । హృదయరాజీవనిలయుండుసదయమూర్తి।
ఏమహామహుఁడట్టిశ్రీకృష్ణదేవుఁ । డప్పురంబునకధిపుఁడైయలరుచుండు॥ ౨౦.

క॥ శ్రీకృష్ణునిశుభచరితము । లేకముఖంబునవచింపనెంతటివాఁడన్।
వీకవచింపఁగనోపక । కాకోదరవరుఁడుశయ్యగానుండంగన్॥ ౨౧.

మ॥ అకలంకంబగుతత్పరాక్రమములోకాతీతతేజంబుతోఁ।
గకుబంతంబులకేగిశత్రుజయముంగావించితత్కీర్తివా।
మకకన్యామణులన్వరించియచటన్మవ్వంపుఁదేజంబుఁబా।
వకుఁగాఁజేసివివాహమయ్యెనతులప్రాగల్భ్యయుక్తంబుగాన్॥ ౨౨.

గీ॥ కువలయేశుండుతత్కీర్తినివహమందు । మగ్నుఁడైకానఁబడకుంటమానసంబు।
నందుఁజింతించియక్కమలాసనుండు । చిహ్నమును భేదమేర్పడఁజేసెఁగాద॥ ౨౩.

సీ॥ పుడమిపైనడుగిడనడలించెద్విజవర్యనాకళానిధిజిక్కునట్లుచేసె।
ముక్తావళులరంధ్రయుక్తముల్గాఁజేసెనలగోత్రనాథునిశ్చలునిఁజేసెఁ।
బరఁగసత్సంతతిబయలూనఁగాఁజేసెఁబరమహంసలభీతిఁబాఱఁజేసె।
ఘనసారబృందంబుఖండంబుగాఁజేసెవానివర్యునిదిగంతమునకనిచె।
నౌరయీరీతిఁబనులెల్లనాచిరించి । చిత్రమొప్పఁగఁదత్కీర్తిచిరతరంబు।
వృద్ధిఁజెందుచుఁగాంతిసమృద్ధితోడ । హరునితోఁజెల్మికెంతయునమరియుండె॥ ౨౪.

ఉ॥ పున్నమరేయిచేనిసిరిఁబోలెడువక్త్రసరోజకాంతిచేఁ।
గన్నెలకెల్లగాఢతరకామతమోవృతిఁజేసితన్నతుల్।
చెన్నగదొంగలించునిఁకఁజెప్పఁగనేమిదియిట్టులుండెఁగా।
వెన్నెలదొంగయాటపదువీరునిచర్యలలోనఁజిత్రమే॥ ౨౫.

సీ॥ తనయశస్స్ఫురణంబుతనయశస్స్ఫురణంబువలెహారిదంతప్రవర్తిగాఁగ।
దనచంద్రహాసంబుతనచంద్రహాసమట్లతిపుణ్యజనసంఘహారిగాఁగ।
దనధర్మభరణంబుతనధర్మభరణంబుఁబోలెసన్మార్గణపాలిగాఁగ।
దనబంధురాగంబుతనబంధురాగంబుకరణిగోపానందకరముగాఁగ।
దనదువానవిచక్షణత్వంబుదెలియ । భూరిబుధమోదకరదానవారియగుచు।
నతనిగుణములతోసాటియతనిగుణము । లనఁగఁదగియుండువసుదేవునాత్మజుండు॥ ౨౬.

సీ॥ ఒకశుకవాణితోనొనరసంభాషించురామనొక్కతెఁజూచుఁగామమెసఁగ।
నొకవిలాసినితోడనెకసక్కెమాడునుబాలనొక్కతెఁగంతుకేళివేఁడు।
మదురోష్ఠినొక్కతెనధరామృతంబానుముకురాస్యనొక్కతెముద్దువెట్టుఁ।
గామినినొక్కతెఁగాముకేళులఁదేల్చుఁగనకాంగినొక్కతెఁగౌఁగలించు।
హంసగతినొర్తునిటులరమ్మనుచుఁబిలుచుఁ । దత్తదనురూపచర్యావిధాననిపుణుఁ।
డగుచునిట్టులనచ్చటియలరుఁబోండ్ల । యుల్లమలరించువల్లవీవల్లభుండు॥ ౨౭.

సీ॥ వానిసౌందర్యంబువర్ణింపఁగానేలనాత్మసంభవనామమందియుండ।
ముఖపద్మకాంతినిమొనసిచెప్పఁగనేలవిధుఁడనుపేరటవెలయుచుండ।
చికురబృందముసొరఁబ్రకటింపఁగానేలజనులెల్లకేశవుండనుచుఁబల్క।
వానినెన్నడుమునువాక్రుచ్చఁగానేలహరిసమాహ్వయమునఁబరఁగియుండఁ।
బుండరీకాక్షుఁడనుటకతండెయుచితుఁ। డగ్గ్రఁడాతఁడెపురుషోత్తమాహ్వయమున।
కతఁడెతగియుండుభూమిశ్రీరాంకితమున। కిలఁగలఁడెవండువానికిఁదులయొకండు॥ ౨౮.

శా॥ ఇంద్రాదిక్రతుభుక్కిరీటవిలసద్దీవ్రప్రభాదీపని।
స్తంద్రభ్రాజితపాదపద్ముఁడగునాదైత్యారికింబార్థులం।
సాంద్రీభూతమహాయశస్కులఁగనన్ రాగంబుచేనొక్కనాఁ।
డింద్రప్రస్థపురీప్రయాణకుతుకంబేపారనున్నంతలోన్॥ ౨౯.

ఉ॥ వానిమతంబెఱింగియొకపార్శ్వచరుండురయంబుమీఱఁగా।
భానుసహస్రమండలవిభావిభవానుభవంబొనర్చున।
న్యూనమణిప్రభావళిమనోహరమామకుటంబుఁదెచ్చెన।
న్యానుమతజ్ఞుఁడౌమనుజుఁడన్యులఁబ్రేరణఁగోరుచుండునే॥ ౩౦.

క॥ తెచ్చినఁగృష్ణుఁడువాలిచె। నచ్చెరువుగఁబూర్ణచంద్రునబ్జాతహితుం।
దెచ్చియొకచోటనిడుతెఱఁ। గచ్చుపడంబోల్చెమౌళియాస్యముచెంతన్॥ ౩౧.

మ॥ నిజభృత్యుండొకఁడిచ్చుకుండలములన్వీరుండువాల్పంగఁగా।
యజునాస్థానపుమంటపంబగుతదీయానూనవక్షస్థలిన్।
భుజదండోపరిభాగభాసితములౌభూరిప్రభాచేలస।
ద్విజయాంచన్మకరధ్వజంబులక్రియన్దీపించెనెంతేనియున్॥ ౩౨.

క॥ ఛాయాప్రియసంకాశ। చ్ఛాయాచ్ఛాదితతదీయసర్వాంగంబున్।
మాయూరపింఛధారికిఁ। గేయూరయుగంబునొక్కకింకరుఁడిచ్చెన్॥ ౩౩.

క॥ రంగదనేకవిధచ్ఛవి। నంగదయుగళంబుఁదాల్చెయమరేష్వాసా।
భంగరుచిశోభితాంబుద। శృంగారంబడఁచియపుడుశ్రీధవుఁడొప్పెన్॥ ౩౪.

శా॥ దాసుండొక్కఁడువైళముల్లసితకుందప్రస్ఫురన్మౌక్తిక।
శ్రీసంభాసితమైనహారమిడెనాశ్రీసుందరీనాథుఁడున్।
హాసభ్రాజితకాంతిచేతనలముక్తాంతావకాశంబులన్।
వాసింబూర్ణతనొందఁజేయుచునుమవ్వంబొప్పఁగాఁదాలిచెన్॥ ౩౫.

ఉ॥ తారకలంబుదాంతరితధామములైయతిరోచవృత్తిచే।
నీరదపఙ్క్తికడ్డముగనిల్వఁదలంచితదీయకాంతియా।

శౌరియురంబునంగలుగఁజయ్యనహారమిషంబుచేనటం।
జేరెనొకాకముత్తెములఁజెప్పఁగనేటికిఁదారకాభిధన్॥ ౫౬.

మ॥ తపనీయాంచితకాంతిశోభితములైతళ్కొత్తుచున్నట్టివ।
ప్రజపుటుంగ్రంబులాకండొసంగనవికంసద్వేషిహాల్పంగఁద।
ద్విపులశ్రీవృతహస్తపద్మమమరెన్విస్ఫూర్తిమత్పుష్పబృం।
దపరీతాత్మలతాంతసంభరితమూతాపించగుచ్ఛంబనన్॥ ౫౭.

వ॥ అప్పుడు. ౫౮.

ఉ॥ మేలిపసిండిచుట్టుపనిమించెడుదర్పణమొక్కదాసుఁడా।
నీలపయోదగాత్రుదరినిల్పెసరోరుహిణీప్రియుండుగో।
పాలకమాళికిచ్చెదనుబాలికనంచునుబంపినట్టిబల్।
మేలగునంచులంబనపుమేదినశోభనలేఖయోయనన్॥ ౫౯.

ఉ॥ నిల్పఁగదానిలోఁదనదునీటగురూపముఁజూచిమోసము।
గల్పకకోరకావళిసఖంబగునాత్మనఖాంకురాళిఁగీ।
లొల్పయొకింతదిద్దుచునుగోరికమీఱఁగమారుతాశరా।
త్తల్పకుఁడాత్మరూపమునుదాఁగనిసంతసమందెనాత్మలోన్॥ ౬౦.

వ॥ ఇట్లఖిలాంగభూషితభూషణుండై యరిభీషణుండైన యాభీరకులభూషణుండు ప్రస్థానే
షణుండై యున్నసమయంబున. ౬౧.

సీ॥ తగహేళిజిగిఁజాలనగఁజాలియున్నట్టికెంపులచేఁదులకింపుదానిఁ।
గనఁజందురునియందమునుగ్రిందుపడజేయుమగమానికములచే నెగడుదాని।
విరిముల్కిదొరచిల్కసిరికుల్కుచున్నట్టిపచ్చలచేసిరిహెచ్చుదాని।
దొలిమొయిల్బలుహొయల్లలిబయల్పడఁజేయునీలంపుగమిచేతనెగడుదాని।
రహినిదనపేరఁబరఁగెడురతనములను । గాయువచ్చెనొకోయనఁగఱముమెరయు।
పులుఁగుదొరకేతనంబుఁనగలుగుదాని । బోలుపుపుత్తడిగుబ్బలిఁబోలుదాని॥ ౬౨.

క॥ స్వర్ణాక్షప్రాసంగో । దీర్ణాణివరూధరుచులఁదేరెడుదానిం।
దూర్ణత్వవిజితవాయుసు । పర్ణములగుహరులచేతభాసిలుదానిన్॥ ౬౩.

క॥ దారకుఁడొకయరదముబృం । దారకులగ్గింపనిఖిలదానవపటలీ।
దారకునకువసుదేవుని । దారకునకుమాతలిసురథారేయునకున్॥ ౬౪.

క॥ తెచ్చినరీతిందేఁగని । యచ్చిత్రస్యందనంబునారోహించెం।
బచ్చగుతాలవజీరుం । డుచ్చంబగునుదయశైలమొందినరీతిన్॥ ౬౫.

క॥ ఆరోహించిరమేశుఁడు । దారకుఁజూపంగనతఁడుదరిరోయుఁగుటచేఁ
దేరుదరలించెమెల్లనఁ। బౌరులుదన్మాత్మలోనబహుమతిసేయన్॥ ౯౬.

శా॥ ఏకీనాసరివారుచూచెదనుగాకీలోతమందెల్లఁ గం।
జాకీనాదులుద్రోవఁదప్పుదురుగాకజ్ఞాతజాతాదులా।
వాకీనాస్థితిమెచ్చుచుండననుచుంబంతంబుఁగావించెనా।
భేకీనాదముపిక్కటిల్లెనుదిశాబృంగాంతరాళంబునన్॥ ౯౭.

శా॥ సర్వాశాపరివర్త్తమాననిఖిలాశాస్యామిత్రశ్రీయుతా।
నిర్వాపిత్రక్రమవిక్రమానుగపశోనిధ్యానమాత్రోదితా।
ఖర్వాశ్చర్యభయావిచేష్టనిఖిలాంగవ్రాతశత్రువ్రజా।
దుర్వారోగ్రజయాతిందిరేశయనితోర్త్తోమాగధుల్వల్కఁగన్॥ ౯౮.

మత్తకోకిల॥ ఇమ్ములంబలుకంగనేటికినిందిరేశ్వరమాధుల్।
నిమ్ములంబుగనిల్చెనీయనిశ్చయంబిదియంచుఁదీ।
పమ్ములంగొనిబాపఁజేసినభంగిదోఁపఁగనత్తఱిం।
గొమ్మలందునివాళిఁగాసఁగిరికోరికన్గజ్ఞమత్తిఁగన్॥ ౯౯.

క॥ ఎడనెడఁబడఁతులుతడఁబడి । వడివడిఁగడుదొంతరయిడునివాళులఁగొనుచుం।
బడిబడికడమొనయుచుబిడి। ముడిముడివడఁదడమయుకిడెను మొక్కులఁగొనుచున్॥ ౧౦౦.

వ॥ అనిఅనిముందు. ౧౦౧.

క॥ వారిధిదరిఁబౌరులను। ద్వారకకేగంగరథముఁనడిచెదోలుటన్కై ।
సారథికిందనతోఁజను । దేరఁగసాత్యకికినాజ్ఞదితిజారియిడెన్॥ ౧౦౨.

ఉ॥ యోజనమొక్కసంఖ్యగనునొక్కటిరెండనిలెక్కసేయఁగా।
యోజనఁజేసియప్పుడుపయోజభవాదులనన్యచిత్తులై।
యోజమెలర్పఁగాఁబదియునొక్కటిగావచియింపనోపరై।
రాజవమాళతోంగవరమాహయముల్ద్రలపంగనెట్టివో॥ ౧౦౩.

సీ॥ కంజాక్షుఁదవిలినఘనమోహమునవిడఁజాలకవెనువెంటజరుగువారు।
వారిధిచెంతఁగంసారియానతిఁజెందిద్వారకాపురికి నేతేరువారు।
గుట్టలుమెట్టలుకోటకొమ్మలునెక్కియరదమేగెడుమార్గమరయువారు।
మరలియెన్నఁడువచ్చుమధుమదనుఁడనిగుంపుగుంపులుగూడుకొనెడువారు।
నైరియత్తఱినప్పురివారలెల్ల । నహహవారికిమాధవునందుఁగల్గు।
నట్టియనురాగమదియింతయంతయనఁగ । దరమెకనుఁగొనువారికిఁదనివిగాక॥ ౧౦౪.

ఉ॥ కొండలరణ్యముల్నదులుకోనలుపల్లెలుపట్టణంబులుం
మెండుగఁజూచిసాత్యకినిమిత్రసమూహముగారవించియా
ఖంజలముఖ్యసన్నుతుఁడుగాఢమనోరథసక్తచిత్తుఁడై
పాండురశోభిదంతరుచివక్త్రముగ్రమ్మఁగఁబల్కెవారితోన్॥ ౧౦౫.

సీ॥ మునుసప్తహయమార్గమునుగబళించినపృథుబలావంధ్యమువింధ్యమిదియె
జనులకానందంబుసంధింపఁజేసెడిచాలపేలవమగుమాలవమిదె
కువలయప్రియునకుఁగూతురైయొప్పఁగినసతలోకశర్మదనర్మదయిదె
అలవిక్రమాదిత్యుఁడధిపుఁడుగాఁగలసకలసజ్జయినియుజ్జయినియిదియె
పుష్పఫలమంజరీపుంజభూషితంబు । లీవనంబులుభూలోకపావనంబు
లఖిలసౌందర్యసంవాతికాటపట్టు । లీపురంబులునిర్జితగోపురములు॥ ౧౦౬.

శా॥ నాచేఛాయనెమాడుఁడల్లదెయనూనస్వప్సరోజాతమున్
నీచానగమ్యఫలంబుభూరిసుమనోనిత్యాఢ్యమచ్ఛామృతం
బైచెన్నొందుచుస్వర్గలోకమువసంతారామముంబోలెడున్
వాచాగోచరమైనయప్సరమణిన్వాదానసింగంటిరే॥ ౧౦౭.

గీ॥ అరయనప్సరమణికాశియాటఁజేసి । కాశసమభిఖ్యతోనురగేశుఁడలరి
కానిఁగూడుటకేతెంచెఁదమినసంగ । భాసిలుచునుండుగంగాప్రవాహమచట॥ ౧౦౮.

గీ॥ యమునఁజూడుఁడియల్లదెప్రమదమెసఁగ । గంగతోనీతరంగిణిగలయుచోట
లీలనేగుచునొండొరుకేలువట్టు । మన్మదగ్రజశోభలమరపియుండు॥ ౧౦౯.

వ॥ ఇట్లువర్ణించుచుం జనువర్ణమలలోచను వర్ణదవంబు మర్నవతోఁజూచి మార్గ మధ్యంబునం బురీజనపదంబులనుండు వేదంపయాన లొండొరు లిట్లనిరి. ౧౧౦.

సీ॥ విసపుఁబాలిడినట్టిదొసఁగుదక్కసిచేడెఁబంచినాఁడఁటజముభవనమునకు
మామనారాక్షసభామకుఁదోడుగాఁజేసినాఁడఁటతనవాసిమెఱయ
శకటమైవచ్చినవికటరాక్షసవీరుఁద్రొక్కినాఁడఁటముక్కముక్కలుగను
గఠినవర్షావానలగాసిదప్పుటకునైమీటినాఁడఁటకొండగోటితుదను
గోపికలయిండ్లలోబహురూపుఁడగుచుఁ । బాలుపెరుఁగులుముచ్చిలుబంటరియఁట
కాపురంబైతేయలద్వారకాపురమఁట । చూడదేవీనిముదమారసుదతులార॥ ౧౧౧.

చ॥ నయనములంబుజాతములనందగువక్త్రముచంద్రబింబముం
భయపడఁజేయువక్షముకవాటమువాటమమీటుగేశసం
శయముజయింపఁజాలుఁదమసంబునగంబువుకంఠమానుగో
ల్లయలరఁబొండ్లుమున్నుకమలాపతికైతపమెంతసేసిరో॥ ౧౧౨.

క॥ లలనావినిం జూపంగ । వలనాళీ కేషుఁగన్న యట్లుండెసుమీ।
య్యేలనాఁగలస్రగూపా । కలనాప్తి న్మోహపెట్టఁగా మోపుఁగదే॥ ౧౦౩.

పుష్పగుచ్ఛబంధః.

శ్లో॥ యతిపతిమతిగమ్యం సత్రిసత్రింపరేశం । సునయనవనజాతం శ్రీకళత్రీకళానాశం।
అతిరతిపతిరూపం రమ్యరత్నాంబరమేశం । భజత జలజవక్త్రం భిగ్నభద్రేభిపాశం॥ ౧౧౪.

వ॥ అనియిట్టుల స్తనోరథము వానగ నానఁగ రాళి పల్లికా।
కనకలతాంగు లెల్లఁ దమకంబల రంగమకంబుజాతలో।
వను నెనఁగూర్చ నట్టివిధి సారెకు సారెకు దూఱు చుండి త।
న్ననితగదృష్టి చేముదము నందగ నందగ శౌరి యుండిటన్॥ ౧౧౫.

శా॥ కాంచెం గాంచెన హర్మ్యరుద్ధనిఖిలాకాశస్థలంబౌటచే।
మించుల్గ్గ లెనిదేమిచిత్రమహహా మేఘంబుగా నంగ దా।
దంచుస్త్రీలిరఁగాంచి నూతనులకత్యాశ్చర్యవిభ్రాంతిగా।
విందం జాలున జాతశత్రుపురి భావించెందరున్నాగ్రహాసుఖున్॥ ౧౧౬.

ఉ॥ వారలు వచ్చి పాఁథ్యనకు సాగిలి మ్రొక్కి నృపాల శేఖరం।
వారిజనేత్రుఁడిస్సరికి వచ్చుచునుండె ఘనద్ధదృక్షచే।
ఖేరి వంబుమాకెపుడు మీనులపోఁకె నెయస్సుడెవ్వరో।
పీరని మాచివచ్చితిమి వేగ మొమీకి విన్నవింపఁగన్॥ ౧౧౭.

క॥ అనిచెప్పఁగ ధర్మసుఁడది । వినిసంతసమాత్మలోఁ నవృద్ధింజెందన్।
ఘనహర్మ్యారవము వెలఁగఁగఁ। దనుఁదమ్ములుఁ బౌరజనులుఁ దవిలికొలువఁగన్॥ ౧౧౮.

సీ॥ ఎదురుగ నేగు దెంచెమది నెంతయుసంతసముప్పతిల్లన।
య్యదుకులమౌళి రత్నమపుడల్ల నడిగ్గశతాంగముల్లన।
స్పృదుపదపద్మసంగతికి మేదిని మోదరసాత్మ నొందఁగాఁ।
దదుపవనాంతరస్థజనతానయనంబులు తుష్టి నొందఁగన్॥ ౧౧౯.

చ॥ కనుగవ పమ్మ దాశ్రువులు గ్రమ్మఁగ నప్పుడు పాండవాగ్రజుం।
డను పమభక్తి నాతనికి నర్ఘ్య సపర్యలొనర్చి నంతలో।
మునుకొని యాదిపూరుషుఁడు మ్రొక్కనువానికి వాయుసూతికిం।
ద్రుని సుతుఁ గౌఁగలించె నుఘనుల్ యమలుల్ నతిసేయఁ గైకొనెన్॥ ౧౨౦.

ఉ॥ ఒండొరు కేలువట్టి జనులుల్ల సిలం బదచారులౌచు నా।
ఖండలపట్టణంబును వగం దగు వీధికి నేగువేళ నా।

యంభోజరాజవాహునకకు రువంశవిభూషణుండువా।
క్షాండితివిస్తరిల్లనిటుపల్కుదోషంగెనుసంగ్రహంబుగన్॥ ౧౨౧.

గీ॥ భావభావత్కృపట్టణప్రజలకెల్ల । సేమమేమాకునిచ్చుటసేమమీవు।
గలుగనేరికిసేమంబుగలుగకుండు । నడుగననతిజ్ఞతయబయలౌటగాక॥ ౧౨౨.

ఉ॥ బంధుఁడనన్నపానమముబాలనసేయఁగవచ్చుసద్దయా।
సింధుఁడవీవు శ్రీహరివిచెప్పఁగనేటికిమాకునీదుసం।
బంధముగల్గుటారయఁగమానుషమాత్రుఁడొకండునీటికై।
యంధువుద్రవ్వఁగానమృతమబ్ధినకీతిగనుండెమాధవా॥ ౧౨౩.

వ॥ దేవా భవదీయసామర్థ్యంబు వర్ణింప బ్రహ్మాదులకశక్యంబు. నీవు లీలాగృహీతశరీరుండవై చతుర్దశభువనంబులు గుక్షిమధ్యంబుననిల్పి మాదృశప్రాకృతరక్షాదీక్షావిచక్షణుండవై జనించిన యాదిపూరుషుండవు. నీకుసంబంధిబాంధవ సుఖదుఃఖాదులు శైలూషునకుంబోలె విలాసాసాదితంబు లట్టిమహామహుండవు వీవుబంధుత్వవిషయంబున మమ్ముం బ్రసాదింపంగోరి మదగారంబుఁజెందుట మరుభూమిం జాహ్నవిప్రవహించినట్లుతోఁచె నని మఱియు నిట్లనియె. ౧౨౪.

శా॥ నీసాహాయ్యముగల్గియుండుటఁజూమీనిక్కంబు మేమెల్లవన్।
వాసింజెందుటయెల్ల కౌటులబలావంధ్యత్వముంబూనుటల్।
నీసాహాయ్యముగల్గియుండకగ కానీ రాజ్యమంత్రంబుదో।
షాసారంబుదలిర్పఁబోనడచియాచంద్రానసంగొంటయుఁన్॥ ౧౨౫.

క॥ ఇట్టులుతా మొనరించిన। బెట్టిదపుంజేతవానివినుతించెదులా।
గట్టుపడునట్టుపలుకఁగ । నెట్టనహరివల్కువానినేర్పుఁదలఁచుచున్॥ ౧౨౬.

ఉ॥ ఓకురువంశముఖ్యజనులోకముకకృత్యమొనర్చిచక్కఁగాఁ।
జేకుఱెనేనిమేమిటులుచేసితిమంచుఁదలంతురెంతయుం।
జేకుఱకున్నదైవమిలుచేసెనటంచుఁదలంతురట్టు గాఁ।
గాకసమస్తమీవువిధికారణమంచుఁదలంతువెప్పుడున్॥ ౧౨౭.

గీ॥ మనవిజయుఁడెంతపనికైనఘనుఁడెనుమ్ము । పురహరుఁడుగానియప్పురందరుఁడుగాని।
కలననెదిరినఁ గలఁగలఁతపఱుచు। నట్టివానికిజలచరమనఁగనెంత॥ ౧౨౮.

వ॥ అని యిట్లు వ... తసుందరవదనారవిందుండై పలుకుచున్నముకుందు నయ్యాదువంశమండనుండు శు... బునకుందోడ్కొని చంద్రకాంత సౌధాంతరాళంబున నెక్కకనకమయభద్రాసనంబ... పముఖులకర్హాసనంబులొసంగ నాశ్రీకృష్ణుండయ్యాసనంబు నారోహించి మేరు... కమల... పై సారజలధరంబుంబోసె భాసిల్లె నయ్యవసరంబున.

సీ॥ కుచభారముసహింపకచమత్క్రియారూఢిఁబరించునవలగ్నముచలియింప।
గురురుచిహంసలవెఱఁగుపుచ్చెడుగతిఁగరమందియలుఘల్లుఘల్లుమనఁగ।
బాదంబుపుడమిపైనూదినయటుటునాపాదించిగబ్బిగుబ్బలునటింప।
వడినేగుచోఁగాళ్లఁబడినటించెడుకీలుజడజడగతికిబల్లడిమనిడఁగ।
గొంకుచునుగ్రొత్తపెండిలికూఁతురౌట।మోముదమ్మినినునుసిగ్గుమొలకలెత్త।
నరగఁబాంచాలికనకపాంచాలికయన। వచ్చిశ్రీహరికొనరించెవందనంబు॥ ౧౩౦.

ఉ॥ మ్రొక్కఁగశౌరియాద్రుపదుముద్దులపట్టికిదీవనల్గరం।
బెక్కుడుకూర్మితో నొసఁగెనింతటఁగుంతియునేగుదేరఁగా।
గ్రక్కునలేచియామెకొఱఁగంబడివందనమాచరించివే।
ఱొక్కసువర్ణపీఠిపయినుంపఁగఁబల్కివచించెనిట్టులన్॥ ౧౩౧.

క॥ అత్తాకుశలమెమీకిటఁ। దృత్తాదృగనుగ్రహాప్తివలనన్నాకుం।
జిత్తానందముగలదని। యుత్తరముంబడయునిచ్చసూరకయుండెన్॥ ౧౩౨.

గీ॥ అన్ననీవారలకుఁగల్గకున్నమాకుఁ। గుశలమునిపల్కిమఱియునక్కుంతితమకు।
ధార్తరాష్ట్రులొనర్చినతగులములను। జెప్పెనన్నియునద్దయాసింధువునకు॥ ౧౩౩.

వ॥ తదనంతరంబ. ౧౩౪.

సీ॥ ఒకవేళసదరాళచికురాళసద్గీతవిద్యలనింపుగావినుచునుండు।
నొకనాఁడుబలువేడుకకుజోడుగాఁగూడివిజయునితోడుతవేఁటకరుగు।
నొకసందునరవిందులకుసందుఁగనరానిఘనపుష్పఫలయుతవనులకరుగు।
నొకతూరిమదిఁగేరిశుకశారికాహంససంచయంబులగృతిఁబెంచుచుండు।
మఱియునొకనాఁడుమృదుకథామహిమజరుపు। నచటివారికినొసఁగుచునతిముదంబుఁ।
బాండవాగ్రజుండుప్రార్థింపవేడుక। నిలిచెనచటశౌరినెలలుకొన్ని॥ ౧౩౫.

ఉ॥ శుక్తిపుటాంతరాళమునసోఁకినవర్షపయఃకణంబున।
న్మౌక్తికమైవిశేషగతిమన్ననఁజెందినరీతినప్పురి।
సక్తజనంబుపార్థముఖసంగతిఁగల్గుటచేతనుల్లస।
ద్భక్తిదలిర్పశౌరిగుణభాసురుఁజూడఁగఁజెందెనర్హతన్॥ ౧౩౬.

చ॥ సమధికభక్తితోమునులుసంతతముండమమానసంబులన్।
నెమకఁగఁగానరానిరజనీదయితాననుఁడిప్పుడీనరో।
త్తములకునప్రయత్నముగదర్శనమిచ్చెబెకాకవారివి।
త్రమువలెనుండెశౌరియపవాతకటాక్షమకారణంబహో॥ ౧౩౭.

క॥ అనియిటుచెప్పఁగమానులు । వినిసూతునితోడననిరి వేడుకమీఱన్।
మునివరయవ్వలికథయును । వినిపింపుముమాకువినఁగ వేఁడెదమనుచున్॥ ౧౩౮.

గీ॥ కాలకాలనీలకంధరకంధర । వాసవాసస్వీయదాసదాస।
శరధిశరధినిహతసారంగసారంగ । భూషభూషసరవిశేషశేష॥ ౧౩౯.

క॥ హరగరధరధరధరధర । శరధరవరశరణశరజశరహాంలసద।
ధ్వరహారనవపరవరకర । గరధరఖరకరజజయసకలఖచరనతా॥ ౧౪౦.

మాలిని॥ రజతగిరినివాసార-జితాశేషదాసా । విజితసుమశరాసావిశ్వసంధాతృహాసా।
రుజితపురవికాసారుక్షభూభృచ్ఛరాసా । భజితశుభవిభాసాపద్గయాతీరవాసా॥

గద్య॥ ఇది శ్రీమదుమాకుక్కుటేశ్వర కరుణాకటాక్షవీక్షణసంలబ్ధ సంస్కృతాంధ్ర కవితా ధోరణీమాధురీధురీణ సకలసుకవిజనదయాపాత్ర గౌతమగోత్రపవిత్ర గంగారామకృతి పుత్ర సూర్యప్రకాశసూరిచ్ఛాత్ర రామయాఖ్యప్రణీతంబైన కాళిందీపరిణయంబను మహా ప్రబంధంబునం బ్రథమాశ్వాసము.

శ్రీ రస్తు.

కాళిందీపరిణయము.

ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీమద్భూమీధరక । న్యాముఖనాళీకగంధనందితహృదయా।
సోమాలంకృతమౌళీ । కోమలకనకనగచాపకుక్కుటరూపా॥ ౧.

గీ॥ అవధరింపుము శౌనకాద్యఖిలమునులు । కనియె నిటు రోమహర్షణతనయుఁ డటులు।
ముదమెసంగఁగ నప్స్వరముఖ్యమందు । బలరిపునసుంగుఁదమ్ముఁడు నిలిచియుండె॥ ౨.

సీ॥ శిశిరాపగమవికసితశతశతపత్రరాజి శ్వేతాతపత్రమ్ముగాఁగ।
ఫుల్లపుష్పోల్లసన్మల్లీగుళుచ్ఛముల్ గమనీయసితచామరములు గాఁగ।
జాతపల్లవభక్షణాతిమాత్రస్వనత్కలకంఠతతులు మాగధులు గాఁగ।
క్షితిరుహచ్యవమానజీర్ణపర్ణధ్వనుల్ ప్రస్థానభేరికారవము గాఁగ।
బల్లవాంతరవాహనభాసమానుఁ । డెగుచుఁ బాంథనిచయువిజయాభిలాష।
మనమునందునముప్పరిగొనవసంతుఁ । డరుగుదెంచె మహామోదమతిశయిల్ల॥ ౩.

గీ॥ పటుపలాశాళిహరముసుపర్ణవృద్ధి । పరముదోషాధికక్షీణకరము కామ।
కరము సుమనోవరామోదభరము దీపి । తాగమము నయ్యె నమ్మాధవాగమంబు॥ ౪.

మ॥ క్షితిజాతంబులతిప్రఫుల్లసుమనస్థేమంబులై యుంటచే।
జతనంబెల్లను జేయుమంచు మనోజాతుండు బంపంగనా।
యతవేగంబున వచ్చి చైత్రుఁడు తదీయాస్త్రంబులన్ నిల్పఁడ।
ద్వ్రతసద్ధస్తినఖంబులన్నగతి నొప్పెం బాంథులం గ్రాచుచున్॥ ౫.

చ॥ అరుణుఁడు పూర్వపశ్చిమదిగంతములాత్మవశంబులౌటచే।
నెలపుచు స్వాధికారమును నిత్యము దక్షిణదిక్కు గెల్చి య।
ద్ధరకధిరాజుగా సుతును దారతఁ జేసి యటుండి తల్లియు।
త్తరదిశకేగె నచ్చటఁ బ్రతాపముఁ జూపఁ దలంచి యుత్తిజిన్॥ ౬.

గీ॥ నావలె ననంతచారియౌ నలినమిత్రుఁ । డుత్తరంబునకేగుచునుండె నేను।
నట్లుచనుదెంతునను నాశయమున ననఁగ । మలయమారుత మొలసెను మందగతిని॥ ౭.

మ॥ లతికాకాంతలు దమ్ముఁగూడుటకు లోలత్వంబునన్ వచ్చునా।
తతరాగప్రతిసక్తులౌ విటపులందప్పెన్నుచుంబుప్పసం।
గతలై నారము మమ్ము నిష్టుగలియంగా రాదటంచున్ సదా।
గతిలోలన్నిజపల్లవాళికరసంజ్ఞం జూపి వారించెడిన్॥ ౮.

క॥ అత్తఱిఁ బువ్వులు విరిసెను। నెత్తావులు గ్రమ్మె రజము నిండెను దేఁటుల్।
మత్తిల్లి రొదలు సేసెను। గ్రొత్తలుగా నుండె నెల్లకొమ్మలు మాడన్॥ ౯.
గీ॥ చిగిరించిన మావిమ్రాకుల మొగడలందు। షట్పదములు గ్రాల్చె వనలక్ష్మి చైత్రుఁడపుడు।
పెండ్లియాడంగ నగ్నిపై పృథులలాజ। హోమమ సదోద్వినిర్గతధూమ మనఁగ॥ ౧౦.
గీ॥ తొల్లి యుష్ణతకొఱకు వధూకుచముల। విటక సేవించువారది విస్తరిల్లఁ।
కౌఁగిలించుటకును నరుగ రతిపరిచ। యాదవజ్ఞ యనెడు మాట వ్యర్థమగునె॥ ౧౧.
శా॥ ఆరామంబులఁ బల్లవోరుఫలపుష్పాభోగముల్ జాల।
శృంగారప్రక్రియఁ దోరణంబులక్రియం గన్పట్టఁ జైత్రోత్సవ।
ప్రారంభంబునఁ గట్టి తోరణములాఖ్యామాత్రముం బూనెను।
శ్రీరమ్యత్వ మకృత్రిమంబు సగ్రిమంబునఁ గ్రియాసిద్ధంబునం దుల్యమే॥ ౧౨.
సీ॥ మృదుతరపల్లవాస్పద మశోకం బయ్యెఁ జైత్రలక్ష్మీపదస్పర్శచేతఁ।
గలితరోలంబసంఘం బయ్యెఁ దిలకంబు మాధవశ్రీదృష్టిమహిమవలనఁ।
గురవకం బతిపుష్పగుచ్ఛానతం బయ్యె మధురిమాశ్లేషసంభవమువలన।
వికసితపుష్పసంవృతము చంపక మయ్యె నలవసంతశ్రీముఖానురక్తి।
మల్లికలుఁ బూసె వికసించె మాధవికలు। కోకిలంబులు కలకలకూయఁ దొడఁగె।
వఱదలై పాఱెఁ బుష్పమధురమధువులు। ధూళులై రేఁగెఁ బుప్పొడుల్ గాలినపుడు॥ ౧౩.
ఉ॥ అయ్యెడ నెక్కనాఁడు విపినాంతరచారులు మోదమొప్పన।
క్షయ్యమధుస్రవత్కుసుమసంఘము పుప్పొడులన్ లతాంతముల్।
తియ్యనిపండ్లుఁ గస్తురియు దిద్దినవౌపులిగోళ్లుఁ దేనియల్।
చయ్యనఁ గాన్కలిచ్చి సరసన్ వినయంబున నిల్చి క్రీడికిన్॥ ౧౪.
క॥ ఘనముగ మృగయాసక్తియుఁ। వనవిహరణకౌతుకంబు వర్ధిలు నటులన్।
గొనకొని వక్కాణించిరి। వనశుచిమృగవృద్ధులేకవాక్యముచేతన్। ౧౫.
చ॥ నరవర యేమి చెప్పెడ మనంతము లవ్వనమార్గచిత్రముల్।
కురవకపుండరీకములు కోకనదంబుల మేయగంధకే।
సరితతి కుంజరాజియును శంబరసత్పృషతప్రభంజనో।
త్కరకదళీకదంబమును గాఢతమప్రమదావహంబులో॥ ౧౬.
క॥ అటఁ గలకంఠీరవముల చటుల। త్వము చిత్తగింపఁ జను దెంచెదరే।
నటులైన విశదమగుఁ గా। కెటులైనం జెప్పఁగల మెయిట్టివియనుచున్॥ ౧౭.
వ॥ ఇట్లారామసత్త్వ సమాచారంబు లేక వాక్యంబునం దోఁచునట్లు వాక్రుచ్చి వేర్వేఱం
జెప్పం దలంచి యుండుఁ బ్రమదారామ విభవంబుఁ దెల్ప నిట్లనిరి. ౧౮.

క॥ కానంగలచిత్రములా । కానంగలవింకఁజెప్పఁగానేమిటికిన్ ।
గోనందనమవ్వనియిది । గోనందనమనఁగనొప్పుఁగురుకులముఖ్యా॥ ౧౯.

మ॥ ఒకచోశీతలవారిబిందువహవాయువ్రాతమింకొక్కచో ।
శుకశారీభ్రమరీనినాదమొకచోశుంభత్కచక్రాంగచ ।
క్రకలాపివ్రజమొక్కచోటనువిపక్వస్వాదుతాయుక్ఫల ।
ప్రకరంబొక్కెడఁబూవుఁదావియమరంబంచేంద్రియామోదముల్॥ ౨౦.

మ॥ చలదిందిందిరరావగర్జితములంచత్పుష్పమాలాఖ్యచం ।
చలలుంగల్గినభోగతంబులగుభూజాతంబులన్మేఘముల్ ।
విలసత్పుష్పపరాగబిందుకరకావిర్భూతియుక్తంబులై ।
యలరుందేనియవానపెల్లుగురియున్ యత్నంబుతోభూవరా॥ ౨౧.

సీ॥ ఏచోటఁజూచినవాచాలమధుపంబులేదిక్కుగన్నమృగమదంబు ।
లేవంకఁబోవంగఁబూవుదీవలతావులెత్తావులరసినఁగ్రొత్తవిరులు ।
ఏకడఁజేకొన్నఁబైకనినాదంబులేచక్కిఁగన్నహిమజలంబు ।
లేక్షితివీక్షింపద్రాక్షాలతాగుల్మమేతట్టులరసినవాతపోత ।
మధపయామనిమున్నగానవ్వనంబుఁ । జొచ్చికనఁదగుసొబగుచేఁజొక్కుదాని ।
హెచ్చుఁబరికించితానుండనితరవనము । లొల్లకచ్చటవిడియించియుండఁబోలు॥ ౨౨.

వ॥ దేవా యక్కాంతారంబు చక్కదనంబులు వక్కాణింపం బెక్కులుగల వీచెప్పిన యందంబు దానికింగలదాన నెక్కుడిక్కుంగా దింకొక్క యక్కజంబుగలదెద్దని నం త్రిదశసహచరీ సహచరకిన్నరవరనికర కరశాఖావళీ సక్రమాక్రమ వాద్యమాన విపంచికాంచిత మూర్ఛనాంతర సంభూతంబులౌ షడ్జపంచమస్వరంబులం గ్రమంబున నభ్యసింప నానందంబునంబోలెఁ దత్తదనుకారిహారిస్వర విరాజితాయత కంఠనాళోప శోభితంబులౌ కేకికోకిలకులంబుల కలకలంబులచే నాకులితంబులగు నిఖిలతలంబులు గలుగు నవ్వనీతలంబునం గుసుమకింజల్క పరాగమధుర మధుసమ్మిళిత కర్దమితాలవాల మాలాకూలంబులుగల్గు కప్పురంబు విప్పుటనంటిబోదుల నీడలం జోడులుగూడి వేడుకతోడం గ్రీడించు వేఁడివెలుంగులఁజెలంగు పులుంగు లెలుంగుబెత్తి తత్తఱంబునం జిత్తజుం డేయువాఁడి పూములుకుల మొత్తంబులకులుకుచుఁ దమ జోడుపులుఁగుల నతిదీనాలాపంబులం బిలువ మృదుతరలతావితాన నితాంతవేల్లిత శాఖాయుతయుత శాఖిమూలాలవాల స్థగితశశికాంత శిలావితర్దికాంతరంబులనుండి మధుమాసవాసరంబుల దైర్ఘ్యంబున కింతింతయనరాని వంతలంజెందుచున్నచకోరకంబులు శిరంబులెత్తిచిత్తంబులు సమ్మోదాయత్తంబులంజేయ ద్రాక్షామల్లీప్రముఖ నిఖిల

వల్లీమతల్లీసముదయంబునకు నర్తనోపాధ్యాయుండైన బాలానిలంబుచేఁ దమలోనుండు నతిహృద్యగంధబంధురపరాగంబు వసంతంబున వెదజల్లు నరవిందబృందంబులందు మధురతరమరందాస్వాదనాతిమాత్ర ఝంకారకారిమదవన్నిళింద సందోహంబులరవిందంబులకు మీలనంబు శంకింపుచు గమనోద్యోగంబు సంపాదింప భిల్లపల్లవపాణులు దమకుంబల్లవులంగూడ వేళయయ్యెనని తదాగమనంబున కెదురుచూచుచు నలంక్రియా సంపాదన లాలసలైయుండెఁ గామినీకాముక జననికురుంబంబుపై నేయందలంచి మీనాంకుండెత్తిన చక్రయంత్రంబన వాతోద్ధూతంబై పర్ణులత్వంబుఁజెందిన కప్పురంపుందుమారమ్ము లుప్పరంబునకెగయుచుండఁ దత్పరిమళాస్వాదనలాలసంబులై తోడంజను దెంచు చంచరీకంబులుగల్గి రాకాశశాంకుని బింబువిడంబించు మఱియుఁ దమతోడ నీడగు నీడుకాంత్రతోడం జోడుగూడి యాడుభిల్ల బాలకులందందమెట్టఁ దమ్ములంబుట్టుదట్టంబగు పుప్పొడిగుట్టలు గాఁబెట్టి యొకత్తిట్టున మెట్టులుగట్టి యంబారోహణావరోహణంబులుసేయుచు నవి కనకాచలంబులనియు మలయవాతపోతమ్ముచే రిమ్ముసవిరిసి దుమారమ్ములైయెగయు కప్పురమ్ములరసి యహహా యీసమీరకిశోరుం డప్రయత్నంబుగ మనకు సహాయ్యంబొనర్చెంగాన వీని మనజోడుగూడని త్తమని నైజబాల్యద్యోతకంబులౌ ముగ్ధాలాపంబులువల్కుచు నాకప్పురంబు దిప్పలుగాఁబోసి యవి రౌప్యమహీధరంబులనియు నాడుచుందురు మఱియు నతివిశదశత్రహాకులంబై మేఘమండలంబుం బోలియుండు నప్వనంబునంగల సత్వంబు లసత్వంబులు దెల్పెడ మాలింపుమని యిట్లనిరి. ౨౩.

మ॥ బలభేద్యాత్మజపెక్కుదేవరకడంబాటించిపల్కంగనే।
మలఘూర్ణత్తతరక్షుసూకరహరివ్యాఘ్రర్క్షఖడ్గాదులా।
కులముంజేయునరణ్యమంతయుమహాకోలాహలవ్యాప్తిమే।
నలకోరుల్వడఁగుచ్ఛఁగొప్పదొరఁగుణారక్తంబులే దెంతయుఁజ॥ ౨౪.

కం॥ మృగరాజవిక్రమావిను । మృగములదాడులకునచట నెంతయుమాకుం।
బెగడుపడుమనములెల్లను । వెగటాయెనుగాపురములు వేయేమిటికిఁజ॥ ౨౫.

గీ॥ ఇట్లుపల్కఁగవినియపుడింద్రుపట్టి । మార్గమధ్యంబులనువనదుర్గములను।
బాగొనర్పింపుఁడీమీరు వేగమనుచు । నవ్వనేచరవరులకునానతిచ్చె॥ ౨౬.

వ॥ ఇట్లాజ్ఞయిడి మృగయారామవిహారకౌతుకంబు మనంబునముమ్మడింప నక్కురుకుల శేఖరుండు యదుకులశేఖరుండా యంజనియిట్లనియె. ౨౭.

శా॥ బావా నేనొకవిన్నపంబువివరింపంగోరియున్నాఁడనీ।
వావిజ్ఞాపనమాలకించిసఫలంబౌనట్లు గాఁజేసినం।

భావింపందగునంచుఁదోఁచినయెడ న్మన్నింపుమా లేక నీ।
భావంబందున నెగ్గదోఁచినయెడన్ వారింపుమీకార్యమున్॥ ౨౮.

మహాస్రగ్ధర.

ప్రమదారామోత్థయంబున్వనచరులుమృగవ్రాతసద్వైభవంబుం।
గ్రమమొప్పంజెప్పనాకుంగలిగెనుమృగయారామకేళీవినోదం।
బుమదిన్వేడ్కనీకుంబొడమినయొకసంపూర్ణసంతోషమంచు।
న్విమలుండాక్రీడిబల్కన్విని హరిమరలం బేర్కొనెన్వల్లెయంచున్॥ ౨౯.

ఉ॥ పిమ్మటశక్రసూతియొకభృత్యునిగన్గొనివేగమొక్కవా।
హమ్మును దెమ్మటన్ననతఁడాయతపెట్టెనువాతభాస్వరం।
శ్వమ్ములగెల్చినిత్యమును బాయఁగఁజేయఁగఁదద్యశమ్మువై।
గ్రమ్మినరీతిశుభ్రరువిరాజితదేహముగల్గువాహమున్॥ ౩౦.

వ॥ దారుకుండు నరదంబు సజ్జీకరించెనంత॥ ౩౧.

క॥ నరనారాయణులవ్వర । తురగమునరదంబునెక్కితోడ్తోనేగం।
బురజనమునకుమహానం । దరసాంబుధినోలలాడెనయనాంబుజముల్॥ ౩౨.

ఉ॥ వేఁటలయందు నేర్పుగలవీరులుకొందఱువెండిపైఁడిక।
ట్టీటెలుబంగరుంగొలుసులింపుగఁగట్టినజాగిలంబులు।
న్నేటిపసిండివిండ్లనుపమింపఁగరానివలల్కరంబులున్।
వాటముమీఱఁబూనిపనవాటముఁజెందిరివారివెంబడిన్॥ ౩౩.

ఉ॥ వల్గితరేచితాదిగతిభాసురమైనకిరీటితేజిచేఁ।
బుల్గులతేనిఁదెమ్మెరనుబోలుచుఁబర్విడుకృష్ణుతేరిచేఁ।
గల్గుగజంబుమింటిదరిఁగానఁగనయ్యెధరిత్రివేడ్కతోఁ।
వెల్గులతేనికూఁతుయదువీరునికిమ్మనిచెప్పనేగనాన్॥ ౩౪.

శా॥ అర్కుండంపఁగవచ్చియర్ఘ్యమును బాద్యంబున్ సమర్పించి।
లోర్కెన్నావిరిబోఁడినిచ్చెదమునీకున్రమ్మటంచున్బ్రభో।
దర్కవ్యాహృతిఁదెల్పవచ్చెననసూత్నాబ్జిందుపుష్పాఘనం।
పర్కామోదితమారువీచెనెదుటన్మందానిలంబయ్యెడన్॥ ౩౫.

క॥ అదియొదవుశుభమునవియతి । ముదమెదఁగదియంగగోపపుంగవుఁడుంటన్।
బదపడియంతటవలక । న్నదరెన్వాతార్భకాహతాంబుజముక్రియన్॥ ౩౬.

ఉ॥ ఇవ్విధమానిమిత్తములనేకములుప్పతిలంగనెంచియా।
పువ్వులవిల్తుతండ్రిమదిఁబొంగుచులేనగవాననాస్థితిం।

గవ్వడికానతిచ్చియిదిగానఁగసత్ప్రమదాప్తియౌనునా।
కివ్వనినంచుఁదోఁచెవిధియివ్వనిదెయ్యదిపుణ్యశాలికిన్॥ ౩౭.

వ॥ అనిచెప్పెందదనంతరంబ. ౩౮.

మ॥ నిరపాయోన్మదకోకిలోల్లసదకుంఠీభూతనాదప్లుత।
స్వరమొప్పంగనువాతపోతనటనాంచత్పల్లవశ్రీచల।
త్కరసంజ్ఞన్వనమాత్మపుష్పఫలసంఘంబిచ్చిపూజింపన।
న్నరనారాయణులన్వరించిపిలిచెన్మన్నింపరేరార్యులన్॥ ౩౯.

క॥ ఆలోఁగృష్ణార్జులధి । కాలోలవిలోచనాఢ్యులైడిగ్గిరిలో।
కాలోకనతర్పకమగు । నాలోకాద్భుతవనంబునాలోకింపన్॥ ౪౦.

సీ॥ సుమరాజికృతపదభ్రమరాళిరావాతితమరాజదురుగానసముదయంబు।
స్ఫుటవారిసంభవప్రోత్కటవాపికాళీనికటవాయుచలలతానటనయుతము।
కృతరాజసమ్మోదయుతరాజహంసకోద్ధతరావతాళసంతతరవంబు।
విషమాపతత్తూలకషమాణవిస్ఫురత్సుషమాపగానాదవిషమృదంగ।
మతులమోహనవిన్యాతిచతురుఁడైన । చైత్రసూత్రధరుండుప్రసాధనంబు।
సేయుచుద్యానరంగంబుఁజిత్రగతిని । జూచిరాకంసరిపుసవ్యసాచులపుడు॥ ౪౧.

చ॥ వనపరిపాలకుల్గుసుమభాసురమానెలమావిగుంపుక్రొ।
న్నఁనలివురెత్తుకప్పురపనంటులనంటుచుఁబాకియుల్లముల్।
గొను నెఱదావిగల్గువిరిగుత్తులమొత్తముహత్తుతీవగుం।
పెనసినపొంబొదల్పొదలనింపగుసొంపులఁజూపిరెల్లెడన్॥ ౪౨.

సీ॥ చిన్నిపూమొగడలుక్రొన్ననల్నెలకొన్నపొన్నగున్నలచెలువెన్నియున్న।
మేనికింపౌజలంబూనిచల్వలవిడనీనికేళాకూళులానియాని।
తలిరుక్రొవ్విరిజొంపములవాలుగొమ్మలౌనెలమావినీడలనిలిచినిలిచి।
యంటిబోదులపాదరింటిలోతావులనంటిసజవ్వాజులంటియంటి।
యేచివేడుకరేయిరేరాచరియల । నిలిచిక్రీడించుజక్కవపులుఁగుగముల।
పొందికకునాత్మలోముదమందియంది । యేచిపూఁచినతీవలఁజూచిచూచి॥ ౪౩.

చ॥ బహువిధమవ్వనాంతమునఫల్గునకృష్ణులుభిల్లసత్సరో।
రుహదృశలెల్లనొండొరులురుప్రమదంబునడాయఁబోయివి।
రహహానవీనదేహయుతులైనమనోజవసంతులంచులో।
ముహురుదితానురాగమునమున్గుచునుంపెఁజరించిరీగతిన్॥ ౪౪.

వ॥ అయ్యవసరంబున నుపవన దర్శన జనితానందుండై యింద్రనందనుండు నందనందనున
కిట్లనియె. ౪౫.

ఉ॥ కంటివె కృష్ణయల్లదెయొకానొకమార్ధ్యవృత్తాత్మ్యచెంచువా।
ల్గంటిపలాశవృక్షముపలాశమునందుఁదదీయకుట్మలం।
బంటఁగఁగింశుకోయమనియల్లనఁబట్టఁగఁబోయిచిల్కలే।
కుంటకుగొంకెభామపలుకూరకపోదదికింశుకంబెకా॥ ౪౬.

శా॥అంభోజాతపరాగ మొక్కదరిఁబ్రోవై యొక్కపార్శ్వంబునన్।
శుంభత్కాంతిరథాంగమింకొకయెడన్ శుభ్రాంగచక్రాంగమున్।
సంభోగస్థితినుండఁగంజహితకంజాతారులిర్వంకలన్।
సంభాసింపఁగమధ్యభాగవిలసత్స్వర్ణాగముంబోలెడిన్॥ ౪౭.

సీ॥ ఏలాలతామృదుహేలాతిగోస్తనీమాలాంతరితకాయమానమందు।
గీతప్రసవజ్జలస్రోతప్లుతేందుకాంతాతతవేదికయందుఁగల్గు।
గొజ్జంగిపువ్వులసజ్జపైఁగూర్చుండిబుజ్జగంబునఁదనబోటిసొక్క।
తోడపైనివేఱొకతోడపైనివీణయునిడుకొనిముదమాత్మఁగఁబలుకొనఁగ।
శంకరాభరణసురాగశైలిమతివ । శంకరాభరణముచేతశైలజాతి।
గరుగునటుమేళగించియఖండవృత్తి । వీణవాయించుకిన్నరవీరుఁగంటె॥ ౪౮.

స్రగ్ధర - నాగబంధము.

సుద్దిన్నేలయొయ్యేఁజూడన్ సుఖములగనిగన్ జొక్కునీచుట్టుగోనన్।
మద్దుల్ విక్రాంతహానిర్మలవృతితతియైమాఘ్యసుశ్రీజిగెక్కున్।
బెద్దంచున్ గోద్రుమోర్వీన్ వినమదిమఱచున్ దీనినింజూపెమాట్కిన్।
ముద్దుల్ జిల్కించునిద్దంబులువెలుఁగుమహామోదతన్ గాంచుకొద్దిన్॥ ౪౯.

గీ॥ కానఁగానగురోలంబగానమూని । కోనయాతితమలసితిముకుందశోభి।
నాననియెఁజక్రపాణిధనంజయునకు । నింద్రనిందవరుచిరంబిదన్నఁనేల॥ ౫౦.

క॥ అనియిటులొండొరుశ్లేషవ । చనరచనయొనర్చుకొనుచుసమ్మదమలరం।
గనుగనుఁగొనియుపవనము । విపినమునకుంజనిరివేఁటవేడుకమీఱన్॥ ౫౧.

క॥ వింటన్ నారింగూరిచి । మింటంబరదెంచుమేటిమేటికొడుకుబల్।
కొంటెమెకంబులఁగనివెను । వెంటంజనుదెంచెవానిబీరమడంపన్॥ ౫౨.

ఉ॥ పొంచిమృగంబునేయశరముంగొనిపానివిభీతలోలనే।
త్రొంచలదృష్టిఁగాంచుచుఁబ్రియాక్షియుగంబుఁదలంచెనంతలోఁ।

బంచశరుండు బ్రోలఁగను పట్టెను హస్తవికృష్టధన్వుఁడై।
స్వాంచితమిత్రమాపవను నశ్వముఁగాఁ జూచుచునుండెనే మొకో॥ ౫౩.

ఉ॥ బర్హిణమొకండు దన్నుఁగని పాఱక మబ్బని లోన నుబ్బుచుం।
బర్హముబిచ్చి గొండ్లిసలుపంగ నియాతఁడు దాని నేచఁగా।
నర్హతయంచు నెంచక శరాసనమందు శరంబుఁ గూర్చియున్।
నిర్హృతబాణుఁడయ్యె ధరణీన్మృదుచిత్తులు సాహసింతురే॥ ౫౪.

సీ॥ పుండరీకంబులపాలుపడంగించె నామానితశశివంశమండనుండు।
గంధర్వతతివశగతముగాఁజేసె నాస్వర్గాధినాథాత్మసంభవుండు।
కదళీకదంబంబు విదళించివైచె నాసింహకాంచీనాథసింధురుండు।
ఋక్షసంతతిరూపహీనంబుజేసె నాతరణిసంకాశప్రతాపశాలి।
శల్యములచేత సమయించె శల్యములను। ఖడ్గములచేత ఖండించె ఖడ్గములను।
గోలచేఁగూలనేసెను గోలములను। నిజభుజాటోపమేర్పడ విజయుఁడపుడు॥ ౫౫.

క॥ దుష్టంబై చరియించెడి। యష్టాపదమృగచయంబు నణఁగించెను ము।
న్నష్టంబుగ రాముండొక। యష్టాపదమృగము ద్రుంచుటరిదియె యనఁగన్॥ ౫౬.

ఉ॥ వాసవునాత్మసంభవుఁడు వారితఘోరతమోఽతిసత్త్వమిం।
కేసరిసంచయంబుల నెగిన్వెను ముట్టి స్వకీయమై భువిన్।
వాసిదనర్చు నర్జునతవానికిఁ గల్గఁగఁ గోపగించి బల్।
రోసము చేనపంచెను బరుల్వెకటిం చిన ఘోరులోర్తురే॥ ౫౭.

క॥ కొట్టిరి గవయమృగంబుల। మట్టిరి వాహారిపువన్యమత్తేభములం।
బట్టిరి హరిణచయంబును। బెట్టిరి గుట్టలుగ విజయుభృత్యులవెల్లన్॥ ౫౮.

శా॥ భూదారంబులు కొన్ని యొక్కదరిచాల్పుంగట్టియుండంగనా।
భూదారప్రవరుండపంచెను దవాభోగంబునెక్కొమ్ముచే।
భూదారాంకుననుంగుఁదమ్ముఁడును దాఁబొల్పొందఁగానవ్వనీ।
భూదారప్రవిహారజశ్రమములో నుబ్బంబిపాసార్తులై॥ ౫౯.

మ॥ తమవర్ణాంబుధరోపమానరుచిసంతానంబు మున్నున్నగా।
నమలప్రక్రియగాననయ్యె వనలేఖాధీశనీలప్రభన్।
యమునాద్వీపవతిం బ్రమోదమున డాయంబోయి తీర్థాపగా।
హముగావించి సుధాసమానరుచితోయంబూని రాపిమ్మటన్॥ ౬౦.

మ॥ వితతామోదవిహారశాలిమృగనాభీముక్తకస్తూరికా।
ప్రతిమాలేపనసంయుతంబు నురుపుష్పశ్రీవికీర్ణంబునై।

కుతుకుల్ గోమయలేపనంబు నిచ్చి ముగ్గుల్నించి కొల్చుచునన్
మతిఁ కింజాలఁ బ్రమోదవృత్తి నొసఁగెం దత్తీరదేశంబటన్॥ ౬౧.

సీ॥ పరిఫుల్లహల్లకోత్పలషండగురురజఃకణఘనాసరితభూమి గలుగుచోటఁ
చందనభూరుహచ్ఛాయనీరంధ్రమై యీక్షణమైన విడువక కలుగుచోటఁ
కమలబృందవిహారకలనమత్తమరాళకలకలస్వనములు గలుగుచోట
వాతాహతోర్మికోద్ధూతకాదాచిత్కజలకణార్ద్రస్థలుల్ గలుగుచోటఁ
దటనికటజాతకల్పకవిటపివిటప । కుసుమకిసలయమంజరుల్ముసరుచోట
సంకుమృగకులవిహరణాస్పదములైన । పులినశయ్యాతలంబులు గలుగుచోట॥ ౬౨.

క॥ కృతస్నానయాసహవారిప్లు । షత్స్నాపితపవనమొలయఁ జందనతరుభా
స్వత్స్నిగ్ధచ్ఛాయలవి । రుత్స్నేహము గల్గు తేంట్లకొదవుద మొదవన్॥ ౬౩.

చ॥ పరిచరులెల్ల సన్నిహితపాదపమూలములాశ్రయింపఁగా
సరసిరుహాక్షి ఫల్గునులు సమ్మదమొప్పఁగఁ గూరుచుండి బం
ధురమలయానిలంబు శ్రమతోయములారిచి సేదదేర్పఁగా
సరసకథానులాపములు సల్పుచునుండిరి యంతలోపలన్॥ ౬౪.

ఉ॥ కాయజనాటకుం డనుపఁగా రభసంబున వచ్చినట్టి తత్
స్థాయభువిన్ నటించుటకు మవ్వపు నల్ల తెరంగరంబులం
బాయఁగఁ ద్రోచి నిల్చెనతిభాసురవృత్తి ననంగ నన్నదీ
తోయములందు శౌరి యొక తోయరుహాననఁ గాంచెఁ గక్కునన్॥ ౬౫.

సీ॥ పోలికకై నమబ్బులు లేని యిమ్మధువేళ సాంబుపయోదమేల గల్గుఁ
గల్గుఁగాకేమి యాఘనమాకసంబునఁ బుట్టక పుడమికి నెట్టు వచ్చు
వచ్చుఁగాకేమి దివాభాగములయందు వర్ధితకాంతి నెబ్భంగి మెఱయు
మెఱయుఁగాకేమి యామించు చంచలవృత్తి గలుగక తడవింత నిలుచు నెట్లు
మాయయో కాక నా మదమఱపొ లేక । స్వప్నమునను న్నవాఁడనొ నలదు తెలియ
నని వితర్కించె యమునతోయమున నున్న । బాలనీక్షించి కాంచనచేలధరుఁడు॥ ౬౬.

చ॥ తలఁపఁ దలంప నాకొకవిధంబుగఁ దోఁచుచునుండె నాత్మలో
నలనగరాజచాపుతలయందు వసించు శశాంకరేఖ త
జ్జ్వలనదృగంతతాపమును సైఁపఁగ నోపక చల్లనౌ నదీ
జలములయందు స్నానమును సల్పనిటం జనుదెంచెనేమొకో॥ ౬౭.

గీ॥ ఈ సరిన్మార్గమున భుజగేంద్రపదము । విడిచి వచ్చిన చిల్వరాపడతియొక్కొ
జలకమాడంగ వచ్చిన స్వర్గసతియొ । యనుచుఁ దలపోసి పల్కె నయ్యర్జునునకు॥ ౬౮.

మ॥ విజయాయొక్కవిచిత్రరూపమదెకాన్పించెంబరీక్షించితే।
భుజగారాతిమతంగజేంద్రగతియోభోగీంద్రవామాక్షియో।
రజనీనాయకుకాంతయోసురవధూరత్నంబొయూహింపఁగా।
నజునాకీతిలకంబొకోతటినిమధ్యంబందుఁగానంబడెన్॥ ౧౯.

ఉ॥ పువ్వులఁబోలునంగములుపోలికఁజూడఁగవెన్నఁబోలుతేఁ।
జవ్వనమారయంగనెఱిచక్కనిరూపముచుక్కఁబోలునా।
కివ్విధమెల్లనారయఁగనెద్దియునొండుకొయంతగానరా।
దివ్వనితాలలామమిపుడిచ్చనుండఁగహేతువేమొకో॥ ౨౦.

క॥ భగణమునఖరాంకురములు । నగమగుఁజనుదోయియరయనలమాస్యంబౌ।
జగమగుఁగటిచంద్రునిలో । సగములలాటంబుదీనిపందముఁగనుమా॥ ౨౧.

క॥ ఎట్టిదొ నామంబెవ్వని । పట్టియొయేభాగ్యశాలిభామయొనీవా।
తట్టునకుంజనివేగమె । గుట్టెల్లందెలిసిరమ్ముకుంతీతనయా॥ ౨౩.

వ॥ అనినం దదనంతరంబ. ౨౩.

క॥ పార్థుంపంతయువినియా । యర్థంబరయుటకుఁగృష్ణునాజ్ఞంగొనియ।
ప్పార్థివరుచిఁగాంచుచుఁ । దీర్థప్రాంతమునకేగుదేరెడువేళన్॥ ౨౪.

శా॥ కృష్ణుండవ్విరిబోఁడిపైనయనపంకేజాతముల్ నించిక।
లోష్ణాంశూగ్రసమాగమస్ఫుటసరోజోన్నిద్రనేత్రద్వయం।
జిష్ణుస్త్రీముఖకాంతలంగెలుచునాశీతాంశుబింబాననం।
దృష్ణాయత్తమనస్కుఁడైయిటులవర్ణింపందొడంగెన్మదిన్॥ ౨౫.

గీ॥ నలువతానిట్టిచెలువంపుకలువకంటిఁ । జేయుటకునెంతకష్టంబుచెందెనొక్కొ ।
పట్టుబడనట్టిమెరుములనెట్టుఁబట్టెఁ । బట్టియిబ్బోటిరూపంబునెట్టుజేసె॥ ౨౬.

చ॥ అతివసృజించువేళఁగమలాసనుఁడాస్యముజేసిమున్నుగా।
నతులితమాతదీయరుచినారసిమోహవశాత్ముఁడౌటచే।
మతిచెడిచేయఁగామఱచెమధ్యముఁదత్సృజనార్థవస్తువా।
తతజఘనస్థలంబుననుఁజారకుచంబులయందుఁజేరిచెన్॥ ౨౭.

గీ॥ వెలఁదికన్నులుతమకునుత్పలములీడ । టంచులోకులువల్కంగనాలకించి।
కన్నెవీనులనుంచినకలువలరయఁ । దలఁచివీనులచెంతకుఁదరలఁబోలు॥ ౨౮.

చ॥ అతివకుచద్వయంబుగనకాంచితకుంభములంచునెంచియా।
రతిపతియన్నకాఁడుఁబరంజిమెఱుంగుఁబరీక్షసేయుబ।

ల్కుతుకమునంగపోపలముఁగూర్చినికర్షమొనర్చుచుండెఁగా।
కతుదలనైల్యముండుటకుఁగారణమేమదిదబ్బరనవో॥ ౭౯.

గీ॥ కొప్పనకులెంకయైయుంటకొప్పుమబ్బు । చందమామగువకుమోముచందమామ।
వాలుగంటిమయచ్చెలివాలుగంటి । తోడఁగానొప్పునేసవతోడనుండి॥ ౮౦.

మ॥ చెలిసౌందర్యముచేతమాత్రమునఁదాసిగ్గొందఁగాఁజేయలే।
దలరంభాఖ్యఁదిలోత్తమాభిధసుశోభాఢ్యోర్వశీలీలమై।
గెలువంజాలునుసొంపుపెంపెసఁగుసత్కీర్తిఘృణారోమావళీ।
కలితశ్రీవిభవంబుచేమదివివేకస్ఫూర్తినూహింపఁగన్॥ ౮౧.

చ॥ కులిశధరుండుగుబ్బలులకుంగలఱెక్కలఁబోనడంచెన।
న్వలుకులుకల్లకానియెడఁబైదలియీడలమానికంబుగు।
బ్బలనుమహానగంబులిరుపక్షములొందినభఃపథంబుపై।
నిలిచియమందవృత్తిధరణింబడకుండుటగల్గునెట్లుగాన్॥ ౮౨.

క॥ విసమున్ మ్రింగిననీర్ష్యన్ । రసనంజీల్చుకొనిశిలశిరంబుననిడ్డన్।
వెసఁజిల్వకారుతోసరి । పొసఁగదువ్రకగతులెట్లుబోలుదురధికున్॥ ౮౩.

గీ॥ మిన్నుచెన్నుఁదన్నుఁగన్నెనెన్నడుమెన్నఁ । దాంతీరుమీఱునారిగోరు।
చిల్కఁజుల్కఁబల్కఁగల్కిపల్కులబోల్కె । తూపురూపుఁజూపుబాపచూపు॥ ౮౪.

సీ॥ బాలమీగాలినిబోలఁదాబేలౌచుఁగూర్మంబుతలపొట్టగుక్కుకొనియెఁ।
బుప్పాళినాతిమైపొంపొందవచ్చినతానసరైయుయంతలోనవిరిసె।
నారిజంఘలతీరుఁగోరిబూరుగలౌచుఁగాహాళుల్లోఱబెట్టఁగాఁదొడంగె।
నసిలతయింతినూగారుఁబోలఁగలేకొక్కైదువయ్యెయొరఁబాదుకొనియె।
మోముసాటికివచ్చుకెందామరలను । గన్నుఁగవసెట్టగాఁజేసికాంచుమతియుఁ।
బాణితలములచేఁగొట్టిపొటుఁదోలుఁ । బాదములఁదన్నునీస్వర్ణసోదరాంగి॥ ౮౫.

చ॥ ఘనజఘనంబుపీఠమునుగౌనుప్రవాళమునారుతంత్రులిం।
పెనయఁబవళుల్సుపర్వములుహెచ్చుగుగుబ్బలుగుబ్బగాయలు।
న్ననసిజుఁడుంచిచేసినసముంచితవల్లకిచూడనొప్పెఁద।
న్నినదముకంఠశంఖపరినిర్గతమాటవిచిత్రమిచ్చుటన్॥ ౮౬.

క॥ కుందమ్ములచందమ్ముల । మందమ్ములఁజేయఁజాలుమానినిరదముల్।
కెందమ్ములయందమ్ముల । కందమ్ములుపువ్వుఁబోణికరములుఁజూడన్॥ ౮౭.

చ॥ అరయఁగఁగౌనువిష్ణుపదమాటఁదదగ్రమునందుఁబుట్టియా।
యురుకుచసత్ప్రభాతటినియూర్ధ్వముగాఁబ్రవహించెఁగానిచో।

వరసలిలభ్రమంబునతిభాసురవీచులు జక్రవాకముల్ ।
దరమును దమ్మిశైవలము దాని మొదల్గొని యొండు సేయుచున్ ॥ ౮౮.

క॥ కానఁగ భ్రమరమ్ములు నలి । నానన భ్రమరకములందు నధికతఁ గనియెన్ ।
వేనలిఁ బోలఁగ వచ్చిన । వేనలి సందోహములను వేనలి జేయున్ ॥ ౮౯.

శా॥ భామారత్నము నాభికాహ్రదమునం బాగౌరసంబూనిత ।
ద్రోమాళీమిషవారిదావళి కుచాద్రుల్ జొచ్చి వర్షింపఁగా ।
నామూలంబున నూత్నదోర్లతలు పెంపై యంగుళీపల్లవ ।
శ్రీమించె న్నఖపుష్పరాజి వికసించెం గామముల్ పండెడున్ ॥ ౯౦.

చ॥ పరఁగఁగ నిక్షువా తెరవ వాతెరతోఁ బురుడొందలేకదు ।
ర్భరబహుభంగముల్ దలఁచి వంతల చేనిలు వెల్లనీరుగా ।
మరుమరుగొందియా తఁడును మన్ననసేయక వంచికట్టగా ।
నరయుచునుండు భీతి నెడలంతయుఁ గన్నులుగాఁగ నెప్పుడున్ ॥ ౯౧.

గీ॥ చెలియ కర్ణముల క్షరశ్రీలఁ దెగడు । భూరికరులను బెందొడల్ చీరికిగొన ।
వవనితలమునుగటియలక్ష్యంబు సేయు । నింతి మెయి కాంచనసమృద్ధి యెంతయొక్కొ ॥

ఉ॥ భామినిగుబ్బచన్గవకుబంతులు దాఁకి పరాఙ్ముఖంబులై ।
కోమలి హారమందమరికుత్తుక వెన్కను డాగి భీతిచే ।
నోముదుమమ్మటంచును బయోధరసీమకు సంతతంబు ।
హారామలమౌక్తికచ్ఛలసమంచితమల్లికలింపుగాన్కగాన్ ॥ ౯౩.

ఉ॥ అద్దిర వేయుపల్కులిఁక నాడఁగ నేటికి నెంచిచూడఁగా ।
ముద్దియ తళ్కుఁజెక్కులకు ముంగలభేదము గాంచునిచ్చచే ।
నద్దము నుంచినం బలుహొయల్ గలచెక్కులలోనఁ గానన ।
దద్దశనాళికుందములదాడిమబీజములన్ హసించెడున్ ॥ ౯౪.

క॥ పున్నమవెన్నెలదొరయి । కన్నియ నెన్నుదురు దొరగసగంబై నబొమల్ ।
చెన్నగు సింగిణులౌఁ గాకున్నన్ విరి । ముల్కులా నుచుండు నెయిటులన్ ॥ ౯౫.

సీ॥ తీరుగా సవరించి దిద్దిన తలకట్టు సోలు పారు సంగతి పొక్కిలియును ।
ఒండొంటిగమకించి యొత్తుకుచంబులు వివరింపరాని నట్టువపిఱుందు ।
లరయ విసర్జనీయంబె ల్రపాయంబుమానితగతి సున్న మధ్యమంబు ।
అందంబుమీఱెడునరసున్న నఖపాళి ఘనతరదీర్ఘంబు కచభరంబు ।
గాఁగ నిట్టి యొయారంబు గల్గునట్టి । బాలికామణి నెత్తమ్మిచూలి ప్రథమ ।
సృష్టి సమయంబునందు నిర్మింపఁబోలుఁ । గానిచో నెట్టు లక్షణాకారమబ్బు ॥ ౯౬.

క॥ ఈభామామణిసవతో । శోభావలి నెందు నైనఁ జూచితి మే పా
ద్మాభామినిజన్మాంతర । లాభోగముఁ జెందె నేని యానన వచ్చున్॥ ౯౭.

గీ॥ అంచుఁ గొమ్మించు మించు నయ్యంచుఁబోఁడి । యంచితాంగవిలాసంబు నెంచుచుండఁ
బంచశరుఁ డిది సమయమం చెంచి పొంచి । యించువిల్వంచి శరవృష్టి ముంచె నపుడు॥ ౯౮.

మ॥ అటసుత్రామతనూజుఁ డంతటికి మున్నా యాప్రదేశంబులా
తటినీప్రాంతరభూమిభూమిరుహసంతానంబులా సైక
తోత్కటతీరంబు లెల్ల వేగ డసి సౌదామిన్యధిక్షేపక
త్పటుగాత్రప్రభ బాలయున్న దరికిం దా నేగి లోనిట్లనున్॥ ౯౯.

సీ॥ ఈచిన్నిప్రాయంపురాచకన్నియ కునన్ జూచినమది నేమిదోఁచు నొక్కొ
యేకతంబున నున్న రాకేందుముఖితోడఁ బూని పల్కఁగ వాటమౌను కాదొ
తప్పక నీస్థితిఁ జెప్పమన్న నుసిగ్గుగప్పి వాక్రువ్వఁగా నొప్పదొక్కొ
మచ్చికతో మనసిచ్చి పల్కకయున్న వచ్చునరీతిఁ బోవలయు నొక్కొ
యైనఁగాని మ్ముక్రీకృష్ణుఁ డంపవచ్చి । మరలి యేమని పోయెదమా నినాచు
నను చుఁదలపోసి యప్పుడు తనవలంతి । తనమునివ్వటిలంగ నిట్లను చుఁ బల్కె॥ ౧౦౦.

శా॥ భామా యెవ్వరిదాన వీవిటకు నే భావంబునన్ వచ్చితి
భూమారణ్యవృతాపగాంతరమునంబూఁ బోఁడి యొంటేలనీ
నామం బెయ్యది రూపభాగములనెన్నం జాలుదీ వారయం
గా మప్రక్రియ నేగు దెంచితను చుం గాన్పించె నాకీయెడన్॥ ౧౦౧.

సీ॥ కాపురంబుండుటకై పురంబులు లేవె యరుదరవనవాటి నుండ నేల
యతులితభర్మ్యహర్మ్యతలంబులును లేవె సలిలాశయంబున నిలువ నేల
కూడియాడుటకు నైతోడిచేడెలు లేరె యొంటిగా నిచ్చోట నుండ నేల
కామితార్థము లెల్లఁ గలుగకయున్న వే భోగవిహీనతఁ బొగుల నేల
తీవజొంపంబుతోడఁ బెండెంబులాడు । నొడలు నిడుమల పాలుగా నుండ నేల
తమ్మిగర్వమ్ముఁ జిమ్మెడు నెమ్మొగమ్ము । వింతకాకల గాచుచుఁ జింత యేల॥ ౧౦౨.

మ॥ అలివేణీమణి తండ్రిపంపున విహారార్థంబు విచ్చేసితో
యలరుంగై దువుజోదుఁ బోలు నొకపద్మాక్షున్నిరీక్షించియో
వ్వలనద్రూపునిభర్తగాఁ దలఁచితో వేఁటొండు గాంక్షించితో
కలరూపెల్లను జెప్పుమా యిపుడె నీకౌతూహలంబయ్యెడిన్॥ ౧౦౩.

క॥ అనవిని ననబోఁడియు మె । ల్లన నెలుఁగిచ్చి యొకకొంత లజ్జావనతా
ననవారిజయై యప్పుడు । తనవృత్తముఁ జెప్పఁ దొడఁగె ధర్మానుజుతోన్॥ ౧౦౪.

ఉత్సాహము.

సకలనిగమవినుతగుణుఁడుసారసాక్షుఁడెచటమా।
సకవసించునేఘనుండనంతపక్షముఁజెందువా।
రికిఁబథంబునిఖిలలోకదృష్టితముఁడంచునే।
ప్రకటమూర్తియట్టిసూర్యుపట్టినేనరోత్తమా॥ ౧౦౫.

మ॥ ఘననిర్వింధ్యబలాఢ్యభూవరవరాకాళిందియస్వైరుమ।
జ్జనకుండైనయహస్కరుండునసంచచ్చంద్రబింబాననం।
గనిసంజాతవివాహయోగ్యవయస్కంగాఁగనూహించుచుం।
దనలోఁనావివిశ్చలాత్ముఁడగుచుందర్శించెనిబ్భంగిగాన్॥ ౧౦౬.

క॥ నాకౌకఃకోకకుచా। స్తోకశ్రీగర్వమడఁచుసొంపమరినయీ।
రాకేందుముఖికినీడగు। రాకామరుండెచటనిద్ధరంగలఁడో కో॥ ౧౦౭.

శా॥ ఈలోకత్రయభూములందుసతతంబేమారకేనేగుచో।
నాలోకింపనిదేశముల్ గలవెయాయాదేశమందెల్లనీ।
బాలారత్నముఁగూర్పఁగాఁదగినగోపాలావతంసంబునెం।
తేలావణ్యముగల్గువానిగననైతింబూర్వకాలంబునన్॥ ౧౦౮.

సీ॥ నామదినూహింపనీమృదువాణికినసురూపుఁడొకచతురాననుండు।
యెంచిచూడఁగనాత్మనీయబ్జపాణికిఁబుండరీకాక్షుఁడొకండుదగును।
వానిగానూహింపనీసర్వమంగళకనుగుణుండొకశివఖ్యాతమూర్తి।
తలఁపఁగనీవినిర్మలగుణరతికినిదగునొకనద్రుచిధర్మకాముఁ।
డనుచుబహువిధముగఁదనయాత్మలోనఁ। జింతచేసెడుమాతండ్రిచిత్తమెఱిఁగి।
యంతలోడాయఁబోయిజోహారొనర్చి। వినయమునమ్రోలనిలచితిఁజనవుమీఱ॥ ౧౦౯.

వ॥ ఇట్లు నిలిచియున్న నన్నుం గాంచి మజ్జనకుండు ప్రేమరసప్రవాహవశంబున హృదయాలవాలంబున నంకురించిన సమ్మోదలతామచర్చికాగ్రంబునం బుట్టిన కుసుమమంజరియన మందహాసంబు మోమునం గనపఱచి దనకరంబులనన్నుం డాయందీసి నిజాంకంబున నిడుకొని శిరంబు మూర్కొని మదీయాశయజిజ్ఞాసుండై యిట్లనియె.

మందాక్రాంతావృత్తము శ్లోకము.

ఏలావల్లీమివసుమభరాలంకరోత్యంగయష్టిం।
కాలోయంతేకమలవదనేకౌతుకశ్రీక్రియార్హః।
హ్రీలోలత్వంనభజహృదయేతత్వమాఖ్యాహితత్వం।
భాలేకస్మిన్విమలగుణవత్యాత్మకాంతత్వమిచ్ఛేః॥ ౧౧౧,

చ॥ అనియిటుబల్కుచున్న దివసాధిపుతోఁ దపచింతిట్టులే।
ఘనలసమానరూపయుతుఁగన్నులకింపగువానినీవులోఁ।
నునిచితివో యతండెయతియోగ్యుఁడుగాకితరుల్ రుచింతురే।
ననునడుగంగ నేలన యనంబవుసర్వవిధాతృసృష్టికిన్॥ ౧౧౨.

గీ॥ అనినఁ దెలిసియుఁ దెలియనట్లబ్జహితుఁడు । బాలనాకడనీవుసిగ్గులనుడువఁ।
బతులవరియింపచేయిట్టిభామలెల్ల । ననిన వానికిమరలనిట్లంటి నేను॥ ౧౧౩.

సీ॥ గానముల టెంకియైయనయంబువిడనట్టిసిరితోడఁజాలరంజిల్లువాఁడు।
కువలయేశాన్వవాయవతంసమగువాఁడు నరసింహుఁడనభువిఁ బరఁగువాఁడు।
ఆలరుకైదువుజోదు గెలుచురూపునమానివరులనైనను మోహపఱచువాఁడు।
కుధరమైననులీలగోటమీటెడువాఁడు నఖిలవేదాదివిద్యాస్పదుండు।
నఖిలలోకైకసమ్మానితాచ్ఛచరితుఁ । డగుచునెల్లజగంబులుఁబొగడఁదగిన।
యట్టిపురుషోత్తముఁడు నాకు నభిమతుండు । అనఁగనగవించుకాననంబంటననియె॥

క॥ లలనాయాతండితరుల । వలెనులభుఁడుగాఁడుసుమ్ముబహుపుణ్యతపో।
బలసాధ్యుఁడుగావుననీ । వలయకసలుపంగవలయునపులవ్రతముల్॥ ౧౧౪.

మ॥ యమునాశైవలినీజలాంతరమునందాత్మప్రభావంబుచే।
సముదీర్ణంబగునొక్కగేహమును నేఁజక్కంగ నిర్మింతునీ।
వమలప్రక్రియతోడఁ దావకవయస్యాయుక్తవై యాగృహో।
త్తమముం జెందియనూనభక్తినలపద్మాక్షభర్తఁ బూజింపుమా॥ ౧౧౫.

ఉ॥ అచ్చటికొక్కకాలమున నర్జునుఁగూడి సరోరుహాక్షుఁడున్।
హెచ్చెదు వేడ్కతో వనవిహృత్యభిలాషమిషంబుఁ జూపుచున్।
వచ్చును వచ్చినిన్ గనకవైభవగాత్రిని గాంచుఁ గాంచిబల్।
మచ్చికమీఱ నేలుఁ దనమానినిగాఁ గనటంచుఁ జెప్పినన్॥ ౧౧౬.

ఉ॥ వానియనుజ్ఞచేనిటకువచ్చితినెచ్చెలులెల్లవెంటరాఁ।
బూనితినొక్కసద్వ్రతముఁ బుత్తడిపుట్టముఁదాల్చుసామికై।
మానవనాథ నన్నతఁడమందకృపారసపూరితాత్ముఁడై।
మానినిగాఁగఁ జేకొనునొ మన్ననసేయకపోవునో యనన్॥ ౧౧౭.

శా॥ కాంతారత్నము వల్కనట్టిపలుకుల్గర్పూరముంజల్లిన।
ట్లైంతే మోదము విస్మయంబును మదిన్ హెచ్చింపనబ్బోటితో।
నింతీ నీవిటు సంశయింపఁదగునే యే నేగిశ్రీనాధురా।
వింతుం దావకరూపయౌవనకళల్ విభ్రాంతినొందింపవే॥ ౧౧౮.

చ॥ అనిదమయంతివీడ్కొని నలావనిపాలుని పాలికేఁగఁగాఁ
బనివిని నట్టిహంసక్రియఁ బాండవవర్యుఁడు మిన్నుముట్టిచ
య్యనహరిచెంతకేగె హృదయంబునఁ గ్రాలెడు వృత్తి మోమునం
గనఁబడునన్నరీతి నతికౌతుకమాననసీమఁ దోఁపఁగన్॥ ౧౨౦.

గీ॥ వెడలియటువేగఁ బడయక కడలియల్లు । నొడలిచూపులు గల్గిన యొడయుఁ గొడుకు
డాసి సమ్మోదరసము దట్టంపుతరఁగ । లెగచెననురీతి మెల్లన నగుచు ననియె॥ ౧౨౧.

ఏకప్రాససీసము.

వనజాక్షి యాడఁబోయిన తీర్థమెదురయ్యె ననురీతి నిటఁ గనుఁగొనఁ గనయ్యె
వనజాతమిత్రుని తనయయిక్కన్ని యనినుభర్తగాఁ గోరి తనదు తండ్రి
యనుమతిఁ గొని సఖీజనముతో నిన్నదిని నశక్తికృత గేహమున వసించి
నినుగురించి సపర్యలెన లేని భక్తి చేనొనరించుచుండెను దినదినంబు
కనికరంబున ననుహరిఁ గనికరంబు । మనుచు నోవేలుసేయుచు నోయనుచుఁ గామ
మనెడుకడలేని కడలి మునుఁగుచుపిరిఁ । గనకకనకాభగాత్రి యుండెను రమేశ॥

శా॥ ఆయొయ్యారము నా విలాసగరిమం బా వాక్సుధాగౌరవం
బాయాకారము నా ప్రగంచలచలద్వ్యాపారముం జెప్పరా
దే యోషాతిలకంబు దాసి సతియై యెన్నంబడుం బాపురే
యా యిందీవరనేత్ర నీకుఁ దగు వేయాడంగ నింకేటికిన్॥ ౧౨౩.

క॥ సముఖమున రాయభారము । క్రమమూఁగ దయిప్పుడక్కురంగాక్షి హాయల్ ।
గోమరుం బాయపుసిరియను । పమములు గానీకుఁ దెల్పి పల్కుటకృష్ణా॥ ౧౨౪.

సీ॥ చక్రంబు చేఁ దమస్సు యమడంచితివి నీ వా చెలి వేణి చేనట్లొనర్చెఁ
గొనగోటిచే నీవు కొండ దూలించితి వా రామ పాలిండ్లనట్లొనర్చె
నర్ధాంగమున మృగేంద్రాకృతిఁ జూపితీవా లేమ కౌను చేనట్లొనర్చె
బండిగల్లడుగు చేఁ బాఱఁదోలితివి నీ వా యింతి పిఱుఁదు చేనట్లొనర్చె
శుకవచోభంగి నీయట్లు ప్రకటయయ్యె । ఖగగతి యటంచు నీక్రియ నెగడె భువిని
గుంపనంబున నీలంబుఁ గూర్చినట్టు । లెనయగును నీకు నబ్బాల కనకచేల॥ ౧౨౫.

గీ॥ నాఁగ నాగజవరదుండనంత మోద । పరవశుండౌట నేమియుఁ బల్కనోప
కర్జునాత్మాంకురిత సంశయమునకుదయ । లీనతలఁ జేయుచేక కాలీనములుగ॥ ౧౨౬.

గీ॥ లేచినంత నెమరుఁడు విజ్జాచిపట్టెఁ । దావువిడువంగ మార్వియుఁ దావుగడచె
డగ్గరించంగ సింగిణి బిగ్గరించెఁ । జూపులొండొరుపైసోకఁ దూపుసోకె॥ ౧౨౭.

శా॥ ఆరాకేందునిభాస్యతన్నుఁ గని లజ్జావర్జితాస్యాబ్జయా
టారాజీవదళాయతాక్షుఁడొకలాభార్ధంబుగా నెంచెడిన్

నీరేజాస్త్రశరత్రయంబులలనా నేత్రాస్యదంతావళుల్।
గారంజిల్లినతంబులౌటనిరుగోలల్ వాడులంచెంచకన్॥ ౧౨౮.

ఉ॥ అచ్చపలాక్షిదృష్టిఝషమంటకుసందియమంచనిత్తఱిన్।
బచ్చనిపచ్చడంబుదొరభానురరూపరసప్రవాహముం।
జొచ్చియతిప్రమోదమునసొక్కిత్రపావినివర్తితంబునై।
చెచ్చెఱఁదొంటిచోటికతిజృంభితవృత్తినిబోవుచుంటచేన్॥ ౧౨౯.

ఉ॥ వారిజనేత్రహాసరుచిబాలికపైమృదులీలలంగళన్।
దేరుచుసోకునంతనుదతీమణికుంకుమగాఁగనాతఁడెం।
తేరమణీయమైనయొకనిర్మలమౌక్తికభాసమానమౌ।
హారమునిచ్చెనాఁగఁగనయ్యెనుజూపులకింపుఁబెంపుచున్॥ ౧౩౦.

శా॥ ఆలావణ్యవతీలలామసకియల్ హైమాంశుకాచ్ఛాదికిం।
గేలున్మోడిచిమోచిమాత్రఁబొదలంగృష్ణాఘవత్సద్దయన్।
మేలయ్యెంచగమామనోరథములున్ మెప్పొందెమాబోటియుం।
బాలింపన్ భువినీకుధర్మముగదామాబోంట్లనబ్జేక్షణా॥ ౧౩౧.

ఉ॥ ఏలవిలంబమింకఁగమలేక్షణమాచెలికేలునీమకెం।
గేలుగ్రహింపుమిప్పుడలకీరహయుండొనఁగూర్చినట్టియు।
వ్వేళశుభప్రదంబనుచువింతగహస్తనురత్నకంకణో।
చ్చాలనచాకచక్యములసందడిదెంచముచిందువంచఁగన్॥ ౧౩౨.

చ॥ అలికులవేణియోరుతుపహారముగాఁగనొసంగినట్టిబ।
ల్వలఫలనించుపద్మమననామవిలోచనసవ్యహస్తముం।
గులుకొలయంగనీదభవఘోటకకేలనమర్చినవ్యఘం।
బలుకులిఁకేలనట్టికనుపండువుగల్గునెమూండుపేళలన్॥ ౧౩౩.

ఉ॥ ఆవలపెంతవింతలదొయాఁగపెుట్టులఁచిపెట్టఁగా।
నావిరియొత్తెనన్నగతియంగజుడఁగనయంగమేయునిం।
దీవరబాణపఙ్క్తియనఁదేరెనుమైఁబులకాంకురావళుల్।
భావములోనిమోదరసవార్ధితరంగములట్లస్వేదమున్॥ ౧౩౪.

క॥ ద్విరదవరగమనయ్యెడ। వరదంబెక్కించిరొక్కహస్తముహరికుం।
దరదనయొకత్తువేఱొక। కరమవలంబనమునిచ్చికరమనురక్తిన్॥ ౧౩౫.

గీ॥ నందనందనుఁడునిటులనాసంప్రమొంది। తుందిలేందిందిరాక్షితోఁస్యందనమున।
నింపువొదవమహోత్సవసంపదనుము। మిశ్రశోభాప్రవృత్తులమించియుండె॥ ౧౩౬.

క॥ కొంపలుచాడులనందుని । నందనునిని దేశమందినగరీమణిబల్ ।
సుందరముగ నలరించుట । కుందూరుపుమనియ కానికొమరుండనిపెణ॥ ౧౩౭.

సీ॥ లలనాముఖాంభోజకలనాధిగాసక్తిఁగమలాకరంబులఁగానఁడయ్యె।
నలివేణిపాలిండ్లయౌన్నత్యమెన్నుచుఁబర్వతంబులమేలుబల్కఁడయ్యె।
విరిబోణినెమ్మేనిసిరిమెచ్చుసందడిసుమలతావళులనుజూడఁడయ్యె।
పగలాడిచూడ్కులజిగిబిగిఁగాంచుచుమృగములబలుహొయల్ బొగడఁడయ్యె।
వెన్నదవిలినయర్జునుసెన్నఁడయ్యె । భామినీసక్తచిత్తుఁడైపరఁగియుంట।
నడుగుగాఁదోఁచె శౌరికినామడయును । గామినీసక్తులకువేఱుగలదెయొండు॥ ౧౩౮.

వ॥ ఇట్లతులిత కుతుకంబునం బతంగవరకేతనుండు పతంగజాసంయుతుండై శతక్రతుసుతుండుఁ దోడరా నింద్రప్రస్థనగరంబ్రవేశించి సుఖంబున యుధిష్ఠిరాదులతో సిష్టకథాలాపంబులం బ్రొద్దుపుచ్చుచుం గతిచిద్వాసరంబులు ప్రమదాయత్తమనస్కుండై యుండెనచ్చట. ౧౩౯.

గీ॥ గురుతరవ్రతమాహాళిఁగోరిచేయ । నన్యదురవాపుఁడగు శౌరియబ్బెఁగాన।
నరయఁగష్టిఫలీయనునట్టిలోక । వాదమవ్యభిచారియైప్రబలుచుండు॥ ౧౪౦.

ఉ॥ ఎచ్చటిద్వారకానగరమెచ్చటిదాయమునాఘునీవరం।
బెచ్చటినుండియెచ్చటికినేగెనొయేగిగమాధినాయకుం।
డచ్చపలాక్షినెట్లుగనెనారసదీజలమధ్యదేశమం।
దచ్చరువంపనేలగమలాసనుచేతలుపవ్వనెంచునే॥ ౧౪౧.

క॥ అస్త్రీకృతకనకాంబర । వస్త్రీకృతగగనభృత్యవాఁటత్సరయ।
గ్ధస్త్రీకృతశుభరూపా । నిస్త్రాసితసర్వమిత్రనిర్మలగాత్రా॥ ౧౪౨.

చక్రబంధము. శా॥ యక్షేశప్రియరాజశేఖరప్రజేశామర్త్యదేవస్తుతా।
యుక్షార్వప్రదమత్తకుంజరహరోయోక్తృత్తిసంశోభితా।
డక్షాదేవసునాథకంధరలసత్కాంలిప్రజాభద్రదా।
దాక్షిణ్యాయతతాయుతాసపయసంతాపార్థతాపన్నదా॥ ౧౪౩.

తోటకవృత్తము॥ కైరవనాయకఖండవిభూషా । వారణవారణవారితదోషా।
చారుగుణాకరసంయమిపోషా । క్రూరవిమర్దనకుక్కుటవేషా॥ ౧౪౪.

గద్య॥ ఇది శ్రీమదుమాకుక్కుటేశ్వర కరుణాకటాక్ష వీక్షణసంలబ్ధసుసంస్కృతాంధ్రకవితాధోరణీమాధురీధురీణ సకలసుకవిజనదయాపాత్ర గౌతమగోత్రపవిత్ర గంగారామకృతిపుత్ర సూర్యప్రకాశసూరిచ్ఛాత్ర రామయామాత్యప్రణీతంబైన కాళిందీపరిణయం బను మహాప్రబంధంబునం ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

కాళిందీపరిణయము.

తృతీయాశ్వాసము.

క॥ శ్రీరజతాగవిహారా । హారాయితకుండలీంద్రయఖిలాధారా।
ధారాధరగళసారా । సారాంఘ్రిప్రహరణేశ సౌమ్యాకారా॥ ౧.

గీ॥ అవధరింపుశౌనకాద్యఖిలమునుల । కనియెనిటురోమహర్షణతనయుఁడటుల।
వనరుహాయతనేత్రుఁడువనజగంధిఁ । గూడియప్పీటనుండఁగఁగోర్కెమీఱ॥ ౨.

సీ॥ పటుజటాపటలికాబంధముశిరమున సూర్యబింబస్ఫూర్తిసొంపునింప।
నతనుతనుద్యుతులందందుఁబర్వఁచో దిక్కులకొకవింతతేజమీన।
స్వాహాకరగ్రహణాభ్యాసక్తమైనట్టి కరమునజలకుండికరముమెఱయ।
వరహవ్యచాసనావాసితంబైనట్టి ముఖపద్మమొకవింతమురువుఁజూపఁ।
దనదుకృష్ణవర్తతనుగృష్ణసన్నిధి । కరుదుభావమందయమరఁజేసి।
వాయుసహచరుండుమాయంపువిప్రుఁడై । యప్పురోత్తమమునకరుగుదెంచె॥ ౩.

ఉ॥ చాపలువచ్చియాశ్రమనజాతునకుంబ్రణమిల్లిదేవవ్యా।
హారసతీకళత్రుఁడొకొయండజపత్రుఁడొ ఫాలనేత్రుఁడో।
సారసమిత్రుఁడో సరసిసంభవశత్రుఁడొ వీతిహోత్రుఁడో।
పౌరవశేఖరాకృతకబాడబుఁడై యరుదెంచెనావుడున్॥ ౪.

ఉ॥ వచ్చినకృత్రిమావనిసుపర్వునిసగ్రజునాజ్ఞచేతవి।
ప్వచ్చుఁడుదోడితెచ్చియొకబంగరుగద్దియఁగూరుచుండఁగా।
నిచ్చితదంఘ్రిలంగడిగియెన్నికపువ్వులఁబూజసేయుచు।
న్మెచ్చులువల్కుచున్వినయమేదురవాక్కులఁబల్కెనిట్టులన్॥ ౫.

ఉ॥ ఓవసుధాసుధాశనపయోరుహమిత్రత్వదాగమంబుచేఁ।
బావనమయ్యెమత్కులమువర్ణకువాసికిసత్ప్రతిష్ఠకుం।
గావలమైతిమాధ్యులముగన్యులమైతిమిమిమ్ముబోటిస।
ద్భావులువచ్చుటల్లశుభదాయకమౌఁగదెమున్సుమున్నగాన్॥ ౬.

శా॥ ఎత్తావుల్ భవదీయసంకీర్తనివాసై కాంతపుత్రత్మలా।
నెత్తావుల్ గనువేడ్క నేగుచునుమీరిత్తావుఁ బ్రాపించిమ।
మ్మత్తానస్థితిఁ జెందఁజేసితిరిమీయోగంబునంగల్గుమ।
చ్చిత్తస్వాస్థ్యముత్వద్వచశ్శ్రవణనిస్సీమాదరచ్ఛన్నమా॥ ౭.

క॥ భవదాజ్ఞ నేసి నేను । ద్భవమునుబావనము సేయఁదలఁచితినిపుడో।
యవనిక్రతుభుగ్వరవే । గవచింపుము కార్య మెద్దిగావింతుననన్॥ ౮.

ఉ॥ వహ్నినినేనునీవిమలభావముఁగాంచుటకిట్లుబ్రాహ్మణా।
వహ్నివినైతిఁగాకకురువంశమునందుదయించువారికిం।
జిహ్నలుసద్గుణంబులునుజేవయుధర్మమునీతిమార్గముం।
జాహ్నవిలోనిపద్మములుసారభహీనములెట్లులయ్యెడిన్॥ ౯.

మ॥ అరయంబాండుపయోధికాంతతయశోయామిన్యధీశుండతి।
స్థిరధర్మామృతకుంభమున్విజయలక్ష్మీకాంతయున్నీరలే।
వురుకల్పక్షితిజాతముల్ పుడమిపైఁబుట్టంగనానావనీ।
సురలోకంబులతిప్రమోదరసవిస్ఫూర్తిన్విజృంభించెడిన్॥ ౧౦.

గీ॥ తలఁపఁబాండవులకునుమధ్యముఁడవయ్యుఁ । బాండవోత్తముఁడవునీవుపండితారి।
యొందుకొంటఁతఘటిల్లునెపుండరీక । దళవిమలనేత్రుసద్దయగలుగుకతన॥ ౧౧.

వ॥ అని మఱియు మాధవాభిముఖుండై యిట్లనిస్తుతియించె. ౧౨.

గర్భమత్తేభకందసీసము.

సు-జనసంసేవ్యవిశుద్ధసద్గుణగణా సారంగసంరక్షకా-రమేశ।
స-వినయారాధనశాలిసంయమిమనోవీథీప్రచారోత్సుకా-ధరేశ।
స్వ-వినతస్వర్గపసంసుమాళికసుమస్ఫీతారుణాంఘ్రిద్వయా-తిరుచిర।
అ-తనుశోభావిజితాంబుదప్రకరసద్ధామాకృపావారిధీ-మధుసూ।
సమదదితిసుతవిమర్దనమదదితిజ । మహిజసకలనరనుతకుంభత్కమంజ।
వినుతసుచరితగరిమసువిశదకీర్తి । సాంద్రశ్రితజనచంద్రాద్విపన్మృగేంద్ర॥ ౧౩.

ఉ॥ ఖండితదుష్టశత్రుజనగాఢభుజాబలగర్వలారయా।
ఖండలపాలితంబునతిగంధిలపుష్పఫలప్రధానమా।
ఖాండవమన్మహావనముఁగాల్పఁగనన్యులానరుచ్చకిడురా।
ఖండఁగనన్నుఁగాంచుటకునోడకమిస్తుకుగంగవచ్చితిన్॥ ౧౪.

మ॥ అనయజ్ఞేశునితోఁడయజ్ఞఫలదుం డాశ్చర్యవిభ్రాంతుఁడై।
యనునోపావకసర్వజీవులకునీ వాత్మాంతరస్థాయివా।
యని మేషావళి కానసంబవుఁగదా యచ్చో విశేషించిరో।
గ్గొనరించెందివిజేశ్వరుం డెటులనీకొక్కింతశంకింపకన్॥ ౧౫.

క॥ ద్విజులకునగ్నికి మునులకు । నజుఁడైన న్వెఱచునప్పురారియు వెఱచున్।
భుజబలముండియు మనుగా । ధిజుఁడు వసిష్ఠునకునోడెఁ దెలియఁడో యనినన్॥ ౧౬.

గీ॥ కృష్ణజిష్ణుఁడు నాకొకకీడు సేయఁ । డేను నాతని పైఁగిన్కఁ బూనువాఁడఁ।
గాను జెప్పెద వినుమిప్డుఖాండవంబుఁ । గాల్పనుద్యోగమొనరించు కారణంబు॥ ౧౭.

చ॥ కలఁడొకడధ్వరావనిని కామనివాససుపర్వసంఘమా।
ళిలసితపారిజాతపటలీనిరపాయవిమర్దగంధగం।
ధిలితదిశావసానుఁడతిథివ్రజసాత్కృతభూరిరాశియు।
న్విలసితసంతతవ్రతుఁడు శ్వేతకియన్మనుజేశుఁ డెన్నఁగన్॥ ౧౮.

ఉ॥ చాతురిమీఱ నాతఁడనిశంబునొనర్చెడి సత్త్రతంతుసం।
జాతమునన్ సుధాంధులరసజ్ఞలు బల్విసువంగ నేనుఁ।
ద్భూతనుగానభాగములు దొంతులుగాఁగొని వారికిచ్చుచో।
నాతతఖిన్నభావమునకాకరమైతిని జెప్ప నేటికిన్॥ ౧౯.

క॥ ఓదర్వీకరభుజులా । రాదర్వీకరుఁడగుచు నిరంతరదీక్షం।
ద్వాదశవార్షికమగుక్రతు। వాదరమునఁ జేసె నాతఁడతినిష్ఠితుఁడై॥ ౨౦.

శా॥ ఆజన్మంబున ద్వాదశాబ్దములు నాజ్యంబేకధారంగుణ।
భ్రాజిష్ణుండు నృపాలశేఖరుఁడు వ్రేల్వం దాననానాటికిం।
దేజంబంతయుఁ దప్పి కీలలమహాదీప్తుల్ వడిన్మాసియా।
జేజేల్ జింతిలరోగపీడితుఁడనై నేమంబు లేకొక్కెడన్॥ ౨౧.

చ॥ కమలజుపాలికేగి యధికంబగు దీనతతోడ నీసమ।
స్తము వినిపింప నాతఁడును స్వాంతమునం దలపోసి యొండుపా।
యము వచియించె దక్ష వినుమా హవ్యవహా సురరాజపాలితం।
బమితసరోరుహాస్పదజలాశయరాజివిరాజమానమై॥ ౨౨.

క॥ కననింపగు ఖాండవమను । వనముమృతముగల్గుకతన వదలక కద్రూ।
తనయేశరక్షితంబై । తనరెడు పుష్పఫలరుచిరధరణీజంబై॥ ౨౩.

క॥ దానిభుజింపఁగనీకీ । గ్లానిశమించునని హేమగర్భుఁడు వలుకన్।
నేనావనరాజముఁ దో । డ్తోనధికజ్వాలజాలదుస్సహరుచినై॥ ౨౪.

సీ॥ తద్దయుఁభుజియింపఁబరికొనునంత నేపటుతరగర్జి తార్భటిసెలఁగ।
మామకోల్కాద్యుతిమరపించి మెఱసెడుమించుదీవలుచాలమించుచుండ।
మఱికీలజాలంబుమడియింపఁజాలిన కీలాలవర్షంబుగీల్కొనంగ।
కొరకొరచేసీసగుళికవేసినభంగిఁగరకరాజియుభూమిఁగప్పికొనఁగ।
వింతగనిరంతరధ్వాంతమంతకంత । కంతమింతయులేకరోదోంతరంబుఁ।
బంతమునగ్రమ్మియలశచీకాంతుఁడంపి । నట్టిజలదంబులతివృష్టిముట్టడించె॥ ౨౫.

క॥ ఆవృష్టిశమితతేజుఁడ । నైవెండియుబాష్పపూరితాస్యుఁడనగుచుం।
గావుమనుచునావిధితో । నావిధిఁదెల్పంగనాతఁడబ్బురపడుచున్॥ ౨౬.

మ॥ నరనారాయణులిర్వురుంజగములన్రక్షింపఁగాఁగోరియుఁ।
ధరపైనిద్ధరణాతికోవిదులుసంతప్తావనాదిక్రియా।
పరులుంబుట్టిరియింద్రనందనసుతులై వారింద్వదీయాధికా।
తురభావంబెఱిఁగించివేఁడుకొనినందోడ్డాడురన్నవ్వడిన్॥ ౨౭.

వ॥ తద్వాక్యంబులకలరి మిమ్ముంబ్రార్థింపనరుదెంచితినని వారలముఖచిహ్నమ్ములచే సాహా
య్యచికీర్షుత్వంబునెంచిస్మరణమాత్రంబునవరుణునిరావించి యవ్వైశ్వానరుండునరున
కక్షయతూణీరయుగళంబునభేద్యకవచంబునుగాండీవనామకశరాసనంబు నతిధవళో
త్తమసైంధవంబులం బూన్చినదివ్యరథంబును మఱియుఁగృష్ణదేవునకు సుదర్శనంబను
చక్రంబునిప్పించి తత్తత్సామర్థ్యంబులువేర్వేఱవక్కాణించెం దదనంతరంబ. ౨౮.

మ॥ పటునిస్త్రింశనిషంగకంకటధనుర్బాణాదికోపేతులై।
దిటమొప్పన్సురరాజనందనుఁడునద్దేవుండుసోత్సాహులు।
త్కటమోదంబుననైరివారికిమహోద్దామప్రతాపాఢ్యుఁడై।
నిటలాక్షుండెదిరించినందురమునన్నిల్వంపఁగానిత్తురే॥ ౨౯.

క॥ వెన్నునకునన్నగాఁడో । యన్నరునకుఁబండ్రిగాఁడొయగవైరిభళీ।
సన్నాహించిరిపోరఁగ । నెన్నరుబంధువులనన్యహితకారులిలన్॥ ౩౦.

చ॥ కమలహితాత్మజన్వ్వడిచికంజదళాక్షుఁడువచ్చునంతనే।
కమలకలంబధారియునగాఢతమంబగువానిమానసం।
బమితశరంబులంగలఁచెనైననునంతశయానుఁడత్తఱిన్।
సముచితభంగిదానడువసాగెనుధైర్యముకల్మినెంతయున్॥ ౩౧.

సీ॥ చిల్కపల్కులుకల్కిపల్కులతోననివినిస్మరహాయహేషయఁగూటరసితలఁకు।
నంబుజాతముచెలియాననంబనిమాచికామప్రదరవాటమోముపంచు।

విరులింతిమేననివేడ్కముట్టఁగఁబోయికంతుసింగిణివాటఁగరముమలఁపు।
అళులుగోమలికన్నులనినుతింపఁగఁబోయితోఁగవిల్లుగుణమాటదూఱఁబల్కు।
సుందరీమణిదనముందుఁజూచినట్లు । యదరిపడినూర్పునిగిడించునకటయనుచు।
బలభిదాత్మజునకునిదితెలియకున్న । వితతరథచక్రరవముండుకతనఁగాక। 3౨.

చ॥ మలయమరుత్సుతోఁకునకుమాటికిమాటికిజల్దరించుచోఁ।
బులకమిషంబుచేతవిరిములుల్కులపోటరిచిచ్చుచిత్తమం।
దలవడుచుండిపయ్యెరసహాయుఁడుగల్గుటచేతధూమముల్।
వెలికమరంగఁబోవిడెచెఫికరవ్వత్తిగఁబ్రజ్వలించునో॥ 33.

శా॥ ఇట్లామాధవుఁడంతికంతకుమదిన్ స్త్రైణ్యపంచాస్త్రుఁడై।
ల్కట్లన్నావశచిత్తుఁడౌచునదలంగాఖాండవారణ్యపుం।
బట్లం డాసిరయంతలోఁగలమరుత్వోత్సంభవుండగ్నితో।
నిట్లాడెందనచేతవానికనఁబెల్లందగంజూపుచున్॥ 3౪.

ఉ॥ ఈవివిధావనీరుహములీపరఫుల్లసుమప్రపంచసం।
భావితగుచ్ఛనీవిసరభాసురదేశములీనికుంజపుం।
జావిదితార్కమాంశుకుముదాకరముల్లననీరజంబులుం।
బావకనీవమేయరుచిభాసితకీలలచేభుజింపుమా॥ 3౫

పంచచామరము॥ అనన్ధనంజయుండువేగహర్షతాంతరంగుఁడై।
వనంబనంతకీలజాలవర్ధితాత్ముఁడైతినం।
జనన్ధనంజయుండునాత్తశస్త్రుఁడౌచుబావకా।
వనంబనంతుతోనొనర్చివమ్ముగానిశక్తిచేన్॥ 3౬.

సీ॥ కడలేనిమిణుఁగురుగములుబల్విడిరేగిచమరీమృగఁబులసోఁడంపఁ।
బటునైరొగయుఘూమపటలిగన్నులఁగిమ్మిమ్మగపక్షికులములబెగడుపఱుప।
మేఘమండలమునుమించివెగ్గడుశిఖల్పుష్పఫలావళిఁబొలియఁజేయఁ।
బెల్లుగాభుగులుభుగుల్లనబలుసెకల్పంకజాకరములనింకఁజేయఁ।
బటపటధ్వనితోవృక్షపటలిఁద్రెళ్ల । కావుకావనిజంతుసంఘంబులడల।
మిన్నుమన్నునుదానయైయున్నయట్టి । గాడ్పునేస్తుండువనమెల్లఁగాల్చెతతిని॥ 3౭.

క॥ పాండవయాదవవరులా । దండనగాండీవచక్రధరులౌచుమహా।
గ్గండతతోనిరువంకల । నుండిరిసముదీర్ణభండనోత్సాహమునన్॥ 3౮.

ఉ॥ అంతటఁగాంచిసీకితవియచ్చరులెల్లఁబులోమనందనా।
కాంతునకివ్విధంబునెఱుఁగింబలుకన్నవినియక్షికిన్నరా।

నంతచరాళిఁగొల్వఁగననంతమొనర్చెడుహవ్యవాహనున్।
వంతలఁబెట్టఁగాఁడలఁచివచ్చెమహాగ్రహచోదితాత్ముఁడై॥ ౩౯.

గీ॥ వచ్చికులిశాయుధుఁడువారవాహములకు । మీఱలతిసాంద్రతరజలాసారములను।
గురిసెదుస్సహతరశిఖాఘోరుఁడైన । యగ్నిదర్పంబడంపుఁడంచానతిచ్చె॥ ౪౦.

ఉ॥ పుష్కరవాహవాహములుబోరనభూమిసుస్పృష్టనింపఁగా।
శుష్కరసంబులై తునియఁజోద్యముగావిజయుండవారితా।
రుష్కరశస్త్రముల్జానిపత్రుంచెఁబయఃకణమంటకుండఁగా।
దుష్కరబాణపంజరముదోర్ఘలలీలనొనర్చెనయ్యెడన్॥ ౪౧.

క॥ ఈపగిదినద్భుతాకృతిఁ । జూపట్టినవీరునెందుఁజూచితిమేమున్।
బాపురెయనిసంతుష్టుం । డైపుత్రునిశక్తిఁగాంచునఖిలాపమునన్॥ ౪౨.

గీ॥ ఒనరఁగబిడౌజుఁడతినిబిడౌజుఁడయ్యె । సిద్ధులెల్లనుసాధనసిద్ధులైరి।
సాధ్యులెల్లనుకపుఁజసాధ్యులైరి । యమరులెల్లనుసన్నద్ధసమరులైరి॥ ౪౩.

వ॥ ఇట్లు దూరంబునకెదురేఁగి నుద్దేశించి పురందరుఁడు నిరంతర శరపరంపరలు నరునిపైఁ గురియ నవి దుత్తునియలుగా మొత్తుచు నతనికన్నులగణింప నుత్సాహంబునుం బోలె వేయుబాణంబులు వల్వడిఁ నేయ నవి లెక్కసేయక పుంఖానుపుంఖంబుగా జలదకంఖాణుండు సంఖ్యశరంబులు గురిపించె నర్జునుండను వర్షించుసందోహంబునలన మహా మహీధరంబువాడిక్క వానినలనం జలింపక మర్మవేధనంబులగు సాధనంబులచే బాధించుచు నిట్లన్యోన్యస్పర్ధంబొరుదియుక పోరుచుండ నమరయక్షసిద్ధసాధ్యగణమ్ము లొక్కుమ్మడి మిక్కుటమ్ముగా బహుశిలీముఖ శిలాముఖసాధనంబులచే హుతవహునిపైఁగదియ నవ్వాసుదేవుండు నతిభీకరంబును ఘనతరతిరస్కరణ నరప్రభ నిర్వక్రంబునగు చక్రంబుచే వారించుచు వారి నవారితశరాసారంబులచే నొంచుచు నిట్లు భూనభోంతరాళంబు బోరుకోల్పం బోరుచుండిరా సమయంబున నాకాశవాణి యిట్లనియె నో పాకశాసనా! లోకావనార్థం బీలోకంబున నరనారాయణు లీ యిర్వురయాకృతిం జనించిరి; వీరితోఁ గయ్యంబు నమర్ద్విజయుంచుట నీకు దుర్లభంబుగావున నీవీయాలంబున లోలుండవుగాక యుద్ధాగుమనిన విని సురగణపరివృతుండై దివంబునకరిగ నిట నశ్వసనుండు నంబెల్ల నుపయోగించి పరితుష్టుండై వాసవి వాసుదేవుల కాశీర్వదించి యదృశ్యుం డనియెం దదనంతరంబ. ౪౪.

క॥ చక్రియుశక్రజుఁడునుని । ర్వక్రపరాక్రమముమీఱివనమునలునకీ।
ప్రక్రీయనిడుబగుగ్గ । క్ష్వాకుమునదేరల్లిగాహాదభూమిన్। ౪౫.

క॥ తాసహచరుఁడై కృష్ణుఁడు । వాసవునిజయింపఁజేసి వాసవిచేతన్ ।
మోసంబుల్లేకభుజగ । ద్వాసునితోఁ బాటుగల్గువారికిఁగలవే॥ ౪౬.

చ॥ విజయసమేతుఁడై యనలు(బ్రీతునిఁజేయఁగశౌరితానగా ।
ధ్విజయజమానమాసవనదేశముమున్న వనంబొనర్చ్చన ।
ద్విజయసమేతుఁడై యనలు(బ్రీతునిఁజేయఁగశౌరితానగా ।
ధ్విజయజమానమాసవనదేశము నేడవనంబొనర్చ్చఁగా॥ ౪౭.

మ॥ అటమాఱుండిదివేళగాఁదలఁచి పత్న్యాళీఘసంస్థాయియై ।
పటుసౌందర్యవయోవిలాసమునమత్పత్ని(బ్రతింగల్చెనీ ।
చటులాక్షీమణిగర్వమార్పకిఫుడే సైరింతునేయంచును ।
త్ర్కటకోపంబునఁజూతబాణహతిచేఁ గాళిందినేచెంగడున్ । ౪౮.

క॥ శంకరుకనుసెగచేవిూ । నాంకుండిరురూపులొందునఁగనటంచుం ।
బొంకిరిగాకటకృష్ణుం । బంకజముఖినిచట నేటులబాధయొనర్చెన్ । ౪౯.

సీ॥ చెలులతోఁ బల్కదు చెలఁగియాడదు బాలమాటకైనను మాఱుమాటయుడుదు ।
చిల్కకుఁబద్యముల్ జెప్పుచుండదు లేమ వేమఱుశుకమన్న వినుకుచుండదు ।
నంచలననయంబు బెంచుచుండదు బోటిడాసినిల్చినచడిజేసికొట్టు ।
నలుజోంపంబులనలరించుగబ్బితడాఫునఁనుంచినఁ గోపగించు ।
బాలనననేలమఱుబాణపంచకంబు । హృదయమగలించునొకటొండుముదిహరించు ।
నొకటివిగ్రొత్తగపదనిడునొకటివిహ్వాదియు । మదుఁకుఁదొలిగతినొకటి చేఁచుసంగమెల్ల॥

చ॥ మలయమరున్మఖానిలమువాటికిఁజొన్పుచుభామచిత్తమున్ ।
గొలిమినిదాపవహ్నియొనగూర్చియురంబనుమూషలోమరుం ।
డలికులవేణిగుబ్బలను హైమఘటుల్లరఁగించుచుండఁగా ।
జిలజిలగారునన్(శ్రమలసేదన నాఁగనుగానిల్చెనే । ౫౦.

శా॥ నిట్టూర్పుల్నిగుడించుఁ దామనిమువాన్నిందించుఁ గృష్ణాయనుం ।
దిట్టుంగోకిలకీరషట్పదములన్నీశాయోగాధ్వనిఁ ।
కొట్టీడుంగలుసంముఁజింతిలునునన్నిందీవరాక్షిండుచే ।
పట్టన్నంతోసమందియుంటిపిధయోస్వాంజాలఁడాహాయనున్ ॥ ౫౨.

శా॥ మాఱుండాకఁడుమున్నెయందుమధుసంహర్తృచుబసిద్ధించెనా ।
షైగా తింపరసంగతింజసెనాస్థైసోకుడుమ్మంతలోఁ ।
జేరంగానమహోగ్రశిక్షకియునంజింతింపఁజేంసేరతి ।
స్వాగాసక్తిమేనెఱుంగఁజేసఁజేసఁగొంకనేసాస్వలన్ ॥ ౫౩.

సీ॥ వదలకయారాజవరుఁడుపండ్రెండేడులేకరీతిఁగజన్నమేలచేసెఁ।
జేయుఁగాకేమియాశిఖితేజమెల్లనుదూలిమహావ్యాధిరోలవచ్చె।
వచ్చుఁగాకేమియావహ్నిఫల్గునగరుడాంకులనేలసాహాయ్యమడిగె।
నడిగెనమ్రతాననుడుగకతోడుపాటొనరించుటకువెంటజనిరిదేల।
తానొకటిదల్పదైవంబుదలఁచెనొకటి । యనెడుమాటకుదృష్టాంతమయ్యెనేఁడు।
పూలవిల్తుఁడుక్రూరుఁడైజాలిఁదల్ప । డెందుడాగుదువానికైయేమిసేతు॥ ౫౪.
క॥ తోడిచెలులెంతెనగుదురొ । వేడివెలుఁగిట్టివార్తవినియేమనురో।
యాడికలుజేసికంతుం । డోడకుమనఁడాయెవానిరోయిడలెటునిలుచున్॥ ౫౫.
ఉ॥ అక్కటచంద్రుఁడెంతమలినాత్ముఁడొ దేవతలారకావరే।
మ్రొక్కెదమీకుదోషియనిరోయకవీనిసమస్తదేహముల్।
ముక్కలుజేసివాచవిగభూరిబుభుక్షశమించునట్లుగా।
మెక్కుడియుత్పలప్రియునిమీఱఁగనిత్తురెలోకరక్షకుల్॥ ౫౬.
క॥ ఈపవనములయంబునఁ । బాపగములుమెసవకేలవదలెనొయకటా।
పాపీచిరాయువనుపలు । కీపట్లన్సిద్ధమయ్యెనేమనవచ్చున్॥ ౫౭.
వ॥ అనిచింతించునెడ. ౫౮.
క॥ అచ్చెలినెచ్చెలిహెచ్చగు । వెచ్చనిపచ్చవిలుచిచ్చువేడిమినలికిం।
బుచ్చుటకుమచ్చెకంటికి । మచ్చికదరిఁజొచ్చిగూఢమతివాక్రుచ్చెన్॥ ౫౯.
సీ॥ వినతాత్మజనతాస్థిగనకుంటివేమాటికదరుచునూర్పునించెదవిదేల।
గోపరత్నస్ఫూర్తిఁగొంచెమైయుండెనేపల్లవాధరితల్లడిల్లనేల।
కనుమానస్తుత్యఘనకాయమానముల్గనకుంటివేవిన్నదనమిదేల।
కనకాంబరాధిక్యమునుజెందకుంటివేతోడిచేడెలతోడనాడవేల।
తనువతనుతాపమునఁగాఁ చెడుగనెచాల । చిన్నికన్నెకుబలుమరుచింతమేల।
పొలతులనయంబుబనలింపవలదుబాల । పొగులనీకేలయంగింబుపొలుపమూల। ౬౦.
వ॥ అని మఱియు. ౬౧.
సీ॥ నగధారితనకునుమగఁడయ్యెననుగర్వమునమనతోఁబల్కదనియెనొకతె।
నల్లనిమైగవినాతిభీతిలెనేమొయరసికట్టరెరక్షయనియెనొకతె।
తనకైతపంబొనర్చినబాలనిటడించిచనదగునేవానికనియెనొకతె।
చెలులతోమనసిచ్చిపలుకదేగతిసల్పహరితోడసరసోక్తులనియెనొకతె।
కాంతనాతోడఁజెప్పమేకాంతముగను । నగచుకారణమనెనొక్కవగలచేడె।
యేలసయ్యాటమాడెదరింతులార । యనియొకతెనవ్వెనంతటనినసుతయును। ౬౨.

గీ॥ చేల నైవాపు నే నెంతొ పిలుచ నైతి । మొక్కెదను తాళఁగదె యమ్మ కొక్కులార।
ప్రాణసఖులను గొంటిని గారాలార । మేలువా డెదరదిమిడి మేలమయ్యె॥ ౬౩.

శా॥ నాయంబుజాలును నాయన్యలారి విసరేజాగ్లనామీరుమీ।
తీరోక్తుల్విను వారి కెవ్వరు నిటన్నారోర్చుఁ డీయేనుబ।
గోలల్లాఁగుదు వాని కేల్పులం బుమీకుస్మ్యుల్కొనతి స్వగు।
గ్రోలంబాదులకిఁ త్రికంటిని యిమాంవృత్నింబు మన్మూర్ఛలేక॥ ౬౪.

చ॥ భుజవిజితాబ్జకాండ యుతుముష్ఠిరమూముసనంపవానచే।
బుజునిజగాత్రముల్లనిసహాన్ప్రగుమూర్ఛ నురంగియుండఁగా।
గజిబిజివాం గదొఁగఁగజగాఙమునలెల్లను డాయుఁబోయికా।
మజగజగాఁ బెలుంగి సుపుజంచితశైత్యమ్ముముహూమాచార్త్ర॥ ౬౫.

సీ॥ పన్నిగఁజిత్తెక్కనుపా సుపసుక్కుతా వేఁగాఁ వనారిలంబొప్పకరణిదోఁప।
మాలమరుజంగలఁ దనుగల వేణిదొలుకఁ గుమకు బొంతహాతిమాన్నమండినంగఁ।
పప్పుంగాక్కు నేగి నై్యఁబుజ కొక్కదుఘపోం బగాయఁదోఁడఁగినరొన్న కనవమనఁగ।
సునసార కొముకఁగులనికప్ప పఁ జొల్లెన నంగ భూతాభీతిహారిం ముభూతియనఁగ।
మోనిస్తూపవ్యధిగ సనవాన కొముంగు । నసుపులఁచికన్న నగమోదప్పలయ్యెఁ జెలికి।
శుతిపశ్రమాపు పసిప న్నెహితులనుగ్రపు । గర్లిసిక్షింతవానుచింతగాదునింత॥ ౬౬.

ఉ॥ పల్లవకోమ్యనైనెసనాసప హింపకపన్నకింమును।
పల్లవపాణిపన్నుగపసప్పుగ గంధము పిల్లులేశలే।
శ్రోల్లనవాసపయ్యను బయోజులుం దాఁకగంగ బిందుభా।
వన్నలనీతా యున్న తొన్నకలుతోం యలున నంగ మనూసా యక్క తిక॥ ౬౭.

శా॥ కస్తూరీతిలకం బులేఁ బసుటవేఁగాంతాంబలంటుసలిక।
వి స్పష్టస్థితిఁ జెందఁదను కిలలనాభికాంత్యాశం బొందప్ప।
ప్రాస్తోకాక్షకపస్తృయిట్టిదనియమ్యద్దన్నానస్త్రిచే।
శస్తం బైనముష్టిరసం గుసుమునశ్చాపుండు లేపం బెనాక॥ ౬౮.

వ॥ ఇట్లివిగపాన్నన నురంగి కొఱంతఁగాని మనోముల్కులచేఁ బురపరింబొమ్మచు నిరంతర తాపంబున మోనెఱుంగక కొంపడెవునకుం దలిసి శయ్యాతలంబునఁ గూర్చుండి యంత గతంబున. ౬౯.

శా॥ శ్రీవత్సుం డునిశాధనాధముఖపి స్నిగ్ధ ప్రభా సాంద్రన।
డావిర్భూతశుచంగ యుండును డాయుండు బాచింగా కయా।

శ్రీసత్సుండునిశాధినాధముఖివి స్త్రీర్నప్రభావార్ధినీ।
డావిర్భూతతురంగముండునను బాయుంజూడఁడాహాయనన్॥ ౭౦.
ఉ॥ పోటరనంబుగర్వమునఁబొంగెడుకృష్ణునితోడుగల్గినన్।
మీకెడనిట్లుతాననసమిద్ధనుధున్వనిసింజినీగుణం।
చేటికివేగిరంబనుచునిక్షుశరాసునిధిక్కరించెనాఁ।
గాటుకకంటినీగుస్వనఖంబులచేఁబలుమాఱుఁజిమ్ముచున్॥ ౭౧.
ఉ॥ తొయ్యలిమానికంబపుడుతుంగకుచంబులనుబ్బుస్వేదముం।
బయ్యెదచీరచెంగుదనపాణితలంబునఁబట్టివీచుచుం।
దియ్యనివిల్లుదాల్పుదొరదేటులకూటవులన్నశాంకునిం।
బయ్యెరనోటులేకబహుభంగులదూఱులువల్కెనీగతిన్॥ ౭౨.
క॥ మన్మథనాయమెనీకెంబు । మన్మథనముసేయ నాకుమారుఁడనను చున్।
మన్మనమునఁ నెంచితిధీ । మన్మనమున నెంచ నాకుమారుఁడవైతే॥ ౭౩.
ఉ॥ సింగిణివిల్లుసజ్యముగఁజేసివిపాక్షముగ్లైనవాడితూ।
పుంగములేయఁగాదిననుబూములుకుల్విరదేనెబూసియో।
యంగజతుంటవింటగుదియానికడంకనడంపనేటికిం।
బంగరుసంకవేసెనుభాతిగనుండెనుప్రోడవెంతకున్। ౭౪.
చ॥ అరయఁగనీవుడీవునసమాంబరులౌదురుగానవేగనీ।
యురుతరబాణలాఘవముప్రగునిప్పెఁప్రకటింపకిప్పుడో।
సరసిజబాణనన్ను బలసారెకునేఁపఁగనీకుఁబాడియే।
పరిణయమున్నివాదమునుభాసిలుఁదుఃఖ్యలకంచెఱుంగవే॥ ౭౫
ఉ॥ భావభవాంభవజ్ఞనకుభావమునందలపోసినంతనే।
కేవలదుష్టచిత్తులకుఁగిల్బిసమాఱుఁద్వేషప్రగజాండువే।
దావిరతాంతిపూర్వవదనార్జునతుష్టుఁడునారలిగ్వగన్।
స్త్రీవధదోషమూలమునిచెప్పరొచెప్పినసద్దసేయవో॥ ౭౬.
ఉ॥ కాయపులేమికిన్ మదినగంబడితాపులనాదుప్రాణముల్।
మైయడలించినేరుపునమామకదేహముఁజేరనిట్లుగాఁ।
జేయుచునుంటివేమొుఁరసీగుహనాయకయెట్టులొప్పనీ।
కీయెలనాగరూపమువహింపుఁపురుషులెంచనన్నిటన్॥ ౭౭.
శా॥ తారానాథసుధారసాచ్ఛరుచిమాప్రగాహిద్యైయుంటచే।
నారాహుగ్రహమింతులంగలఁచునీయంగంబుచేదంచును।

ద్గారంచుంబులు వెక్కసంబుగ సుధంగైకొన్న యాదిత్యులే।
తీరొప్పన్ నగటింతిగాన కథనద్దహంబు భక్షింతురో॥ ౬౮.

వ॥ అనఘ సలిలౌఘంబులనంతతమంబను వార్త తేల్చుటం।
ఒగణిసమాహ్వయంబిడిన ధాత సదర్థవిచారశాలియౌ।
దురవధి కాపదబ్ధిఁ బడఁద్రోసెడు నీకు దుష్పాభిధానమే।
వెరవునఁ జేసె నాతఁడు వివేకవిహీనుఁడు కొన్నివేళలన్॥ ౬౯.

గీ॥ బాల్యమునఁ గల్గినట్టి కౌటిల్యమెడసె। నతిసువృత్తతఁ గల్గెనంచజ్ఞవర।
విట్టపీఁగకు సఖుల నుప్పొంచు కతనఁ। గల్గుసంకంబు నెమ్మేనఁ గ్రమ్మె నిపుడు॥ ౭౦.

ఉ॥ మజ్జనకుండు నిన్నుఁ బ్రతిమాసము సీవయుకరాశిఁ జొన్పుచుం।
బజ్జకుఁ జేర్చి యాత్మ సనువర్తతుఁ జేసెడి మేలెఱుంగవో।
సజ్జనతాపహారసనుసంధియు మింతయు లేక గ్రాగవెద।
యొజ్జలు చేగెఁ గాడఁ బుసహోమున కోంకవిఁ కేవి సేయవు॥ ౭౧.

ఉ॥ తూకొఘునందు నెల్లపుడు నోఁ మటు గిప్పతి శిష్యులౌట చే।
నాగమురోంగా రక్షసుల కౌటను ముల్ గడ నీవు నాసునా।
సీకుమునీవు గల్గరగఁ జేయుట కక్కసపుల్లనద్బులా।
హోరయుతిండు నీకునబలాఢ్యత దప్పనుగా దపంద్రుమా॥ ౭౨

వ॥ మఱియును నప్పాపులగంధవతీకూలముననుద్దేశించి యిట్లనియె. ౭౩.

గీ॥ వహ్నియొక గేహదాహమ్ముఁ జేయుఁ గుచుఁ। దాఁకునట్టి నారిజనుఁ గాల్చుఁ।
గాంచనపుదేహనము గాల్చుమనుంటచే। నళిద్వ గేహదాహ్యమైతివేము॥ ౭౪.

ఉ॥ తుఙ్నైనను నేనిపనిఁ గోఁ నక యుండఁగ నీడమాతల।
ధ్రువుఁగ స్నగా పపవ శేఁటియ దేటివానాటన్న త్రియో।
తన్ముంనపువ్రాగ్గఁ పుగ దాహజీకన్నులఁ జూచిన ట్రియో।
కొమ్మల నెనఁబట్టిర గసకుంభముతో విహరింతు వేకదా॥ ౭౫.

క॥ పవనమునీవిఁ వసారోమ। పవనంగొనననున్న నారి బాధించినచో।
నవిగత జీవనమౌచుంర। టవిషక్రిమిగీతిననఁ మనామాదిఁదోఁచెన్॥ ౭౬.

ఉ॥ నాతమునన్ను నిల్లపెను గాముల పాలుగఁ జేయఁబోకుమీ।
భాతిగనైళమీవు పెనుఁబాపుల పాలుగఁ గాక పోదువే।
నాటినినుల్లఁ బెట్టెఁగనఁ ద్యుమునివిఁటనుల్లఁ బొందుదీ।
భూతములెల్ల సాక్షులిది పొల్లఁగఁ బోవదు సమ్ము చెప్పితిన్॥ ౭౭

సీ॥ బహువర్ణసంకరాభాసంబె యుంగాక తేకేక వేసెదవని నేకిశేకి।
జాతికెల్లను వెలిసమసూచకంబుగ వేయుగిరపాటిదినీకుడగు నెహంస।
రక్తముఖాస్వాంబురంబుల కెంపుగ వేపెలడు వేలగయ్యాళించిల్ల।
పంచమ రాగంబు నాటిల్ల కెంపుగ వేకి స్నేహ సెదేఘన పికము।
పంచమునుతుపుకాలయె స్తనిగమయునం। గాలగదలింపలేవు కెగంటవేమ।
వంచికొనియె పవోక మాటవలన సూపి। మూతుగదపక్షిజాతితో మొనయు కేల॥ ౧౮

వ॥ అనియిట్లుపలుక విన్న చిన్నకన్నె గాదిలి నెలంతుక యిట్లనియె ౧౯.

చ॥ సరసిజగంధిగోయుచ సుశైలసమీపశిలాశిలంబునన్।
ఖరకరచిన్నెంపనయుపుంగవ బాపములాడునంతటా।
స్వరపరిపూర్ణ నేనిపాక్షోనవహిన్నక సంబొక్షోయనం।
బరగుమువేగనునకు గనుపకన్న వేగకు వేగవేగవే। ౨౦

శా॥ సంకేశా సగ్నినమారాజకరాపుణ్ణతంబుంబెకిక్రీ।
సంకల్పస్వనసంగమ పుష్పసమన్ సరిగంపకిక్రగా
దంకన్నిప్పకె వేగరపుమముజేవల్లె పేసా క్షోయనం।
బొంకంబొప్పగ నామ హపరమల్ మోసెంబెంపనా। ౨౧

శా॥ మెప్పద్బాసునివాక్షైకెపుపకిత్తో తెలుపా తల్ దిశా।
సర్వోపాళికోలంకుపల్లెముల్ సంధించి నాళీదెశం।
బ్రోద్యత్కాంతి వెలుంగ జేసినసుధా మోగ్రాదిదీపంబులా।
సర్వోవిస్ఫురత్కాంప్రమార్గపచలత్సారంగి ముప్పస్థముల్॥ ౨౨.

సీ॥ ఇటునిటుచలి దప్పదటదాకి గాత్రకోంతిలపొమదాలిపునిళీమదని।
పఖుని రాకపుదలానాలదెందుటదేసెపి భువిరాకపుదాలవేడు మండ।
నటమపుసూడనుండిర్లు సూకేకద్రమగుడినమ్ము మమార్గమధ్యమందు।
వనదాహ చిత్రముల్పానితో నొండోను జేస్వకోం మహమ రదెదె వచ్చ।
మయుడనెపు ద్రోవ్యపశ్వక గ్రయమునుపకుడ। బావకధియంబపెంచినపాపలనద।
జాలముపమందియతిచిత్రిశషయొకండు। ధర్మసూనుకదనుసుధర్మ బోలె॥ ౨౩.

శా॥ దాసంగా దనుయోధనుం డహంబ్భూపాహానాని వేకంపం।
బోనా ద్రౌపదిన వ్వెంమసగ్గలో నట్టంబాలూడ్చింపగా।
హోనాదాయణపాహిమాపుశరనమున్నంతలోజేలపుల్।
శ్రీనాథుండిదెగోపి కానపసహాగత్వాపనాదంబునో కే। ౨౪.

గీ॥ శ్రీధవుఁడువచ్చునంతనచ్చెలియకపుడు । తోరఁగుకన్నీరుసంతోషతోయమయ్యె।
బాధయొనరించుమారుఁడుసాధువయ్యె । నంపగములైనవిరిములుక్కలింపులయ్యె॥ ౯౫.

ఉ॥ ద్విత్రదినంబులుండియటఁదీఱనిప్రేమముతోడనాపృథా।
పుత్రులఁగుంతివీడుకొనిముందటదారకుఁడుంచినట్టిస।
చ్చిత్రరథంబుఁబూవిలుతుచెండననొప్పెడునట్టియుష్ణరు।
క్పత్రికతోడనెక్కెఁదనప్రోలికినేగఁగఁగౌతుకంబునన్॥ ౯౬.

క॥ ఎన్నటికిమరలవీనిం । గన్నులఁగనుభాగ్యమందఁగల్గునొమనకుం।
గన్నారఁజూడరేయని । తన్నగరనివాసవతులుదనువీక్షింపన్॥ ౯౭.

ఉ॥ సాత్యకిమున్నుగాఁగసహజాతులువెంబడిఁగొల్చుచుండనా।
సత్యసమానరూపుఁడతిసాంద్రకుతూహలుఁడౌచుఁజెందనా।
దిత్యవరున్సహోదరవితీర్ణవిభాగముఁదానుగోరఁగాఁ।
బ్రత్యయమొప్పనిచ్చినద్యుభాగమనందగుద్వారకాపురిన్॥ ౯౮.

శా॥ అచ్చోసమ్మురవైరిసైనిజవరాంద్రందందలాజాక్షతల్।
హెచ్చామోదమునన్వసంతుషయిమల్లీచంపకాళుల్నభ।
స్వేచ్ఛంచత్సలతాంతహస్తములఁబుష్పశ్రీఁబలెంజల్లుచున్।
మెచ్చంబూనిరియవ్వధూవరులనిర్నిద్రప్రభంజొక్కమున్॥ ౯౯.

క॥ ఈమగనికినామగువయు । నామగువకునీమగండుననుగుణులైయా।
పూములుకులదొరయునురతి । కామినియుంబోలెఁజూడఁగానొప్పిరహా॥ ౧౦౦.

సీ॥ లలనయిచ్చెలిభుజాలతికరాజిల్లునే మాధవుండదివట్టిమనుపకున్న।
నెలతయీనెమ్మేనిమెఱుఁగుఁజెల్లునే కమలోదరునిచెంతఁగ్రాలకున్నఁ।
బడఁతియీసతినితంబంబుశోభిల్లునే భూమీధరాంకంబుబొందకున్న।
నువిదయీగుబ్బజక్కవలుజొప్పడియున్నె హరికరస్పర్శంబునందకున్న।
నిట్టిపురుషోత్తమునివేఱయింతినిట్టి । మగువతిలమానికముఁబేరమగనిఁగూర్చ।
నలువకుచితార్థసంఘటనాప్రసిద్ధి । యన్యదురవాప్యమైయెట్టులమరియుండు॥ ౧౦౧.

వ॥ ఆసమయంబున. ౧౦౨.

ఉ॥ ఆనకదుందుభిప్రముఖులాత్తకుతూహలులౌచునుండఁగా।
నానకదుందుభిధ్వనులునందితనృత్తకళల్మృదంగని।
స్వానముమాగధస్తుతులుచయ్యననెక్కమొగింజెలంగఁగా।
భూనభముల్మహానినదపూర్ణములైప్రతినాదమీయఁగాన్॥ ౧౦౩.

క॥ హాలితమ్ముండతికౌతుకా । హాలియైనవరత్నచిత్రహర్మ్యసమూహా।
జ్వాలభవనముఁజెందెనుభృ । త్యాలుమార్గముఁజూపసూర్యజోపేతుండై॥ ౧౦౪.

వ॥ అనంతరంబ వేల్పుశిల్పికి నెనయగు ననల్పశిల్పికళాకల్పులచేఁ గల్పితంబులై పొల్పొందు కల్పకుసుమతల్పంబులచే నొప్పుమేడలును, బన్నీటం గలయింపులిడి ముత్తియంపు ముగ్గులమరించి కనుపండువుసేయ శృంగారించిన శృంగాటకంబులును, గెందలిరులచే డెందంబుగందళింపంజేయుచు మిన్నందు పందిరులును, సౌధాంతరస్థాపిత మరకతస్తంభసచ్ఛాయంబులై యభేదబుద్ధి జనకంబులగు పచ్చతోరణంబులును, విమలతర వారిధారాపూరితోరుసీరజాలంకృత కనకభద్ర కుంభరాజి విరాజమాన వితర్దికాపరిశోభితంబులగు రథ్యలును, దన్నగరీమహిళాలలామంబు స్వకీయగోపురాగ్రసంకీలిత కనత్కనక కలశంబులును, గబ్బిగుబ్బలపై నొయ్యన నిడుకొనిన పయ్యెదయన నతివిశద నీరంధ్ర ధ్వజ పరంపరలమరిన రాజమార్గంబులును, మఱియు బహుచిత్రకళా విచిత్రిత సౌవర్ణ కుడ్య భాసమానంబులగు పేరోలగంబులును, గలుగనలంకరించి యొక్క శుభదినంబునఁ గార్తాంతిక వినిశ్చితంబై జామిత్రశుద్ధంబును గ్రూరగ్రహ వీక్షణాది రహితంబును శుభ మిత్రగ్రహ సంసేవితంబునగు నొక్కలగ్నంబున నాయిందువంశమండనుం డాసుందరాంగిం బెండ్లియాడం దలంచి యుండెనంత. ౧౦౫.

శా॥ నాకూతున్వసుదేవనందనుఁడుమానంబొప్పఁబెండ్లాడునేఁ।
డీకల్యాణముఁజూడరండనుచువార్ధీశాదులంబిల్వను।
త్నేకప్రక్రియనేగుదెంచెననఁగాఁజిత్రాంశుకోపేతుఁడై।
యాకంజేశ్వరుఁడస్తశైలశిఖరప్రాంతంబుఁజెందెన్వెసన్॥ ౧౦౬.

సీ॥ వరుణబహిర్ద్వారవాటికఁగట్టినతొగరారుచెంగల్వతోరణమన।
ద్విజకరవిక్షిప్తతీర్థవిఖండితమందేహదేహాస్త్రమయమనంగ।
బశ్చిమాశాసతీవరధరియించినచెలువొప్పునెఱ్ఱనిచీరయనఁగ।
నినువిడఁజాలకవెనువెంటనేతెంచుజలజాతసంతతిచ్ఛాయయనఁగ।
గంజసంజనితాండమన్గరిడిలోని । కాలమల్లునినెమ్మేనఁగ్రాలుశోణ।
మృత్తికాకృతివహియించిమెఱయుచున్న । సంజకెంజాయయపుడాకసమునఁబర్వె॥

ఉ॥ నీరజినుల్స్వకాంతుధరణిన్విడకుండుటకెల్లకాలమున్।
నీరజనీకమౌనటులనేరఁడుసేయఁగనబ్జసంభవుం।
డీరసహీనుతావుమనమీరసదీరహరింతమందునం।
భోరుహముల్ముడించెదమపొల్పునుదూలుటెఱుంగవక్కటా॥ ౧౦౭.

క॥ సరసిజినిసవతికూఁతురు । పరిణయమంచెఱిఁగిమోమువంపఁగఁగనుచుం।
బరిహాసించెంగుముదిని । పరహితములనూర్వ్వలేమిపరిహాస్యమెకా॥ ౧౦౯.

చ॥ ఇనుఁడుజగంబులేచుసుజనేతరులందనబంధనాలయం।
బునమునునిల్పియప్డుతనపుత్రికపెండిలియుత్సవంబుగా।
వునవిడిపించెనాసకలభూమియుఁదామయిపర్వఁగాఁటిరుల్।
జనులుశుభంబుఁదెల్పుటకుజల్లుకురంగమదంబుకైవడిన్॥ ౧౧౦.

క॥ యామవతియింద్రనీలకృ । తామలపాత్రమునసుంచెనచ్చపుఁదలఁబ్రాల్।
సోమకులతిలకుపెండ్లికి । నామెఱసెందారకాగణంబులుమింటన్॥ ౧౧౧.

గీ॥ పూవిలుతునన్నరాత్రితమోవికార । మణఁగుటకునైయొనర్చినయౌషధంపు।
ఘుటికవెన్నెలపుల్గులగోర్కెముద్ద । తోపలరాయఁడుతోలిమలఁదోఁచెనపుడు॥ ౧౧౨.

చ॥ సమయసమాఖ్యశిల్పిజలజప్రతియోగిసమాఖ్యహీరమున్।
సమమగుశింశుమారమనుచక్రమునందొనగూర్చిత్రిప్పఁద।
త్సముదితలేశసంఘములుతారకలైతనరారెనందుసూ।
త్రముఘుటీయింపఁజేసినసురంగముగాదెకురంగమండలన్॥ ౧౧౩.

వ॥ అప్పుడు. ౧౧౪.

క॥ కార్తాంతికులాసన్నము । హూర్తముఁదెల్పంగనువిదలురుశుభరవముల్।
నర్తనకళలుంజెలఁగవి । కర్తనుతనుజాతతోడఁగంజదళాక్షున్॥ ౧౧౫.

చ॥ పగడపుఁగంబముల్మెఱుఁగుపచ్చలమెట్లులుకెంపుదిన్నియల్।
జిగిదనరారుముత్తియపుచిక్కనిజాలరుబెంపుమీఱుమే।
ల్తగటుజరీమెఱుంగుపనిదట్టపుహొంబటుమేలుకట్టులున్।
నెగడుచతుష్కమందునొకనిద్దపుమేలిపసిండిగద్దెపై॥ ౧౧౬.

ఉ॥ దీవనమున్నుగానునిచితెల్లముగాయదునాథుఁజూడఁగా।
భావములంతలోఁగలఁతబారుటనోపటికంపుగోడలన్।
శ్రీవరుఁగాంచితన్నిజశరీరవినిశ్చయమూఢలౌటనూ।
తీవియబోండ్లువస్తువులఁదెచ్చునెపంబునజాగుసేయుచున్॥ ౧౧౭.

చ॥ ప్రకటపుతావినల్దెసలఁగ్రమ్మెడుసంపఁగినూనెచేతవృ।
త్తకుచయుగంబుతాండవవిధానముసల్పఁగఁగంకణధ్వనుల్।
తకుతకుతక్కుతక్కుటనితాళగతుల్ప్రకటింపుచుండఁగా।
ముకురసమాస్యయోర్తుయదుముఖ్యునకుందలయంటెవీకతోన్॥ ౧౧౮.

క॥ సంకుమదాగరుమృగమద । పంకశితాభ్రములఁగలపిఫాలమ్మునన్వే।
దాంకూరములాలయఁగనొక । పంకజముఖినలుగువెట్టెఁబద్మాక్షునకున్॥ ౧౧౯.

ఉ॥ కమ్మనితావిగ్గలమధుకల్కముచేఁదలజిడ్డువాపిరా।
రమ్మపసిండిగిండియలనచ్చపువెచ్చనితేటనీరుఁదే।
రమ్మయొకింతవెచ్చఁదనమారుపరమ్మయటంచుమేలుకే।
ల్బొమ్మలచాడ్పునన్జలకముందనరించిరికంసవైరికిన్॥ ౧౨౦.

సీ॥ తేటకూటువుతేటుమీటుపెన్నెఱిగుంపుమత్తకాశినితడియొత్తెనొకతె।
కాశికసాంబ్రాణికామిశ్రితంబుగాధూపంబునిడెనొక్కతోయజాస్య।
తనకొనగోళ్లమెల్లనఁజిక్కుసడలించిఘనవేణివేల్పుడియునిచెనొకతె।
శరదిందుభాసురక్షౌమయుగంబునుగట్టనిచ్చెనుగలకంఠియొకతె।
కమ్మకస్తురిథొకముద్దుగుమ్మతెచ్చి । తిలకమునువానినొసటిపైదిద్దెనపుడు।
కటకకేయూరకుండలాంగదకిరీట । హారములనుంచెనొక్కమయూరవేణి॥ ౧౨౧.

గీ॥ భామయొక్కతెవానినెమ్మోమునకును । దారికాధిపునకునెంతతారతమ్య।
మనియరయఁదెచ్చినట్టియుజ్జ్వలాదర్శ । నిగ్గుటద్దంబుముందటనిలిపెవేగ॥ ౧౨౨.

క॥ ఆదర్శతిమిరమూర్ధజుఁ । డాదర్శమునందుఁదనదునతులితరూపం।
బాదర్శించియమేయ । స్వాదరసతరంగితాత్మభరితుండయ్యెన్॥ ౧౨౩.

సీ॥ పైఁడలితలమిన్నకైదువుల్మంగళస్నానంబుసేయించిసరభసముగ।
జలతారుచుట్టుచెంగులరంగుమీఁఱడుడంబైనపట్టుపుట్టంబుఁగట్టి।
ఘుమ్మనిధూపగంధమ్ముజిమ్మెడువేణికొదంగిటెకులుగీలుకొల్పి।
యుదుటుగుబ్బలయుబ్బునొరసినపైఁటాణికంచెలముడిబిగియించికట్టి।
చెవులపైఁగల్వలించుకచెదరసోగ । కన్నుదోయికిఁగాటుకకలయదిద్ది।
యమలహారితాళధాతుభేదములచేత । నుదుటఁగళ్యాణతిలకంబుఁగుదురుపఱిచి॥ ౧౨౪.

శా॥ లాక్షారాగమలందిపాదయుగళిన్లౌహిత్యమేపారఁగా।
రక్షార్థంబునసవ్యహస్తమునదూర్వామాలికంగట్టిలో।
లాక్షీమమ్ముఁదలంచెదోతలఁచవోయామోహనాకారునిన్।
సాక్షాన్మన్మథమన్మథుంగలయుచోసత్యంబుగాఁదెల్పుమా॥ ౧౨౫.

క॥ నానలిననయనయించుక । నానందలవంచివినయనమ్రముయుఁబోలెం।
జేనున్నపుష్పగుచ్ఛము । లోనున్నరేణువులనులోలతనూఁదన్॥ ౧౨౬.

క॥ సకలస్త్రీపుంసజనా । ధికసౌందర్యాధికారదీపకములుమే।
ల్పికటపుపట్టాలనబా । సికములఁగట్టిరొగివారిశిరములయువతుల్॥ ౧౨౭.

చ॥ పటహమృదంగశంఖరవభాసురయౌవనవారకామినీ।
నటనకళాప్రపంచకలనాదలసన్మృదుగీతవిద్యలొ।
క్కటఁజెలఁగంగజన్నిదపుగట్టులుస్వస్తులువల్కుచుండఁగాఁ।
గుటిలకచాయదూద్వహులఁగుల్కుచుఁదెచ్చిరిభద్రవేదికిన్॥ ౧౨౮.

చ॥ అరుదుగిముస్నెవిష్ణుపదమాత్తకరావళినెల్లఁజొన్పిత।
త్కరపరిముక్తభూరిజలధారలచేఁగడఁగెన్ సమస్తభూ।
నరులకుఁదేటఁగానలమృణాళవతీప్రియుఁడాత్తరాగుఁడై।
తిరముగశౌరికవ్వరసతీతిలకంబునొసంగుశేర్పడన్॥ ౧౨౯.

ఉ॥ కొమ్మయనుంగుఁజేడియలుక్రొమ్ముడియించుకయోరసేయఁబూ।
టమ్ములఁబూనిజోదుగురియానిశరమ్ములుగుప్పగుప్పనన్।
రిమ్మగబోటికంఠమునని ల్పెనుమంగళసూత్రమాత్మలో।
బమ్మెరవ్రామచుంబికిలిబంతులనించుకయోరసేయుచున్॥ ౧౩౦.

క॥ సతిదోయిటఁబతిశిరమునఁ । బతిదోయిటసతిశిరంబుపైముత్తెపుఁబ్రాల్।
కుతుకంబుననునిచిరియపు । డతినలుపురుషులునుజూచియానందింపన్॥ ౧౩౧.

క॥ పాణిపుటికాశిరోరుహ । వేణీనేత్రగళకుచసువిస్రస్తములై।
యాణీల్ శుక్త్యబ్దాబ్జాహి । శ్రేణిర్ఝుషాబ్జకరిజనితరీతింగ్రాలెన్॥ ౧౩౨.

చ॥ తమపరిశుద్ధభావమునుదారసువృత్తతనెంచిలోనిరం।
భ్రమునదలపోయకెంతయుశిరంబునసెక్కియటుండిభ్రష్టభా।
వముగనియంతకంతకునుబైపయిఁబ్రాలితుదంబదాంబుజా।
గ్రములకుఁజేరముత్తెములుగారయిటుల్ భువినల్పలెన్నఁగన్॥ ౧౩౩.

శా॥ నాపాదంబుననున్నసెక్కశిలఁడిన్నన్ వేగరామామణీ।
రూపంబందెనునీవునట్లుపలముంద్రొక్కంగనేమానొకో।
యీపట్లంబరికింతమన్నగతినయ్యిందీవరాక్షుండుభా।
మాపాదంబుఁగరంబునంగొనిశిలస్పృట్టించెమోదించుచున్॥ ౧౩౪.

క॥ ఆహిమరుఙ్ముఖిచేతఁబు । రోహితకులశేఖరుండురోహితహయుపై।
స్వాహాయనిలాజాంజలి । యాహుతిసేయించిధూమమానంజేసెన్॥ ౧౩౫.

సీ॥ స్వర్భానుపరిముక్తచంద్రమండలమనఘూమముక్తంబయితోఁచెమోము।
యమునాధునీప్రవాహమునాఁబరంగుమగస్తూరితిలకంబుగరఁగిపాఱెఁ।
జంద్రకాంతస్రవజ్జలబిందువులమాడ్కిఁజెక్కుటద్దములతేఁజెమటపర్వ।
శుక్తిపుటాంతరమౌక్తికంబులక్రియనేత్రయుగ్మంబుననిండెజలము।

కర్ణపూరయవాంకూరగరిమకొంత । వేడిబ్రుంగెనుజెందొవల్ వాడుసూపె।
ఘ్రాణతర్పణమగుధూమరాజియచటి । జనులకామోదమొనరించెఘనతరముగ॥ ౧౩౬.

శా॥ గుర్వాజ్ఞాపితుఁడైశయాబ్జముననక్కొక్కస్తనిందార్క్ష్యగం।
ధర్మ్యందూనిప్రదక్షిణంబుసలుపందత్పృష్ఠతోయాతయై।
పర్వేందుప్రతిమాస్యభాసిలెమదేభానువ్రజత్పద్మినీ।
నిర్వాహ్యప్రభఁజూడఁగానమరిమందీభూతయానంబుతోన్॥ ౧౩౭.

సీ॥ అగ్నిప్రదక్షిణంబాచరించెడువేళగరితకుముంజేయిగగురుపొడిచెఁ।
గుండలమణిరుచుల్గండమండలిబర్వితళతళయనికొంతఁదాండవించె।
స్వకరాంగుళీబహుశఃప్రసారితమైనసన్నపయ్యెదకొంగుజారెకొంత।
నీటుగాఁగుచ్చెళ్లునిలిపికట్టినచీరనడలకుఁగొంతబంధములుచేసె।
నలువిలుకోఁడుప్రకటనఫలకములను । మువ్వలొసగూర్చివేసెడుముద్రికలనఁ।
బ్రతిపదక్షిప్తకింకిణీరవములులియ । నలరెలాక్షాక్తకుట్టిమమంఘ్రియుగము॥ ౧౩౮.

వ॥ ఇట్లవ్వధూవరు లగ్నిదేవునకుంబ్రదక్షిణించి భూదేవాశీర్వాదంబు లార్ద్రాక్షతారోపణ పూర్వకంబుగాఁగొని వారలకుంబ్రణమిల్లి దేవకీవసుదేవులకుమ్రొక్కి వారిదీవనలుఁబడసి యుండిరంతనవ్వసుదేవుండు. ౧౩౯.

శా॥ పాటీరప్రథమానసంకుమదపుష్పస్రక్సితాభ్రోల్లస।
ద్వటీసన్మృగనాభముల్ మరియునుర్వీసద్వధూటీమణీ।
ఘోటీహాటకకోటికుంజరపటీగోరత్నభూషావళీ।
పేటీదాసశతంబులిచ్చెనుధరాబృందారకశ్రేణికిన్॥ ౧౪౦.

ఉ॥ మచ్చికతోడనిడ్డపరమాన్నముఘుమ్మనితావిగ్రమ్ముమే।
ల్పచ్చడులూరగాయఘృతపక్వమరీచఫలార్ద్రికాఢ్యమా।
పచ్చనికూరగుంపుపసిపప్పునుబూరెలుగారెలొబ్బటుల్।
వెచ్చనియోగిరంబునిడివిందొనరించెనుబాంధవాళికిన్॥ ౧౪౧.

సీ॥ సుప్తిజంతనిరూఢసూత్రానువాదాప్తినాగమాదేశాదులరయువారు।
నాగపున్నాగకర్ణాటాదిరాగముల్ మేళగించుచువీణమీటువారు।
శబ్దానుమానాదిసంగతిచేఁబదార్థనిరూపణంబునఁదనుపువారు।
శివశరాసనభంగసీతావివాహాదిసత్కథాబృందంబుజరుపువారు।
సంధివృత్తిరసాదులుచక్కఁబఱచి । రూపకవ్యంజకంబులఁజూపువారు।
వరుసఁబంచదినంబులుసరసగతుల । జరిపిరప్పంచమదినాంతసమయమందు॥ ౧౪౨.

సీ॥ పటికంపుగోడలపైఁజిల్గుఁవ్రాఁతలబంగరుపనిచేతరంగుమీఱి।
మరకతంబంతరాంతరమునఁదగురత్నకుట్టిమంబులచేతఁగొమరుమిగిలి।
మగఱాలదూలముల్ మాటిపైఁగూర్చినపచ్చలమిద్దచేఁబరపుమీఱి।
యింద్రాయుధమునైననించుకవెఱపించుద్వారబంధములచేఁదరుచుకెక్కి।
పులుగురాపచ్చగమిగూర్చికలువరాచ । ఱాలగండెలుపైమగఱాలగుబ్బ।
కాయలపరంజిగొళ్లెముల్గులుగువెడఁద । తలుపులహొరంగుబల్జిగిదనరిమఱియు॥ ౧౪౩.

సీ॥ నగిసీపనిపసిండినారసంబులుకెంపుబల్లలుగూర్చినపంజరములు।
పంజరంబులలోనఁబలుమాఱుమారునిగీతములాడెడుకీరములును।
గీరవాక్యములకుఁగేరివచ్చినవేల్పుకొమ్మలునాఁగెలుబొమ్మవరుస।
బొమ్మలనిల్వంగబుత్తడిగొలుసులఁగట్టినచెలరాలపట్టియలును।
తీరుగానిడ్డరతనంపుదీపములును । ద్వారనిక్షిప్తపన్నీరపూరితోరు।
కువలయోపేతసౌవర్ణకుంభములును । గలిగిభాసిలుకేళికాగారమందు॥ ౧౪౪.

చ॥ పవడపుఁగోళ్లఁగ్రొంబసిఁడిపట్టెలుపచ్చనిపట్టుదిండులుం।
దొవచెలివెల్గుమీఱువెలిదుప్పటిమెత్తనిక్రొత్తమెత్తలున్।
నవమదహంసతూలికయునాణెపుమేల్కమాలుపచ్చడాల్।
హవుసగుపట్టెమంచముననంగనలెల్లఁబ్రమోదమందుచున్॥ ౧౪౫.

గీ॥ ఆకుమడుపులునునుపచ్చిపోకలిడ్డ । పళ్లెరంబులునెఱిదావిఁజల్లునట్టి।
గందవొడిఁగప్పురంపుబాగాలుఁగమ్మ । కస్తురిజవాదిపువ్వులుఁగంధమునిచి॥ ౧౪౬.

గీ॥ పాయసాహారమిడివధూవరులనందుఁ । గూరుచుండంగఁబెట్టియకొమ్మలెల్ల।
మరలిరంతనెసామజమందయాన । చెలులవెంబడనేతేరఁదలఁచిడిగ్గ॥ ౧౪౭.

వ॥ అయ్యవసరంబునయ్యిందుముఖినెయ్యంపుఁదొయ్యలులొయ్యనఁజెయ్యివట్టియిట్లనిరి.

క॥ మాతోరాఁగాదుచెలీ । నీతోనిపుణాస్త్రీశాస్త్రీనిపుణతఁజూపం।
జేతోమోదమునందెడు । నీతోయదగాత్రుఁగూడియెనయుముసుఖముల్॥ ౧౪౮.

గీ॥ మరునిరూపునుమఱపించుమగనిఁగూడి । యసమవిషమశరసమరరసములోలి।
ననుభవించెడుభాగధేయంబుగల్గఁ । బెనఁగుకంటెనువేమరుతనముగలదె॥ ౧౫౦.

క॥ ఆకమలశరుఁడుపువ్వుల । బాకులుకుచసీమదుస్సిపాఱఁగనేయున్।
నీకవియోర్వందరమే । రాకేందునిభాస్యఁగూడిరమియింపనిచోన్॥ ౧౫౧.

క॥ పురుషులమోజాడలుతా । మరయుచుమెలఁగంగవలయునబ్జాస్యలకున్।
విరసములువలుకఁగూడదు । మరుకేళిందేలవలయుమతమెఱిఁగిచెలీ॥ ౧౫౨.

గీ॥ చిన్నదానవటే నీవు సన్నుతాంగి । సద్వ్రతంబులు వీనికై సల్పితేల।
కంతుబాణానలంబునఁ గ్రాఁగునపుడు । డాఁగె నెచ్చోట నీనాన నాగయాన॥ ౧౫౩.

సీ॥ సరసుండు మెల్లన శయ్యకుఁ దార్చినఁ గదియక పెనఁగులాడెదవుసుమ్మ।
అంగరాగంబిడఁ గెంగేలువట్టిన వదలించి కేల్ముడిచెదవుసుమ్మ।
కప్పురవిడియంబుఁ గాంతుఁడీవచ్చిన బెదరుచు నూరకుండెదవుసుమ్మ।
ముదమున దయితుండు ముద్దాడవచ్చిన బేల వైమోము ద్రిప్పెదవుసుమ్మ।
కోరెన ప్రియుండు నీకుఁ జేకూరెఁ బడఁతి । సేయ నేటికి జిల్కు నజీరు నింక।
దాసుగా నేలుకొమ్మ మందారగంధి । ధవునిఁ గైకొమ్మ బంగరుతళుకుబొమ్మ॥ ౧౫౪.

చ॥ ఇటులని నాతి చేయి కమలేశుని చేత నమర్చి మాధవా।
దిటముగఁ గామశాస్త్రమునఁ దీరిచి యేలుము చాలనంచున।
కుటిలశిరోజ గన్మోఁగి గొబ్బునఁ బైఁజని రొక్కరొక్కరే।
తటుకునఁ దల్పమూసి తమతావులఁ జెందిరి భామినీమణుల్॥ ౧౫౫.

వ॥ అప్పుడు. ౧౫౬.

సీ॥ వరుఁడు దగ్గరిలంగ జరుగును చెలితమ నడుమ సిగ్గుండ దానడిగెనేమొ।
శౌరి నిండుగఁ జూడఁ గోరియుఁ దలవంచు సిబ్బితి కను సైగఁ జేసెనేమొ।
ధవుఁడిచ్చు విడెమానఁ దలఁచియు గేల్ద్రిప్పు లజ్జ హస్తముఁ బట్టి లాగెనేమొ।
పత్రరేఖలు దిద్దవచ్చినఁ దలఁద్రిప్పు నొప్పవద్దని లజ్జఁ జెప్పెనేమొ।
యటులఁ గాకున్నఁ గాయజపటుశరాస । గాఢతరముక్తశరవహ్నిఁ గ్రాఁగి క్రాఁగి।
భూరిసంభోగరసములఁ బొందుటప్పు । డనెడు నబ్బాలకిది వశంబౌనె తాళి॥ ౧౫౭.

మ॥ వలమానాంబుజనేత్ర పార్శ్వయుగళిం బాలిండ్ల చెంతం గిరం।
బులు చొప్పించి హలాంకితానుజుఁడు పాన్పుం జేరఁగా సంతఁజ।
క్కిలిగింతల్గొని చంచలించు నలపంకేజాస్య హస్తంబులం।
బలితం బౌమకరాంకభావి సమరప్రస్థాన ఘంటారవం।
బులమాడ్కిం దనరించెఁ గంకణరవంబుల్ చిత్తవిభ్రాంతతన్॥ ౧౫౮.

చ॥ కళగల తావులంటినను గౌఁగిటఁ జేర్చినఁ బల్కరించినన్।
నెలఁతుక మాఱుమేల్పనులు నేరని యట్టులనుండె నెయ్యపుం।
జెలులు హితోక్తులందు గుటిసేయక సిబ్బితి యాజ్ఞలోపలన్।
మెలఁగెను సిగ్గువారలను మీరిన నచ్చెలి యేమొకో టికిన్॥ ౧౫౯.

వ॥ ఇట్లు పాటలగంధ రతిపాటవంబు సిగ్గున మాటుపడుట దేటపడ నాహాటకచేలుండు మంచిమాటలం గూటమియందాస పుట్టింపం గోరి యిట్లనియె. ౧౬౦.

సీ॥ కలికిరోచిలుకలకొలికిరోమన్మథుములకిరోయేటికేయులికిరోయ।
రాఁగదేసతిముద్దులీఁగదేనాపయిసోగదేరినచూపువేగఁజేర్చి।
చూడవేమాఱుమాటాడవేమోమెత్తికూడవేరతులనాతోడవేడ్క।
బాలనేనింకోర్వఁజాలనేయాలస్యమేలనేమరుఁడుపూఁగోలనేసె।
వేలజుపకుమిఁకమేలమేలమేల । వేలలేనట్టికామాబ్ధివెల్లివిరిసె।
నిక్కముగవేడుకొంటిని నీయురోజ । కుంభములొసంగినన్నేలుకొనులతాంగి॥ ౧౬౧.
శా॥ చెక్కుల్ నొక్కుచుగబ్బిగుబ్బలెదపైఁజేరంగనిన్ గాఁగిటం।
జిక్కంబట్టుచువీటిగంధములతోసీత్కారముల్మించఁగా।
గ్రుక్కుల్ గానధరామృతంబురుచిమైఁగ్రోలంగభాగ్యంబుపెం।
పెక్కన్నాకెపుడంచనుంటిఁగదవేయిందుప్రసన్నాననా॥ ౧౬౨.
సీ॥ చెలియచెక్కిటఁజేయిఁజేర్చిముద్దాడుచుమచ్చికవిడియమందిచ్చినట్లు।
పుంభావమునఁగొంతభోగించియలివేణివరునిపెన్నురమునవ్రాలినట్లు।
పొలయల్కచేఁదన్నఁగెలయకుంటఁబ్రియుండుమానినీమణిఁబ్రతిమాలినట్లు।
సరసుండువస్త్రంబుసడలింపసతిసిగ్గుమించివానినిగాఁగలించినట్లు।
అతులరతులనుబతులకుసతులుసెలఁగ । సతులుధృతిబహుబంధముల్ జరుపునట్లు।
శిల్పిశిల్పకళానల్పకల్పితములు । వసనాలేఖ్యములఁజూడుతరుణినేఁడు॥ ౧౬౩.
చ॥ మఱిమఱిమాధవుండుమరుమంత్రములంబలెమంచిమాటలం।
దెఱవకునాత్మసంగనిరతింజనియింపఁగఁజేసినేర్పునం।
దఱిఁగనికేల్గ్రహింపఁగనుదద్దృఢనీవియువీడెనంతలోఁ।
జెఱకులవింటివాఁడుచెలిచేతికినీవికఁగీలొనర్చెనో॥ ౧౬౪.
ఉ॥ భాసురగాత్రిమేనఁగలపంబునలందుచుమేనుమేనితో।
రాసినయంతనేకళలురంజిలిదేహముపుల్కరించెనా।
మోసపుసిగ్గువచ్చికనుమూసెనరీతిగముట్టడించెఁగా।
కాసమయంబునన్ నిపుణయైయొనరింపదెకామతంత్రముల్॥ ౧౬౫.
మ॥ నలతేఁడోడ్డినజాలమందుఁబడితద్బంధంబులన్నేర్పునం।
దోలఁగంజేయఁగలేనిసన్మృగిక్రియందోపాటవిద్వేషితాఁ।
జెలువంబొప్పఁగఁగాఁగిటన్ముదమునంజేర్పంగవ్రీడాభరా।
కులయైయుండెమృగేంద్రమధ్యపులకాంకూరాళిమైఁగ్రమ్మఁగన్॥ ౧౬౬.
ఉ॥ కోరికమీఱబోటినెఱిగుబ్బలనానుటయొప్పదెప్పుడం।
చూచుచుఁగంచుకంబుముడియూడ్పఁదలంపఁగనడ్డమయ్యెఁబై।

చీరసడల్చుచోసుదతిచేతులనొడ్డుటయొక్కకొంతయు।
య్యారపుగుబ్బగుత్తిబిగియానికచేవిడకుంటకొంతయున్॥ ౧౬౭.

సీ॥ మల్లికాసరములమాటికిదుయుముచోఁజక్కనికెల్లడఁజమిరిచమిరి।
లలితగంధామలమలయజంబలఁదుచోఁబాలిండ్లుకరములఁబట్టిపట్టి।
చెక్కుటద్దంబులఁజేరిముద్దాడుచోనధరామృతాస్వాదమానియాని।
సడలినకాంచికసవరింపఁబోవుచోఁబొక్కిలిపేళ్లఁజేఁబొదివిపొదివి।
మాటికబ్బోటిచెంగులుమాటిపట్టఁ । జేలమల్లనసడలించిసిగ్గుపట్టు।
దెలిసినంతనెనునుసిగ్గునోలఁగిపాఱు । నెలవుపయిలాక్రమించిననిలువవశమె॥ ౧౬౮.

మ॥ హిమయుగ్భాసురచారుగాత్రుఁడటుపైనేమేమిగావించినం।
బ్రమదాలోకవిశేషకంబువివరింపంజాలకక్షిద్వయం।
బుమహానందరసాబ్ధిఁదేలుచరమోడ్పుంజేసెఁబంచేషుత।
త్వములోనిల్పుచునాద్యసంగమమునందాదాత్మ్యకాంక్షంబలెన్॥ ౧౬౯.

క॥ ఇటులిర్వురుబహుకేళీ । చటులత్వముచేతమించశర్వరియునుదా।
నటనుంటబాడిగాదను । నటులేగెనుదనకువారుహ్రస్వతనెంచన్॥ ౧౭౦.

మ॥ సరసోక్తుల్పలుకంగనేర్చెబహుధానర్మన్వినోదింపనే।
మఱుఁదానేర్చెనుబంధురాతనుకళామర్మంబులంబ్రౌఢలం।
జయపన్నేర్చెననేకబంధరచనాచాతుర్యముల్నేర్చెనా।
సరసీజాస్త్రగురుప్రసాదముననబ్జాతాక్షినానాటికిన్॥ ౧౭౧.

చ॥ చకచకలీనునిందుమణిసౌధతలంబులకుట్టిమంబులన్।
వికసితపుష్పగుచ్ఛపరివీతలతాభవనాంతరంబులన్।
జకితమృగాక్షిఁగూడియనిశంబునుభోగములందుచుంగటా।
క్షకలితభుక్తుఁడౌహరిసుఖంబుగనేలుచునుండెలోకముల్॥ ౧౭౨.

క॥ స్థిరముగనికాళిందీ । పరిణయముఁబఠించునట్టిపావనులకుస।
ద్గురుపుణ్యఫలములిడుహరి । హరుఁడునువర్ణ్యకృతినాథులైయుండుటచేన్॥ ౧౭౩.

క॥ నానాసూతుఁడునుడివిన । నానాశ్చర్యములువినిమనఃపద్మములో।
నానందసూనునెంచుచు । నానందమునొందుచుండిరఖిలమునీంద్రుల్॥ ౧౭౪.

గీ॥ వెలయరామభక్తవిలసితుండైనట్టి । శాంతిరామయాఖ్యసుకవిచేత।
రచితమైనయట్టిగ్రంథమియ్యదికవి । హృద్యమగుచుఁబుడమివృద్ధిఁజెందు॥ ౧౭౫.

క॥ తుంగాచలశృంగాలయ । గంగాలసదుత్తమాంగకరతలధృతసా।
రంగాపురభంగాధవ । శాంగాగుణసంగకుక్కుటాహ్వయలింగా॥ ౧౭౬.

ఉ॥ సాదితకుంజరాసురనిశాతరుణీవరఖండశేఖరా।
వేదరహస్యగోచరవివిక్తమనస్కమనోంబుజార్హణా।
సాదరభూధరేంద్రతనుజాక్షియుగోత్పలయామినీవరా।
పాదగయాతటాంచలవిభాసురగోపురకుక్కుటేశ్వరా॥ ౧౭౭.

కవిరాజవిరాజితము.

మదనమదాంతకదాంతకలిప్రవిమర్దనభూమిశతాంగహరి।
ప్రదరితమోహరమోహరయావృతభావయుతావిదితోరుగుణా।
విదళదిభాసురభాసురవిగ్రహవిశ్వజనీనచరిత్రనభ।
స్వదశనరాజితరాజతశైలనిశాంతనిశాకరకోటిసమా॥ ౧౭౮.

గద్య॥ ఇది శ్రీమదుమాకుక్కుటేశ్వర కరుణాకటాక్షవీక్షణసంలబ్ధ సంస్కృతాంధ్రకవితా ధోరణీమానుభీధురీణ సకలసుకవిజనదయాపాత్ర గౌతమగోత్రపవిత్ర గంగరామాకృతి పుత్ర సూర్యప్రకాశసూరిచ్ఛాత్ర రామయాఖ్య ప్రణీతంబైన కాళిందీపరిణయంబను మహాప్రబంధంబునందు సర్వంబును తృతీయాశ్వాసము.

చక్రబంధము.

శ్లో॥ యక్షేశప్రియరాజశేఖరప్రజేశామర్త్యదేవస్తుతా।
యుక్షార్వప్రవిమత్తకుంజరహరాయోకృత్తిసంశోభితా।
దక్షాదేవఘునాథకంధరలసత్కాంతివ్రజాభద్రదా।
దాక్షిణ్యాయుతతాయుతాసదయసంతాపార్థితాపన్నుదా॥

పుష్పగుచ్ఛబంధము.

శ్లో॥ యతిపతిమతిగమ్యంపత్రిపత్రంపరేశం।
సునయనవనజాతంశక్రశత్ర్వీశనాశం।
అతిరతిపతిరూపంరమ్యరత్నంరమేశం।
భజతజలజవక్త్రంభగ్నభద్రేభపాశం॥

నాగబంధము.

స్రగ్ధర॥ సుద్దన్ మేలయ్యెఁజూడన్ సుఖములగనిగన్జొక్కునీచుట్టుగోనన్।
మద్దుల్ విక్రాంతమానిక్యలవృతితతియైమాఘ్యుసుత్రేజిగెక్కు।
స్వైద్దంచుంగోద్రుమోర్విన్వినమరిమరిచన్విన్నినింజూడమాటిక్కన్।
ముద్దున్ జిల్కుంచనిద్దంబులువెలుఁగుమహామోదతంగాంచుకొద్దిన్॥

గోమూత్రికాబంధము.

క॥ శ్రీకరునకుమంగలచరి । తాకరునకుభక్తలోకతాపహరునకున్।
లోకపునకుమంజులహారి । ణాకల్పునకుభవలోలతాధిహరునకున్॥

శ్రీరస్తు

శివానందలహరి.

ఇది,

అద్వైతమతప్రతిష్ఠాపనాచార్యులైన

శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యస్వాములవారిచే

రచితము.

కాకినాడకాలేజిలో నాంధ్రపండితులుగానున్న,

బ్రహ్మశ్రీ, శృంగారకవి సర్వారాయశర్మగారిచే

పద్యాత్మకముగ నాంధ్రీకృతము.

శ్రీ వైజయంతియందు ముద్రితము

చెన్నపురి:

శ్రీవైజయంతీ ముద్రాశాలలో ముద్రితము.

హేవిళంబినామసం॥ ౧౮౯౭ సం॥

శ్రీరస్తు.

శివానందలహరి.

ఆంధ్రపద్యయుతము.

శ్లో॥ కలాభ్యాంచూడాలంకృతశశికలాభ్యాంనిజతపః।
ఫలాభ్యాంభక్తేషుప్రకటితఫలాభ్యాంభవతుమే।
శివాభ్యామస్తోకత్రిభువనశివాభ్యాంహృదిపున।
ర్భవాభ్యామానందస్ఫురదనుభవాభ్యాంనతిరియం॥

గీ॥ కలలకుశిరోధృతశశికలలకుభక్త । ప్రకటితఫలులకునిజతపఃఫలులకు।
శివులకంచితత్రిభువనశివులకుముద । నుభవులకుఁబునర్భవులకునుమదివినతి॥ ౧.

గళంతీశంభోత్వచ్చరితసరితఃకిల్బిషరజో।
దళంతీధీకుల్యాసరణిషుపతంతీవిజయతాం।
దిశంతీసంసారభ్రమణపరితాపోపశమనం।
వసంతీమచ్చేతోహ్రదభువిశివానందలహరీ॥

గీ॥ త్వచ్చరితనదినుండివెల్వడియెడంగ । కుల్యఁబడియఘరజముఁబోఁగొట్టితాప।
విహృతిఁజేయుశివానందలహరినాదు । హృదయహ్రదమునవొప్పుతనెప్పుడీశ॥ ౨.

త్రయీవేద్యంహృద్యంత్రిపురహరమాద్యంత్రినయనం।
జటాభారోదారంచలదురగహారంమృగధరం।
మహాదేవందేవంమయిసదయభావంపశుపతిం।
చిదానందంసాంబంశివమతివిడంబంహృదిభజే॥

చ॥ త్రినయను,నాద్యునిం,బశుపతిం,ఫణిహారిఁ,గురంగధారి,సాం।
బు,నతివిడంబు,దేవుని,శివుణ్,శ్రుతివేద్యుని,హృద్యుఁ,జిత్ప్రకా।
శునిఁ,గుణానివేశు,రవిశోభిజటాధరునిం,బురప్రహా।
రుని,గిరిజామనోహరునిగూఢిగనామదిలోభజించెదణ్॥ 3.

సహస్రంవర్త్తంతేజగతివిబుధాఃక్షుద్రఫలదా।
నమన్యేస్వప్నేవాతదనుసరణంతత్కృతఫలం।
హరిబ్రహ్మాదీనామపినికటభాజామసులభం।
చిరంయాచేశంభోశివతవపదాంభోజభజనం॥

చ॥ కొలఁదిఫలంబులీయభువిఁగోటులుదైవములున్నవారినేఁ।
గొలువయునందలంప,క్షణకాలమువారలనాశ్రయింప,నే।
ఫలములుఁగోర,శర్వ! నినుఁబ్రార్థనఁజేసెదసన్నిధానవ।
స్థలయినయచ్యుతాదులకుదుర్లభమౌభవదంఘ్రిసేవకై॥ ౪.

స్మృతౌశాస్త్రేవైద్యేశకునకవితాగానఫణితౌ।
పురాణేమంత్రేవాస్తుతినటనహాస్యేష్వచతురః।
కథంరాజ్ఞాంప్రీతిర్భవతిమయికోఽహంపశుపతే।
పశుంమాంసర్వజ్ఞప్రథితకృపయాపాలయవిభో॥

చ॥ శ్రుతులనునాట్యహాస్యములస్తోత్రకవిత్వములందుశాస్త్రసం।
గతులనుమంత్రవైద్యములగానమునన్నకునంబునందునేఁ।
జతురుఁడఁగాను,నాపయినిక్ష్మాపతులేగతిఁబ్రీతియుంతురీ।
స్థితిఁబశుతుల్యుఁడంబశుపతీ!నను నీదయఁగావఁగావలెన్॥ ౫.

ఘటోవామృత్పిండోప్యణురపిచధూమోగ్నిరచలః।
పటోవాతంతుర్వాపరిహరతికింఘోరశమనం।
వృథాకంఠక్షోభంవహసితరసాతర్కవచసా।
పదాంభోజంశంభోర్భజపరమసౌఖ్యంవ్రజసుధీః॥

చ॥ అనలముధూమమద్రిఘటమారయమృత్తుపటంబునూలునాఁ।
ఉనుపనుశబ్దములయ్యునిబాధలమానుపఁజాలునేవృథా।
ఘనతరతర్కవాక్యములఁగంఠమతిశ్రమసేయనేల! గ్ర।
గ్దనసుమతీ!యుమాపతిపదంబుభజించిముదంబునొందుమా॥ ౬.

మనస్తేపాదాబ్జేనివసతువచస్స్తోత్రఫణితౌ।
కరశ్చాభ్యర్చాయాంశ్రుతిరపికథాకర్ణనవిధౌ।

తవధ్యానే బుద్ధిర్నయనయుగళే మూర్తివిభవం।
పరగ్రంథాన్ కైర్వా పరమశివ జానే పరమతః॥

మ॥ వచనంబుల్ స్తుతిఁ, జిత్తమంఘ్రులను, భావంబుం భవద్ధ్యానమం।
ద, చెవుల్ శ్రీకథలాలకింప, భవదీయాభ్యర్చ సేయం గరం।
బు, చమత్కారనిజాకృతిం గనఁగను ల్మోదంబుతో నుండుఁగా।
క చనన్నెట్లు గుర్తెఱుంగుదుఁ బరగ్రంథంబులం బాధిపా॥ ౭.

యథా బుద్ధిశ్శుక్తౌ రజతమితి కాచాశ్మని మణిః।
జలే పైష్టే క్షీరం భవతి మృగతృష్ణాసు సలిలం।
తథా దేవభ్రాంత్యా భజతి భవదన్యం జడజనో।
మహాదేవేశం త్వాం మనసి న చ మత్వా పశుపతే॥

గీ॥ పిండినీరు క్షీరము శుక్తి వెండి యెండ । మావులెల్ల జలము గాజు మణియు నియెడి।
భ్రాంతి యెట్లట్లు దేవతాభ్రాంతి జనుఁడు । నిను నెఱుఁగక భవ! భవదన్యుని భజించు॥

గభీరే కాసారే విశతి విజనే ఘోరవిపినే।
విశాలే శైలే చ భ్రమతి కుసుమార్థం జడమతిః।
సమర్ప్యైకం చేతస్సరసిజముమానాథ భవతే।
సుఖేనావస్థాతుం జన ఇహ న జానాతి కిమహో॥

గీ॥ గిరులఁ దిరుగు, ఘోరాటవి నరయు, హర! గ । భీరకాసారములఁ జేరు, విరుల కొఱకు।
జనుఁడు, దరినున్న తన చిత్తసరసిజంబు । నీకు నర్పించి సుఖమొంద నేరఁడు పుర॥ ౯.

నరత్వం దేవత్వం నగవనమృగత్వం మశకతా।
పశుత్వం కీటత్వం భవతు విహగత్వాది జననం।
సదా త్వత్పాదాబ్జస్మరణపరమానందలహరీ।
విహారాసక్తం చేద్ధృదయమిహ కిం తేన వపుషా॥

చ॥ నరమృగదంశకక్రిమివరత్రిదివేశవిహంగమావనీ।
ధరపశుముఖ్య జన్మములు తప్పక నాకిఁకఁ గల్గుఁ గాక యీ।
శ్వర! భవదీయపాదజలజద్వయసంస్మరణాశచే నిరం।
తరము నా మనంబెసఁగఁ దక్కిన దేహముచేత నేమగున్॥ ౧౦.

వటుర్వా గేహీవా యతిరపిజటీవా తదితరో।
నరోవా యఃకశ్చిద్భవతుభవకిం తేనభవతి।
యదీయంహృత్పద్మంయదిభవదధీనంపశుపతే।
తదీయస్త్వంశంభోభవసిభవభారంచవహసి॥

మ॥ వటువౌ గేహియతీశ్వరుండు జటియో వాఁడైనఁగానీ నరుం
డటులా యాశ్రమధర్మమార్గముల నేమాలాభ మెవ్వానిప్రా
కటహృత్పద్మము నీవశంబవునో వేడ్కన్వాని సంబంధివై।
స్ఫుటమౌ తద్భవభార మెల్ల నిరతంబుం దాల్తువీ పీశ్వరా॥ ౧౧.

గుహాయాంగేహేవాబహిరపివనేవాద్రిశిఖరే।
జలేవావహ్నౌవావసతువసతేఃకింవదఫలం।
సదాయస్యైవాంతఃకరణమపిశంభోతవపదే।
స్థితంచేద్యోగోసౌసచపరమయోగీసచసుఖీ॥

ఉ॥ కొండలఁగొమ్ములందనలకుండములన్గృహాలందు నీటిలో౯।
నిండులబైటఁగా నవసియించిన నేమిఫలంబుమన్కిచేఁ।
గొంకక కాలమేని మదికోరిక నీచరణారవిందమం।
దుండునొ చాలయోగమదె యోగి యుతండె సుఖాత్ముఁడీశ్వరా॥ ౧౨.

అసారేసంసారేనిజభజనదూరేజడధియా।
భ్రమంతంమామంధంపరమకృపయాపాతుముచితం।
మదన్యఃకోదీనస్తవకృపణరక్షాతినిపుణః।
త్వదన్యఃకోవామేత్రిజగతిశరణ్యఃపశుపతే॥

ఉ॥ పన్నగనీదుపాదయుగభావనలేనియసారసంసృతిం।
గన్నులుగానకేతిరుగుకష్టుసనుంగృపఁబ్రోవమేలునా।
కన్ననుదీనుఁడెవ్వఁడు! జగంబుననీకు, ననుంభరింపనీ।
కన్ననురక్షకుం డెవఁడుగల్గఁడునాకు, భుజంగభూషణా॥ ౧౩.

ప్రభుస్త్వందీనానాంఖలుపరమబంధుఃపశుపతే।
ప్రముఖ్యోహంతేషామపికిముతబంధుత్వమనయోః।

త్వమేవక్షంతవ్యాశ్శివమదపరాధాశ్చసకలాః।
ప్రయత్నాత్కర్తవ్యంమదవనమియంబంధుసరణిః॥

ఉ॥ దీనులకెల్ల బంధువగు దేవర వీవు తలంప నందునే।
దీనజనాగ్రగణ్యుఁడని దేమనచుట్టరికంబు పేక్షులోఁ।
బూనఁగ నేల! నీదు దయ పొందిక నాయపరాధపంక్తులం।
బోనిడి కావవయ్య యిదె సోదరబంధులరీతి ధూర్జటీ॥ ౧౪.

ఉపేక్షానోచేత్కింనహరసిభవద్ధ్యానవిముఖాం।
దురాశాభూయిష్ఠాంవిధిలిపిమశక్తోయదిభవాన్।
శిరస్తద్వైధాత్రంననఖలుసువృత్తంపశుపతే।
కథంవానిర్యత్నంకరనఖముఖేనైవలులితం॥

చ॥ మనుపనుపేక్ష లేదనినమాటికి నాశిలఁ గొల్పి నీదు భా।
వనమిసుమంతయుం గనని ఫాలములోపలి ధాత వ్రాత నే।
మనిహరియింపవైతివి మహాత్మ! యశక్తుఁడ వన్న నెట్లు గో।
టను బెకలించితీవ బెకడంగి విధాతృశిరంబు నీశ్వరా॥ ౧౫.

విరించిర్దీర్ఘాయుర్భవతుభవతాతత్పరశిరః।
శ్చతుష్కంసంరక్ష్యంసఖలుభువిదైన్యంలిఖితవాన్।
విచారఃకోవామేవిశదకృపయాపాతిశివతే।
కటాక్షవ్యాపారస్స్వయమపిచదీనావనపరః॥

చ॥ నలువ చిరాయువౌ నతని నాల్గుమొగంబులు బొల్చుఁగాతనీ।
వలన నిజాస్యమొండు చిదుపంబడి బెగ్గిలి తాను వ్రాసె మో।
ములనతి దైన్యమీప్రజకు మున్కొని నీదు కటాక్షవృత్తి దీ।
నులమనుపన్విచారములనుంగను సేలను నాకులోనిఁకన్॥ ౧౬.

ఫలాద్వాపుణ్యానాంమయికరుణయావాత్వయివిభో।
ప్రసన్నేపిస్వామిన్భవదమలపాదాబ్జయుగళం।
కథంపశ్యేయంమాంస్థగయతినమస్సంభ్రమజుషాం।
నిలింపానాంశ్రేణిర్నిజకనకమాణిక్యమకుటైః॥

ఉ॥ వావిరి నాదు పుణ్య పరిపాకము చేతనొ నా పయిం గృపా।
భావము నీకుఁ గల్గుటనొ స్వామి ప్రసన్నుఁడవై తివున్నమ।
ద్దేవశిరః కిరీటమణిదివ్యఘృణుల్ను నుఁగప్పి పుచ్చెనిం।
కేవిధి నీదు పాదముల నేఁగనుఁ గొందు శశాంకశేఖరా॥ ౧౭.

త్వమేకో లోకానాం పరమఫలదో దివ్యపదవీం।
వహంతస్త్వన్మూలాం పునరపి భజంతే హరిముఖాః।
కియద్వా దాక్షిణ్యం తవ శివ మదాశా చ కియతీ।
కదా వా మద్రక్షాం వహసి కరుణాపూరితదృశా॥

చ॥ నిజముఫలప్రదాత వవనీ వెజగంబుల కెల్ల నచ్యుతా।
ద్యజరులు నీదు మూలమున నగ్ర్యపదంబులఁ జెంది వెండియుఁ।
భజనయొనర్చుచుందురు భవద్దయ కెద్ది మదాశ కెద్ది హా।
ద్భుఁ! జడు నిన్ను నీ కరుణతోఁ గను టెప్పుడొ మేర కార్ముకా॥ ౧౮.

దురాశాభూయిష్ఠే దురధిపగృహద్వారఘటకే।
దురంతే సంసారే దురితనిలయే దుఃఖజనకే।
మదాయాసం కిం న వ్యపనయసి కస్యోపకృతయే।
వదేయం ప్రీతిశ్చేత్తవ శివ కృతార్థాః ఖలు వయం॥

ఉ॥ చింతలఁ గొల్పియాశలకుఁ జిక్కఁగఁ ద్రోచి దురంత పాపము।
ల్సంతనఁ గూర్చి దుర్నృపనిశాంతముఁ జేర్చు భవంబునందు మే।
మెంతయుఁ బుట్టి చచ్చు శ్రమ మొవ్వరి మేలునకై హరింప! వో।
కింతయు నట్టి ప్రీతిఁ గలదేనిఁ గృతార్థుల మాదు మీశ్వరా॥ ౧౯.

సదా మోహాటవ్యాం చరతి యువతీనాం కుచగిరౌ।
నటత్యాశాశాఖాస్వటతి ఝటితి స్వైరమభితః।
కపాలిన్ భిక్షో మే హృదయకపిమత్యంతచపలం।
దృఢం భక్త్యా బద్ధ్వా శివ భవదధీనం కురు విభో॥

చ॥ పనివడి యాశల న్తగులఁ బ్రాకు సతీకుచ పర్వతంబులం।
దునఁ జెరలాడు మోహమను దొడ్డవనిందన యిచ్చ నేగు నా।

మనమను వానరంబి దెసమంజసభక్తిని నిల్వఁగట్టి నీ।
వనయము నాదిభిక్షుకుఁడవౌటను జేఁగొను మీవృషధ్వజా॥ ౨౦.

ధృతిస్తంభాధారాం దృఢగుణనిబద్ధాం సగమనాం।
విచిత్రాం పద్మాఢ్యాం ప్రతిదివససన్మార్గఘటితాం।
స్మరారే మచ్చేతస్ఫుటపటకుటీం ప్రాప్య విశదాం।
జయస్వామిన్ శక్త్యా సహ శివగణైస్సేవితవిభో॥

చ॥ ధృతియను స్తంభమొప్పఁగ దివ్యగుణత్రయబద్ధమై లస।
ద్గతియయి చిత్రమై విలసితస్థిరసత్పథసంయుతంబు సం।
తతకమలాఢ్యమై వెలయు నా హృదయంబు గుడారమందు వి।
శ్రుతగణసేవితుండవయి రూఢి వసింపుమి భర్గ దుర్గతోన్॥ ౨౧.

ప్రలోభాద్యైరర్థాహరణపరతంత్రో ధనిగృహే।
ప్రవేశోద్యుక్తస్సన్ భ్రమతి బహుధా తస్కరపతే।
ఇమం చేతశ్చోరం కథమిహ సహే శంకర విభో।
తవాధీనం కృత్వా మయి నిరపరాధే కురు కృపాం॥

గీ॥ లోభమున ధనికులయిండ్లలోన దూరి । ధనమపహరింపఁదలఁచు నా మనము దొంగఁ।
బట్టఁజాలను నీవ చేపట్టి తస్క । రపతి కరుణింపుము నిరపరాధు నన్ను॥ ౨౨.

కరోమి త్వత్పూజాం సపది సుఖదో మే భవ విభో।
విధిత్వం విష్ణుత్వం దిశసి ఖలు తస్యాః ఫలమితి।
పునశ్చ త్వాం ద్రష్టుం దివి భువి వహన్ పక్షిమృగతా।
మదృష్ట్వా తత్ఖేదం కథమివా సహే శంకర విభో॥

చ॥ నను పుగ నీదు పూజన మొనర్చెద సౌఖ్యము సంగుమిప్పుడ।
ర్చనకు ఫలంబుగ న్విధిని శౌరిని గా నొనరింతువే మొయి।
య్యనదివి నీ భువిం బరమహంసవరాహశరీరముల్ధరిం।
చి నినుఁగనంగలేని మదిచింత సెటోర్తు నొచెప్పు శంకరా॥ ౨౩.

కదా వా కైలాసే కనకమణిసౌధే సహగణై।
ర్వసన్ శంభోరగ్రేస్ఫుటఘటితమూర్ధాంజలిపుటః।

విభో సాంబస్వామిన్ పరమశివ పాహీతి నిగదన్।
విధాతౄణాం కల్పాన్ క్షణమివ వినేష్యామి సుఖతః॥

శా॥ కైలాసాద్రిఁ జిరత్న రత్నవిలసత్కల్యాణసౌధంబున।
న్లీలన్సాంబుని బ్రేమలనిల్చి నిజమౌళిం గేలుఁగీలించి నేఁ।
బోలంగాఁ బ్రమథాళితోఁ గలిసి శంభో పాహియం చెప్పుడు।
ద్వేలోత్కంఠ క్షణంబుగాఁ గడుపుదున్ బ్రహ్మకల్పంబులన్॥ ౨౪.

స్తవైర్బ్రహ్మాదీనాం జయజయవచోభిర్నియమినాం।
గణానాం కేళీభిర్మదకలమహోక్షస్య కకుది।
స్థితం నీలగ్రీవం త్రినయనముమాశ్లిష్టవపుషం।
కదా త్వాం పశ్యేయం కరధృతమృగం ఖండపరశుం॥

మ॥ చతురాస్యప్రముఖామరస్తుతులు భాస్వద్యోగిపాళీజయా।
ద్భుతవాక్కుల్ ప్రమథాళి కేళికలనంబుల్ హెచ్చ నందీశునె।
క్కి తగన్నీలగళంబు మేయెడమ చక్కన్ దుర్గయున్ హస్తసం।
గతసారంగము గ్గ్రాలుని న్నెప్పుడు ముక్కంటీ కనుంగొందునో॥ ౨౫.

కదా వా త్వాం దృష్ట్వా గిరిశ తవ భవ్యాంఘ్రియుగళం।
గృహీత్వా హస్తాభ్యాం శిరసి నయనే వక్షసి వహన్।
సమాశ్లిష్యాఘ్రాయ స్ఫుటజలజగంధాన్ పరిమళా।
నలభ్యాన్ బ్రహ్మాద్యైర్ముదమనుభవిష్యామి హృదయే॥

చ॥ మొదట నినుం గనుంగొని ప్రమోదముతో భవదీయపాదము।
ల్వపపడి నాదుహస్తములఁ బట్టి శిరంబున నేత్రయుగ్మమం।
దెదను గదించి తావుల సహీనతమూర్కొని పద్మజాదులొం:
దఁదరముగాని సౌఖ్యము మనంబున నెప్పుడు గందునో భవా॥ ౨౬.

కరస్థే హేమాద్రౌ గిరిశ నికటస్థే ధనపతౌ।
గృహస్థే స్వర్భూజామరసురభిచింతామణిగణే।
శిరస్థే శీతాంశౌ చరణయుగళస్థేఖిలశుభే।
కమర్థం దాస్యేహం భవతు భవదర్థం మమ మనః॥

చ॥ కరముల మేరువుం బదయుగంబున సర్వశుభంబు లున్నిరం।
తరము సమీపమందు ఘననాథుఁడు మందిరమందు దేవతా।
తరువరమైన చికిత్సితిసుధానిధి మూర్ధమునందు నెంతయుం।
స్ఫురఁగఁగ నేమొ సంగఁగల నాముసమిచ్చెద నీకు మాపతీ॥ ౨౭.

సామీప్యంతవపూజనేశివమహాదేవేతిసంకీర్తనే।
సామీప్యంభవభక్తిధుర్యజనతాసాంగత్యసంభాషణే।
సాలోక్యంచచరాచరాత్మకతనుధ్యానేభవానీపతే।
సాయుజ్యంమమసిద్ధమత్రభవతిస్వామిన్కృతార్థోస్మ్యహం॥

శా॥ స్వామీ! తావకభక్తసంగతి నినీసాలోక్యమింపొందు, నీ।
సామీప్యంబు భవా! భవన్నుతుల, నీశా! నీదుసారూప్యమెం।
తో మీపూజలొనర్పఁగా, గిరిశ! సాయుజ్యంబు నీమూర్తిను।
ద్దామధ్యానము సేయుఁ, గావునఁ గృతార్థత్వమ్ము నేఁ జెందితిన్॥ ౨౮.

త్వత్పాదాంబుజమర్చయామిపరమంత్వాంచింతయామ్యన్వహం।
త్వామీశంశరణంప్రపద్యామివచసాత్వామేవయాచేవిభో।
వీక్షాంమేదిశచాక్షుషీంసకరుణాందివ్యైశ్చిరంప్రార్థితాం।
శంభోలోకగురోమదీయమనసస్సౌఖ్యోపదేశంకురు॥

క॥ నినుఁ గొలిచెదఁ బలికెద శర । ణను నాం దెప వేఁడెద ననవరతమును నా।
మనమునకు సుఖము పొసఁగు సుగ । ముని కాంక్షిత సత్కటాక్షమునఁ గనుము శివా॥ ౨౯.

వస్త్రోద్ధూతవిధౌసహస్రకరతాపుష్పార్చనేవిష్ణుతా।
గంధేగంధవహాత్మతాన్నపచనేబర్హిర్ముఖాధ్యక్షతా।
పాత్రేకాంచనగర్భతాస్తిమయిచేద్బాలేందుచూడామణే।
శుశ్రూషాంకరవాణితేపశుపతేస్వామింస్త్రిలోకీగురో॥

చ॥ అనిలుఁడ నైన గంధము సహస్రకరిత్వము గల్గ వస్త్రము।
ల్వనజజభావమబ్బినను బాత్రలఁ బంకజనాభభావము।
బ్బినఁ గుసుమంబు లింద్రతిలభం దినవండిన వంటకంబు నాఁ।
జనువు చిరోపచారములసల్పెద స్వామి త్రిలోకబాంధవా॥ ౩౦.

నాలంవాపరమోపకారకమిదంత్వేకంపశూనాంపతే।
పశ్యన్కుక్షిగతాఞ్చరాచరగణాఞ్బాహ్యస్థితాఞ్రక్షితుం।
సర్వామర్త్యపలాయనౌషధమతిజ్వాలాకరంభీకరం।
నిక్షిప్తంగరళంగళేనగిళితంనోద్గీర్ణమేవత్వయా॥

ఉ॥ ఈపరమోపకారమొకటే ప్రకటంబుగఁ జాలదా కృతా।
భ్రాపగలో వెలింగలచరాచరజాలముఁ బ్రోవను గ్రక్కి।
లోపటలంబు నిర్జరపలాయనకౌషధమౌ విషంబుసం।
స్థాపనఁ జేసి కుత్తుకసనాశివ మింగవు గ్రక్కవెప్పుడున్॥ 3౧.

జ్వాలోగ్రస్సకలామరాతిభయదఃక్ష్వేళఃకథంవాత్వయా।
దృష్టఃకించకరేధృతఃకరతలేకింపక్వజంబూఫలం।
జిహ్వాయాంనిహితశ్చసిద్ధఘుటికావాకంఠదేశేభృతః।
కింతేనీలమణిర్విభూషణమయంశంభోమహాత్మన్వద॥

ఉ॥ జ్వాలలఁ గ్రాలి దేవభయవర్ధనమౌ విషమెట్లు చూచితో।
కేలధరించితో పువుఁ గింపఁగ నేరెడుబండొ లేక నీ।
నాలుకఁ జేర్చితో వడిక సంబరమౌషధమో గళంబునం।
దాలిచినావు నీలమణి నాయకహారమొ చెప్పుమీశ్వరా॥ 3౨.

నాలంవాసకృదేవదేవభవతస్సేవానతిర్వానుతిః।
పూజావాస్మరణంకథాశ్రవణమప్యాలోకనంమాదృశాం।
స్వామిన్నస్థిరదేవతానుసరణాయాసేనకింలభ్యతే।
కావాముక్తిరితఃకుతోభవతిచేత్కింప్రార్థనీయంతదా॥

ఉ॥ తావకదర్శనంబు నుతి తత్కథాశ్రవణంబు పూజనం।
సేవయు ధ్యానముం బ్రణతి సేయుటొకించుక మాకు ముక్తికిం।
ద్రోవలు జూపఁజాలెడు నిరూఢిగ నస్థిరదేవతార్చనం।
బావలసేయు నేమిఫలమబ్బును గోరెడిదేమి శంకరా॥ 33.

కింబ్రూమస్తవసాహసంపశుపతేశంభోభవ।
ధైర్యంచేదృశమాత్మనస్స్థితిరియంచాన్యైఃకథంలభ్యతే।

భృత్యస్య త్వగణం త్రసన్మునిగణం నశ్యత్ప్రపంచం లయం।
పశ్యన్నిర్భయ ఏక ఏవ విహరత్యానందసాంద్రో భవాన్॥

చ॥ ఇలపయినీదుసాహసము నేమనవచ్చును గల్గునే రికి।
తలఁపును ధైర్యపద్ధతి పదస్థితిఁ దప్పి సురల్మునుల్భయా।
కులులయి సన్నగిల్లినరకోటులు లుండులయంబుఁ గాంచి భీ।
తిలకయింత హర్షజలధిన్విహరింతువు లోకంపు ఈశ్వరా॥ ౩౪.

యోగక్షేమధురంధరస్య సకలశ్రేయఃప్రదోద్యోగినో।
దృష్టాదృష్టమతోపదేశకృతినో బాహ్యాంతరవ్యాపినః।
సర్వజ్ఞస్య దయాకరస్య భవతః కిం వేదితవ్యం మయా।
శంభో త్వం పరమాంతరంగ ఇతి మే చిత్తే స్మరామ్యన్వహం॥

ను॥ కరుణాళుండవు సౌఖ్యసత్కృతివియోగక్షేమనిర్వాహివ।
త్యురుబాహ్యాంతరవర్తనుండవు మహాయోగిక్రియాకామితం।
తెరపాయజ్ఞుఁడవైన నీకును నివేద్యంబెద్ది నా చేతనిన్।
స్మరియింతుం బరమాంతరంగునిగనే సర్వజ్ఞ సాక్షాత్తంబునన్॥ ౩౫.

భక్తో భక్తిగుణావృతే ముదమృతాపూర్ణే ప్రసన్నే మనః।
కుంభే సాంబ తవాంఘ్రిపల్లవయుగం సంస్థాప్య సంవిత్ఫలం।
సత్త్వం మంత్రముదీరయన్నిజశరీరాగారశుద్ధిం వహన్।
పుణ్యాహం ప్రకటీకరోమి రుచిరం కల్యాణమాపాదయన్॥

చ॥ ముదమృతపూరితంబమలమున్ బరిభక్తిగుణావృతంబునై।
పొదలు మనోఘటంబుపయిఁ బూనికఁ జ్ఞానఫలంబు నీశ్వర।
త్వదకిసలంబునుం చివిధిఁ దప్పక సాత్త్వికమంత్రయుక్తిఁ జే।
యుదు శుభవాచనంబును మహోన్నతి నేగృహదేహశుద్ధికై॥ ౩౬.

ఆమ్నాయాంబుధిమాదరేణ సుమనస్సంఘాస్సముద్యన్మనో।
మంథానం దృఢభక్తిరజ్జుసహితం కృత్వా మథిత్వా తతః।
సోమం కల్పతరుం సుపర్వసురభిం చింతామణిం ధీమతాం।
నిత్యానందసుధాం నిరంతరరమాసౌభాగ్యమాతన్వతే॥

మ॥ సుమనస్సంఘము భక్తిరజ్జుధృతిచేసొంపొందు డెందంబుక।
వ్వముతో వేదసముద్రమందలుపఁగాఁ బ్రాపించు సోమామరా।
గమచింతామణి కామధేను కమలాకాంతామృతానందభా।
గ్యములం గాంచుఁ గ్రమక్రమంబున నగం గాంచఁజ్జటామండలా॥ 3౭.

ప్రాప్పుణ్యాచలమార్గదర్శితసుధాఽమూర్తిః ప్రసన్నశ్శివః
స్సోమస్సద్గణసేవితో మృగధరః పూర్ణస్తమోమోచకః।
చేతః పుష్కరలక్షితో భవతి చేదానందపాథోనిధిః।
ప్రాగల్భ్యసవిజృంభతే సుమనసాం వృత్తిస్సుధాజాయతే॥

మ॥ ప్రథితప్రాక్సుకృతాద్రిదర్శితసుధాభాసుండుసంపూర్ణుఁడే।
ణధరుండాశ్రిత సద్గణుండమలుఁడు న్రాజస్తమోమోచకుం।
డుదగన్సోముఁడు చిత్తపుష్కరమునం దుంచోఁచి నన్నమ్మదో।
దధిపొంగన్విబుధేంద్రులందుమునుఁ గందిర్కంప రేశాశ్వతా॥ 3౮.

ధర్మో మే చతురంఘ్రికస్సుచరితః పాపంవినాశంగతం।
కామక్రోధమదాదయోవిగళితాః కాలాస్సుఖావిష్కృతాః।
జ్ఞానానంత్యమహౌషధిస్సుఫలితా కైవల్యనాథే సదా।
మాన్యే మానసపుండరీకనిలయే రాజావతంసే స్థితే॥

ఉ॥ మానసపుండరీకపురిమాటికి రాజకిరీటి యొప్పఁబె।
ట్టానుపతో మదాద్యరులు క్రమ్మందిరి ధర్మము నాల్గుపాదము।
ల్గానొనఁగూడెఁ గాలము సుఖప్రదమయ్యెఁ దొలంగెఁ దాపముల్।
జ్ఞానమహౌషధీలతఫలంబులు లొనంగె భుజంగభూషణా॥ 3౯.

ధీయంత్రేణవచోఘటేన కవితాకుల్యోపకుల్యాక్రమై।
రానీతైశ్చ సదాశివస్య చరితాంభోరాశిదివ్యామృతైః।
హృత్కేదారయుతాశ్చ భక్తికలమాస్సాఫల్యమాతన్వతే।
దుర్భిక్షాన్మమ సేవకస్య భగవన్విశ్వేశ భీతిః కుతః॥

మ॥ భువిధీయంత్రము చేతవాగ్ఘటము నొంబుస్మంచి చేదన్సదా।
శివదివ్యచ్చరితాబ్ధివారికవితా శ్రీకుల్యలం బాఱి హృ।

న్నవకేదారములందుఁబూర్ణమయినంతన్ భక్తిసస్యంబుసం।
భవమైపండఁభయంబునాకగునె క్షామంబన్న విశ్వేశ్వరా॥ ౮౦.

పాపోత్పాతవిమోచనాయరుచిరైశ్వర్యాయమృత్యుంజయ।
స్తోత్రధ్యాననతిప్రదక్షిణసపర్యాలోకనాకర్ణనే।
జిహ్వాచిత్తశిరోంఘ్రిహస్తనయనశ్రోత్రైరహంప్రార్థితో।
మామాజ్ఞాపయతన్నిరూపయపునర్మామేవమామేవచః॥

మ॥ దురితంబుల్వదలింపసంపదలఁదోడ్తోనింపఁగానీదుసం।
స్మరణస్తోత్రనతిప్రదక్షిణసమర్చాదర్శనాకర్ణన।
స్థిరకర్మంబులనాదుచిత్తరసనాశీర్షాంఘ్రిహస్తాక్షిక।
ర్ణకృతింజేయఁగనేర్పరింపుమిటులేఁబ్రార్థింతుమృత్యుంజయా॥ ౮౧.

గాంభీర్యంపరిఖాపదంఘనధృతిఃప్రాకారఉద్యద్గుణ।
స్తోమశ్చాప్తబలంఘనేంద్రియచయోద్వారాణిదేహస్థితః।
విద్యావస్తుసమృద్ధిరిత్యఖిలసామగ్రీసమేతేసదా।
దుర్గాతిప్రియదేవమామకమనోదుర్గేనివాసంకురు॥

మ॥ వరగాంభీర్యమగడ్తధైర్యములసత్ప్రాకారముద్యద్గుణో।
త్కరమత్యాప్తబలంబులింద్రియములేద్వారంబులైయుండిభా।
స్వరవిజ్ఞానపదార్థవృద్ధిగలనాస్వాంతంబుదుర్గంబునం।
గరుణావేశముతోవసింపుమిసదాకల్యాణదుర్గప్రియా॥ ౮౨.

మాగచ్ఛస్త్వమితస్తతోగిరిశభోమయ్యేవవాసంకురు।
స్వామిన్నాదికిరాతమామకమనఃకాంతారసీమాంతరే।
వర్తంతేబహుశోమృగామదజుషోమాత్సర్యమోహాదయ।
స్తాన్హత్వామృగయావినోదరుచితాలాభంచసంప్రాప్యసి॥

ఉ॥ ఎందులకైననేగుటదియొందులకిందెవసింపుసామినా।
డెందముకాననంబునఁగడిందిమృగంబులుమోహముఖ్యముల్।
గ్రందుకయుండెనాదిమకిరాతుఁడవానినిడిందఁజేసినీ।
వందుదువిందుమౌళిమృగయారతిచేనిరవొందులాభమున్॥ ౮౩.

కరలగ్నమృగఃకరీంద్రభంగో।
ఘనశార్దూలవిఖండనోఽస్తజంతుః।
గిరిశో విశదాకృతిశ్చ చేతః।
కుహరే పంచముఖోఽస్తి మే కుతో భీః॥

క॥ కరలగ్నమృగుఁడు కరిసం। హరుఁడలశార్దూలహారి యమలుఁడు గిరిశుం।
డురుపంచముఖుఁడు హృదయకు। హరమున వసియింపఁ గా భయము నాకేలా॥ ౪౪.

ఛందశ్శాఖిశిఖాన్వితైర్ద్విజవరైస్సంసేవితే శాశ్వతే।
సౌఖ్యాపాదిని ఖేదభేదిని సుధాసారైః ఫలైర్దీపితే।
చేతఃపక్షిశిఖామణే త్యజ వృథాసంచారమన్యైరలం।
నిత్యం శంకరపాదపద్మయుగళీనీడే విహారం కురు॥

ఉ॥ వేదమహీజశాఖలను బ్రేలి ద్విజాశ్రయమై సదాసుఖా।
పాదియు ఖేదభేదియు నిభవ్యఫలాంచితమైన మారజి।
త్పాదసరోజనీడమున బంధురరీతి వసించుమందుమీ।
వాదటవ్యర్థమౌ విహృతి నందుట మానిమనోవిహంగమా॥ ౪౫.

ఆకర్ణైర్నఖరాజికాంతివిభవైరుద్యత్సుధావైభవై-
రాధౌతేపి చ పద్మరాగలలితే హంసవ్రజైరాశ్రితే।
నిత్యం భక్తివధూగణైశ్చ రహసి స్వేచ్ఛావిహారం కురు।
స్థిత్వా మానసరాజహంస గిరిజానాథాంఘ్రిసౌధాంతరే॥

చ॥ రుచిరసుధామహావిభవరూఢము, చంద్రనఖవ్రజోల్లస।
ద్రుచికలితంబు, హంసచయరుద్ధము, పంకజరాగదీప్తమౌ।
నచలసుతాధిపాంఘ్రియుగహర్మ్యమున న్వసియింపు మానస।
ప్రమరమరాళిరాజతనివారకభక్తిసతీయుతంబుగన్॥ ౪౬.

శంభుధ్యానవసంతసంగిని హృదారామేఘజీర్ణచ్ఛదా।
స్రస్తా భక్తిలతాచ్ఛటా విలసితాః పుణ్యప్రవాళశ్రితాః।

దీప్యంతేగుణకోరకాజపవచఃపుష్పాణిసద్వాసనా।
జ్ఞానానందసుధామరందలహరీసంవిత్ఫలాభ్యున్నతిః॥

చ॥ చనవునశంభుయోగమనుచైత్రుఁడురానఘజీర్ణపర్ణము।
ల్పనివడిరాలభక్తియనువల్లులుపుణ్యకిసాలముల్గుణా।
భినవకకోరకంబులతిపేశలవాక్సుమముల్సుకర్మవా।
సనయనుమద్మరందమనుజ్ఞానఫలంబునునొప్పెహృద్వనిన్॥ ౪౭.

నిత్యానందరసాలయంసురమునిస్వాంతాంబుజాతాశ్రయం।
స్వచ్ఛంసద్ద్విజసేవితంకలుషహృత్సద్వాసనావిష్కృతం।
శంభుధ్యానసరోవరంవ్రజమనోహంసావతంసస్థిరం।
కింక్షుద్రాశ్రయపల్వలభ్రమణసంజాతశ్రమంప్రాప్స్యసి॥

చ॥ అలయుద్విజాశ్రయంబమలమంచితహర్షరసాలయంబుదు।
ష్కలుషహరంబువాసితముసన్మునినిర్జరరాజచిత్తప।
ద్మలలితమైనయీశ్వరునిధ్యానసరోవరముప్పతుద్రప।
ల్వలములకేలయేగిశ్రమలన్భ్రమియింతుమనోమరాళమా॥ ౪౮.

ఆనందామృతపూరితాహరపదాంభోజాలవాలోద్యతా।
స్థైర్యోపఘ్నముపేత్యభక్తిలతికాశాఖోపశాఖాన్వితా।
ఉచ్చైర్మానసకాయమానపటలీమాక్రమ్యనిష్కల్మషా।
నిత్యాభీష్టఫలప్రదాభవతుమేసత్కర్మసంవర్ధితా॥

మ॥ అలయీశానపదాలవాలముననిత్యానందదివ్యోదకం।
బులునిండింపఁగధైర్యభావమునుప్రాపుంజెందిశాఖోపశా।
ఖలతోడెందముపందిరింగదిసిసత్కర్మాళిఁబెంపొందికే।
వలమున్భక్తిలతామతల్లియొసఁగున్వాంఛాఫలాభ్యున్నతుల్॥ ౪౯.

సంధ్యారంభవిజృంభితంశ్రుతిశిరస్థానాంతరాధిష్ఠితం।
సప్రేమభ్రమరాభిరామమసకృత్సద్వాసనాశోభితం।

భోగీంద్రాభరణం సమస్తసుమనఃపూజ్యం గుణావిష్కృతం।
సేవే శ్రీగిరిమల్లికార్జునమహాలింగం శివాలింగితం॥

శా॥ సాయంకాలవిజృంభితున్ శ్రుతిశిరస్థానాంతరాధిష్ఠితుం।
గాయాలింగితదుగ్ధభోగివరజాగ్రద్భూషుఁ సద్వాసనా।
శ్రేయస్కృన్మనఃప్రపూజ్యు భ్రమరాశ్లిష్టున్ గుణోత్కృష్టు మే।
శ్రేష్ఠున్ శ్రీగిరిమల్లికార్జునమహాలింగాఖ్యు సేవించెదన్॥ ౫౦.

భృంగీచ్ఛానటనోత్కటః కరిమదగ్రాహీ స్ఫురన్మాధవా।
హ్లాదో నాదయుతో మహాసితవపుః పంచేషుణా చాదృతః।
సత్పక్షస్సుమనోవనేషు సపునస్సానందీ యే మనో।
రాజీవే భ్రమరాధిపో విహరతాం శ్రీశైలవాసీ విభుః॥

మ॥ సుమనఃపక్షుఁడు నాదయుక్తుఁడు సుమేషుప్రీతుఁడు న్మాధవా।
భిమతస్నేహుఁడు సన్మహాసితతనూపేతుండు శ్రీశైలగే।
హిమహావంతిమదగ్రహుండు ఘనభృంగీచ్ఛానటుండెవ్వఁడా।
భ్రమరాధ్యక్షుఁడు మన్మనఃప్రవిమలాబ్జంబందుఁ గ్రీడించుతన్॥ ౫౧.

కారుణ్యామృతవర్షిణం ఘనవిపద్గ్రీష్మచ్ఛిదాకర్మఠం।
విద్యాసస్యఫలోదయాయ సుమనస్సంసేవ్యమిచ్ఛాకృతిం।
నృత్యద్భక్తమయూరమద్రినిలయం చంచజ్జటామండలం।
శంభో వాంఛతి నీలకంధర సదా త్వాం మే మనశ్చాతకః॥

చ॥ దురితవిపన్నిదాఘములఁ ద్రోయఁగ లాకలమంబు పండను।
ర్వరసుమనస్తతుల్ గొలువ గ్రావముఁ జెందిజటాళిఁ దాల్చి సు।
స్థిరకరుణారసంబులను జిమ్ముచు భక్తశిఖుల్నటింపభా।
స్వరునినుఁ గోరు నాహృదయచాతక మెప్పుడు నీలకంధరా॥ ౫౨.

ఆకాశేన శిఖీ సమస్తఫణినాం నేత్రా కలాపీ నతా।
నుగ్రాహిప్రణవోపదేశనినదైః కేకీతి యో గీయతే।
శ్యామాం శైలసముద్భవాం ఘనరుచిం దృష్ట్వా నటంతం ముదా।
వేదాంతోపవనే విహారరసికం తం నీలకంఠం భజే॥

సీ॥ ఆకాశమున శిఖి యఖిలఫణిశిఖామణులచేఁ గలాపియుఁ గలితనమిత
జనతానుగ్రాహిశాశ్వతప్రణవోపదేశశబ్దంబుచే దిశలఁ గేక
యనఁ బ్రకాశించె నే గుణఖని శ్రుతిశిఖరోద్యానవనమున నుద్యమమున
సుఖవిహారరసికముఖుఁడై వాఁడొ శిఖరిసంభవశ్యామఘనరుచిఁ గని
యధికసంతోషపారవశ్యంబుచేత । నృత్యమ్ముం బూనిచరియించు నెవ్వఁడట్టి
నిన్ను నాహృదయంబున నీలకంఠ । భజనఁ జేయుదు ననిశంబు భక్తితోడ॥ ౫౩.

సంధ్యాఘర్మదినాత్యయో హరికరాఘాతప్రభూతానక।
ధ్వానో వారిదగర్జితం దివిషదాం దృష్టిచ్ఛటా చంచలా।
భక్తానాం పరితోషబాష్పవితతిర్వృష్టిర్మయూరీ శివా।
యస్మిన్నుజ్జ్వలతాండవం విజయతే తం నీలకంఠం భజే॥

శా॥ సాయంకాలము వర్షవాసరము విష్వక్సేనహస్తాహతో।
ద్ధ్వయాతానకఘోషగర్జ సురవీక్షాళుల్ తటిత్తుల్యభ।
క్త్యాయత్తాశ్రులు వృష్టి పార్వతి మయూర్యగ్రేసరా మైయ్యె నిన్
త్యాయోగంబు చెలంగు నో కొలుతు నే నా నీలకంఠున్ మదిన్॥ ౫౪.

ఆద్యాయామితతేజసే శ్రుతిపదైర్వేద్యాయ సాధ్యాయ తే।
విద్యానందమయాత్మనే త్రిజగతస్సంరక్షణోద్యోగినే।
ధ్యేయాయాఖిలయోగిభిస్సురగణైర్గేయాయ మాయావినే।
సమ్యక్తాండవసంభ్రమాయ జటినే సేయం నతిశ్శంభవే॥

శా॥ విద్యానందమయాత్ముఁడున్ శ్రుతిసంవేద్యుండు మాయావియ।
వ్యాద్యుండద్భుతతేజుఁడగ్య్రవిబుధార్యధ్యేయుఁడున్ లోకర।
క్షోద్యోగుండును భక్తసాధ్యుఁడు మహాయోగీశగేయుండు నం।
ధోద్యన్నర్తనుఁడైన శంభునకు మ్రొక్కుల్ పుష్పజటాంగాదికిన్॥ ౫౫.

నిత్యాయ త్రిగుణాత్మనే పురజితే కాత్యాయనీశ్రేయసే।
సత్యాయాదికుటుంబినే మునిమనఃప్రత్యక్షచిన్మూర్తయే।
మాయాసృష్టజగత్త్రయాయ సకలామ్నాయాంతసంచారిణే।
సాయంతాండవసంభ్రమాయ జటినే సేయం నతిశ్శంభవే॥

చ॥ పురహర నిత్యసత్య ఘన బుద్ధ మునీశ్వరమానసాంతర।
స్ఫురిత చిదాత్మక త్రిగుణ శోభిత యాదికుటుంబి వేదసం।
చరణ యుగామాతపఙ్క్తల విశాలజటాల ప్రదోషనర్తనా।
కర నిజశక్తి కల్పిత జగత్త్రయ శంభుఁడనీకుదండముల్॥ ౫౬.

నిత్యంస్వోదరపోషణాయసకలానుద్దిశ్యవిత్తాశయా।
వ్యర్థంపర్యటనంకరోమిభవతస్సేవాంనజానేవిభో।
మజ్జన్మాంతరపుణ్యపాకబలతస్త్వంశర్వసర్వాంతర।
స్తిష్ఠస్యేవహితేనవాపశుపతేతేరక్షణీయోఽస్మ్యహం॥

మ॥ స్థిరమనిజోదరావనముసేయుఁగనందఱిఁగూర్చినేనిరం।
తరముధనాశచేతనువృథాప్రచరించెదనీదుసేవనే।
ఎఱుఁగమదీయబహుపూర్వభవసంచితపుణ్యబలంబుచేతశం।
కరసకలాంతరస్థుఁడవుగావుననన్నుభరింపఁగాఁదగున్॥ ౫౭

ఏకోవారిజబాంధవఃక్షితినభోవ్యాప్తంతమోమండలం।
భిత్త్వాలోచనగోచరోపిభవతిత్వంకోటిసూర్యప్రభః।
వేద్యఃకింనభవస్యహోఘనతరంకీదృగ్భవేత్తత్తమ।
స్తత్సర్వంవ్యపనీయమేపశుపతేసాక్షాత్ప్రసన్నోభవ॥

ఉ॥ వారిజబంధుఁడొక్కఁడెనభంబునభూమినివ్యాప్తమైనవి।
స్తారతమంబుఁబోనడఁచితాఁగనుపట్టునుగోటిసూర్యవి।
స్ఫారవిభుండవయ్యుఁగనుపట్టవుమత్తమమార్పవేమినీ।
వారమహేశ? తత్తమమువార్చిప్రసన్నతనాకుఁజూపుమీ॥ ౫౮.

హంసఃపద్మవనంసమిచ్ఛతియథానీలాంబుదంచాతకః।
కోకఃకోకనదప్రియంప్రతిదినంచంద్రంచకోరస్తథా।
చేతోవాంఛతిమామకంపశుపతేచిన్మార్గమృగ్యంవిభో।
గౌరీనాథభవత్పదాబ్జయుగళంకైవల్యసౌఖ్యప్రదం॥

చ॥ కుముదహితుంజకోరకముకోకముఁగోకనదప్రియున్మరా।
ళమునళినీవనంబునువలాహకజాలముఁజాతకంబునే।

క్రమమునఁగోరు నీయటులఖర్వసుఖప్రదమాగమాంతమ్ము।
గ్యముగుభవత్పదాంబుజయుగంబును నామదిగోరునీశ్వరా॥ ౫౯.

రోధస్తోయహృతశ్శ్రమేణపథికశ్ఛాయాంతరోర్వృష్టితః।
భీతస్స్వస్థగృహంగృహస్థమతిథిర్దీనఃప్రభుంధార్మికం।
దీపంసంతమసాకులశ్చశిఖినంశీతావృతస్త్వంతథా।
చేతస్సర్వభయాపహంవ్రజసుఖంశంభోఃపదాంభోరుహం॥

మ॥ అతిథిగృహస్థునింబథికుఁడాత్తశ్రమందరుమూలముందమో।
వృతుఁడుదీపముంజలికినేఁదెసువాఁడనలంబువార్షఘా।
ధృతుఁడుతటంబుదీనుఁడువదాన్యునివక్షభయుండుసద్గృహ।
స్థితిఁగనుమాడ్కిఁజెందుమొగిచిత్తమసాంబుపదాంబుజంబులన్॥ ౬౦

అంకోలంనిజబీజసంతతిరయస్కాంతోపలంసూచికా।
సాధ్వీనైజవిభుంలతాక్షితిరుహంసింధుస్సరిద్వల్లభం।
ప్రాప్నోతీహయథాతథాపశుపతేఃపాదారవిందద్వయం।
చేతోవృత్తిరుపేత్యతిష్ఠతిసదాసాభక్తిరిత్యుచ్యతే॥

ఉ॥ చేడెలుభర్తలన్లతలుచెట్టులసూదులునంటుఱాతిన।
య్యూడుగవిత్తులత్తరువునోలినదుల్కడలిన్నెఱట్టుగాఁ।
గూడునెయట్టులేనిమదికోరికనీచరణారవిందము।
నీడకయుండునోయదియువిశ్రుతభక్తిసుమీమహేశ్వరా॥ ౬౧.

ఆనందాశ్రుభిరాతనోతిపులకంనైర్మల్యతశ్ఛాదనం।
వాచాశంఖముఖేస్థితైశ్చజఠరాపూర్తించరిత్రామృతైః।
రుద్రాక్షైర్భసితేనదేవవపుషోరక్షాంభవద్భావనా।
పర్యంకేవినివేశ్యభక్తిజననీభక్తార్భకంరక్షతి॥

సీ॥ ప్రస్ఫుటసంతోషబాష్పధారాపూరమునఁగగుర్పాటుఁగలుగఁజేసి।
నిర్మలభావంబనెడివస్త్రముగప్పివాక్ఛంఖముఖమునవరలుచుండు।
చరితామృతంబులజఠరపూర్తియొనర్చియొడలనేదోషముల్పొడమకుండ।
లీలరుద్రాక్షమాలికలవిభూతిచేనధికరక్షాబంధమమరఁగట్టి।

దేవభవదీయభావనాదీప్యమాన । యంత్రపర్యంకమందుఁబయుండఁబెట్టి।
భక్తిజననిభక్త్యర్భకుఁబ్రజలఁజేయు । నంబికాసనాథప్రమథాధినాథ॥ ౬౨.

మార్గావర్తితపాదుకాపశుపతేరంగస్యకూర్చాయతే।
గండూషాంబునిషేచనంపురరిపోర్దివ్యాభిషేకాయతే।
కించిద్భక్షితమాంసశేషకబళంనవ్యోపహారాయతే।
భక్తిఃకింనకరోత్యహోవనచరోభక్తావతంసాయతే॥

చ॥ శితిగళునుర్గమందునభిషేకముపుక్కిటనీరమయ్యెభ।
క్షితమగుమాంసశేషమువిశేషనివేదితమయ్యెఁబార్వతీ।
పతికినిగూర్చుయర్ఘ్యనడుమందగుపాదుకభక్తుఁడయ్యెసం।
తతముకిరాతుఁడేయుడియెనర్పదోయీశ్వరభక్తియద్దిరా॥ ౬౩.

వక్షస్తాడనమంతకస్యకఠినాపస్మారసమ్మర్దనం।
భూభృత్పర్యటనంనమత్సురశిరఃకోటీరసంఘర్షణం।
కర్మేదంమృదులస్యతావకపదద్వంద్వస్యగౌరీపతే।
మచ్చేతోమణిపాదుకావిహరణంశంభోసదాంగీకురు॥

ఉ॥ అంతకుఱొమ్ముఁగ్రుమ్ముటయుశద్రిఁజరించుటయున్నమత్సురా।
క్రాంతశిరఃకిరీటమణికర్షితమోధికమర్దనంబుల
స్వాంతతరుమృదుప్రియంగనఁగఁజాలదునీవ్వుగుపద్యుగంబునా।
స్వాంతమణిప్రపాదుకలలైనిడిసల్పువిహారమున్శివా॥ ౬౪.

వక్షస్తాడనశంకయావిచలితోవైవస్వతోనిర్జరాః।
కోటీరోజ్జ్వలరత్నదీపకలికానీరాజనంకుర్వతే।
దృష్ట్వాముక్తివధూస్తనోతినిభృతాశ్లేషంభవానీపతే।
యచ్చేతస్తవపాదపద్మభజనంతస్యేహకిందుర్లభం॥

ఉ॥ ఎవ్వఁడుచిత్తవృత్తినిమహేశ్వరతావకపాదసేవన।
న్నివ్వటిలంగఁజేయునతనింగనికాలుఁడుగ్రుమ్మనంములో।
నెవ్వగఁజెందునిర్జరులునేర్మినివాళులొసంగమాళులన్।
జవ్వనఁబొందుముక్తియునుజవ్వనిదుర్లభమెద్ది! వానికిన్॥ ౬౫.

క్రీడార్థంసృజసిప్రపంచమఖిలంక్రీడామృగాస్తేజనాః।
యత్కర్మాచరితంమయాచభవతఃప్రీత్యైభవత్యేవతత్।
శంభోస్వస్యకుతూహలస్యకరణంమచ్చేష్టితంనిశ్చితం।
తస్మాన్మామకరక్షణంపశుపతేకర్తవ్యమేవత్వయా॥

శా॥ క్రీడార్థంబుసృజింతువెల్లజగముల్క్రీడామృగంబుల్జనుల్।
జూడన్నీకునునేనొనర్చుపనులెచ్చోటన్నినుంగూర్చియే।
జూడన్నాదగువృత్తినీప్రమదభావస్థేతులౌగావుగా।
పాడందప్పదునీకునన్నుబ్రోచుటమవ్యంబౌప్పగంగాధరా॥ ౬౬.

బహువిధపరితోషబాష్పపూర।
స్ఫుటపులకాంకితచారుభోగభూమిం।
చిరపదఫలకాంక్షిసేవ్యమానాం।
పరమసదాశివభావనాంప్రపద్యే॥

క॥ ఆనందబాష్పపులకా। స్థానంబైచిరఫలార్థిసంసేవ్యంబై।
జానొందునుమాచరణ। ధ్యానంబున్నేనుశరణమందెదనెదలోన్॥ ౬౭.

అమితముదమృతంముహుర్దుహంతీం।
విమలభవత్పదగోష్ఠమావసంతీం।
సదయపశుపతేసుపుణ్యపాకాం।
మమపరిపాలయభక్తిధేనుమేకాం॥

గీ॥ అమితమైనముదమృతపానమునొసర్చు। రమణభవదీయపాదగోష్ఠమునునిల్చి।
యమరుసత్పుణ్యఫలభక్తివిమలగోవు। నుమహితదయారసమునప్రోవుముపశుపతి॥

జడతాపశుతాకళంకితా। కుటిలచరిత్వంచనాస్తిమయిదేవ।
అస్తియదిరాజమౌళే। భవదాభరణస్యనాస్తికింపాత్రం॥

క॥ దేవా! జడతకుటిలచర। భావంబుకళంకితయునుబశుతయునాకు।
న్లేవివియెయున్ననీభూ। షావిధికినిరాజమౌళిశక్తుడగానే॥ ౬౯.

అరహసి రహసి స్వతంత్రబుద్ధ్యా।
రిపవసితుం సులభః ప్రసన్నమూర్తిః।
అగణితఫలదాయకః ప్రభుర్మే।
జగదధికోఽహ్యాదిరాజశేఖరోఽస్తి॥

క॥ అగణితఫలదాయకుఁడుం । జగదధికుఁడు ప్రభుఁడు సుప్రసన్న శరీరుం।
డగు రాజశేఖరుఁడెడఁజే । లఁగిలో వెలి సేవలకు సులభుఁడయియుండెన్॥ ౭౦.

ఆరూఢభక్తిఫలకుంచితభావచాప।
యుక్త్యైవ స్మరణబాణగణైరమోఘైః।
నిర్జిత్య కిల్బిషరిపూన్విజయీ సుధీంద్ర।
స్సానందమావహతి సుస్థిరరాజ్యలక్ష్మీం॥

చ॥ గురుతరభక్తియన్గుణముఁగూర్చి నభావమువింటనీశ్వర।
స్మరణశరంబులం దొడిగి సంతతదుర్దమకిల్బిషారుల।
న్సరగ జయించి యుజ్జగతి సజ్జనుఁడెంతయుఁదేజరిల్లుసు।
స్థిరతరరాజ్యలక్ష్మి నిభజించి మహాప్రమదంబు నొందు మన్॥ ౭౧.

ధ్యానాంజనేన సమవేక్ష్య తమః ప్రదేశం। భిత్వా మహాబలిభిరీశ్వరనా
మమంత్రైః । దివ్యాశ్రితం భుజగభూషణముద్వహంతి । యే పాద
పద్మమిహ తే శివ తే కృతార్థాః॥

చ॥ అనుదినభావనాంజనమునం దికనుంగొని నీదు నామమం।
త్రనవమహాబలుల్మెఱపితప్పక నంతఁడమఃప్రదేశముం।
జెనకి పెకల్చి దివ్యజనసేవితమా భవదీయపాదప।
ద్మనిధి రిగాంచునంతనెకదా కృతకృత్యుఁడగుం దిగంబరా॥ ౭౨.

భూదారతాముపవహత్యదపేక్షయా శ్రీ।
భూదార ఏవ కిమత స్సుమతేల భస్వ।
కేదారమాకలితముక్తిమహౌషధీనాం।
పాదారవిందభజనం పరమేశ్వరస్య॥

గీ॥ శ్రీహరికిఁ గూఁతుఁ యున నేయూహ చేవ। రాహరూపంబు వహియించి రహిఁ జెలఁగెఁడు।
దీహమోక్షౌషధీభారవాహమూమ । హేశు పాదాంబుజము సేవ నెసఁగు సుమతి॥ ౭౩.

ఆశాపాశక్లేశదుర్వాసనాది। భేదోద్యుక్తైర్దివ్యగంధై రమందైః।
ఆశాశాటీకస్య పాదారవిందం। చేతఃపేటీం వాసితాం మే తనోతి॥

క॥ పేశలమదాత్మపేటిక । నాశాంబరు మృదుపదాబ్జ మాశాపాశ।
క్లేశకదుర్గంధచ్ఛే । దాశయమయి పరిమళంబు నాపాదించున్॥ ౭౪.

కల్యాణినం సరసచిత్రగతిం సవేగం।
సర్వేంగితజ్ఞమనఘం ధ్రువలక్షణాఢ్యం।
చేతస్తురంగమధిరుహ్య చర స్మరారే।
నేతస్సమస్తజగతాం వృషభాధిరూఢ॥

గీ॥ సకలభావజ్ఞ మనఘము సజవము ధ్రువ । లక్షణము చిత్రగతియుఁ గల్యాణియైన।
మామకమనోహయము నెక్కి మానివెల్ల । యెద్దునెక్కి తిరుగఁదగునే స్మరారి॥ ౭౫.

భక్తిర్మహేశపదపుష్కరమావసంతీ।
కాదంబినీవ కురుతే పరితోషవర్షం।
సంపూరితో భవతి యస్య మనస్తటాక।
స్తజ్జన్మసస్యమఖిలం సఫలం చ నాస్యత్॥

గీ॥ భక్తి కాదంబిని మహేశపాదపుష్క । రమున నిల్చి సంతోషవర్షంబుఁ గురియ।
నెవని చిత్తతటాకంబు వృద్ధిఁ గను నా । వాని జన్మసస్యంబు సాఫల్యమొందు॥ ౭౬.

సదుపచారవిధిష్వనుబోధితాం।
సవినయాం సుహృదం సముపాశ్రితాం।
మమ సముద్ధర బుద్ధిమిమాం ప్రభో।
వరగుణేన నవోఢవధూమివ॥

గీ॥ సాధుభవదర్చనావిధిబోధితముగ । సవినయంబుగ సుహృదయసంయుతముగ।
నుద్ధరింపుము నా బుద్ధి నవోఢదార । వలెను సుగుణంబులను ప్రభువర పురారి॥ ౭౭

బుద్ధిస్థిరాభవితుమీశ్వరపాదపద్మ।
సక్తావధూర్విరహిణీవసదా స్మరంతీ।
సద్భావనా స్మరణదర్శనకీర్తనాది।
సంమోహితేవశివమంత్రజపేనవింతే॥

చ॥ విరహిణికైవడిం గిరిశ! విశ్రుతతావకపాదసక్తయై।
స్మరణయొనర్చుచుండి శివమంత్రజపంబున మోహమొందిసు।
స్థిరతరవృత్తిసంతతముఁ జెందఁగ నాదగుబుద్ధివిస్ఫుర।
త్స్మరణవిభావనావిశదదర్శనకీర్తనలం బ్రవర్తిలున్॥ ౭౮.

నిత్యంయోగిమనస్సరోజదళసంచారక్షమస్త్వత్క్రమ।
శ్శంభోతేనకథంకఠోరయమరాడ్వక్షఃకవాటక్షతిః।
అత్యంతంమృదులంత్వదంఘ్రియుగళంహామేమనశ్చింతయ।
త్యేతల్లోచనగోచరంకురువిభోహస్తేనసంవాహయే॥

గీ॥ సతతము మునిచిత్తపద్మసంచరణమవుభ । వన్మృదుపదంబు లెటులోర్చె భవ! కృతాంత।
కఠినవక్షఃకవాటవిక్షతిని చింత । గ్రమ్మెఁ జూపుమి దేవి మర్దనమ్మొనర్తు॥ ౭౯.

ఏషత్యేషజనింమనోస్యకఠినంతస్మిన్నటానీతిమ।
ద్రక్షాయైగిరిసీమ్నికోమలపదన్యాసఃపురాభ్యాసితః।
నోచేద్దివ్యగృహాంతరేషుసుమనస్తల్పేషువేద్యాదిషు।
ప్రాయస్సత్సుశిలాతలేషునటనంశంభోకిమర్థంతవ॥

మ॥ ఇతఁడిందుద్భవమందు, నీతనిమనం బెంతేని కాఠిన్యసం।
యుత, మందేవటియుంతు నంచు శివ! మున్నూహించి నన్బ్రోవన।
ల్పితివభ్యాసమునద్రి, నీదుమృదులోద్యద్గాంఘ్రులం, గాదొసాధ్వ।
యతనంబుల్సుమతల్పముల్గలుగ నేలా శైలసంచారముల్॥ ౮౦.

కంచిత్కాలముమామహేశ భవతః పాదారవిందార్చనైః।
కంచిద్ధ్యానసమాధిభిశ్చనతిభిః కంచిత్కథాకర్ణనైః।
కంచిత్కంచిదవేక్షణైశ్చనుతిభిః కంచిద్దశామీదృ
యఃప్రాప్నోతిముదాత్వదర్పితమనాజీవన్సముక్తఃఖలు॥

ఉ॥ ఇంచుకనీపదార్చననొకింతభవత్కథలాలకింపఁగాఁ।
గొంచెముస్తోత్రచింతనలఁగొంతనతిన్నతికొంతరూపమీ।
క్షించుటయందుఁగాలమును గెంటుచు నెవ్వఁడునీపయిన్మనం।
బుంచునె వాఁడుజీవనమునొందియుముక్తుఁడునీలలోహితా॥ ౮౧.

బాణత్వంవృషభత్వమర్ధవపుషాభార్యాత్వమార్యాపతే।
ఘోణిత్వంసఖితామృదంగవహతాచేత్యాదిరూపందధౌ।
త్వత్పాదేనయనార్పణంచకృతవాన్ త్వద్దేహభాగోహరిః।
పూజ్యాత్పూజ్యతరస్సఏవహినచేత్కోవాతదన్యోధికః॥

సీ॥ ఏకారణంబునశ్రీకామినీభర్తఘోణియైమిత్రుఁడైబాణమైమృ।
దంగవహుఁడయి యర్థశరీరమునభార్యయైవృషవాహనంబైతనర్చె।
భవదీయమృదుపాదపద్మంబులందునఁదననయనంబులర్పణమొనర్చె।
నింతియకాకతానెంతయుఁబావకదేహభాగంబునుదివిరితాల్చె।
నదియుకారణముగనట్టిహరియెపూజ్యు । లైనబ్రహ్మాదులందుఁబూజ్యార్హుఁడరయఁ।
గాదనినచోనధికుఁడంతకన్ననెవఁడు । హిమమహీధరకన్యకాహితవిహార॥ ౮౨.

జననమృతియుతానాంసేవయాదేవతానాం।
నభవతిసుఖలేశస్సంశయోనాస్తితత్ర।
అజనిమమృతరూపంసాంబమీశంభజంతే।
యఇహపరమసౌఖ్యంతేహిధన్యాలభంతే॥

ఉ॥ సందియమేల ? యిందులకుజన్మముచావునుజెందుదేవతా।
బృందముఁగొల్వసౌఖ్యలవమెందునుబొందునె ! జన్మమృత్యువు।
ల్పొందనిసాంబునీశుశశిశేఖరునిన్భజియించుచుండువా।
రందఱుధన్యులైయిటమహత్తరసౌఖ్యముఁగాంతురెంతయున్॥ ౮౩.

శివతవపరిచర్యాసన్నిధానాయగౌర్యా।
భవమమగుణసీమాంబుద్ధికన్యాంప్రదాస్యే।
సకలభువనబంధోసచ్చిదానందసింధో।
సదయహృదయగేహేసర్వదాసంవసత్వం॥

ఉ॥ పన్నగనీదుభార్యయగుపార్వతికింబరిచర్యసేయుమీ।
సన్నిధిఁజేరియుండఁగలసద్గుణసంతతిధుర్యబుద్ధియు।
న్నన్నియనిచ్చెదంగరుణఁగల్గివసింపుమదీయమానసో।
ద్యన్నిలయమ్మునందునసదావృషసైంధవలోకబాంధవా॥ ౮-౪,

జలధిమథనదక్షో నైవపాతాళభేదీ।
నచవనమృగయాయాం నైవలుబ్ధఃప్రవీణః।
అశనకుసుమభూషావస్త్రముఖ్యాంసపర్యాం।
కథయకథమహం తేకల్పయామ్యద్యశంభో॥

చ॥ జలధిమథింపఁజాలనుభుజంగములోకవిభేదనంబునే।
ర్పలవడలేదునాకుమృగయారతిలుబ్ధుఁడఁగానుగావని।
మ్ములనశనంబుఁబుష్పమువిభూషణముల్వసనంబునన్నప।
ర్యలునమకూర్పనెట్లగునొయానతియిందగునందివాహనా॥ ౮-౫.

పూజాద్రవ్యసమృద్ధయోవిరచితాఃపూజాంకథంకుర్మహే।
పక్షిత్వంనచవాకిటిత్వమపిన ప్రాప్తంమయాదుర్లభం।
జానేమస్తకమంఘ్రిపల్లవముమాజానేనతేహంవిభో।
నజ్ఞాతంహిపితామహేనహరిణాతత్వేనతద్రూపిణా॥

శా॥పూజాద్రవ్యసమృద్ధియుండిననునీపూజావిధానంబునే।
యోజంజేయుదు ! దుర్లభంబయినహంసోదారభూదారవి।
భ్రాజద్రూపములేనుజెందమిని, భాస్వన్మస్తకాంఘ్రుల్భవా।
నీజానీవిధివిష్ణువుల్గనరనన్నేఁజూడశక్తుండనే? ॥ ౮-౬.

అశనంగరళంఫణీకలాపో । వసనంచర్మచవాహనంమహోక్షః।
మమదాస్యసికింకిమస్తిశంభో । తవపాదాంబుజభక్తిమేవదేహి॥

క॥ అన్నమువిషంబుభూషలు । పన్నగములుయానమెద్దువస్త్రముచర్మం।
బెన్నఁగనేమిచ్చెదవే । యున్నదినీపాదభక్తినొసఁగుమిసాంబా॥ ౮-౭.

యదాకృతాంభోనిధిసేతుబంధనః।
కరస్థలాధఃకృతపర్వతాధిపః।

భవానితేలంఘితపద్మసంభవః।
తతాశివార్చాతవభావనక్షమః॥

గీ॥ కరతలాధఃకృతమహీధ్రవరుఁడనయిన । ఘనకృతాంభోధిసేతుబంధనుఁడనయినఁ।
బద్మజనిసైనఁగైలాసపద్మనీదు । గుంస్తవార్చావిభావనక్షముఁడనగుదు॥ ౭౮.

నతిభిర్నుతిభిస్త్వమీశపూజా । విధిభిర్ధ్యానసమాధిభిర్నతుష్టః।
ధనుషాముసలేనచాశ్మభిర్వా । వదతేప్రీతికరంతథాకరోమి॥

క॥ నతులనుధ్యానసమాధుల । స్తుతులనుబూజనలఁద్రుప్తిఁబొరకొనవుశిలా।
తతినోముసలమునరాఘను । స్థితిఁనొపలుకుప్రీతియటులసేయుదుగిరిశా॥ ౭౯.

వచసాచరితంవదామిశంభో । రహముద్యోగవిధాసుతేప్రసక్తః।
మనసాకృతిమీశ్వరస్యసేవే । శిరసాచైవసదాశివంనమామి॥

గీ॥ నేనునీపనులొనరింపనేరఁగాని । గిరిశ ! శిరమునీకుమ్రొక్కెదనునీదు।
చరితములనోటనుడివెద హర ! మనంబు । చేతనీరూపమర్చింతుశివ ! సతంబు॥ ౮౦.

ఆద్యావిద్యాహృద్గతానిర్గతాసీ।
ద్విద్యాహృద్యాహృద్గతాత్వత్ప్రసాదాత్।
సేవేనిత్యంశ్రీకరంత్వత్పదాబ్జం।
భావేముక్తేర్భాజనంరాజమౌళే॥

గీ॥ హృద్గతంబయ్యెనీదయహృద్యవిద్య । యాద్యహృదవిద్యనిర్గతమయ్యెఁగాన।
రాజమౌళినిశ్రేయసభాజనమగు । తావకపదాంబుజంబునేఁదలఁతునెపుడు॥ ౮౧.

దూరీకృతానిదురితానిదురక్షరాణి।
దౌర్భాగ్యదుఃఖదురహంకృతిదుర్వచాంసి।
సారంత్వదీయచరితంనితరాంపిబంతం।
గౌరీశమామిహసముద్ధరసత్కటాక్షైః॥

మ॥ దురదృష్టంబుదురక్షరాళిలిఖితంబుందుర్భాగ్యదుఃఖముం।
దురహంకారముదుష్కృతంబులెటులొదూరంబులయ్యెంభవ।

చ్చరితాపారసుధారసంబులనువాంఛం(గ్రోలుచున్న న్నిరం।
తరమున్నీ కరుణాకటాక్షములచేతం(బ్రోవు సర్వేశ్వరా॥ ౯౨.

సోమకళాధరమౌళౌ । కోమలఘనకంధరేమహామహసి।
స్వామిగిరిజానాథే । మామకహృదయంనిరంతరంరమతాం॥

క॥ సోమకళామౌళిపయిం । హైమవతీనాథుపయిమహామహునిపయిం।
గోమలఘనకంధరుపై । మామకహృదయమరమింపుమాస్వామిపయిన్॥ ౯౩.

సారసనాతేనయనే । తావేవకరౌసఏవకృతకృత్యః।
యాయేయౌయోభర్గం । దదతీక్షేతేసదార్చతేస్మరత్॥

చ॥ నినుఁదనివారఁజూచునవె నేత్రము లెన్నఁగనీకుఁబూజనం।
బొనరుచునట్టి పేకరములున్న తినిన్గొనియాడునట్టిదే।
ఘనతరమైననాలుకయుఁగాఁగఁధరాస్థలి నేఘనుండుచిం।
తనమొనరించునాతఁడకదాకృతకృత్యుఁడగుందిగంబరా॥ ౯౪.

అతిమృదుకోమలచరణావతికఠినంతేమనోభవానీశ।
ఇతివిచిత్యాంసంత్యజ । శివకథమాసీద్గిరౌతథాప్రవేశః॥

క॥ అతిమృదులమునీపదయుగ । మతికఠినమువాదుడెందమనుసంధియమ।
స్మృతిసతతమువిడుమృడ! యే । గతిఁదిరిగితివ్రొమహాశిఖరిపైఁజెపుమీ॥ ౯౫.

ధైర్యాంకుశేననిభృతం । రభసాదాకృష్యభక్తిశృంఖలయా।
పురహరచరణాలానే । హృదయమదేభంబధానచిద్యంత్రైః॥

గీ॥ ధైర్యమనునంకుశంబుచేతనుమఱల్చి । భక్తియనుసంకెలఁదగిల్చిభర్గ! నీదు।
పదయుగాలానమునవాదుహృదయమదగ । జమునుబంధింపుచిద్యంత్రసముదయమున॥

ప్రచరత్యభితఃప్రగల్భవృత్త్యా । మదవానేషమనఃకరీగరీయాన్।
పరిగృహ్యనయేనభక్తిరజ్జ్వా । పరమస్థాణుపదందృఢంనయాముం॥

క॥ చరియించునునాదుమనః । కరిమదమునదుర్నివారగతినంతటనో।
పరమశివ! భక్తిరజ్జూ । త్కరమునబంధించిచేర్పుస్థాణుపదంబున్॥ ౯౬.

సర్వాలంకారయుక్తాం సరళపదయుతాం సాధువృత్తాం సువర్ణాం।
సద్భిస్సంస్తూయమానాం సరసగుణయుతాం లక్షితాం లక్షణాఢ్యాం।
ఉద్యద్భూషావిశేషాముపగతవినయాం ద్యోతమానార్థరేఖాం।
కల్యాణీం దేవగౌరీప్రియమమకవితాకన్యకాం త్వం గృహాణ॥

చ॥ సరళపదాఢ్య సాధుజనసంస్తుత సద్గుణయాన్వితన్విభా।
స్వరతరలక్షణోత్తమ సువర్ణమహాకలితార్థరేఖ బం।
ధురగుణ సాధువృత్త రుచిధుర్యవిభూషణ సర్వభూషణా,
కరిను గవిత్వకన్యకను గైకొనుమిచ్చెద నీశ్వరీప్రియా॥ ౯౮.

ఇదం తే యుక్తం వా పరమశివ కారుణ్యజలధే।
గతౌ తిర్యగ్రూపం తవ పదశిరోదర్శనధియా।
హరిబ్రహ్మాణౌ తౌ దివి భువి చరంతౌ శ్రమయుతౌ।
కథం శంభో స్వామిన్ కథయ మమ వేద్యోసి పురతః॥

చ॥ శివ భవదీయపాదయుగశీర్ష విలోకనహర్షమానులై।
దివి భువి నీశ వాబ్జజులు పూని ఖగవరాహమరాళరూపము।
ల్దవిలి చరించి యుండియు వృథా శ్రమఖేదమునందు మందుర।
ట్లపుటను నాదు ముందెటులనాదట వేద్యుడవౌదు చెప్పుమీ॥ ౯౯.

స్తోత్రేణాలమహం ప్రవచ్మి న మృషా దేవా విరించాదయః।
స్తుత్యానాం గణనాప్రసంగసమయే త్వామగ్రగణ్యం విదుః।
మాహాత్మ్యాగ్రవిచారణప్రకరణే ధానాతుషస్తోమవ।
ద్ధూతాస్త్వాం విదురుత్తమోత్తమఫలం శంభో భవత్సేవకాః॥

సీ॥ దేవ తావకపదసేవక పద్మజప్రముఖబర్హిర్ముఖసముదయంబు।
సంస్తుత్యగణనాప్రసంగసమయమున నిన్నగ్రగణ్యుగా నెన్నుచుండు।
నఖిలలోకసృష్టిస్థితిలయకారణమహత్త్వప్రవిచారణాప్రకరణమున।
దుచ్ఛధాన్యంబుల తుషసమూహమునకు దులగాగ మదియందు దలచుచుని న్నె।
యుత్తమోత్తమఫలమని యొత్తిగుత్తె । యుంగుని దెచాలు నీ స్తోత్రసంగతులను।
నేమృషావచనంబుల నేమి పలుక । నహివిభాస్వద్వలయ రజతాద్రినిలయ॥ ౧౦౦.

సీ॥ శాలివాహనశకసంజ్ఞహాస్తివిహాయసదిశానిశాధీశసంఖ్యజరుగు।
వ్యయనామసంవత్సరాగతమాఘమాసాసితైకాదశీభాసిశుక్ర।
వారమునాటికి భవ్యశృంగారకవ్యన్వయాంభోధిశీతాంశుకుల్ల।
యామాత్యధీమదగ్రాత్మభవుడగు సర్వారాయసుకవి విస్తారవిశద।